# ప్రజాయుద్ధ బాటలో

# ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం [పిఎల్‌జిఏ]

# పదేళ్ల పయనం [2000-2010]



కేంద్రకమిటీ

**సి.పి.ఐ. (మావోయిస్టు)**



## ప్రజాయుద్ధ నేతలారా! అందుకోండి మన పిఎల్‌జిఏ లాల్‌సలాం!





కామ్రేడ్ కరంసింగ్,
పోలిట్‌బ్యూరో మెంబర్



కామ్రేడ్ రాజకుమార్,
పోలిట్‌బ్యూరో మెంబర్



కామ్రేడ్ బికె,
సిఎంసి మెంబర్



కామ్రేడ్ అజయ్ దా,
సిసి మెంబర్



కామ్రేడ్ ప్రసాద్, సిసి మెంబర్



కామ్రేడ్ అనురాధ గాంధి,
సిసి మెంబర్



కామ్రేడ్ సుధాకర్,
కేంద్ర ఇంటెలిజెన్స్ డైరెక్టర్



కామ్రేడ్ అప్పారావు
కేంద్ర ఎంఐ డైరెక్టర్



కామ్రేడ్ సాకేత్
కర్నాటక కార్యదర్శి



కామ్రేడ్ ఎం.ఆర్.
ఏపి స్పెషల్ కమిటీ, కార్యదర్శి



కామ్రేడ్ మాధవ్ ఏపి
కార్యదర్శి



కామ్రేడ్ రవి
3-యు కార్యదర్శి

# ప్రజాయుద్ధ నేతలారా! అందుకోండి మన పిఎల్‌జిఏ లాల్‌సలాం!




కామ్రేడ్ కృష్ణ,
ఏపి సెక్రటేరియట్ సభ్యుడు



కామ్రేడ్ సోమన్న, ఎన్‌టి
సెక్రటేరియట్ సభ్యుడు



కామ్రేడ్ శ్రీధర్,
ఏపి సెక్రటేరియట్ సభ్యుడు



కామ్రేడ్ సుఖ్‌దేవ్,
డికె ఎస్ఎంసి సభ్యుడు



కామ్రేడ్ దదీచిరాయ్,
బిజె ఏస్ఏసిఎం



కామ్రేడ్ కంచన్,
పశ్చిమ బెంగాల్ ఎస్‌సిఎం



కామ్రేడ్ దేవన్న,
ఏపి ఎస్‌జసిఎం



కామ్రేడ్ వికాస్,
డికె ఎస్‌జడ్‌సిఎం



కామ్రేడ్ సత్యం,
ఏపి ఎస్ఎంసి సభ్యుడు



కామ్రేడ్ రామకృష్ణ,
ఎన్‌టి ఎస్‌జడ్‌సిఎం



కామ్రేడ్ కౌముది,
ఏఓబి ఎస్‌జడ్‌సిఎం



కామ్రేడ్ గౌతమ్,
ఏఓబి ఎస్‌జడ్‌సిఎం, సిటిసిఎం



కామ్రేడ్ సుదర్శన్,
ఏపి ఎస్‌సిఎం



కామ్రేడ్ కొమురయ్య,
ఎన్‌టి ఎస్‌జడ్‌సిఎం



కామ్రేడ్ మంగ్తు
డికె ఎస్ఎంసిఎం



కామ్రేడ్ రాఘవులు,
ఏపి ఎస్‌సిఎం



కామ్రేడ్ యాదన్న,
ఎన్‌టి ఎస్‌జడ్‌సిఎం



కామ్రేడ్ సూర్యం,
సిఆర్‌సి కంపెనీ-2 కార్యదర్శి



కామ్రేడ్ కొమ్ము,
ఏఓబి ఆల్టర్నేట్
ఎస్‌జడ్‌సిఎం

## నెత్తుటి త్యాగాలతో పిఎల్‌జిఏను బలోపేతం చేసిన మా వీరులారా!

## అందుకోండి మన పిఎల్‌జిఏ లాల్‌సలాం!



కామ్రేడ్ నృపేందర్-ఈఆర్‌బి ఏరియా, కామ్రేడ్ నోముల రమణ-సిటీ కమిటీ కార్యదర్శి, కామ్రేడ్ కుమార్-డిసిఎం-ఏపి, మోపోస్ టీచర్ కామ్రేడ్ బాబూరావు (ఏపి), జిల్లా కమిటీ కార్యదర్శులు కామ్రేడ్స్ రమేష్ (నిజామాబాద్), జగదీష్ (ఖమ్మం), గంగారం (అనంతపూర్)



కామ్రేడ్స్ రమణ (కొండల్‌రెడ్డి-టెక్), ప్రసన్న-ఆంధ్రప్రదేశ్ ఇంటెల్ ఇన్‌-ఛార్జి, జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్స్ కడారి రాములు (ఈస్ట్-ఏఓబి), ఏపిలో మహిబూబ్‌నగర్‌కి చెందిన సాంబశివుడు, సుదర్శన్, రఘు, కామ్రేడ్ ఆనందరెడ్డి (అనంతపూర్), ఝార్ఖండ్‌లో సబ్‌జోన్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ సుధీర్



ఏఓబిలో విశాఖ సిటీ కమిటీ సభ్యుడు కామ్రేడ్ విశ్వం, డివిజనల్ కమిటీ సభ్యులు కామ్రేడ్స్ సుధీర్ (మల్కన్‌గిరి), రవి (బాసధార), ఎన్‌టిలో కామ్రేడ్స్ రంజిత్ (సికాస), బాబన్న, (నిజామాబాద్), శ్రీకాంత్ (మోపోస్), ఏపిలో కామ్రేడ్స్ రాంబాబు (అనంతపూర్), కర్రెం నర్సప్ప (నల్గొండ)



పశ్చిమ బెంగాల్‌లో జోనల్ కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ వికాస్ (తూర్పు సింఘ్‌భూం), ఎన్‌టిలో ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ ప్రభాకర్, జిల్లా కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ రఘు (ఆదిలాబాద్), ఏపిలో డిసిఎం కామ్రేడ్ రాజు (నల్గొండ), జిల్లా కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ సురేష్ (గుంటూరు), కామ్రేడ్ శ్రీను (మల్లిఖార్జున్-డిసిఎం-కరీంనగర్), ఎన్‌టిలో జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కామ్రేడ్ మధు (వరంగల్), డిసిఎం కామ్రేడ్ దయ (వరంగల్)



ఎన్‌టిలో డిసిఎం కామ్రేడ్ మల్లేష్ (ఖమ్మం), ప్లాటూన్ కమాండర్ కా.పున్నం, ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ బాలన్న, డికెలో ప్లాటూన్ కమాండర్లు కామ్రేడ్స్ కోసా (అయితు-సిసిఎం గార్డు-డిసి స్థాయి), చైతు (దక్షిణ గడ్చిరోలి), జగదీష్ (కంపెనీ-1), రమేష్ (ఉత్తర బస్తర్), రతన్ (పశ్చిమ బస్తర్)

# పిఎల్‌జిఏ చారిత్రాత్మక ఆవిర్భావం

# గెంతులుగా పదేళ్ల ప్రజాయుద్ధ పురోగమనం

2010 డిసెంబర్ 2 నాటికి మన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఆవిర్భవించి ఒక దశాబ్ద కాలం పూర్తయ్యింది. పిఎల్‌జిఏ ఆవిర్భావం చారిత్రాత్మకమైందని ఈ దశాబ్ద కాలంలో రుజువైంది. ఇలాంటి ప్రజాసైన్య నిర్మాణం భారతదేశ చరిత్రలో మునుపెన్నడూ లేదు. కార్మికవర్గ నాయకత్వాన, కార్మిక-కర్షక మైత్రి పునాదిగా పెటీబూర్జువా, జాతీయ బూర్జువా వర్గాలను కలుపుకుంటూ ప్రజాపునాదితో పిఎల్‌జిఏ అజేయంగా పురోగమించిన కాలమిది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఎర్రసైన్యంలో ఒక డిటాచ్‌మెంట్‌గా ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో, అందులో భాగంగా భారతదేశంలో కొనసాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం కోసం సిపిఐ (మావోయిస్టు) నాయకత్వంలో మన పిఎల్‌జిఏ కృషి చేస్తున్నది. ఇది ఈ దశాబ్దకాలంలో అనేక విజయాలు సాధిస్తూ చారిత్రకంగా తన వంతు పాత్రను నిర్వర్తించే శక్తిసమర్థతలను క్రమక్రమంగా అభివృద్ధి చేసుకుంటోంది. పిఎల్‌జిఏ సాధించిన విజయాలు ఇవి :

☆ కేంద్ర, రాష్ట్ర/స్పెషల్ ఏరియా/స్పెషల్ జోన్, మిలటరీ కమీషన్లు; రీజినల్, జోనల్/డివిజనల్/జిల్లా, ఏరియా స్థాయిలో మిలటరీ కమాండ్లు, పంచాయితీ, ఏరియా స్థాయిలో ప్రజా మిలీషియా కమాండ్లు ఏర్పడడం.

☆ ఒకదానిపై మరొకటి పరస్పరం ఆధారపడి పనిచేసే మూడు బలగాల నిర్మాణంగా పిఎల్‌జిఏ నిర్మాణం కావడం – ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు.

☆ పిఎల్‌జిఏ రిక్రూట్‌మెంట్‌కు ఊటచెలిమె లాగా ప్రజా మిలీషియా నిర్మాణాలు అభివృద్ధి చెందడం.

☆ ప్రజాయుద్ధాన్ని, ప్రజాపోరాటాలతో సమన్వయించడం. ప్రజా పోరాటాలకు, ప్రజా ఉద్యమాలకు పిఎల్‌జిఏ దన్నుగా నిలబడడం. ఉదాహరణకు పశ్చిమబెంగాల్‌లో సింగూర్, నందిగ్రామ్, లాల్‌గఢ్; ఒడిషాలో నారాయణపట్నా, కళింగనగర్ తదితర పోరాటాలు; ఆంధ్రలో విశాఖ బాక్సైట్; మహారాష్ట్రలో సూర్జాగఢ్; ఝార్ఖండ్‌లలో వివిధ గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటాలు; ఛత్తీస్‌గఢ్‌లో లోహండిగూడా, రావ్‌ఘాట్, పల్లెమాడి, బోధ్‌ఘాట్ తదితర విస్థాపన వ్యతిరేక పోరాటాలు.

☆ 2000 డిసెంబర్ 2న బీజప్రాయంగా ఏర్పడిన పిఎల్‌జిఏ క్రమక్రమంగా విస్తరిస్తూ కంపెనీలు, బెటాలియన్ల స్థాయికి అభివృద్ధి అవుతూ, విద్య, వైద్య, సాంకేతిక (టెక్నికల్), సమాచార (కమ్యూనికేషన్స్), సరఫరా (సప్లై), ఇంటెలిజెన్స్, మిలటరీ ఇన్‌స్ట్రక్టర్ టీములు, గార్డు యూనిట్లతో విస్తరిస్తూ పిఎల్ఏ వైపుగా (రెగ్యులర్ సైన్య నిర్మాణం వైపుగా) అడుగులు వేయడం.

☆ కలిమెల, శ్రీశైలం-నుండిపెంట, గఢవా, జగ్‌పురా, బాలాగంజ్, యల్లమంద, ఉప్పలాడ, బారా, లాదిపూర్-సాహుగంజ్, చంద్రపురా, సరండా-1, జప్‌లా, కోరాపుట్, సరండా-2, చందోలి, గిరిడి, జహనాబాద్, ఆర్.ఉదయగిరి, ఎన్ఎండిసి, రాణిబోదిలి, బొకారో, కిరిబురు, గోయిల్‌కేరా, నయాగఢ్, ఝూర్ఝూ, లఖీసరాయ్, ఉర్పల్‌మెట్ట, తాడిమెట్ల-1, తోంగూడ, బట్టిగూడ, మర్కనార్, టవ్వెటోలా, మదనవేడ, లహిరి, ముకరం, కొంగెర, కజరా, మమాయిల్, సరండా ప్రతిఘటన (2010) వంటి వందలాది ఎత్తుగడల ఎదురుదాడులలో పదుల సంఖ్యలో నడిచిన క్యాంపెయిన్లలో శత్రువు చేపట్టిన అనేక దాడి క్యాంపెయిన్లను ఓడించడం,

⇨

## విషయసూచిక


పిఎల్‌జిఏ చారిత్రాత్మక ఆవిర్భావం .... 5

అమరవీరులకు శ్రద్ధాంజలి .... 6

సందేశాలు .... 31

పదేళ్లలో పిఎల్‌జిఏ సాధించిన విజయాలు .... 76

శత్రువుపై సాగించిన దాడుల్లో
అమరులైన వీరయోధులకు లాల్‌సలాం .... 123

ప్రజాయుద్ధం-విప్లవ రాజ్యాధికారం .... 153

ప్రజాయుద్ధంలో మహిళల భూమిక .... 155

ప్రజాప్రతిఘటనలో కీలక భూమిక మిలీషియాదే .... 162

ప్రజా పోరాటాలకు పెద్దఅండ పిఎల్‌జిఏ .... 165

'ప్రజాయుద్ధంలో భాగస్వామ్యం' మా హక్కు అని
గొంతెత్తి నినదిస్తున్న బాలలు .... 166

పదేళ్లలో పిఎల్‌జిఏ చేసిన ముఖ్యమైన దాడుల పట్టిక.... 168


ముఖచిత్రం : భారత విప్లవ నిర్మాతలు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హాయ్ ఛటర్జీ, భారత విప్లవ నేతలు కామ్రేడ్స్ శ్యామ్, మహేష్, మురళి

రెండవ కవర్‌పేజీలో : భారత విప్లవ నేతలు కామ్రేడ్స్ అమూల్యసేన్, చంద్రశేఖర్ దాస్, సరోజ్‌దత్తా, ఆదిభట్ల కైలాసం, సుశీతల్‌రాయ్ చౌదరి, వెంపటాపు సత్యం, పంచాది కృష్ణమూర్తి, చాగంటి భాస్కర్, సుబ్బారావు పాణిగ్రాహి, పంచాది నిర్మల, ఇంకా మన ప్రియతమ అమరవీరులు కామ్రేడ్స్ సూరపనేని జనార్ధన్, ప్రకాష్ మాస్టర్, పులి అంజయ్య, క్రిష్టసింగ్, సూర్యం, పెద్దిశంకర్, స్వర్ణలత, పద్మ, నిర్మల, మంజు, చిట్టెక్క, జ్యోతి, శ్రీకాంత్, దామోదర్, రాంరెడ్డి, రెడ్డప్ప, నిర్మల్, నవీన్.




*(తరువాయి భాగం 42వ పేజీలో....)*

# భారత ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసేందుకు గుండెనెత్తురు తర్పణ చేసిన ఈ నేలతల్లి ఉత్తమ పుత్రికలు, పుత్రులకు లాల్‌సలాం!

భారతదేశ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసేందుకు ఈ దశాబ్దకాలం (2000-2010)లో వేలాది మంది అమరవీరులు తమ రుధిరధారల్ని ప్రవహింపజేశారు. భారతదేశంలో విశాల ప్రాంతాల్లో కోట్లాది మంది పీడిత ప్రజానీకాన్ని వారు మేల్కొల్పారు. "తిరగబడడం న్యాయమైనదనీ", సామ్రాజ్యవాదాన్ని, భూస్వామ్య, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానాల్ని భూస్థాపితం చేయడం ప్రజాయుద్ధం ద్వారా మాత్రమే సాధ్యమని వారు చాటిచెప్పారు. వారి రక్తంతో విప్లవ బాట అరుణారుణమైంది. వారి మరణం హిమాలయ పర్వతాల కన్నా ఉన్నతమైంది. వారు ప్రజల ప్రయోజనాలే తమ ప్రయోజనాలుగా ఎంచి అత్యంత విలువైన తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి ఆశయానికి చావులేదు. వారి త్యాగాలు ఎన్నటికీ వృధాకావు. ఈ త్యాగాలు బ్రహ్మాండమైన శక్తిని సృష్టిస్తాయి. కోట్లాది ప్రజా హృదయాల్లో విప్లవ జ్వాలల్ని రగిలిస్తాయి. విప్లవకారుల్ని హత్య చేయడం ద్వారా శత్రువు విప్లవాన్ని ఎన్నటికీ బలహీనపర్చలేడు. వారి నెత్తుటి ధారల నుండి అసంఖ్యాక విప్లవకారులు పుట్టుకొస్తారు. భారత విప్లవాన్ని, ప్రజాయుద్ధాన్ని గెంతు రూపంలో అభివృద్ధి చేయడంలో తమ వంతు పాత్రను నెరవేర్చిన ఈ గొప్ప అమరవీరులను నిత్యం స్మరించుకుందాం. ఈ దేశ వర్గపోరాటాల చరిత్ర పుటల్లో ఆచంద్రతారార్కం వీరు మనకు ప్రేరణను అందిస్తూనే ఉంటారు. భారత ప్రజాయుద్ధంలో వేగుచుక్కలై పథనిర్దేశం చేస్తూనే ఉంటారు. వారందరినీ పేరుపేరునా స్మరించుకుంటూ వారి ఆశయసాధన కోసం మొక్కవోని దీక్షతో పోరాడుతామని, వర్గ పోరాటాన్ని, ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేస్తూ శత్రువు సాగిస్తున్న విప్లవ ప్రతీఘాతుక ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను ఓడిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.

విప్లవోద్యమ అభివృద్ధికి అంతిమ శ్వాస వరకూ కృషి చేసి అమరులైనవారిలో పార్టీ అత్యున్నత నాయకత్వ సంస్థ కేంద్రకమిటీ సభ్యుల నుంచీ మొదలుకొని సాధారణ పార్టీ సభ్యుల వరకు, ప్రజా సంఘాల నాయకుల నుంచీ సాధారణ కార్యకర్తల వరకు, ప్రజా

---

అంతేకాక 2వేల మంది శత్రు బలగాలను నిర్మూలించి, 2,500 ఆయుధాలను, లక్షకు పైగా తూటాలను స్వాధీనం చేసుకోవడం వందలాది మంది భూస్వాములను, ప్రజా శత్రువులను, అభివృద్ధి నిరోధకులను, శత్రు ఏజెంట్లను, ఇన్‌ఫార్మర్లను, కోవర్టులను, సల్వాజుడుం, సేంద్ర, నాగరిక్ సురక్షా సమితి, భూమిసేన వంటి వివిధ ప్రైవేట్ సైన్యాలు, సోషల్ ఫాసిస్టు హర్మద్‌వాహిని, శాంతిసేన గూండాలు, గూండా నాయకులు, వివిధ బూర్జువా, రివిజనిస్టు పార్టీలకు చెందిన క్రూరమైన రాజకీయ నాయకులు మట్టిగరవడం.

- ☆ వ్యూహాత్మక ప్రాంతంలో శత్రు అధికారాన్ని ధ్వంసం చేసిన చోట పంచాయితీ, ఏరియా, జిల్లాస్థాయి విప్లవ ప్రజా కమిటీల నిర్మాణానికి పిఎల్‌జిఏ ఒక అద్భుతమైన సాధనంగా తోడ్పడడం.
- ☆ రాజకీయ, నిర్మాణ, ప్రచార, రక్షణ, ఉత్పత్తి కర్తవ్యాల నిర్వహణ కోసం ప్రధాన సాధనంగా తోడ్పడడం.
- ☆ అంతర్జాతీయంగా, దేశీయంగా పీడిత-తాడిత ప్రజలకు, పీడిత జాతులకు భారతదేశపు ఎర్రసైన్య డిటాచ్‌మెంట్ - పిఎల్‌జిఏ ఒక ఆశాదీపంగా నిలవడం.
- ☆ ఆకాశంలో సగమైన మహిళా లోకాన్ని మేల్కొల్పి, పోరాటంలో తమ సగభాగాన్ని తాము స్వంతం చేసుకునే వైపుగా రాజకీయ, నిర్మాణ, సైనిక, సాంస్కృతిక తదితర రంగాలన్నిటా అభివృద్ధి చేయడం, శ్రామిక మహిళా స్వావలంబనకు తోడ్పడడం.

**కామ్రేడ్స్,**

నేడు పిఎల్‌జిఏ లేకుండా భారతదేశంలో ప్రజాయుద్ధాన్ని ఊహించడమే సాధ్యం కాదు. పిఎల్‌జిఏ అనేది విప్లవ రాజకీయ సైన్యం కావడం వల్ల, అది సిపిఐ (మావోయిస్టు) నాయకత్వంలో పనిచేస్తూ, పీడిత ప్రజలతో మమేకం కావడం ద్వారా మాత్రమే అది బలమైన శక్తిగా అభివృద్ధి చెందగలుగుతోంది. ప్రజాయుద్ధంలో పిఎల్‌జిఏ సాధించిన ఈ విజయాల నుంచి మనం నేర్చుకోవాలి. శత్రువుతో సాగిన అనేక సమరాలలో పిఎల్‌జిఏ కొన్ని ఓటములు కూడా పొందింది. వీటి నుంచి గుణపాఠాలు తీసుకొని దృఢసంకల్పంతో మన కార్యాచరణలో నిర్ణయాత్మకమైన మార్పును సాధించడం కోసం క్రియాశీలంగా కృషి చేయాలి. రానున్న దశాబ్ద కాలంలో విజయాలను ద్విగుణీకృతం చేయడానికి నడుం బిగించాలి. పీడిత వర్గాల నుంచి, సెక్షన్ల నుంచి ప్రత్యేకించి పునాది వర్గాల నుంచి యువతీ యువకుల్ని పిఎల్‌జిఏలో చేరాల్సిందిగా రాజకీయంగా పురికొల్పాలి. కష్టాలు, కడగండ్లు, దోపిడి, పీడన, అణచివేతల నుంచి విముక్తి పొందడానికి ప్రజాయుద్ధం తప్ప మరో మార్గం లేదని వారికి చాటిచెప్పాలి. బూటకపు ఎన్నికల తంతు ద్వారా ఒరిగేదేమీ లేదని, నాలుగు పీడిత వర్గాల నాయకత్వంలో ప్రత్యామ్నాయ నూతన ప్రజాస్వామిక రాజ్యాన్ని ఏర్పరచేందుకు వేలాదిగా, లక్షలాదిగా ప్రజాసైన్యంలో చేరాలని పిలుపు నివ్వాలి. సాహసించి పోరాడుదాం! నేడు విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను ఓడిద్దాం! అంతిమ విజయం ప్రజలదే! ★

మిలీషియా కార్యకర్తలు, నూతనంగా ఆవిర్భవిస్తోన్న ప్రజల ప్రత్యామ్నాయ రాజ్యాధికార అంగాలైన విప్లవ ప్రజా కమిటీల నాయకులు, సానుభూతిపరులు, మేధావులు, కళాకారులు, బాలలు తదితరులు ఉన్నారు. వారిలో సగానికి పైగా కామ్రేడ్స్ ఫాసిస్టు సల్వాజుడుం, సేంద్ర, నాగరిక్ సురక్షా సమితి, హర్మద్ వాహిని, శాంతి కమిటీ వంటి విప్లవ ప్రతీఘాతుక గూండా బలగాలు, ఆపరేషన్ గ్రీన్ హంట్ వంటి కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ఆపరేషన్లు సృష్టిస్తోన్న తెల్ల బీభత్సంలో బలైన స్త్రీలు, పురుషులు, పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఆదివాసీ విప్లవ ప్రజానీకమే ఉండడం గమనార్హం. వీరందరి త్యాగఫలితంగానే ప్రజాయుద్ధం పురోగమిస్తోంది. మన దేశంలోని విశాలమైన అడవులు, మైదానాలు, పట్టణాలు, నగరాలు అరుణారుణం అయ్యాయి. వీరి దృఢ సంకల్పం, అంకిత భావం, త్యాగాల ఫలితంగానే భారత విప్లవం అంతర్జాతీయ సోషలిస్టు విప్లవంలో భాగంగా పురోగమిస్తున్నది.

20వ శతాబ్దం చివరి సంవత్సరంలో అంటే 1999 డిసెంబర్ 2న కామ్రేడ్స్ శ్యాం (నల్లా ఆదిరెడ్డి), మహేష్ (సంతోష్ రెడ్డి), మురళి (శీలం రమేష్)లు ఆంధ్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) పన్నిన కోవర్టు కుట్రలో చిక్కుకొని శత్రు చేతజిక్కి బూటకపు ఎదురుకాల్పుల్లో హత్యకు గురైనారు. వీరి మరణంతో భారతదేశంలో మావోయిస్టుల నడ్డి విరిగిందని, శత్రువు తెగ మురిశాడు. కానీ వేలు, లక్షల సంఖ్యలో వారి వారసుల్ని తయారు చేయాలనీ, వారి విప్లవ స్ఫూర్తితో ఉద్యమాన్ని పురోగమింపజేయాలనీ పార్టీ పిలుపు నిచ్చింది. వారి ఆశయాల సాధనకై దృఢసంకల్పంతో నడుం బిగించింది. శత్రువు కలల్ని కల్లలు చేస్తూ సరిగ్గా ఒక సంవత్సరానికి అంటే 2000 డిసెంబర్ 2న ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పి.ఎల్.జి.ఏ.) ఆవిర్భవించింది. భారత విప్లవ మహోపాధ్యాయులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హాయ్ చటర్జీల కలల్ని సాకారం చేస్తూ, భారతదేశంలో సాయుధ పోరాటాన్ని ఎజెండాలోకి తిరిగి తీసుకొని రావడంలో ప్రముఖ పాత్ర వహించిన మన ప్రియతమ అమరవీరులు కామ్రేడ్స్ అమూల్యసేన్, చంద్రశేఖర్ దాస్, సరోజ్‌దత్తా, సుశీతల్‌రాయ్ చౌదరి, బాబూలాల్ విశ్వకర్మ, జోహార్, జగదీష్ మాస్టర్, పంచాది కృష్ణమూర్తి, నిర్మల, వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, బాబూ భుజాసింగ్, దియా సింగ్, అప్పూ, వర్గీస్‌ల ఆశయాల సాధన కోసం, నక్సల్బరీ సాయుధ పోరాటం తాత్కాలిక వెనకంజ తర్వాత తిరిగి ఉద్యమాన్ని ఉన్నతస్థాయికి అభివృద్ధి చేయడంలో మహత్తరమైన పాత్ర పోషించిన కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి, పులి అంజయ్య, ప్రకాష్ మాస్టర్, కృష్ణసింగ్, శ్రీకాంత్, భక్తిదా, దేవిడ్, సూర్యం, మహేంద్రసింగ్, స్నేహలత తదితర వందలాది నాయకులు, ఏపిలో తమ సాహసిక చర్యలతో శత్రు గుండెల్లో కలవరం పుట్టించి వీరోచితంగా అమరులైన స్పెషల్ యాక్షన్ టీం కామ్రేడ్స్ జహీర్, కృష్ణ, శంకర్, ప్రవీణ్, లక్ష్మణ్ తదితర వేలాది మంది కమ్యూనిస్టు యోధులు, ప్రజల బలిదానాలు, త్యాగాల స్ఫూర్తితో, భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలనే వారి చిరకాల స్వప్నాన్ని నిజం చేయటానికి ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ) రెక్కతొడిగింది. ఈ దశాబ్ద కాలంలో విప్లవోద్యమం ఎన్ని తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ అనేక గొప్ప విజయాలు సాధించింది. విప్లవోద్యమం అనేక గెంతులతో అభివృద్ధి పథంలో పురోగమించింది. ఈ పురోగమనం శత్రువు బలగాలను గట్టిదెబ్బలు తీస్తూ సాగించిన అనేక సమరాలు, ప్రజా ప్రతిఘటనా పోరాటాలు, ప్రజా తిరుగుబాట్లు, ప్రజా ఉద్యమాలు, ఆందోళనల ద్వారానే సాధ్యమైంది. తద్వారా విప్లవోద్యమం అనేక తీవ్రమైన నష్టాలను చవిచూసినప్పటికీ అది పటిష్టమవుతూ అనేకానేక ప్రాంతాలకు విస్తరిస్తూ ముందుకుపోయింది.

> సోషలిజం కోసం నాటిన
> విత్తనాల్లాంటివాళ్లం మేం
> ఓ వసంత సుప్రభాతాన
> ప్రపంచవ్యాప్తంగా మేం మొలకలేస్తాం
> స్వేచ్ఛా మానవుడు ఉదయిస్తాడానాడు
> మానవత వికసిస్తుందినాడు
>
> **– జూలియస్ ఫ్యూజిక్**

ఈ దశాబ్ద కాలంలో దాదాపు 2600 మంది కామ్రేడ్స్, ప్రజలు భారత ప్రజాయుద్ధంలో అశువులు బాశారు. ఇందులో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ, రాష్ట్ర కమిటీల సభ్యులు గణనీయమైన సంఖ్యలోనే అమరులయ్యారు. అమరులైన కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్రస్థాయి కేడర్లలో చాలా మంది దాదాపు మూడు దశాబ్దాల విప్లవోద్యమ నిర్మాణ అనుభవం ఉన్నవారే. వీరు ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో విశిష్టానుభవాన్ని గడించినవారే. కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ వడ్కాపూర్ చంద్రమౌళి, కామ్రేడ్ సందె రాజమౌళి, కేంద్ర ఇంటెలిజెన్స్ డైరెక్టర్ కామ్రేడ్ పటేల్ సుధాకర్ సైనికరంగంలో మంచి నైపుణ్యం సంపాదించినవారు. కామ్రేడ్ చెరుకూరి రాజకుమార్ పార్టీ సిద్ధాంతకర్తలలో ఒకరిగా ఉండి పార్టీ అధికార ప్రతినిధిగా 'ఆజాద్' పేరుతో సుపరిచితుడయ్యాడు. వీరు బూటకపు ఎదురుకాల్పుల్లో అసువులు బాశారు. కామ్రేడ్ కరంసింగ్, కామ్రేడ్ అజయ్‌దా, కామ్రేడ్ అనురాధ గాంధీలు అనారోగ్యంతో కన్నుమూశారు. వీరిలో కామ్రేడ్ కరంసింగ్, కామ్రేడ్ అజయ్‌దాలు విశేష ఉద్యమ అనుభవం కలిగిన నక్సల్బరీ తరం నాయకులు. కాగా, కామ్రేడ్ అనురాధ గాంధీ నక్సల్బరీ రాజకీయాలతో ప్రభావితం అయి మహిళా రంగంలో ప్రత్యేక అనుభవాన్ని గడిస్తూ పార్టీ ఏర్పాటు చేసిన కేంద్ర మహిళా సబ్–కమిటీకి నాయకత్వం వహించింది.

# భారత విప్లవ నేతలు కామ్రేడ్స్ శ్యామ్, మహేష్, మురళిల

# అమరత్వాన్ని ఎత్తిపడదాం!

విప్లవోద్యమ చరిత్రలో తమ నులివెచ్చని రక్తాన్ని త్యాగం చేసి ఎర్రజెండాకు మరింత వన్నె తెచ్చిన నాయకులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలు. నక్సల్బరీ అనంతరం మూడు దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో భాగమై, భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు దీర్ఘకాల ప్రజాయుద్ధ సూత్రాలను అన్వయించి, దాదాపు రెండు దశాబ్దాలకు పైగా సాయుధ పోరాట నిర్మాణంలో స్వయంగా పాలుపంచుకొని నిరంతరం ప్రజలను అంటిపెట్టుకుని ఉద్యమాన్ని ఉన్నతస్థాయికి పెంపొందించారు. వారు రెండు పదుల జీవితం నుండి నాలుగు పదుల జీవితం వరకూ వెనుదిరిగి చూడకుండా నమ్మిన ఆశయం కోసం విప్లవోత్తేజం ఉట్టిపడేలా ఆదర్శంగా మెలిగారు. వీరు ముగ్గురూ ఆంధ్రప్రదేశ్ రాడికల్ విద్యార్థి ఉద్యమంలో చేరి, విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించి ముందుకు నడిపారు. రైతాంగ విప్లవోద్యమంలో ముందు పీఠీన నిలిచారు. 70వ దశకంలో మునుపటి సిపిఐ (ఎం-ఎల్) అనుసరించిన దుందుడుకువాదం నుండి ఉద్యమాన్ని బయటపడేసి పార్టీని ప్రజాపంథా బాట పట్టించడంలో వీరి కృషి ప్రముఖమైంది. కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు, అనేక సమస్యలపై రైతాంగ పోరాటాలకు నాయకత్వాన్ని అందించి నూతన పర్‌స్పెక్టివ్ ప్రాంతాల ఉద్యమానికి పదును పెట్టి భారత విప్లవ నేతలుగా ఎదిగారు. కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, ప్రజాస్వామ్య వుద్యమాలకు నాయకత్వం వహించారు. రాజకీయ, సైద్ధాంతిక అంశాలను అధ్యయనం చేసి వుద్యమానికి అన్వయించి పార్టీ, రైతాంగ గెరిల్లా దళాల, ప్రజా శ్రేణుల మన్ననలను చూరగొన్నారు.

### జగిత్యాల జైత్రయాత్ర చరిత్రకిచ్చిన అమూల్య కానుక

### కామ్రేడ్ నల్లా ఆదిరెడ్డి (శ్యాం)

కామ్రేడ్ శ్యాం(45) జగిత్యాల జైత్రయాత్ర నుండి ఎగిసిన పోరుకెరటం. జగిత్యాలకు జన్మనిచ్చిన కరీంనగర్ జిల్లాలోని కొత్తగట్టు గ్రామంలో ఆయన పుట్టాడు. నక్సల్బరీ, శ్రీకాకుళాల ప్రేరణతో విప్లవాల బాట పట్టిన విద్యార్థుల్లో ఆయన ఒకరు. 1974-75లో రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్.ఎస్.యు.)లో భాగమై కరీంనగర్ విద్యార్థి శక్తిగా ఎదిగాడు. ఎమర్జెన్సీ కాలంలో డిగ్రీ చదువును మధ్యలోనే వదిలేసి పూర్తికాలం కార్యకర్తగా రహస్య జీవితంలోకి వచ్చాడు. కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాల్లో పనిచేసి జగిత్యాల జైత్రయాత్రకు దారులు వేసినవారిలో ఒకరిగా నిలిచాడు. 1978లో కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శి అయ్యాడు. ఈ రెండు జిల్లాలు విడిపోయిన తర్వాత ఆదిలాబాద్ మొదటి జిల్లా కమిటీకి కార్యదర్శి అయ్యాడు. 1980లో రాష్ట్ర కమిటీ సభ్యుడై, 1984లో రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయ్యాడు. విద్యార్థి, రైతాంగ పోరాటాల్లో, నిర్మాణంలో విశేషమైన అనుభవాన్ని గడించిన ఆయన సింగరేణి ఉద్యమానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించి కార్మిక రంగంలోనూ విశేషమైన కృషి చేశాడు. 1984 నాటికి ఉద్యమం గణనీయంగా అభివృద్ధి చెందింది. ఉద్యమాన్ని ఎదిగించే క్రమంలో 1986లో కామ్రేడ్ శ్యాం శత్రుచేత చిక్కి జైలు పాలయ్యాడు. రెండేళ్ల జైలు జీవితం తర్వాత వీరోచితంగా జైలు నుండి తప్పించుకుని ఉద్యమంలో భాగమయ్యాడు. 1990లో కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడయ్యాడు.

పార్టీ ఎదుర్కున్న రెండు సంక్షోభాలనూ ఓడించి పార్టీని ఐక్యంగా నిలబెట్టడానికి విశేషమైన కృషి చేసిన ముఖ్యుల్లో కామ్రేడ్ శ్యాం ఒకరు. కె.ఎస్. పార్టీ నుండి బహిష్కృతుడైన తర్వాత కొత్తతరం నాయకత్వం త్వరలోనే చేతులెత్తేస్తుందనే ఎద్దేవాను తిప్పికొడుతూ సైద్ధాంతికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందిన నాయకత్వ టీంలో కామ్రేడ్ శ్యాం ఒకరు. 1995లో జరిగిన అఖిల భారత ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కేంద్ర కమిటీకి ఎన్నికయి కార్యదర్శివర్గంలో సభ్యుడయ్యాడు.

సి.ఓ.సి. ఆధ్వర్యంలో ప్రారంభమైన మిలటరీ పత్రిక 'జంగ్' సంపాదక మండలి సభ్యుడిగా పనిచేశాడు. 1995 అఖిల భారత స్పెషల్ కాన్ఫరెన్స్‌కు పార్టీ బేసిక్ డాక్యుమెంట్లు, రాజకీయ తీర్మానం, రాజకీయ నిర్మాణ సమీక్షలను రూపొందించడంలో, గెరిల్లాజోన్ల ఆచరణను సమీక్షించడంలో తన పాత్ర నిర్వహించాడు. ఈ క్రమంలో పార్టీలో ఎదిగి వస్తున్న కొత్తతరం నాయకత్వ టీంలో ఒకడిగా ఎదిగాడు.

నిశితమైన పరిశీలన, నిర్మొహమాటంగా మాట్లాడడం, సాదాసీదా జీవితం, సాహసం, కామ్రేడ్స్ యెడల అనురాగం, నిస్వార్థ ఆచరణతో కేడర్ల ఆదరాభిమానాల్ని చూరగొన్నాడు.

90వ దశకం మధ్యకాలంలో వివిధ పోస్టు మాడర్నిస్టు ధోరణులు, అస్తిత్వ ఉద్యమాలు తలెత్తి మార్క్సిజానికి కాలం చెల్లిపోయిందనీ, మార్క్సిజంలో ఖాళీలు వున్నాయనీ, మహిళా, కుల సమస్యలను విప్లవోద్యమం పట్టించుకోలేదనే వాదనలు బయలు దేరాయి. ఈ వాదనలను తిప్పికొట్టి మార్క్సిజాన్ని ఎత్తిపడుతూ కామ్రేడ్ శ్యాం రచనలు చేశాడు. ప్రత్యేక తెలంగాణా సమస్యను అధ్యయనం చేసి అవసరమైన ఎత్తుగడలను రూపొందించడానికి కేంద్ర కమిటీ ఏర్పరిచిన టీంకు నేతృత్వం వహించాడు. 1998లో ఉదారవాద మేధావులతో కామ్రేడ్ మహేష్‌తో కలిసి చర్చలు జరిపి వారి అవగాహనలోని లోపాలను ఎత్తి చూపాడు. వుద్యమం నుండి జరుగుతున్న లోపాలను అంగీకరించి సరిదిద్దుకుంటామని హామీనిచ్చి, తప్పులను పార్టీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లడానికి ఒక సర్క్యులర్ రూపొందించాడు.

ఉత్తర తెలంగాణా ఉద్యమాన్ని గెరిల్లాజోన్ ఉద్యమంగా ఎదిగించడంలో కామ్రేడ్ శ్యాం పాత్ర కీలకమైనది. కేంద్ర కమిటీ సెక్రటేరియట్ సభ్యుడిగా ఉత్తర తెలంగాణా వుద్యమానికీ, ఆంధ్రప్రదేశ్ ఉద్యమానికీ మార్గదర్శకత్వం అందించాడు. ఆనాడు రాష్ట్రాన్ని చంద్రబాబు ప్రపంచబ్యాంకు సంస్కరణలకు ప్రయోగశాలగా మార్చినప్పుడు దానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను ఉద్యమింప

జేయడంలో తన పాత్ర ముఖ్యమైనది.

### దొడ్డి కొమురయ్య ఒడిపిన రక్తాన్ని దోసిళ్లకెత్తుకొని పోరు విత్తనాలుగ జల్లిన కామ్రేడ్ ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి (మహేష్)

వీర తెలంగాణా పోరుకు తొలి నెత్తుటిని చిందించిన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య పుట్టిన వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో 1960 జూలై 17న కామ్రేడ్ మహేష్ (ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి) ఒక ధనిక రైతు కుటుంబంలో పుట్టాడు. పోరు వారసత్వాన్ని నిలుపుకున్న ఆ గ్రామం మలి తెలంగాణా పోరుకు తిరిగి స్పందించింది. పుల్లారెడ్డి తదితరుల మితవాద రాజకీయాలను వ్యతిరేకించి గ్రామంలో పీపుల్స్‌వార్ రాజకీయాలను వ్యాపింపజేసిన తొలితరంలో కామ్రేడ్ మహేష్ ఒకరు. వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బి.ఎస్సీ చదువుతూ రాడికల్ విద్యార్థి నాయకుడయ్యాడు. అక్కడే పూర్తి కార్యకర్తగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎస్సీ.(టెక్)లో చేరాడు. జార్జిరెడ్డి అమరత్వం తర్వాత 7, 8 యేళ్ల నుంచి నెలకొన్న స్తబ్దతను బద్దలు కొట్టాడు. రాష్ట్ర రాజధానిని విప్లవ విద్యార్థి ఉద్యమ కేంద్రంగా అభివృద్ధి చేశాడు. 1981లో ఏర్పడిన మొదటి జంట నగరాల కమిటీలో సభ్యుడయ్యాడు. 1984 జనవరిలో ఆనాటి పార్టీ నాయకుడు కె.ఎస్.ను జైలు నుండి విడిపించిన చర్యలో కామ్రేడ్ మహేష్ ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆ తర్వాత ఆయనను పోలీసులు అరెస్టు చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. బెయిల్‌పై విడుదలైన వెంటనే విప్లవ కార్యకలాపాలలోకి దిగాడు. 1984 చివరలో ఖమ్మం జిల్లా బాధ్యుడిగా వెళ్లాడు. ఖమ్మం అటవీ ప్రాంతాన్ని సర్వే చేసి అక్కడ ఉద్యమానికి పునాదులు వేశాడు. 1985లో అరెస్టయి అయిదున్నరేళ్లు వంటరిఖైదులో మగ్గాడు. జైలును రాజకీయ పాఠశాలగా మలిచి తను రాజకీయంగా అభివృద్ధి చెంది, మిగతా కామ్రేడ్స్ అభివృద్ధికి కృషి చేసి మరింత పరిపక్వత చెందిన నాయకుడిగా 1990లో విడుదలయ్యాడు. 1991లో ఏర్పడిన మొదటి ఉత్తర తెలంగాణా ఫారెస్ట్ డివిజనల్ కమిటీకి కార్యదర్శిగా, రీజనల్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టాడు. 1992లో రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యాడు. దక్షిణ తెలంగాణాలో జరిగిన నాయకత్వ నష్టాల రీత్యా 1993లో దక్షిణ తెలంగాణా రీజనల్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలను స్వీకరించి ఉద్యమాభివృద్ధికి కృషి చేశాడు. 1995లో జరిగిన 14వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయ్యాడు. అదే సంవత్సరం జరిగిన అఖిల భారత ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. కేంద్రకమిటీ సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, తమిళనాడు ఉద్యమానికి కూడా మార్గదర్శకత్వం వహించాడు.

1997లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రాన్ని ప్రపంచబ్యాంకుకు ప్రయోగశాలగా చేశాడు. విజన్ 2020 పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి పూనుకున్నాడు. ఈ విధానాలను ప్రజలకు అర్థం చేయించడానికి రాష్ట్ర కమిటీ చేపట్టిన కార్యక్రమాలకు కామ్రేడ్ మహేష్ నాయకత్వం వహించాడు. పార్టీలో పెరుగుతున్న కార్మికవర్గేతర ధోరణులను పారదోలడం కోసం 1999లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన దిద్దుబాటు ఉద్యమానికి నాయకత్వం వహించి పార్టీకి విలువైన అనుభవాన్నిచ్చాడు. ప్రజా సంఘాలను బలోపేతం చేయడానికి అవి ఎదుర్కుంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి తీవ్రమైన కృషి చేశాడు. పౌరహక్కుల ఉద్యమం పరిధి, నిబద్ధత, నిమగ్నతలపై మొత్తం పార్టీకి ఒక స్పష్టతనిచ్చాడు. ఉదారవాద మేధావుల పరిమితుల్ని వివరించి, వారి తప్పుడు అభిప్రాయాలను ఓడించడానికి చేసిన సైద్ధాంతిక కృషిలో తన పాత్ర ప్రధానమైంది. మితవాద అవకాశవాదానికి వ్యతిరేకంగా ఆయన చేసిన రాజకీయ పోరాటం చెప్పుకోదగినది. పార్టీ సిద్ధాంతంపై, ఆచరణపై కువిమర్శలు చేస్తూ బాలగోపాల్ రాసిన 'చీకటి కోణాలు'కు జవాబుగా పార్టీ తరుపున 'చీకటి దారి' పుస్తకం రాయడంలో కామ్రేడ్ శ్యాంతో పాటు కామ్రేడ్ మహేష్‌ది ముఖ్యమైన పాత్ర.

### కత్తుల వంతెనపై కాలాన్ని నడిపించిన కామ్రేడ్ శీలం నరేష్ (మురళి)

ఉత్తర తెలంగాణ ఉద్యమం 1995 నుంచి ప్రత్యేక జోనల్ వుద్యమంగా ఏర్పడి ముందుకు సాగింది. 1997లో కామ్రేడ్ మురళి (శీలం నరేష్) ఎన్‌టి ఎస్‌జడ్‌సికి కార్యదర్శి అయ్యాడు. కామ్రేడ్ మురళి (39) కరీంనగర్ జిల్లా జగిత్యాల పట్టణంలో పుట్టాడు. సిరిసిల్లాలో పాలిటెక్నిక్ చదువుతూ ఆర్.ఎస్.యు.లో భాగమయ్యాడు.

1982లో వృత్తి విప్లవకారుడయ్యాడు. 1984లో నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు. 1985 నుండి మొదలైన నిర్బంధ కేంపెయిన్‌లో పోలీసు, పారా మిలటరీ మోహరింపులు, ఎన్‌కౌంటర్లు, దాడుల నడుమ చాకచక్యంగా తాను ప్రతిఘటిస్తూ తోటి కామ్రేడ్స్‌ను ప్రతిఘటింప జేస్తూ అనుభవజ్ఞుడైన సేనానిగా ఎదిగాడు. నిత్య నిర్బంధంలోనే ప్రజలను పార్టీ వెనుక సమీకృతులను చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. 1987లో జిల్లా కార్యదర్శిగానూ, రీజనల్ కమిటీ సభ్యుడిగానూ ఎంపికయ్యాడు. తన ప్రత్యక్ష మార్గదర్శకత్వంలో నిజామాబాద్, కరీంనగర్ జిల్లా ఉద్యమాలు మరింతగా అభివృద్ధి చెందాయి. 1989లో ఉత్తర తెలంగాణా రీజనల్ కమిటీ కార్యదర్శి అయ్యాడు. ఈ కాలంలో శత్రు దాడులను తిప్పికొట్టడానికి కామ్రేడ్ మురళి చూపిన చొరవ ప్రత్యేకంగా చెప్పుకోదగినది. ఈ కాలంలోనే ఉత్తర తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలు గెరిల్లా జోన్లుగా అభివృద్ధి చెందాయి. 90 నాటి వెసులుబాటు కాలంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. ఉవ్వెత్తున ఎగిసిన ప్రజా ప్రభంజనాన్ని ప్రభుత్వ వ్యతిరేక పోరాట దిశగా మలచడంలో తను ముఖ్యమైన పాత్ర వహించాడు.

1990లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్లీనంలో కామ్రేడ్ మురళి రాష్ట్ర కమిటీలోకి ఎన్నికయ్యాడు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉత్తర తెలంగాణా పోరాట అనుభవాల వెలుగులో మిగతా ప్రాంతాల్లో వర్గపోరాటాన్ని తీవ్రతరం చేయడానికి తగిన నిర్ణయాలు చేయడంలో మంచి పాత్రను పోషించాడు. తాను రీజనల్ కమిటీ కార్యదర్శిగా వున్న 1989-95 కాలంలో రెండవ అప్రకటిత యుద్ధం నడుమనే ఉద్యమం నిలదొక్కుకుని నష్టాలను పూరించుకొని ముందుకు సాగింది. 1995లో జరిగిన అఖిల భారత ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కేంద్రకమిటీ ప్రత్యామ్నాయ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 1997లో ఉత్తర తెలంగాణా స్పెషల్ జోనల్ కమిటీకి కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యుడుగా అయ్యాడు. 1990-96 కాలంలో తీవ్రమైన బీభత్సం నడుమనే ఉద్యమం అభివృద్ధి కావడంతో దిక్కుతోచని శత్రువు ఓటమిని అంగీకరించక మరో దాడికి సిద్ధం అయ్యాడు. ఈ నిర్బంధం మధ్యలో వుద్యమాన్ని నిలబెట్టడానికి కామ్రేడ్ మురళి తీవ్రంగా కృషి చేశాడు.

# తొలి పిఎల్‌జిఏ దశకంలో ప్రజాయుద్ధంలో అమరులైన భారత విప్లవ నేతలు

## నక్సల్బరీ తరం నాయకుడు కామ్రేడ్ కరంసింగ్

కామ్రేడ్ షంషేర్ సింగ్ షేరి (కరంసింగ్) భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీలోనూ, పొలిట్‌బ్యూరోలోనూ సభ్యుడు. 2005 అక్టోబర్ 30న తన 65వ యేట సెరిబ్రల్ మలేరియా, పచ్చ కామెర్ల వంటి వ్యాధులకు గురై తుదిశ్వాస విడిచాడు. ఆయన 40 సంవత్సరాలకు పైగా విప్లవోద్యమంలో పనిచేశాడు. ఆయన అమరత్వంతో పార్టీ, భారత విప్లవం రెండు తరాల కమ్యూనిస్టు విప్లవకారులను చూసిన ఒక అనుభవజ్ఞుడయిన విప్లవ నాయకుడిని కోల్పోయింది.

కామ్రేడ్ షేరి పంజాబ్ రాష్ట్రం సంగ్రూర్ జిల్లాలో ఖోకర్ కలాన్ గ్రామంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాడి అమరుడైన ఉధంసింగ్ ఈ ప్రాంతం వాడే. కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వంలో సాయుధ పెప్సు కౌలు ఉద్యమానికి కూడా ఇదే కేంద్రం.

1964లో బి.ఏ. పూర్తి చేసాడు. చదువుకునే క్రమంలో పంజాబ్ స్టూడెంట్స్ యూనియన్ (పిఎస్‌యు)లో చేరి దానికి నాయకుడిగా ఎదిగాడు. 1968 డిసెంబర్‌లో పిఎస్‌యు మొదటి ప్రధాన కార్యదర్శి దర్శన్ బాగీ అరెస్టయిన తర్వాత దానికి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

1969 ఏప్రిల్‌లో ఏర్పాటైన సి.పి.ఐ. (ఎం.ఎల్.)లో చేరి అజ్ఞాతవాసంలోకి వెళ్లాడు. పంజాబ్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. డిఎస్‌పి సికందర్ సింగ్ నిర్మూలనతో సహా పాటియాలా జిల్లా, సంగ్రూర్ జిల్లాల్లో ఆ కాలంలో జరిగిన అన్ని గెరిల్లా చర్యలలోనూ ఆయన పాల్గొన్నాడు. కామ్రేడ్ షేరి కోసం పోలీసుల వేట ప్రారంభమైంది. తన జీవన సహచరిని, కుటుంబాన్ని, బంధువుల్ని తీవ్ర వేధింపులకూ, చిత్రహింసలకూ గురిచేశారు. నిర్బంధం ఆయనను మరింత కాకలు తీర్చింది.

నక్సల్బరీ విప్లవ వెల్లువ వెనుకపట్టు పట్టిన తర్వాత పార్టీ చీలికలకు గురికాగా కామ్రేడ్ షేరి 1974లో యుసిసిఆర్ఐ (మా.లె.)లో చేరినా, దాని మితవాద సంస్కరణవాద పంథాను వ్యతిరేకించే క్రమంలో 1983లో ఆర్‌సిసిఐ (మాలె)కి ఆయన వ్యవస్థాపక కార్యదర్శి అయ్యాడు. పంజాబ్‌లో సామ్రాజ్యవాద ప్రాయోజిత హరిత విప్లవం ఫలితంగా ముందుకు వచ్చిన రివిజనిస్టు ధోరణులతో కామ్రేడ్ షేరి పోరాడాడు. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని దృఢంగా ఎత్తిపట్టాడు. 1992లో ఆర్‌సిసిఐ (మాలె) రెండు గ్రూపులుగా చీలిపోగా, ఆయన నాయకత్వంలోని ఆర్‌సిసిఐ (మావోయిస్టు) సీకంపోసా (దక్షిణాసియా కమ్యూనిస్టు పార్టీల, సంస్థల సమన్వయ కమిటీ)ని ఏర్పాటు చేయడంలోనూ, ఎంసిసి, పీపుల్స్‌వార్ పార్టీల మధ్య జరిగిన ఘర్షణలను ఆపడంలోనూ అభినందనీయమైన పాత్ర వహించింది. 2003 జనవరిలో ఆర్‌సిసిఐ (మావోయిస్టు), ఎంసిసిలు ఐక్యమై ఎంసిసిఐ ఆవిర్భవించింది. కామ్రేడ్ షేరీ ఎంసిసిఐ కేంద్రకమిటీ సభ్యుడయ్యాడు. వివిధ విప్లవ గ్రూపుల ఐక్యత కోసం ఎంసిసిఐ చేపట్టిన కృషిలో ప్రముఖ పాత్ర వహించాడు. ఐక్యతా డాక్యుమెంట్ల తయారీలో ఆయన కృషి ఉంది. 2004 సెప్టెంబర్ 21న ఎంసిసిఐ, పీపుల్స్‌వార్ పార్టీల కేంద్రకమిటీలు రెండూ కలిసిన మొదటి సమావేశంలో ఆయన సిపిఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యునిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎన్నికయ్యాడు. ఆ బాధ్యతలు నిర్వహిస్తూనే అమరుడయ్యాడు. 63 సంవత్సరాల వయసులో కూడా ఆయన యువకుడిలా ఉండేవాడు. కామ్రేడ్ షేరి మరణం భారత విప్లవోద్యమానికే కాక అంతర్జాతీయ మావోయిస్టు శక్తులకు కూడా పెద్ద నష్టం.

## నక్సల్బరీ తరం నేత కామ్రేడ్ అజయ్ (పరిమళ్ సేన్)

సి.పి.ఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యుడూ, పార్టీలోని నక్సల్బరీ తరానికి చెందిన విశేషానుభవం గల నేతల్లో ఒకరైన కామ్రేడ్ అజయ్ (పరిమళ్ సేన్) సెరిబ్రల్ మలేరియా వల్ల 2007, ఆగస్టు 15న తుదిశ్వాస విడిచారు. 64 సంవత్సరాల వయస్సు పైబడిన కామ్రేడ్ పరిమళ్‌సేన్ 1970లలో అలిన్‌గాను, ఆ తర్వాత అమరుడయ్యే వరకు అజయ్ గానూ చిరపరిచితుడు.

కామ్రేడ్ పరిమళ్‌సేన్ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు రాజకీయాల పట్ల ఆకర్షితుడయ్యాడు. సి.పి.ఐ (ఎం-ఎల్) పార్టీ నాయకత్వంలోని నక్సల్బరీ విప్లవోద్యమంలో నేరుగా పాల్గొన్నాడు. ఆయన ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్.కాం. పట్టా పుచ్చుకున్నాడు. మావో నాయకత్వంలోని సి.పి.సి నిర్వహించిన గ్రేట్ డిబేట్‌తో ఉత్తేజితుడై డాంగే నాయకత్వంలోని సి.పి.ఐ.తో విభేదించి సి.పి.ఐ. (ఎం)లో, ఆ తర్వాత వందలాది నిజమైన కమ్యూనిస్టుల వలె నక్సల్బరీ విప్లవ స్రవంతిలో చేరాడు. కలకత్తా నగరంలో ఆనాడు డల్హౌసీ స్క్వేర్‌గా పేరు పడిన నేటి బి.బి.డి. బాగ్ నక్సల్బరీ రాజకీయాలకు కేంద్రంగా వుండేది. అక్కడి పార్టీ యూనిట్‌కు కామ్రేడ్ పరిమళ్ నాయకత్వం వహించాడు. తీవ్ర నిర్బంధంలో సైతం ఈ డల్హౌసి యూనిట్ కార్మికులను సమన్వయం చేయటంలో ప్రముఖ పాత్ర వహించింది.

ఉద్యమం వెనుకపట్టు పట్టి అనేక మంది కామ్రేడ్స్ దిగజారిపోతున్న సమయంలో 1972-73లలో కామ్రేడ్ పరిమళ్ చాలా ప్రముఖ పాత్ర పోషించాడు. విప్లవ శక్తులు తిరోగమించిన ఏరియాలన్నింటా ఇందిరా గాంధీ నాయకత్వంలో తెల్ల బీభత్సం పైచేయి సాధించిన సమయమది. దృఢ నిశ్చయుడైన కామ్రేడ్ అజయ్ మరికొందరు నిబద్ధత గల విప్లవకారులతో కలిసి కొడిగడుతున్న విప్లవ జ్వాలను సజీవంగా నిలబెట్టాడు. లిన్ పియావో సమస్య మీద సి.పి.ఐ (ఎం-ఎల్) పార్టీ రెండుగా చీలిపోయినప్పుడు ఆయన మహదేవ్ ముఖర్జీ నాయకత్వంలోని సి.పి.ఐ (ఎం-ఎల్) పార్టీలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎదిగాడు. 1974లో మహదేవ్ ముఖర్జీ గ్రూపు నుంచి విడిపోయిన కొద్ది రోజులకే అరెస్టయ్యాడు. పోలీసులు తీవ్రమైన చిత్రహింసలు పెట్టారు. కలకత్తాలోని ప్రెసిడెన్సీ జైలులో వున్నప్పుడు గత తప్పుల గురించి పునరాలోచనలో పడ్డాడు. 1976లో జైలు నుండి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అది విఫలం కావడంతో ప్రత్యేకమైన జైలు గదుల్లో తీవ్ర నిర్బంధానికి గురయ్యాడు. 1977 మధ్యలో విడుదలైన వెంటనే విప్లవోద్యమంలోకి దూకాడు. విప్లవకారుల ఐక్యత కోసం తీవ్రంగా ప్రయత్నించాడు. 1978 నవంబర్‌లో స్థాపించబడిన సి.పి.ఐ (ఎం-ఎల్)

పార్టీ యూనిటీ నాయకత్వ సభ్యుల్లో ఒకరిగా ఎన్నికయ్యాడు. 1978-79లలో విద్యార్థి సమాఖ్యకు బాధ్యుడిగా వున్నాడు. నదియా జిల్లాలో జరిగిన వీరోచిత రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించాడు. హౌరా, హుగ్లీ, ఖరగ్‌పూర్, ఒరిస్సాలోని బండాముండలో పనిచేశాడు.

1987 కాన్ఫరెన్స్‌లో పార్టీ యూనిటీ సి.ఒ.సిలోకి ఎన్నికయ్యాడు. ఆయన అనేక స్థాయిల్లో పనిచేశాడు. పార్టీ పత్రికల ప్రచురణ బాధ్యతను నిర్వహించాడు. ఇతర పార్టీలతో కలిసి అఖిల భారత సాంస్కృతిక సంస్థను స్థాపించడానికి పి.యు తరపున బాధ్యుడిగా పనిచేశాడు. విప్లవకారుల ఐక్యతా కృషిలో తన వంతు కృషి చేశాడు. పార్టీ యూనిటీ, పీపుల్స్‌వార్ పార్టీల ఐక్యత తర్వాత 1998 నుంచి పార్టీ కేంద్రకమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించాడు. ఈ కాలమంతా కామ్రేడ్ అజయ్ బెంగాల్ ఉద్యమ అభివృద్ధిలో తగిన పాత్ర పోషించాడు. 2000 నుంచి స్కోప్ (సబ్ కమిటీ ఆన్ పొలిటికల్ ఎడ్యుకేషన్) బాధ్యుడిగా పనిచేశాడు. అలాగే కేంద్ర రాజకీయ పత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు. కామ్రేడ్ అజయ్ పోరాటాల్లో, రాజకీయ చర్చల్లో ఎల్లప్పుడూ కార్మికవర్గ దృక్పథాన్ని నిలబెట్టడానికి ప్రయత్నించేవాడు. ఎల్లప్పుడూ నిరాడంబరంగా వుండేవాడు. బెంగాలీ సాహిత్యం పట్ల అమితాసక్తిని చూపించేవాడు. చివరి శ్వాస వరకు చిరునవ్వుతో, అంకిత భావంతో పని చేసిన కమ్యూనిస్టు ఆయన. ఆయన ఆశయాలు ఎల్లప్పుడూ మనల్ని ముందుకు నడిపిస్తాయి.

## భారత కార్మికవర్గ యోధుడు, పార్టీ స్పోక్స్‌పర్సన్

## కామ్రేడ్ చెరుకూరి రాజకుమార్ (ఆజాద్)

ఫాసిస్టు గ్రీన్‌హంట్‌లో భాగంగా పాలకవర్గాలు జూలై 1న సిపిఐ (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఉత్తమోత్తమ కార్మికవర్గ యోధుడు కామ్రేడ్ చెరుకూరి రాజకుమార్ (ఆజాద్)ను, పాత్రికేయుడు హేమ్‌చంద్ర పాండేనీ పట్టుకొని పాశవికంగా హత్య చేశాయి.

1954 జూలైలో ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గ్రామం చిలుకూరులో ధనిక వర్గానికి చెందిన కరుణ, లక్ష్మయ్య చౌదరిల ఇంట పుట్టిన రాజకుమార్ జీవితంలో 1972 నుండి 2010 జూలై వరకు గడిచిన 38 సంవత్సరాలు విప్లవోద్యమంతో పెనవేసుకున్న చరిత్రనే. వరంగల్ ఆర్.ఇ.సి.లో బి.టెక్., విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలో ఎం. టెక్. చదువుతూ ఆయన రాష్ట్ర రాడికల్ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించాడు. గిరాయిపల్లి అమరుడు కామ్రేడ్ సూరపనేని జనార్ధన్ ప్రభావం కామ్రేడ్ ఆజాద్‌పై బలంగా పని చేసి విప్లవ రాజకీయాల్లోకి ప్రవేశించాడు.

కామ్రేడ్ ఆజాద్ 1972లోనే పార్టీ సభ్యుడయ్యాడు. 1974 నాటికి వరంగల్ జిల్లా ఆర్.ఎస్.యు. అధ్యక్షుడయ్యాడు. 1974లో విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని చీల్చాలనే మితవాద అవకాశవాద చర్యలను రాజకీయంగా ఓడించి, రాడికల్ విద్యార్థి సంఘాన్ని స్థాపించడంలో కీలక భూమిక పోషించాడు. 1976లో మీసా కింద, 1979లో నాసా కింద ఆయన అరెస్టయ్యాడు. బూటకపు ఎన్‌కౌంటర్లపై భార్గవ కమీషన్‌కు సాక్ష్యాలను సమకూర్చి, రాజ్యం పాశవికతను బహిర్గతం చేశాడు. 1977లో శ్రీకాకుళం- విశాఖ ఉమ్మడి పార్టీ జిల్లా కమిటీలో సభ్యుడయ్యాడు. వరంగల్ రెండవ మహాసభలో 1978లో ఆర్.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు.

1983లో కామ్రేడ్ ఆజాద్ కర్ణాటక రాష్ట్రానికి ఆర్గనైజర్‌గా వెళ్లి 1987లో ఆ రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. కర్ణాటకలో యువజన సంఘాలను, మహిళా వుద్యమాన్ని, కార్మిక పోరాటాలను, సాంస్కృతిక సంస్థను, రాయ్‌చూరు ప్రాంతంలో యువజనులను కూడగట్టి భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని, అఖిల భారత విద్యార్థి ఉద్యమాన్ని అభివృద్ధి చేయడంలో విశేషంగా కృషి చేశాడు. 1990లో జరిగిన కేంద్ర ప్రత్యేక ప్లీనంలో సి.ఒ.సి.లోకి ఎన్నుకున్నారు.

మద్రాస్ సెమినార్‌లో 1981లో జాతుల ఉద్యమాలపై, హైదరాబాద్, ఢిల్లీ, బెల్జియంలలో మావోయిజం గురించి, విప్లవ పంథా గురించి జరిగిన సెమినార్లలో ప్రవేశపెట్టిన పత్రాలలో మన పార్టీ సిద్ధాంత రాజకీయ అవగాహనను బలంగా రూపొందించడంలో కామ్రేడ్ ఆజాద్ కృషి గొప్పది.

1993 వరకూ కర్నాటక రాష్ట్రకమిటీ కార్యదర్శిగా, 1995 నుండి 2001 వరకు సీసీ సెక్రటేరియట్ సభ్యుడిగా, 2001 నుండి అమరుడయ్యే నాటి వరకూ పి.బి. సభ్యుడిగా పనిచేశాడు. 2001 కాంగ్రెస్ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఉద్యమాన్ని గైడ్ చేయడంతో పాటు 2004లో ఎ.పి. ప్రభుత్వంతో జరిగిన చర్చలకు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించాడు. 1984లో, 1991లో పార్టీలో తలెత్తిన అంతర్గత సంక్షోభాలలో పార్టీలో పొడచూపిన చెడు ధోరణులపై ఎడ్యుకేషన్ అందించి పార్టీని దృఢంగా నిలిపి మితవాదాన్ని బలంగా ఎదుర్కొన్నాడు. విప్లవకారుల ఐక్యతకు, ప్రత్యేకించి మునుపటి ఎం.సి.సి.ఐ., పీపుల్స్‌వార్‌ల ఐక్యత కోసం చేసిన రాజకీయ కృషిలో, అంతర్జాతీయంగా ఇతర దేశాల సంస్థలతో జరిగిన చర్చలలో కామ్రేడ్ ఆజాద్ కృషి విశేషమైనది.

కామ్రేడ్ ఆజాద్ చాలా పట్టుదలతో సిద్ధాంత, రాజకీయ కృషి సాగించేవాడు. ప్రజాసంఘాల, పార్టీ పత్రికల నిర్వహణలో ప్రధాన పాత్ర వహించాడు. రాజకీయ సిద్ధాంత విషయాల్లో రచనలు, రాజకీయ అధ్యయనానికి 'అంతర్జాతీయ పరిస్థితిపై నోట్సు', పదకోశం, సావనీర్లు, పరిశోధన రిపోర్టులు రాశాడు. స్కోప్ (సబ్ కమిటీ ఆన్ పొలిటికల్ ఎడ్యుకేషన్) బాధ్యతలు చేపట్టి స్టడీ మెటీరియల్ తయారు చేయడంలో ప్రధాన బాధ్యత వహించాడు. కాన్ఫరెన్స్‌లు, కాంగ్రెస్‌ల సందర్భంగా డాక్యుమెంట్ల తయారీలోను విశేష కృషి చేశాడు. అర్బన్, మహిళా పర్‌స్పెక్టివ్‌లు, కుల సమస్య-మన దృక్పథం, జాతుల ఉద్యమాల ఎడల మన అవగాహనను మెరుగుపరచడంలోను ఎంతో కృషి చేశాడు. పిఎల్‌జిఏ నిర్మాణానికి తన వంతు కృషి చేశాడు. పార్టీ స్పోక్స్‌పర్సన్‌గా మన పార్టీ సిద్ధాంత రాజకీయాలను, విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళుతూ, ప్రభుత్వ విధానాలను బహిర్గతం చేశాడు. కామ్రేడ్ ఆజాద్ తన తప్పుల ఎడల నిజాయితీతో కూడిన ఆత్మవిమర్శ చేసుకునేవాడు. సాదాసీదాగా జీవించడం, నిస్వార్థం ఆజాద్ జీవిత విధానంగా వుండేది. సుదీర్ఘ విప్లవానుభవం, అసాధారణ ప్రతిభా పాటవాలు, లోతైన రాజకీయ, సైద్ధాంతిక పరిజ్ఞానం, పీడిత ప్రజల పట్ల అమితమైన ప్రేమాభిమానాలు కల్గిన కామ్రేడ్ ఆజాద్ అంటే క్యాడర్‌కు ప్రాణం. భారత విప్లవంలో మూడు అద్భుత ఆయుధాలను సమన్వయించి

అభివృద్ధి చేశాడు. ఆయన మరణం భారత విప్లవానికి ఎనలేని నష్టం.

## భారత ప్రజాయుద్ధ నేత, ప్రియతమ నాయకుడు, సైనిక వ్యూహకర్త కామ్రేడ్ వడ్కాపూర్ చంద్రమౌళి

సి.పి.ఐ. మావోయిస్టు కేంద్రకమిటీ, కేంద్ర మిలటరీ కమీషన్ సభ్యుడు కామ్రేడ్ వడ్కాపూర్ చంద్రమౌళి (దేవన్న, బాలకృష్ణ, నవీన్)ను, ఆయన జీవన సహచరి, ఏఓబి మహిళా ఉద్యమ నాయకురాలు, ఈస్ట్ డివిజన్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ విజయలక్ష్మి (కరుణ)ను ఆంధ్రప్రదేశ్ ఎస్ఐబి పోలీసులు 2006 డిసెంబర్ 26న పట్టుకొని ఒక రోజంతా చిత్రహింసలు పెట్టి డిసెంబర్ 27న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా జంపర్లోవ అడవుల్లో క్రూరంగా కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారు. ఐక్యతా కాంగ్రెస్ జరిగే విషయం తమకు తెలిసినా దాని వాసన కూడా శత్రువును పసిగట్టనీయకుండా తీవ్ర చిత్రహింసల్ని భరించి భారత విప్లవానికి వారిరువురు తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించారు. యావత్ పార్టీ శ్రేణులు, పిఎల్‌జిఏ బలగాలు ఒక ప్రియతమ నేతనూ, మార్గదర్శకుడినీ, రాజకీయ గురువును, ఒక ఆత్మీయుడిని, అద్భుతమైన సైనిక వ్యూహకర్తను కోల్పోయాయి.

కామ్రేడ్ చంద్రమౌళి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకా వడ్కాపూర్ గ్రామంలో ఒక మధ్యతరగతి వడ్రంగం వృత్తికారుల ఇంట్లో 1963లో పుట్టాడు. 1981లో ఇంటర్మీడియట్ చదువుతూ జగిత్యాల జైత్రయాత్ర అందించిన ఉత్తేజంతో ఆర్.ఎస్.యు.లో చేరాడు. 1982లో వృత్తి విప్లవకారుడిగా మారాడు. 1983లో సుల్తాన్‌బాద్ ఆర్గనైజర్‌గా పనిచేశాడు. ప్రజలను భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో పెద్దయెత్తున కదిలించాడు. 1983లో కేంద్ర ఆర్గనైజర్‌గా, 1985లో జిల్లా కమిటీ సభ్యుడిగా అయ్యి వ్యూహాత్మక ప్రాంతమైన తూర్పు కనుమల బాట పట్టాడు. ఎత్తయిన కొండలు, దట్టమైన అడవులు, విభిన్న ఆదివాసీ తెగలు, భాషలు, సంస్కృతులు గల ప్రజలు నివసించే ఆ ప్రాంతంలో పనిచేయడానికి మానసికంగా ఎంతో సంసిద్ధత అవసరం. అలాంటి చోట రెండు దశాబ్దాలకు పైగా పనిచేసి అక్కడి ప్రజల ప్రియతమ నేతగా కామ్రేడ్ చంద్రమౌళి ఎదిగాడు. క్యాడర్ల విశ్వాసాన్ని చూరగొన్నాడు.

ఈస్ట్ డివిజన్‌లో నిప్పులు చెరిగే నిర్బంధంలో ఎన్‌కౌంటర్లలో అనేక మంది కామ్రేడ్స్, ప్రియతమ సహచరులు నేలకొరిగి పోతుంటే, ప్రజలపై, మహిళలపై తీవ్ర హత్యాకాండ– అత్యాచారాలు సాగుతుంటే ఆ నిర్బంధాన్ని ఎదిరిస్తూ ప్రజలను వివిధ పోరాటాలు, ప్రతిఘటనా చర్యల్లోకి సమీకరించాడు. అక్కడి సిపిఎం, ప్రజాపంథా వంటి రివిజనిస్టు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడాడు. మహిళల్ని పితృస్వామ్య వ్యతిరేక పోరాటాల్లోకి కదిలించి మహిళా సంఘాలలో సంఘటితం చేసేందుకు కృషి చేశాడు. 1987లో ఈస్ట్ డివిజన్ కార్యదర్శిగా, 1993లో దండకారణ్యం ఫారెస్ట్ కమిటీ ప్రత్యామ్నాయ సభ్యుడిగా, 1995లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఈస్ట్ రీజనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేశాడు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం సాగించిన రెండు అణచివేత క్యాంపెయిన్లను ఓడించి పార్టీని పునస్సంఘటితం చేయడంలో ప్రముఖ పాత్ర వహించాడు. 2001లో ఏర్పడిన ఆంధ్ర–ఒడిషా సరిహద్దు (ఏఓబి) స్పెషల్ జోన్ కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు.

శత్రువుతో సాగిన అనేక ఎన్‌కౌంటర్లలో కామ్రేడ్ చంద్రమౌళి ఒక సాహసిక గెరిల్లాగా అభివృద్ధి చెందాడు. ఆ మిలటరీ నైపుణ్యంతో సెంట్రల్ స్కోమా సభ్యుడిగా, కేంద్ర మిలటరీ కమీషన్ సభ్యుడుగా ఎన్నికయ్యాడు. 1986లో సీలేర్ రెయిడ్ నుంచి 2005 ఆర్.ఉదయగిరి రెయిడ్ వరకూ అనేక రెయిడ్లకూ, అనేక ఆంబుష్‌లకూ ఆయన ప్రత్యక్షంగా నేతృత్వ వహించి దోపిడి పాలకవర్గాల పక్కలో బల్లెమయ్యాడు. చారిత్రాత్మక కోరాపుట్ ఆయుధాగారంపై దాడి క్యాంపెయిన్‌కు ఆయనే కమాండర్. ఈ దాడిలో 536 తుపాకులు, అనేక వేల తూటాలు పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకొంది. ఏ దాడి అయినా ఆయన ఉంటే విజయవంతమవుతుందనే విశ్వాసం కేడర్లలో, గెరిల్లాలో ఉండేది. తాను మొత్తం పిఎల్‌జిఏకు సైనిక శిక్షణ ఇవ్వడంలో, ఎంతో మందిని నైపుణ్యం కలిగిన కమాండర్లుగా అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. స్పాండిలైటిస్ వ్యాధి ఉన్నప్పటికీ తాను రోజూ ఎక్సర్‌సైజులు చేస్తూ అందరినీ ప్రోత్సహించేవాడు. మావోయిజాన్ని లోతుగా అధ్యయనం చేసేందుకు తీవ్రంగా కృషి చేశాడు. పార్టీ డాక్యుమెంట్లను రూపొందించడం, సుసంపన్నం చేయడంలో తన వంతు పాత్ర పోషించాడు. కేడర్లకు అనేక రాజకీయ, సైనిక క్లాసులు బోధించాడు. కామ్రేడ్ చంద్రమౌళి సాహితీ, సాంస్కృతిక వేత్త కూడా. ‘మన్యం’, ‘వనవాని’ పేర్లతో సాహితీ సృజన ద్వారా విప్లవ సాహిత్యోద్యమానికి సేవ చేశాడు. కేడర్లలో ఆ కళను ప్రోత్సహించేవాడు. అనేక ఆదర్శాలను నెలకొల్పి, బహుముఖ ప్రజ్ఞను కనబరిచి ఉద్యమాభివృద్ధికి కృషి దోహదం చేసిన కామ్రేడ్ చంద్రమౌళి ప్రజాయుద్ధంలో సదా సజీవంగా నిలిచే ఉంటాడు.

## భారత విప్లవ నేత, కర్నాటక రాష్ట్రకమిటీ కార్యదర్శి కామ్రేడ్ సందె రాజమౌళికి విప్లవ జోహార్లు!

సి.పి.ఐ. (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యుడు, కర్నాటక రాష్ట్రకమిటీ కార్యదర్శి కామ్రేడ్ సందె రాజమౌళి (ప్రసాద్, కృష్ణ, మురళి)ని 2007 జూన్ 21న ఆంధ్రప్రదేశ్ ఎస్ఐబి పోలీసులు కేరళలోని కొల్లం బస్టాండ్‌లో పట్టుకొని, మర్నాడు సాయంత్రం వరకూ క్రూరంగా చిత్రహింసలు పెట్టి 22వ తేదీన బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చిచంపారు.

కామ్రేడ్ రాజమౌళి కరీంనగర్ జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామంలో కార్మికవర్గ కుటుంబంలో, సామాజికంగా వెనుకబడిన కులంలో 1965లో పుట్టాడు. పదో తరగతి వరకూ చదివాడు. 1980లో కరీంనగర్, ఆదిలాబాద్ విప్లవ రైతాంగ పోరాటం పట్ల ఆకర్షితుడై రాడికల్ యువజన సంఘంలో చేరి భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. 1982లో వృత్తి విప్లవకారుడిగా అజ్ఞాతంలోకి వెళ్లాడు. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో దళ సభ్యుడిగా, దళ కమాండర్‌గా ఎదిగి కేడర్ల, ప్రజల విశ్వాసం పొందాడు. భూస్వాముల, గూండాల, రివిజనిస్టుల దాడులను ప్రతిఘటించడంలో ముందున్నాడు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నాయకత్వం వహిస్తూ సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించేందుకు పునాది వేశాడు. పేరుమోసిన భూస్వాములు ప్రభాకరరావు, భూమయ్య, విప్లవ ప్రతీఘాతుక సంస్థ అయిన ఫియర్ వికాస్ అధ్యక్షుడు పిట్టల

వెంకటయ్యలను నిర్మూలించిన గెరిల్లా చర్యలలో ముఖ్యపాత్ర వహించాడు. పీడిత ప్రజలతో సులభంగా మమేకమవుతూ మైదాన ప్రాంత ఉద్యమానికి కీలకమైన రహస్య షెల్టర్ల వ్యవస్థను అభివృద్ధి చేయడంలో ఆదర్శనీయంగా నిలిచాడు. కామ్రేడ్ రాజమౌళి 1988లో కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు. ఆ కాలంలో నిర్బంధం తీవ్రస్థాయికి చేరుకొని జిల్లా కార్యదర్శితో సహా అనేక మంది జిల్లా కమిటీ సభ్యులు అమరులై భారీ నష్టాలు జరిగాయి. ఆ స్థితిలో ఆయన దృఢంగా నిలబడి జిల్లా కమిటీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టి నష్టాల నుంచి ఉద్యమాన్ని బయటపడేసేందుకు కృషి చేశాడు. 1990లో పెల్లుబికిన ప్రజా వెల్లువలో భూస్వాముల భూముల ఆక్రమణ పోరాటాలకు నేతృత్వం వహించాడు. 1991లో ఉత్తర తెలంగాణ కమిటీ సభ్యుడిగా, 1994లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా, 1995 ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు.

1985లో శత్రు మొదటి అణచివేత క్యాంపెయిన్‌ను ప్రజా మిలీషియా సాయుధ ప్రతిఘటనను పెంపొందించి ఓడించడంలో, 1991 నుంచి ప్రారంభమైన రెండవ శత్రు అణచివేత క్యాంపెయిన్‌లో పోలీసు బలగాలకు వ్యతిరేకంగా అనేక ఆంబుష్‌లలో, రెయిడ్లలో కామ్రేడ్ రాజమౌళి ప్రముఖ పాత్ర పోషించాడు. శత్రు నిర్బంధం వల్ల బాగా దెబ్బతిన్న నిజామాబాద్ జిల్లాకు వెళ్లి ఆ కమిటీ కార్యదర్శిగా పనిచేశాడు.

1993లో ఉత్తర తెలంగాణ మహిళా ఉద్యమ నాయకురాలు, మహిళా కమాండర్ అయిన కామ్రేడ్ పద్మను వివాహం చేసుకున్నాడు. 2002 జూలైలో శత్రు బలగాలతో జరిగిన తీవ్రమైన పోరాటంలో ఆమె సాహసోపేతంగా పోరాడుతూ నేలకొరిగింది. ఈ ఇద్దరూ ఉత్తర తెలంగాణలో ప్రముఖ యోధులుగా క్యాడర్ల అభిమానాన్ని చూరగొన్నవారే. వారు ఎన్నడూ శత్రువుకు భయపడలేదు. ప్రతి శత్రు దాడినీ వీరోచితంగా తిప్పికొట్టారు. 1996లో కామ్రేడ్ ప్రసాద్ కమాండర్‌గా జరిగిన పోత్కపల్లి రెయిడ్‌లో కామ్రేడ్ పద్మ డిఫెన్స్ టీం కమాండర్‌గా ముఖ్యమైన పాత్ర పోషించింది. ఇందులో అనేక మంది పోలీసులను నిర్మూలించి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. సిర్పూర్-యు రెయిడ్‌లో కామ్రేడ్ ప్రసాద్ పాత్ర ప్రముఖమైంది.

2001లో పార్టీ కేంద్రకమిటీ సభ్యుడిగా, కేంద్ర మిలటరీ కమీషన్ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2003 నుంచి ఆంధ్రప్రదేశ్ ఉద్యమ మిలటరీ ఇన్‌ఛార్జిగా పిఎల్‌జిఏ బలగాలకు నేతృత్వం వహించాడు. కోవర్టు కుట్రలను తిప్పికొట్టడంలో, కోవర్టులను గుర్తించి శిక్షించడంలో ముఖ్యమైన పాత్ర వహించాడు. 2005లో కర్నాటక రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి అక్కడి మితవాద అవకాశవాద విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పార్టీ ఐక్యతను నిలబెట్టాడు. పశ్చిమ కనుమల్లో సాయుధ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడంలో నాయకత్వం వహించాడు. సైనసైటిస్, అల్సర్ వంటి వ్యాధులు తీవ్రంగా వేధిస్తున్నప్పటికీ కామ్రేడ్ రాజమౌళి తన బాధ్యతలు నిర్వహించేందుకు తీవ్రంగా శ్రమించేవాడు. ఆయన నిరాడంబరత, అంకితభావం, స్నేహశీలత, ధైర్యసాహసాలు, సూటిదనం విప్లవకారులకు ఆదర్శం.

## భారత విప్లవ నేతగా మహిళా ఉద్యమ దిశానిర్దేశం చేసిన కామ్రేడ్ అనురాధా గాంధీ

2008 ఏప్రిల్ 12, 2008న విప్లవోద్యమం గర్వించతగిన నాయకురాలైన కామ్రేడ్ అనురాధా గాంధీ (జానకి, నర్మద, వర్ష, రమ) ప్రాణాంతకమైన సెరిబ్రల్ మలేరియా బారినపడి కనుమూసింది. ఆమె సి.పి.ఐ. (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యురాలు.

కామ్రేడ్ అనురాధ 1954 మార్చి 28న ముంబయిలో పుట్టింది. ఆమె తల్లి క్రియాశీలక సామాజిక కార్యకర్త కాగా తండ్రి ముంబయి హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. 1971లో కామ్రేడ్ అనురాధ ఎలిఫిన్‌స్టన్ కాలేజీలో చదువుతూ విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితురాలైంది. ఆమె నాయకత్వంలోనే విద్యార్థి ప్రగతి సంగటన్ ఏర్పడింది. సోషియాలజీలో ఎం.ఎ., ఆ తర్వాత ఎం.ఫిల్. చేసింది. కాలేజీ అధ్యాపకురాలిగా పనిచేసింది. ఎమర్జెన్సీ తర్వాత రాజకీయ ఖైదీల విడుదలకై జరిగిన దేశవ్యాప్త పౌరహక్కుల ఉద్యమంలో పాల్గొంది. ముంబయిలో సి.పి.డి.ఆర్. వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైంది.

1977 నవంబర్‌లో కోబడ్ గాంధీతో ఆమెకు వివాహం జరిగింది. 1980ల మొదట్లో విదర్భలో ట్రేడ్ యూనియన్ రంగంలోనూ, దళితుల్లోనూ కేంద్రీకరిస్తూ అక్కడ విప్లవ కార్యక్రమాలకు పునాది వేసిన వారిలో ఒకరిగా నిలిచింది. అక్కడ ఎన్నో మిలిటెంట్ పోరాటాలను నడిపింది. ఇంటి పనివాళ్లను ఆర్గనైజ్ చేసింది. మహారాష్ట్రలో సి.పి.ఐ.(ఎం.ఎల్) వ్యవస్థాపక సభ్యురాలైంది. 1983లో ఏర్పాటయిన ఎ.ఐ.ఎల్.ఆర్.సి (అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ) నిర్మాణంలో కామ్రేడ్ అనురాధ పాత్ర వుంది.

ముంబయిలో దళిత పాంథర్ ఉద్యమంలో, మాయానగర్ దళితుల ప్రతిఘటనను నిర్మించడంలో కామ్రేడ్ అనురాధ తన పాత్రను పోషించింది. నాగపూర్‌లో దళిత రాజకీయాలకు గుండెకాయ వంటిదైన ఇందోరా బస్తీలో దళితుల మధ్య ఒక దశాబ్దకాలం ఉండి దళిత వుద్యమాల్లో కీలకమైన పాత్రను పోషించింది. దళిత, కుల సమస్యలను పట్టించుకున్న మార్క్సిస్టు విప్లవకారులలో ఈమె ఒకరు. ఆమె కృషి వలన ఏర్పడిన సాంస్కృతిక బృందాలు ఆర్గనైజేషన్‌పై అద్భుతమైన ప్రభావాన్ని వేశాయి. దళిత వుద్యమంలో మావోయిస్టుల ప్రతినిధిగా ఆమె ఎదిగింది. సామాజిక శాస్త్ర అధ్యాపకురాలు కావడం వలన ఆమె దళిత సమస్యపై సామాజిక శాస్త్ర రచనలనూ, అంబేద్కర్ రచనలనూ అధ్యయనం చేసింది. దళిత, కుల సమస్యపై అనేక పోస్ట్‌మోడర్నిస్టు ధోరణులను, తప్పుడు మార్క్సిస్టు వ్యాఖ్యలనూ ఖండిస్తూ, వర్గదృష్టితో విశ్లేషిస్తూ ఆమె ఒక పుస్తకం కూడా రాసింది.

1994 నుండి ఆమె అజ్ఞాతవాసంలోకి వెళ్లింది. 1995-97 మధ్య దండకారణ్యంలో దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా ఆదివాసీ ప్రజల, కామ్రేడ్ల అభిమానాన్ని చూరగొన్నది. ఆదివాసీ మహిళా కామ్రేడ్స్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేసింది. నగర జీవితం నుండి, సీనియర్ ప్రొఫెసర్ ఉద్యోగం నుండి అటవీ ఉద్యమంలో భాగమై మిలిటరీ దుస్తులూ, తుపాకీ ధరించి, చురుగ్గా క్యాడర్‌తో, ప్రజలతో కలిసిపోయే 'దీదీ' ప్రతి ఒక్కరికీ వుత్తేజాన్నిచ్చేది.

2000లో ఆమె మహారాష్ట్ర రాష్ట్రకమిటీ సభ్యురాలిగా ఎన్నికయింది.

2001లో కేంద్రకమిటీ ప్రత్యామ్నాయ సభ్యురాలిగా, 2007లో కేంద్ర కమిటీ సభ్యురాలిగా ఆమె ఎన్నికయింది. దక్షిణ-పశ్చిమ బ్యూరోలో సభ్యురాలిగా పనిచేసింది.

కామ్రేడ్ అనురాధ విప్లవ మహిళా వుద్యమంలో కీలకపాత్ర పోషించింది. పార్టీలో మహిళా సమస్యపై లోతైన చర్చను జరిపి 2001లో కేంద్ర స్థాయిలో కేంద్ర మహిళా సబ్-కమిటీ (సి.ఎం.ఎస్.సి.)కి నాయకురాలిగా ఎన్నికైంది. 'మహిళా సమస్య పట్ల మన దృక్పథం' అనే డాక్యుమెంటును సుసంపన్నం చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది. మహిళా సమస్యపై ఎన్నో వ్యాసాలు రాసింది. వివిధ ప్రాంతాల్లో అధ్యయన తరగతులను, వర్క్‌షాపులను నిర్వహించింది.

కామ్రేడ్ అనురాధ ఒక చైతన్య స్రవంతిలా ఎల్లప్పుడూ చురుగ్గా, స్నేహంగా, స్వార్థరహితమైన స్వభావంతో, చురుకైన మేధస్సు, కర్తవ్య దీక్షా, బోధనా సామర్థ్యంతో ఎందరినో ప్రభావితం చేసింది. కామ్రేడ్ అనురాధ శక్తివంతమైన వక్త. దేశవ్యాప్త పౌరహక్కుల ఉద్యమంలో మావోయిస్టు వక్తగా గుర్తింపు పొందింది. తన ప్రసంగాల ద్వారా ఎందరో మేధావులను, యువతను ఆమె నక్సల్బరీ రాజకీయాల వైపుకు తీసుకువచ్చింది. మరాఠీతో పాటు, హిందీ, ఇంగ్లీష్ భాషలు ధారాళంగా మాట్లాడగల్గేది. గుజరాతీ భాషలోనూ ఆమెకు మంచి పరిజ్ఞానం వుండేది. తెలుగు, కన్నడం, గోండీ భాషలను అర్థం చేసుకోగలిగేది. ఆమె మంచి రచయిత. మరాఠీ, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లోనూ రచనలు చేసేది. వివిధ ప్రజాసంఘాల, పార్టీ పత్రికలకూ, ప్రగతిశీల పత్రికలకూ ఆమె రకరకాల పేర్లతో రచనలు చేసింది. అనువాదాలు చేసేది. కార్యక్రమాలను రూపొందించడంలో, నిర్వహించడంలో ఆమెకు మంచి సమర్థతలు వుండేవి. సిస్టమిక్ స్క్లెరోసిస్ అనే వ్యాధితో పాటు ఇతర అనారోగ్య సమస్యలు వున్నప్పటికీ తన చురుకైన కార్యాచరణ ఎన్నడూ మందగించలేదు. కార్మికవర్గ సేన అయిన పిఎల్‌జిఏ బలోపేతం కావాలని, అందులో మహిళల పాత్ర పెరగాలనీ ఆమె ప్రగాఢమైన కోరిక. ఆమె కన్నకలల్ని, ఆశయాలను నిజం చేసేందుకు ప్రతిన బూనుదాం.

## సిపిఐ (మావోయిస్టు) కేంద్ర ఇంటెలిజెన్స్ డైరెక్టర్ కామ్రేడ్ పటేల్ సుధాకర్

సిపిఐ (మావోయిస్టు) ఇంటలిజెన్స్ విభాగపు డైరెక్టర్ కామ్రేడ్ పటేల్ సుధాకర్‌ను, కామ్రేడ్ కానుగుల వెంకటయ్య (ప్రసన్న)తో పాటు 2009 మే 24న వరంగల్ జిల్లా లావ్వాల అడవుల్లో ఆంధ్రప్రదేశ్ ఎస్.ఐ.బి. పోలీసులు దారుణంగా కాల్చి చంపి ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యమం నుండి కేంద్ర కమిటీలోకి ఎదిగిన వారిలో కామ్రేడ్ పటేల్ సుధాకర్ (రామన్న, సూర్యం, వికాస్) ఒకరు. అమరుడయ్యేనాటికి కామ్రేడ్ సుధాకర్ వయస్సు 50 సం॥లు. ఆయన మహబూబ్ నగర్ జిల్లా కుర్తిరావుల చెరువు గ్రామంలో పుట్టాడు. 1980లో గద్వాలలో బి.ఎస్సీ., ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎ. చదువుతూ రాడికల్ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1983లో పూర్తి కాలం కార్యకర్త అయి వరంగల్ జిల్లా ఏటూరునాగారంలో, దండకారణ్యంలోని గడ్చిరోలిలో దళ కమాండర్‌గా పనిచేశాడు. జిల్లా కమిటీ సభ్యుడిగా ఎదిగి ఆయుధాల కొనుగోలు విభాగానికి బదిలీ అయి కీలక బాధ్యతలను నిర్వహించాడు. 1992లో అరెస్టయి 5 సంవత్సరాలకు పైగా జైలు జీవితాన్ని అనుభవించాడు. చారిత్రాత్మక జైలు పోరాటాన్ని నడపడంలో కీలక పాత్రధారి అయ్యాడు.

1997లో జైలు నుంచి విడుదలై దక్షిణ తెలంగాణా ఉద్యమంలో భాగమయ్యాడు. దక్షిణ తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి అయ్యాడు. ఆనాటికి దక్షిణ తెలంగాణ ఉద్యమం గెరిల్లాజోన్‌గా ఎదిగింది. 2000లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర మిలటరీ కమీషన్ బాధ్యుడిగా అయ్యాడు. స్పెషల్ యాక్షన్ టీం (సాట్)కు నేతృత్వాన్ని అందించాడు. తన నేతృత్వంలో అది రాష్ట్రంలో సాహసోపేతమైన చర్యల్ని నిర్వహించింది. అప్పటి హోం మంత్రి మాధవరెడ్డిని, హైదరాబాద్ నగరంలో ఎస్పీ ఉమేష్ చంద్రలను మట్టుబెట్టింది. ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఖతం చేయడానికి అలిపిరి వద్ద సాహసోపేతమైన ఆంబుష్ నిర్వహించింది. అయితే ఈ ఘటనలో అతను తృటిలో తప్పించుకున్నాడు.

2003 నుండి ఇంటెలిజెన్స్ రంగ బాధ్యతలు నిర్వహిస్తూ, 2007లో జరిగిన ఐక్యతా కాంగ్రెస్‌లో కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. భారత విప్లవోద్యమంలో ఇంటెలిజెన్స్ విభాగానికి పునాదులు వేశాడు. 'ఆరో ప్రాణం' అనే గ్రంథాన్ని రచించి ఆ రంగానికి ఎనలేని సేవ చేశాడు. అమెరికా సామ్రాజ్యవాదుల ఎల్ఐసి విధానాన్ని లోతుగా అధ్యయనం చేసి దానిని తిప్పికొట్టుతూ పార్టీ కేంద్రకమిటీ తరఫున విధాన పత్రపు రూపకల్పనలో ప్రముఖ భూమిక నిర్వహించాడు.

ఆయన మంచి రచయిత. అనేక సైనిక రచనలు, సైనిక గ్రంథాల అనువాదాలు చేశాడు. కేంద్రకమిటీ మిలటరీ పత్రిక 'అవామీ జంగ్'కు రెగ్యులర్‌గా వ్యాసాలు పంపేవాడు. అనేక పేర్లతో చేసిన సాహితీ రచనలు ద్వారా కేడర్ల ఆదరాభిమానాల్ని చూరగొన్నాడు.

నిజాయితీ, అంకితభావం, ప్రజల ప్రయోజనాల పట్ల నిబద్ధత, సృజనాత్మకత, దృఢనిశ్చయం, మిలిటెంట్ పోరాటతత్వాలకు కామ్రేడ్ సుధాకర్ మొత్తం పార్టీ, పిఎల్‌జిఏ శ్రేణుల్లో ఒక నమూనాగా నిలిచాడు. ఆయన ఆదర్శాలను ఎత్తిపడుతూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దాం!

## కేంద్ర మిలటరీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ కామ్రేడ్ శాఖమూరి అప్పారావు

ఆంధ్రప్రదేశ్ ఎస్ఐబీ మన పార్టీలో సీనియర్ రాష్ట్ర స్థాయి నేత కామ్రేడ్ శాఖమూరి అప్పారావు (రవి, జయలాల్, వినోద్)ను, కామ్రేడ్ కొండల్ రెడ్డితో పాటు పట్టుకొని పాశవిక హింసలకు గురి చేసి2010 మార్చ్ 12న నల్లమల అడవిలో ఒక బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య గావించింది. అమరుడయ్యే నాటికి ఆయన వయస్సు 47 సం॥లు.

వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ గ్రామంలో ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో 1962, డిసెంబర్ 25న కామ్రేడ్ శాఖమూరి అప్పారావు పుట్టాడు. తల్లి సరోజనమ్మ, తండ్రి కోటేశ్వరరావు. 1978లో వరంగల్‌లో పాలిటెక్నిక్ చదువుతూ కామ్రేడ్ అప్పారావు పార్టీ పరిచయాల్లోకి వచ్చాడు. కామ్రేడ్ పులి అంజన్న నేతృత్వంలో విప్లవ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. సమస్యల పరిష్కారానికి 1979 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుదీర్ఘ కాలం జరిగిన సమ్మెలో చురుకైన పాత్ర వహించాడు. 1980లో ఆర్.ఎస్.యు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడయ్యాడు. 1982లో పూర్తికాలం కార్యకర్త

అయ్యాడు. ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ ప్రహ్లాద్‌కు కొరియర్‌గా పనిచేశాడు. 1984లో మెదక్ జిల్లాలో విద్యార్థి యువజనుల్లోకి చొచ్చుకుపోయి ఆర్.ఎస్.యు. నాయకత్వంలో సంఘ్ పరివార్ గూండాల ఆగడాల్ని అరికట్టడంలో ముందున్నాడు. ప్రాథమిక స్థాయిలో వున్న గ్రామీణ ఉద్యమాన్ని 1990 వరకు ఉన్నత స్థాయికి చేర్చడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. 1990లో ఉవ్వెత్తున ఎగిసిన భూపోరాటాలు భూస్వామ్య పునాదులను కదిలించి వేశాయి. 1986లో ఏర్పడిన మెదక్ జిల్లా కమిటీకి తను కార్యదర్శి అయ్యాడు. జిల్లాలో 'జనశక్తి' గ్రూపు మితవాద అవకాశవాదుల రాజకీయ దివాళాకోరుతనాన్ని ఎండగడ్తూ రాజకీయంగా, సైద్ధాంతికంగా ఎదుర్కోవడంలో, 2003లో ఆ పార్టీతో చర్చలు జరిపి కర్నూల్, గుంటూర్ జిల్లాలలో కొంతమంది కింది కార్యకర్తలను పార్టీలోకి తీసుకొని రావడంలో కామ్రేడ్ రవి కృషి వుంది. 1989లో దక్షిణ తెలంగాణ రీజనల్ కమిటీకి కార్యదర్శిగా 1990లో రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 1985, 1991లలో పార్టీలో తలెత్తిన అంతర్గత సంక్షోభాలలో విప్లవ పక్షాన్ని దృఢంగా అంటిపెట్టుకొని, పార్టీని నిలబెట్టడంలో తన వంతు పాత్ర నిర్వహించాడు.

జనవరి 1993లో కామ్రేడ్ రవి అరెస్టయ్యాడు. శత్రువు పెట్టిన అమానుష హింసలన్నీ భరించి పెదవి విప్పకుండా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని కాపాడాడు. ఎనిమిది సం॥లు జైలు కమిటీకి కార్యదర్శిగా వ్యవహరించాడు. చారిత్రాత్మక జైలు పోరాటం విజయం సాధించడంలో తన కృషి ప్రముఖమైంది. 2001లో విడుదల కాగానే కామ్రేడ్ రవి తిరిగి రాష్ట్రకమిటీ సభ్యుడిగా సెక్రటేరియట్ సభ్యుడిగా, రాష్ట్ర సైనిక కమిషన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతల్ని చేపట్టాడు. నల్లమల వుద్యమానికి నేతృత్వం వహించాడు. ఆంధ్రప్రదేశ్‌లో శత్రు దాడుల్ని ఎదిరిస్తూ రాజకీయ, మిలిటరీ ఎత్తుగడల్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషి ముఖ్యమైంది. కామ్రేడ్ రవి ఒక మంచి సైనిక ఇన్‌స్ట్రక్టర్. అనేక సైనిక శిక్షణా క్యాంపుల్ని నిర్వహించి గెరిల్లాల్ని సుశిక్షితుల్ని చేశాడు. ఆయుధాల తయారీలో ప్రత్యేక కృషి చేశాడు. 2003 నుంచి రాష్ట్రంలోని స్పెషల్ యాక్షన్ టీంను గైడ్ చేశాడు. డీఐజీ వ్యాస్, సుధీర్‌కుమార్ వంటి కరడుగట్టిన ప్రజా శత్రువులైన పోలీసు అధికార్లనూ, రాజకీయ నాయకులపై సింగిల్ యాక్షన్‌లకు పథకాల్ని రచించడంలో కామ్రేడ్ రవి నిపుణుడు. కమ్యూనికేషన్, రిమోట్ కంట్రోల్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పిఎల్‌జిఏలోకి తేవడంలో ఆయన చేసిన కృషి గొప్పది. 2004లో చర్చల పరిస్థితిని వుపయోగించుకుంటూ పార్టీని బలోపేతం చేయడంలో, చర్చలకు విఘాతం కలిగిస్తూ శత్రువు మళ్లీ భారీ దాడికి పూనుకోగా పీఎల్‌జీఏను ప్రతిఘటనా చర్యలలోకి దించడంలో కామ్రేడ్ రవి కీలక పాత్ర పోషించాడు. 2004 నుండి శత్రువు తనపైన కేంద్రకరించి అనేక దాడులు చేసినా తన హత్యకు కుట్రలు పన్నినా నిబ్బరంగా ప్రతిఘటిస్తూ, క్యాడరందరినీ ప్రతిఘటనలోకి దించాడు.

గర్వం, అహం, ఫాల్స్ ప్రిస్టేజ్, పెత్తందారీతనం వంటి కార్మికవర్గేతర ధోరణులు అతనిలో కనిపించేవి కావు. కామ్రేడ్ల వ్యక్తిగత సమస్యలనూ, కష్టాలనూ పట్టించుకోవడంతో పాటు వాళ్ల అభిప్రాయాలను శ్రద్ధగా వినడం, వాళ్లకు అవసరమైన సూచనలు చేయడం, వాళ్ల మనోస్థైర్యాన్ని పెంపొందించడం... ఇవన్నీ కామ్రేడ్ రవి సహజ గుణాలుగా వుండేవి.

2004 నుంచి ఆంధ్రప్రదేశ్ ఇంటెల్ విభాగానికి బాధ్యుడిగా, 2007 నుంచి కేంద్ర మిలిటరీ ఇంటలిజెన్స్ విభాగానికి కేంద్ర డైరెక్టర్‌గా పనిచేశాడు. బీహార్-ఝార్ఖండ్, దండకారణ్యాలలో కొత్తగా ఏర్పడిన మిలిటరీ ఇంటెల్ విభాగపు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాడు. దండకారణ్యంలో కంచాల్ ఘటన తర్వాత శత్రు ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను కనిపెట్టి ధ్వంసం చేయడంలో, ఉద్యమ ప్రాంతాల్లో పెరుగుతున్న శత్రు నెట్‌వర్క్‌ను అర్థం చేసుకుంటూ, చేపట్టవలసిన చర్యల గురించి కామ్రేడ్స్‌కు అర్థం చేయించడంలో కామ్రేడ్ రవి కృషి ప్రశంసనీయమైంది. కామ్రేడ్ పటేల్ సుధాకర్ అమరుడైన తర్వాత ఇంటలిజెన్స్ విభాగానికి జరిగిన భారీ నష్టాన్ని పూడ్చుకోవడం కోసం కామ్రేడ్ రవి తీవ్రంగా కృషి చేశాడు. తను అమరుడవడం పార్టీకీ, ప్రత్యేకించి మన ఇంటలిజెన్స్ విభాగానికీ తీరని లోటు.

## అమరులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యమ సారధులు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మాధవ్

2006 జూలై 23న ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమల అడవుల్లో దారబోయిన పెంట వద్ద పకడ్బందీ సమాచారంతో, క్రూరమైన పథకంతో దాదాపు 800మంది గ్రేహౌండ్స్ బలగాలు చేసిన చుట్టివేత దాడిలో మరో ఏడుగురు గెరిల్లా వీరులతో పాటు కామ్రేడ్ మాధవ్ అమరుడయ్యాడు.

కామ్రేడ్ మాధవ్ 2005లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యాడు. అప్పటికి చర్చల నాటకం ముగిసి రాష్ట్రంలో నిర్బంధం నిప్పులు చెరుగుతోంది. ఆ సమయంలో ఎలాంటి శషభిషలకు తావులేకుండా కామ్రేడ్ మాధవ్ (బుర్రా చిన్నయ్య) కార్యదర్శి బాధ్యతలను స్వీకరించాడు.

కామ్రేడ్ మాధవ్ (54) కరీంనగర్ జిల్లా మంగపేట గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టాడు. 7వ తరగతి చదువుకొని వ్యవసాయ వృత్తి చేపట్టాడు. జగిత్యాల పోరాటాల ప్రేరణతో 1980లో రాడికల్ యువజన సంఘంలో చేరి భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో చురుకైన పాత్ర వహించాడు. 1985లో ఉద్యమాన్ని విస్తరింపజేయడంలో భాగంగా పార్టీ తనను పూర్తి కాలం కార్యకర్తగా మహబూబ్‌నగర్ జిల్లాకు పంపింది. అక్కడ ఉద్యమానికి తొలిబీజాలు వేసిన వాళ్లలో ఆయన ఒకరు. 1989లో జిల్లా ఆర్గనైజర్ బాధ్యతలు నిర్వహించాడు. భూపోరాటాలకు నాయకత్వం వహించాడు. 1990 తర్వాత నిర్బంధం తీవ్రమైంది. కామ్రేడ్ మాధవ్ పోలీసు బలగాలకు వ్యతిరేకంగా అనేక ఆంబుష్‌లకు, రెయిడ్లకు నేతృత్వం వహించాడు. వీటిలో సోమశిల వద్ద మందుపాతర పేల్చగా ఎస్.పి. పరదేశీనాయుడు సహా పలువురు పోలీసులు మట్టిగరిచిన చర్య ప్రముఖమైంది. 1995లో దక్షిణ తెలంగాణ రీజనల్ కమిటీ సభ్యుడయ్యాడు. పావురాల గట్టు వద్ద కోవర్టు సోమ్లానాయక్ చేసిన చీకటి దాడిలో కామ్రేడ్ మాధవ్ తృటిలో తప్పించుకోగా, దళ కమాండర్ సహా ముగ్గురు కామ్రేడ్స్ అమరులయ్యారు.

2000లో రాష్ట్రకమిటీలోకి కో ఆప్ట్ అయ్యాడు. చర్చలు ముగిసి 2005 ప్రారంభం నుంచి నిర్బంధం విరుచుకుపడింది. దళాలపై పోలీసు దాడులు తీవ్రమయ్యాయి. కోబ్రాలు, టైగర్ల పేరుతో ప్రజా

సంఘాల కార్యకర్తలను, పార్టీ సానుభూతిపరులను ప్రభుత్వం పాశవికంగా హత్యచేసింది. అననుకూల పరిస్థితిని సానుకూలంగా మార్చి, ప్రజల్లో, క్యాడర్లో విశ్వాసాన్ని పెంచడానికి తీవ్రంగా కృషి చేసే క్రమంలో శత్రువుతో సాహసంగా పోరాడుతూ కామ్రేడ్ మాధవ్ తుదిశ్వాస విడిచాడు. కామ్రేడ్ మాధవ్ అమరత్వం రాష్ట్ర ఉద్యమానికి తీరని నష్టం. కామ్రేడ్ మాధవ్ నిరాడంబరత, శ్రమించే తత్వం, వర్గస్పృహ, ధైర్యసాహసాలు, కేడర్ల పట్ల, ప్రజల పట్ల ఎనలేని ప్రేమ, చొరవ, పట్టుదల విప్లవకారులందరికీ ఆదర్శం.

## ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మస్తాన్‌రావు

కామ్రేడ్ మస్తాన్‌రావు (వల్లూరి వెంకట్రావ్) గుంటూరు పట్టణంలోని సంగడిగుంట నివాసి. అమరుడయ్యే నాటికి ఆయనకు 58 సం॥లు. పేదరికం వల్ల ప్రాథమిక విద్యతో సరిపెట్టుకుని, ఒక కళాశాలలో నాలుగో తరగతి ఉద్యోగిగా చేరాడు. ఎమర్జెన్సీలో కామ్రేడ్ గురవయ్య సారు (రాష్ట్రకమిటీ సభ్యుడిగా 1986లో అమరుడయ్యాడు) ద్వారా ఆయనకు విప్లవ రాజకీయాలు పరిచయమయ్యాయి.

కామ్రేడ్ మస్తాన్‌రావు (రాజయ్య, కైలాసం) 1982లో పూర్తి కాలం కార్యకర్తగా మారి సత్తెనపల్లి ప్రాంతంలో ఆర్గనైజర్‌గా పనిచేశాడు. రివిజనిస్టులకు కంచుకోటగా వుండే ఈ ప్రాంతంలో విప్లవోద్యమాన్ని పాదుకొల్పడానికి వారితో రాజీలేని పోరాటం చేశాడు. 1987లో జిల్లాకమిటీ సభ్యునిగా, 1993 నాటికి గుంటూరు జిల్లా కమిటీ కార్యదర్శయ్యాడు. జిల్లాలో పెల్లుబికిన ప్రజా పోరాటాలకు ఆయన నేతృత్వం వహించాడు. 1991లో రామాపురం పోరాటం ద్వారా దళితుల ముందు ప్రత్యామ్నాయ విప్లవ మార్గాన్ని ఉంచాడు. 1995లో దక్షిణ కోస్తా-రాయలసీమ రీజనల్ కమిటీ కార్యదర్శిగాను, ఎ.పి. రాష్ట్ర కమిటీ సభ్యుడిగాను బాధ్యతలు స్వీకరించాడు. 1996లో రాయలసీమ ఉద్యమ బాధ్యతలను స్వీకరించాడు. అక్కడి పని విధానాన్ని చక్కదిద్దడంలో తీవ్రమైన కృషిని సల్పుతూ, బండయ్య ముఠాను ఓడించడంలో, ప్రజా పోరాటాలకు నేతృత్వం వహించడంలో క్యాడర్ విశ్వాసాన్ని చూరగొన్నాడు. రాయలసీమ పరస్పెక్టివ్‌ను రూపొందించడంలో ప్రధాన పాత్ర ఆయనదే. 1999లో రాష్ట్రకమిటీ సెక్రటేరియట్ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2005లో ఎ.ఒ.బి. ఉద్యమంలో భాగమయ్యాడు. నూతనంగా కోరాపుట్ డివిజన్‌ను ఏర్పాటు చేసి అక్కడ ఉద్యమాన్ని అభివృద్ధి చేయాలనే కాన్ఫరెన్స్ కర్తవ్యాన్ని స్వీకరించి భౌగోళికంగా కఠినమైన ఆ ప్రాంతానికి అనారోగ్యాన్ని లెక్కచేయకుండా వెళ్లి తీవ్రకృషి చేశాడు.

శత్రు దాడిలో ఆంధ్రప్రదేశ్ ఉద్యమం వెనుకపట్టుపట్టిన నేపథ్యంలో ఉద్యమ పునరుద్ధరణ కోసం 2008లో స్పెషల్ కమిటీ ఏర్పాటైంది. నిర్బంధం నిప్పులు చెరుగుతున్న ఈ కాలంలో అడుగడుగునా శత్రు నిఘా వ్యవస్థ నడుమ, పడగవిప్పి వున్న విద్రోహాల నడుమ ఆంధ్రప్రదేశ్ ఉద్యమ పునరుద్ధరణ బాధ్యతను స్వీకరించడం ఒక పెద్ద సవాల్. ఆ సవాల్‌ను ఎటువంటి శషభిషలు లేకుండా స్వీకరించాడు.

ఆ కర్తవ్య నిర్వహణలో వున్న కామ్రేడ్ మస్తాన్‌రావును 2008, అక్టోబర్ 26న మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ రామచందర్, జిల్లా కమిటీ సభ్యురాలు కామ్రేడ్ సరిత, కొరియర్ కామ్రేడ్ రమణలతో పాటు ఇంటెలిజెన్స్ పోలీసులు పట్టుకున్నారు. ఒక రోజంతా తీవ్ర చిత్రహింసలకు గురిచేసి కామ్రేడ్స్ రామచందర్, సరితలను గుంటూరు జిల్లాలో, కామ్రేడ్స్ ఎం.ఆర్., రమణలను విజయనగరం జిల్లాలోని పార్వతీపురం మండలం రావికోన కొత్తవలస వద్ద కాల్చి చంపి వేరు వేరు ఎన్‌కౌంటర్ కట్టుకథలు ప్రచారంలో పెట్టారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు, నల్లమల ఉద్యమ నేత కామ్రేడ్ కృష్ణ

కామ్రేడ్ కృష్ణ (లింగమూర్తి) సుమారు 25 సంవత్సరాల పాటు విప్లవోద్యమానికి నాయకత్వం వహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎదిగాడు. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండలం అమరగిరి ప్రాంతంలో 2002 మార్చి చివరి వారంలో రాత్రిపూట పుట్టిలో కృష్ణా నదిని దాటుతుండగా ప్రమాదవశాత్తు పుట్టి మునిగిపోవడంతో ఆయనతో పాటు ఆయన గార్డు కామ్రేడ్ మధు, మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ సాంబశివుడు, దక్షిణ తెలంగాణ సాయుధ జననాట్యమండలి కమాండర్ కామ్రేడ్ భాస్కర్ (రమేష్)లు అమరులయ్యారు.

కామ్రేడ్ కృష్ణ కరీంనగర్ జిల్లా అంబాల గ్రామంలో పుట్టాడు. వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. చదివాడు. 1978లో ఆర్.ఎస్.యు.లో చేరాడు. ఆర్.ఎస్.యు. జాయింట్ సెక్రటరీగా, వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తూ ఉత్తర తెలంగాణలో విద్యార్థి ఉద్యమాలకు ప్రత్యక్షంగా నేతృత్వం వహించాడు. యువతతో, కార్మిక-కర్షక పీడిత ప్రజలతో మమేకమయ్యాడు. 1983 నుంచి పూర్తికాలం కార్యకర్తగా మారి కర్నూల్ జిల్లా ఆర్గనైజర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అక్కడ విద్యార్థి-యువజన, కార్మిక పోరాటాలను సంఘటితం చేశాడు. నల్లమల చెంచు ఆదివాసీలతో, రైతాంగంతో సంబంధాలు పెట్టుకున్నాడు. 1985లో రాయలసీమ రీజినల్ కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. ఆయన కృషి ఫలితంగానే 1989లో నల్లమల అడవిలో మొదటి దళం ఏర్పడింది. నల్లమల అటవీ ఉద్యమానికి పునాదులు పడ్డాయి. 1994లో ఆవిర్భవించిన నల్లమల ఫారెస్టు డివిజన్‌కు మొదటి కార్యదర్శి ఆయనే. 1995లో 14వ రాష్ట్ర మహాసభలో రాష్ట్రకమిటీలో ఆల్టర్నేట్ సభ్యునిగా ఎన్నికై 1996లో రాష్ట్రకమిటీలోకి తీసుకోబడ్డాడు. 2000లో రాష్ట్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడయ్యాడు.

కామ్రేడ్ కృష్ణ మంచి ఆర్గనైజర్. ఆయన నల్లమల రీజియన్నే కాక రాష్ట్ర విద్యార్థి, మహిళా, సాహిత్య ఉద్యమాలను కూడా గైడ్ చేశాడు. ఆయనలోని నమ్రత, నిస్వార్థం, నిరాడంబరత, కఠోర శ్రమ చేసే తత్వం, క్రమశిక్షణ, స్నేహశీలత విప్లవకారులందరికీ ఆదర్శమైనవి. నల్లమల రీజియన్‌లో ఆయన ప్రజాదరణ పొందిన నాయకుడు. తీవ్రమైన స్పాండిలైటిస్, కాళ్ల నొప్పులు ఉన్నా ఉద్యమ అభివృద్ధికి తీవ్రంగా ప్రయత్నించాడు. ఆంధ్రప్రదేశ్ మహిళా ఉద్యమ ఆర్గనైజర్‌గా ప్రజాదరణ పొందిన కామ్రేడ్ పద్మ కామ్రేడ్ కృష్ణ జీవిత భాగస్వామి. 1994లో నెల్లూరు వద్ద జరిగిన పోలీసు బూటకపు ఎన్‌కౌంటర్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ సూర్యంతో పాటు ఆమె క్రూరమైన చిత్రహింసలకు గురై హత్యకు గురైంది. కామ్రేడ్ కృష్ణ అమరత్వం విప్లవోద్యమానికి తీరని నష్టం. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం!

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ శ్రీధర్

కామ్రేడ్ మట్ట రవి కుమార్ (శ్రీధర్) 2006 జూన్ 16 తెల్లవారు జామున ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా నల్లమల అడవిలో పుల్లలచెరువు మండలం పిచ్చిరాజుచెరువు తాండా అడవుల్లో ఏపి గ్రేహౌండ్స్ చేతిలో హత్యకు గురయ్యాడు. కామ్రేడ్ శ్రీధర్ అమరుడయ్యే నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీలోనూ, సెక్రటేరియట్‌లోనూ సభ్యుడుగా విప్లవోద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాడు. దాదాపు 25 సంవత్సరాల పాటు ఉద్యమంలో పనిచేశాడు. ఆయనకు 44 సంవత్సరాల వయస్సు.

కామ్రేడ్ శ్రీధర్ దక్షిణ తెలంగాణలో తాండూరు గ్రామానికి చెందినవాడు. హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో బిటెక్ పూర్తి చేశాడు. 1984లో వృత్తి విప్లవకారుడిగా విప్లవోద్యమంలోకి ప్రవేశించాడు. 1985లో అజ్ఞాతంలోకి వెళ్లాడు. కార్మికరంగ ఆర్గనైజర్‌గా పనిచేస్తూ 1986 హైదరాబాద్ సిటీ కమిటీలోకి ఎన్నికై, నగరంలోనూ, దాని పరిసర ప్రాంతాలలోనూ విప్లవోద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించాడు. 1988 అరెస్టయి రెండు సం॥లు జైలులో ఉన్నాడు. 1995లో రాష్ట్రకమిటీ ప్రత్యామ్నాయ సభ్యుడిగా ఎన్నికై, కామ్రేడ్ ప్రకాష్ మాస్టర్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రచార ఆందోళనా కమిటీలో పనిచేస్తూ, ఆయన అమరత్వం తర్వాత తనే దాన్ని నడిపించాడు. ఆయన నేతృత్వంలో 'క్రాంతి' పత్రిక రెగ్యులర్‌గా వచ్చేది. 1999 నుంచి దండకారణ్యం ఎస్‌జడ్‌సి సభ్యుడిగా పనిచేశాడు. 2001 నుంచి గుంటూరు జిల్లా కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యునిగా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఉద్యమానికి నాయకత్వం వహించాడు. వర్గశత్రువులకు వ్యతిరేకంగానే కాక, పార్టీ రాజకీయ పంథాలో తప్పులను ఎత్తిచూపుతూ ఆయన నిరంతరం పోరాటం చేశాడు. గుంటూరు జిల్లా ఉద్యమాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అక్కడ ఉన్న ముఠాతత్వాన్ని సరిదిద్దాడు. ఆయన నేతృత్వంలో జిల్లాలో శత్రు బలగాలపై అనేక ఆంబుష్‌లు, రెయిడ్లు విజయవంతంగా జరిగాయి. ఆయన మంచి కవి, రచయిత. మంజీర పేరుతో ఆయన రచనలు చేసేవాడు. కామ్రేడ్ శ్రీధర్ అమరత్వంతో విప్లవోద్యమానికి తీవ్రనష్టం జరిగాయి. సిద్ధాంతాన్ని ఆచరణతో ఎలా సమన్వయించాలో కామ్రేడ్ శ్రీధర్ జీవితం నుంచి నేర్చుకుందాం.

## పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ కారుమంచి ప్రసాద్

కామ్రేడ్ కారుమంచి ప్రసాద్ (దేవన్న, జయపాల్) ఆంధ్రప్రదేశ్ ఉద్యమంలో రాష్ట్రస్థాయికి ఎదిగిన యోధుడు. 2003 మే 23న కడప జిల్లా గాలివీడు మండలం చాకిబండ వద్ద గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టి జరిపిన దాడిలో కామ్రేడ్ ప్రసాద్‌తో పాటు కామ్రేడ్ సంధ్య (ఏసిఎం) నేలకొరిగారు. మరో ఇద్దరు గ్రామస్థులు రమణప్ప నాయుడు, కదిరప్ప నాయుడు గాయపడగా వారిని పోలీసులు పట్టుకొని చంపారు.

కామ్రేడ్ ప్రసాద్ 1955వ సం॥లో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా చీరాల తాలూకా నర్సాయపాలెం గ్రామంలో వాళ్లది విప్లవం పట్ల సానుభూతి ఉన్న ఎగువ మధ్యతరగతి కుటుంబం. పాలిటెక్నిక్ విద్య చదివాడు. చిన్ననాటే ప్రగతిశీల భావాలు, సాహిత్యం పట్ల మక్కువ ఉన్న ఆయన విప్లవ రచయితల సంఘంలో చేరాడు. తర్వాత రాడికల్ యువజన సంఘంలో చేరి దానికి నాయకత్వం వహించాడు. 1984లో పూర్తికాలం కార్యకర్తగా ఎదిగాడు. చీరాల ప్రాంతంలో అగ్రకుల భూస్వాములకు వ్యతిరేకంగా దళితులను కూడగట్టాడు. తాను ఎంతగా దళితుల జీవితంతో మమేకమైనాడంటే, తన మరణానంతరం తన మృతదేహాన్ని కారంచేడు మృతవీరుల ప్రాంగణంలో ఖననం చేయాలని కోరుకున్నాడు. ఆ వీరుని కోరికను తీర్చి విప్లవ ప్రజలు, దళితులు ఆయనకు నివాళులర్పించారు.

1990 వరకూ జిల్లాలో మైదాన ప్రాంతంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ ప్రసాద్ ఆ తర్వాత నల్లమల అటవీ ప్రాంతంలో గెరిల్లా దళాలకు నాయకత్వం వహిస్తూ అక్కడ ఉద్యమ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించాడు. నల్లమల ఫారెస్ట్ డివిజన్‌కు కార్యదర్శిగా, దక్షిణ కోసా, రాయలసీమ ఉమ్మడి రీజియన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. నల్లమలలో మలేరియా వ్యాధితో పోరాడుతూనే కఠోరమైన గెరిల్లా జీవితానికి అలవాటు పడ్డాడు. వేంపెంట దళితుల మారణకాండకు బాధ్యుడైన ఎంఎల్‌ఏ బుడ్డా వెంగళరెడ్డిని అంతమొందించడంలో కీలక పాత్ర వహించాడు. వేంపెంట మారణకాండ వాస్తవాలను బయటపెట్టి దాని మీద కుహనా మేధావుల, మితవాద అవకాశవాదుల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాడు. 2000లో రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ అధికార పత్రిక 'క్రాంతి' బాధ్యతలు, అనంతరం రాయలసీమ ఉద్యమ బాధ్యతలు స్వీకరించాడు. గొప్ప కమ్యూనిస్టు విలువలు కలిగి ఉండి కేడర్‌తో ప్రజాస్వామికంగా, ప్రేమగా వ్యవహరిస్తూ వారి ఆదరాభిమానాలు చూరగొన్నాడు. పితృస్వామ్యంపై నిరంతరం పోరాడేవాడు. తొలి నుంచి కవి, రచయిత. వర్గపోరాట కొలిమిలో రాటుదేలిన కామ్రేడ్ ప్రసాద్ కేడర్ల, ప్రజల హృదయాల్లో సదా నిలిచే ఉంటాడు. ఆయన ఆశయ సాధనకు పునరంకితమవుతూ ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం!

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ, రాష్ట్ర మిలటరీ కమీషన్ సభ్యుడు కామ్రేడ్ సత్యం

కామ్రేడ్ సత్యం (రాంమోహన్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడే కాక రాష్ట్ర మిలటరీ కమీషన్ సభ్యుడు కూడా. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో 2004 జనవరి 23న ఆయన అనంతపూర్ జిల్లా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గంగారాం, జిల్లా కమిటీ సభ్యుడు కామ్రేడ్ శంకర్‌తో పాటు శత్రువు చేత చిక్కాడు. పోలీసులు తీవ్ర చిత్రహింసలకు గురిచేసి బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య గావించారు.

కామ్రేడ్ సత్యం అనంతపురం జిల్లా తనకల్లు మండలం ఉస్తిలిపల్లి గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో పుట్టాడు. అనంతపురం యూనివర్సిటీలో ఎం.ఏ. వరకూ చదివాడు. రాడికల్ విద్యార్థి ఉద్యమ నాయకుడయ్యాడు. 1985 నుంచి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తూ జిల్లాలో అనేక ప్రాంతాలలో రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. జిల్లాలో కరుడుగట్టిన భూస్వాముల మెడలు వంచడంలో, రాయలసీమ ముఠాల నాయకుల ఆధిపత్యాన్ని దెబ్బతీయడంలో వేలాది ఎకరాల భూ ఆక్రమణ పోరాటాలలో ప్రజలను కదిలించడంలో

ముందున్నాడు. 1987లో జిల్లా కమిటీ సభ్యునిగా ఎదిగాడు. 1991లో పార్టీలో అంతర్గత సంక్షోభం సృష్టించిన కె.ఎస్.-బండయ్య ముఠా, సురేష్ ముఠాల రాజకీయాలను బహిర్గతం చేసి కేడర్లను, ప్రజలను పార్టీ వైపు నిలబెట్టడంలో కామ్రేడ్ సత్యం ప్రముఖ పాత్ర నిర్వహించాడు. 1992లో జిల్లా కార్యదర్శిగా, 1995లో దక్షిణ కోస్తా, రాయలసీమ రీజినల్ కమిటీ సభ్యుడయ్యాడు. పార్టీపై శత్రుదాడిని దృఢంగా ఎదుర్కొన్నాడు. జిల్లాలో దిద్దుబాటు ఉద్యమం నిర్వహించి పార్టీని బోల్షివీకరించేందుకు తీవ్రంగా కృషి చేశాడు.

కరువు సమస్యపై పెద్దయెత్తున ప్రజల్ని సమీకరించి తీవ్ర శత్రు నిర్బంధంలో సైతం గెరిల్లా యుద్ధ ఎత్తుగడలు చేపట్టి కరువు దాడులతో పాలకవర్గాల్ని గడగడలాడించాడు. ఎంతటి క్లిష్టమైన దాడులలో అయినా కామ్రేడ్ సత్యం అదరక, బెదరక మిలటరీ చర్యలకు నాయకత్వం వహిస్తూ విప్లవ బలగాలకు అనేక విజయాలు చేకూర్చే సాహసయోధుడిగా కేడర్ల మన్ననల్ని పొందాడు. 2000లో రాష్ట్రకమిటీలో, రాష్ట్ర మిలటరీ కమీషన్‌లో సభ్యుడయ్యాడు. దారకొండ, యల్లమంద రెయిడ్లలో, అలిపిరి ఆంబుష్‌లో ప్రముఖ పాత్ర పోషించాడు. నల్లమల్ల కమాండ్ కమాండర్-ఇన్-చీఫ్‌గా ఆ ప్రాంతాన్ని గెరిల్లాజోన్‌గా ఎదిగించడంలో తన వంతు పాత్ర నిర్వహించాడు. నేర్చుకోవడంలో మంచి విద్యార్థిగా, నేర్పడంలో మంచి టీచర్‌గా, ఇన్‌స్ట్రక్టర్‌గా ఎదిగాడు. కేడర్‌ను ప్రేమించడంలో, వారి అభిప్రాయాలను గౌరవించడంలో, సమస్యలను ఓపికగా డీల్ చేయడంలో మంచి నాయకుడిగా గుర్తింపు పొందాడు. రాజకీయ దృఢత్వం, సాహసంగా ధైర్యంగా పోరాడేతత్వం, ప్రజాపునాదిపై నిలిచే మావోయిస్టు శైలి ఆయన ఆచరణలో కనిపించే అంశాలు. కామ్రేడ్ సత్యం ప్రజల హృదయాల్లో సదా నిలిచే ఉంటాడు.

## ఆరిపోని ఆశయ జ్వాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ రాఘవులు

కామ్రేడ్ రాఘవులు (వెలగాల అప్పారావు) అమరుడయ్యే నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా రాయలసీమ ఉద్యమ ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కడప జిల్లా బద్వేల్ సమీపంలోని ఎర్రశెల కొండపై 2006 నవంబర్ 10న ఏపి ఎస్ఐబి, గ్రేహౌండ్స్ బలగాలు నిర్వహించిన ఒక కోవర్టు ఆపరేషన్‌లో ఆహారంలో విషమిచ్చి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ రాఘవులు, ఆయన సహచరి, జిల్లా కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రమణ, మరో డిసిఎం మల్లిఖార్జున్, దళ కమాండర్ అశోక్, రాంబాబు, ఆయన సహచరి, దళ సభ్యురాలు పార్వతి, మహిళా టీం కమాండర్ సంధ్య, దళ సభ్యులు భరత్, సుజాతలు అమరులయ్యారు. అమరుడయ్యే నాటికి కామ్రేడ్ రాఘవులుకు 45 సం॥ వయస్సు.

కామ్రేడ్ రాఘవులు గుంటూరు జిల్లా నరసరావుపేట పక్కనే ఉన్న కేసనపల్లి గ్రామంలో శేషారత్నమ్మ, చౌడయ్యల చివరి సంతానం. నరసరావుపేటలో ఇంటర్మీడియెట్ చదువుతూ 1983లో రాడికల్ విద్యార్థి సంఘం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు.

కామ్రేడ్ రాఘవులులో పీడిత ప్రజల పట్ల అపారమైన ప్రేమ, కష్టపడే తత్వం, శత్రువు పట్ల వర్గకసి, కమ్యూనిస్టు తత్వం స్పష్టంగా కనిపించేవి. 1985లో పూర్తి కాలం కార్యకర్తగా పార్టీలోకి వచ్చినప్పటి నుండి రైతాంగ ఆర్గనైజర్‌గా అనేక ప్రాంతాల్లో పనిచేశాడు. పల్నాటి ఉద్యమం విస్తరిస్తున్న క్రమంలో దళాల నిర్మాణం ఉనికిలోకి రాగా కామ్రేడ్ 1992లో బొల్లాపల్లి దళ కమాండర్ అయ్యాడు. 1993లో జిల్లా కమిటీ సభ్యుడిగా, 1998లో జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. బొల్లాపల్లి, దాచేపల్లి ప్రాంతాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు, ప్రభుత్వ వ్యతిరేక, కాంట్రాక్టర్ల వ్యతిరేక పోరాటాలకు ప్రత్యక్షంగా నేతృత్వం వహించాడు. వేలాది ఎకరాల భూములను భూస్వాముల కబ్జా నుండి విముక్తి చేసి ప్రజలకు పంపిణీ చేయడంలో ముందున్నాడు. కార్మిక సంఘాల నిర్మాణాలు చేపట్టి మిలిటెంట్ కార్మిక పోరాటాలు నడిపాడు. కరువు దాడులు చేయించాడు. రాజకీయ నాయకుల్ని, పోలీసు అధికారులను, పెత్తందార్లను, ఇన్‌ఫార్మర్లను శిక్షించడంలో తన వంతు బాధ్యత నిర్వహించాడు. జిల్లాలో తీవ్రతరమవుతున్న నిర్బంధాన్ని ఎదుర్కొనేందుకు నిర్వహించిన అనేక రెయిడ్లు, ఆంబుష్‌లలో ఆయనది ముఖ్యమైన పాత్ర. జిల్లాలో బహిరంగ ప్రజాసంఘాలకు గైడెన్స్ అందిస్తూ వివిధ సెక్షన్ల ప్రజలను సంఘటితం చేసేందుకు కృషి చేస్తూ వారి తలలో నాలికయ్యాడు. కేడర్‌తో కలిసిపోతూ నిరంతరం ఉత్సాహంగా ఉంటూ విప్లవ చైతన్యాన్ని అందించేవాడు. అనేక సమస్యలను ఉద్యమంలో ఎదుర్కొని నిబ్బరంగా నిలిచాడు. 2000లో దక్షిణ కోస్తా, రాయలసీమ రీజినల్ కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 2005లో రాష్ట్రకమిటీ సభ్యునిగా ఎన్నికై రాయలసీమ బాధ్యతలు చేపట్టాడు. అక్కడ అనంతపురం-కడప సంయుక్త జిల్లా కమిటీకి కార్యదర్శిగా కూడా పనిచేశాడు.

## నిత్య నిర్బంధంలో ఉద్యమాన్ని పురోగమింపజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ సుదర్శన్ (నవీన్, సత్యం)

కామ్రేడ్ సుదర్శన్ 2005లో ఏపిఎస్‌సి సభ్యుడయ్యాడు. పై కమిటీ నిర్ణయం మేరకు ఆయన ఏపిఎస్‌సి నుండి రిలీవ్ అయి సెంట్రల్ రీజియన్‌లో ఒక కంపెనీకి కమాండర్‌గా బాధ్యతలు చేపట్టడానికి వస్తుండగా 2006 అక్టోబర్ 5న బెంగుళూరులో పోలీసుల చేత చిక్కాడు. ఒక రోజంతా తీవ్ర చిత్రహింసల తర్వాత పోలీసులు క్రూరంగా హత్య గావించి ఎన్‌కౌంటర్ కట్టుకథను ప్రచారం చేశారు. అమరుడయ్యే నాటికి ఆయనకు 35 సంవత్సరాలు.

కామ్రేడ్ సుదర్శన్ వరంగల్ జిల్లా కేసముద్రం గ్రామంలో ఒక పేద కుటుంబంలో పుట్టాడు. తండ్రి హమాలి కార్మికుడు కాగా, తల్లి వ్యవసాయ కూలి. తల్లిదండ్రులు పెట్టిన పేరు సామల వెంకటేశ్వర్లు. ఐటిఐ చదివాడు. 1980 దశకం చివర్లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి వచ్చాడు. దళ సభ్యుడిగా రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో పనిచేస్తూ 1995లో దళ కమాండర్‌గా, 1998లో జిల్లా కమిటీ సభ్యుడిగా, 2002లో నల్గొండ జిల్లాకూ, 2003లో నల్లమల డివిజన్‌కూ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. ఇంటి వద్దనే పెళ్లి చేసుకున్న ఆయన తన సహచరి సరితను కూడా పార్టీలోకి తీసుకొని వచ్చాడు.

కామ్రేడ్ సుదర్శన్ 2005లో రాష్ట్రకమిటీ సభ్యుడిగా ప్రమోట్ అయ్యాడు. కష్టపడి పనిచేయడం, అంకిత భావం, త్యాగశీలత, ధైర్యసాహసాలు, ఆర్గనైజేషన్, మిలటరీ టాలెంట్స్ ఆయనలో ఉండేవి. పార్టీ కేడర్ల పట్ల ఎంతో గౌరవంగా ఉంటూ వారికి స్ఫూర్తిని ఇచ్చేవాడు.

వారి విశ్వాసాన్ని చూరగొన్నాడు. పార్టీలో బలహీనతల్ని విమర్శించడంలో సూటిగా ఉండేవాడు. 20-25 సార్లు ఎన్‌కౌంటర్లలో ప్రత్యేక పోలీసు, గ్రేహౌండ్స్ బలగాలతో వీరోచితంగా పోరాడుతూ బయటపడ్డాడు. శత్రువుపై జరిపిన అనేక మిలటరీ చర్యలలో కమాండర్‌గా నాయకత్వం వహించాడు. 2005లో ఒంగోలు పట్టణంలో జిల్లా ఎస్‌పి మహేష్ చంద్ర లడ్డాపై దాడికి నాయకత్వం వహించాడు. లడ్డా త్రుటిలో తప్పించుకున్నప్పటికీ ఈ చర్య పాలకవర్గాల గుండెల్లో దడ పుట్టించింది.

కామ్రేడ్ సుదర్శన్ ప్రదర్శించిన విప్లవ నిబద్ధత, మొక్కవోని ధైర్యం, పట్టుదల విప్లవకారులకు స్ఫూర్తిదాయకం. విప్లవం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆయన ఆశయాలను తుది వరకూ కొనసాగిద్దాం!

## పట్టణ ఉద్యమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ రాంచందర్

కామ్రేడ్ రాంచందర్ దాదాపు పాతికేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్లవోద్యమంతో పెనవేసుకుపోయిన నాయకుడు. అమరుడయ్యే నాటికి ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కమిటీ సభ్యుడు. 2008 అక్టోబర్ 27నశత్రువు కామ్రేడ్స్ రాంచందర్, ఆయన సహచరి, జిల్లా కమిటీ సభ్యురాలు అయిన సరితలను గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండలం రావులాపురం గ్రామ అడవుల్లో కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లాడు.

అమరుడయ్యే నాటికి కామ్రేడ్ రాంచందర్ (రాము, ఏసన్న, చంద్రన్న)కు 44 సం॥ల వయస్సు. అసలు పేరు గంగాధర్. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లు గ్రామంలో పుట్టాడు. 1981లో గుంటూరులో డిగ్రీ చదువుతూ రాడికల్ విద్యార్థి ఉద్యమంలోకి ఆకర్షితుడై, 1983లో పూర్తికాలం కార్యకర్త అయ్యాడు. పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగి రైతాంగ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. ఏలూరు జూట్‌మిల్లుల్లో మిలిటెంట్ కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించాడు. జిల్లా ఆర్గనైజర్‌గా ఎదిగాడు. 1993లో నల్లమల డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 1997లో చిత్తూరు-కడప ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు వహించాడు. 1999లో ఉమ్మడి జిల్లాకు కార్యదర్శి అయ్యాడు. దిద్దుబాటు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు. 2000లో నల్లమల డివిజన్ కార్యదర్శి బాధ్యతలను చేపట్టాడు. డివిజన్‌లోని అన్ని రంగాలనూ సమన్వయిస్తూ మహిళా రంగానికి కూడా ప్రత్యక్షంగా బాధ్యత వహించాడు. కర్నూలు జిల్లా శ్రీశైలం (సున్నిపెంట), ఎర్రగొండపాలెం పోలీసు స్టేషన్లపై పి.ఎల్.జి.ఏ. దాడులకు, మరికొన్ని చర్యలకు పథకాలు రచించడంలో ముఖ్యపాత్ర వహించాడు. 2003లో జరిగిన రాష్ట్ర ప్లీనంలో కామ్రేడ్ ఆర్.సి. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. రాష్ట్రంలోని ప్రజా ఉద్యమాలనూ, పట్టణోద్యమాన్ని సమన్వయించే బాధ్యతను స్వీకరించాడు. ఆయన ఉద్యమ జీవితంలో ఈ కృషి చాలా కీలకమైనది. తీవ్రమైన నిర్బంధంలో పార్టీకి విలువైన అనుభవాలనిచ్చాడు. ఉద్యమాన్ని పునరుద్ధరించే కర్తవ్యంతో పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో స్పెషల్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీలో ఒక సభ్యుడిగా వుండి తన కృషిని కొనసాగిస్తున్న సమయంలో కామ్రేడ్ ఆర్.సి. తన సహచరితో పాటు శత్రువు చేతికి చిక్కి అమరుడయ్యాడు.

ఆయన స్నేహశీలుడు. ఆయన మాటలోనూ, పలకరింపులోనూ ఆత్మీయత తొణికిసలాడేది. క్యాడర్‌తో సన్నిహితంగా మెలుగుతూ, వారికి అవసరమైన సహకారాన్ని అందించేవాడు. నమ్మిన రాజకీయ విశ్వాసాలకు దృఢంగా కట్టుబడి, ఉక్కు క్రమశిక్షణతో రాష్ట్ర ఉద్యమంపైనా, క్యాడర్లో, ప్రజల్లో తనదైన ముద్రను వేసుకున్న కామ్రేడ్ ఆర్.సి. అమరత్వం ఉద్యమానికి తీవ్రమైన నష్టం. ఆయన ఆశయాలకు పునరంకితమవుదాం.

## అమరులైన ఉత్తర తెలంగాణ ఉద్యమ సారథులు

### ఉత్తర తెలంగాణ ఎస్‌జడ్‌సి కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ సోమన్న

కామ్రేడ్ సోమన్న 25 యేళ్ల అకుంఠిత దీక్షతో ఉత్తర తెలంగాణ విప్లవోద్యమంలో పనిచేశాడు. కిందిస్థాయి నుంచి ఎస్‌జడ్‌సి కార్యవర్గ సభ్యుడి స్థాయికి ఎదిగాడు. ఆయనను ఆంధ్రప్రదేశ్ ఎస్‌ఐబి పోలీసులు 2007 జూన్ 29న బెంగుళూరులో పట్టుకొని చిత్రహింసలు పెట్టి జూలై 1న వరంగల్ జిల్లా తాడ్వాయి సమీపంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశారు.

కామ్రేడ్ సోమన్న (శెట్టిరాజు పాపయ్య)ది వరంగల్ జిల్లా చిట్యాల మండలం టేకుమట్ల గ్రామం. ఒక ధనిక రైతు కుటుంబంలో పుట్టాడు. అమరుడయ్యేనాటికి 48 సంవత్సరాల వయస్సు. ఇంటర్‌మీడియెట్ వరకూ చదివాడు. కామ్రేడ్ సోమన్న మొదటి నుంచీ అన్యాయాన్ని సహించేవాడు కాదు. భూస్వాముల దోపిడి దౌర్జన్యాలను వంటరిగా కాక తోటి యువకులతో సంఘటితంగా ఎదిరించేవాడు. నాటికల ద్వారా ప్రజల్ని చైతన్యపరిచేవాడు. చిట్యాల ప్రాంతంలో మొట్టమొదటి పూర్తికాలం కార్యకర్తగా 1985లో పార్టీలో చేరాడు. అంచెలంచెలుగా ఉద్యమంతో పాటు ఎదుగుతూ జిల్లాలో అనేక భూ పోరాటాలకు నేతృత్వం వహించాడు. 1985-89 అప్రకటిత యుద్ధ కాలంలో కామ్రేడ్ సోమన్న పాత్ర కీలకమైంది. 1988 నుంచి వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడిగా, 1992 నుంచి జిల్లా కార్యదర్శిగా, ఉత్తర తెలంగాణ రీజనల్ కమిటీ సభ్యుడిగా ఉద్యమ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించాడు. 1990లో వరంగల్‌లో జరిగిన చారిత్రాత్మక రైతుకూలీ సంఘం మహాసభలకు సారథ్యం వహించాడు. ఆనాటి రైతాంగ వెల్లువకు సమర్థవంతంగా నాయకత్వం అందించాడు. పార్టీలో తలయెత్తిన రెండు అంతరంగిక సంక్షోభాలలో దృఢంగా నిలబడ్డాడు. జిల్లాలో రివిజనిస్టులతో రాజీలేని పోరాటం చేశాడు. 1995లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్‌గా ఆవిర్భవించినప్పుడు ఎస్‌జడ్‌సి సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 1998-99లలో పశ్చిమ కరీంనగర్ డివిజన్ బాధ్యతలు నిర్వహించాడు. ఎన్‌టి ఎస్‌జడ్‌సి అధికార పత్రిక 'ప్రజా విముక్తి'కి బాధ్యుడిగా పనిచేశాడు. ఆయుధాల తయారీ యూనిట్‌కు నాయకత్వం అందించాడు. కామ్రేడ్ సోమన్న మిలటరీ రంగంలో సమర్థవంతుడైన కమాండర్. పదుల సంఖ్యలో ఎన్‌కౌంటర్లలో శత్రువుతో దృఢంగా పోరాడుతూ తోటి కామ్రేడ్స్‌ను గైడ్ చేశాడు. అనేక మిలటరీ చర్యలలో పాల్గొని సాహసిక గెరిల్లాగా గుర్తింపు పొందాడు. ఈ రంగంలో ఆయన సృజనాత్మకత వల్ల డైరక్షనల్ మైన్ల తయారీలో ముఖ్య పాత్ర పోషించాడు.

తాను రాజకీయ అధ్యయనం చేస్తూ టీచర్‌గా కేడర్లను

ఎదిగించేందుకు ప్రయత్నించాడు. ఆయన కవి, రచయిత కూడా. నిరంతర తపనతో కూడిన ఆయన ఆచరణ ద్వారా పార్టీకి విలువైన అనుభవాలను అందించి కేడర్ల, ప్రజల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేశాడు. ఆయన కృషినీ, పట్టుదలను అలవర్చుకొని ఆయన చూపిన బాటలో దృఢంగా నడుద్దాం.

## ఉత్తర తెలంగాణ రైతాంగ నాయకుడు, ఉత్తర తెలంగాణ ఎస్‌జడ్‌సి సభ్యుడు కామ్రేడ్ అనుపురం కొమురయ్య

కామ్రేడ్ అనుపురం కొమురయ్య (ఏ.కె.) ఒక దశాబ్ద కాలంగా ఉత్తర తెలంగాణ రైతాంగ ఉద్యమాన్ని నడిపిన ఒక వీర యోధుడు. ఒక కోవర్టు అందించిన సమాచారంతో ఆంధ్రప్రదేశ్ ఎస్ఐబి పోలీసులు ఆయనను విజయవాడ నగరంలో పట్టుకొని, రెండు రోజుల పాటు తీవ్రంగా హింసించి, 2003 ఏప్రిల్ 25న ఒక బూటకపు ఎన్‌కౌంటర్‌లో కరీంనగర్ అడవుల్లో కాల్చిచంపారు.

కామ్రేడ్ ఏ.కె. కరీంనగర్ జిల్లాలో దమ్మక్కపేట గ్రామంలో 1960ల ప్రారంభంలో పుట్టాడు. అమరుడయ్యే నాటికి ఆయన వయస్సు సుమారు 40 సం॥లు. స్కూల్‌లో చదువుతూ ఆర్.ఎస్.యు.లో చేరాడు. తన గ్రామంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. విప్లవానికి తన జీవితాన్ని అంకితం చేశాడు. 1982 నుంచి పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో చేరాడు. ఒకసారి వరంగల్‌లో అరెస్టయి తీవ్ర చిత్రహింసలు పెట్టినా ఆయన పెదవి విప్పలేదు. ఒక సంవత్సరం జైలు జీవితం తర్వాత తిరిగి విప్లవోద్యమంలోకి దూకాడు. దళసభ్యునిగా ప్రారంభమై కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా, ఎస్‌జడ్‌సి సభ్యుడిగా అంచెలంచెలుగా ఎదిగాడు.

హుజూరాబాద్, హుస్నాబాద్ మైదానాల్లో ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ 1985-89లలో మొదటి రాజ్య నిర్బంధ క్యాంపెయిన్‌కు వ్యతిరేకంగా ప్రతిఘటనా ఉద్యమాన్ని నిర్మించాడు. అప్పటి నుండి మొత్తం జిల్లా తిరుగుతూ విప్లవ రైతాంగ యుద్ధాన్ని నడిపాడు. అనేక ఆటుపోట్ల మధ్య ఆయన తన శక్తియుక్తుల్ని పెంచుకుంటూ జిల్లా ఉద్యమాన్ని గైడ్ చేశాడు. 1985లో, 1991లో పార్టీలో అంతర్గత సంక్షోభం బద్దలైనప్పుడు అవకాశవాద నాయకత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. 1990లో వచ్చిన భూ పోరాట వెల్లువలో ప్రజలకు నాయకత్వం వహించాడు. ప్రజలు వేలాది ఎకరాల భూస్వాముల భూముల్ని ఆక్రమించారు. సహజంగానే ఆయన భూస్వాములకూ, పోలీసులకూ టార్గెట్ అయ్యాడు. కానీ, ఆయనను అంతమొందించాలనే వారి కలలు ఎప్పుడూ ఫలించలేదు.

కష్టభరితమైన గెరిల్లా జీవితం వల్ల ఆయన తీవ్రమైన అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొన్నాడు. ఈ కారణంగా ఎటువంటి పెటీబూర్జువా భేషజాలకూ తావు లేకుండా తనను ఎస్‌జడ్‌సి బాధ్యతల నుంచి తొలగించమని అభ్యర్థించగా, కమిటీ ఆయన ప్రతిపాదనను ఆమోదించి ఆయనను టెక్నికల్ రంగానికి పంపింది. ఆ పనిలో భాగంగానే కోవర్టు విద్రోహానికి గురై అమరుడయ్యాడు.

గొప్ప పోరాట యోధుడు, ప్రజా నాయకుడు అయిన కామ్రేడ్ ఏ.కె. జీవితమే కరీంనగర్ రైతాంగ ఉద్యమాన్ని ప్రతిబింబిస్తుంది. ఉత్తర తెలంగాణ రైతాంగ ఉద్యమంలో ఆయన ఎల్లప్పుడూ జీవించే ఉంటాడు. ఆయన మరణానికి ప్రతీకారం తీర్చుకోవడానికి, అతని అడుగుజాడల్లో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి ప్రతిజ్ఞ చేద్దాం!

## పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, ఉత్తర తెలంగాణ ఎస్‌జడ్‌సి సభ్యుడు కామ్రేడ్ రామకృష్ణ

కామ్రేడ్ రామకృష్ణ (పోలెం సుదర్శన్ రెడ్డి) ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి. 2002 మార్చి 24న ఆదిలాబాద్ జిల్లాలోని లక్ష్మీపూర్ అడవిలో ఒక పిఎల్‌జిఏ యూనిట్‌ను చుట్టుముట్టి గ్రేహౌండ్స్ పోలీసులు జరిపిన దాడిని హోరాహోరీగా ప్రతిఘటిస్తూ కామ్రేడ్ రామకృష్ణతో పాటు కామ్రేడ్స్ సుదర్శన్ (నరసయ్య), రవీందర్ (యాదవరావు), భరత్ (బుజ్జిరావు)లు అమరులయ్యారు.

కామ్రేడ్ రామకృష్ణ పోరు ఖిల్లా వరంగల్ జిల్లా మొగిలిచర్ల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టాడు. అమరుడయ్యే నాటికి ఆయనకు 40 సం॥లు. వరంగల్‌లో కాలేజీ విద్య చదువుతూ ఆర్.ఎస్.యు.లో చేరాడు. 1983లో విద్యార్థి ఆర్గనైజర్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రజాదరణ పొందాడు. పట్టణంలో తీవ్ర నిర్బంధం మధ్యనే తన నిర్మాణ దక్షతలను పెంపొందించుకున్నాడు. 1985, 1987లలో అరెస్టయ్యి అనతికాలంలోనే విడుదలయ్యాడు. 1990లో వరంగల్ రైతుకూలీ మహాసభను విజయవంతం చేయడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించాడు. 1991 నుంచి ఆర్.కె. అజ్ఞాతవాసానికి వెళ్లాడు. దళ కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించాడు. 1993 నుంచి జిల్లా కమిటీ సభ్యుడిగా, ఆ తర్వాత 1997 నుంచి జిల్లా కమిటీ కార్యదర్శిగా, 1998 నుంచి ఎస్‌జడ్‌సి సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించాడు. పట్టణోద్యమాన్ని, మైదాన, అటవీ ప్రాంతాల్లోని గ్రామీణ ఉద్యమాలను గైడ్ చేస్తూ అపారమైన అనుభవాన్ని గడించాడు. వర్గపోరాట కొలిమిలో రాటుదేలాడు.

ఆయన రోజువారీ రాజకీయ పరిణామాలపై పార్టీ అవగాహనను ప్రకటించడంలో చొరవ చేసేవాడు. పోరాడే వివిధ సెక్షన్ల ప్రజలకు పార్టీ మద్దతును అందించాడు. గ్రామీణ ప్రాంతాల్లో కవర్ సంఘాల్ని నడిపి ఆ అనుభవాన్ని పార్టీకి అందించాడు. ఈ క్రమంలో ఆయన భూస్వాములకూ, పోలీసులకు ముఖ్య టార్గెట్‌గా మారాడు. కాని, వరంగల్ వీర ప్రజానీకం, సాహసిక కేడర్లు తమ ప్రియతమ నాయకుడిని రక్షించుకోవడానికి తమ ప్రాణాల్ని త్యాగం చేశారు. దాదాపు 10 ఎన్‌కౌంటర్లలో ఆయన తృటిలో తప్పుకున్నాడు. తీవ్ర నిర్బంధంలో సైతం జిల్లాలో సాయుధ వ్యవసాయ విప్లవాన్ని, గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడం కోసం సృజనాత్మకంగా కృషి చేశాడు. నిజామాబాద్-పశ్చిమ కరీంనగర్ డివిజన్ ఉద్యమం తీవ్రమైన నష్టాల్ని ఎదుర్కోవడంతో 2002 సం॥లో ఆ డివిజన్ బాధ్యతలు చేపట్టాడు. అక్కడి ఉద్యమాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేశాడు. కామ్రేడ్ ఆర్.కె. జీవిత చరిత్ర వరంగల్ ఉద్యమంలో ఒక వీరగాథ. అది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన చూపిన త్యాగాల బాటలో పురోగమిద్దాం!

## వీరనారి, ఉత్తర తెలంగాణ ఎస్‌జడ్‌సి సభ్యురాలు

## కామ్రేడ్ నేలకొండ రజిత (పద్మ)

కామ్రేడ్ రజిత కరీంనగర్ జిల్లా తిప్పాయపల్లెలో ఒక మధ్య తరగతి కుటుంబంలో 1969లో పుట్టింది. జమ్మికుంటలో డిగ్రీ చదువుతూ 1985లో రాడికల్ విద్యార్థిని అయ్యింది. 1988లో పూర్తి కాలం కార్యకర్తగా రహస్య జీవితంలోకి వచ్చింది. 1989లో పెద్దపల్లి రైతాంగ దళ సభ్యురాలైంది. ఆనాటికి రైతాంగ దళాల్లో చేరిన అతి కొద్ది మంది మహిళా కామ్రేడ్స్‌లో కామ్రేడ్ రజిత ఒకరు. అప్రకటిత యుద్ధం మధ్య బి.ఎస్.ఎఫ్. తదితర శతృ బలగాల దాడుల మధ్య ప్రజలను సంఘటితం చేస్తూ ఆమె అంచెలంచెలుగా ఎదిగి, 1992 చివరి నుంచి దళ కమాండర్‌గా, 1995లో జిల్లా కమిటీ సభ్యురాలిగా, 2000లో కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టింది.

కామ్రేడ్ రజిత మిలటరీ జీవితం ఒక విలువైన అనుభవాల గని. అనేక శతృ దాడులను సాహసోపేతంగా తిప్పికొట్టి సమర్థవంతమైన కమాండర్‌గా ఎదిగింది. పలు దాడుల్లో ప్రాణాలకు తెగించి పోరాడి నాయకత్వాన్ని కాపాడింది. అనేక ఆంబుష్‌లకూ, దాడులకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించి శతృవు గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. అంతే కాదు పి.ఎల్.జి.ఏ.కు ప్రేరణగా నిలిచింది. పార్టీలో మహిళా కామ్రేడ్స్ ఎదుగుదలకు నిరంతరం తపన పడింది. ఉద్యమ అవసరాలకు అనుగుణంగా బాధ్యతలను స్వీకరిస్తూ 2000లో జరిగిన ఎస్.టి. కాన్ఫరెన్స్‌లో ఎస్.జడ్.సి.కి ప్రత్యామ్నాయ సభ్యురాలిగా ఎన్నికయింది. 2001లో ఎస్.జడ్.సి. సభ్యురాలైంది.

2002 జూలై 2న కరీంనగర్ జిల్లా సంకెనబోరు వద్ద పోలీసులు చేసిన మూకుమ్మడి దాడిలో హూరా హోరీగా పోరాడుతూ కామ్రేడ్స్ సాగర్, మానస, విక్రమ్‌లతో పాటు అమరురాలైంది.

## ఉత్తర తెలంగాణ ఎస్‌జడ్‌సి సభ్యుడు కామ్రేడ్ యాదన్న!

కామ్రేడ్ యాదన్న (విజయకుమార స్వామి) ఉత్తర తెలంగాణ ఎస్‌జడ్‌సి సభ్యుడు, వరంగల్ జిల్లా కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ జిల్లా అందుగులమేది గ్రామానికి సమీపంలో ఉన్న అడవిలో 2005 మార్చి 19న కామ్రేడ్ యాదన్నను ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ పోలీసులు హత్య చేశారు. ఒక నమ్మక ద్రోహి ఇచ్చిన సమాచారంతో నిద్రపోతున్న సమయంలో అతన్ని చుట్టుముట్టి కాల్చిచంపారు.

వరంగల్‌లో రఘునాథపాలెం గ్రామంలో దామెర లక్ష్మి, భిక్షపతిల సంతానం కామ్రేడ్ యాదన్న. అతను 1990లో డిగ్రీ రెండవ సంవత్సరం వరకూ చదివాడు. ఒక కంపెనీలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ విప్లవ రాజకీయాల్లోకి వచ్చాడు. 1991లో పూర్తి కాలం కార్యకర్తగా చేర్యాల దళంలో చేరాడు. 1994లో ఆ దళానికి కమాండర్ అయ్యాడు. పద్దెనిమిది మంది బిఎస్‌ఎఫ్ పోలీసులు మట్టిగరిచిన శివునిపల్లి ఆంబుష్, 1996లో సిర్పూర్ (యు) పోలీస్‌స్టేషన్‌పై రెయిడ్, 1998లో లింగంపల్లిలో ప్రత్యేక పోలీసు బలగాలపై దాడి చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్న దాడి వంటి వాటిలో ఆయన చురుగ్గా పాల్గొన్నాడు. అనేక ఎన్‌కౌంటర్లలో శత్రువుతో వీరోచితంగా పోరాడాడు.

ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేసిన తర్వాత, 1998లో వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు. ప్లాటూన్ పార్టీ కమిటీ కార్యదర్శిగా పనిచేశాడు. తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌పై రెయిడ్ వంటి అనేక చర్యలలో ఆయన ప్లాటూన్‌కు నాయకత్వం వహించాడు. 1998లో రాష్ట్ర స్కోమా (సబ్ కమిటీ ఆన్ మిలటరీ అఫైర్స్)లో సభ్యునిగా ఎంపికయ్యాడు. కామ్రేడ్ యాదన్న ఒక సమర్థుడైన సైనిక కమాండరే కాక, మంచి పార్టీ ఆర్గనైజర్ కూడా. వరంగల్ పోలీసులకు ఆయన సింహస్వప్నంగా ఉండేవాడు. కామ్రేడ్ యాదన్న 2003లో వరంగల్-ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, 2004లో ఎస్‌జడ్‌సి సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2004 జులై 10న శత్రువు ఆయనపై నిర్వహించిన కోవర్టు ఆపరేషన్‌లో ఆయన గార్డుతో సహా ఇద్దరు దళ సభ్యులు అమరులయ్యారు. ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. కామ్రేడ్ యాదన్న కవి, గాయకుడు కూడా. ఆయన అమరత్వం పార్టీకీ, ఉద్యమానికీ, ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ ఉద్యమానికి తీవ్రమైన నష్టం.

## అమరులైన దండకారణ్య ఉద్యమ సారధులు

## దండకారణ్యం ఎస్‌జడ్‌సి, ఎస్‌ఎంసి సభ్యుడు, ఉత్తర సబ్‌కమాండ్ కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ సుఖ్‌దేవ్

కామ్రేడ్ సుఖ్‌దేవ్ (విజయ భాస్కర్) దండకారణ్య ఎస్‌జడ్‌సి, ఎస్‌ఎంసి సభ్యుడు. దండకారణ్యంలోని ఉత్తర బస్తర్‌లో 2002 మే 23న దేవ్‌గావ్ ఆంబుష్‌లో శత్రువుతో హోరాహోరీ పోరాడుతూ అమరుడయ్యాడు.

కామ్రేడ్ సుఖ్‌దేవ్ వరంగల్ జిల్లా టేకులగూడెం గ్రామంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టాడు. తండ్రి ఉపాధ్యాయుడు, తల్లి గృహిణి. ఇంటర్మీడియట్ చదువుతూ విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యాడు. జిల్లాలో సాగుతున్న భూస్వామ్య వ్యతిరేక పోరాటాలతో ఉత్తేజమై విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పనిచేశాడు. చదువును వదిలి వృత్తి విప్లవకారుడయ్యాడు. కేంద్ర ఆర్గనైజర్‌గా పనిచేశాడు. 1985 నుంచి దండకారణ్య ఉద్యమంలో భాగమై అవిభక్త (పాత) బస్తర్ జిల్లా అంతటా తిరిగి విప్లవోద్యమాన్ని విస్తరింపజేశాడు. శత్రువుతో జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో ధైర్యంగా నిలబడి గెరిల్లాలకు సమర్థవంతంగా నాయకత్వం వహించాడు. అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి పార్టీ కేడర్ల, ఆదివాసీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాడు. 1992లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 1994లో డివిజన్ కార్యదర్శిగా, 1998లో ఎస్‌జడ్‌సి సభ్యుడిగా అంచలంచెలుగా ఎదిగాడు. పిఎల్‌జిఏ ఏర్పాటు చేసిన తర్వాత దండకారణ్య స్పెషల్ జోనల్ మిలటరీ కమీషన్ సభ్యుడయ్యాడు. పిఎల్‌జిఏ ఏర్పాటుకు ముందూ, తర్వాత కూడా శత్రువుపై చేసిన అనేక ఆంబుష్‌లు, రెయిడ్లలో కామ్రేడ్ సుఖ్‌దేవ్ పాత్ర మరువలేనిది. ఆయన కవి, కళాకారుడు కూడా. ఆయన పాట, కవిత, కథల ద్వారా విప్లవ సాహిత్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించాడు. ఆయన నమ్రత కలిగిన నాయకుడు. ఒక మంచి టీచర్. చిన్న చిన్న ఉదాహరణలతో కఠిన విషయాలను కూడా అర్థం చేయించేవాడు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా స్వీకరిద్దాం. ఆయన ఆశయాలను సఫలం చేస్తామని శపథం చేద్దాం.

## దండకారణ్యం ఎస్‌జడ్‌సి, ఎస్‌ఎంసి సభ్యుడు. ఉత్తర సబ్‌జోన్ కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ మంగ్తూ

కామ్రేడ్ మంగ్తు దండకారణ్యం ఎస్‌జడ్‌సి, ఎస్‌ఎంసి సభ్యుడు. ఉత్తర సబ్‌జోన్ కమాండర్-ఇన్-చీఫ్. ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందినవాడు. 1983లో హైదరాబాద్‌లో చదువుతూ రాడికల్ విద్యార్థి సంఘంలో చేరాడు. కామ్రేడ్స్ మహేష్, సంజీవ్ (ఇద్దరూ అమరులయ్యారు) వంటి వారు విద్యార్థి ఉద్యమ నాయకులుగా విద్యార్థులకు గొప్ప స్ఫూర్తిగా నిలిచిన కాలం అది. 1984-90ల వరకూ పార్టీ కామ్రేడ్ మంగ్తుకు టెక్నికల్ పనిని అప్పగించింది. దానిని ఆయన గొప్ప నేర్పుతో, సృజనాత్మకంగా, బాధ్యతగా, అనేక సార్లు పోలీసుల వల నుంచీ తప్పించుకుంటూ నిర్వహించాడు. 1990లో ఆయనను అప్పటి దండకారణ్యంలో బాలాఘాట్-భండారా డివిజన్‌కు పంపి ఫీల్డ్‌లో పనిచేసే అవకాశం కల్పించింది. ఆయన దానిని సంతోషంగా స్వీకరించాడు. అది పూర్తిగా కొత్త ప్రాంతం. శత్రు నిర్బంధం చాలా తీవ్రంగా ఉండేది. సునీల్ మర్కాం పేరుతో ఆయన అక్కడి ప్రజలతో గాఢంగా మమేకమయ్యాడు. 1992లో టాండా దళానికి కమాండర్ అయ్యాడు. 1997లో ఆ డివిజన్ కమిటీకి సభ్యుడుగా ఎన్నికయ్యాడు. బెంగాల్-ఝార్ఖండ్-ఒడిషా సరిహద్దు ప్రాంతం (బిజెఒ)లో సాయుధ వ్యవసాయ విప్లవాన్ని పురోగమింపజేస్తూ, ఆ ప్రాంతాన్ని ఒక శక్తివంతమైన యుద్ధ మండలంగా అభివృద్ధి చేయాలని మునుపటి పీపుల్స్‌వార్ కేంద్రకమిటీ నిర్ణయించగా, కేడర్‌కూ, దళాలకూ శిక్షణను ఇవ్వడానికి ఒక యేడాది పాటు కామ్రేడ్ మంగ్తూ అక్కడికి వెళ్లాడు. తిరిగి దండకారణ్యం వచ్చాక గడ్చిరోలి డివిజన్‌లో పనిచేశాడు. 2002 నవంబర్ నుంచీ అమరుడయ్యేంత వరకూ మాడ్ డివిజన్‌లో పనిచేశాడు. ఈ డివిజన్‌లో పిఎల్‌జిఏనూ, ప్రజల రాజ్యాధికార అంగాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 2005 మే 17న అదే డివిజన్‌లో జరిగిన డౌల రెయిడ్‌లో మొదటి అస్సాల్ట్ బ్యాచ్‌కు నాయకత్వం వహిస్తూ శత్రువుతో హోరాహోరీ పోరులో మరో ముగ్గురు కామ్రేడ్స్‌తో తన ప్రాణాల్ని అర్పించాడు. ఆయన అమరత్వంతో విప్లవం ఒక సమర్థవంతుడైన నాయకుడినీ, ఆర్గనైజర్‌నూ, కమాండర్‌నూ కోల్పోయింది. ఆయన ఆశయాలను ఎత్తిపడుతూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దాం!

## దండకారణ్యం ఎస్‌జడ్‌సి సభ్యుడు, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ వికాస్

కామ్రేడ్ వికాస్ (ఊరడి శ్రీనివాస్) దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా, గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా పనిచేశాడు. 2006 సెప్టెంబర్ 16న శత్రువు చేత చిక్కి తీవ్ర చిత్రహింసలకు గురై బూటకపు ఎన్‌కౌంటర్‌లో నేలకొరిగాడు. తన వయస్సు 45 యేళ్లు. ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ జిల్లా నడికొండ గ్రామంలో పేదరైతు కుటుంబంలో జన్మించాడు. ఇంటర్మీడియెట్ వరకూ చదివాడు. హైదరాబాద్‌లో ఉద్యోగ వేటలో ఉన్నప్పుడు విప్లవ రాజకీయాలు పరిచయమయ్యాయి. 22 యేళ్ల యవ్వన ప్రాయంలో పూర్తికాలం కార్యకర్తగా చేరి దండకారణ్య ఉద్యమంలో భాగమయ్యాడు. అప్పటి నుండి అమరుడయ్యేనాటి వరకూ గడ్చిరోలి జిల్లాలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎస్‌జడ్‌సి స్థాయికి ఎదిగాడు. 23 సం॥ల పాటు ఆయన విప్లవ జీవితం అక్కడి ఆదివాసీ ప్రజలతో పెనవేసుకుపోయింది. మధ్యలో రెండేళ్ల పాటు శత్రు చేత చిక్కి జైలు జీవితం గడిపాడు. పార్టీ నేతృత్వంలో ప్రజలు స్థానిక ఎంఎల్ఏ ఆత్రం ధర్మారావును కిడ్నాప్ చేసి తమ ప్రియతమ నాయకుడిని విడిపించుకున్నారు. గడ్చిరోలి జిల్లాలో తీవ్ర నిర్బంధం మధ్య అహిరి దళ కమాండర్‌గా, దండకారణ్యంలో మొట్టమొదటిసారిగా 1996లో గడ్చిరోలిలో ఏర్పర్చిన ప్లాటూన్‌కు కమాండర్‌గా, జిల్లా కార్యదర్శిగా, ఎస్‌జడ్‌సి సభ్యుడిగా రాజకీయ-సైనిక కర్తవ్యాలను ఆయన సమర్థవంతంగా నిర్వహించాడు. ఆయన పెటీబూర్జువా వ్యక్తివాదాన్ని ఎన్నడూ దరిచేరనీయలేదు. ప్రజలే గురువులనే మావోయిస్టు సూత్రాన్ని నమ్మి ఆచరణలో పెట్టాడు. కండి ఆంబుష్, మాన్‌పూర్ రెయిడ్ వంటి అనేక దాడులలో శత్రువుపై దూకి సాహసంగా పోరాడాడు. పిఎల్‌జిఏ ఏర్పడిన తర్వాత శత్రువుపై చేపట్టిన టిసిఓసిలన్నింటిలో చురుగ్గా పాల్గొన్నాడు. పార్టీ తీసుకున్న ప్రతీ కర్తవ్యాన్నీ పరిపూర్తి చేయడంలో తన వంతు పాత్రకు న్యాయం చేకూర్చేవాడు. దండకారణ్యంలో ఉద్యమం పురోగమిస్తున్న సమయంలో కామ్రేడ్ వికాస్ అమరత్వం ఉద్యమానికి తీరని లోటు. ఆయన ఆదర్శాలు అజేయమైనవి. వాటి నుంచి నేర్చుకుంటూ ఆయన ఆశయ సాధనకై పునరంకితమవుదాం.

# కర్నాటక ఉద్యమ సారథి

## కర్నాటక రాష్ట్రకమిటీ కార్యదర్శి కామ్రేడ్ సాకేత్ రాజన్

కామ్రేడ్ సాకేత్ రాజన్ (ప్రేం) కర్నాటక రాష్ట్రకమిటీ కార్యదర్శి. 2005 ఫిబ్రవరిలో కర్నాటకలో ఎస్‌టిఎఫ్‌తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరుడయ్యాడు. ఒక ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో ఎస్‌టిఎఫ్ పిఎల్‌జిఏ దళాన్ని చుట్టుముట్టింది. (ఈ ఇన్‌ఫార్మర్‌ను తర్వాత పిఎల్‌జిఏ ఖతం చేసింది). రెండు పక్షాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ సాకేత్ రాజన్ అలియాస్ ప్రేమ్ అమరుడయ్యాడు. ఢిల్లీలో జర్నలిజంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తరువాత, బెంగుళూరులో మాస్ కమ్యూనికేషన్స్‌లో డిప్లొమా చేస్తున్న సమయంలో 1982లో మునుపటి పీపుల్స్‌వార్ సంబంధాలలోకి వచ్చిన సాకేత్ రాజన్ పార్టీలో ఒక సీనియర్ కామ్రేడ్. 1983లో పూర్తి కాలం కార్యకర్తగా పార్టీలో చేరి 1987లో కర్నాటక రాష్ట్రకమిటీ సభ్యుడయ్యాడు. 2001లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి అయి, 2001 మునుపటి పీపుల్స్‌వార్ 9వ కాంగ్రెస్‌లో కేంద్రకమిటీ ప్రత్యామ్నాయ సభ్యునిగా ఎన్నికయ్యాడు.

కామ్రేడ్ సాకేత్ కర్నాటకలో సాయుధ పోరాట అభివృద్ధికి విశేషంగా కృషి చేశాడు. కర్నాటకలో వ్యూహాత్మక ప్రాంతాన్ని ఎంపిక చేయడంలో, సాయుధ పోరాటాన్ని ప్రారంభించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. కర్నాటక చరిత్రపై 'మేకింగ్ హిస్టరీ' పేరుతో ఆయన రాసిన పుస్తకం ప్రధాన స్రవంతి చరిత్రకారులూ, విద్యావేత్తలలో విస్తృతమైన గుర్తింపు పొందింది. పార్టీ విధాన పత్రాలనూ, పత్రికలను తయారు చేయడంలో కూడా ఆయన చాలా దోహదం చేశాడు. ఎగువ మధ్యతరగతి మేధావి వర్గ నేపథ్యం నుంచీ వచ్చిన వాడైనప్పటికీ ఆదివాసీలతోనూ, అణగారిన ప్రజల్లో, ఇతర సెక్షన్లతోనూ చాలా తేలికగా కలిసిపోయాడు. తన

రాజకీయ అభిప్రాయాల కోసం ఆయన దృఢంగా పోరాడేవాడు. పార్టీలో తప్పులను విమర్శించడంలో, తన తప్పులను దిద్దుకోవడంలో నిజాయితీగా ఉండేవాడు. ఆయన అమరత్వం కర్నాటక ఉద్యమానికి మొత్తంగా భారత విప్లవోద్యమానికీ తీవ్రమైన నష్టం.

## ఉత్తరప్రదేశ్-ఉత్తరాఖండ్-ఉత్తర బిహార్ (3యు)

## ఉద్యమ సారథి

### 3యు స్పెషల్ ఏరియా కమిటీ కార్యదర్శి, వీరయోధుడు కామ్రేడ్ రవి (నయీముద్దీన్)!

కామ్రేడ్ రవి (నయీముద్దీన్) ఉత్తరప్రదేశ్-ఉత్తరాఖండ్-ఉత్తర బీహార్ స్పెషల్ ఏరియా కమిటీ కార్యదర్శి. 2005 డిసెంబర్ 28న ఉత్తర బీహార్‌లోని తూర్పు చంపారన్ జిల్లా తిర్‌హుట్, పటహీ ప్రాంతంలో బటోనా గ్రామం వద్ద పోలీసు, అర్ధసైనిక బలగాలు పిఎల్‌జిఏపై భారీదాడి చేశాయి. కామ్రేడ్ రవి నేతృత్వంలోని పిఎల్‌జిఏ సెక్షన్ సహచర కామ్రేడ్స్‌ను రక్షించడం కోసం శత్రు బలగాలను వీరోచితంగా ప్రతిఘటించింది. ఆ సమరంలో గాయపడిన కామ్రేడ్ రవిని పోలీసులు అరెస్టు చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేసి క్రూరంగా హత్య చేశారు. ఆనాటికి కామ్రేడ్ రవి వయస్సు 35 సం။లు.

కామ్రేడ్ రవి మొహమెద్దా గ్రామంలో పేద రైతు కుటుంబంలో పుట్టాడు. డిగ్రీ వరకూ చదువుకున్నాడు. భూస్వామ్య దోపిడీ, జులుం, అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి పోరాడే క్రమంలో 1997లో ఆయన మునుపటి ఎంసిసిఐ పార్టీలో చేరాడు. కామ్రేడ్ రవి ముస్లిం మత సాంప్రదాయం ఉన్న కుటుంబంలో పుట్టాడు. జమీందార్లు దీన్ని ఉపయోగించుకోవాలని చూశారు. ఆయన ప్రజాపోరాటాలలో సమస్త పీడిత ప్రజలనూ ఐక్యం చేయడం ద్వారా వాటికి మతపరమైన రంగును పులమాలనే జమీందార్ల కుట్రలను విఫలం చేశాడు. మంచి ఆర్గనైజర్‌గా ప్రజల మన్ననల్ని పొందాడు. జమీందార్ల గూండా బలగాలకు వ్యతిరేకంగా, పోలీసు బలగాలకు వ్యతిరేకంగా ఆయన నాయకత్వం వహించాడు. ఒక రెయిడ్‌కు నేతృత్వం వహించాడు. వర్గపోరాటంలో అతను రాజీలేని విధంగా నిలబడి దోపిడీ పాలకవర్గాల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాడు. అంకితభావంతో పనిచేస్తూ స్పెషల్ ఏరియా కమిటీ (సాక్) సభ్యుడిగా, సిపిఐ (మావోయిస్టు) ఏర్పడిన తర్వాత సాక్ కార్యదర్శిగా అయ్యాడు. కామ్రేడ్ రవి ఉత్తర బీహార్‌కే కాక, మొత్తం దేశంలోని పార్టీ కేడర్లకు, పీడిత ప్రజలకు ప్రేరణ కల్పిస్తూనే ఉంటాడు.

## బిహార్-ఝార్ఖండ్ (బిజె) స్పెషల్ ఏరియా ఉద్యమ సారథి

### బీహార్-ఝార్ఖండ్ విప్లవోద్యమ నాయకుడు, ప్రజావీరుడు కామ్రేడ్ దదీచి రాయ్ అమర్ రహే

ఝార్ఖండ్‌లోని డాల్టన్‌గంజ్ జిల్లాలో ఒక గ్రామ సమీపంలో 2002 మే 26న జరిగిన ఎన్‌కౌంటర్‌లో బీహార్-ఝార్ఖండ్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ దదీచి రాయ్ (పటేల్‌జీ)తో పాటు నలుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. కామ్రేడ్ దదీచిరాయ్ 1953లో భోజ్‌పూర్ జిల్లాలోని నవానగర్‌లో ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టాడు. బి.ఏ. చదివాడు. 1976-77లలో రోహతాస్ జిల్లాలో నీటిపారుదల విభాగంలో ఉద్యోగం చేస్తూ ప్రజా ఉద్యమాలలో భాగమయ్యాడు. 1979లో 'నీటిపారుదల కార్మికుల సంఘం' స్థాపించాడు. ఆయన అమరుడయ్యే నాటి వరకూ ఆయన దానికి ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఈ సంఘం అనేక డిమాండ్లను చేపట్టి కార్మిక పోరాటాలు నిర్వహించింది. కార్మిక రంగంలో పనిచేస్తూనే రైతాంగాన్ని సంఘటితం చేశాడు. ఈ క్రమంలో ఆయన మునుపటి సి.పి.ఐ. (ఎం.ఎల్.) (పి.యు.) సంబంధాల్లోకి వచ్చాడు. మజ్దూర్ కిసాన్ సంగ్రామ్ సమితి (ఎంకెఎస్ఎస్)లో చేరాడు.

1987లో ఎంకెఎస్ఎస్ అధ్యక్షుడు విప్లవ రాజకీయాలకు ద్రోహం చేసి ఎన్నికల రాజకీయాల్లోకి దిగజారిపోగా, కామ్రేడ్ దదీచి రాయ్ సాయుధ పోరాట మార్గంలో దృఢంగా నిలబడ్డాడు. అదే సంవత్సరంలో ఎంకెఎస్ఎస్ రాష్ట్రకమిటీ సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఎంకెఎస్ఎస్‌ను నిషేధించడంతో అది వివిధ పేర్లతో పనిచేసింది. మొత్తం పలామూ, ఔరంగాబాద్, రోహతాస్ ప్రాంతానికి ఆయన కన్వీనర్ అయ్యాడు.

ఆయన బొగ్గు గనుల్లోనూ, ఇతర ప్రదేశాల్లోనూ కూడా యూనియన్లు ప్రారంభించాడు. మొత్తం కోయెల్-కైమూర్ ప్రాంతంలో గొప్ప ప్రజా నాయకుడిగా ఆవిర్భవించాడు. 1998లోనే పార్టీ ఏరియా కమిటీ సభ్యుడిగానూ, 1990లో కోయల్-కైమూర్ రీజినల్ కమిటీ సభ్యుడిగానూ ఎన్నికయ్యాడు. ఒకసారి అరెస్టయి 1995లో విడుదలైన వెంటనే ఎటువంటి తటపటాయింపులకూ తావులేకుండా అజ్ఞాతవాసంలోకి వెళ్లాడు. 1990లలో అనేక మంది పార్టీ ముఖ్య నాయకులు అమరులైన తర్వాత, ఆ ప్రాంతంలో చెల్లాచెదురైన శక్తుల్ని పటేల్‌జీ పునస్సంఘటితం చేశాడు. 1997లో జరిగిన పార్టీ కాన్ఫరెన్స్‌లో క్రియాశీల పాత్ర పోషించాడు. 2001లో పార్టీ పలామూ-గఢవా సరిహద్దు ప్రాంత కమిటీకి కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

పటేల్‌జీ తోటి కామ్రేడ్స్ పట్ల ఎంతో ఆప్యాయంగా, ఉత్సాహంగా కలిసిమెలిసి ఉండేవాడు. తాను ఎక్కడికి వెళ్లినా తన చుట్టూ ఎల్లప్పుడూ ఒక ఉత్సాహకరమైన వాతావరణాన్ని సృష్టించేవాడు. ఆయన ఒక మంచి టీం లీడర్. తన చివరి ఊపిరి వరకూ ఆయన పార్టీకి అంకితమై పనిచేసిన ఒక యోధుడిగా చిరస్థాయిగా నిలిచిపోతాడు.

## అమరులైన ఏఓబి ఉద్యమ సారథులు

### విప్లవ రచయిత, విశాఖ సిటీ కమిటీ కార్యదర్శి, ఏఓబి ఎస్‌జడ్‌సి సభ్యుడు కామ్రేడ్ కౌముది (సదానందం)

ఆంధ్రప్రదేశ్ విప్లవ సాహితీ ప్రపంచంలో దశాబ్ద కాలంగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కామ్రేడ్ సదానందం 'కౌముది'గా సుపరిచితుడు. ఆయనను, ఆయన సహచరి, గుంటూరు జిల్లా కమిటీ సభ్యురాలు కామ్రేడ్ లతను పోలీసులు పట్టుకొని 2003 అక్టోబర్ 23న గుంటూరు జిల్లా వినుకొండ-కారంపూడి రహదారి వెంబడి బొమ్మరాజుపల్లి వద్ద బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశారు.

కామ్రేడ్ కౌముది పోరాటాల ఖిల్లా వరంగల్ జిల్లా తరాలపల్లి గ్రామంలో పుట్టాడు. విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవ రాజకీయాల్లోకి ప్రవేశించాడు. 1992లో పూర్తికాలం కార్యకర్తగా మెదక్ ఉద్యమంలో భాగమయ్యాడు. గెరిల్లా దళాలలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగాడు. 1994 నుంచి కార్మిక రంగంలో పనిచేశాడు. ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలు, ఆర్‌టిసి కార్మికుల్ని కూడగట్టి దొంగ ట్రేడ్ యూనియన్ నాయకుల్ని ఎండగట్టాడు. అనేక కార్మిక పోరాటాలకు నేతృత్వం వహించాడు. వాటికి రైతాంగ మద్దతు కూడగట్టాడు.

1995లో మెదక్ జిల్లా కమిటీలో అవకాశవాద, ముఠాకోరు విధానాలను ఎండగట్టి ఉద్యమం వైపు నిలిచాడు. 1998లో జిల్లా కమిటీ బాధ్యతలు చేపట్టాడు. అనారోగ్యాన్ని లెక్కచేయక దళాల వెంట తిరిగాడు. 2000 సంవత్సరంలో విశాఖ నగర కమిటీ బాధ్యతలు చేపట్టాడు. అక్కడ ఉద్యమాన్ని పురోగమింపజేసే కృషిలోనే అమరుడయ్యాడు.

కవి, రచయితగా కామ్రేడ్ కౌముది అనేక పాటలు, కవితలు రాశాడు. తాను రాసిన 'తెలంగాణ పల్లె' నవల ప్రాచుర్యం పొందాయి. వివిధ మీటింగుల సందర్భంగా ఏర్పర్చిన క్యాంపులలో సాహితీ వేదికలు, సాహితీ తరగతులు నిర్వహించాడు. కలాన్ని పదునైన ఆయుధంగా శత్రువు మీదికి ఎక్కుపెట్టాలని తపన చెందాడు. ఆయన అమరత్వంతో ఒక గెరిల్లా కవిని, ప్రజాయుద్ధ నేతను ఉద్యమం కోల్పోయింది. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం!

## ఆయుధాల నిపుణుడు కామ్రేడ్ గౌతమ్ (సుబ్బారావు)

కామ్రేడ్ గౌతమ్ (సుబ్బారావు) సిపిఐ (మావోయిస్టు) నేతృత్వంలో సెంట్రల్ టెక్నికల్ కమిటీ (సిటిసి-రాష్ట్రస్థాయి కమిటీ)లో సభ్యుడు. ఉద్యమ అవసరాల రీత్యా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ నగరానికి వెళ్లిన కామ్రేడ్ గౌతమ్‌ను పోలీసులు 2006 నవంబర్ 23న పట్టుకొని విశాఖపట్టణం జిల్లా శ్యామగడ్డ సమీపంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశారు.

కామ్రేడ్ గౌతమ్ 25 యేళ్ల సుదీర్ఘకాలం విప్లవోద్యమం కొరకు అవిశ్రాంతంగా కృషి చేశాడు. ఆయనది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా దివిసీమ. విప్లవం పట్ల సానుభూతి ఉన్న ఒక వ్యవసాయ కుటుంబంలో పుట్టాడు. అమరుడయ్యేనాటికి ఆయనకు 47 సం॥ల వయస్సు. హైదరాబాద్‌లో బి.కాం. చదువుకున్నాడు. జగిత్యాల జైత్రయాత్ర ప్రభావంతో విప్లవ రాజకీయాల్లోకి వచ్చాడు. 1982లో పూర్తి కాలం కార్యకర్త అయ్యాడు. 1983-85 మధ్య దండకారణ్యంలో పనిచేశాడు. ఆ తర్వాత టెక్నికల్ టీంలో సభ్యుడిగా ప్రారంభమై ఆ రంగంలో నిపుణుడిగా అభివృద్ధి అయ్యాడు. ఆయుధాల ఉత్పత్తి గురించి తనకు ఎలాంటి పరిజ్ఞానం లేకపోయినా అందులో నిపుణుడిగా తయారు కావడానికి తీవ్రంగా కృషి చేశాడు. ఈ రంగంలో అత్యంత రహస్య పని విధానాన్ని అభివృద్ధి చేయడంలో ఆదర్శంగా ఉన్నాడు. 1996-2002 వరకు ఉత్తర తెలంగాణ టెక్నికల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశాడు. 2003 నుంచి ఏఓబి ఎస్‌జడ్‌సి సభ్యుడిగా ఉంటూ టెక్నికల్ రంగ బాధ్యతలు నిర్వహించాడు. ఉద్యమ అవసరాలకు అనుగుణంగా పిఎల్‌జిఏ బలగాలకు ఆయుధాలు, మందుగుండు తయారు చేసి అందించేందుకు తీవ్రంగా శ్రమించేవాడు. సహచర కామ్రేడ్స్‌తో చాలా సన్నిహితంగా ఉండేవాడు. తన సహచరిని సైతం ఆ రంగంలో అభివృద్ధి చేయడంలో ఆయన పాత్ర ముఖ్యమైనది. రాజకీయంగా దృఢంగా ఉంటూ, పార్టీలో తలయెత్తిన రెండు అంతర్గత సంక్షోభాలలోనూ పార్టీ పంథాను దృఢంగా ఎత్తిపట్టాడు. టెక్నికల్ రంగంలో ఉన్నా ఉద్యమంతో ఎదగటానికి కృషి చేశాడు. ఆర్.ఉదయగిరి రెయిడ్‌లో తన వంతు నాయకత్వ పాత్ర నిర్వహించాడు. ఆయన అమరత్వం విప్లవోద్యమానికి తీరని లోటు. ఆయన పట్టుదల, రాజకీయ దృఢత్వం, స్నేహశీలత, క్రమశిక్షణ విప్లవకారులకు ఆదర్శం.

## అల్లూరికి వారసుడు, పిఎల్‌జిఏ సిఆర్‌సి కంపెనీ-1 కార్యదర్శి కామ్రేడ్ రణదేవ్

విశాఖ జిల్లా కోరుకొండ ఏరియా గునుకురాయి వద్ద 2008 మే 28వ తేదీన పి.ఎల్.జి.ఎ. బలగాలు గ్రేహౌండ్స్ పోలీసులపై ఆంబుష్ నిర్వహించాయి. అసాల్ట్ బాధ్యుడిగా వున్న కామ్రేడ్ రణదేవ్ టీం కిల్లింగ్ జోన్‌ను క్లియర్ చేయటానికి వెళ్లింది. అప్పటికే ఆంబుష్‌లో గాయపడి పొదల్లో దాక్కుని వున్న ఒక పోలీసు కానిస్టేబుల్ చేసిన ఫైరింగ్‌లో కామ్రేడ్ రణదేవ్ తీవ్రంగా గాయపడి పడిపోయాడు. అతన్ని తీసుకురావడానికి చేసిన ప్రయత్నాల్లో కామ్రేడ్స్ సంతోష్, అశోక్, సుజాతలు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే మరో టీం వెళ్లి ఆ కానిస్టేబుల్‌ను చంపి గాయపడ్డ కామ్రేడ్స్‌ను తీసుకువచ్చారు. రెండు గంటల తర్వాత గాయపడిన ఆ నలుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు.

కామ్రేడ్ రణదేవ్ (రాజు, రామ్‌లాల్) ఆంధ్ర-ఒడిషా సరిహద్దు ప్రాంతంలో విశాఖపట్నం జిల్లా దుంబ్రిగూడ మండలం, సంగం వలస గ్రామంలో వెనుకబడిన ఒడియా ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. తల్లిదండ్రులు పెట్టిన పేరు కామరాజు. విశాఖ జిల్లా గూడెం మండలం సీలేరు గురుకుల పాఠశాలలో చదువుతున్న సమయంలోనే అతనికి విప్లవ రాజకీయాలు పరిచయం అయ్యాయి. క్రమంగా మన్యంలో ఆదివాసీ విద్యార్థి వుద్యమ నాయకుడిగా ఎదిగాడు. 1996లో కామ్రేడ్ రణదేవ్ సీలేరులో అరెస్టు అవ్వగా విద్యార్థులు, ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి విడిపించుకున్నారు. తీవ్ర నిర్బంధం మధ్యనే కామ్రేడ్ రణదేవ్ విద్యార్థి ఉద్యమాన్ని నడిపాడు. ఈస్ట్ డివిజన్ రాడికల్ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడయ్యాడు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థి వుద్యమాన్ని సమన్వయించడానికి ఏర్పాటయిన కోఆర్డినేషన్ కమిటీలో సభ్యుడయ్యాడు. 2002లో పెదబయలు దళానికి కమాండరయ్యాడు.

విశాఖ నగరం నడిబొడ్డున మాజీ డిఎస్‌పి పోతారెడ్డిని, పాడేరులో టిడిపి నాయకుడు వెంకటపతిరాజు (మంత్రి మణెమ్మ భర్త)ను ఖతం చేసిన యాక్షన్లలో కామ్రేడ్ రణదేవ్ ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2003 ఆగస్టులో కా. రణదేవ్ డివిజనల్ కమిటీ సభ్యుడిగా ఎంపికై ప్లాటూన్ కార్యదర్శిగా నియమించబడ్డాడు. అనేక ఎన్‌కౌంటర్లలో శత్రువు దాడిని తిప్పికొడ్తూ పి.ఎల్.జి.ఎ. బలగాలను ముందుండి నడిపాడు. బుడ్డిగడ్డ-బోడపాదర, అనకాపల్లి-చోడవరం జంట రెయిడ్లు, అనేక మిలటరీ దాడుల్లో కామ్రేడ్ రణదేవ్ పాల్గొన్నాడు. శత్రు బలగాలపై చేసిన అనేక రెక్కీల్లో ఆయన పాత్ర ప్రముఖమైంది. అనేక కష్టాలకోర్చి చాకచక్యంగా వ్యవహరిస్తూ శత్రువు బలాన్నీ బలహీనతలను నిశితంగా

పరిశీలించడంలో నేర్పరి ఆయన. 2003లో కోరాపుట్ దాడిలో పాల్గొని కీలకపాత్ర పోషించాడు.

2006 చివర్లో సెంట్రల్ రీజియన్‌లోని మొదటి కంపెనీకి మొదటి కమాండర్‌గా 2008 ఫిబ్రవరిలో జరిగిన నయాగఢ్ దాడిని విజయవంతం చేయడంలో కామ్రేడ్ రణదేవ్ ప్రముఖ పాత్ర పోషించాడు. రిట్రీట్ అవుతున్న క్రమంలో శత్రువు జరిపిన కౌంటర్ దాడిని గొసామా అడవుల్లో చాలా సమర్థవంతంగా తిప్పికొట్టిన టీంకు నాయకత్వం వహించాడు. ప్రజా యుద్ధంలోని రహస్యాన్ని, వేగాన్ని ఆచరిస్తూ యుద్ధ యోధుడుగా, యుద్ధ వ్యూహ నిపుణుడుగా, సేనా నాయకుడిగా ఎదిగాడు. ఆంధ్ర, ఒడిషా రాష్ట్రాలలో జరిగిన అన్ని దాడులలోను కామ్రేడ్ రణదేవ్ వున్నాడు.

కామ్రేడ్ రణదేవ్ తక్కువ మాట్లాడుతూ ఎక్కువగా పనిచేసేవాడు. మంచి స్నేహశీలి. ప్రజా సమస్యల పట్ల అత్యంత శ్రద్ధ చూపి వెంట వెంటనే పరిష్కరించేవాడు. స్థానిక శత్రువును, ప్రభుత్వ బలగాలను మట్టుబెట్టే చర్యల్లో ప్రజా మిలీషియాకు ఆత్మవిశ్వాసం కలిగించేవాడు. పార్టీ అప్పగించిన కర్తవ్యాన్ని పట్టుదలతో, నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వహించేవాడు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కోగల సామర్థ్యం అతనిలో ఉండేది. విద్యార్థి వుద్యమ నాయకుడుగా, మంచి ఆర్గనైజర్‌గా, మంచి మిలిటరీ కమాండర్‌గా ప్రజల, క్యాడర్ ఆదరాభిమానాలు చూరగొన్నాడు. ఆయన అమరత్వంతో ఒక గొప్ప రాజకీయ పరిణతి గల నాయకుడిని, యుద్ధ నిపుణుడైన సేనానిని, ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప ఆర్గనైజర్‌ను విప్లవోద్యమం కోల్పోయింది.

## సిఆర్‌సి కంపెనీ-2 కార్యదర్శి కామ్రేడ్ సూర్యం

మన సెంట్రల్ రీజినల్ కంపెనీ పొలిటికల్ కమీస్సార్ అయిన కామ్రేడ్ సూర్యం (ప్రకాష్, జీవన్), ఆయన గార్డు కామ్రేడ్ నందా (జగదీష్)లు 2010 మే 9న శత్రువు చేసిన ఒక మాటుదాడిలో అమరులయినారు.

కామ్రేడ్ సూర్యం స్వగ్రామం కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని కడితోట. వెనుకబడిన నిరుపేద రైతు కుటుంబంలో పుట్టాడు. ఆయన తండ్రి పేరు ఎల్లయ్య. తల్లిదండ్రులు పెట్టిన పేరు వీరేష్. బతుకుదెరువు కోసం తమ కుటుంబం గుంటూరు జిల్లా ఏటుకూరు గ్రామానికి వచ్చింది. తండ్రితో పాటు పత్తి మిల్లులో రోజుకూలి చేస్తూ 9వ తరగతి వరకు చదివాడు. అక్కడ విప్లవ రాజకీయాలు పరిచయమయ్యాయి. 1987లో పూర్తి కాలం కార్యకర్తగా పార్టీలోకి రిక్రూట్ అయ్యాడు. కొంతకాలం కొరియర్‌గా పనిచేసి 1989 నుంచి నల్లమల అటవీ ఉద్యమంలో భాగమయ్యాడు. అక్కడ అనేక ప్రజా పోరాటాలలో పాల్గొంటూ క్రమంగా నాయకుడిగా ఎదిగాడు.

ప్రతి గ్రామంలో ప్రత్యేకించి దళితవాడల్లో ప్రజలతో మమేకమయ్యాడు. 1994 చివరి నుంచి దళ కమాండర్‌గా భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు, రైతాంగ, దళిత సమస్యలకు నాయకత్వం వహించాడు. నల్లమలలోని చెంచు ఆదివాసీలను సంఘటితం చేసి పోరాటాలు నడిపాడు. భూఆక్రమణ పోరాటాలకు నాయకత్వం వహించాడు. 2000లో నల్లమల డివిజనల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2002 నుంచి గుంటూరు జిల్లా కమిటీ సభ్యుడిగా జిల్లా కమాండర్ ఇన్ చీఫ్‌గా, రీజినల్ కమాండ్ సభ్యుడుగా బాధ్యతలను నిర్వహించాడు. 2004 చివరికి జిల్లా కమిటి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. జిల్లా అంతటా తిరిగి గుంటూరు జిల్లా వుద్యమ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడు. జిల్లా వుద్యమాన్ని గెరిల్లాజోన్ స్థాయికి ఎదిగించటంలో కామ్రేడ్ సూర్యం భూమిక ఎంతో వుంది. 2006 ఫిబ్రవరిలో రాష్ట్ర కమిటీ సభ్యుడుగా కోఆప్ట్ అయ్యాడు.

కామ్రేడ్ సూర్యం అనేక మిలిటరీ చర్యల్లో ముందుండి కమాండర్‌గా నాయకత్వం వహించాడు. మిలిటరీ చర్యలలో ఎప్పుడూ చొరవ మన చేతుల్లోనే వుండాలనేవాడు. శ్రీశైలం, సుండిపెంట జంట రెయిడ్లలో, ఎర్రగొండపాలెం, నర్సరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజి ఎన్‌సిసి శిబిరం, చిలకలూరిపేటలో, దుర్గి పోలీస్‌స్టేషన్‌లపై రెయిడ్లలో పిఎల్‌జిఏ బలగాలను విజయవంతంగా నడిపాడు. అనేక మంది భూస్వాముల్ని, ఇన్‌ఫార్మర్లను, కోవర్టులను నిర్మూలించడంలో, శత్రు నెట్‌వర్క్‌ను దెబ్బతీయడంలో కీలక భూమిక నిర్వహించాడు. అనేక శత్రు దాడుల్లో దృఢంగా నిలిచి ప్రతిఘటించిన సమరశీల కమాండర్ కామ్రేడ్ సూర్యం.

రాష్ట్ర నాయకులు కామ్రేడ్స్ మాధవ్, శ్రీధర్, రాఘవులు అమరత్వం వంటి వరుస నష్టాల మధ్యనే వుద్యమాన్ని అంటిపెట్టుకొని శత్రువు చుట్టివేతల మధ్యనే వుద్యమాన్ని కాపాడటానికి తీవ్రంగా కృషి చేశాడు కామ్రేడ్ సూర్యం. 2007 జూన్ నుంచి సెంట్రల్ రీజినల్ కంపెనీ-1, 2లలో పొలిటికల్ కమిస్సార్‌గా తన బాధ్యతల్ని నిర్వహించాడు. చారిత్రాత్మక 'ఆపరేషన్ రోప్ వే'-నయాగఢ్ ఆపరేషన్‌లో ఒక కమాండర్‌గా తన పాత్ర పోషించాడు.

బండ (ముర్లిగూడ-2) ఆంబుష్‌కు కమాండర్‌గానూ, నాల్కో రెయిడ్‌లో టోటల్ డిప్యూటీగానూ బాధ్యతలు నిర్వహించాడు. నారాయణపట్నా భూపోరాటానికి అండగా నిలబడి ప్రజా విజయాలను కాపాడేందుకు పిఎల్‌జిఏను ప్రజలతో మమేకమయ్యేలా నాయకత్వం వహించాడు.

కామ్రేడ్ సూర్యం సాదాసీదా మనిషి. స్నేహశీలి. తాను కష్టపడి పనిచేసేవాడు. కష్టాలలో వున్న కామ్రేడ్స్‌కు మద్దతునిచ్చేవాడు. ప్రజలతో, కేడర్‌తో వుంటూ వారి ఆప్యాయతలను పొందిన ప్రజా నాయకుడు అతను. సుదీర్ఘకాలంగా పార్టీలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన కామ్రేడ్ సూర్యం అమరత్వంతో ఒక సాహసిక కమాండర్‌ను, ప్రజల పట్ల, అంచెంచల విశ్వాసం వున్న ఒక ఆదర్శ కమ్యూనిస్టును, ప్రేమాస్పదుణ్ని విప్లవోద్యమం కోల్పోయింది.

## శ్రీకాకుళ పోరాట వారసుడు, ఏఓబి ఎస్‌జడ్‌సి ఆల్టర్నేట్ సభ్యుడు కామ్రేడ్ కొమ్ము

విజయనగరం జిల్లా కేదారి పురం వద్ద 2008 మార్చి 11న జరిగిన ఒక బూటకపు ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ కొమ్ము అమరుడయ్యాడు. శత్రు చేతికి చిక్కినా ఓటమిని అంగీకరించని వీరయోధుడు ఆయన.

కామ్రేడ్ కొమ్ము (చొక్కోరి గంగారాం) శ్రీకాకుళం పోరాట వారసుడు. 1968-70ల మధ్య మహత్తర సాయుధ రైతాంగ పోరాటం నడిచిన ఉద్యమ ప్రాంతమైన-శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పలాసపుర గ్రామంలో ఒక పేద గీత కార్మిక కుటుంబంలో పుట్టాడు. కాలేజీ చదువు చదివాడు. తనకు చిన్నతనం నుండే చురుకుదనం, తెలివితేటలు

ఉండేవి. రాడికల్ విద్యార్థి ఉద్యమం అందించిన ఉత్తేజంతో విప్లవానికి అంకితమయ్యాడు. తోటి విద్యార్థులకు, మార్గదర్శకంగా నిలిచి అనేక విద్యార్థి పోరాటాలను నడిపాడు. గ్రామాల్లో రాడికల్ యువజన సంఘాన్ని ఆర్గనైజ్ చేస్తూ రైతాంగాన్ని సమీకరిస్తూ పూర్తికాలం కార్యకర్తగా అభివృద్ధి చెందాడు. తీరప్రాంత ప్రజల్ని ఆర్గనైజ్ చేసాడు. ఉద్దానంలో పార్టీ ఆర్గనైజర్‌గా, జిల్లా నాయకుడిగా పనిచేసి ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించాడు. ప్రజల ఎడల గొప్ప ప్రేమగా ఉండేవాడు. 1990 నుండి శ్రీకాకుళం జిల్లాలో పాత పోరాట ప్రాంతాలలో, తిరిగి సవరలను, జాతాబులను సంఘటితం చేశాడు. ఆయనకు వీరగాథలను, ప్రజల కష్టాలను కళ్లకు కట్టినట్లు చెప్పడంలో గొప్ప నేర్పు వుండేది. అమరుల గురించి రాయడంలో తనకు గొప్ప సంతృప్తి వుండేది. శ్రీకాకుళం జిల్లాలో కామ్రేడ్ గంగారాం అన్ని దళాల్లోను వివిధ స్థాయిలో బాధ్యతలు నిర్వహించాడు. అనేక మిలిటెంట్ చర్యల్లో పాల్గొన్నాడు. 1998 నుండి జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. రెండు సంవత్సరాలు ఎ.ఒ.బి. పార్టీ పత్రిక 'విముక్తి పథం' సంపాదక వర్గంలో పనిచేశాడు. మోపోస్‌లో అయిదు సంత్సరాలు (2002-06 వరకు) పని చేసి మంచి ఉపాధ్యాయుడిగా మెప్పించాడు. కామ్రేడ్ గంగారాం మంచి డాక్టర్. బోడపాడు జంట రెయిడ్స్, కోరాపుట్ మల్టీ రెయిడ్, అనకాపల్లి-చోడవరం, ఆర్. ఉదయగిరి రెయిడ్లలో తన వంతు పాత్ర నిర్వహించాడు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళ జిల్లాల కార్యకలాపాల్లో కీలక పాత్ర నిర్వహించాడు. 2006లో ఆంధ్ర-ఒరిస్సా స్పెషల్ జోనల్ కమిటీకి ప్రత్యామ్నాయ సభ్యుడిగా ఎన్నికయ్యాడు.

2007లో పోలీసుల కౌన్సిలింగ్‌లో గంగారాం అన్న "మా తమ్ముడు ఇంటికి వస్తే మంచిదే" అని మాట్లాడినట్లు తెలిసి పత్రికలకు బహిరంగ లేఖ రాసాడు. ఉద్దానం ప్రజలు ఆ లేఖను పోస్టర్లుగా వేసి పెద్దయెత్తున ప్రచారం చేసారు. "నేను విప్లవకారున్ని, పీడిత ప్రజలతోనే నా జీవితం ముడిపడి వుంది. నా కుటుంబాన్ని కూడా ప్రజల్లో భాగంగానే చూస్తాను. మీరూ నన్ను అలాగే చూడండి. ఈ దోపిడీ ప్రభుత్వాన్ని కూలదోసి సమసమాజాన్ని నిర్మించే వరకు అవిశ్రాంతంగా పోరాడుతాను" అని రాసాడు. ఆ ఆదర్శానికి ప్రాణాన్నిచ్చి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాడు.

## అమరులైన పశ్చిమ బెంగాల్ ఉద్యమ సారధులు

### పశ్చిమబెంగాల్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ అశిమ్ దాస్ (కంచన్)

పశ్చిమబెంగాల్ సోషల్ ఫాసిస్టు ప్రభుత్వం బెంగాల్-ఝార్ఖండ్-ఒడిషా సరిహద్దు రీజియన్‌లో పశ్చిమ మేదినీపూర్ జిల్లా లాల్‌గఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఝిట్కా అడవిలో కామ్రేడ్ అశిమ్ దాస్ (కంచన్)ను 2004 ఫిబ్రవరి 29న బూటకపు ఎన్‌కౌంటర్‌లో దుర్మార్గంగా కాల్చిచంపారు. ఆయన పాణిహతి పట్నంలో పుట్టాడు. ఆయన మరణవార్త వినగానే మార్చి 4న రివల్యూషనరీ యూత్ లీగ్ బంద్ పిలుపునిచ్చింది. పాణిహతి పట్నంలో బంద్ పూర్తిగా విజయవంతమైంది. వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు ప్రజలు కామ్రేడ్ అశిమ్ దాస్ భౌతిక కాయాన్ని స్వాధీనం చేసుకోవడం కోసం ఆందోళనకు దిగారు. అనంతరం భారీ ఊరేగింపుతో అంతిమ యాత్ర నిర్వహించి అంత్యక్రియలు చేశారు. తమ ప్రియతమ నాయకుని ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

(కామ్రేడ్ అశిమ్ దాస్ విప్లవోద్యమానికి అందించిన సేవల వివరాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఇక్కడ ఇవ్వలేకపోతున్నాం.

- సంపాదక మండలి).

### పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ సుకాంత్!

పశ్చిమబెంగాల్-ఝార్ఖండ్-ఒడిషా సరిహద్దు ప్రాంతంలోని విప్లవోద్యమాన్ని దెబ్బతీసే లక్ష్యంతో తూర్పు సింఘ్‌భూం జిల్లా ఎస్‌పి నవీన్ కుమార్, నాగరిక్ సురక్షా సమితి ప్రధాన నాయకులు ధనై కిష్కు, శంకర్ చంద్ర హెంబ్రమ్‌ల కుట్రల ఫలితమే భీతర్ ఆమదా కోవర్టు హత్యాకాండ. 2008 ఫిబ్రవరి 13న శత్రు కోవర్టు ఆపరేషన్‌లో భాగంగా దళంపై విషప్రయోగం జరిగింది. ఫిబ్రవరి 13, 14, 15 తేదీలలో సాగిన ఈ ఆపరేషన్‌లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ సుకాంత్ (మనోజ్)తో పాటు డివిజన్ కమాండర్-ఇన్- చీఫ్ వికాస్, ఎల్‌జిఎస్ కమాండర్ కామ్రేడ్ విజయ్, ఎల్‌ఓఎస్ కమాండర్ కామ్రేడ్ రంజీత్, మహిళా ఆర్గనైజర్లు కామ్రేడ్స్ మాలతి, లక్ష్మి, పిఎల్‌జిఏ సభ్యులు కామ్రేడ్స్ తూఫాన్, శిబులు అత్యంత క్రూరంగా చంపివేయబడినారు.

కామ్రేడ్ సుకాంత్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని పురూలియా జిల్లాలో పుట్టాడు. తల్లిదండ్రులు పెట్టిన పేరు వనమాలి దేశవాలి. కలకత్తాలోని జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే విప్లవోద్యమంలో భాగమయ్యాడు. అనేక కార్మిక, రైతాంగ పోరాటాలకు విజయవంతంగా నాయకత్వం వహించాడు. ఆయన మంచి ఆర్గనైజర్. 2006లో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ ఆయనకు తూర్పు సింఘ్‌భూమ్-మయూర్‌భంజ్ ప్రాంత బాధ్యతల్ని అప్పగించింది. అక్కడ పాలకవర్గాల విప్లవ ప్రతీఘాతుక కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలను వివిధ పోరాటాలలో సంఘటితం చేశాడు. 2007 ఏప్రిల్‌లో చకారీ గ్రామంలో ఆయనను నాగరిక్ సురక్షా సమితి గూండాలు పట్టుకొని హత్య చేసేందుకు ప్రయత్నించారు. ఈ వార్త విన్న వెంటనే పిఎల్‌జిఏ గెరిల్లాలు వారిపై దాడి చేసి, నలుగురు గూండాలను ఖతం చేసి ఆయనను విడిపించుకున్నారు. కామ్రేడ్ సుకాంత్ దాదాపు దశాబ్ద కాలంలో విప్లవోద్యమంలో క్రియాశీలంగా తన బాధ్యతల్ని నిర్వహించాడు. ఆయన ధైర్యానికి పెట్టింది పేరు. ఆయన నరనరాన శత్రువు పట్ల వర్గకసి నిండి ఉంటుంది. ఆయన అమరత్వం విప్లవోద్యమానికి తీరని నష్టం.

### పశ్చిమబెంగాల్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ నిర్మల్ (గోవింద్ రాయ్)

కామ్రేడ్ నిర్మల్ (గోవింద్ రాయ్) పశ్చిమ బెంగాల్‌లో ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టాడు. ఆయన తీవ్రమైన అనారోగ్యంతో 2010 మే 18న అమరుడయ్యాడు. అమరుడయ్యే నాటికి ఆయన వయస్సు 67 సంవత్సరాలు. కామ్రేడ్ నిర్మల్ ఆశయాన్ని తుదికంటా కొనసాగిద్దాం.

(కామ్రేడ్ నిర్మల్ విప్లవోద్యమానికి అందించిన సేవల వివరాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఇక్కడ ఇవ్వలేకపోతున్నాం.

- సంపాదక మండలి).

## అమరులైన ఉత్తర ఛత్తీస్‌గఢ్ ఉద్యమ సారధులు

### ఉత్తర ఛత్తీస్‌గఢ్ రాష్ట్రకమిటీ సభ్యుడు

### కామ్రేడ్ భీం కొదాకూ (ప్రాణ్)

కామ్రేడ్ భీం కొదాకూ (ప్రాణ్) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రకమిటీ సభ్యుడు, రాష్ట్ర సైనిక రంగానికి బాధ్యుడు. అమరుడయ్యే నాటికి ఆయన వయస్సు 36 సంవత్సరాలు మాత్రమే. పోలీసుల చేత జిక్కి 2005 సెప్టెంబర్ 9న నావాడీహ్ (సవాగ్) సమీపంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్యకు గురయ్యాడు.

కామ్రేడ్ భీం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సర్గుజా జిల్లా రామచంద్రాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నీలకఠపూర్ (కొర్గీ) గ్రామంలో పుట్టాడు. శత్రు బలగాలకు వ్యతిరేకంగా పిఎల్‌జిఏ చేపట్టిన అనేక చర్యలలో పాలుపంచుకున్న సమర్థుడయిన కమాండర్ ఆయన. తాను పనిచేసే ఛత్తీస్‌గఢ్-ఝార్ఖండ్ సరిహద్దు ప్రాంతంలో శత్రు నిర్బంధం అత్యంత తీవ్రంగా ఉన్నప్పటికీ, కష్టతరమైన పరిస్థితులలో కూడా ఆయన విజయవంతంగా ప్రజలను సంఘటితం చేశాడు. పార్టీ కేడర్‌కూ, పిఎల్‌జిఏకూ ఆయన వెంట ఉండడమే ఎంతో విశ్వాసాన్ని కలిగించేది. అభివృద్ధి నిరోధక భూస్వామ్య బలగాలు చాలా శక్తివంతంగా ఉండి, ఉద్యమానికి సాపేక్షికంగా కొత్త ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌లో పోరాటాన్ని అభివృద్ధి చేయడంలో కామ్రేడ్ భీం ప్రముఖ పాత్ర పోషించాడు. రెండు ముఖ్యమైన వ్యూహాత్మక ప్రాంతాలైన ఝార్ఖండ్, దండకారణ్యాల మధ్య గొలుసుగా పనిచేస్తున్న ఛత్తీస్‌గఢ్‌కు గొప్ప వ్యూహాత్మక గుర్తింపు ఉంది. కామ్రేడ్ భీం అమరత్వం ఛత్తీస్‌గఢ్ ఉద్యమానికే కాక భారత విప్లవానికి కూడా తీవ్రమైన నష్టం. కామ్రేడ్ భీం ఆశయాలను తుదికంటా కొనసాగిద్దాం!

### ఉత్తర ఛత్తీస్‌గఢ్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ శ్రవణ్ పాల్!

కామ్రేడ్ శ్రవణ్ పాల్ ప్రమాదవశాత్తు పాము కరిచి 2006 జూలై 5న ఖోఖరాపారా కచియా గ్రామం వద్ద అమరుడయ్యాడు. ఆయన ఉత్తరప్రదేశ్‌లోని ఉరయీ జిల్లాకు చెందినవాడు. అమరుడయ్యే నాటికి ఆయన వయస్సు 32 సంవత్సరాలు మాత్రమే. 7 సంవత్సరాల నుండి పార్టీలో పనిచేస్తున్నాడు. పార్టీ నిర్ణయం మేరకు ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని సీధీ కొరియా సరిహద్దులో పనిచేస్తున్నాడు. కామ్రేడ్ శ్రవణ్ అమరత్వంతో ఎదిగి వస్తున్న యువ రాష్ట్ర నాయకుడిని విప్లవోద్యమం కోల్పోయింది. ఆ యువ విప్లవకారుడు కలలు గన్న సమాజం కోసం పోరాడుదాం!

### ఉత్తర ఛత్తీస్‌గఢ్ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ రాహుల్

ఉత్తర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో విప్లవోద్యమానికి నాయకత్వం వహిస్తూ ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై కామ్రేడ్ రాహుల్ అమరుడయ్యాడు. కామ్రేడ్ రాహుల్ ఆశయాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.

(కామ్రేడ్ రాహుల్ విప్లవోద్యమానికి అందించిన సేవల వివరాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఇక్కడ ఇవ్వలేకపోతున్నాం.

– సంపాదక మండలి).

## ప్రజాయుద్ధంలో అమరులైన

## కొందరు ఆదర్శ మహిళా నేతలు

### ఆదిలాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ ఎల్లంకి అరుణ (లలిత)

కామ్రేడ్ లలిత (ఎల్లంకి అరుణ) ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి తాలూకా, బండలింగాపూర్ గ్రామంలో ఒక మధ్యతరగతి భూస్వామ్య సాంప్రదాయాలు బలంగా వేళ్లూనుకున్న కుటుంబంలో పుట్టింది. అమరత్వం చెందేనాటికి ఆమె వయస్సు 40 సం॥లు. కోరుట్లలో ఇంటర్ చదువుతూ ఆర్.ఎస్.యు.లో చేరింది. విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూనే, డిగ్రీ చదివి ఉపాధ్యాయ వృత్తిలో చేరింది. 1988లో ఉద్యోగాన్ని వదిలేసి పూర్తికాలం కార్యకర్తగా అజ్ఞాత జీవితంలోకి వచ్చింది. మొదట 1989లో దండకారణ్యంలో రైతాంగ దళంలో పనిచేసింది. తర్వాత మహిళా రంగంలో పనిచేసింది. నేడు భారతదేశ మహిళా విప్లవోద్యమంలో అత్యంత స్ఫూర్తిదాయకంగా ముందు పీఠిన సాగుతున్న క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్‌కు బలమైన పునాదులు వేయడంలో ఆమె ముఖ్యమైన పాత్ర వహించింది. 1993లో ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయి రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించి, జిల్లాలోని భూస్వాములకూ, దళారీలకు సింహస్వప్నమైంది. 1996లో జిల్లా కమిటీ సభ్యురాలిగానూ, 2001లో జిల్లా కమిటీ కార్యదర్శిగానూ ఎన్నికయింది. నిత్య నిర్బంధంలో శత్రు దాడులను ఎదుర్కొంటూనే యుద్ధ నైపుణ్యాన్ని పెంచుకొని మంచి మిలటరీ కమాండర్‌గా ఎదిగి పలు మిలటరీ ఘటనలకు నాయకత్వం వహించి, శత్రు బలగాలకు సవాల్‌గా నిలిచింది. తీవ్రమైన అనారోగ్య సమస్యలను అధిగమిస్తూనే ఆమె అత్యంత చైతన్యంతో విప్లవ ప్రస్థానాన్ని కొనసాగించింది.

2003 మే 14న సిర్పూర్ మండలం అగురుగూడెం గ్రామం వద్ద గ్రేహౌండ్స్ బలగాలు చేసిన మూకమ్మడి దాడిని వీరోచితంగా ప్రతిఘటిస్తూ కామ్రేడ్స్ స్వర్ణ, కమలతో పాటు అమరురాలయింది.

### గుంటూరు జిల్లా కమిటీ సభ్యురాలు కామ్రేడ్ సుగుణ (రాధక్క)

కామ్రేడ్ సుగుణ (రాధక్క) తొలి తరం మహిళా నాయకురాలు. పార్టీ చరిత్రలో మొట్టమొదటి మహిళా కమాండర్. ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా మిత్తూర్ గ్రామంలో వేదమ్మ, రామిరెడ్డిల సంతానంగా 1960లో పుట్టింది. మహబూబ్‌నగర్ జిల్లా గద్వాలలో 1974–76లో ఇంటర్మీడియట్ చదువుతూ రాడికల్ విద్యార్థిని అయింది. డిగ్రీ చదువుతున్న కాలంలో ఎందరో విద్యార్థుల్ని పోరుబాట పట్టించి విద్యార్థి నాయకురాలిగా మంచి గుర్తింపు పొందింది. 1985లో పూర్తికాలం కార్యకర్తగా నల్లమల అటవీ దళంలో చేరింది. చెంచు ప్రజలను సంఘటితం చేస్తూ ప్రజాదరణ పొంది 1989లో నల్లమల దళానికి కమాండర్‌గా ఎన్నికైంది. ఆ తర్వాత మెదక్ జిల్లాకు బదిలీ అయి ఇందూ ప్రియాల్ దళానికి కమాండర్‌గా పని చేసింది. 1997లో జిల్లా కమిటీ సభ్యురాలయింది. తీవ్రమైన నిర్బంధంలో అనేక ఎన్‌కౌంటర్లూ, నష్టాల నడుమ దృఢంగా నిలబడి ప్రజలను సమీకరించింది. 1999లో గుంటూరు జిల్లాకు బదిలీ అయి అక్కడ పలు మిలటరీ ఘటనల్లో చురుకైన పాత్ర వహించింది. జిల్లాలో

మొట్టమొదటిసారి ఏడుగురు పోలీసులను మట్టుబెట్టిన రేమిడిచెర్ల ఆంబుష్‌కు ఆమె నాయకత్వం వహించింది.

విప్లవోద్యమంలో ఎదురైన ఎన్నో ఒడిదుడుకులను దృఢంగా ఎదుర్కొని ముందుకు నడిచిన కామ్రేడ్ సుగుణను ఏ.పి.ఎస్.ఐ.బి. పోలీసులు ఆమె సహచరుడు కామ్రేడ్ కౌముదితో పాటు విశాఖ నగరంలో పట్టుకొని 2003 అక్టోబర్ 24న గుంటూరు జిల్లాలో కాల్చిచంపారు.

## ఈస్ట్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ విజయలక్ష్మి (కరుణ)

కామ్రేడ్ కరుణ (విజయ లక్ష్మి) ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా నవాబుపేటలో ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టింది. అమరత్వం చెందేనాటికి ఆమె వయస్సు 38 సం။లు. ఇంటర్ చదువుతుండగానే ఆమెకు ఉద్యమం పరిచయమై 1986లో పూర్తి కాలం కార్యకర్త అయింది. సుదీర్ఘ కాలం డెన్ బాధ్యతలను నిర్వహించిన కామ్రేడ్ కరుణ 1994లో గెరిల్లా దళంలో పనిచేయాలనే దృఢ నిశ్చయంతో శ్రీకాకుళం జిల్లాకు వెళ్లింది. 1998లో ఈస్ట్ డివిజన్‌కు బదిలీ అయి అక్కడ పలు బాధ్యతలను నిర్వహిస్తూ, ప్రజలను పోరాటోన్ముఖులను చేస్తూ 2003లో డివిజన్ కమిటీ సభ్యురాలైంది.

2007 డిసెంబర్ 27న కామ్రేడ్ కరుణను తన సహచరుడు కామ్రేడ్ బి.కె.తో పాటు ఎ.పి.ఎస్.ఐ.బి.పోలీసులు పట్టుకుని విశాఖ జిల్లా జంపర్లోవ వద్ద బూటకపు ఎన్‌కౌంటర్లో కాల్చిచంపారు.

## నేత్రావతి ఏరియా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ పార్వతి

కామ్రేడ్ పార్వతి (సుమతి) కర్నాటకలోని పశ్చిమ కనుమల పర్వతాలలో మల్నాడ్ పర్‌స్పెక్టివ్ గెరిల్లాజోన్‌లో ఒక ఏరియా కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించింది. 2003 నవంబర్ 17న పశ్చిమ కనుమల్లోని ఉడిపి జిల్లా కరకాల తాలుకా ఇదు గ్రామంలో మొట్టమొదటిగా నేత్రావతి దళంపై జరిగిన బొల్లోట్టు ఎన్‌కౌంటర్‌లో దళ సభ్యురాలు కామ్రేడ్ హాజిమాతో పాటు అమరత్వం చెందింది. దళ కమాండర్‌గా కామ్రేడ్ పార్వతి పోలీసులతో వీరోచితంగా పోరాడుతూ తన ప్రాణాలను ఫణంగా పెట్టి నాయకత్వ కామ్రేడ్స్‌ను కాపాడింది.

1976లో హొసానగర్ తాలుకాలో భూస్వామికి వెట్టిచాకిరి చేసే కుటుంబంలో పుట్టింది. పార్వతి భూస్వాముల పొలాల్లో చాకిరి చేస్తూనే చదువుకుంది. భారతదేశంలోని కోట్లాది రైతుకూలీల బాధల్ని అర్థం చేసుకుంది. తెలివి గల విద్యార్థి కావడం వల్ల కొప్ప పట్టణంలో కాలేజి చదువుతూ మంచి వక్తగా ఎదిగి విద్యార్థి సమస్యలపైనా, పితృస్వామానికి వ్యతిరేకంగానూ పోరాటాలకు, కాంపెయిన్లకు నాయకత్వం వహించింది. 1992-93లో విద్యార్థి నాయకురాలిగా ఎదిగింది. షిమోగా పట్టణంలో జర్నలిజం విద్య చదివింది. 1994 నుంచి ఒక మహిళా సంఘానికి నాయకత్వం వహిస్తూ విద్యార్థినిలను, రైతాంగాన్ని, మురికివాడల్లోని ప్రజానీకాన్ని పోరాటాల్లో కదిలించి మహిళా ఉద్యమ నాయకురాలిగా ఎదిగింది. సామ్రాజ్యవాదుల ప్రయోజనాల్ని నెరవేర్చే, పర్యావరణానికి హాని కలిగించే కుదురేముఖ గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించింది. 1999లో రాయ్‌చూర్ ప్రాంతంలోని మునుపటి పీపుల్స్‌వార్ గెరిల్లా దళంలో సభ్యురాలిగా చేరింది. అక్కడ అభివృద్ధి చెందుతున్న భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను అణచివేసేందుకు సాగుతున్న పోలీసు నిర్బంధాన్ని సాయుధ పోరాటం ద్వారా ఎదుర్కొనేందుకు పీడిత రైతాంగాన్ని సంఘటితం చేసింది. తర్వాత మల్నాడు ప్రాంతంలో నేత్రావతి దళ కమాండర్‌గా, అనంతరం ఆ ఏరియా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టింది. ఆదివాసీలను నిర్వాసితుల్ని చేసే అటవీశాఖ చర్యలకు వ్యతిరేకంగా వారిని సంఘటితం చేసింది. ప్రజలను రహస్య ప్రజాసంఘాలలో సంఘటితం చేసింది. కూలిరేట్ల పెంపుదల, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నాయకత్వం వహించింది. హిందూ మతోన్మాద శక్తులకు, సామ్రాజ్యవాద ప్రాయోజిత ఎన్‌జిఓలకు వ్యతిరేకంగా ప్రచారం చేసింది.

కామ్రేడ్ పార్వతి స్నేహశీలి. పీడిత ప్రజలతో సులభంగా మమేకమయ్యేది. వారి ప్రేమ, ఆప్యాయతలను చూరగొంది. అలాగే ఆమె అంటే భూస్వాములు, అభివృద్ధినిరోధకులు భయంతో వణికిపోయేవాళ్లు. ఆ వీరనారి ఆశయాలను కొనసాగిద్దాం.

## పిఎల్‌జిఏ కంపెనీ పార్టీ కమిటీ సభ్యురాలు, వీర వనిత కామ్రేడ్ అంజూ (ఝుముర్)

కామ్రేడ్ అంజూ (ఝుముర్ మరాండి) పశ్చిమ బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లా కాంక్సా పోలీస్‌స్టేషన్ పరిధిలో జాంబునీ గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టింది. 5వ తరగతి వరకూ చదివింది. 1999లో పార్టీలో చేరింది. మహిళా రంగంలో పనిచేసింది. అతి కొద్దికాలంలోనే ఆయుధాన్ని చేతబట్టి మహిళా దళంలో చేరింది. తర్వాత ఈ దళం ప్లాటూన్-30లో భాగమైంది. ఆమె ఆ ప్లాటూన్‌లో మహిళా కామ్రేడ్స్‌కు రాజకీయ శిక్షణ నిచ్చింది. మునుపటి ఎంసిసిఐ తొలిసారిగా పిఎల్‌జిఏ కంపెనీని ఏర్పర్చినప్పుడు ఆ కంపెనీలో సభ్యురాలైంది. మెడికల్ శిక్షణ పొందింది. కంపెనీని రాజకీయంగా తీర్చిదిద్దటంలో తన పాత్ర పోషించింది. అనేక రెయిడ్లు, ఆంబుష్‌లలో పాల్గొంది. 2006 జూన్‌లో బొకారో జిల్లాలో ఝుమ్రాపహాడ్ ఎస్‌టిఎఫ్, సిఆర్‌పిఎఫ్ క్యాంపుపై షార్ట్ సర్‌ప్రైజ్ అటాక్‌లో 2వ అస్సాల్ట్ గ్రూపులో ఉండి క్యాంపుపైకి దూసుకుపోయింది. ఒక సెంట్రీ పోస్ట్‌లోని పోలీసుల్ని పారదోలింది. మరో సెంట్రీ పోస్ట్‌లో శత్రువు నుంచి వస్తున్న తీవ్రమైన ఫైరింగ్‌కు ధీటుగా జవాబు ఇచ్చే ప్రయత్నంలోనే కామ్రేడ్ అంజూ నేలకొరిగింది. బీహార్-ఝార్ఖండ్ ప్రాంతంలో శత్రువుతో పోరాడుతూ అమరత్వం చెందిన మొట్టమొదటి మహిళగా ఆమె ప్రసిద్ధి చెందింది. పిఎల్‌జిఏ గెరిల్లాలకు ఒక నమూనాగా నిలిచిపోయింది. ఆమె నడిచిన దారిలో వీరోచితంగా ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దాం!

## కామ్రేడ్ మంజుదీ

కామ్రేడ్ మంజుదీ పేద ఆదివాసీ మహిళ. ఝార్ఖండ్‌లోని లాతేహార్ జిల్లాలో బర్‌బయ్యా గ్రామ పంచాయితీలో పట్నా గ్రామంలో పుట్టింది. హర్‌సింగ్, కిస్మతియా దేవిల ముద్దుబిడ్డ. నలుగురు అన్నలు, నలుగురు అక్కచెల్లెళ్లలో తాను ఆఖరిది. మెట్రిక్ వరకూ చదివింది. మహిళా సంఘంలో అనేక సంవత్సరాలు తన సేవల్ని అందించింది. అంకితభావంతోనూ, ఉత్సాహంగానూ పనిచేసింది. ఒక రోజు జమీందార్ల ఏజెంటైన ఒక రెనగేడ్ పన్నిన వలలో ఆమె చిక్కుకుంది. వాడి తుపాకి గుళ్లకు బలైంది. పేద ప్రజల విముక్తి కోసం కామ్రేడ్ మంజుదీ ధైర్యంగా తన ప్రాణాల్ని అర్పించింది. తమ ప్రియతమ నాయకురాలికి ప్రజలు ఉరావోటాండ్ గ్రామంలో స్థూపం కట్టారు.

ప్రభుత్వ ఆటంకాలను ఎదుర్కొంటూనే అక్కడ ప్రతి సం॥ స్మారక సభలు జరుగుతాయి. ఆమె ఆశయాల సాధనకై ప్రతిజ్ఞ చేస్తుంటారు.

## కామ్రేడ్ సునంద

ఛత్తీస్‌గఢ్-మధ్యప్రదేశ్ సరిహద్దున ఉన్న నిర్బురా టేకడీ గ్రామం వద్ద 'హక్ ఫోర్స్' పోలీసులు మన పిఎల్‌జిఏ మకాంపై 2008 జనవరి 20న నిర్వహించిన సర్‌ప్రైజ్ దాడిని తిప్పికొడుతూ, క్యాంపులోని సహచరులను రక్షించడం కోసం డిఫెన్స్ టీంలో ముందుకు అడ్వాన్స్ అయ్యే క్రమంలో శత్రువు తూటా పడి వీరనారి కామ్రేడ్ సునంద అమరురాలైంది.

కామ్రేడ్ సునంద (శ్యామ్ కుంమర్) దాదాపు 17 యేళ్ల పాటు విప్లవోద్యమంలో పనిచేసింది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఒక పేద ఆదివాసీ మడావి కుటుంబంలో పుట్టింది. చిన్నప్పటి నుంచి పితృస్వామ్య సంస్కృతిని వ్యతిరేకించేది. 1991 నుంచి మహిళా సంఘంలో పనిచేసింది. సారాకు వ్యతిరేకంగా, దురాచారాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో పాల్గొంది. పెళ్లి అయిన తర్వాత భార్యాభర్తలిరువురూ పార్టీ సభ్యులయ్యారు. భర్త పూర్తికాలం కార్యకర్త అయిన తర్వాత ఈమెపై పోలీసు వేధింపులు పెరిగాయి. 1992లో తాను అత్యంత ప్రేమతో పెంచుకున్న ముగ్గురు పిల్లల్ని బంధువులకు అప్పగించి తాను కూడా పూర్తి కాలం కార్యకర్త అయ్యింది. సమాజంలో ఉన్న కోటానుకోట్ల పిల్లలను తన పిల్లలుగా వారి బాధలను, తన పిల్లల బాధలుగా భావించి విప్లవానికి అంకితమయ్యింది. ప్రజాయుద్ధంలోకి దూకింది. పిఎల్‌జిఏ దళంలోనే చదువు, రాజకీయ-సైనిక-నిర్మాణ కార్యకలాపాలపై దృష్టి పెట్టి నేర్చుకొని క్రమశిక్షణ కలిగిన గెరిల్లాగా అభివృద్ధి అయ్యింది. క్రమంగా 1998లో ఏరియా కమిటీలోకి, సబ్-డివిసి స్థాయికి ఎదిగింది. 2000 నుంచి 2006 వరకూ ఉత్తర గడ్చిరోలి-గోందియా డివిజన్ 3వ కాన్ఫరెన్స్ వరకూ ప్రతి ప్లీనం, కాన్ఫరెన్స్‌లో ఆమె ప్రతినిధిగా పాల్గొంది. పార్టీలో పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడింది.

కామ్రేడ్ సునందలోని క్రమశిక్షణను చూసి పార్టీ టెక్ రంగానికి పంపింది. అందులో రెండు సంవత్సరాలు పనిచేసింది. తిరిగి పిఎల్‌జిఏలో భాగమైంది. తన గెరిల్లా జీవితంలో టిప్రాగఢ్, దేవరీ, తాండా, దర్రేకసా దళాలలో పనిచేసింది. ఎక్కువ కాలం దర్రేకసా ప్రాంతంలో ప్రజలను సంఘటితం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. నీటి సమస్య, కరువు సమస్యపై, వెదురు, తునికాకు కూలిరేట్ల పెంపుదల పోరాటాలకు నేతృత్వం వహించింది. వేలాది మంది ప్రజలను సంఘటితం చేసింది. ప్రజాయుద్ధంలో సాయుధ పోరాటానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి తొలి నుంచి యుద్ధచర్యలలో ముందుండేది. బేవరీటోలా, బేందాడీ ఆంబుష్‌లలో, చురియా రెయిడ్, చాంద్ సూరజ్ పోలీసు చుట్టివేత దాడి, పిపరియా శత్రు ఆంబుష్‌లలో కామ్రేడ్ సునంద దృఢసంకల్పంతో పోరాడింది. ప్రయాణాలలో జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో ధైర్యంగా నిలబడింది. కమాండర్ కాషన్లను ఖచ్చితంగా పాటించేది. ఆమె నిరంతరం ప్రజలను సాయుధం చేసేందుకు కృషి చేసేది. కామ్రేడ్ సునంద జీవితం పిఎల్‌జిఏకు ఆదర్శం. ఆమెలోని క్రమశిక్షణ, తీర్మానాలను మనస్ఫూర్తిగా అమలు చేయడం, ప్రతి విషయాన్ని పార్టీ ముందు పెట్టి చర్చించడం, యుద్ధచర్యలలో దృఢంగా నిలబడడం మొదలైన లక్షణాలు ఎల్లప్పుడూ ప్రేరణ కల్పిస్తాయి. ప్రజాయుద్ధంలో చివరి వరకూ నిలబడడం ద్వారా ఆమె ఆశయ సాధనకు కృషి చేద్దాం!

## ప్రజాయుద్ధ బాటలో ఈ పదేళ్లలో అమరులైన

## ఇతర కామ్రేడ్స్

**రీజినల్ కమిటీలో స్థాయిలో** ఏపిలో కామ్రేడ్ దివాకర్ (నల్గొండ జిల్లా కార్యదర్శి, జెఎన్ఎం నాయకుడు), పశ్చిమబెంగాల్‌లో కామ్రేడ్స్ వినయ్ (సెంట్రల్ మిలటరీ ఇన్‌స్ట్రక్టర్, బూబీట్రాప్ పేలి ఏఓబిలో అమరుడయ్యాడు) కామ్రేడ్ అరుణ్ (బెంగాల్-ఝార్ఖండ్-ఒడిషా) అమరులయ్యారు.

**జిల్లా/డివిజన్/జోనల్ కార్యదర్శుల స్థాయిలో** బీహార్‌లో జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ నాథున్, ఏపిలో హైదరాబాద్ సిటీ కమిటీ కార్యదర్శి నోముల రమణారెడ్డి (రామేశ్వర్), నల్గొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రవి (జంగయ్య), అనంతపురం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గంగారాం (రాజమోహన్ రెడ్డి), నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రమేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శులు కామ్రేడ్స్ జగదీష్ (వంగర రాంబాబు), సాగర్, కామ్రేడ్ మధు (డిసి సెక్రటేరియట్ సభ్యుడు-వరంగల్) అమరులయ్యారు.

**డిసి/డివిసి/జడ్‌సి సభ్యులు దండకారణ్యంలో** దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ క్రాంతి రణదేవ్ (బక్కన్న, ప్రకాష్), **ఏపి-ఎన్‌టిల్లో** అనంతపూర్ జిల్లాలో కామ్రేడ్స్ రాంబాబు, శంకర్ (శివానంద్-అనంతపూర్), కృష్ణనాయుడు (నరేష్), రమణ (దగ్గుపాటి కల్పన-గుంటూరు), ఆనందరెడ్డి (మల్లిఖార్జున), నల్గొండ జిల్లాలో నరసింహ (కుమార్, ఓబులేసు-అనంతపూర్), రాజు (కొలనుకొండ చంద్రన్న), మురళి (చేకూరి రత్నయ్య), మహబూబ్‌నగర్ జిల్లాలో కామ్రేడ్స్ ప్రభాకర్ (సాంబశివుడు), సుదర్శన్, సంతోష్ (శ్రీశైలం), రఘు, సత్యం (నర్సప్ప), మొబైల్ పొలిటికల్ స్కూల్ బాధ్యుడు కామ్రేడ్ బాబూరావు (నల్లమల), భాస్కర్ (నల్లమల), మోహన్ (సుంకన్న-కర్నూల్), ఆదిలాబాద్ జిల్లాలో కామ్రేడ్స్ వట్టం నాగసత్యం (జనార్ధన్, సూర్యం), సలీం (ఇస్తారి), పద్మ (తొర్రెం లక్ష్మీబాయి-ఆదిలాబాద్), నరేష్, రంజిత్ (సికాస), శ్రీకాంత్ (మోపోస్-ఎన్‌టి), కరీంనగర్ జిల్లాలో కామ్రేడ్ శ్రీను, నిజామాబాద్ జిల్లాలో కామ్రేడ్ బాబన్న, ఖమ్మం జిల్లాలో కామ్రేడ్ మల్లేష్ వరంగల్ జిల్లాలో కామ్రేడ్ దయ, ఏపి స్పెషల్ కమిటీ నాయకత్వాన పనిచేసిన కామ్రేడ్స్ మోహన్ (టెక్), ప్రభాకర్ (గుంటూరు), సరిత (జయమ్మ-మెదక్), సంజీవ్ (గోవింద నాయక్- అనంతపూర్), **బిజెలో** జోనల్ కమిటీ సభ్యులు కామ్రేడ్స్ అజయ్ (సర్గుజా-గఢవా జోన్), మన్‌జీత్ హేమ్‌బ్రమ్ (పీర్‌టాండ్), అరుణ్ (సోన్ గంగా - వింధ్యాచల్ జోన్), సంజయ్ కోల్, శంకర్, అమృత్, అర్జున్, సత్యం, క్రిష్ణ యాదవ్, అశోక్ (బీరేంద్ర మహతో-డి జోన్), కమలేష్ సింగ్ (పడ్‌కా-రోహతాస్), ఆజాద్ (డేవిడ్ మహతో-డి జోన్), **పశ్చిమబెంగాల్‌లో** కామ్రేడ్స్ నియమ్ (మిడ్నపూర్), రోహిత్, **ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లో** కామ్రేడ్స్ శ్యాం బిహారి, మానస్, ఛోటాన్ గోండ్, అరుణ్, **ఏఓబిలో** కామ్రేడ్స్ బీరం జనార్దన్ రెడ్డి (విశాఖ), కడారి రాములు (రమణ, రవి-ఈస్ట్), సుధీర్ (మల్కన్‌గిరి),

**మహారాష్ట్రలో** కామ్రేడ్ రాజు (బాలాఘాట్), **ఒడిషాలో** కామ్రేడ్ దానురామ్ మలేకా (బానధార), కామ్రేడ్స్ రింకి, రవి (శ్రీనివాస్-కాశీపూర్), **కర్నాటకలో** అభిషేక్, మనోహర్‌లు శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు.

**మిలటరీ రంగంలో** ఉత్తర తెలంగాణ వెస్ట్ కమాండ్ సభ్యులు కామ్రేడ్స్ మహేష్ (బొర్రా సమ్మన్న-పిపిసిఎస్-ఆదిలాబాద్), అంజన్న (ఐలన్న), రఘు (మడావి జగన్-ఆదిలాబాద్ జిల్లా కమాండర్-ఇన్-చీఫ్), ఏపిలో స్పెషల్ యాక్షన్ టీం కమాండర్ కామ్రేడ్ విజయభాస్కర్ (రమణ), దక్షిణ తెలంగాణ సబ్ కమాండ్ సభ్యుడు కామ్రేడ్ లింగన్న (ఏటుకూరు సుధాకర్), వరంగల్ జిల్లా కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ శ్రీను (వరంగల్), గుంటూరుజిల్లా కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ సురేష్ (బలగాని జానయ్య), 3-యూలో ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ రాజేందర్, కామ్రేడ్స్ నిరంజన్ (కంపెనీ కమాండర్), నితాంత్ (స్పెషల్ కంపెనీ కమాండర్, సెంట్రల్ మిలటరీ ఇన్‌స్ట్రక్టర్), దండకారణ్యంలో **కంపెనీ కమాండర్లు** డికెలో కామ్రేడ్స్ మధు (కంపెనీ-2), తిరుపతి (కంపెనీ-1), కంపెనీ డిప్యూటీలు కామ్రేడ్స్ బద్రు (కంపెనీ-2), చందు (కంపెనీ-3), కంపెనీ పార్టీ కమిటీ సభ్యులు కామ్రేడ్స్ బందు, శంకర్‌లు పశ్చిమ బస్తర్ డివిజినల్ కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ మోహన్, దక్షిణ గడ్చిరోలి డివిజినల్ కమాండర్-ఇన్-చీఫ్ మంగేష్, పశ్చిమ బెంగాల్‌లో రీజినల్ కమాండ్ సభ్యుడు కామ్రేడ్ వికాస్ తదితరులు పోలీసు, పారామిలటరీ బలగాలతో హోరాహోరీ పోరు సాగిస్తూ అమరులయ్యి మన పిఎల్‌జిఏ బలగాలకు గొప్ప ఆదర్శంగా నిలిచారు. మన పార్టీ కేంద్ర యంత్రాంగంలో పనిచేసే కానుగుల వెంకటయ్య (ప్రసన్న-ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ ఇన్‌ఛార్జి) పటేల్ సుధాకర్‌తో పాటు, రమణ (సోలిపేట కొండల్‌రెడ్డి-టెక్)లు శాఖమూరి అప్పారావుతో పాటుగా అమరులయ్యారు.

ఝార్ఖండ్‌లో **ప్లాటూన్ పొలిటికల్ కమీస్సార్** కామ్రేడ్ నృపేందర్, **ప్లాటూన్ కమాండర్లు** ఉత్తర తెలంగాణలో కామ్రేడ్స్ దండెబోయిన జవహర్‌లాల్ (ప్రభాకర్), పున్నం, ఝార్ఖండ్‌లో కామ్రేడ్స్ జకిరియా (శ్యాంలాల్ గంఝూ-ప్లాటూన్ కమాండర్), చందన్, రంజన్ (పరమ్‌జీత్), పర్వేజ్ (స్పెషల్ ప్లాటూన్), ఆకాష్ (ప్రకాష్ మరాండీ-కంపెనీ), విక్రమ్ ముండా, దండకారణ్యంలో కామ్రేడ్స్ రమేష్ (పిఎల్-17), చైతు (పిఎల్-14), జగదీష్ (కంపెనీ-1), రతన్ (పిఎల్-2), చైతు (పిఎల్-1), బాబు (కంపెనీ-8) శత్రు బలగాలతో అత్యంత సాహసోపేతంగా పోరాడుతూ పిఎల్‌జిఏకు నమూనాలు అయ్యారు.

కామ్రేడ్స్ ఆజమ్ ఆలీ (ఏపిసిఎల్‌సి), ఏపిసిఎల్‌సి సీనియర్ నాయకుడు, ప్రముఖ లాయర్ కె.జి.కన్నబీరన్, కనకాచారి (తెలంగాణ జనసభ), పశ్చిమబెంగాల్‌లో జైలులో సరిగా వైద్యం అందక కామ్రేడ్ స్వపన్‌దాస్ గుప్తా (పీపుల్స్‌మార్చ్ సంపాదకులు, పశ్చిమబెంగాల్ ఎడిషన్), ఖగేన్‌దాస్ (ఏఐఎల్ఆర్‌సి) మొదలైనవారు విప్లవ, ప్రజాస్వామిక ఉద్యమాల కోసం అంతిమశ్వాస వరకూ అవిశ్రాంతంగా కొట్లాడి అమరులయ్యారు.

ఇదే విధంగా ఈ పది సంవత్సరాల విప్లవ ప్రజాయుద్ధంలో బీహార్, ఝార్ఖండ్, దండకారణ్యం, ఏఓబి, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, 3-యు, ఒడిషా, పశ్చిమబెంగాల్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో వందలాది మంది విప్లవ వీరకిశోరాలు – సబ్‌జోనల్ కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ కార్యదర్శులు, సభ్యులు, యాక్షన్ టీం (స్పెషల్ యాక్షన్ టీములతో సహా) కమాండర్లు, సభ్యులు, ఎల్ఎంజి మ్యాన్లు, స్పెషల్ ఏరియా స్థాయి నుంచి ఏరియా స్థాయి వరకూ కొందరు మిలటరీ ఇన్‌స్ట్రక్టర్లు, కేంద్ర ఆర్గనైజర్లు (సిఓలు), పిఎల్‌జిఏ ప్లాటూన్ డిప్యూటీ కమాండర్లు, పిపిసి సభ్యులు, సెక్షన్/ఎల్‌జిఎస్/ఎల్‌ఓఎస్ కమాండర్లు, డిప్యూటీలు, టెక్నికల్, ప్రెస్, టైలర్, మెడికల్, వ్యవసాయ రంగాలలో ఏసి స్థాయిలోనూ, సభ్యులుగానూ పనిచేసే కొంతమంది, కేంద్ర స్థాయి నుంచి జిల్లా/డివిజన్ స్థాయి వరకూ అనేక మంది గార్డులు, కొరియర్లు, కంపెనీ, ప్లాటూన్, సెక్షన్/ఎల్‌జిఎస్/ఎల్‌ఓఎస్ పోరాటయోధులు, విప్లవ సాహితీ-సాంస్కృతిక సైన్యంలో జెఎన్ఎం/సిఎన్ఎం/ఇతర కళా సంస్థల నాయకులు, సభ్యులు, జన్ మిలీషియా దళ కమాండర్లు, సభ్యులు, గ్రామ పార్టీ కమిటీ కార్యదర్శులు, సభ్యులు, పార్ట్‌టైం పార్టీ కార్యకర్తలు, ఏరియా, గ్రామ/పంచాయితీ స్థాయి విప్లవ ప్రజా కమిటీల అధ్యక్షులు, సభ్యులు, వివిధ విప్లవ ప్రజా సంఘాలకు చెందిన (కెకెసి, ఎన్ఎంఎస్, వనరక్షణ కమిటీ, డిఏకెఎంఎస్, కెఏఎంఎస్, విద్యార్థి సంఘం) నాయకులు, సభ్యులు, బాలల టీముల నాయకులు, సంఘ సభ్యులు, ప్రజా మిలీషియా ప్లాటూన్ కమాండర్లు, సభ్యులు, గ్రామ/ప్రజా రక్షక దళ కమాండర్లు, సభ్యులు, కోయ భూంకాల్ మిలీషియా సభ్యులు, వందలాది విప్లవ సానుభూతిపరులు, ప్రజలు, శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ తమ గుండె నెత్తురులతో మన భారతదేశ భూమిని తడిపి సారవంతం చేశారు. భారత విప్లవోద్యమానికి తలమానికంగా నిలిచారు. అలాగే సింగూర్, నందిగ్రామ్, కళింగనగర్, లాల్‌గఢ్, నారాయణపట్నా వంటి ప్రజా తిరుగుబాట్లలోనూ, నియమగిరి, రావుఘాట్ వంటి చోట్ల గనుల తవ్వకాలకు వ్యతిరేకంగానూ అనేక మంది ప్రజా ఉద్యమ నాయకులు, పోరాటకారులు, పోరాట ప్రజలు ఈ దళారీ పాలకుల సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా శక్తివంచన లేకుండా పోరాడుతూ పోరులో నేలకొరిగారు.

ఈ విధంగా నూతన సమాజ ఆవిష్కరణ కోసం చరిత్ర విసిరిన సవాల్‌ను ధీరోదాత్తంగా స్వీకరించి తమ అమూల్యమైన ప్రాణాలను ధారపోసి వేలాది మంది కామ్రేడ్స్ అమరులయ్యారు, చిరస్మరణీయులయ్యారు, చరిత్ర నిర్మాతలయ్యారు. వారు నెలకొల్పిన ఆదర్శాలను స్వీకరిద్దాం. వారు చూపిన మార్గంలో నడుద్దాం. వారి ఆశయాలను పరిపూర్తి చేద్దాం. వారి నెత్తుటి జెండాను గగన తలంలో ఎగరేద్దాం. మన ప్రియతమ కామ్రేడ్స్‌ను భౌతికంగా నిర్మూలించి తమ ఉనికిని కాపాడుకోవాలనుకుంటున్న దోపిడీ వర్గాల కుట్రలను భగ్నం చేద్దాం. సంక్షోభ సమయాన సమస్యల సుడిగుండంలో వుక్కిరి బిక్కిరవుతున్న ప్రజలను విప్లవాల బాట పట్టిద్దాం. ఫాసిస్టు నిర్బంధాన్ని ప్రతిఘటిద్దాం. దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లను విముక్తి చేసే కృషిలో భాగంగా ప్రజావిముక్తి సైన్యాన్ని అభివృద్ధి చేసి, మొబైల్ యుద్ధంలోకి పురోగమిద్దాం. దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో గ్రామాలను విముక్తి చేస్తూ పట్టణాలను చుట్టుముట్టి ప్రజారాజ్యాధికారాన్ని సాధిద్దాం. అంతిమ విజయం సాధించి అమరుల కలలను నిజం చేద్దాం. వారు మృత్యుంజయులని చాటుదాం. ☆

# భారత నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఒక మహత్తర, చారిత్రాత్మక ముందంజగా అవతరించిన పి.ఎల్.జి.ఏ.ను విముక్తి ప్రాంతాల స్థాపన లక్ష్యంతో బలమైన పి.ఎల్.ఏ.గా అభివృద్ధి చేయండి !!

*సి.పి.ఐ. (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గణపతి సందేశం*

ప్రియమైన కామ్రేడ్స్,

ఈ డిసెంబర్ 2కు భారత పీడిత ప్రజల ఆశాజ్యోతి, పోరాటకేంద్ర శక్తియైన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పి.ఎల్.జి.ఏ.) ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి కావస్తోంది. అత్యంత ఉద్విగ్నభరితమైన పరిస్థితులలో ఏర్పడిన పి.ఎల్.జి.ఏ. నూతన ప్రజాస్వామిక విప్లవ విజయ సాధనకు గత దశాబ్ది కాలమంతా ధైర్యసాహసాలతో శత్రు బలగాలను ఎదుర్కొంది. అది ప్రజాయుద్ధంలో సాధించిన విజయాలు, పొందిన అనుభవాలు, నేర్చుకున్న గుణపాఠాలు ఎంతో విలువైనవి. గత దశాబ్ది కాలంలో అన్ని రంగాల్లో మనం సాధించిన ప్రతి విజయానికి పి.ఎల్.జి.ఏ. కొనసాగించిన సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధం నిర్ణయాత్మకమైనదిగా, సహాయకరమైనదిగా ఉంది. మన విప్లవానికి సంబంధించినంతవరకు పి.ఎల్.జి.ఏ. అవతరణ నూతన సహస్రాబ్దానికి, మరొక నూతన విప్లవ ముందంజకు స్వాగతం పలికింది. ఈ నూతన శతాబ్దంలో పి.ఎల్.జి.ఏ. తొలిదశాబ్దిలో విలువైన ప్రజాయుద్ధ నూతన చరిత్రను రచించింది. అది సంఘర్షణాశీలమైన భారత రాజకీయ రంగంలో తనదైన ప్రగాఢ ముద్రను వేసింది.

మన నూతన సైన్యపు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం మన కేంద్రకమిటీకి చాలా సంతసంగా ఉంది. అత్యంత ఉత్సాహభరితమైన ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్రకమిటీ మన ఎర్రసేన కమాండర్లకూ, యోధులకూ, విప్లవ ప్రజా నిర్మాణాల కామ్రేడ్సందరికీ, విప్లవ ప్రజానీకానికీ వారు ప్రజాయుద్ధంలో సాధించిన విజయాలకుగాను హార్దిక విప్లవాభినందనలు తెలుపుతున్నది. ఈ సందర్భంగా, భారత విప్లవోద్యమంలో నేలకొరిగిన పదివేల మందికి పైగా మన ప్రియతమ కామ్రేడ్స్‌కూ, గత దశాబ్దకాలంలో అమరులైన మూడున్నర వేలమంది వీరయోధులైన మన ప్రియతమ కామ్రేడ్స్‌కు కేంద్రకమిటీ అత్యున్నత గౌరవంతో వినమ్రంగా తలవంచి జోహార్లు పలుకుతున్నది.

నక్సల్బరీ మలితరం కేంద్ర నాయకులైన కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి మన దేశ విముక్తి లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విముక్తి ప్రాంతాల స్థాపన కోసం గెరిల్లాజోన్స్ నిర్మించడంలో, గెరిల్లా యుద్ధాన్ని, గెరిల్లా బలగాలను అభివృద్ధి చేయడంలో ప్రముఖ భూమిక నిర్వహిస్తూ 1999 డిసెంబర్ 2న అమరులైనారు. సరిగ్గా ఒక సంవత్సరానికి అంటే 2000 డిసెంబర్ 2 నాడు వారి స్మృతిలో, వేలాది గొప్ప అమరుల స్ఫూర్తితో, సి.పి.ఐ.(ఎం.ఎల్.) [పీపుల్స్‌వార్] నాయకత్వాన మన దేశంలో తొలిసారి ప్రజా గెరిల్లా సైన్యం (పి.జి.ఏ.) ఆవిర్భవించింది. కేంద్ర నాయకత్వాన్ని చంపి పార్టీ నడుములు విరిచాననుకున్న, ప్రజాయుద్ధాన్ని నాశనం చేయగలుగుతాననుకున్న శత్రు కలలను కల్లలు చేస్తూ, ప్రజాసేన అవతరించింది. భారత విప్లవోద్యమ మహానాయకులు, మన పార్టీ నిర్మాతలు, ఉపాధ్యాయులు, ప్రియతమ కామ్రేడ్స్ చారు మజుందార్, కన్హయ్ చటర్జీతో పాటు వేలాదిమంది నాయకులు - సభ్యులు, వీరయోధ గెరిల్లాలు, కోట్లాదిమంది పీడిత ప్రజానీకం భారతదేశంలో ప్రజాసైన్య నిర్మాణం కోసం చేసిన కృషి, కన్న కలలు సాకారమైన రోజది. ఈ మహత్తర, చారిత్రాత్మక ఘటన జరిగిన 28 నెలల కాలంలోనే, ప్రపంచ కార్మికవర్గ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ 135వ జయంతి రోజున - 2003 ఏప్రిల్ 22న - మావోయిస్ట్ కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎం.సి.సి.ఐ.) నాయకత్వాన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పి.ఎల్.జి.ఏ.) ఏర్పడడం అనేది మరొక మహత్తర ఘటన. తర్వాత అనతికాలంలోనే, 2004 సెప్టెంబర్ 21న సి.పి.ఐ. (ఎం.ఎల్.) [పీపుల్స్‌వార్], ఎం.సి.సి.ఐ. ఐక్యమై సి.పి.ఐ. (మావోయిస్టు)గా ఏర్పడిన మహత్తర, చారిత్రాత్మక ఐక్యతలో ఒక విడదీయరాని భాగంగా, వెనువెంటనే రెండు గెరిల్లా సేనలు ఐక్యపరిచబడి ఐక్య పి.ఎల్.జి.ఏ. ఏర్పడింది. 2000 డిసెంబర్ 2ను ఐక్య పి.ఎల్.జి.ఏ. స్థాపనా దినంగా ఐక్యపార్టీ గుర్తించింది. కేంద్ర సైనిక కమిషన్ (సి.ఎం.సి.) నాయకత్వాన పి.ఎల్.జి.ఏ. రూపంలో నూతన ప్రజాసేన నూతన శక్తితో దేశంలోని విశాల ప్రాంతాల్లో ప్రజాయుద్ధం కొనసాగిస్తున్న సాయుధ శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తూ, అఖిల భారత స్వభావం సంతరించుకున్నది.



మన దేశంలో ప్రజల అంతులేని కష్టాలకు, కన్నీళ్లకు, వేదనలకు, రోదనలకు మూలకారణమైన, నిజమైన ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, స్వావలంబన, సార్వభౌమత్వం, సర్వతోముఖ అభివృద్ధులకు పెను ఆటంకంగా ఉన్న అర్ధవలస, అర్ధభూస్వామ్య రాజ్యానికి అంతం పలికి నూతన ప్రజాస్వామిక రాజ్యాన్ని నెలకొల్పి, సోషలిజం, కమ్యూనిజం స్థాపించే సమున్నత లక్ష్యంతో పోరాడే ప్రజా విముక్తి సైన్యానికి (పి.ఎల్.ఎ.) గొప్ప తొలి అడుగుగా పి.ఎల్.జి.ఏ. అవతరించిన దినమే 2 డిసెంబర్ 2000. భారత పీడిత ప్రజానీకం సామ్రాజ్యవాద, భూస్వామ్య, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ఏ సాధనం లేకుండా ఎంతకాలం, ఎన్ని రకాలుగా పోరాడినా విముక్తి సాధించడం సాధ్యం కాదో, సరిగ్గా ఆ మహత్తర సాధనమైన నూతన ప్రజాసైన్యాన్ని నిర్మించుకున్న చారిత్రాత్మక దినమది.

మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వెలుగులో సరైన విప్లవ రాజకీయ పంథానీ, విప్లవ వ్యూహాన్నీ, విప్లవ మార్గాన్నీ రూపొందించుకోవడానికీ, వాటిని పరిరక్షించుకోవడానికీ, సుసంపన్నం చేసుకోవడానికీ పార్టీలో ఆంతరంగికంగానూ, దేశంలో వివిధ మితవాద, అతివాద అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగానూ కొనసాగించిన సైద్ధాంతిక రాజకీయ పోరాటాల పర్యవసానమే మన ప్రజాసేన అవతరణ. మహత్తర నక్సల్బరీ సాయుధ రైతాంగ విప్లవ వసంతకాల మేఘగర్జనతో ఆరంభించి 34 సంవత్సరాల పాటు ప్రతీఘాతుక పాలకవర్గాల రాజ్యాన్ని ఢీకొంటూ, అడుగడుగునా రక్తతర్పణ చేస్తూ పెంపొందించుకున్న స్వీయాత్మకశక్తుల, స్వీయ అనుభవాల క్రోడీకరణ ఫలితమే ఈ ఎర్రసేన ఆవిర్భావం. ప్రపంచ సోషలిస్టు మహా విప్లవంలో అంతర్భాగంగా భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో కార్మికవర్గం, రైతాంగం, అశేష పీడిత తాడిత ప్రజానీకం తమ విముక్తికై సైన్యాన్ని ఏర్పరచుకొన్న రోజది. వీరంతా తమ సైన్యాన్ని అంతర్జాతీయ కార్మికవర్గ మహాసైన్యంలో అంతర్భాగమైన ఒక డిటాచ్‌మెంట్‌గా ప్రకటించుకొని మహత్తర అంతర్జాతీయ కార్మికవర్గ అరుణపతాకాన్ని సమున్నతంగా ఎగురవేసిన రోజది.

ఈ సందర్భంగా ప్రజాసేన నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికీ, ప్రపంచ సోషలిస్టు మహావిప్లవ సాధనకూ తుదివరకూ అవిశ్రాంతంగా పోరాడుతానని ప్రపంచ కార్మికవర్గానికీ, పీడిత జాతులకూ, ప్రజలకూ, అందులో భాగంగా భారతదేశంలోని సకల పీడిత వర్గాలకూ, అణగారిన జాతులకూ, ఆదివాసీలకూ, దళితులకూ, మహిళలకూ, మత మైనారిటీలకూ బలంగా హామీనిచ్చింది. వారిని రాజకీయంగా మేల్కొలుపుతూ, వారితో సమైక్యమవుతున్నది. నిస్వార్థం, త్యాగశీలత, ప్రజల ప్రయోజనాలే గీటురాయిగాగల నూతన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తూ దాన్ని పెంపొందిస్తున్నది. నూతన ప్రజాస్వామిక అధికారం స్థాపించుకోవడానికి ప్రజానీకానికి ప్రధాన సాధనంగా తోడ్పడుతున్నది. శత్రు కిరాయి పోలీసు, పారా మిలటరీ బలగాలు చేస్తున్న దాడుల నుండి వారందరిని రక్షించడానికి సాహసోపేతంగా, త్యాగపూరితంగా వీరోచితంగా ప్రతిఘటిస్తున్నది. ప్రజాయుద్ధ రాజకీయాలను దేశం నలుమూలలకు వ్యాపింపజేస్తున్నది. యుద్ధం చేయడం ద్వారా యుద్ధం గురించి నేర్చుకుంటూ యుద్ధాన్ని తీవ్రతరం, విస్తృతం చేస్తూ ఉన్నత స్థాయికి అభివృద్ధి చేస్తున్నది. మావోయిస్టు ప్రజాయుద్ధ నియమాలను అధ్యయనం చేస్తూ మనదేశ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నది. ప్రజా యుద్ధక్రమంలో తనను తాను బలోపేతం చేసుకుంటూ, అజేయమైన నూతన ప్రజా విముక్తి సైన్యంగా ఎదిగే లక్ష్యంతో దృఢసంకల్పంతో కృషి చేస్తున్నది. భారతదేశ విప్లవానికి గల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రజా విముక్తి గెరిల్లా సైన్య అవతరణకు గల ప్రాధాన్యత కేవలం ఈ దేశానికి పరిమితం అయినది కాదు. ఈ ప్రాధాన్యత అంతర్జాతీయమైనది కూడా.

కామ్రేడ్స్,

1967 నాటి మహత్తర నక్సల్‌బరీ తిరుగుబాటు రివిజనిజాన్ని నడ్డివిరిచి భారత నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను తిరుగులేని విధంగా స్థాపించింది. ప్రజాసైన్య నిర్మాణం, విముక్తి ప్రాంతాల స్థాపనల విషయంలో భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో మొట్టమొదటిసారిగా స్పష్టమైన కర్తవ్యాన్ని నిర్దేశించుకున్నాం. వాటి సాధనకు 1967 నుండి నక్సల్‌బరీని వెన్నంటి వచ్చిన సాయుధ రైతాంగ పోరాటాల వెల్లువల్లో తీవ్రమైన కృషి జరిగింది. ఇందులో భాగంగా గెరిల్లా దళాలను నిర్మించారు. అంతటా ప్రజా మిలీషియాలు ఏర్పడినాయి. శ్రీకాకుళంలో పెద్ద దళం పేరుతో కంపెనీ స్థాయి ఫార్మేషన్ ఏర్పడింది. రాజకీయ పంథా, వ్యూహం సరైనవే అయినప్పటికీ తప్పుడు ఎత్తుగడల వల్ల గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం, ఉన్నతం చేసి గెరిల్లా దళాలను ప్రజాసైన్యంగా పెంపొందించలేక పోయాము. 1972 మధ్య వరకు అతి క్రూరమైన శత్రు నిర్బంధం వల్ల పెద్దయెత్తున నాయకత్వ శక్తుల్ని కోల్పోయి ఉద్యమం దేశవ్యాప్తంగా సెట్‌బ్యాక్‌కు గురైంది. అప్పటి నుండి 1980 వరకు సెట్‌బ్యాక్‌ని అధిగమించటానికి నిజమైన విప్లవ శక్తులు అత్యంత కఠోరంగా చేసిన కృషి ఫలితంగా '80 నాటికి ఆంధ్రప్రదేశ్, బీహార్‌లలో సాయుధ రైతాంగ పోరాటాల నూతన వెల్లువ పైకెగసింది. చాలా గొప్ప ప్రాధాన్యత కలిగిన ఈ నూతన వెల్లువ ఫలితంగా ఏర్పడిన అత్యంత అనుకూలమైన స్వీయాత్మక పరిస్థితులు భవిష్యత్తులో ప్రజాసైన్య ఏర్పాటుకు అవసరమైన సకల ప్రాతిపదికలను ఏర్పరిచాయి. ఏ.పి., బీహార్‌లలో వాటిని వెన్నంటి బెంగాల్, ఒడిషా తదితర ప్రాంతాల్లో పెల్లుబికిన ఉద్యమాలు ప్రజా సాయుధ శక్తుల అభివృద్ధికి గుణాత్మకంగానే నూతన అనుకూల పరిస్థితిని ముందుకు తెచ్చాయి. 1980 నుండి 2000 వరకు రెండు దశాబ్దాల కాలం అత్యంత క్రూరమైన పాలకవర్గాల అణచివేత క్యాంపెయిన్లను ఎదిరిస్తూ తమ రక్తతర్పణ చేస్తూ మనం విముక్తి ప్రాంతాల స్థాపన లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేశాం. గెరిల్లా బలగాలను, వాటి ఆయుధ సంపత్తిని, శిక్షణను గణనీయంగా మెరుగుపర్చుకున్నాం. ప్రజా మిలీషియాను నిర్మించాం. ప్రజారాజ్యాధికారానికి బీజప్రాయంగా కె.కె.సి., గ్రామ రాజ్య కమిటీలను నిర్మించి వాటికి సాయుధ రక్షణ కల్పించాం. పట్టణ గెరిల్లా పోరాటంలో కొన్ని అనుభవాలను సంపాదించాం. ఈ రెండు దశాబ్దాల తీవ్రమైన కృషి ఫలితంగా సైన్య నిర్మాణానికి కావలసిన రాజకీయ, నిర్మాణపర పరిస్థితి పరిపక్వమైంది. ఈ రెండు దశాబ్దాల అనుభవాల క్రోడీకరణగానే మనం 2000లో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని నిర్మించుకున్నాం.

పి.ఎల్.జి.ఏ. శత్రువుకు వ్యతిరేకంగా వీరోచితంగా కొనసాగించిన గెరిల్లా యుద్ధం వల్ల భారత విప్లవోద్యమ చరిత్రలోనే మొదటిసారి ఒకదాని వెంట మరొక గణనీయమైన విజయాలను సాధించాము. మన విజయాలను వమ్ము చేయడానికి పాలకవర్గాలు మనపై చాలా తీవ్రంగా, ఎడతెరిపిలేకుండా, దేశవ్యాపితంగా ప్రతీఘాతుక యుద్ధం కొనసాగించాయి. ప్రతీఘాతుక యుద్ధాన్ని తిప్పికొట్టే క్రమంలో మూడున్నర వేలమంది కామ్రేడ్స్ తమ విలువైన ప్రాణాలనర్పించారు. ఈ ఆత్మరక్షణాయుద్ధంలో పి.ఎల్.జి.ఏ.-ప్రజలు దాదాపు రెండు వేల మంది శత్రు కిరాయి పోలీసు, పారా మిలటరీ బలగాలను నిర్మూలించి, అంతే సంఖ్యలో ఆ బలగాలను గాయపరిచారు. వందలాది మంది ప్రజాశత్రువుల్ని, ప్రజాద్రోహుల్ని నిర్మూలించారు. రెండున్నర వేల రైఫిళ్లు, లక్షకు పైగా తూటాలను, పెద్ద మొత్తంలో ఇతర యుద్ధ సామగ్రిని శత్రువుల నుండి స్వాధీనం చేసుకొని సాయుధమై పోరాటశక్తిని పెంపొందించుకున్నారు. పి.ఎల్.జి.ఏ. ఏర్పడినప్పటి నుండి ప్రజాసాయుధ బలగాలన్నింటిని ఒకే కమాండ్ కింద కేంద్రీకృత ప్లాను ప్రకారం పనిచేయిస్తూ ప్రజావిముక్తి సైన్యంగా అభివృద్ధి చేయడానికి తీవ్రంగా కృషి చేసింది. పథకం ప్రకారం రాజకీయ ఇంటెలిజెన్స్,

మిలటరీ ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్లు ఏర్పరచుకున్నాం. పి.ఎల్.జి.ఎ. బలగాలు వాసిలోనూ, రాశిలోనూ గణనీయంగా అభివృద్ధి చెందాయి. పి.ఎల్.జి.ఎ. ప్రతి సంవత్సరం ఎత్తుగడలపర ఎదురుదాడుల కేంపెయిన్‌లు నిర్వహించడంతోపాటు పదేండ్లలో వేలాది ఎత్తుగడల ఎదురుదాడులు (పెద్ద, మధ్యరకం, చిన్న) చేసింది. పి.ఎల్.జి.ఎ. గెరిల్లా యుద్ధంలో ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు, పోరాటపటిమ, సాధిస్తున్న ఆశ్చర్యకర విజయాలు దేశప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంటే, పాలకవర్గాలను భయకంపితులను చేస్తున్నాయి.

2000 నుండి 2005 వరకు ఏ.పి., దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్, ఏ.ఓ.బి., పశ్చిమ బెంగాల్, ఒడిషాల్లో గెరిల్లా యుద్ధం క్రమక్రమంగా తీవ్రతరం అవుతూ వచ్చింది. 2005-2006 మధ్య ఏ.పి. సెట్‌బ్యాక్‌కు గురికాగా మిగతాచోట్ల 2006 నుండి పి.ఎల్.జి.ఎ. ప్లాటూన్లు, కంపెనీలు, ఒకటి-రెండు చోట్ల బెటాలియన్ల కేంద్రంగా వివిధ గెరిల్లా బలగాలను, ప్రజా మిలీషియాను కేంద్రీకరించి శత్రు బలగాలపై నిర్వహించిన పెద్ద దాడులు శత్రు నిర్మూలన, ఆయుధాల స్వాధీనంలో నిర్ణయాత్మక పాత్ర పోషించాయి. మొబైల్ యుద్ధ స్వభావం కలిగిన కొన్ని పెద్ద చర్యలు చేశాం. వికేంద్రీకరింపబడిన బలగాలు చిన్న, మధ్యరకం దాడులతో శత్రువుకు ఊపిరి సలపనివ్వని విధంగా చేస్తున్నాయి. క్రమక్రమంగా సంఘటితపడి పెంపొందుతున్న కమాండ్లు, కమిషన్లు వాటి శక్తి సమర్థతలు, సంఖ్యరీత్యా పెరుగుతున్న పి.ఎల్.జి.ఎ. బలగాలు, పెరుగుతున్న వాటి ఆయుధశక్తి, అభివృద్ధి చెందుతున్న వివిధ డిపార్టుమెంట్లు, అభివృద్ధి చెందుతున్న పోరాట శైలీ-పోరాట సామర్థ్యం, అభివృద్ధి చెందుతున్న ప్రజా మిలీషియా, సంపాదిస్తున్న ఉన్నత స్థాయి అనుభవాలు, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా, పి.ఎల్.జి.ఎ.ను పి.ఎల్.ఎ.గా అభివృద్ధి చేయడానికి పునాదిగా తోడ్పడుతున్నాయి. దినదినం తీవ్రతరం-విస్తృతం అవుతున్న శత్రుబలగాల దాడులను తిప్పికొట్టడం, వ్యూహాత్మక దృష్టితో నిర్దిష్ట లక్ష్యాల సాధనకు పథకం ప్రకారం ఎత్తుగడల ఎదురుదాడుల క్యాంపెయిన్లు నిర్వహించడం, పథకం ప్రకారం స్వీయశక్తినీ, నైపుణ్యాన్నీ, శక్తి సమర్థతలను పెంపొందించుకోవడం, ఒక రాజకీయ సైన్యంగా యుద్ధంపై కేంద్రీకరిస్తూనే రైతాంగాన్ని మేల్కొల్పడానికి రాజకీయ ప్రచారం కొనసాగించడం, రైతాంగాన్ని ప్రజా మిలీషియాలో సంఘటితం చేయడం, వారి పోరాటాలకు అండగా నిలవడం, వారిని రక్షించడానికి శత్రువును ప్రతిఘటించడం, వారు నూతన రాజకీయాధికార సంస్థలు నిర్మించుకోవడానికి తోడ్పడడం, వారితో కలిసి ఉత్పత్తిలో-అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం, వారికి విద్య-వైద్య తదితర సామాజిక సేవలందించడం తదితర కార్యకలాపాలకు తగిన ప్రాధాన్యతనిచ్చి కృషి చేయడం జరుగుతున్నది. ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ రూపొందించిన ప్రధాన, కేంద్ర, తక్షణ కర్తవ్య సాఫల్యానికి ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం-విస్తృతం చేస్తూనే ప్రజలను ప్రజాయుద్ధంలో క్రియాశీలంగా, విస్తృతంగా కదిలించడానికి పి.ఎల్.జి.ఎ. తన సర్వస్వాన్ని ఒడ్డి పనిచేస్తున్నది. పి.ఎల్.జి.ఎ. దశాబ్దకాలంలో సాధించిన విజయాలు, అభివృద్ధి పార్టీని, ప్రజాఉద్యమాలను, ప్రజాయుద్ధ విస్తరణను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేశాయి.

ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాలలో ప్రాథమికంగానూ, గెరిల్లాజోన్స్ అన్నింటిలో తరతమ తేడాలతోనూ ప్రజా మిలీషియా పనిచేస్తున్నది. గతంలో వలసవాదులకు వ్యతిరేకంగా ఆదివాసీ రైతాంగం కొనసాగించిన తిరుగుబాట్ల స్ఫూర్తితో నేడు వివిధ గెరిల్లా జోన్స్‌లో కామన్ మిలీషియా రూపంలో విస్తృతంగా నూతన ప్రజా మిలీషియాలను, వీటికి ఆ తిరుగుబాట్ల పేర్లను నామకరణం చేస్తున్నారు. విప్లవ ప్రజా కమిటీలు క్రియాశీలంగా పనిచేస్తున్న గెరిల్లాజోన్లలో, గెరిల్లా స్థావర ప్రాంతాలలో ప్రజా మిలీషియా పాత్ర ఈ దశాబ్దకాలంలో గణనీయంగా పెరిగింది. ఇలాంటి ప్రాంతాలలో ప్రజాయుద్ధంలో ప్రజల క్రియాశీల పాత్ర గణనీయంగా పెరిగింది. టి.సి.ఓ.సి.ల సందర్భంగానే గాకుండా అనేక పెద్ద దాడుల్లో ప్రజా మిలీషియా వందల సంఖ్యలో (ప్లాటూన్లు, కంపెనీల ఫార్మేషన్స్‌లో) మెయిన్ ఫోర్స్, సెకండరీ ఫోర్స్‌తో కలిసి పాల్గొంది. ఇలాంటి ప్రతి ప్రాంతంలోనూ క్యాంపెయిన్ల సందర్భంగా స్వయంగా వందల సంఖ్యలో కదిలి వివిధ ప్రజాయుద్ధ కార్యకలాపాల్లో క్రియాశీలంగా పాలుపంచుకుంటున్నది. విప్లవ ప్రజాకమిటీలకు, ప్రజా నిర్మాణాలకు రక్షణ కల్పించడంలో, శత్రు సమాచారాన్ని పసికట్టి ప్రజా నిర్మాణాలకు, పార్టీకి, గెరిల్లా బలగాలకు అందించడంలో, శత్రు ఏజెంట్లను పసిగట్టి అరెస్టు చేయడంలో, శత్రుదాడులను ప్రతిఘటించడంలో, శత్రు బలగాలపై ఆకస్మికంగా మెరుపు దాడులు చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో, శత్రు సప్లయిలను ధ్వంసం చేయడం లేదా జప్తు చేసుకోవడంలో, శత్రుబలగాలను చికాకుపర్చడంలో, ఉత్పత్తి-సంక్షేమ-ప్రచార తదితర కార్యకలాపాల్లో ప్రజా మిలీషియా చాలా క్రియాశీలంగా పాల్గొంది. సల్వాజుడుం, సేంద్ర, శాంతిసేన, నాసూస్, హర్మద్ బాహిని వంటి హంతక, కిరాయి గూండా మూకలను ఎదిరించడంలో, వాటి నాయకుల్ని, ఎస్.పి.ఓ.లను శిక్షించడంలో ప్రజా మిలీషియా గొప్ప చొరవను ప్రదర్శించింది. దండకారణ్యంలో కోయ భూంకాల్ మిలీషియా, బిజెలో జన్ మిలీషియా దళాలు, లాల్‌గఢ్, నారాయణపట్న ప్రజావెల్లువలో ప్రజా మిలీషియా చారిత్రాత్మక పాత్ర నిర్వహించాయి. మొత్తంగా చూసినప్పుడు ప్రజాయుద్ధంలో ప్రజా మిలీషియా పాత్ర పెరిగింది. ప్రజా మిలీషియా, ప్రజల పాత్ర ప్రజాయుద్ధ విజయాలన్నింటిలోనూ మిళితమై ఉంది.

పి.ఎల్.జి.ఎ. దశాబ్దిలో మన పార్టీ మరికొన్ని వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన, విజయాలు సాధించింది. పి.ఎల్.జి.ఎ. కొనసాగించిన గెరిల్లా యుద్ధం ఈ విజయాల సాధనకు ఒక నిర్ణయాత్మక అంశంగా తోడ్పడింది. అలాగే ఈ విజయాలు పి.ఎల్.జి.ఎ. అభివృద్ధికి తోడ్పడే నిర్ణయాత్మక అంశాలుగా ఉన్నాయి. అవి :

పార్టీ చారిత్రాత్మక ఐక్యతా సాధన. ఈ ఐక్యత పార్టీ నిర్మాణంలో గుణాత్మకంగా ఒక గెంతు. ఇది 36 సంవత్సరాల సుదీర్ఘ నిరంతరాయ ప్రయత్నాల ఫలితం. ఇది వేలాది అమరుల కలల సాఫల్యత. ఇది విప్లవ క్యాంపులోని లక్షలాది మంది ఆకాంక్షల ప్రతిబింబం. ఈ ఐక్యతకు ముందూ, తర్వాతా నిజమైన కొన్ని విప్లవశక్తులను ఐక్యం చేసుకున్నాం. పార్టీ ఐక్యతా కృషిలో భాగంగా గణనీయంగా స్వీయాత్మక శక్తులను పెంచుకున్నాం. పార్టీ ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ పార్టీ-ఉద్యమ అనుభవాలను క్రోడీకరించిన ఫలితంగా పార్టీ పంథాను, ఎత్తుగడలను అభివృద్ధి చేసుకున్నాం.

పి.ఎల్.జి.ఎ. అభివృద్ధికీ, మొత్తం విప్లవ శక్తుల అభివృద్ధికీ నిర్ణయాత్మక అంశాల్లో ఒకటి- ప్రజాయుద్ధాన్ని విశాల ప్రాంతాలకు విస్తరింపజేయడం. దశాబ్ద కాలంలో దండకారణ్యం, ఝార్ఖండ్, బీహార్, ఒడిషాల్లో మనం గణనీయమైన విశాల ప్రాంతాలకు విస్తరించాం. మరికొన్ని రాష్ట్రాల్లో పరిమితంగా విస్తరించాం.

దండకారణ్యం, బి.జె., ఒడిషా, ఏ.ఓ.బి., బెంగాల్‌లలో తరతమ తేడాలతో వివిధ స్థాయిల్లో (గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు ) ప్రజా విప్లవ కమిటీలు ఏర్పడి నూతన ప్రజాస్వామిక అధికారాన్ని నెరపుతున్నాయి. చాలా ప్రాంతాల్లో ఇవి నేటికీ ప్రాథమిక స్థాయిలోనే ఉన్నప్పటికీ. ప్రజాయుద్ధంలో సాధించే విజయాలపై ఆధారపడి కొన్ని బలమైన ప్రాంతాల్లో ఇవి సంఘటితపడుతూ విస్తరిస్తున్నాయి. ఫలితంగా ఈ ప్రాంతాల్లో గెరిల్లా బేస్‌లు ఏర్పడి ప్రజాయుద్ధ వ్యూహాత్మక కర్తవ్యాలు నిర్వర్తించుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. ఇవి సామాజిక, ఆర్థిక, రాజకీయ జీవితంలో పీడిత ప్రజల పాత్రనీ, వారి సంఘటితశక్తినీ, ప్రజాయుద్ధంలో వారి పాత్రనీ పెంపొందించడానికి వ్యూహాత్మకంగా వినియోగపడుతున్నాయి. ఇది ఈ దశాబ్దకాలంలో మనం సాధించిన ప్రజాయుద్ధ విజయాల్లో ఒకటి. వీటిని అలలు అలలుగా విస్తరింపజేయడం

అనేది మన కేంద్ర కర్తవ్య సాధనకు ఒక కీలకాంశంగా ఉంటుంది.

ప్రజల్ని తమ భూముల నుండి వెళ్లగొట్టడానికీ వ్యతిరేకంగా, భూస్వామ్యానికీ, భారత పాలకవర్గాల సామ్రాజ్యవాద అనుకూల, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల అనుకూల విధానాలకు వ్యతిరేకంగా చారిత్రాత్మక నందిగ్రాం, లాల్‌గఢ్, నారాయణపట్న, కళింగనగర్ తదితర ప్రజా ఉద్యమాల వెల్లువ ఈ దశాబ్దిలోనే పెల్లుబికింది. ఈ సమరశీల ప్రజా ఉద్యమాల వెల్లువ దేశంలో విప్లవ, ప్రజాస్వామిక శక్తులను బలంగా ప్రభావితం చేయడానికీ, వాటి సమీకరణకు గణనీయంగా తోడ్పడింది. ఈ వెల్లువ దేశంలో ప్రజాయుద్ధ ప్రాధాన్యతను మున్నెన్నటికంటే ఎక్కువగా ముందుకు తెచ్చింది.

భారత విప్లవ సంఘీభావానికి వివిధ దేశాల్లోని మావోయిస్టు శక్తులను కూడగట్టడానికి ప్రయత్నించాం. ఆంధ్రప్రదేశ్, బీహార్-ఝార్ఖండ్, దండకారణ్యా ఉద్యమాలపై విరుచుకుపడిన ప్రభుత్వ పాశవిక అణచివేత క్యాంపెయిన్‌లకు వ్యతిరేకంగా, ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు - ప్రజలపై ప్రభుత్వ యుద్ధానికి వ్యతిరేకంగా, లాల్‌గఢ్‌కు సంఘీభావంగా, మొత్తంగా భారత విప్లవోద్యమానికి సంఘీభావంగా ఈ శక్తులను కదిలించడానికి కృషి చేశాం. కార్మికవర్గ అంతర్జాతీయతలో భాగంగా మనం నేపాల్ విప్లవానికి సాధ్యమైనంత సంఘీభావాన్ని తెలిపాం. అంతర్జాతీయ రంగంలో ముందుకు వచ్చిన తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా ఆంతరంగికంగానూ, బాహిరంగానూ పోరాడాం.

1978-80ల్లో పెల్లుబికిన రెండవ విప్లవోద్యమ వెల్లువ, దీనిని వెన్నంటి దేశంలో రెండు దశాబ్దాల కాలం విప్లవోద్యమ అభివృద్ధి క్రమంలో ప్రతి ప్రాంతంలోనూ, రంగంలోనూ, పోరాట-ఉద్యమ సందర్భంగా విప్లవ ప్రతీఘాతుక పాలకవర్గాలు (అధికారంలో ఉన్న పార్టీలు ఏవైనా) నిర్బంధాన్ని అమలుచేశాయి.

పి.ఎల్.జి.ఏ. ఏర్పడినప్పటి నుండి, ప్రత్యేకంగా పార్టీ ఐక్యత తర్వాత దేశంలో ప్రజాయుద్ధ తీవ్రతా, విస్తృతీ, అది సాధించిన విజయాలు, విశాల ప్రజలపై అది కలిగించిన ప్రభావంలో ఒక గుణాత్మక మార్పు వచ్చింది. ఉద్యమ విజయాలకు వెరచిన శత్రువులు విప్లవోద్యమంపై నూతన వ్యూహాత్మక పథకాలతో మునుపెన్నడూ లేనంతటి తీవ్రస్థాయిలో దేశవ్యాపితంగా ఈ దాడిని అమలు జరిపారు. ఇందుకు లక్షలాది పోలీసు, పారా మిలటరీ బలగాలను ఉద్యమ ప్రాంతాలన్నిటా మోహరించారు. సైన్యాన్ని కూడా మోహరించడానికి వేగంగా సన్నాహాలు చేస్తున్నారు. ఇదే క్రమంలో మన నష్టాలు పెరుగుతూ వచ్చాయి. శత్రు నిర్బంధంతో పాటు మన స్వీయ పొరపాట్ల (ప్రజాయుద్ధంలో, శత్రు ఎత్తుగడలలో, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో వస్తున్న మార్పులకు తగినట్లు సకాలంలో మన ఎత్తుగడలను మెరుగుపర్చుకోకపోవడం, వాటిలో మార్పులు చేసుకోకపోవడం లేదా సకాలంలో నూతన ఎత్తుగడలు రూపొందించుకోకపోవడం, ఎత్తుగడలలో లోటుపాట్లు, ప్రజాయుద్ధ అవసరాలకు తగినట్లు పార్టీనీ, పి.ఎల్.జి.ఏ.ను, ప్రజానిర్మాణాలను, ప్రజలను సన్నద్ధం చేసుకోలేకపోవడం) వల్ల 2005-2006 మధ్య ఏ.పి., ఉత్తర ఛత్తీస్‌గఢ్ ఉద్యమాలు సెట్‌బ్యాక్‌కు గురైనాయి. శత్రువు 2005లో ఆరంభించి మన కేంద్ర కమిటీకీ, వివిధ రాష్ట్ర కమిటీలకు చాలా తీవ్రంగా నష్టం కలిగించాడు. కొన్ని గ్రామీణ ఉద్యమ ప్రాంతాలు బలహీనపడటం జరిగింది. శత్రువు మన పట్టణోద్యమాలను గణనీయంగా దెబ్బతీశాడు. శత్రువు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వీయాత్మక శక్తుల్ని చాలా నష్టపరిచాడు. ఈ నష్టాలు మన విజయాలను ప్రభావరహితం చేస్తున్నాయి. మనం నాయకత్వ కామ్రేడ్స్‌తో పాటు స్వీయాత్మక శక్తుల్ని పెద్దసంఖ్యలో నష్టపోవడం, పట్టణోద్యమాలు దెబ్బతినడం అనేవి ఉద్యమాభివృద్ధిని వ్యూహాత్మకంగానే నెగెటివ్‌గా ప్రభావితం చేస్తున్నాయి.

**కామ్రేడ్స్,**

విజయాలను మరింత సంఘటితపరుచుకుంటూ, ఉన్నత స్థాయికి అభివృద్ధి చేసుకుంటూ పొందిన నష్టాలకు, చేసిన పొరపాట్లకు కారణాలను ఎటువంటి భేషజాలకు పోకుండా నిష్కర్షగా విశ్లేషించుకొని, వాటిని రెక్టిపై చేసుకోవడానికి బోల్షివిక్ స్ఫూర్తితో కృషి చేయాల్సిన కర్తవ్యం మన ముందు ఉన్నదనేది ఈ ఉత్సవాల సందర్భంగా మనం గుర్తించి అందుకు ప్రతిన బూనాలి. స్వీయాత్మక శక్తుల రక్షణకు, విముక్తి ప్రాంతాల స్థాపనకు పి.ఎల్.జి.ఏ.ను ప్రజా విముక్తి సైన్యంగా అభివృద్ధి చేయడానికి ఈ కింది కర్తవ్యాలను అమలుచేద్దాం.

1. పి.ఎల్.జి.ఏ. సర్వదా ఎం.ఎల్.ఎం. వెలుగులో పనిచేయాలి. అది నిరంతరం పార్టీ రాజకీయ-సైనిక పంథాను దృఢంగా అనుసరించాలి. సైన్యంలో అంతర్గతంగానూ, సైన్యానికి ప్రజలకు మధ్య సంబంధాలనూ ప్రజాస్వామ్యం పునాదిపై సుదృఢంగా కొనసాగేలా చూసుకోవాలి. తన కార్యాచరణ అంతటిలోనూ ప్రజాపంథాను అమలుచేయాలి.

2. పి.ఎల్.జి.ఏ.లో రాజకీయ-సైనిక నాయకత్వాన్ని పటిష్టపరచాలి. సైన్యం వర్గ ప్రాతిపదికను కాపాడుకోవాలి. సైన్యంలో పార్టీ సభ్యుల నిష్పత్తిని పెంచుకోవాలి. తుపాకిపై రాజకీయాల ఆధిపత్యాన్ని స్థిరంగా అమలుచేయాలి. నాయకత్వం ప్రజాయుద్ధాన్ని సంపూర్ణయుద్ధంగా సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణ, ఆర్థిక, సాంస్కృతిక, మానసిక తదితర రంగాలన్నింటా కొనసాగించే యుద్ధంగా అభివృద్ధి చేయాలి. నాయకత్వం ఆటుపోట్లలో దృఢంగా నిలిచి ఆచరణలో ముందుకు వచ్చే రాజకీయ, సైనిక, నిర్మాణ సమస్యలను సకాలంలో సమర్థవంతంగా సృజనాత్మకంగా పరిష్కరించాలి. 1970ల తొలి సంవత్సరాల, గత ఆరు సంవత్సరాల కాలంలో పొందిన తీవ్రమైన నష్టాల విషయంలో మన స్వీయానుభవాలను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు నాయకత్వం-స్వీయాత్మక శక్తులు అనే అంశాన్ని ఒక వ్యూహాత్మక అంశంగా పరిగణించి పార్టీ, సైనిక నాయకత్వ రక్షణకు తగిన ప్రాధాన్యతనిచ్చి సరైన ఎత్తుగడలతో ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంటుంది.

3. పి.ఎల్.జి.ఏ. పీడిత ప్రజానీకంతో దృఢంగా సమైక్యం కావాలి. అది రైతాంగాన్ని సాయుధ వ్యవసాయ విప్లవానికి పెద్దెత్తున కదిలించాలి. ప్రజాపునాదిని బలోపేతం, విస్తృతం చేసుకోవాలి. రైతాంగాన్ని ప్రజా మిలీషియాలోకి సమీకరించడానికీ, సాయుధం చేయడానికీ, పి.ఎల్.జి.ఏ.లో పెద్దెత్తున భర్తీ చేసుకోవడానికీ, ప్రజా అధికారం నెలకొల్పుకోవడానికీ, ప్రజాయుద్ధంలో విస్తృతంగా, క్రియాశీలంగా పాల్గోవడానికి వారిని సమర్థవంతంగా కదిలించాలి. ప్రజాయుద్ధంలో ప్రజల క్రియాశీల భాగస్వామ్యం లేకుండా చేయడానికి శత్రువు నిరంతరం కల్పించే ఆటంకాలన్నింటినీ ఎప్పటికప్పుడు విఫలం చేయడానికి మన నాయకత్వం తీవ్రంగా కృషి చేయాలి.

4. పి.ఎల్.జి.ఏ. ఒక సైద్ధాంతిక-రాజకీయ సైన్యంగా లక్ష్యసాధన కోసం ప్రజలను సైద్ధాంతికంగా రాజకీయంగా మేల్కొల్పడానికీ, శత్రువుతో దృఢంగా పోరాడడానికి దానికి నిరంతరం సైద్ధాంతిక-రాజకీయ-సైనిక, సాంకేతికపరమైన శిక్షణ నందించాలి. ఈ శిక్షణ ఏకీకృత ప్రణాళికతో కొనసాగించాలి.

5. పి.ఎల్.జి.ఏ. దృఢమైన సమైక్యమైన నిర్మాణంగా శత్రువుతో ధైర్యసాహసాలతో, త్యాగనిరతితో పోరాడడానికి ఖచ్చితమైన

క్రమశిక్షణ కలిగి ఉండాలి. సమున్నత ఆశయానికి అంకితమైన రాజకీయ సేనగా క్రమశిక్షణ విషయంలో పి.ఎల్.జి.ఏ.కు స్వచ్ఛందతే పునాది అంశంగా ఉంటుంది.

6. పి.ఎల్.జి.ఏ.ను మొబైల్ యుద్ధం చేయగలిగిన రెగ్యులర్ సైన్యంగా అభివృద్ధి చేసుకోవడానికి పోరాటయోధుల సంఖ్యను పెద్దెత్తున పెంచుకోవడంతో పాటు వారి యుద్ధనైపుణ్యం పెంపొందించాలి. ఇందుకు పి.ఎల్.జి.ఏ.లోకి భర్తీ క్యాంపెయిన్స్‌ని విజయవంతంగా కొనసాగించాలి. ప్రజా మిలీషియాను ఇందుకు పెద్దవనరుగా సద్వినియోగం చేసుకోవాలి. పోరాటయోధుల భర్తీకి ప్రధాన వనరుగా ఉండే ప్రజా మిలీషియాను నిరంతరం శక్తివంతమైన బేస్‌ఫోర్స్‌గా పెంపొందించటానికి కృషి చేయాలి. యుద్ధ అవసరాలకు అనుగుణంగా పోరాటయోధుల యుద్ధశైలిని, యుద్ధ నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు అభివృద్ధి చెందిన మిలటరీ స్కిల్స్‌ను, సాంకేతిక జ్ఞానాన్ని నేర్పించాలి. శత్రు కమాండో బలగాలను తగిన విధంగా ఎదుర్కోవడానికి పి.ఎల్.జి.ఏ. బలగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. పి.ఎల్.జి.ఏ. యుద్ధ అవసరాలకు అనుగుణంగా ఆయుధాలు-మందుగుండు, యుద్ధ సామగ్రిని సమకూర్చుకోవాలి. పి.ఎల్.జి.ఏ. సమర్థవంతంగా యుద్ధాన్ని నిర్వహించడానికి శిక్షణ, సప్లయి, వైద్య, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్ తదితర డిపార్టుమెంట్లను బలోపేతం-విస్తృతం చేసుకోవాలి. యుద్ధస్థాయికీ, పోరాట కర్తవ్యాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కమాండ్‌లోనూ, ఫార్మేషన్స్‌లోనూ తగిన మార్పును తీసుకురావాలి.

7. శత్రువు విప్లవోద్యమాన్ని అణచివేయడానికి ఎల్.ఐ.సి. వ్యూహంలో భాగంగా కొనసాగిస్తున్న బహుముఖ దాడిని, ఇందుకు రూపొందిస్తున్న పథకాలను, నిర్వహిస్తున్న దాడి కేంపెయిన్లను, ఎత్తుగడలను ఎదుర్కోవడానికి మన పార్టీ, సైనిక నాయకత్వం సముచిత పథకాలను, ఎత్తుగడల ఎదురుదాడి కేంపెయిన్లను, ఎత్తుగడలను రూపొందించాలి. ఇందుకుగాను మన నాయకత్వం ఎప్పటికప్పుడు యుద్ధక్రమంలో మారే శత్రు పరిస్థితిని, మన పరిస్థితిని అంచనా కట్టాలి. శత్రు బలగాల పథకాలను, కేంపెయిన్లను, ఎత్తుగడలను, ఆ బలగాల కదలికలను నిర్దిష్టంగా అధ్యయనం చేయడానికి నిరంతరం శ్రద్ధ పెట్టాలి. మన బలగాల, ప్రజల పరిస్థితిపై నిర్దిష్ట, సరైన అంచనాను ఏర్పరచుకోవాలి. వీటిని దృష్టిలో పెట్టుకొనీ, మావో రూపొందించిన గెరిల్లా యుద్ధ వ్యూహం-ఎత్తుగడల సూత్రాలను అన్వయించుకొని మన రాజకీయ, సైనిక పథకాలు, కేంపెయిన్లను, ఎత్తుగడలను నిర్దిష్టంగా రూపొందించుకోవాలి. రూపొందించుకున్న వాటిని అమలుచేయడానికి మన బలగాలను, ప్రజలను సమైక్యంగా కదిలించాలి. శత్రువుకు వ్యతిరేకంగా దృఢంగా పోరాడి ఆచరణలో సత్ఫలితాలు సాధించాలి. యుద్ధంలో చొరవను ప్రదర్శించి విజయాలు సాధించాలి.

8. మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ రూపొందించిన 'దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్ గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి గాను గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా, పి.ఎల్.జి.ఏ.ను పి.ఎల్.ఏ.గా అభివృద్ధి చేయాలి' అనే ప్రధాన, కేంద్ర, తక్షణ కర్తవ్యాన్నీ, ఇతర కర్తవ్యాలను సమన్వయిస్తూ వాటిని పరిపూర్తి చేయడానికి దృఢసంకల్పంతో కృషి చేయాలి.

దేశంలో ప్రజాయుద్ధాన్ని నాశనం చేయాలనే దుష్టతలంపుతో శత్రువు ఎప్పటికప్పుడు రూపొందించి కొనసాగిస్తున్న 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' (ఓ.జి.హెచ్.) లాంటి ప్రతీఘాతుక అణచివేత పథకాలను విఫలం చేయడానికి యావత్తు పార్టీ, పి.ఎల్.జి.ఏ., ప్రజా నిర్మాణాలు, ప్రజలు సమైక్యంగా ఏకతాటిపై నిలిచి దృఢసంకల్పంతో అత్యంత ధైర్యసాహసాలతో శత్రువుకు వ్యతిరేకంగా పోరాడాలి. ప్రజాయుద్ధంలో సాధించిన విజయాల రక్షణకూ, నూతన విజయాల సాధనకూ ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం, విస్తృతం చేయడంపైననే మన సర్వశక్తులను వినియోగించాలి.

దండకారణ్యం, బి.జె., ఒడిషా, ఏ.ఓ.బి., బెంగాల్‌లలో వివిధ స్థాయిల్లో ఏర్పడిన ప్రజా విప్లవ కమిటీలను వ్యూహాత్మక దృష్టితో సంఘటితం, విస్తృతం చేయాలి. ఈ ప్రాంతాలలో యూనిఫైడ్ కమాండ్స్‌ని బలోపేతం చేయాలి. బేస్‌లను అలలు అలలుగా విస్తరింపజేయాలి. బేస్‌ల చుట్టూ గెరిల్లాజోన్లను విస్తరింపజేయాలి.

సెట్‌బ్యాక్‌లో ఉన్న లేదా బలహీనపడిన గ్రామీణ, పట్టణ ఉద్యమాలను తిరిగి పుంజుకునేలా చేయడానికి నిర్దిష్ట పరిస్థితిపై ఆధారపడి వ్యూహాత్మక దృష్టితో పథకం ప్రకారం కృషి చేయాలి. దేశంలో విముక్తి ప్రాంతాల స్థాపనకూ, ప్రజాయుద్ధ అభివృద్ధికీ ఇది నేటి తక్షణ కర్తవ్యాల్లో ఒకటిగా ఉంటుంది.

కామ్రేడ్స్,

ఈ కర్తవ్యాల సాధనకు పార్టీ తీవ్రంగా కృషి చేయాల్సి ఉంటుంది. మనం మన సైద్ధాంతిక, రాజకీయ, సైనిక పంథాకు దృఢంగా అంటిపెట్టుకొని ఉండాలి. మనం విశాల ప్రజలతో దృఢంగా సమైక్యం కావాలి. ఆత్మరక్షణకూ, విజయాల సాధనకూ గెరిల్లా యుద్ధంలో దాడిని ప్రధానాంశం చేసుకోవాలి. విప్లవంలో యుద్ధానికుండే డైనమిజాన్ని లేదా గతిశీలతను లోతుగా గ్రహించి గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేయాలి. భౌతిక పరిస్థితులలో, ఉద్యమంలో కలిగే మార్పులకు అనుగుణంగా ఎత్తుగడలను మెరుగుపర్చుకోవాలి, రక్తం ధారపోసి సంపాదించిన విలువైన మంచి చెడు అనుభవాల నుండి నేర్చుకొని తప్పులను నివారించాలి. మనం మార్క్సిజం-లెనినిజం-మావోయిజానికి అంటిపెట్టుకొని ఉన్నంతవరకూ, పార్టీ ప్రజలతో దృఢంగా సమైక్యమై ఉన్నంతవరకూ, ప్రజలను ప్రజాయుద్ధంలో క్రియాశీలంగా కదిలిస్తున్నంత వరకూ, విప్లవ హింస ద్వారా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి సంపూర్ణంగా నిమగ్నమై ఉన్నంతవరకూ, ప్రజాయుద్ధంలో ప్రజాసైన్యం లేకుండా ప్రజలకుండేదేమీ లేదనే సూత్రానికి వాస్తవిక రూపం ఇవ్వడంపై కేంద్రీకరించినంత వరకూ, మూడు అద్భుత ఆయుధాలను పెంపొందించుకునేందుకు పథకం ప్రకారం కృషి చేస్తున్నంతవరకూ, వర్గపంథాకు, ప్రజాపంథాకు దృఢంగా కట్టుబడి ఉన్నంతవరకూ ప్రజాయుద్ధానికి ఓటమి లేదు. ఓటమి-విజయం, ఓటమి-విజయం, ....... ఇలా అంతిమ విజయం వరకు జిగ్‌జాగ్ మార్గం గుండా సాగే ప్రజాయుద్ధంలో ఓటములు తాత్కాలికమైనవే. అజేయమైన ప్రజాయుద్ధ మార్గంలో సాగే ప్రజాసైన్యాన్ని, ప్రజలను సామ్రాజ్యవాదులు, వారి తొత్తు భారత పాలకులు శాశ్వతంగా అడ్డుకోజాలరు. అంతిమ విజయం అజేయమైన ప్రజాయుద్ధానిదే, ప్రజాసైన్యానిదే, పీడిత ప్రజలదే. అంతిమ పతనం సామ్రాజ్యవాదులదే, వారి తొత్తు భారత పాలకులదే.

*పి.ఎల్.జి.ఏ. దశాబ్ది ఉత్సవాలకు విప్లవ జేజేలు !*

*ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం వర్ధిల్లాలి!*

*ప్రజాయుద్ధం వర్ధిల్లాలి!*

*సి.పి.ఐ. (మావోయిస్టు) జిందాబాద్ !*

***

# కామ్రేడ్స్ సి.ఎం., కె.సి.ల భావాల, పథకాల భౌతిక రూపం ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం!

# పిఎల్‌జిఏను బలోపేతం చేస్తూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దాం!

– కిషన్

పిబిఎం, ఈఆర్‌బి కార్యదర్శి

సహస్రాబ్ది సంవత్సరం ముగింపు వైపు సాగుతుండగా 2000 డిసెంబర్ 2న పిఎల్‌జిఏ ఏర్పడింది. 20వ శతాబ్దం అంతం, 21వ శతాబ్దం శుభారంభం నేపథ్యంలో భారత విప్లవ ప్రజల ముందు కొత్త శతాబ్దపు కొత్త బహుమతి రూపంలో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడడం ఒక చారిత్రాత్మక ఘటన అయ్యింది. భారత పాలకవర్గాలు మన పార్టీకి చెందిన గొప్ప నాయకులు కామ్రేడ్స్ శ్యామ్, మహేష్, మురళిలను 1999 డిసెంబర్ 2న హత్య గావించి భారతదేశంలో ఆవిర్భవిస్తున్న ప్రజాసైన్యానికి ముగింపు పలకాలని భావించారు. కాని, 2000 డిసెంబర్ 2 వారి ఆశల్ని అడియాసలు చేసింది.

భారత కమ్యూనిస్టు చరిత్రలో రివిజనిజం లోతుగా వూడలు దిగి వుంది. ఇక్కడి కమ్యూనిస్టు పార్టీల ఆందోళనల్లో గాంధేయవాదం ముఖ్య ధోరణిగా వుంది. ఇక్కడ పిఎల్‌జిఏ ఆవిర్భావం–నిర్మాణం కమ్యూనిస్టు చరిత్రలో ఒక పెద్ద గుణాత్మక ముందడుగు. అంతేకాక, ప్రజా విముక్తి గెరిల్లా సైన్య నిర్మాణం అనేది కామ్రేడ్స్ సి.ఎం. కె.సి.ల భావాల, పథకాల భౌతిక రూపం కూడా. ఈ ప్రజాసైన్యం భారత కమ్యూనిస్టులలో అసలైనవారికీ, నకిలీలకు మధ్య ఒక విభజన రేఖ అయ్యింది. నేటి పరిస్థితుల్లో పిఎల్‌జిఏ అభివృద్ధి చెందడం భారత కమ్యూనిస్టు ఆందోళనలో ఒక మైలురాయి.

నేటితో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఆవిర్భవించి 10 వసంతాలు పూర్తవుతాయి. నూతన శతాబ్దపు మొదటి దశాబ్దం బాగా అల్లకల్లోలంగా గడిచింది. ప్రపంచవ్యాప్తంగా లోతుగా పెంపొందుతున్న సామ్రాజ్యవాద సంక్షోభం నుంచి బయటపడడం కోసం మూడవ ప్రపంచ దేశాలపై సామ్రాజ్యవాద దేశాల దోపిడి, దాడి మరింత తీవ్రమయ్యాయి. ఇరాక్ చమురు నిల్వల్ని హస్తగతం చేసుకోవడానికి, ఆఫ్ఘనిస్తాన్‌కు వున్న వ్యాపార, వ్యూహాత్మక ప్రాధాన్యత రీత్యా వాటిని దురాక్రమించేందుకు దాడి–యుద్ధమూ; సామ్రాజ్యవాదంపై ప్రజల ఎదురుదాడి ప్రజాయుద్ధంగా మారడం ఈ దశాబ్దపు ముఖ్యమైన ప్రవృత్తి అయ్యింది. ప్రపంచ అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక సంక్షోభం ఉచ్చులో చిక్కుకొని కొట్టుమిట్టాడుతూ మరింత లోతుకు పెరుగుతూ పోయింది. అమెరికాతో పాటు మొత్తం యూరప్ కూడా ఆర్థిక మాంద్యంలో కూరుకొనిపోతూ ప్రజల ఆగ్రహంతో చుట్టివేయబడ్డాయి. సామ్రాజ్యవాద–పెట్టుబడిదారీ ప్రపంచ ఆర్థిక మాంద్యం పూర్తిగా ప్రజల క్రోధానికి గురవుతోంది.

మన భారతదేశంలో గత శతాబ్దిలో సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్.పి.జి.) విధానాలు ద్వారా ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలు ఈ దశాబ్దంలో అభాసుపాలయ్యాయి. అవి ప్రజల్ని పక్కదారి పట్టించలేకపోయాయి. ప్రజల పరిస్థితి మరింత దిగజారి దుర్భరమయ్యింది. దేశంలో 80 కోట్ల మంది ప్రజలు రోజుకు 20 రూ.లతో పూట గడుపుకోవాల్సిన స్థితికి నెట్టబడ్డారు. నిరుద్యోగం పెరిగిపోతోంది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వ్యాధులు సోకి, ఆకలి బాధలకు తాళలేక సంవత్సరానికి లక్షలాది మంది మృత్యువాత పడుతున్నారు. నిర్వాసిత సమస్య, బాధలు దినదినం పెరుగుతున్నాయి. దేశంలోని సర్వసంపదల్ని, మానవ వనరుల్ని దోచుకునేందుకు సామ్రాజ్యవాదులకు తలుపులు బార్లా తెరిచారు. జల్–జంగల్–జమీన్ నుంచి దేశ ప్రజలను నిర్వాసితుల్ని చేస్తున్నారు. సెజ్ (ప్రత్యేక ఆర్థిక మండలి)ల విధానం ప్రజల జీవితాలకు కంటకప్రాయమైంది. నూతన శతాబ్దపు తొలి దశాబ్దంలో లక్షలాది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. పీడిత ప్రజల బతుకులు దుర్భరం అవుతుండగా దేశంలో నలుమూలలా ప్రజా ఆందోళనలు చెలరేగడం సాధారణ అంశంగా మారింది. ప్రజలు మార్పును కోరుకుంటున్నారు.

2004 సెప్టెంబర్ 21న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆవిర్భవించడం ఈ దశకంలో ఒక గొప్ప ఘటనగా రుజువైంది. సామ్రాజ్యవాదం, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం, గుత్తపెట్టుబడిదారీ ప్రభువులు జల్–జంగల్–జమీన్‌ను దోచుకోవాలనే పన్నాగాలకు బ్రేకులు పడడం ఆరంభమైంది. సిపిఐ (మావోయిస్టు) నేతృత్వంలో దేశవ్యాప్తంగా విప్లవ ప్రజలు, ప్రత్యేకించి ఆదివాసీ ప్రజలు తమ జల్–జంగల్–జమీన్ రక్షణకై, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలోకి దూకారు. పిఎల్‌జిఏ ఆవిర్భవించడంతో ఈ జీవన్మరణ పోరాట గతి, వాడి, పరిధి మరింత పెరిగాయి. ప్రపంచానికీ, దేశానికీ శత్రువైన సామ్రాజ్యవాదం, ప్రత్యేకించి, అమెరికా సామ్రాజ్యవాదం, దాని పెంపుడుకుక్క అయిన సోనియా–మన్‌మోహన్– చిదంబరం ముఠాకు పిఎల్‌జిఏ పెనుముప్పుగా మారింది.

సామ్రాజ్యవాదుల సేవకై, వారి ప్రయోజనాలకై భారత పాలకవర్గాలు ప్రజల బతుకులపై యుద్ధాన్ని రుద్దాయి. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన యుపిఏ ప్రభుత్వం మన పార్టీని, పిఎల్‌జిఏను, విప్లవ ప్రజలను నిర్మూలించేందుకు 2009 ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో దేశవ్యాప్త భారీ సైనిక దాడి ప్రారంభమైంది. నిజానికి, ఇది దేశంలోని పీడిత ప్రజలకు వ్యతిరేకంగా సాగే పూర్తిస్థాయి, బహుముఖ యుద్ధం.

అందువల్ల, ఈ ప్రజా వ్యతిరేక యుద్ధానికి వ్యతిరేకంగా చిదంబరం అర్ధసైనిక బలగాలకు, ప్రత్యేక బలగాలకు, కమాండో బలగాలకు పిఎల్‌జిఏ ధీటుగా జవాబు చెప్పింది. ముకరం, కొంగెర, మమాయిల్, సరండా, సిల్దా, సాంక్రాయిల్, లఖీసరాయ్-కజరా మొదలైన వాటిలో శత్రువుకు భారీ నష్టం కలిగించింది. పిఎల్‌జిఏ గత రెండు సంవత్సరాలలో 713 పోలీసు, అర్ధసైనిక బలగాలను, కమాండో బలగాలను నిర్మూలించింది. 500 మందిని గాయపర్చింది. 504 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి. మన పిఎల్‌జిఏ సాధించిన చెప్పుకోదగిన విజయం ఇది.

పిఎల్‌జిఏ ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ కాలంలో మనం అనేక విజయాలు సాధించాం. మన పిఎల్‌జిఏ ఈ పది సంవత్సరాల్లో ఒక ప్రజాసైన్యంగా స్థానాన్ని సంపాదించుకుంది. ఈ సైన్యం ప్రజలదిగా, ప్రజల కోసం, ప్రజల ద్వారా పోషించబడేదిగా, ప్రజల ద్వారానే సంరక్షించబడి, వారిపై ఆధారపడి అభివృద్ధి చెందే సైన్యమైంది. దేశంలోని కష్టజీవుల ముందు ప్రజాయుద్ధానికి, ప్రజల అభివృద్ధికి నిబద్ధమైన, కట్టుబడిన సైన్యంగా నిలబడింది. ఈ దిశలో అది ముందడుగు వేస్తోంది. ఇందులో అది ఒక ఆదర్శనీయమైన పాత్ర నిర్వహించింది. దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్, పశ్చిమ బంగ, ఆంధ్ర-ఒడిషా సరిహద్దు ప్రాంతంలో ఇది స్పష్టంగా కనపడుతుంది. ఈ ప్రజల సైన్యం యుద్ధంలోనూ, ఉత్పత్తిలోనూ అగ్రగామి పాత్ర నిర్వహిస్తోంది. విప్లవ ప్రజా ప్రభుత్వ (డికెలో జనతన సర్కార్) నిర్మాణం, పరిరక్షణ, అభివృద్ధిలో ముఖ్యమైన భూమికను పోషిస్తోంది. మన ఈ ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఇప్పటి వరకు సాధించిన విజయాలపై ఆధారపడి ముందుకు పురోగమిస్తూ, తన బలహీనతలు-పరిమితుల నుండి బయటపడుతూ, వాటి నుంచి నేర్చుకుంటూ భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేస్తుందని నేను ఆశిస్తున్నాను. కాబట్టి, రండి! మన పిఎల్‌జిఏ పదేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా దానిని మరింత బలోపేతం చేసేందుకు కంకణబద్ధులవుదాం. ★

---

*(45వ పేజీ తరువాయి భాగం....)*

వినాశనానికి సిద్ధం కావడమా అనే రెండే మార్గాలు ఉంటాయి. రష్యాలో ఇటువంటి మార్గంలో విప్లవం పది రోజులలో విజయవంతమైంది.

మనం ఈ విధంగా ఎందుకు చేయం అనే ప్రశ్న తలెత్తవచ్చు. మన పార్టీ డాక్యుమెంట్లను ప్రత్యేకించి 'భారత విప్లవ వ్యూహం-ఎత్తుగడలు' డాక్యుమెంట్‌ను అధ్యయనం చేస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. రష్యా పరిస్థితికీ, భారతదేశ పరిస్థితికీ మధ్య తేడా అర్థమవుతుంది. భారతదేశంలోని వివిధ వర్గాల గురించి, భారత ఆర్థిక వ్యవస్థ స్వభావం గురించి, దీని అసమానాభివృద్ధి లక్షణం గురించి తెలుస్తుంది. అందువల్లనే మనం చైనా మార్గాన్ని చేపట్టాం. అదే దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గం. ఇక్కడ మొట్టమొదటి నుండే ఆయుధాలు పట్టుకొని పోరాడాల్సి ఉంటుంది. ఎర్రసైన్యాన్ని నిర్మాణం చేయాల్సి ఉంటుంది. ఏమీ లేని స్థితి నుంచి ఆరంభించాల్సి ఉంటుంది. సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడిని, దళారీ నిరంకుశ బూర్జువాజీ దోపిడిని అరికట్టి ఈ వ్యవస్థను కూలదోస్తామని, ఈ వ్యవస్థను మార్చి నూతన ప్రజాస్వామిక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ముందు నుంచే ప్రకటిస్తూ వస్తాం. ఇందుకోసం మనకు ప్రజాసైన్యం అవసరమని, ప్రాంతాల వారీగా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంటూ విముక్తి ప్రాంతాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందనీ చెబుతాం. ఎక్కడ ప్రజలను సంఘటితం చేయగలుగుతామో, ఎక్కడ మనకు బలం పెరుగుతుందో అక్కడ రాజ్యాధికారాన్ని గుంజుకుంటాం. విజయం సాధించగలిగితేనే యుద్ధానికి పూనుకుంటాం. గెలవలేమనుకున్నప్పుడు దూరంగా వెళ్లిపోతాం. దీనినే గెరిల్లా యుద్ధం అని అంటాం. గెరిల్లా యుద్ధ పద్ధతిని మనం అవలంబిస్తాం. దీని ద్వారా గెరిల్లాజోన్లను ఏర్పరుస్తాం. నేడు మనం చేస్తున్నది ఇదే అనేది మనందరికీ తెలిసిందే. గెరిల్లాజోన్లను విముక్తి ప్రాంతాలుగా మార్చడానికి గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా అభివృద్ధి చేస్తాం.

నేడు విముక్తి ప్రాంతాలను నిర్మించే లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా అభివృద్ధి చేసేందుకు మన పిఎల్‌జిఏ బలగాలు కృషి చేస్తున్నాయి. మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ ఈ కర్తవ్యాన్ని మన మీద ఉంచింది. ఇందుకోసం మనం పిఎల్‌జిఏను పిఎల్ఏగా అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. మొదట మనం ఏమీ లేని స్థితి నుంచే ప్రారంభించి కొంత బలాన్ని పెంచుకొని నేటి స్థితికి చేరుకున్నాం. ఇది వ్యూహాత్మక ఆత్మరక్షణా దశ. ముందు ముందు శత్రు బలం, మన బలం సమాన స్థాయికి చేరేలా అంటే వ్యూహాత్మక ప్రతిష్టంబన దశకు చేరేలా మనం కృషి చేయాల్సి ఉంటుంది. అంతిమ దశ వ్యూహాత్మక దాడి దశ. ఇందులో మన బలం శత్రు బలం కంటే పెరుగుతుంది. ఈ దశలో శత్రువుతో అంతిమ సమరం సాగిస్తూ పట్టణాల్ని, నగరాల్ని చుట్టుముడుతూ, ఆక్రమిస్తూ మొత్తం దేశాన్ని విముక్తి చేస్తాం. ఇదే దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గం.

పిఎల్‌జిఏ పదేళ్ల వార్షిక్సోవాల సందర్భంగా మన విప్లవ మార్గం పట్ల మరింత స్పష్టతను ఏర్పర్చుకుంటూ ఆ మార్గంలో దృఢంగా పురోగమించాలని కోరుతూ... ★

# పిఎల్‌జిఏను రెగ్యులర్ సేనగా తీర్చిదిద్దుతూ ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఓడిద్దాం!

– సిఎంసి ఇన్‌చార్జి

ప్రియమైన కామ్రేడ్స్!

మన పార్టీ చరిత్ర నుంచి పిఎల్‌జిఏ చరిత్రను విడదీసి చూడలేం. ఈ దేశ కార్మిక, కర్షక పీడిత ప్రజల మౌలిక, తక్షణ డిమాండ్లపై ఆధారపడే పార్టీ తన కర్తవ్యాలను రూపొందించుకుంది. పార్టీ కర్తవ్యాలను పరిపూర్తి చేయడమే పిఎల్‌జిఏ లక్ష్యం. పిఎల్‌జిఏకి ప్రజలు, పార్టీయే పునాది. ఈ రెండు లేకుండా పిఎల్‌జిఏ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ప్రజాపునాదిపై ఆధారపడడం ద్వారానే పార్టీ కార్మిక-కర్షక పునాదిపై నాలుగు వర్గాల పీడిత ప్రజల లక్ష్యాన్ని, అంతిమంగా సోషలిజం-కమ్యూనిజాన్ని సాధించగలుగుతుంది. భారతదేశంలోని దళారీ నిరంకుశ బూర్జువా వర్గం, భూస్వామ్య వర్గం, సామ్రాజ్యవాదుల దోపిడిని రూపుమాపడంలో పార్టీ చేతిలో పిఎల్‌జిఏ ఒక అద్భుత ఆయుధం. నూతన ప్రజాస్వామిక విప్లవంలో తన చారిత్రాత్మక కర్తవ్యాన్ని పరిపూర్తి చేయడం కోసమే పిఎల్‌జిఏ ఆవిర్భవించింది. అది తన ప్రణాళికలో మొదటి అంశంలోనే పేర్కొంది. భారతదేశంలోని అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ సామ్రాజ్యవాదుల దోపిడి ప్రయోజనాలను నెరవేర్చేదే తప్ప మరొకటి కాదనేది స్పష్టం. దున్నేవారికే భూమి, స్వావలంబన, స్వయంనిర్ణయాధికారం ఈ ప్రజలకు దక్కాలంటే పిఎల్‌జిఏ లేకుండా సాధ్యం కాదు. 'ప్రజాసైన్యం లేకుండా ప్రజలకుండేదేమీ లేదు'. ప్రజల మద్దతు, పార్టీ, పిఎల్‌జిఏలపై ఆధారపడి ఐక్యసంఘటన అనే మరో అద్భుత ఆయుధాన్ని తయారు చేసుకోవడం అవసరం. విప్లవ విజయానికి ఈ మూడు అద్భుత ఆయుధాలు తప్పనిసరి.

శత్రువు బలంతో పోల్చుకున్నప్పుడు పిఎల్‌జిఏ బలం చాలా తక్కువ. దీనివల్ల మనం అనేక నష్టాలు పొందాల్సి వస్తోంది. శత్రువుతో ఢీకొనగలిగే విధంగా ఈ రోజు మన పిఎల్‌జిఏ లేదు. మనం వ్యూహాత్మక ఆత్మరక్షణా దశలో ఉన్నాం. మన శక్తి సంఖ్యలో, గుణంలో, ఆయుధశక్తిలో చాలా అభివృద్ధి చెందాల్సి ఉంది. భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి రాజ్యాధికారాన్ని సాధించాలనే లక్ష్యంతో పోల్చుకున్నప్పుడు పిఎల్‌జిఏ ఇప్పటి వరకూ సాధించినది చాలా తక్కువ. అది సముద్రంలో నీటిబొట్టు లాంటిది. ఈ పదేళ్ల కాలంలో మనం ఎన్నో త్యాగాలు చేయాల్సి వచ్చింది. సుమారు మూడు వేల మంది కామ్రేడ్స్ విప్లవం కోసం తమ ప్రాణాలు అర్పించారు. ఈ సంవత్సరం (2010)లో కామ్రేడ్స్ ఆజాద్, సూర్యం, జైలాల్‌లను కోల్పోవడం ద్వారా మన రాజకీయ, సైనిక ఇంటెలిజెన్స్‌ను మనం నష్టపోయాం. శత్రువుతో మనం సాగించే సైద్ధాంతిక, రాజకీయ, భావజాలపరమైన (మానసిక) యుద్ధంలో వారి లేనిలోటును పూడ్చటం తేలికేమీ కాదు.

ఈ పదేళ్లలో పిఎల్‌జిఏ చరిత్ర విజయాలు, అపజయాలతో కలగలిసి ఉంది. భారతదేశ అసమానాభివృద్ధి, మన ఉద్యమం అసమానంగా అభివృద్ధి చెందడం వల్ల ఈ పరిణామాలు అనివార్యమైనవి. మనం నష్టాల్ని తగ్గించుకుంటూ మరిన్ని విజయాలు సాధించడం కోసం పార్టీ, పిఎల్‌జిఏ, ఆర్‌పిసిలు, విప్లవ ప్రజా సంఘాలు, మొత్తం విప్లవ ప్రజానీకం సమైక్యం కావాలి. తద్వారానే బలమైన దోపిడి రాజ్యాన్ని ఢీకొట్టగలిగే స్థాయిలో మనం శక్తిని కూడగట్టుకోగలుగుతాం.

ఈ అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలో రాజ్యం అత్యంత ఫాసిస్టు స్వభావాన్ని సంతరించుకుంది. ప్రభుత్వం, రాజ్యాంగ యంత్రం సైన్యం-పోలీసు, కోర్టులు-జైళ్లు, ప్రభుత్వ యంత్రాంగం – ఈ మూడు కలిసి మునుపెన్నటికన్నా తమ శక్తిని విప్లవోద్యమంపై ప్రయోగిస్తున్నాయి. దోపిడి పాలకవర్గాలన్నీ ఐక్యంగా విప్లవోద్యమంపై దాడి చేస్తున్నాయి. అనేక కుట్రలు, కుతంత్రాలతో, బహిరంగ-రహస్య యుద్ధ చర్యలతో కూడిన, అమెరికా సామ్రాజ్యవాదులు రూపొందించిన ఎల్ఐసి విధానాన్ని అమలు చేస్తున్నాయి. విప్లవోద్యమంలో పెరుగుతున్న నష్టాల వెనుక ఈ నేపథ్యం ఉంది. దీనిని మర్చిపోకూడదు. దీనికి వ్యతిరేకంగా ప్రజల్ని, ప్రజాసంఘాల్ని, పార్టీని, పిఎల్‌జిఏని, ఆర్‌పిసిలను కూడగట్టాలి. వీటన్నింటి శక్తినీ ఏకం చేసి ఒకే గుండు (తూటా)లా తయారుచేసి శత్రువుపై ప్రయోగించాలి.

ఒకప్పుడు మన శక్తి చాలా చిన్నది. పిఎల్‌జిఏ ఏర్పడక ముందు మన సైన్యం చిన్న దళాల రూపంలో ఉంది. కొన్ని ప్లాటూన్లు మాత్రమే ఉన్నాయి. ఈ చిన్న శక్తి మీదనే ఆధారపడి పిఎల్‌జిఏని ఏర్పాటు చేసుకునే స్థాయికి విప్లవోద్యమం ఎదగటం ఒక గుణాత్మక మార్పు. రాజకీయంగా అది అత్యంత పురోగామి విప్లవ భావాలతో శక్తివంతంగా ఉండడం వల్లనే ఈ మార్పును మనం సాధించగలిగాం. మన పార్టీ వ్యవస్థాపక మహా నాయకులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హయ్ చటర్జీ రూపొందించిన విప్లవ పంథా ఉద్యమంతో పాటుగా అభివృద్ధి చెందటం ద్వారానే ఈ మార్పు సాధ్యమైంది. ఇందుకోసం వేలాది మంది కామ్రేడ్స్, ప్రజలు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. విప్లవంలో ప్రజాసైన్యం ప్రాధాన్యతను గుర్తించటం వల్లనే అప్పటికి ఉనికిలో ఉన్న పరిమితమైన బలగాలను ఒకే కమాండ్ కిందకు మనం తీసుకొచ్చాం. మన బలగాలను ఒక సైన్యంగా అభివృద్ధి చేయటానికి అది కృషి చేసింది. ఆ క్రమంలోనే పిఎల్‌జిఏ ఆవిర్భవించింది. అది అనేక ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్లను చేపట్టింది. బలగాలను క్రమబద్ధం చేసేందుకు కృషి చేసింది. ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి సమైక్యంగా కొట్లాడడం, వాటి సమైక్య శక్తిని శత్రువుపై బలంగా ప్రయోగించడం, చిన్న, మధ్య, పెద్ద చర్యలను సమన్వయంతో సాగించడం ద్వారా టిసిఓసి క్యాంపెయిన్లను విజయవంతం చేయడం, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు ఏంగెల్స్ చెప్పినట్లుగా 'చర్యల ద్వారా ప్రజలలో విప్లవ భావాలను నాటడం' ద్వారా ప్రజలలో విప్లవ వాతావరణాన్ని, చైతన్యాన్ని అభివృద్ధి చేసింది. పార్టీ నేతృత్వంలో సాయుధంగా శత్రు

వర్గాలను ఎదుర్కోకుండా ఏ ఒక్క విజయాన్ని సాధించలేం, నిలబెట్టుకోలేం అనే చారిత్రక వాస్తవాన్ని ప్రజాపునాదిపై ఆధారపడి ఆచరణలో ఆవిష్కరించడం ద్వారా పిఎల్‌జిఏ ఈ గుణాత్మక మార్పు సాధించగలిగింది.

ఇదే విధంగా ప్రజలు, పార్టీపై ఆధారపడి ప్రజాసైన్యం (పిఎల్‌జిఏ) ప్రజాయుద్ధాన్ని సాగిస్తూ దేశవ్యాప్తంగా విస్తరించడం, దేశవ్యాప్తంగా గెరిల్లాజోన్ల ఏర్పడడం, విముక్తి ప్రాంత లక్ష్యంతో వీటిని అభివృద్ధి చేయడంపై ఆధారపడి వ్యూహాత్మక ఐక్యసంఘటన ఆవిర్భవించి బలోపేతం అవుతుంది. పరిమితమైన ప్రాంతంలో అధికారాన్ని పట్టుకోవడంతో మొదలు పెట్టి మరింత ఎక్కువ ప్రాంతానికి అధికారాన్ని విస్తరింపజేయటం, అక్కడ నుంచి మరింత పెద్ద ప్రాంతంలో అధికారాన్ని ఏర్పర్చుకోవటం సాధ్యమవుతుంది. ఒక్క మాటలో ప్రజాయుద్ధం ద్వారా ప్రజా రాజ్యాధికారం ఆవిర్భవించి బలోపేతం అవుతుంది. పార్టీ నేతృత్వంలో పిఎల్‌జిఏ ఎంతగా బలోపేతం అయితే అంతగా ప్రజాయుద్ధం పురోగమిస్తుంది. ఇందుకోసం పిఎల్‌జిఏలో ఆయా స్థాయిలో పార్టీ యూనిట్లను రాజకీయంగా బలోపేతం చేయడం కోసం నిరంతరాయంగా కృషి చేయాలి.

పిఎల్‌జిఏ ఏర్పడినప్పటి నుంచీ అది తన బలగాలను కేంద్రీకరించడం క్రమక్రమంగా పెరిగింది. 2000 నుంచి 2004 వరకు ఒక స్థితి ఉండగా, 2004 నుంచి వేగంగా మార్పు జరిగింది. రెండు విప్లవ స్రవంతులు కలిసి ఐక్యపార్టీ – సిపిఐ (మావోయిస్టు)గా ఆవిర్భవించడం వల్లనే ఈ మార్పు సాధ్యమైంది. నూతన పిఎల్‌జిఏ ఉనికిలోకి వచ్చి దాని శక్తి బలోపేతం అయ్యింది. అది గుణాత్మక మార్పుకు దారితీసింది. అప్పటి నుంచీ చూస్తే, గిరిడి, జహనాబాద్, ఉదయగిరి, దండకారణ్యంలో సల్వాజుడుంను ఎదుర్కొనే క్రమంలో ఉర్పల్‌మెట్ట, రాణిబోదిలి లాంటి అనేక చిన్న, మధ్య, పెద్ద యుద్ధచర్యలు (ఆంబుష్‌లు, రెయిడ్లు) జరిగాయి. బలగాల కేంద్రీకరణ, పోరాట దక్షత (టెక్నికల్ స్కిల్స్), మన దాడులలో అఫెన్సివ్ స్వభావం గుణాత్మకంగా పెరిగాయి. ఇదంతా ఒక మార్పుకు సూచిక. గతంలో శత్రువుపై దాడులలో (ఆంబుష్‌లు, రెయిడ్లు) ప్లాటూన్, కంపెనీ సంఖ్యలో మన బలగాలను కేంద్రీకరించడం కష్టమయ్యేది. ఇప్పుడు కంపెనీ స్థాయిలో బలగాలను కేంద్రీకరించడం, అనేక కంపెనీలను కలిపి బెటాలియన్ స్థాయిలో కేంద్రీకరించి శత్రువుతో తలపడడం పెరిగింది. ఇదంతా ఒక్కసారిగా జరగలేదు. పార్టీ, పిఎల్‌జిఏ చేపట్టిన క్యాంపెయిన్ల ద్వారా, ప్రజా సంఘాల కృషి ద్వారా వర్గపోరాటం పెంపొందడం ద్వారానే, పోరాట క్రమంలోనే ఈ మార్పు సాధ్యమైంది. చిన్నగా ఉన్న మన శక్తిని కొద్ది కొద్దిగా పెంచుకుంటూ ఈ స్థితికి చేరుకున్నాం. ఈ పదేళ్ల కాలంలో సుమారు 2 వేలమంది పోలీసులను మన పిఎల్‌జిఏ నిర్మూలించింది. సుమారు 2500 ఆయుధాలు స్వాధీనం చేసుకుంది. అయితే మన లక్ష్యంతో పోల్చినప్పుడు ఈ విజయాలు చాలా పరిమితమైనవి.

ప్రస్తుతం శత్రువు గ్రౌండ్ నుంచి, ఆకాశం నుంచి దాడి చేయాలని చూస్తున్నాడు. అంటే మనకు ఇంకా కష్టాలు పెరుగుతాయి. మన బలగాలను కేంద్రీకరించిన సందర్భంగా ఏదో విధంగా వాటి ఉనికి బహిర్గతం అయితే వాటిపై శత్రువు వైమానిక దాడులు చేసి దెబ్బతీయాలని చూస్తాడు. బెటాలియన్ స్థాయిలో మన బలగాలు కేంద్రీకరించినప్పుడు పిఎల్‌జిఏలో చలనశీలత పెరగాల్సి ఉంటుంది. రహస్యాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయడంలో పిఎల్‌జిఏలో క్రమశిక్షణ పెరగాలి. స్కిల్స్, టెక్నిక్స్‌లో మెరుగుదల రావాలి. మన కమాండర్లు, పోరాటయోధులు ధైర్యం, తెలివితేటల్ని పెంపొందించుకోవాలి. వర్గచైతన్యం నుంచి ధైర్యం వస్తుంది. ఆ ధైర్యంతోనే వాళ్లు శత్రువుపైకి దూసుకుపోగలుగుతారు. తెలివితేటలను సమయస్ఫూర్తితో ఉపయోగించడం ద్వారా శత్రువు పైకి దూసుకుపోవటానికి ఎదురయ్యే అడ్డంకుల్ని అన్నింటినీ అధిగమించగలుగుతారు. ఫైర్ అండ్ మూవ్‌మెంట్ పద్ధతిని సరిగ్గా అమలు చేయగలుగుతారు. ఉదాహరణకు, స్నైపింగ్ టెక్నిక్. దీని ద్వారా సరైన సమయంలో శత్రువును నాశనం చేయగలుగుతారు. శత్రువు పైబడి వాడిని నాశనం గావించి విజయం సాధించగలుగుతారు. వీటినే మనం ఎత్తుగడలు అని అంటాం. ధైర్యం, తెలివితేటలు లేకుండా ఏ సైన్యమైనా తన లక్ష్యాన్ని సాధించడం కష్టం. అలాగే సాధన లేకుండా ఎత్తుగడలను వేయడంలో పట్టురాదు.

మనం ప్రజలను సాయుధం చేయడంపై ఎల్లప్పుడూ శ్రద్ధ చూపాలి. ప్రజల మద్దతుపై ఆధారపడి గెరిల్లా, చలన యుద్ధ చర్యలు నిర్వహించాలి. ప్రజలను సాయుధం చేయకుండా వారి మద్దతును నిలబెట్టుకోవడం కష్టం. శత్రు బలగాలు నిరాయుధ ప్రజలను ఊచకోత కోస్తున్నాయి. ప్రజల వద్ద ఆయుధాలు ఉంటే వాళ్లు శత్రువుతో కొట్లాడతారు.

శత్రువుకూ మనకూ యుద్ధం ఒక తోపులాటలా సాగుతోంది. వాడికి శక్తి ఉన్నప్పుడు వాడు మనల్ని వెనక్కి నెడుతున్నాడు. మనకు శక్తి ఉన్నప్పుడు మనం వాడిని వెనక్కి నెడుతున్నాం. శత్రువు కార్పెట్ సెక్యూరిటీని బలోపేతం చేయడం ద్వారా తన బలాన్ని పెంచుకోవాలని అనుకుంటున్నాడు. పెంపొందుతున్న విప్లవ ప్రజా రాజ్యాధికారాన్ని అంతం చేయడం కోసం, ప్రజల మీద దాడి చేయడం కోసం, పిఎల్‌జిఏ బలగాలు కేంద్రీకృతం కాకుండా చిన్నాభిన్నం చేసి దెబ్బతీయడం కోసం శత్రువు పథకాలు రూపొందించి అమలు చేస్తున్నాడు. కనుక, ఈ కార్పెట్ సెక్యూరిటీకి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలి. దీనివల్ల విచ్ఛిన్నమవుతున్న ప్రజల జీవనోపాధిని, జీవించే హక్కును కాపాడుకునేందుకు ప్రజలను సంఘటితం చేయాలి. పెద్దయెత్తున ప్రజా ఆందోళనల్ని నిర్మించాలి. ప్రజల మద్దతు, ప్రజా ఆందోళనలు లేకుండా కార్పెట్ సెక్యూరిటీని ధ్వంసం చేయలేం. ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఓడించలేం. విప్లవ ప్రజా రాజ్యాధికారాన్ని కాపాడుకోవడానికి, విముక్తి ప్రాంతాల నిర్మాణానికి, దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరింపజేయటానికి, పిఎల్‌జిఏను బలోపేతం చేయడానికి అవసరమైన రిక్రూట్‌మెంట్‌ను పెంచుకోవడానికి కార్పెట్ సెక్యూరిటీని ధ్వంసం చేయడం అనివార్యం. ఇందుకోసం అంతర్గత, బాహ్య భూభాగాల్లో గట్టిగా కొట్లాడాలి. కార్పెట్ సెక్యూరిటీని ధ్వంసం చేసే విషయంలో మన పరిజ్ఞానం పరిమితంగానే

ఉంది. ఫోర్టిఫైడ్ క్యాంపులను ధ్వంసం చేసుకుంటూ ఒక అడుగు ముందుకు వేయాల్సిన కర్తవ్యం మన మీద ఉంది. ఇందుకోసం అనేక కొత్త ఎత్తుగడలను, కొత్త పద్ధతులను అభివృద్ధి చేస్తూ వాటిలో మనం రాటుదేలాలి.

ఈ పదేళ్లలో మనకు కాలూనడానికి కొంత శక్తి దొరికింది. ఈ శక్తి మీద ఆధారపడి శత్రువును మరింతగా దెబ్బతీయాలి. విశాల ప్రాంతాల్లో ఉద్యమాన్ని విస్తరింపజేయాలి. గెరిల్లాయుద్ధంలో మనకు విజయాలు పిఎల్‌జిఏలో పెరిగిన అఫెన్సివ్ స్వభావం నుంచి, శత్రు బలహీనతల్ని కనిపెట్టి వాటిపై కేంద్రీకరించి దెబ్బతీయడం వల్లా, టిసిఓసి క్యాంపెయిన్లలో, విడి చర్యల్లో శత్రువును మట్టుబెట్టడం ద్వారా లభించాయి. ప్రజాయుద్ధంలో మన ఎత్తుగడలలో ఉన్న లోపాల వల్ల కొన్ని భూభాగాలను మనం వదులుకోవాల్సి వచ్చింది. మన స్వీయాత్మక శక్తుల్ని కోల్పోవాల్సి వచ్చింది. ఉద్యమంలో ఇప్పటి వరకు మనం చవిచూసిన విజయాలు, వైఫల్యాల నుంచి నేర్చుకుంటూ, బలహీనతల్ని అధిగమిస్తూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయాలి.

క్రమశిక్షణ సడలడానికి ప్రధాన కారణాలు రెండు. ఒకటి, వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత నివ్వడం. ఇది సరైంది కాదు. సమిష్టి ప్రయోజనాలకు, విప్లవ ప్రయోజనాలకు ప్రాధాన్యత నిస్తూ వ్యక్తిగత ప్రయోజనాలు, సమస్యలను ద్వితీయ స్థానంలోకి నెట్టడం ద్వారానే పిఎల్‌జిఏలో ఉక్కు క్రమశిక్షణను అభివృద్ధి చేయాలి. తద్వారా సమిష్టి తత్వాన్ని, స్ఫూర్తిని పెంపొందించాలి. రెండవది, సమైక్యం కావడంలో ఉన్న సమస్య. మనలో తప్పొప్పులనూ, అపోహలనూ మన విప్లవ లక్ష్యానికి అనుగుణంగా చర్చల ద్వారా, విమర్శ-స్వయం విమర్శ ద్వారా కలిసి పరిష్కరించుకుంటూ మన శ్రేణులన్నీ సమైక్యంగా ఉండాలి. మనలో సమైక్యత లేకపోతే, మనం వ్యక్తిగత విషయాలను పక్కన బెట్టి సమిష్టి ప్రయోజనాలకు కట్టుబడకపోతే అది క్రమశిక్షణా సమస్యగా ముందుకు వస్తుంది. అది మన పురోగమనానికి ఆటంకం. ఉదాహరణకు, టోపీ ధరించకపోవడం. టోపీ పెట్టుకోకపోతే ఏమవుతుందనే లూజ్‌నెస్ చాలా మందిలో ఉంటుంది. మనం కేమోఫ్లేజ్‌లో లేకుండా శత్రువుతో యుద్ధం చేసి గెలవలేమనే ప్రాథమిక సూత్రానికి ఇది విరుద్ధమని వారు గుర్తించరు. శత్రువు దగ్గరికి వచ్చినా వాడికి కనపడకుండా ఉండి వాడి మీద మనం దాడి చేసేందుకు టోపీ ఉపయోగపడుతుంది. శత్రువు హెలికాప్టర్ల మీద వచ్చినా అది కేమోఫ్లేజ్‌ను కల్పిస్తుంది. ఇది యుద్ధ శాస్త్రం. యుద్ధశాస్త్రం యుద్ధానికి సేవ చేస్తుంది. కాని మనలో ఉండే అశాస్త్రీయ భావాల వల్ల (టోపీ పెట్టుకుంటే వెంట్రుకలు ఊడిపోతాయనుకోవడం), చిన్న చిన్న కారణాల వల్ల, వ్యక్తిగత కారణాల వల్ల టోపీని ధరించడం అనేది మన పిఎల్‌జిఏలో ఒక రెగ్యులర్ రూపంగా ఇంకా అభివృద్ధి కాలేదు. టోపీ, డ్రస్, బెల్ట్ సక్రమంగా ధరించడం అనేది మన లక్ష్యశుద్ధికి నిదర్శనాలుగా ఉంటాయనేది చాలా మంది దృష్టిలో ఉండదు. ఇక్కడ నుంచే మనలో క్రమశిక్షణా రాహిత్యం మొదలవుతుంది. ఇది కమాండర్ల, పార్టీ బాధ్యుల ఆజ్ఞలను పాటించకపోవడం మొదలైనవాటిలో ప్రతిబింబిస్తూ ఉంటుంది.

అందువల్ల పిఎల్‌జిఏ బలగాలు వ్యక్తిగత ప్రయోజనాల్ని త్యజించాలి. సమిష్టి ప్రయోజనాల్ని శిరోధార్యంగా ఎంచాలి. పార్టీతో, విప్లవ ప్రజా కమిటీలతో (ఆర్‌పిసి), ప్రజా సంఘాలు, ప్రజా మిలీషియాతో, ప్రజలతో సమైక్యం కావాలి. పిఎల్‌జిఏలోని మూడు బలగాలు సమైక్యం కావాలి. మన బలగాలు, శక్తులన్నీ కలిసి వేలు, లక్షల సంఖ్యలో ఉండవచ్చు. కానీ, వారంతా ఒకే వ్యక్తిలా కొట్లాడే సమైక్యతను సాధించాలి. అంతటి క్రమశిక్షణను అభివృద్ధి చేసుకోవాలి.

మనది న్యాయమైన యుద్ధం. వాడిది అన్యాయమైన యుద్ధం. మనం తప్పనిసరిగా గెలుస్తాం. వాడు ఓడిపోతాడు. గ్రీన్ హంట్ దాడిని దేశంలోని అన్ని పీడిత వర్గాలు, సెక్షన్లు, ప్రగతిశీల, ప్రజాస్వామ్య, దేశభక్తియుత శక్తులు ఖండించాయి. ప్రపంచంలో అనేక దేశాలలో విప్లవ పార్టీలు, సంస్థలు ఖండించాయి. మనకు నైతిక మద్దతు ఉంది. పోరాడ సాహసిస్తే అంతిమంగా విజయం ప్రజలదే. అది చారిత్రక సత్యం.

పిఎల్‌జిఏను పిఎల్‌ఏగా అభివృద్ధి చేయడం ద్వారా ఈ చారిత్రక కర్తవ్యాన్ని మనం సాధించేందుకు పూనుకుందాం. ఇందుకోసం 12 అంశాలపై మనం దృష్టి పెట్టాలి :

1) పిఎల్‌జిఏలో పార్టీ నాయకత్వాన్ని పటిష్టం చేయాలి.
2) పిఎల్‌జిఏ బలగాలలో క్రమశిక్షణ పెంచుతూ ఒక బలమైన కమాండ్ కింద వాటిని సమైక్యం చేయాలి.
3) కమాండర్లు, పోరాటయోధులు వర్గచైతన్యాన్ని పెంపొందించుకోవాలి. తద్వారా వారిలో ధైర్యం, తెలివితేటలు అభివృద్ధి చేసుకోవాలి.
4) శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలి.
5) ఆయుధాల్ని తమ ప్రాణప్రదంగా చూసుకోవాలి. ఆయుధం లేకుండా అధికారం సాధించలేమనే రాజకీయ చైతన్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి.
6) మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని నిరంతరం అధ్యయనం చేస్తూ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించుకోవాలి.
7) సైనిక తర్ఫీదును పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకోవాలి.
8) అన్ని రకాల స్కిల్స్‌లో నిపుణులను (స్నైపర్లు, గ్రెనేడియర్లు) తయారు చేసుకోవాలి.
9) సమిష్టి జీవనాన్ని అభివృద్ధి చేసుకోవాలి.
10) ఆరోగ్యాల్ని పరిరక్షించుకోవాలి. గాయపడినవారి పట్ల శ్రద్ధ వహించి కోలుకునేలా చేయాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
11) ఉత్పత్తిని పెంచేందుకు ప్రజలతో పాటు ఉత్పత్తిలో పాల్గొనాలి. ప్రజల మీద భారం పడకుండా స్వతంత్రంగా ఉత్పత్తిని అభివృద్ధి చేయాలి. జొన్నలు, ఆయుధాలు యుద్ధానికి అవసరం అని కామ్రేడ్ మావో బోధించాడు.
12) విధులు-బాధ్యతల పట్ల స్పష్టత కలిగి ఉండాలి. ★

# ప్రజా ఆందోళనలకూ, ప్రజాసైన్యానికీ మధ్య పరస్పర సంబంధాన్ని అర్థం చేసుకుంటూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దాం!

– రాంజీ

**ప్రియమైన కామ్రేడ్స్!**

ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ) పదేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా మనం ప్రజాయుద్ధాన్ని సమీక్షించుకుంటున్నాం. ఈ పది వసంతాల యుద్ధ అనుభవాలను కలబోసుకుంటూ తదుపరి కార్యక్రమానికి పథకాలు రూపొందించుకుంటున్నాం. మరోవైపు శత్రువు కూడా తన సన్నాహాల్ని తీవ్రతరం చేస్తున్నాడు. కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవి వేగవంతమవుతున్నాయి. వీటి లక్ష్యం కేవలం మావోయిస్టు విప్లవోద్యమాన్ని నిర్మూలించడం మాత్రమే కాదు, దేశం నలుమూలలా చెలరేగుతున్న ప్రజా ఆందోళనల్ని, ప్రత్యేకించి కాశ్మీరు నుంచి ఈశాన్య భారతం వరకు జాతి విముక్తి ఆందోళనల్ని రూపుమాపడం. నేడు వీటన్నింటిపైన దోపిడి పాలకవర్గాల దమనకాండ కొనసాగుతోంది. అయితే ప్రజలు మాత్రమే నిర్బంధానికి తగిన రీతిలో సమాధానం చెప్పగలుగుతారు, చెబుతున్నారు, చెబుతారు కూడా.

అందువల్ల శత్రువును ఓడించడం కోసం పోరు సల్పే పిఎల్‌జిఏ వంటి ప్రజాసైన్యం దృష్టి ఉంచుకోవాల్సిందేమంటే ప్రజాపునాదిపై ఆధారపడడం. ఇదే విధంగా, ప్రజలు కూడా ప్రజాసైన్యం దన్నుతోనే తమ సమస్యల పరిష్కారానికి శత్రువుతో పోరాడగలుగుతారు. మనం ప్రజాసైన్యం అండతో ప్రజా ఆందోళనల్ని పురోగమింపజేయాలని అనుకుంటున్నట్లుగానే, మరోవైపు శత్రువు కూడా తన సైన్యం దన్నుతో ఎత్తుగడలను అమలు చేయాలని చూస్తున్నాడు.

దండకారణ్యంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి విప్లవోద్యమాన్ని పురోగమింపజేస్తుంటే, పాలకవర్గాలు దాన్ని అణచివేయడం కోసం విప్లవ ప్రతీఘాతుక సల్వాజుడుం క్యాంపెయిన్ తీసుకొని వచ్చాయి. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమైక్యంగా తమ పోలీసు, అర్ధసైనిక బలగాలను రంగంలోకి దించాయి. కానీ, ఈ బలగాలతో ఉద్యమాన్ని అణచలేకపోయారు. కానీ, సల్వాజుడుంలో భాగంగా ప్రజలను చీల్చి సంపాదించిన సెక్షన్ నుంచి ఎస్‌పిఓల వ్యవస్థ తయారైంది. దీనిని కోయ కమాండో ఫోర్స్‌గా ఏర్పాటు చేశారు. ఈ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలుచేస్తూ పోరాట ప్రాంతాలన్నింటా ఎస్‌పిఓలను రిక్రూట్ చేసుకుంటున్నారు. బస్తర్‌లో మొదట మూడువేల మంది ఎస్‌పిఓలను రిక్రూట్ చేసుకున్నారు. తర్వాత జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో 20 వేల మంది ఎస్‌పిఓలను మన పోరాట ప్రాంతాలలో రిక్రూట్ చేసుకోవాలని నిర్ణయించారు. కేవలం స్పెషల్ బలగాలు, అర్ధసైనిక బలగాల ద్వారానే మావోయిస్టులతో పోరాడలేమనే నిర్ధారణకు రావడం వల్లనే ఈ రిక్రూట్‌మెంట్లు జరుగుతున్నాయి. దండకారణ్యంలో మన ప్రెస్ విభాగంలో కామ్రేడ్ చైతేను హత్య చేసింది కూడా ఎస్‌పిఓలే. అర్ధసైనిక బలగాలు కాదు. ఇక్కడి సామాజిక పునాదిపై ఆధారపడడం ద్వారానే విప్లవోద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు.

ఇదే విధంగా అనేక పార్టీలు, సంస్థలు కూడా విప్లవ ప్రతీఘాతుకత్వానికి మారుపేరుగా నిలుస్తున్నాయి. పశ్చిమబెంగాల్‌లో విప్లవోద్యమానికి వ్యతిరేకంగా సిపిఎం, దాని ప్రభుత్వం నిలబడ్డాయి. అవి కేవలం పోలీసు, అర్ధసైనిక బలగాలపైన్నే ఆధారపడి మనతో పోరాడడం లేదు. తమ పార్టీ కార్యకర్తలతో ఒకానొక సమయంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక సైన్యాన్ని రెగ్యులరైజ్ చేసి హర్మద్ వాహిని అనే సైన్యంగా దాన్ని నిర్మాణం చేశాయి. మనకు వ్యతిరేకంగా దీన్ని మోహరించాయి. సిపిఎం సాయుధ సేన, పోలీసు, అర్ధసైనిక బలగాలు కలిసి ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఇటువంటి స్థితిలో మనం ప్రజా పోరాటాల్ని పురోగమింపజేయటానికి, వాటిని బలోపేతం చేయటానికి మన ప్రజాసైన్యం వాటికి అండగా నిలబడడం అనేది ముందుకు వచ్చింది. అందువల్ల మన ప్రజల మధ్యనే చీలికలు తీసుకురావడానికి శత్రువు అనేక క్యాంపెయిన్లను చేపడుతున్నాడు. వీటికి వ్యతిరేకంగా మనం కౌంటర్ క్యాంపెయిన్లు చేపడుతూ సమాధానం చెబుతున్నాం. మన పిఎల్‌జిఏ చేపడుతున్న టిసిఓసిలు కూడా శత్రు దాడికి కౌంటర్‌గా చేపడుతున్న క్యాంపెయన్లే అనేది మనమెరిగిందే.

ఇక్కడ మనం దృష్టిలో ఉంచుకోవాల్సింది, కేవలం పిఎల్‌జిఏ మాత్రమే శత్రువుపై దాడులు చేసి గట్టి దెబ్బలు తీయాలంటే అది సాధ్యం కాకపోయి ఉండేది. పిఎల్‌జిఏ ఎక్కడకు వెళ్లినా అది ప్రజల దన్నుతో మాత్రమే పురోగమించగలుగుతుంది. పార్టీ చరిత్రలో మొట్టమొదటిసారిగా దండకారణ్యంలో ముకరం–తాడిమెట్ల ఆంబుష్‌లో పెద్దసంఖ్యలో అర్ధసైనిక బలగాలను మనం మట్టుబెట్టడం జరిగింది. ఆ సమయంలో దేశవ్యాప్తంగా చర్చకు వచ్చిన విషయమేమంటే, ముకరం–తాడిమెట్ల ప్రాంతంలో మావోయిస్టులకు ప్రజల దన్ను లేనిపక్షంలో అంత పెద్ద మొత్తంలో మాటుగాచి పోలీసులపై దాడి చేయటం సాధ్యం కాదు అనేది. శత్రువు కూడా ఈ విషయాన్ని ఆమోదించక తప్పలేదు. ప్రజాపునాది లేనిచోటకు వెళ్లినప్పుడు తక్కువ సమయంలోనే మన పిఎల్‌జిఏ బలగాలు ఎక్స్‌పోజ్ అవుతున్నాయి. అక్కడ దాడులు చేయలేకపోతున్నాయి. అక్కడ నుంచి రిట్రీట్ కావాల్సి వస్తోంది.

ఏ ఘటనలో అయినా, ఏ ప్రాంతంలో అయినా ఒక చోట ప్రజాసైన్యం ముందుండి సైనిక దాడి నడిపితే, మరో చోట ప్రజలు ముందుండి ప్రజా ఆందోళన నడుపుతారు. మొదటి రకం దాడి – ముకరం–తాడిమెట్ల ఘటన పిఎల్‌జిఏ నిర్వహించిన సైనిక దాడి కాగా, రెండవ రకం కింద ఒక నమూనా కళింగనగర్, లాల్‌గఢ్, నారాయణపట్నాలలో సాగుతున్న ప్రజా తిరుగుబాట్లు. ముకరం ఘటన ప్రజా మద్దతుతో ప్రజాసైన్యం నిర్వహించింది కాగా, ఈ ప్రజా

తిరుగుబాట్లు ప్రజాసైన్యం మద్దతుతో ప్రజలు సాగిస్తున్న తిరుగుబాట్లు.

ఇదే విధంగా దేశవ్యాప్తంగా అనేక సమస్యలపై ప్రజా ఆందోళనలు ముందుకు వస్తున్నాయి. నందిగ్రామ్, సింగూర్, నియమగిరి, పోస్కో, గంధమర్దన్, మాలి, దేవమాలి తదితర పోరాటాలు ఇలా ముందుకు వచ్చినవే. ఎస్ఈజడ్‌లు, గనులు తదితర పేర్లతో ప్రజల సాగుభూముల్ని బహుళజాతి సంస్థలకు కట్టబెట్టడానికి వ్యతిరేకంగా అనేక ప్రజా ఆందోళనలు జరుగుతున్నాయి. అయితే వీటిని కేవలం ప్రజలే శాంతియుతంగా పురోగమింపజేయటం కష్టం. నందిగ్రామ్‌లో వేలాది మంది ప్రజలు ఆందోళనకు దిగారు. కానీ, శత్రువు పెద్దయెత్తున సాయుధ బలగాలతో దాడి చేయటంతో ప్రజలు కూడా సాయుధం కావాల్సి వచ్చింది. ఎనిమిది నెలల పాటు ప్రజలు సాయుధంగా పోరాడుతూ శత్రు బలగాలను వెనక్కి నెట్టారు. దీంతో ప్రభుత్వం అక్కడ నిర్మించతలపెట్టిన కెమికల్ హబ్‌ను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. కళింగనగర్‌లో టాటా, జిందల్, మిత్తల్ వంటి స్టీల్ కంపెనీల యజమానులకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ప్రజా ఆందోళన సాగుతున్నది. గత 4 సంవత్సరాలుగా ఈ పోరాటం నడుస్తూనే ఉంది. పోరాటంలోని ప్రతి అడుగులో మన ప్రజాసైన్యం ప్రజల పక్షాన నిలబడి ఆ పోరాటాన్ని పురోగమింపజేస్తున్నది.

ఒక సమయంలో ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ బలగాలు మన ఉద్యమంపై దాడులు చేసి మన పార్టీకి చెందిన ఎందరో నాయకుల్ని, కార్యకర్తలను అత్యంత క్రూరంగా హత్య చేశాయి. అయితే, ఏఓబిలోని బలమెలలో ప్రజాసైన్యానికి అవకాశం దొరికింది. అక్కడ పెద్దసంఖ్యలో గ్రేహౌండ్స్ బలగాలను అది నిర్మూలించగలిగింది. అలాగే దండకారణ్యంలోకి ప్రవేశించాలని గ్రేహౌండ్స్ బలగాలు చేసిన ప్రయత్నాల్ని మనం మన ఎత్తుగడల్లో మార్పులు చేసుకోవటం ద్వారా, ఆంధ్రప్రదేశ్-ఒడిషా, ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మన ప్రజాసైన్యాన్ని, జనతన సర్కార్లను, ప్రజలను సిద్ధం చేసుకోవటం ద్వారా సమర్థవంతంగా తిప్పికొట్టగలిగాం. ఏఓబిలోని నారాయణపట్నా ప్రాంతంలోకి వచ్చిన 40 మంది గ్రేహౌండ్స్ బలగాల్ని సాధారణ ప్రజలే రోజంతా గ్రామంలో బంధించి ఉంచారు. ఇదంతా ప్రజల దన్నుతోనూ, ప్రజల భాగస్వామ్యంతోనూ సాధ్యమవుతోంది. నారాయణపట్నా ఆందోళనను పురోగమింపజేయటానికి అక్కడికి మన పిఎల్‌జిఏ కంపెనీ వెళ్లినప్పుడే ఆ కంపెనీ కమాండర్ కామ్రేడ్ సూర్యం, అతని గార్డు జగదీష్ అమరులయ్యారు. ఈ విధంగా ప్రజాసైన్యం, ప్రజలు ఒకరు మరొకరిపై ఆధారపడుతూ ముందుకు పురోగమిస్తున్నారు, పురోగమించగలుగుతారు. ఈ మార్గం తప్ప మరో మార్గం అంటూ ఏదీ లేదు.

ప్రజాసైన్యాన్ని బలోపేతం చేయాలనే అంశం పదే పదే మన ముందుకు వస్తూ ఉంటుంది. ప్రజాసైన్యాన్ని ఎలా బలోపేతం చేయగలుగుతాం? ప్రజా ఆందోళనలలో ముందుకు వచ్చిన చురుకైన, విప్లవ చైతన్యం కలిగిన యువతీ, యువకుల నుంచే ప్రజాసైన్యాన్ని బలోపేతం చేయగలుగుతాం. బలమైన ప్రజా పోరాటాల్ని నిర్మించకుండా, ప్రజల్ని రాజకీయంగా ఉత్తేజపర్చి పిఎల్‌జిఏలోకి పెద్దయెత్తున భర్తీ చేసుకోకుండా ప్రజాసైన్యాన్ని బలోపేతం చేయలేం. ఇటువంటి ప్రజా ఆందోళనలు లేకుండా మన రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్లు సఫలం కావు.

అలాగే ప్రజాసైన్యం అండ లేకుండా ప్రజా పోరాటాల్ని దీర్ఘకాలం బలమైన పోరాటాలుగా నిలబెట్టలేం. శత్రు నిర్బంధం తీవ్రంగా ఉన్నచోట శత్రువు మనల్ని ఒక ప్రాంతంలో చుట్టేస్తే మనం శత్రువును మరో ప్రాంతంలో చుట్టివేయాలి. ఈ విధంగా వివిధ ప్రాంతాల మధ్య సమన్వయాన్ని సాధించాలి. గత రెండు సంవత్సరాల్లో వేలాది మంది భాగస్వామ్యంతో సాగుతున్న లాల్‌గఢ్ ఆందోళనలో అక్కడి ప్రజలు, పార్టీ, పిఎల్‌జిఏ ఈ సమన్వయాన్ని సాధించటం జరిగింది. అక్కడ శత్రువు ఏ ప్రాంతంలో మనల్ని చుట్టుముట్టాడో, ఆ ప్రాంతంలో ఎన్ని రోడ్లు ఉన్నాయో (అవి తారురోడ్లు, మట్టిరోడ్లు ఏవైనా కావచ్చు) వాటన్నింటినీ ప్రజలు వందలాదిగా కదిలి తెంచివేసేవాళ్లు. 10, 15 నిమిషాలలో ప్రజలు రోడ్లపైకి వచ్చి రోడ్లను తెంచివేయటం, చెట్లు నరకడం జరిగేది. ఏ విధంగానైతే మనకు సమాచారం వెంటవెంటనే చేరుతుందో, అలాగే శత్రువుకు కూడా సమాచారం అంది ఆ ప్రాంతం నుంచి వాడి రిట్రీట్ జరిగేది లేదా మన చుట్టివేతలో ఇరుక్కున్న శత్రు బలగాలను రక్షించేందుకు అదనపు బలగాలను రప్పించే ప్రయత్నం జరిగేది. కాని, రోడ్లన్నీ తెంచివేయబడి ఉండడంతో వాటిని రప్పించడం సాధ్యం కావడం లేదు. దీంతో వాడికి లొంగిపోవడం తప్ప మరో మార్గం ఉండడం లేదు.

ఇటీవల అంటే 2010 నవంబర్‌లో సంక్రైల్ ప్రాంతంలో ప్రజలు శత్రు బలగాలను చుట్టుముట్టి ఠాణేదార్ వద్ద ఏకె-47ను గుంజుకున్నారు. 25 మంది పోలీసులను బంధించి, క్షమాపణలు చెప్పిన తర్వాతనే వారిని వదిలిపెట్టారు. ఇదే విధంగా బరికుల్ అనే పోలీస్‌స్టేషన్ పరిధిలో 200 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఒక రోజు ప్రజల్ని చుట్టుముట్టారు. ఈ వార్త తెలిసి నాలుగు వైపుల నుంచి వందలాది ప్రజలు వచ్చి పోలీసుల్ని చుట్టుముట్టారు. ముగ్గురు పోలీసుల్ని మట్టిగరిపించారు. 4 రైఫిళ్లు జప్తు చేసుకున్నారు. పోలీసులంతా భయాందోళనలతో పరుగులు తీశారు.

ఇలాంటి ఘటనలు ఎలా, ఎప్పుడు సాధ్యమవుతాయి? ప్రజలు పెద్దయెత్తున ఆందోళనలోకి దూకినప్పుడు, ప్రజాసైన్యం వారికి దన్నుగా ఉన్నప్పుడు ఇవి సాధ్యమవుతాయి. లాల్‌గఢ్ ఆందోళనలో ప్రత్యేకించి చెప్పుకోదగిన విషయం ఏమంటే, ఆ ఆందోళన ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ కూడా, ప్రతి కదలికలోనూ, ప్రతి మలుపులోనూ ప్రజాసైన్యం ప్రజలకు దన్నుగా నిలబడింది. అది ప్రదర్శన కావచ్చు, మీటింగ్ కావచ్చు, గ్రామంలో మరేదైనా కార్యక్రమం కావచ్చు... అక్కడ తప్పనిసరిగా పిఎల్‌జిఏ ఉండేది. గెరిల్లాజోన్లను విముక్తి ప్రాంతాలుగా పరివర్తన చెందించడంలో ప్రజల, పిఎల్‌జిఏ పాత్ర మహత్తరమైందని దీని ద్వారా రుజువుతోంది.

పిఎల్‌జిఏ పదవ వార్షికోత్సవాల సందర్భంగా మనం తీసుకోవాల్సిన నిర్ణయం ఏమిటంటే, ప్రజల రాజకీయ చైతన్యాన్ని పెంచాలి. పిఎల్‌జిఏ రాజకీయ చైతన్యాన్ని పెంచాలి. సల్వాజుడుంకు వ్యతిరేకంగా నిర్వహించిన ఉర్పల్‌మెట్ట ఆంబుష్ పిఎల్‌జిఏ బలగాలు ఆత్మబలిదానాలకు సిద్ధం కాకుండా విజయవంతమై ఉండేది కాదు.

కొంగెర ఆంబుష్‌లో బండు, శంకర్, రమేష్‌లు శత్రువుతో హోరాహోరీ పోరాటంలో ఒకపక్క తమ ప్రాణాలను ధారపోయగా, సహచర కామ్రేడ్స్ సైతం అంతే చైతన్యంతో అత్యంత త్యాగపూరితంగా, సాహసోపేతంగా శత్రువుపై పడి నిర్మూలించడం ద్వారానే పిఎల్‌జిఏకు విజయం లభించింది.

ప్రజలు ప్రజాసైన్యానికి మద్దతు నిస్తున్నారు. దానిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. దీనిని మరింతగా సమన్వయించుకుంటూ కొత్త కొత్త ప్రాంతాల్లో ప్రజల్ని పెద్దయెత్తున మేల్కొల్పటం ద్వారా వారిని పోరాటాల్లోకి దించాలి. పాత ప్రాంతాల్లో మరో అడుగు ముందుకు వేయించాలి. నిర్బంధంలో ప్రజలు కదలరు అనే అవగాహన సరైంది కాదు. నిర్బంధం మధ్యలోనే సరైన పోరాట, నిర్మాణ రూపాలు ఎంచుకొని కృషి చేస్తే ప్రజలు తప్పక కదులుతారు. ఒక ప్రాంతంలో వెనకడుగు వేస్తే, మరో ప్రాంతంలో ముందడుగు వేయగలుగుతాం.

ఉదాహరణకు, దండకారణ్యంలో ఉన్న 4, 5 జిల్లాలను శత్రువు చుట్టుముట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. వాడి చుట్టివేతను ఛేదించుకొని విస్తరించేందుకు మనం ప్రయత్నిస్తున్నాం. మహాసముంద్ ప్రాంతంలోకి పిఎల్‌జిఏ బలగాలు విస్తరణ కోసం వెళితే ప్రజలు హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఒడిషాలోని అనేక ప్రాంతాలలో ప్రజలు పిఎల్‌జిఏ ఉంటే ఆందోళనల్లోకి దిగేందుకు సిద్ధం ఉన్నారు. దేశవ్యాప్తంగా ఈ పరిస్థితి ఉంది. దేశం నలుమూలలా ఉద్యమాన్ని విస్తరింపచేసే సమయం వచ్చింది. కనుక, పిఎల్‌జిఏ పదేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా దండకారణ్యం, ఝార్ఖండ్, ఒడిషా, బెంగాల్‌లలోనే కాక, మన ఉద్యమం లేని ప్రాంతంలో లేదా ప్రజా ఆందోళన ఉండి ప్రజాసైన్యం లేని ప్రాంతంలో ప్రజాసైన్యం అండతో ప్రజా ఆందోళనలను తీవ్రం చేసేందుకు ప్రయత్నించాలి. మొత్తం మీద ప్రస్తుతం అద్భుతంగా పెంపొందుతున్న విప్లవ పరిస్థితిని ఉపయోగించుకొని దోపిడి ప్రభుత్వాలను మరింత సంక్షోభంలోకి నెట్టేందుకు కొత్త కొత్త పథకాలతో మనం పురోగమించాలి. ప్రజాయుద్ధాన్ని విస్తరింపజేయాలి. నేడు ఇది మన ముందున్న కర్తవ్యం.

(కామ్రేడ్ రాంజీ (మల్లోజుల కోటేశ్వర్లు–పోలిట్‌బ్యూరో సభ్యుడు) 2011 నవంబర్ 24న పశ్చిమబెంగాల్‌లోని బురిశోల్ అడవుల్లో కుశ్‌బొని వద్ద బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరుడయ్యాడు.) ✶

---

*(44వ పేజీ తరువాయి భాగం....)*

ప్రకటించింది. ప్రపంచ ప్రజల నెం.–1 శత్రువు అమెరికా సామ్రాజ్యవాదం కూడా మనల్ని ఒక తీవ్రమైన ముప్పుగానే పరిగణిస్తోంది.

మన పిఎల్‌జిఏ బలం పెరుగుతోంది. కాని, ఇది సరిపోదు. అది బలోపేతం కావాలంటే అనేక అవరోధాలు ఉన్నాయి. మన ఐక్యసంఘటన బలహీనస్థితిలో ఉండడం దీనికి ప్రధాన కారణం. దీనిని అభివృద్ధి చేయకపోతే మనం మన మార్గంలో తీవ్రమైన కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. విశాల ప్రజా రాశులను సమీకరించడం మన గురుతర బాధ్యత. మన దేశ ప్రజానీకానికి మనం హార్దికంగా పిలుపు నిద్దాం : 'రండి! భూస్వామ్యాన్ని, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానాన్ని, సామ్రాజ్యవాదాన్ని తుడిచిపెట్టడం ద్వారా విముక్తి లక్ష్యాన్ని పరిపూర్తి చేసేందుకు ముందుకు కదలండి! తద్వారానే మనం బానిస సంకెళ్ల నుంచి విముక్తి కాగలం!'

పిఎల్‌జిఏ పదేళ్ల వార్షికోత్సవాలకు, సాహసిక పిఎల్‌జిఏ పోరాటయోధులకు విప్లవ శుభాకాంక్షలు. నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం తమ ప్రాణాల్ని ధారబోసిన అమరవీరులందరికీ ఎర్రవందనాలు. ఈ అమరులే మనకు సదా ప్రేరణగా నిలుస్తారు. ✶

---

*(55వ పేజీ తరువాయి భాగం....)*

అవసరం లేదు. వాడికి లక్షలాది సాయుధ బలగాలు ఉన్నాయి. వీటిని సమీకరించుకొని గెరిల్లాజోన్లలో వాడు మోహరిస్తాడు. ఈ ఘటనలో మనం సాధించింది గొప్ప విజయమే అయినప్పటికీ మనం సంతృప్తి పడకూడదు. మనకున్న పెద్ద లక్ష్యంతో పోల్చుకున్నప్పుడు ఈ విజయం చాలా చిన్నదే. దీంతో మనం ఏమరపాటుకు గురికాకూడదు. ఇలాంటి పెద్ద ఘటనల్ని విప్లవ క్రమంలో ఎన్నో మన పిఎల్‌జిఏ బలగాలు నిర్వహించాల్సి ఉంటుంది.

మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్–9వ కాంగ్రెస్ నుంచి మొదలై ఇప్పటి వరకూ పిఎల్‌జిఏ బలగాలు శత్రువుపై పెద్ద పెద్ద చర్యలు అనేకం నిర్వహించాయి. రాణిబోదిలి, నయాగఢ్, బలిమెల, రిచ్‌గావ్ వంటివి ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మరికొన్ని చెప్పుకోదగ్గ రెయిడ్స్ కూడా జరిగాయి. ఈ ఘటనలలో బీజరూపంలో కనపడిన చలనయుద్ధ లక్షణాలను మరింత అభివృద్ధి పర్చాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ఉన్నతమైన పిఎల్‌జిఏ ఫార్మేషన్‌ను అభివృద్ధి చేయాలి. పిఎల్‌జిఏ బలగాలలో మరింత ఉన్నతమైన క్రమశిక్షణను అభివృద్ధి చేస్తూ, మన లోపాల్ని, బలహీనతల్ని అధిగమించే విధంగా కృషిని కొనసాగించాలి. తప్పుల నుంచి నేర్చుకోవాలి. పిఎల్‌జిఏను ఒక రెగ్యులర్ సేన (పిఎల్ఏ)గా అభివృద్ధి చేయాల్సిన ఒక పెద్ద కర్తవ్యం మన ముందున్నది. అది పిఎల్ఏగా అభివృద్ధి చెందటం ద్వారా శత్రువును ముక్కలు ముక్కలుగా నిర్మూలిస్తూ ప్రాంతాల వారీగా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే దిశగా అది ముందడుగు వేయగలుగుతుంది. విముక్తి ప్రాంతాలను స్థాపించగలుగుతుంది. పోరాటంలో అశువులు బాసిన అమరువీరులకు జోహార్లు అర్పిస్తూ, వారి ఆశయసాధనకై పునరంకితం కావాలని కోరుతూ...

(చారిత్రాత్మక ముకరం–తాడిమెట్ల ఆంబుష్
విజయోత్సవ సభలో ఇచ్చిన సందేశం)

✶

# బానిస సంకెళ్లను తెంచి విముక్తి సాధించేందుకు విశాల ప్రజారాశులను సమీకరిద్దాం!

– ఆకాష్

భారత ప్రభుత్వం మనల్ని నెం-1 ముప్పుగా ప్రకటించింది. సామ్రాజ్యవాదుల క్రియాశీల మద్దతుతో, వారి గైడెన్స్‌లో మనల్ని నిర్మూలించేందుకు అది శత విధాలా ప్రయత్నిస్తోంది. మరోవైపు కృశించిపోతున్న, దోపిడి-పీడనలతో కూడిన ఈ వ్యవస్థ బంధనాల్ని తెంచుకొని భవిష్యత్తులో ఆత్మాభిమానం కలిగిన మానవులుగా బతికేందుకు లక్షలాది పీడిత తాడిత ప్రజలలో మన పోరాటం ఒక నూతన ఆశను రేకెత్తిస్తోంది. ఇటువంటి కీలకమైన సమయంలో "తీవ్రమైన ప్రమాదాలు – అనంతమైన అవకాశాల" కూడలిలో నిలబడి మనం పిఎల్‌జిఏ పదేళ్ల వార్షికోత్సవాలను జరుపుకుంటున్నాం. ఇక్కడ నుంచి మనం మన లక్ష్యం వైపుగా ముందుకు సాగేకొలదీ, ఈ మహత్తర చరిత్ర కూడా మనకు అత్యంత ముఖ్యమైన బోధకురాలు అవుతుంది.

భారత విప్లవ చరిత్రలో మన పార్టీ, ఇతర రెండు మహత్తర ఆయుధాల్ని – సైన్యం, ఐక్యసంఘటన – వాటి ప్రాథమిక దశలలోనే అయినప్పటికీ కలిగి వుండడం ఇదే మొట్టమొదటిసారి.

మన పార్టీ రివిజనిజంతో నిర్ణయాత్మకంగా తెగతెంపులు చేసుకొని, సరియైన విప్లవ పంథాను, సరైన నిర్దేశత్వాన్ని దృఢంగా ఎత్తిపట్టిన గత కూడలి మార్గం నుంచి మనం ఎంత దూరం ప్రయాణించామో ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన సమయం ఇది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో రివిజనిజం అనేది భారత కమ్యూనిస్టు పార్టీలో వూడలు దిగిన రివిజనిజానికి నిస్సందేహంగా ఎంతో తోడ్పడింది. కృశ్చేవ్ రివిజనిజానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక, రాజకీయ పోరాటం సాగించే క్రమంలో ఆనాటి అంతర్జాతీయ పరిస్థితికి చెందిన నిర్దిష్ట లక్షణాలకు అనుగుణంగా వ్యూహం-ఎత్తుగడల్ని కా.మావో రూపొందించాడు. దీంతో ప్రపంచవ్యాపితంగా వున్న నిజమైన విప్లవకారులు చైతన్యవంతులై రివిజనిజాన్ని బహిర్గతం చేసి, సాయుధ వ్యవసాయ విప్లవానికి, దీర్ఘకాల ప్రజాయుద్ధానికి సంబంధించిన సరియైన పంథాను స్థాపించనారంభించారు. మన దేశంలో కూడా కామ్రేడ్స్ సి.ఎం., కె.సి.లు, మరియు ఇతరులు సిపిఐ మరియు సిపిఎంలలో అంతర్గతంగా రెండు పంథాల మధ్య పోరాటాన్ని ఆరంభించారు.

1967 మే 25న కామ్రేడ్ చారు మజుందార్ (సి.ఎం.) నాయకత్వంలో సాగిన నక్సల్బరీ రైతాంగ తిరుగుబాటు ఈ సరియైన పంథాతో సాయుధమై దేశంలోని విశాల ప్రజారాశుల ఆకాంక్షల్ని ప్రతిబింబించింది. సైద్ధాంతిక అవగాహన ఒక భౌతిక శక్తిగా మారింది. ప్రస్తుతం భారత విప్లవ ప్రధాన దిశ స్పష్టమైంది. కొన్ని ఖాళీలు వున్నప్పటికీ కామ్రేడ్ మావో నేతృత్వంలోని చైనా కమ్యూనిస్టు పార్టీ సరియైన గైడెన్స్‌లో 'భారతదేశంలో వసంత మేఘగర్జన' వంటి ఆర్టికల్స్ ద్వారా, ఇతర సైద్ధాంతిక సూచనల ద్వారా సరిచేసుకోవడం జరిగింది.

ఈ సరియైన పంథా, గైడెన్స్‌పై ఆధారపడి 1969 నాటికి భారత విప్లవకారులు ప్రధానంగా రెండు సమాంతర ప్రవంతులుగా – సిపిఐ (ఎం.ఎల్.) (పీపుల్స్‌వార్), ఎంసిసి – స్థిరంగా పనిచేయ నారంభించారు. వారు ఉద్యమపరంగా, నిర్మాణపరంగా, సైనికపరంగా అనేక ఎగుడు, దిగుళ్లుగా ప్రయాణించారు. మన దేశ విప్లవ రాజకీయ చిత్రపటంలో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను స్థాపించారు.

వారు మూడు అద్భుత ఆయుధాల్ని రూపొందించేందుకు కృషి చేశారు – పార్టీ, సైన్యం, ఐక్యసంఘటన. అయితే తమ కర్తవ్యానికి ధీటుగా వారు అభివృద్ధి చెందలేకపోయారు. 2004 సెప్టెంబర్‌లో రెండు ప్రవంతులు – ఎంసిసిఐ మరియు సిపిఐ (ఎం.ఎల్.) (పీపుల్స్‌వార్)లు – ఐక్యం కావడంతో మన కృషిలో గుణాత్మకమైన ముందడుగుకు దారితీసింది. దేశవ్యాప్తంగా కూడా దీని ప్రభావం మనకు కనపడుతుంది. 2007 జనవరిలో జరిగిన మన ఐక్యతా కాంగ్రెస్ – విముక్తి ప్రాంతాల స్థాపన, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా మార్చడం, పిఎల్‌జిఏను పిఎల్ఏగా మార్చడం అనే కర్తవ్యాన్ని ప్రధాన, తక్షణ, కేంద్ర కర్తవ్యంగా ప్రకటించింది. విముక్తి ప్రాంతాన్ని నిర్మించే క్రమంలో, దండకారణ్యంలో జనతన సర్కార్లు రూపుదిద్దుకుంటుండగా, ఝార్ఖండ్, బీహార్ మరియు ఇతర ప్రాంతాలలో కూడా విప్లవ ప్రజా కమిటీలు (ఆర్‌పిసిలు) ముందుకు వస్తున్నాయి. దండకారణ్యంలో జనతన సర్కార్ల, బీహార్, ఝార్ఖండ్‌లలో ఆర్‌పిసిల అనుభవం అనేది – ఆర్థిక, రాజకీయ అభివృద్ధి అసమానంగా వున్న ఒక దేశంలో అత్యంత అనుకూలమైన ప్రాంతాన్ని క్రమపద్ధతిలో ఎంచుకోవడం అనే వ్యూహాత్మక భావన తాలూకు సంశ్లేషణే. మన దేశంలో ఈ వ్యూహాత్మక భావనను మన మహోపాధ్యాయులు కామ్రేడ్స్ సి.ఎం., కె.సి.లు నక్సల్బరీ తిరుగుబాటు క్రమంలో మొట్టమొదటిసారిగా ముందుకు తెచ్చారు.

ఐక్యతా కాంగ్రెస్ జరిగినప్పటి నుంచి ఉన్నతస్థాయి నాయకత్వానికి సంబంధించిన మన నష్టాలు నిజానికి ఎంతో తీవ్రమైనవి. కామ్రేడ్స్ ఆజాద్, పటేల్ సుధాకర్, శాకమూరి అప్పారావు, చంద్రమౌళి, రాజమౌళి మరియు అనేక ఇతర నాయకత్వ కామ్రేడ్స్ అమరులయ్యారు. అనేక మంది జైళ్లలో మగ్గుతున్నారు. ఈ విధంగా మన ఉద్యమాన్ని అణచివేయవచ్చునని శత్రువు ప్రచారం చేస్తున్నాడు. కొన్ని దశాబ్దాల క్రితం శత్రువు కామ్రేడ్ సి.ఎం.ను హత్య చేశాడు. అప్పటి నుంచి దాదాపు మన ఉన్నతస్థాయి నాయకుల్ని అందరినీ – కె.సి., అమూల్యసేన్, చంద్రశేఖర్ దాస్, సరోజ్‌దత్తా, సుశీతల్‌రాయ్ చౌదరి, వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసంలను, ఆ తర్వాత దశాబ్దాలలో కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలను మనం కోల్పోయాం. అయితే ఈ అపార నష్టాలతో మన ఉద్యమం ఆగిపోయిందా? లేదు. ఇందుకు భిన్నంగా మన ఉద్యమం నిరంతరం పెరిగి, విస్తరించి, సంఘటితమై నేటి స్థితికి చేరింది. మన ఉద్యమాన్ని అణచివేయాలనే శత్రువు కలలు కల్లలయ్యాయి.

అయితే మన పార్టీ ఇప్పటికీ చాలా బలమైంది కాదని మనం మరిచిపోరాదు. కాని, భారత రాజ్యం మనల్ని అతి పెద్ద ముప్పుగా

*(తరువాయి భాగం 43వ పేజీలో....)*

# దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గంలో దృఢంగా పురోగమిద్దాం!

# భారత విప్లవాన్ని విజయపథంలో నడిపిద్దాం!

– కంచన్

ప్రియమైన కామ్రేడ్స్!

సోవియట్ యూనియన్ (రష్యా)లో జరిగిన విప్లవంతో సార్వత్రిక తిరుగుబాటు అనే పదబంధం ముడిపడి ఉంది. దీర్ఘకాల ప్రజాయుద్ధం గురించి మనకు తెలిసిందే. దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గంలో మన విప్లవం సాగుతోంది. సార్వత్రిక తిరుగుబాటుకు, దీర్ఘకాల ప్రజాయుద్ధానికి తేడా ఉంది. దీని గురించి తెలుసుకునే ముందు పారిస్ కమ్యూన్ గురించి కూడా కొంచెం తడమాల్సి ఉంటుంది. ఫ్రాన్స్ దేశం రాజధాని పారిస్ అనేది మనకు తెలిసిందే. పారిస్‌లోని కార్మికవర్గం జాతీయ భద్రతా బలగాల (నేషనల్ గార్డ్స్)తో సమైక్యమై పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది. రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంది. అక్కడ కార్మికవర్గ నియంతృత్వాన్ని ఏర్పర్చింది. కాని అది మూడు నెలలలోనే పతనమైపోయింది. పాత పెట్టుబడిదారీ రాజ్యయంత్రాంగాన్ని ధ్వంసం చేయకపోవడమే దానికి ప్రధాన కారణం. పెట్టుబడిదారులు పారిస్ నగరానికి వెలుపల ఇతర పెట్టుబడిదారీ దేశాల మద్దతుతో విప్లవ ప్రతీఘాతుక యుద్ధానికి పథకాన్ని రూపొందించుకొని నగరంపై దాడి చేశారు. పారిస్ కార్మికవర్గం, ఇతర పీడిత వర్గాలు, సెక్షన్లు తమ అధికారాన్ని నిలుపుకోవడం కోసం 7 రోజుల పాటు పోరాడారు. తమ చివరి శ్వాస వరకూ భీషణంగా పోరాడి వేలాది మంది నేలకొరిగారు. చివరికి పారిస్ కమ్యూన్ తిరుగుబాటు ఓటమికి గురైంది.

ఈ విప్లవం ద్వారా కార్మికవర్గం పెద్ద పాఠాన్ని నేర్చుకుంది. కార్మికవర్గానికి తనదైన, సుశిక్షితమైన ఎర్రసైన్యం లేకుండా విప్లవాన్ని విజయవంతం చేయడం, దాన్ని నిలుపుకోవడం సాధ్యం కాదనేది స్పష్టమైంది. ఎర్రసైన్యం బలంతోనే రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకోవడం, దాని బలంతోనే అధికారం నిలుపుకోవడం సాధ్యమవుతుందనేది రుజువైంది. విప్లవ విజయం తర్వాత కూడా ఎర్రసైన్యం ఆయుధాలను వదలకుండా సోషలిజం–కమ్యూనిజం సాధించేంత వరకూ, సామ్రాజ్యవాదం ఈ భూమండలంపై అంతమయ్యేంత వరకూ, మొత్తం ప్రపంచంలో పీడిత ప్రజల అధికారం ఏర్పడేంత వరకూ కార్మికవర్గం ఒక సైన్యంగా పోరాటాన్ని కొనసాగించాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్మికవర్గ రాజకీయాలతో ఎర్రసైన్యాన్ని నిరంతరం చైతన్యవంతం చేస్తూనే ఉండాలి. తాను ఎందుకోసం పోరాడుతున్నానో ఎర్రసైన్యానికి కూడా అర్థం కావాలి.

రష్యాలో లెనిన్, స్టాలిన్‌ల నేతృత్వంలో సార్వత్రిక తిరుగుబాటు మార్గంలో విప్లవం విజయవంతమయ్యింది. అక్టోబర్ విప్లవంగా ఇది ప్రసిద్ధి కెక్కింది. సార్వత్రిక తిరుగుబాటు అంటే ఎలా ఉంటుంది? ఈ మార్గంలో మొట్టమొదటనే శత్రువుకు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రకటించడం అనేది ఉండదు. వ్యవస్థను మార్చుతాం, మీ అధికారాన్ని గుంజుకుంటాం, మీ అధికారాన్ని కూలదోస్తాం అని ప్రకటించడం అనేది ఉండదు. కార్మికవర్గ అగ్రగామి దళం (పార్టీ) వివిధ డిమాండ్ల ద్వారా, వివిధ ఆందోళనల ద్వారా విశాల కార్మిక సమూహాలను సంఘటితం చేస్తుంది. వివిధ పీడిత వర్గాలను, సెక్షన్లను సంఘటితం చేస్తుంది. సమ్మె, బారికేడ్లు కట్టడం, దిగ్బంధనం మొదలైన ఆందోళనల ద్వారా కార్మికవర్గాన్ని యుద్ధంలో సుశిక్షితం చేస్తూ కార్మికవర్గ సైన్యాన్ని – రెడ్‌ఆర్మీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా, జాతీయంగా విప్లవానికి అనుకూల పరిస్థితి ఏర్పడినప్పుడు తక్షణం తిరుగుబాటు చేస్తుంది. పెట్టుబడిదారీ వర్గాన్ని కూలదోసి కార్మికవర్గం అధికారాన్ని హస్తగతం చేసుకుంటుంది.

ఇది త్వరగా తేలిపోయే యుద్ధంగా ఉంటుంది. ఇది నగరాల్లో జరిగే తిరుగుబాటుగా ఉంటుంది. దోపిడి పాలకవర్గాల అధికార కేంద్రాలపైనే ఈ తిరుగుబాటు జరుగుతుంది. పార్టీ నిర్ణయించిన పథకం ప్రకారం అనుకున్న టార్గెట్లపై, అధికార వర్గం ఉండే కేంద్రాలపై, సైనిక హెడ్‌క్వార్టర్స్‌పై, కమ్యూనికేషన్ కేంద్రాలపై ఎర్రసైనిక దళాలు దాడి చేస్తాయి. కమ్యూనికేషన్ కేంద్రాలను పార్టీ తన చేతిలోకి తీసుకొని అన్ని కేంద్రాలపై ఎర్రసైనిక దళాల దాడుల్ని సమన్వయిస్తుంది. బూర్జువా ప్రభుత్వంలోని సైన్యంలో ఒక ప్రధాన భాగాన్ని తన వైపుకు వచ్చేలా చేసుకుంటుంది. నగరంలోని కీలక వ్యూహాత్మక ప్రాంతాలను హస్తగతం చేసుకుంటుంది. తద్వారా బూర్జువా వర్గాన్ని కూలదోసి కార్మికవర్గం అధికారం హస్తగతం చేసుకుంటుంది. మొదట నగరాల్ని, పట్టణాల్ని హస్తగతం చేసుకొని ఆ తర్వాత విశాల గ్రామీణ ప్రాంతాల్ని తన అదుపులోకి తెచ్చుకుంటుంది.

రష్యాలో కార్మికవర్గ తిరుగుబాటు గురించి జాన్ రీడ్ 'ప్రపంచాన్ని కుదిపివేసిన ఆ పది రోజులు' గ్రంథంలో కళ్లకు కట్టినట్లుగా చిత్రించాడు. ఇటువంటి తిరుగుబాటులో వెనక్కి తగ్గేందుకు ఎటువంటి అవకాశం ఉండదు. అఫెన్సివ్‌కు మాత్రమే అందులో స్థానం ఉంటుంది. ఆత్మరక్షణ చేసుకునే సమస్యనే ముందుకు రాదు. ఆత్మరక్షణ గురించి ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చిందంటే అది కార్మికవర్గ వినాశనానికే దారితీస్తుంది. బూర్జువా వర్గాన్ని కూలదోయడమా లేదా తాను

*(తరువాయి భాగం 37వ పేజీలో....)*

# దోపిడీ పాలకవర్గాల 'ఆపరేషన్ గ్రీన్ హంట్'ను ఓడిద్దాం!

# గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేద్దాం!

### పెద్దయెత్తున యువతీ, యువకులను రిక్రూట్ చేసుకునే క్యాంపెయిన్‌ను చేపట్టి పిఎల్‌జిఏను పిఎల్ఏగా మార్చుదాం!

**– ఈఆర్‌సి**

**కామ్రేడ్స్! మిత్రులారా!**

డిసెంబర్ 2, 2010 నాటికి పిఎల్‌జిఏ ప్రస్థానానికి పది సంవత్సరాలు నిండుతుంది. ఈ పదేళ్లలో పిఎల్‌జిఏ అనేక మెలికల్ని-మలుపుల్ని, ఎగుడు-దిగుళ్లను దాటుకుంటూ, శత్రువు సాగిస్తున్న తీవ్రమైన ''చుట్టివేత-నిర్మూలన'' క్యాంపెయిన్‌ను ఎదుర్కొంటూ ప్రయాణించింది. అది ఈ పది సంవత్సరాలలో రెగ్యులర్ గెరిల్లా దళాల నుంచి ప్లాటూన్, కంపెనీ స్థాయి వరకు సంఘటితం చేస్తూ బెటాలియన్ ఫార్మేషన్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నది. శత్రువుతో వందలాది చిన్న-పెద్దా పోరాటాలలో శత్రువు కళ్లలో మట్టిగొడుతూ సాధించిన విజయాలు, అనేక పోరాటాలలో పొందిన ఓటముల నుంచి గుణపాఠాలు నేర్చుకోవటం ద్వారానే పిఎల్‌జిఏ క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. శత్రువు నుంచి ఎదురయ్యే తీవ్రమైన సవాళ్లను పోరాటం ద్వారానే ఎదుర్కొంటూ, ప్రత్యక్ష అనుభవం ద్వారా యుద్ధ కళను నేర్చుకుంటూ, అందులో అది దక్షతను సంపాదించుకుంటోంది. క్రమంగా దృఢతరమవుతోంది. శత్రువుతో గట్టిగా తలపడడం ద్వారానే పోరాటాన్ని క్రమంగా అభివృద్ధి చేస్తున్నది. ఈ విధంగా నిదానంగానే అయినా సరియైన క్రమంలో ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ నినాదాన్ని పరిపూర్తి చేసే దిశలో పురోగమిస్తోంది.

గత పది సంవత్సరాలలో ఈస్ట్ రీజియన్ ప్రాంతంలో సరండా-1, సరండా-2ల నుంచి లఖీసరాయ్-కజరా వరకు ఆంబుష్‌లు, చంద్రపురా, గిరిడి, జహనాబాద్‌ల నుంచి నయాగఢ్, సిల్దా వరకు రెయిడ్లలో శత్రు బలగాలతో సాహసోపేతంగా పోరాడుతూ వందలాది పోలీసులను నిర్మూలించి, వందలాది ఆయుధాలను పిఎల్‌జిఏ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ దాడులను విజయవంతం చేసే క్రమంలో వివిధ స్థాయిలకు చెందిన అనేక మంది వీర కమాండర్లు, పోరాటయోధులు, జన్ మిలీషియా కామ్రేడ్స్, విప్లవ ప్రజలు తమ అమూల్యమైన ప్రాణాలను ధారపోశారు. వారందరికీ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిద్దాం. వారి ఆశయసాధన కోసం, వారి కలల్ని నిజం చేసేందుకు ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.

**శత్రువు సాగించే 'ఆపరేషన్ గ్రీన్ హంట్' అసలు ఉద్దేశ్యం, నిరాటంకంగా తూర్పు-మధ్య భారతంలోని సంపదల్ని కొల్లగొట్టడమే**

2004లో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆవిర్భావంతో శత్రు వర్గాలకు నిద్ర కరువైంది. నాటి నుంచే దోపిడీ పాలకవర్గాలకు ప్రాతినిధ్యం వహించే పార్టీలకు, ప్రభుత్వాలకు మన పార్టీ ఒక సవాల్‌గా నిలిచింది. అందువల్లనే ఆ సమయంలోనే కేంద్ర ప్రభుత్వం, దాని ప్రధాన మంత్రి మన్‌మోహన్ సింగ్ 'మన పార్టీ దేశ ఆంతరంగిక భద్రతకు అతిపెద్ద ప్రమాదం' అని ప్రకటించారు. మన పార్టీని ఒక టెర్రరిస్టు సంస్థగా ప్రకటించి నిషేధించారు. విప్లవోద్యమ అణచివేతకు చుట్టివేత-అణచివేత క్యాంపెయిన్లలో గుణాత్మక మార్పు తీసుకొచ్చారు. ఆనాటి నుంచి చుట్టివేత-నిర్మూలనా క్యాంపెయిన్లు నిరంతరాయంగా నడుస్తున్నాయి.

సోనియా, మన్‌మోహన్ సింగ్ నేతృత్వంలో యుపిఏ తిరిగి రెండవసారి అధికారంలోకి రాగానే కేంద్ర హోంమంత్రి చిదంబరం నాయకత్వంలో విప్లవోద్యమంపై పెద్దయెత్తున బహుముఖ దాడి వ్యూహాన్ని తీవ్రతరం చేసింది. దీని నిర్దిష్ట రూపంగా 'ఆపరేషన్ గ్రీన్ హంట్' నడిస్తున్నది. భారత విప్లవోద్యమాన్ని అణచివేయటం కోసం ఇప్పటి వరకూ పాలకవర్గాలు సాగించిన దాడి వ్యూహాలన్నింటి కన్నా గ్రీన్ హంట్ దాడి వ్యూహం అత్యంత దూకుడు స్వభావాన్ని కలిగి ఉన్నది. 2009 మధ్య నుంచి సాగుతున్న ఈ దాడి విస్తృతమైంది, దేశవ్యాప్తమైంది, తీవ్రమైనది, మోసపూరితమైనది, కేంద్రీకృతమైంది, దీర్ఘకాలికమైంది. విప్లవోద్యమం నుంచి ఎదురవుతున్న అన్ని రకాల సవాళ్లను దృష్టిలో ఉంచుకొని పాలకవర్గాలు తమ వ్యూహంలో అవసరమైన మార్పులు చేసుకున్నాయి. అందులో భాగంగానే అవి మనకు బలమైన గ్రామీణ ప్రాంతాలపై, గెరిల్లాజోన్లపై, ప్రత్యేకించి దండకారణ్యం, ఝార్ఖండ్, లాల్‌గఢ్, నారాయణపట్నా, ఒడిషా మొదలైన ప్రాంతాలపై ఈ దాడిని కేంద్రీకరించి సాగిస్తున్నాయి. ఈ దాడి క్రూరమైన అమెరికా సామ్రాజ్యవాదం రూపొందించిన కౌంటర్ ఇన్‌సర్జెన్సీ, కౌంటర్ గెరిల్లా వార్‌ఫేర్ సిద్ధాంతంపై ఆధారపడి సాగుతున్నది. ఇది కేంద్రీకృత కమాండ్ నాయకత్వంలో వ్యూహాత్మక బలగాల (స్పెషల్ పోలీసు, అర్థసైనిక బలగాలు, ఎస్ఏఎఫ్, కోబ్రా, భారత సైన్యంలో ప్రత్యేక బలగాలు) ద్వారా అత్యంత క్రూరంగా, అత్యంత మోసపూరితంగా నడుస్తున్నది. వివిధ రకాల స్పెషల్ బలగాల పగ్గాలు భారతీయ సేన చేతుల్లోకి వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఆపరేషన్‌ను నడపడం కోసం సైనికాధికారులు సలహాదార్లుగా నియమించబడ్డారు. గాయపడినవారిని తీసుకెళ్లే పేరుతో హెలికాప్టర్లను మోహరించారు. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపవచ్చునని, పరోక్షంగా సైన్యానికి వైమానిక దాడులకు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. దండకారణ్యంలో మొదటి రౌండ్ సైనిక బలగాల మోహరింపుకు పథకం రూపొందింది. ఈ విధంగా ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో పాలకవర్గాలు సాగిస్తున్న దమనకాండ, హింసాకాండ 'ప్రజలపై ప్రభుత్వం యుద్ధం'గా పూర్తిగా బహిర్గతమైంది.

సామ్రాజ్యవాదానికి నమ్మినబంట్లు సోనియా, మన్‌మోహన్ సింగ్, చిదంబరం ముఠా ఆపరేషన్ గ్రీన్ హంట్ ద్వారా మావోయిస్టులను

నిర్మూలించాలనే దాని వెనక అసలు ఉద్దేశ్యం ఏమిటి? నిజానికి మన పార్టీ సిపిఐ (మావోయిస్టు) నేతృత్వంలో ఎక్కడైతే ప్రజాయుద్ధం సాగుతున్నదో అక్కడే పెద్దయెత్తున ఖనిజ సంపదలు ఉన్నాయి. పశ్చిమబెంగాల్‌లోని బాంకుడా, పురులియా, పశ్చిమ మేదినీపూర్ నుంచి ఝార్ఖండ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వరకూ 1200 కి.మీ. పొడవున్న ఉన్న ప్రాంతం ప్రాకృతిక సంపదలతో నిండి ఉంది. టాటా, బిర్లా, మిత్తల్, ఎస్సార్, రూంగ్‌టా, జిందల్, వేదాంత మరియు పోస్కో మొదలైన దోపిడిదార్ల కంపెనీలు మన దేశంలోని ఖనిజ సంపదలన్నింటినీ దోచుకునే పథకాన్ని రూపొందించాయి. తమ దోపిడికి ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నాయి. హోంమంత్రి చిదంబరం మల్టీనేషనల్ కంపెనీ వేదాంత మైనింగ్ కార్పొరేషన్ బోర్డు సభ్యుడనేది అందరికీ తెలిసిందే. ఈ కంపెనీ ఒడిషాలో బాక్సైట్ గనుల తవ్వకాలు జరుపుతూ లక్షలాది ఆదివాసీ ప్రజల జీవితాల్ని నాశనం గావించింది. సామ్రాజ్యవాదుల ఈ దోపిడి విధానాల వల్ల ఈ ప్రజలు నిర్వాశితులయ్యారు. జీవన్మరణ సమస్యలలో చిక్కుకుపోయిన ప్రజలు ప్రజాయుద్ధంలో భాగం అవుతున్నారు. దీనివల్ల ఖనిజసంపదల్ని తీసుకొని వెళ్లడం సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్లకు కష్టంగా మారింది. మన పార్టీ నేతృత్వంలో సాగుతున్న ప్రజాయుద్ధాన్ని, ప్రజా ప్రతిఘటనా పోరాటాల్ని రూపుమాపగలిగితేనే వాళ్లు ఆ సంపదల్ని కొల్లగొట్టుకపోవడం సాధ్యమవుతుంది. దీనికోసం ఒక పథకం ప్రకారం దోపిడి వర్గాలు తమ యజమాని అమెరికా సామ్రాజ్యవాదం సలహాతో మన పార్టీపై నిషేధం విధించి, పెద్దయెత్తున అణచివేత క్యాంపెయిన్ సాగిస్తున్నాయి. ఆపరేషన్ గ్రీన్ హంట్‌లో భాగంగా విప్లవ నాయకుల్ని, కార్యకర్తలను, సానుభూతిపరులను బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య గావించడం, మహిళల్ని సామూహికంగా అత్యాచారం చేయడం, అరెస్టు చేసి జైళ్లకు పంపడం, విప్లవోద్యమానికి మద్దతునిచ్చే మేధావులను, ఇతరులను వదలకుండా వేధించడమే ఇందుకు స్పష్టమైన నిదర్శనం.

క్రూరమైన ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా ఒకవైపు మన పిఎల్‌జిఏ వీరయోధులు తాడిమెట్ల, లఖీసరాయ్-కజరా, సిల్దా వంటి వీరోచిత ఎదురుదాడి చర్యల్ని నిర్వహించి శత్రు బలగాలను గట్టిదెబ్బతీసి దోపిడి పాలకవర్గాల దుష్టతలంపులను ధ్వంసం చేశారు. మరోవైపు జన్ మిలీషియా, పీడిత ప్రజలు సైతం ఈ అమానవీయమైన పోలీసు జులుం, దమనకాండ-అత్యాచారాలను ప్రతిచోటా ప్రతిఘటించారు. దీంతోపాటు వివిధ శ్రామిక సెక్షన్లు, మేధావులు కూడా విస్తృతంగా ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను వ్యతిరేకించారు.

అయితే ఈ ప్రతిఘటనతోనే దోపిడి పాలకవర్గాలు తమ ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను బంద్ చేసుకుంటారనేది ఏమీ లేదు. వాళ్లు దానిని మరింత క్రూరంగా, పాశవికంగా కొనసాగిస్తారు. దీనిని ఓడించటం కోసం మన కమీషన్లు, కమాండ్లు తమ శక్తి, దక్షతను పెంపొందించుకోవటం అవసరం. శత్రువును దెబ్బతీసే విధంగా, వాడిని ఓడించే విధంగా గెరిల్లా ఎత్తుగడల్ని అభివృద్ధి చేసుకోవాలి. గెరిల్లా ఎత్తుగడల్ని దృఢంగా, సృజనాత్మకంగా అమలు చేయాలి. సమయానుకూలంగా పిఎల్‌జిఏ బలగాలను కేంద్రీకరణ-వికేంద్రీకరణ చేస్తూ తమ పోరాట లక్ష్యాలను సాధించాలి. ఎత్తుగడలు వెసులుబాటును కలిగి ఉండాలి. శత్రువు ఒత్తిడికి గురై తప్పులు చేయరాదు. నిరాశా-నిస్పృహలు, ఓటమివాదం మనలో ప్రవేశించకూడదనేది ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి. విజయం సాధించినప్పుడు శత్రువును తక్కువగా అంచనా వేయడం, ఆత్మసంతృప్తికి గురికావడం సరికాదు. పిఎల్‌జిఏలోని బలహీనతల్ని తొలగించుకోవాలి. తప్పుడు పనిపద్ధతులను తక్షణం వదులుకోవాలి. కఠిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు మనం సిద్ధం కావాలి. త్యాగం చేసేందుకు వెనకాడరాదు. ధైర్యసాహసాలతో కొట్లాడాలి. గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేయాలి.

జన్ మిలీషియాను కూడా మనం తయారు చేసుకోవాలి. ప్రజలను మిలీషియా రూపంలో పెద్ద ఎత్తున సాయుధం చేయడం ద్వారానే వివిధ స్థాయిల్లోని విప్లవ ప్రజా అధికార సంస్థల్ని కాపాడుకోవడం సాధ్యమవుతుంది. ఇందుకోసం వారికి రాజకీయ-సైనిక శిక్షణ ఇవ్వాలి. మిలీషియా క్రమశిక్షణను మరింతగా పెంపొందిస్తూ పోరాట దక్షతను నిరంతరం అభివృద్ధి చేయాలి. ప్రత్యేకించి వివిధ స్థాయిల కమిటీలు, కమీషన్లు, కమాండ్లు దీనిపై దృష్టిని కేంద్రీకరించాలి. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే పిఎల్‌జిఏ అభివృద్ధికి అవరోధం ఏర్పడుతుంది. యుద్ధంలో పిఎల్‌జిఏ ఒంటరి అయిపోతుంది.

## ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటనా పోరాటాల్ని, ప్రజాయుద్ధాన్ని మరింత తీవ్రతరం చేద్దాం

ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను వివిధ ప్రాంతాలలో విప్లవ ప్రజలు విస్తృతంగా ప్రతిఘటిస్తున్నారు. ప్రత్యేకించి, లాల్‌గఢ్, నారాయణపట్నా ప్రజలు గత రెండు సంవత్సరాలుగా పోలీసు జులుంను దృఢంగా, సాయుధంగా ప్రతిఘటిస్తూ వస్తున్నారు. ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను కూడా ప్రతిఘటిస్తున్నారు. లాల్‌గఢ్, నారాయణపట్నా వీర ప్రజానీకపు ప్రతిఘటనా నమూనాను ప్రతి చోటా మనం అమలు చేస్తూ, విస్తృతం చేస్తూ దాన్ని మరింత అభివృద్ధి చేయాలి.

సామ్రాజ్యవాదుల నిర్దేశిత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే ప్రయోగించబడుతున్న ఎల్ఐసి విధానం స్వరూపాన్ని, మోసపూరిత (బహిరంగ-రహస్య) యుద్ధాన్ని, బూటకపు సంస్కరణల్ని, కౌన్సిలింగ్‌ను, ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్ గురించి విశాల ప్రజారాశులకు అర్థం చేయించేందుకు పార్టీ, పిఎల్‌జిఏ, వివిధ ప్రజాసంఘాలు కృషి చేయాలి. పీడిత వర్గచైతన్యాన్ని, శత్రువు పట్ల వర్గకసిని, ఆగ్రహాన్ని పెంపొందించాలి. ప్రజల ఐక్యతను నిలబెట్టాలి. శత్రువును శత్రువులాగా చూడడం నేర్పాలి. ఈ విషయాలు ప్రజలకు అర్థం కాని పక్షంలో శత్రువుకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతంగా పోరాడడం సాధ్యం కాదు. తమ విముక్తి కోసం, తమ వర్గం కోసం న్యాయమైన ప్రజాయుద్ధంలో భాగస్వాములు కావడమనేది జీవితంలో ఒక భాగమని అర్థం చేసుకొనే చైతన్యాన్ని ప్రజల్లో అభివృద్ధి చేయాలి. తమ మౌలిక సమస్యల పరిష్కారం, ఉజ్వలమైన భవిష్యత్తు ప్రజాయుద్ధంలోనే చూసే విధంగా ప్రజలకు శిక్షణ గరపాలి. ప్రజాయుద్ధ నిర్మాణాలలో (జన్ మిలీషియా, పిఎల్‌జిఏ, ఆర్‌పిసి, వివిధ ప్రజాసంఘాలు, పార్టీ...) ప్రజల్ని సంఘటితం చేస్తూ వారిలో దాగివున్న వీరత్వాన్ని వెలికితీయాలి. శత్రువుకు ప్రజల మద్దతు అందకుండా చేసేటువంటి పద్ధతుల్ని

సృజనాత్మకంగా అభివృద్ధి చేయాలి. వీటి ద్వారా శత్రువు కుట్రపూరిత పద్ధతుల్ని విఫలం చేయాలి. ఆకలి చావులు, నిరుద్యోగం, అవినీతితో సహా ప్రజల దైనందిన సమస్యలపై, అవసరమైన ముఖ్యమైన సమస్యలపై, మౌలిక సమస్యలపై ప్రజా ఆందోళనల్ని తీవ్రతరం చేయాలి. మన దేశ ఖనిజ సంపదల్ని సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులకు పూర్తిగా దోచిపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకుంటున్న ఒప్పందాలకు (ఎంఒయు) వ్యతిరేకంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్రతరమవుతున్న సామ్రాజ్యవాద సంక్షోభం మన దేశంపై వేస్తున్న ప్రతికూల ప్రభావానికి వ్యతిరేకంగా, భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో ప్రజలు పెద్దయెత్తున సంఘటితం చేయాలి.

కామ్రేడ్స్! మన పిఎల్‌జిఏ పోరాటం నుంచే ఉద్భవించింది. పోరాడుతూనే అది అభివృద్ధి అయ్యింది. అనేక స్పెషల్ బలగాలను ఓడించే పద్ధతుల్ని కూడా పోరాట క్రమంలోనే నేర్చుకుంది. ప్రజాయుద్ధాన్ని మరింత ఉన్నతస్థాయికి అభివృద్ధి చేస్తూ భారత సైన్యాలను సైతం ఓడించే పద్ధతుల్ని కూడా పోరాటం ద్వారానే తప్పనిసరిగా నేర్చుకుంటుంది. దండకారణ్యంలో సల్వాజుడుం, ఝార్ఖండ్‌లో సేంద్ర, నాగరిక్ సురక్షా సమితి, గ్రామ రక్షా దళ్, పశ్చిమ బెంగాల్‌లో హర్మద్ వాహినిలను ఓడించడం ద్వారా మన పిఎల్‌జిఏ ఉక్కులా దృఢంగా తయారైంది. ప్రజలు పోరాటంలో అన్ని రకాలుగా భాగస్వాములవుతున్నారు. ఈ ప్రజాపునాదిపై ఆధారపడడం ద్వారానే పిఎల్‌జిఏ వాసిలోనూ, రాశిలోనూ అభివృద్ధి చెందగలదు. ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఓడించగలుగుతుంది. ప్రజలే చరిత్ర నిర్మాతలు. అంతిమ విజయం తప్పనిసరిగా ప్రజలదే! ★

---

*(75వ పేజీ తరువాయి భాగం....)*

సిద్ధాంతాన్ని భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడంలో భాగంగా ఈ నాలుగు ప్రాంతాల్లోని విశాల ప్రజానీకాన్ని వర్గ పోరాటంలో, ప్రజాయుద్ధంలో సమీకరించడానికి వీలుగా నిరంతరం పోరాట, నిర్మాణ రూపాలను (ఎత్తుగడలను) అభివృద్ధి చేయాలి.

భారతదేశ నిర్దిష్ట పరిస్థితులను మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంత నియమాలను మెరుగ్గా అన్వయించడంలో భాగంగా మనం ఒక విషయాన్ని స్పష్టం చేసుకోవాలి. గెరిల్లా యుద్ధం మొబైల్ యుద్ధంగా ఎదిగి, విప్లవ స్థావరాల్ని స్థాపించుకోకుంటే గెరిల్లా యుద్ధం దీర్ఘకాలం పాటు నిలదొక్కుకోలేదు అనే మావోయిస్టు ప్రజాయుద్ధ నియమాన్ని, భారతదేశ నిర్దిష్ట పరిస్థితుల రీత్యా (శత్రువు బలసంపన్నుడైనందున) మన దేశంలో గెరిల్లా జోన్ దశలోనే ఉద్యమాలు దీర్ఘకాలం కొనసాగాల్సి ఉంటుంది అనే సూత్రీకరణను/భావనను మనం సరిగ్గా అర్థం చేసుకోవడం అవసరం. వీటి మధ్య వైరుధ్యం లేకుండా చూసుకోవాలి.

మైదాన ప్రాంతాలకు, అటవి ప్రాంతాలకు మధ్యనున్న అంతస్సంబంధాలనూ; వ్యూహాత్మక ప్రాంతాలకూ – ఇతర ప్రాంతాలకు నడుమనున్న అంతస్సంబంధాలనూ సరిగా అర్థం చేసుకుని మైదాన ప్రాంతాలకు దన్నుగా అటవీ ప్రాంతాల్లో ప్రజాసైన్యాన్ని నిర్మించి, విప్లవ స్థావరాల్ని నిర్మిస్తే, ఈ స్థావరాల ఆధారంగా మైదాన ప్రాంతాల్లో గెరిల్లా యుద్ధాన్ని దీర్ఘకాలం పాటు కొనసాగించగలుగుతాము. వ్యూహాత్మక ప్రాంతాలను, విప్లవ స్థావరాలను వెనుకతట్టుగా ఉపయోగించుకోవడం ద్వారా మైదాన ప్రాంతాల్లో గెరిల్లా యుద్ధం సాగించే గెరిల్లా బలగాలు అవసరమైన సందర్భాల్లో ఈ ప్రాంతాలకు రిట్రీట్ అయ్యే ఎత్తుగడలను అనుసరించవచ్చు. గెరిల్లా జోన్ల ఆధారంగా బేస్ ఏరియాలను నిర్మించడం, బేస్ ఏరియా ఆధారంగా గెరిల్లా జోన్లను నిర్మించడం ద్వారానే గెరిల్లా జోన్లలో దీర్ఘకాలం గెరిల్లా యుద్ధాన్ని సాగించవచ్చు. అందుకోసం అటవీ ప్రాంతాలను, వాటి పక్కనున్న మైదాన ప్రాంతాలను కలిపి ఒకే యూనిట్‌గా పరిగణించి యుద్ధాన్ని నిర్వహించాలి. (అంటే ఎన్‌టి, ఏపి, ఏఒబి, డికెలను కలిపి సెంట్రల్ రీజియన్‌గా ఆర్గనైజ్ చేసినట్లు) అటవీ ప్రాంతాల్లో కంపెనీల, బెటాలియన్ల, బ్రిగేడ్ల ఆధారంగా గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేస్తే, మైదాన ప్రాంతాల్లో సెక్షన్ల (దళాల), ప్లాటూన్ల, యాక్షన్ టీముల ఆధారంగా దీర్ఘకాలం గెరిల్లా యుద్ధం కొనసాగించవచ్చు. దీనికి భిన్నంగా పోతే అటు అటవీ ప్రాంతాల్లోనూ, ఇటు మైదాన ప్రాంతాల్లోనూ దీర్ఘకాలం చిన్నసైజ్ యూనిట్లతో గెరిల్లా యుద్ధం సాగిస్తే నిలదొక్కుకోలేం, అంతిమంగా ఓటమి పాలవుతాం.

సామ్రాజ్యవాద – కార్మికవర్గ విప్లవాల యుగంలో సమకాలీన ప్రపంచంలో/అంతర్జాతీయ రంగంలో మౌలిక వైరుధ్యాలు పదునెక్కుతున్నాయి. కాలంచెల్లిన అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థ ఉన్న భారతదేశంలో ప్రముఖ వైరుధ్యాలన్నీ తీవ్రతరమౌతున్నాయి. ఫలితంగా విప్లవ పరిస్థితి విప్లవానికి అనుకూలంగానే మారుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజాయుద్ధాన్ని సరైన రాజకీయ, మిలటరీ ఎత్తుగడలతో చాకచక్యంగా నడపడమే కీలకమైన విషయం. అందుకోసం పిఎల్‌జిఏ దశాబ్ది వుత్సవాల సందర్భంగా 20వ శతాబ్దంలో విజయవంతమైన రష్యా, చైనా, వియత్నాం విప్లవాల అనుభవాలను, విఫలమైన చిలీ, కంపూచియా, నికరాగువా, పెరూ విప్లవాల అనుభవాలను, 21వ శతాబ్దంలో ప్రపంచ కార్మికవర్గానికి, పీడిత జాతులకు, ప్రజలకు ప్రేరణగా నిలిచి, విజయానికి అంచుల వరకు వెళ్లి మితవాద అవకాశవాదానికి బలయి వెనుకంజ వేసిన నేపాల్ విప్లవ అనుభవాలను, 11 ఏళ్లపాటు విముక్తి ప్రాంతాలను నడిపి చివరకు అంతర్జాతీయ శక్తుల మద్దతుతో శ్రీలంక ప్రభుత్వం సాగించిన పూర్తిస్థాయి యుద్ధంలో నిలవలేక తుడిచిపెట్టుకపోయిన ఎల్‌టిటిఈ అనుభవాల్ని, అతివాద, మితవాద పొరపాట్లను అధిగమిస్తూ దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఫిలిప్పైన్స్ విప్లవ అనుభవాలను లోతుగా అధ్యయనం చేద్దాం. ఈ అధ్యయనం ద్వారా మన దేశంలో విప్లవం నేడు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడం కోసం ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని మెరుగ్గా అన్వయిద్దాం. ఈ అన్వయం ద్వారా భారతదేశ విప్లవ విజయానికి తోడ్పడేలా ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఈ క్రమంలో 21వ శతాబ్దంలో విప్లవాల్ని విజయవంతం చేసే వ్యూహం-ఎత్తుగడల్ని అభివృద్ధి చేద్దాం. ★

# ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికీ ప్రజా రాజ్యాధికారానికీ గల గతితార్కిక సంబంధాన్ని అర్థం చేసుకుంటూ ప్రజాయుద్ధం ద్వారా రాజ్యాధికార సమస్యను పరిష్కరిద్దాం!

– సోను

ప్రియమైన కామ్రేడ్స్!

2004 సెప్టెంబర్ 21న సిపిఐ (మావోయిస్టు) ఆవిర్భవించినప్పటి నుంచి దేశంలోని మూడవ (1/3) వంతు జిల్లాల్లో మావోయిస్టు ఉద్యమం విస్తరించిందనీ, పశ్చిమబెంగాల్‌లోని లాల్‌గఢ్ నుండి ఝార్ఖండ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వరకు 'లాల్‌గలియారా'గా రూపొందనున్నదనీ పాలకవర్గాలు అదిరిపడుతున్నాయి. భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ 2005 నుంచి అనేక సందర్భాలలో "దేశ అంతర్గత భద్రతకు వామపక్ష ఉగ్రవాదమే అతి పెద్ద ప్రమాదకర శక్తి అనీ" "ఇది ఒక వైరస్‌లా విస్తరిస్తోందనీ" హెచ్చరికలు చేస్తున్నాడు. నిజానికి మన గెరిల్లాజోన్లలో ప్రజలు శత్రువు అధికారం కూలదోసిన చోట గ్రామస్థాయి నుంచి ప్రత్యామ్నాయ విప్లవ ప్రజా సంస్థలను నిర్మాణం చేసుకోవటం, క్రమక్రమంగా వాటిని అభివృద్ధి చేసుకోవటం పాలకవర్గాలకు మింగుడు పడని విషయంగా మారింది. బీజరూపంలోని ఈ రాజ్యాధికార అంగాల్ని ధ్వంసం చేయకుండా తమ దోపిడిని యథేచ్ఛగా సాగించడం సాధ్యం కాదనే నిర్ధారణకు వచ్చి, మావోయిస్టు ఉద్యమాన్ని రూపుమాపేందుకు పాలకవర్గాలు అనేక రాజకీయ, సైనిక వ్యూహాలతో ఉద్యమ అణచివేతకు తీవ్రంగా పూనుకున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్–ఝార్ఖండ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్, ఎఒబి, దండకారణ్యాలలో రూపొందుతున్న ప్రజా రాజ్యాధికార సంస్థలకూ పిఎల్‌జిఏకీ ఉన్న గతితార్కిక సంబంధాన్ని అర్థం చేసుకుంటూ ప్రజాయుద్ధం ద్వారా రాజ్యాధికార సమస్యను పరిష్కరించే ముఖ్యమైన కర్తవ్యంపై మన పిఎల్‌జిఏ మరింతగా దృష్టి సారించాల్సిన అవసరం ముందుకు వచ్చింది. పిఎల్‌జిఏ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా దీన్ని గురించి కొంత చర్చించుకుందాం.

భారత విప్లవోద్యమాన్ని రూపుమాపేందుకై 2009 రెండవ భాగం నుంచి దోపిడీ పాలకవర్గాలు తలపెట్టిన 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' ఫాసిస్టు దాడులను ప్రతిఘటిస్తూ, ప్రజల రాజ్యాధికారాన్ని కాపాడడంలో, పటిష్టపర్చడంలో, విస్తరింప చేయడంలో మన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం అత్యంత ధైర్య సాహసాలతో పోరాడుతున్నది. వీరోచితమైన ఎత్తుగడల ఎదురుదాడుల ద్వారా చొరవను తన చేతిలో ఉంచుకుంటూ వందల సంఖ్యలో శత్రు కిరాయి పోలీసు, స్పెషల్, అర్ధసైనిక బలగాలను మట్టిగరిపిస్తూ వందలాది ఆయుధాలను స్వాధీనం చేసుకుంటూ శత్రువు దూకుడుతనానికి అడ్డుకట్టవేస్తోంది. అయితే అది తన లక్ష్యంతో పోల్చినప్పుడు సాధించినది స్వల్పమే. తన లక్ష్యసాధనకు అది తన సిద్ధాంత, రాజకీయ అవగాహనను మరింత పెంచుకొని, యుద్ధ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉంది. అది యుద్ధ స్కిల్స్‌ను పట్టుదలతో నేర్చుకోవాలి.

అదే సమయంలో, దండకారణ్యాన్నీ, బీహార్–ఝార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా మలచడానికి పి.ఎల్.జీ.ఏ.ను పి.ఎల్.ఏ.గా, గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా అభివృద్ధి చేయడానికి పెద్దయెత్తున యువతీ, యువకుల్ని పిఎల్‌జిఏలోకి రిక్రూట్‌మెంట్ చేసుకోవడం అవసరం. ప్రజలను ప్రజాయుద్ధంలోకి సమీకరించడంలో భాగంగా వివిధ పోరాటాలలో, ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థను నిర్మించే కార్యక్రమాలలో చైతన్యవంతమైన యువతను ఆర్‌పిసిలు పెద్దయెత్తున రిక్రూట్ చేసుకొని పిఎల్‌జిఏలో చేరేలా ప్రోత్సహించాలి. పిఎల్‌జిఏలో పెద్దెత్తున కొత్త రిక్రూట్లను నిరంతరాయంగా పంపడం విప్లవ ప్రజా కమిటీలు (ఆర్‌పిసి) తమ బాధ్యతగా స్వీకరించాలి. ఇప్పటికే అనేక గెరిల్లాజోన్లలో ఈ బాధ్యతను అవి నిర్వహిస్తూ పిఎల్‌జిఏను బలోపేతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయి. ఈ కృషిని అంతటా విస్తరించి మరింతగా అభివృద్ధి చేయాలి.

పిఎల్‌జిఏలోని పార్టీ కమిటీలలో గణనీయమైన సంఖ్యలోనే నాయకత్వ కేడర్లున్నారు. వీరు ప్రధానంగా తమ సైనిక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వీరు ప్రధానంగా ఈ బాధ్యతలను నిర్వహిస్తూనే తమ పరిధిలోని రాజకీయ, నిర్మాణ, ప్రచార, ఉత్పత్తి రంగాలలో భాగస్వాములు అయ్యేందుకు కృషి చేయాలి. తమ కమాండ్ కింద ఉన్న పిఎల్‌జిఏ బలగాలను అందులో భాగం చేయాలి. తద్వారా విప్లవ ప్రజా కమిటీలను/ప్రజా రాజ్యాధికారాన్ని, ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు తోడ్పడాలి.

పిఎల్‌జిఏ ఆర్‌పిసిలతో అత్యంత సన్నిహిత సమన్వయాన్ని కలిగి వుండాలి. పి.ఎల్.జీ.ఏ.కు ప్రజా నిర్మాణాలతో సమన్వయం అత్యంతావశ్యకం. పిఎల్‌జిఏలోని ప్రధాన, ద్వితీయ బలగాల సంఖ్య పెరుగుతున్న క్రమంలో వీటిలో పోరాట యోధుల సంఖ్య, గణనీయమైన నాయకత్వ కేడర్ల సంఖ్య కూడా పెరుగుతోంది. టిసిఓసిలు, ఇతర దాడుల సమయాలను మినహాయించి, మిగతా కాలంలో వీరంతా ఆర్‌పిసిల ఉత్పత్తి కార్యక్రమాలకు, ప్రచారానికి సేవలందించగలిగే అవకాశం ఉంది. పిఎల్‌జిఏ ప్రణాళికలో వీటిని కూడా తన కర్తవ్యాలుగా రాసుకుంది. కనుక, సమయం చిక్కగానే ఇందుకోసం ప్లాన్ చేసుకోవడం ద్వారా అది ప్రజా రాజ్యాధికారాన్ని బలోపేతం చేయడంలో కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తించగలుగుతుంది.

ఆర్‌పిసిల సమావేశాలకు తప్పనిసరిగా సైనిక రంగంలోని కామ్రేడ్స్ (సంబంధిత బాధ్యులు, ఆ స్థాయి కలిగినవాళ్ళ)ను ఆహ్వానించాలి. సమిష్టిగా తీసుకున్న నిర్ణయాల అమలు గురించి నిర్దిష్టంగా చర్చించాలి.

శత్రువు చేపట్టిన కార్డన్ అండ్ సెర్చ్ (చుట్టుముట్టి–గాలింపు)

దాడులను దెబ్బతీయటానికి బలగాల కేంద్రీకరణ-వికేంద్రీకరణ ఎత్తుగడలను పీఎల్‌జీఏ అమలుచేయాలి. అన్ని విభాగాల కార్యకర్తలకు, నాయకత్వానికి పిఎల్‌జిఏ రక్షణ కల్పించాలి. శత్రువును దెబ్బతీయడానికి బలగాలను కేంద్రీకరించడం, శత్రుదాడి వల్ల ఏర్పడే ప్రతికూల పరిస్థితులలో ప్రజా బలగాలను కేంద్రీకరించడం చేయాలి. అలాగే అనుకూల పరిస్థితులలో తగిన రక్షణలో రాజకీయ ప్రచార, నిర్మాణ, ఉత్పత్తి కర్తవ్యాల నిర్వహణకు పిఎల్‌జిఏ పూనుకోవాలి.

ఎత్తుగడల ఎదురుదాడి కేంపెయిన్ సందర్భంగా బలగాల కేంద్రీకరణ జరిగినపుడు ఆర్‌పిసిలు వాటికి ఆహార పదార్థాలు అందించడానికి తగినంత కృషి చేయాలి. గెడ్స్‌గా, బరువులు మోయడంలో ఉపయోగపడేందుకు ప్రజా మిలీషియా శక్తులను, అవసరాన్ని బట్టి పెద్దయెత్తున ప్రజలను టిసిఓసిలలో భాగస్వాముల్ని చేయాలి. శత్రు సమాచారాన్ని ఎప్పటికప్పుడు పిఎల్‌జిఏకు అందించాలి.

ప్రజా రాజ్యాధికారాన్ని నిర్మించే, విస్తరింపజేసే లక్ష్యంతో ప్రధాన బలగాలు కేంద్ర సైనిక కమీషన్ ఆదేశాల మేరకు ఏ ప్రాంతానికైనా వెళ్లి బాధ్యతలు పూర్తిచేసే సంసిద్ధతను కలిగి వుండాలి. పై ఆదేశాలను తప్పక పాటించే సైనిక క్రమశిక్షణ సెకండరీ బలగాలలో పెరగాలి.

వర్తమాన పరిస్థితులలో ఉద్యమ విస్తరణ ప్రధానంగా ప్రజాసైన్యం ద్వారానే సాధ్యమవుతుంది. ఎన్నో కష్టనష్టాలు లేకుండా, శత్రువు ను ప్రతిఘటించకుండా, త్యాగాలు లేకుండా ఉద్యమ విస్తరణ దుర్లభం అని ఇప్పటివరకు జరిగిన విస్తరణలన్నీ పదే పదే చెప్పుతున్నాయి. విస్తరణ కర్తవ్యాన్ని చేపట్టే పిఎల్‌జిఏ, పిఎల్‌జిఏలోని పార్టీ నాయకత్వం నిర్మాణ కర్తవ్యంపై కూడా కేంద్రీకరించి పని చేయాల్సి ఉంటుంది.

దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో ప్రజాపోరాటాలు ముందుకు వస్తున్నాయి. దోపిడీ పాలకవర్గాలు కొనసాగిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాల ఫలితంగానే ఇవి తీవ్రం అవుతున్నాయి. సామ్రాజ్యవాదులు, వారితో మిలాఖతైన దోపిడీ పాలకవర్గాలు సంక్షోభం నుంచి బయటపడడానికి పరమ దారుణమైన అణచివేత పద్ధతులను అమలుచేస్తూ తమ విధానాలను కొనసాగిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులలో ప్రజా పోరాటాలకు రక్షణ కల్పించాల్సిన గురుతరమైన కర్తవ్యం పిఎల్‌జిఏ ముందుంది. గతంలో లాగా అతి ప్రాథమిక స్థాయి నుంచి ప్రజా ఉద్యమాలు/పోరాటాలు ప్రారంభమై, అవి సంఘటితపడి, వాటిలో నుంచే క్రమంగా రక్షణ దళాలు, సాయుధ బలగాలు ఉనికిలోకి రావడం అనే ఒక సాధారణ ప్రక్రియకు బదులు ప్రజా సాయుధ బలగాల అండతో ప్రజా పోరాటాలు నిర్వహించడం, వాటిని పరిరక్షిస్తూ తీవ్రతరం చేయడం, అందులో నుంచి పుట్టుకవచ్చే నూతన శక్తుల్లో నుంచి ఒక పెద్ద భాగం తిరిగి సాయుధ శక్తుల్లో చేరడం అనే ఒక నూతన ప్రక్రియ ఉనికిలోకి వచ్చింది. లాల్‌గఢ్, నారాయణపట్నం అనుభవాలు ఇందుకు నమూనాలుగా నిలుస్తాయి. లాల్‌గఢ్ పోరాటం నేరుగా రాజ్యహింసకు వ్యతిరేకంగానే పెల్లుబికి నూతన ఒరవడిని ముందుకు తెచ్చింది. ఈ ఉద్యమాల నుంచి వేగంగా ప్రజా నిర్మాణాలు పెరుగుతూ అవి ప్రజా రాజ్యాధికార సంస్థల ఆవిర్భావానికి దారులు సుగమం చేస్తున్నాయని కూడా నూతన తరహా పోరాటాల అనుభవాలు వెల్లడి చేస్తున్నాయి. ఈ పరిస్థితులలో పిఎల్‌జిఏ తన మారుతున్న కర్తవ్యాల పరిపూర్తికి అన్ని విధాల సంసిద్ధం కావాలి. ఈ పోరాటాల నుంచి అనతి కాలంలోనే పుట్టుకవస్తున్న ప్రజా రాజ్యాధికార సంస్థలు తిరిగి పిఎల్‌జిఏ పటిష్టతపై ప్రధానంగా కేంద్రీకరించాలి. ఇది ప్రధాన కర్తవ్యం అవుతుంది. ప్రజాసైన్యం-ప్రజా రాజ్యాధికారం మధ్య నున్న గతితార్కిక సంబంధం ఇది.

ప్రజా ఉద్యమాలను దెబ్బతీయడానికి దోపిడీ పాలకవర్గాలు ఎల్‌ఐసి విధానంలో భాగంగా అణచివేత చర్యలు- సంస్కరణలను జమిలిగా అమలు చేస్తున్నాయి. ప్రజా ఆకర్షక సంస్కరణలతో ప్రజల్లో చీలికలు సృష్టిస్తూ సమరశీల ఉద్యమాల్లో వారి క్రియాశీలక భూమికను దెబ్బతీయడానికి పెద్దెత్తున నిధులను గుమ్మరిస్తున్నాయి. వీటిని ఎదుర్కోవడానికి ఆర్‌పిసిలు చేపట్టే వ్యవసాయాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పిఎల్‌జిఏ దృఢసంకల్పంతో, విప్లవ స్ఫూర్తితో పాల్గొనాలి. సామ్రాజ్యవాదులు ముందుకుతెచ్చిన ఎల్‌ఐసి విధానాన్ని అర్థం చేసుకొని దానిపట్ల వ్యవహరించడంలో కమాండ్లు, కమీషన్లు తమ దక్షతను పెంచుకోవాలి.

పాలకవర్గాల బూటకపు సంస్కరణలను విప్లవ సంస్కరణలతో శక్తివంతంగా ఎదుర్కోవడానికి ఆర్‌పిసిలు తమ ప్రజా పునాదిని పూర్తిగా వినియోగించాలి. విప్లవ భూసంస్కరణలు అమలుచేస్తూ వ్యవసాయాభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలి. దోపిడీ పాలకవర్గాలతో పోటీపడి ఆర్‌పిసిలు నిధులను వెచ్చించలేవు. అయితే ప్రజలలో విప్లవ చైతన్యాన్ని పెంపొందించి ప్రజాశక్తిని ఇప్పటికన్నా అనేక రెట్లు అధికంగా సమీకరించి విప్లవ సంస్కరణలను అమలు చేసేందుకు కృషి చేయాలి.

ప్రజాసైన్యం (పిఎల్‌జిఏ) ఉత్సాహంగా, శక్తివంతంగా పోరాడాలంటే ప్రజా సైనికుల అవసరాల పట్ల, వారి కుటుంబాల యోగక్షేమాల పట్ల జనతన సర్కార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విప్లవోద్యమంలో అసువులుబాసిన వీర గెరిల్లా కుటుంబాల పట్లా, యుద్ధంలో గాయపడిన వారు, అంగవికలురు అయిన వారు ఎలాంటి ఆందోళనా చెందకుండా ఉండేలా ఆర్‌పిసిలు బాధ్యత పడాలి.

పాలకవర్గాల ఫాసిస్టు సైనిక దాడుల క్రమంలో ప్రజా రాజ్యాధికార సంస్థలు ప్రజల విస్థాపన సమస్యను సవ్యంగా, వర్గదృష్టితో పరిశీలించి పరిష్కరించాలి. విశాల వ్యూహాత్మక ప్రాంతాలలో ప్రజల ముందు విస్థాపన సమస్య తీవ్రంగా ముందుకు వస్తోంది. ఒకవైపు కిరాయి పోలీసు మూకలు చేపట్టే 'స్ట్రాటెజిక్ హామ్లెట్'ల నిర్మాణాన్ని ప్రజాసైన్యం ఎదుర్కొంటుంటే, మరోవైపు ఆ ఫాసిస్టు దాడులలో సర్వం కోల్పోయిన విప్లవ ప్రజలకు సాధ్యమైన మేరకు పునరావాసాన్ని ఆర్‌పిసిలు కల్పించాలి. ప్రజల ఆస్తులను, పంటలను కాపాడడంలో ప్రజాసైన్యం తమ సర్వస్వాన్ని ధారపోయాలి.

పై కర్తవ్యాలను పరిపూర్తి చేయడానికి ప్రజాసైన్యం, ప్రజా రాజ్యాధికార సంస్థలు తీవ్రంగా కృషి చేయాలి. ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికీ ప్రజా రాజ్యాధికారానికీ గల గతితార్కిక సంబంధాన్ని అర్థం చేసుకుంటూ ప్రజాయుద్ధం ద్వారా రాజ్యాధికార సమస్యను పరిష్కరిద్దాం! తద్వారా విప్లవోద్యమంలో గుణాత్మక మార్పులు సాధ్యమవుతాయి. ★

# పిఎల్‌జిఏ పది వసంతాల పండుగ - మన కర్తవ్యం

– మురళి

1999 డిసెంబర్ 2న మన ప్రియతమ కామ్రేడ్స్, కేంద్రకమిటీ నాయకులు శ్యాం, మహేష్, మురళిలను బెంగుళూరు సిటీలో ద్రోహి గోవిందరెడ్డి ఇచ్చిన సమాచారంతో అరెస్టు చేసిన ఎస్ఐబి పోలీసులు తీవ్రంగా చిత్రహింసలు పెట్టి, ఎలాంటి సమాచారం దొరకనందున కరీంనగర్ జిల్లా కొయ్యూరు అటవీ ప్రాంతంలో వారిని హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించింది అప్పటి చంద్రబాబు టిడిపి ప్రభుత్వం. నాయకత్వాన్ని కోల్పోవడం మన పార్టీకి తీరని నష్టం జరిగింది. దీన్ని మాటల్లో చెప్పడం, పదాల్లో రాయడం సాధ్యం కాదు. ఈ దినాన్ని సదా మన స్మృతి పథంలో ఉంచుకునేందుకు సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత ఇదే రోజు మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ పి.జి.ఏ.ను నిర్మించింది. మునుపటి ఎంసిసిఐ నాయకత్వంలో 2003 ఏప్రిల్ 22న పి.ఎల్.జి.ఏ.ను నిర్మించగా, మన ఐక్య పార్టీ ఈ రెండింటిని ఐక్యం చేసి నూతన పిఎల్‌జిఏ స్థాపిస్తూ, 2000 డిసెంబర్ 2ను పిఎల్‌జిఏ స్థాపనా దినంగా ప్రకటించింది. అప్పటి నుండి డిసెంబర్ 2న పిఎల్‌జిఏ స్థాపనా దినాన్ని మనం పాటిస్తూ వస్తున్నాం.

మన పార్టీలో పై ముగ్గురు కామ్రేడ్స్ ఆంధ్రప్రదేశ్ రాడికల్ విద్యార్థి ఉద్యమంలో చేరి, విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించి, విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. ఆ వుద్యమం నుండి పూర్తికాలం కార్యకర్తలుగా విప్లవోద్యమంలో చేరారు. రైతాంగ విప్లవోద్యమంలో ముందు పీఠిన నిలిచి ఉద్యమ నాయకులుగా ఎదిగి వచ్చారు. అంటే, ఉద్యమమే వారిని నాయకులుగా మలిచింది. 70వ దశకంలో మునుపటి సిపిఐ (ఎం-ఎల్) అనుసరించిన దుందుడుకువాదం నుండి ఉద్యమాన్ని బయటపడేయడంలో వీరి కృషి ప్రముఖమైంది. కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు, అనేక సమస్యలపై రైతాంగ పోరాటాలకు నాయకత్వాన్ని అందించి నూతన పర్‌స్పెక్టివ్ ప్రాంతాల ఉద్యమానికి పదును పెట్టి భారత విప్లవ నేతలుగా ఎదిగిన కామ్రేడ్స్ వీళ్లు. కార్మిక, కర్షక, విద్యార్థి వుద్యమాలకు నాయకత్వం వహించి, రాజకీయ, సైద్ధాంతిక అంశాలను అధ్యయనం చేసి వుద్యమానికి అన్వయించి పార్టీ, రైతాంగ గెరిల్లా దళాల, ప్రజా శ్రేణుల మన్ననలను చూరగొన్న నాయకత్వం వీళ్లు. ఇలాంటి ప్రియమైన నాయకత్వం నేడు భౌతికంగా లేదు. కానీ మన వుద్యమంలో వారి ఆశయాలు, ఆదర్శాలు సజీవంగా నిలిచే ఉన్నాయి. ప్రజా విముక్తిని సాధించడానికై పార్టీ నాయకత్వంలో ప్రజాసైన్యాన్ని, ఐక్యసంఘటనలను నిర్మించడం, వాటిని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడం ద్వారా వారు కన్న కలల్ని నిజం చేద్దాం.

గత దశాబ్ద కాలం నుండి మన పిఎల్‌జిఏ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తున్నది. ఈ సమయంలో పిఎల్‌జిఏ ఎదుగుదలలోని అనుకూల, ప్రతికూల అంశాలను పరిశీలిద్దాం. మొదట పిఎల్‌జిఏ దాని శక్తిని, దాని విభాగాలను, అంటే, ఏయే స్థాయిలో ఎన్ని రకాల బలగాలు వున్నాయి, అది ఎలా నిర్మాణమై, క్రమంగా శక్తివంతమైన ఎర్రసైన్యంగా ఎదుగుతోందో చూద్దాం.

పిఎల్‌జిఏ అనేది మూడు రకాల బలగాలతో కూడుకొని ఉన్న గెరిల్లా సైన్యం. అవి ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలుగా ఉంటాయి. పునాది బలగాలు గ్రామ, ఏరియా రక్షణ దళాలుగానూ, ఎల్‌ఓఎస్‌లు, ప్లాటూన్లు ద్వితీయ బలగాలుగానూ, ప్లాటూన్లు, కంపెనీలు, బెటాలియన్లు ప్రధాన బలగాలుగానూ పనిచేస్తున్నాయి. ఈ బలగాలు ప్రజా రక్షణ బాధ్యతలు నిర్వహిస్తూనే రాజ్యం చేసే దాడులను తిప్పికొడుతున్నాయి.

పిఎల్‌జిఏ ఏర్పడి అనేక విజయాలు సాధిస్తున్న క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమాన్ని అణచివేయడానికై ప్రజలను హత్య చేయడం, స్త్రీలపై అత్యాచారాలు చేసి హత్య గావించడం, వృద్ధులు, పిల్లలు అనే విచక్షణ లేకుండా హత్య చేయడం, పంట చేలను కాల్చి బూడిద చేయడం, ఊర్లను తగులబెట్టడం, పెంపుడు జంతువులను, వ్యవసాయ పశువులను ఎత్తుకెళ్లడం, రైతాంగ ఆస్తిపాస్తులను దోచుకెళ్లడం చేస్తున్నాయి. ముఖ్యంగా విప్లవోద్యమ ప్రాంతాలైన దండకారణ్యం, బీహార్, ఝార్ఖండ్, ఏఓబి, బెంగాల్, ఒడిషా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో సల్వాజుడుం, సెంద్రా, శాంతిసేన, పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం నాయకత్వంలో హర్మద్ వాహిని వంటి విప్లవ ప్రతీఘాతుక సేనలు ఏర్పడి ప్రజా ఉద్మమాన్ని నిర్మూలించడం కోసం తీవ్రంగా దాడులు చేస్తున్నాయి. ఇలాంటి స్థితిలో పిఎల్‌జిఏ బలగాలు మరింతగా ప్రజలతో మమేకం అవుతూ ఈ విప్లవ ప్రతీఘాతుక దాడులను తిప్పికొట్టడానికై మూడు బలగాలను సమీకరించి శత్రు దాడులను తిప్పికొట్టగలిగాయి. ఈ క్యాంపెయిన్‌లో పునాది బలగాలు శత్రువును దెబ్బతీయడంలో గ్రామగ్రామాన ముఖ్య భూమిక నిర్వహించాయి. జిఆర్‌డి, ఏఆర్‌డి స్థాయిని మించిన మిలీషియా నిర్మాణం శత్రువును ఎదుర్కొనడానికి అవసరమైంది. దీంతో జన్ మిలీషియా దళాలు, మిలీషియా ప్లాటూన్లు, భూంకాల్ మిలీషియా, సిధూ-కానూ గణ మిలీషియా, ఫెనొబా బాహిని వంటి నూతన మిలీషియా నిర్మాణాలు అభివృద్ధి చెందాయి. ఈ మిలీషియా బలగాలు ఎన్నోసార్లు సంతల్లో, పట్టణాల్లో పోలీసులు ఒంటరిగా లేదా ఇద్దరు, ముగ్గురు కలసి తిరుగుతున్నప్పుడు దాడి చేసి నిర్మూలించి ఎన్నో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి. శత్రు రాకను నిలువరించడానికి, వాడిని నిర్మూలించడానికి బూబీట్రాప్‌లను కూడా ఏర్పాటు చేసి దెబ్బతీసింది. ఇలాంటి దాడులతో శత్రుబలగాల్లో భయోత్పాతం ఎంతగానో పెరిగింది. మిలీషియా ప్లాటూన్లు, భూంకాల్ మిలీషియాలు పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలలోకి పెద్ద రిక్రూట్ వనరుగా

మారాయి. దీంతో పిఎల్‌జిఏ రాశిలోనూ, వాసిలోనూ అభివృద్ధి అయ్యాయి. నిర్మాణ స్థాయి, సంఖ్య పెరిగినప్పటికి ఈ బలగాలు తమ పరిమితులను దాటాల్సే ఉంది. ప్రజా మిలీషియా బలగాలను కూడా రాజకీయంగా ఎదిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మిలీషియాకు ఆయుధాల సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

ద్వితీయ బలగాలలో ఈ దశాబ్ది కాలంలో వచ్చిన మార్పులు చూద్దాం.

1995కి ముందు ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్ బలగాలు శత్రువును నిర్మూలించడానికి సమీకరించబడేవి. విప్లవోద్యమంపై దాడిని తీవ్రతరం చేసేందుకు శత్రువు అత్యధిక బలగాలను కేంద్రీకరించడంతో మనం ప్లాటూన్లు నిర్మించడం ఎంతో అవసరమైంది. 1995లో దండకారణ్యంలో, 1996-1997లలో బీహార్-ఝార్ఖండ్‌లలో మొదటి ప్లాటూన్లు నిర్మాణమయ్యాయి. అప్పుడు ఇది ఒక సాధారణ నిర్మాణ రూపంగా లేదు. పిఎల్‌జిఏ ఏర్పడిన తర్వాత ప్రధాన బలగాలుగా కొన్ని ప్లాటూన్లు ఏర్పడినప్పటికీ ద్వితీయ బలగాలైన ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్‌లు ఆర్గనైజేషన్ మరియు ప్రజా రక్షణ బాధ్యతలు నిర్వహిస్తూనే ప్లాటూన్లతో కలిసి శత్రు నిర్మూలనా యుద్ధంలో (బాటిల్స్‌లో) పాల్గొనేవి. శత్రువు అధిక స్థాయిలో పారామిలటరీ పోలీసు బలగాలను కేంద్రీకరించి దాడులు కొనసాగిస్తుండడంతో ఉన్నతస్థాయి సైనిక నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ముందుకు వచ్చింది. దీంతో క్రమంగా కొన్ని చోట్ల కంపెనీల నిర్మాణం ఉనికిలోకి వచ్చే క్రమంలో అవి ప్రధాన బలగాలు కాగా, ప్లాటూన్లు ద్వితీయ బలగాలు అయ్యాయి. ఎల్‌ఓఎస్‌లు ముఖ్యంగా ఆర్గనైజేషన్ కర్తవ్యాలు నిర్వహించగా, వాటికి, ప్రజలకు రక్షణగా ఎల్‌జిఎస్‌లు, ప్లాటూన్లు సైనిక కర్తవ్యాలు నిర్వహించాయి. పిఎల్‌జిఏలోని మూడు బలగాలూ సమన్వయంతో శత్రువుపై చేసే దాడుల్లో పాల్గొన్నాయి. శత్రు నిర్మూలనా యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. అనేక పెద్ద, మధ్యస్థాయి, చిన్న దాడులు (డెలిబరేట్, ఆపర్చ్యునిటీ ఆంబుష్‌లు, రెయిడ్లు మొదలైనవి) చేసి శత్రు బలగాలను నిర్మూలించి ఆయుధాలు, మందుగుండు, తదితర సామగ్రిలను స్వాధీనం చేసుకున్నాయి. ప్రజలను సాయుధం చేశాయి. ప్రజలను రాజ్యవ్యతిరేక ఆందోళనలలో సమీకరిస్తున్నాయి. విప్లవ ప్రతీఘాతుక గూండా గ్యాంగులను, సల్వాజుడుం, సేంద్ర, హర్మద్ వాహిని, శాంతి సంఘం తదితర ప్రజా వ్యతిరేక ఫాసిస్టు మూకలను తరిమికొడుతున్నాయి.

జిబి స్థాయిలోని ఆర్‌పిసిలలో ప్రజా మిలీషియా బలగాలు, ఎల్‌జిఎస్‌లు వివిధ స్థాయి కమాండ్లలో రక్షణ బాధ్యతలు చేపట్టి నిర్వహిస్తున్నాయి. ఏరియా స్థాయి దాడులలో ప్లాటూన్లు, ప్రజా మిలీషియా బలగాలు సైనిక కర్తవ్యాలు నిర్వహిస్తూనే ఉత్పత్తిలో భాగం పంచుకుంటున్నాయి. ఈ బలగాలు పిఆర్‌డి (ప్రజా రక్షణ దళం)లు, మిలీషియా ప్లాటూన్లుగా మలచబడి శత్రువుపై దాడుల్లో పాల్గొంటున్నాయి. శత్రువును నిలువరించడానికై గ్రామాలను కంటికి రెప్పలా కాపాడే కర్తవ్యాన్ని చేపడుతున్నాయి.

ఇక ప్రధాన బలగాల విషయం పరిశీలిద్దాం.

ఇవి అంచెలంచెలుగా గత దశాబ్దిలో ఎలా ఎదుగుతూ వస్తున్నాయో చూద్దాం. పిఎల్‌జిఏ నిర్మాణమైనప్పుడు అందులో ప్రధాన బలగాలుగా ఉన్న ప్లాటూన్ల సంఖ్య తక్కువే. వీటిని వేళ్లపై లెక్కించవచ్చును. ఆ తర్వాత దజన్ల సంఖ్యలో ప్లాటూన్లు నిర్మాణమయ్యాయి. ప్లాటూన్లు ద్వితీయ బలగాలతో కలిసి శత్రువును దెబ్బతీసే దాడులకు నాయకత్వం వహించాయి. క్రమంగా ప్లాటూన్ నిర్మాణం సాధారణ నిర్మాణ రూపం అయ్యింది. కానీ, అక్కడే అది ఆగిపోలేదు. 2 లేదా 3 ప్లాటూన్లను కలిపి కంపెనీ స్థాయి నిర్మాణం చేపట్టడంతో అవి ప్రధాన బలగాలు గానే కొనసాగగా, కొన్ని ప్లాటూన్లు ద్వితీయ బలగాలుగానే కొనసాగాయి. కంపెనీలు ప్రధాన బలగాలుగా ఎదిగాయి. క్రమంగా మరింత ఉన్నత స్థాయి సైనిక నిర్మాణం అవసరం ఏర్పడ్డది. ఈ వైపుగా ప్రగతిని సాధించడం మొదలైంది.

పిఎల్‌జిఏ నిర్మాణమైనప్పటి నుండి ఆయా స్థాయిల్లో కమీషన్లు, కమాండ్లు ఏర్పడి పనిచేస్తున్నాయి. ఏరియా నుండి రీజియన్ స్థాయి వరకు ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు వీటి ఆదేశాలను పాటిస్తూ ఎదుగుతున్నాయి. సైనిక కర్తవ్యాలకు మావోయిస్టు సిద్ధాంతాన్ని అన్వయిస్తూ వాటి సాధన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అయితే ఇందులో అవి కొన్ని తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. యుద్ధం తీవ్రతరమవుతున్న స్థితిలో పార్టీ, పిఎల్‌జిఏ, ఐక్యసంఘటన కర్తవ్యాలు ఒకదాన్ని మరొకదానితో సమన్వయించడం అత్యంతావశ్యకం. దీనిని గుర్తించి రాజకీయ, సైద్ధాంతిక అంశాలను అధ్యయనం చేయడం, వాటిపై దృష్టి కేంద్రీకరించి నిర్దిష్ట పరిస్థితులకు వాటిని అన్వయించడం అతి ప్రాముఖ్యమైంది. ఇలా చేయగలిగితే అన్ని స్థాయిల బలగాల స్థితిలో సరియైన మార్పులు వస్తాయి. అవి రాశిలోనూ, వాసిలోనూ ఎదుగుతాయి.

పార్టీ, సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపరంగా శ్రేణులను తీర్చిదిద్దడం, యుద్ధ నైపుణ్యాన్ని పెంచడం, శత్రువుపై దాడిలో తెగించి పోరాడడం, కమాండ్, కంట్రోల్‌ను సమగ్రంగా చేపట్టి అనేక సమరాల్లో విజయపతాకను ఎగురవేయడం అవసరం. ఈనాడున్న మూడు రకాల బలగాలు చెప్పుకోతగ్గ రీతిలో చొరవను ప్రదర్శించి శత్రు నిర్మూలన చేయడంలో ఇంకా వెనుకబడే వున్నాయి. శత్రు నిర్మూలనకై యుద్ధ విన్యాసాలలో ముందుకు చొచ్చుకొనిపోవడం, చొరవను ప్రదర్శించడం ద్వారానే పిఎల్‌జిఏ బలగాలు గెలవగలుగుతాయి. దీన్ని గురించి తప్పక మన బలగాలు ఆలోచించాల్సి ఉంది. తమ బలహీనతలను సరిచేసుకోవడానికై ప్రయత్నం చేయాల్సి ఉంది. అలాగే ప్రధాన బలగాలకు ఎప్పటికప్పుడు శత్రు మోహరింపులు తెలియడం అవసరం. ఇందుకోసం ఇంటెలిజెన్స్‌పై ఈ బలగాలు మరింత కేంద్రీకరించాల్సి ఉంటుంది. ఇదే విధంగా, ప్రజలను సాయుధం చేయడంపైన, నిర్మాణ కర్తవ్యాలను సరిగ్గా నిర్వహించడంపైన కేంద్రీకరించే విధంగా ఏసి, డిసి/జడ్‌సి/డివిసిలను పార్టీ పైకమిటీలు గైడ్ చేయాల్సిన అవసరం వుంది.

శత్రువు 2005 నుండి కార్పెట్ సెక్యూరిటీ సిస్టంలో పోలీసుస్టేషన్‌లను, క్యాంపులను నిర్మిస్తూ (దాడి జరిగితే సమన్వయం కోసం) వస్తున్నాడు. అధిక బలగాలను కేంద్రీకరిస్తున్నాడు. కనుక వాటిపై మనం దృష్టి కేంద్రీకరించడం అవసరం. శత్రువు ఏర్పర్చుతున్న కార్పెట్ సెక్యూరిటీ సిస్టంలోని క్యాంపులు, పోలీస్‌స్టేషన్లను మరీ ముఖ్యంగా లోతట్టులోని శత్రు బలగాలను, ట్రైనింగ్ సెంటర్లను దెబ్బతీయడం ద్వారానే కార్పెట్ సెక్యూరిటీని దెబ్బతీయగలుగుతాం. ఈ విధంగా వాడి బలగాలను విడి విడిగా ఉంచకుండా చేయగలం. దీనికై మన కార్యాచరణను రూపొందించుకోవడం అత్యంత అవశ్యకం/అవసరమైందిగా మన బలగాలు గుర్తించాల్సి ఉంటుంది.

అలాగే నేడు శత్రువు పెద్దయెత్తున దుష్ప్రచార కార్యక్రమాలు చేపట్టి మానసిక యుద్ధాన్ని, విప్లవోద్యమ నిర్మూలనా యుద్ధాన్ని సమన్వయించి నడిపిస్తున్నాడు. మనల్ని టెర్రరిస్టులుగా, ఉగ్రవాదులుగా, ప్రజా వ్యతిరేకులుగా చిత్రిస్తున్నాడు. ప్రజల్లో వ్యతిరేకత తీసుకువస్తూ, పెద్దయెత్తున బలగాల కేంద్రీకరిస్తూ, ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను విస్తృతంగా ఏర్పర్చుతూ, కోవర్టు ఆపరేషన్లను ప్రోత్సహిస్తున్నాడు. మన బలగాలను భౌతికంగా నిర్మూలించే విధంగా సైనిక (పారామిలటరీ) దాడులను కొనసాగిస్తున్నాడు. కాబట్టి మనం శత్రువు తలపెట్టిన ప్రచార యుద్ధాన్ని ఎదుర్కోవడం అవసరం. అలాగే శత్రు నిర్మూలనకై మన పిఎల్‌జిఏ బలగాలను కేంద్రీకరించి గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలి. శత్రు బలహీనతపై దెబ్బకొట్టాలి. గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా మలచాల్సి ఉంటుంది. ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ ఇచ్చిన ప్రధాన కర్తవ్యాలను అమలు చేయడం ద్వారానే ఉద్యమాన్ని ఉన్నతస్థాయికి మలచగలం.

గత రెండు సంవత్సరాలుగా పిఎల్‌జిఏ కంపెనీ నిర్మాణాలు పెరుగుతున్నాయి. బెటాలియన్ల నిర్మాణం వైపు ముందుకు వెళ్లాల్సిన అవసరం వుందని అర్థమవుతున్నది. అయితే వీటిలో అత్యంత ప్రామాణికంగా పోరాట నైపుణ్యతను పెంచుకోవడం, ఆధునిక ఆయుధాలు, అమ్యునిషన్, టెక్నిక్‌లను పెంచుకోవడం, క్రమశిక్షణను సరిగ్గా పాటించడంపై కేంద్రీకరించాల్సి ఉంటుంది. తద్వారానే పిఎల్‌జిఏను పిఎల్ఏ (ప్రజా విముక్తి సైన్యం)గా అభివృద్ధి చేయడం ఎంతైనా అవసరం. బెటాలియన్ నిర్మాణమే కాక ఇంకా అత్యున్నత నిర్మాణం వైపు కూడా వెళ్లాల్సిన అవసరం వుంది. ఇప్పటికే వున్న నిర్మాణాలే గత ఏప్రిల్ 6న ముకరం వద్ద 76 మంది సిఆర్‌పిఎఫ్ బలగాలను, కొంగెర వద్ద 27 మంది సిఆర్‌పిఎఫ్ బలగాలను తుడిచిపెట్టాయి. అలాగే గతంలో ముర్కినార్, రాణిబోదిలి, ఇప్పుడు ముకరం, కొంగెర తదితర దాడులు తెలియజేస్తున్నది ఏమిటి? శత్రు బలగాలపై మన పిఎల్‌జిఏ బలగాలను కేంద్రీకరించి, అధిక శక్తిని సమీకరించి దెబ్బతీయాల్సిన అవసరాన్ని, అధిక బలగాలు, అత్యంత ఆధునిక ఆయుధాలు, మందుగుండు, ఇతర సామగ్రి, అత్యున్నత టెక్నిక్ మరియు టార్గెట్లను ఛేదించే విధంగా తర్ఫీదు ఆవశ్యకతను ఇవి తెల్పుతున్నాయి.

గత 2 లేదా 3 సంవత్సరాల్లో చిత్రకొండ, రాణిబోదిలి (క్యాంపు), ముకరం, కొంగెర తదితర అనేక చిన్న, పెద్ద, మధ్యస్థాయి దాడుల్లో మన పిఎల్‌జిఏ వందల సంఖ్యలో పోలీసు, పారా మిలటరీ బలగాలను నిర్మూలించి వందలాది పోలీసులను గాయపర్చింది. వందలాది ఆయుధాలు, వేలాది మందుగుండు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నది. వీటి ఫలితాలను బేరీజు వేస్తే సాపేక్షికంగా మన పిఎల్‌జిఏ బలగాల శక్తి పెరిగిందని చెప్పవచ్చును. అయితే ఇంకా మన బలగాలు తెగించి పోరాడడంలో వెనకబడే వున్నాయనేది వాస్తవం. ఉన్నత తర్ఫీదుకై సిఎంసి/ఎస్ఎంసిలు కేంద్రీకరిస్తున్నాయి. ప్రతి స్థితిలోనూ పిఎల్‌జిఏ బలగాలు రాశిలోనూ, వాసిలోనూ అభివృద్ధి చెందే విధంగా మన కార్యాచరణను పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది. రాజకీయంగా, సిద్ధాంతపరంగా, యుద్ధ విన్యాసాల్లో తగిన మెళుకువలు అవలంబించే విధంగా అభివృద్ధివర్చాలి. మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ కర్తవ్యం అమలుకై తగినంత కేంద్రీకరణ అవసరం.

నేడు పిఎల్‌జిఏ ఆయుధ స్థాయిలో మార్పు తేవడం అవసరం. దానికై పార్టీ, కమీషన్లు, కమాండ్లు కృషి చేయాలి. పునాది బలగాల ఆయుధాల స్థితిలో త్వరితగతిన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల నుండి బలగాలను అధిక సంఖ్యలో రిక్రూట్ చేసుకోవడంపై పార్టీ కేంద్రీకరించాలి.

పై అంశాలన్నింటికి చాలా ప్రాధాన్యత ఉంది. అవి సరిగ్గా అమలు చేయగల్గితే పిఎల్‌జిఏ, పిఎల్ఏగా మారుతుంది. కింది నుండి రాష్ట్రస్థాయి వరకు ఎంఐని కూడా అభివృద్ధి చేయడం అవసరం. అలాగే యాక్షన్ దళాలు నిర్మాణం చేయాలి. ఇవి రాజకీయ, సైనిక సింగిల్ టార్గెట్లను నిర్మూలించడానికై అవసరమవుతాయి. ప్లాటూన్, కంపెనీ నిర్మాణాలను సమృద్ధిగా ఎదిగించాల్సి ఉంటుంది. ఇవి సమగ్రంగా పథక రచన చేసి శత్రువు వ్యూహాత్మక పథకాలను దెబ్బతీయడం ద్వారా విప్లవ స్థావరాలను నిర్మించే వైపు ఉద్యమం పురోగమిస్తుంది.

వసంతాలు పది గడిచాయి. పిఎల్‌జిఏ నిర్మాణాల్లో చాలా మార్పులు వచ్చాయి. ఎల్‌జిఎస్‌ల నుండి ప్లాటూన్లు, కంపెనీలుగా పిఎల్‌జిఏ ఎదిగింది. బెటాలియన్ నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పుడున్న సైనిక నిర్మాణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ 'గ్రీన్ హంట్'కై అధిక బలగాలతో కేంద్రీకరిస్తున్న స్థితిలో సరిపోయే విధంగా పెంచాల్సిన అవసరం ఉంది. పార్టీలో చోటుచేసుకున్న అన్యవర్గ ధోరణుల నుండి కూడా పిఎల్‌జిఏ బలగాలను బయటకు తేవాల్సిన అవసరం ఉంది. అలాగే ఉత్పత్తి నుండి బలగాలు దూరం కాకుండా, ఉత్పత్తిలో పాల్గొనే విధంగా గైడ్ చేయాల్సిన అవసరం ఉంది.

అమరులు, మన ప్రియతమ నాయకులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలు, మరెందరో అమరుల ఆశయసాధనకై పిఎల్‌జిఏ బలగాలు అనుకూల, ప్రతికూల స్థితిని బేరీజు వేసుకుని లక్ష్యసాధనవైపు పురోగమించగలవని ఆశిద్దాం. ★

# పిఎల్‌జిఏకి పది సంవత్సరాలు

– కోస

శత్రువు విప్లవోద్యమాలను అణచివేసిన చరిత్ర తక్కువేం లేదు. నేతృత్వాన్ని దెబ్బతీసి విప్లవోద్యమాలను అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. నక్సల్బరీ వెల్లువను, శ్రీకాకుళం తిరుగుబాటును అణచివేశాడు. అయితే దోపిడీ వున్నంత కాలం తిరుగుబాట్లు వుంటాయి. ఇది కాదనలేని సత్యం. అందుకే 1978-80లలో ఆంధ్రప్రదేశ్, బీహార్‌లలో మరో నూతన విప్లవ వెల్లువ ముందుకు వచ్చింది. అది దేశవ్యాప్తంగా విస్తరించింది. చీలిపోయిన విప్లవకారులు చేరువవుతున్న వేళ శత్రువు కోవర్టు ఎత్తుగడలను కొనసాగిస్తూ కామ్రేడ్స్ శ్యాం, మహేశ్, మురళిలను హత్య గావించాడు. తద్వారా విప్లవోద్యమాన్ని తుడిచివేయగలనని శత్రువు కలలు గన్నాడు. కాని అమరుల త్యాగం వృథా కాదు. కామ్రేడ్స్ శ్యాం, మహేశ్, మురళిలు అమరులైన ఒక సంవత్సరానికి భారతదేశంలో కార్మికవర్గం తన సైనిక నిర్మాణం పిఎల్‌జిఏను ఏర్పాటు చేసింది.

పది ఏళ్లు గడిచాయి. అడుగులో అడుగులు వేస్తూ తడబడుతున్న అడుగులతోనే ఈ పది ఏళ్లలో ఎన్నో అద్భుతాలను చేసింది మన పిఎల్‌జిఏ. మొలకగా వున్నప్పుడే దీనిని చిదిమివేయాలని అనుకున్నాడు శత్రువు. పడుతూ లేస్తూ యుద్ధం చేస్తూ యుద్ధ నైపుణ్యాన్ని నేర్చుకుంది, నేర్చుకుంటుంది మన పిఎల్‌జిఏ. శత్రువుపై దాడులు చేయడంలో, శత్రు దాడులను తిప్పికొట్టడంలో పిఎల్‌జిఏ చూపించిన చొరవ, సాహసానికి శత్రువు గుండెల్లో విస్ఫోటనాలు జరిగాయి. పీడిత ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. పోరు ప్రాంతాల్లోనే కాదు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజలు మన పార్టీపై, పిఎల్‌జిఏపై విశ్వాసం పెంచుకున్నారు. ఎప్పటికైనా పిఎల్‌జిఏ తమకు అండగా నిలుస్తుందని కొండంత ధైర్యంతో దోపిడీ పాలనను ధిక్కరిస్తూ ఎక్కడికక్కడ పోరు శంఖారావం ఊదుతున్నారు.

శత్రువు వ్యూహరీత్యా బలహీనుడు. ఎందుకంటే దోపిడిదారులు సంఖ్య రీత్యా తక్కువ. ఎత్తుగడల రీత్యా శత్రువు బలవంతుడు. ఎందుకంటే రాజ్యయంత్రాన్ని పటిష్టంగా నడుపుకోవడానికి అన్ని హంగులతో ఉన్నాడు కాబట్టి.

నిన్ను నీవు తెలుసుకో, శత్రువును గురించి తెలుసుకో అప్పుడే వంద యుద్ధాలైనా ఓటమి భయం లేకుండా గెలుస్తావన్నాడు యుద్ధ నిపుణుడు సున్‌జూ. అతను చెప్పిన యుద్ధసూత్రాలను అన్వయించి చైనాలో దీర్ఘకాలిక యుద్ధబాటలో శత్రువును తుదముట్టించి నూతన ప్రజాస్వామికాన్ని ఆ తర్వాత సోషలిజాన్ని స్థాపించింది చైనా కమ్యూనిస్టు పార్టీ.

అదే బాటలో నడుస్తున్న మనం అప్పటికీ ఇప్పటికీ వున్న మార్పుల్ని గమనంలోకి తీసుకొని మార్పులకు అనుగుణంగా ఎత్తుగడలను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ప్రజాయుద్ధాన్ని చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మనం కొన్ని గొప్ప విజయాలే సాధించినప్పటికీ వాటితో ఆత్మసంతృప్తికి గురికాకూడదు. మనం సాధించాల్సింది ఎంతో ఉంది. ఉక్కు క్రమశిక్షణతో, ప్రజలే చరిత్ర నిర్మాతలు అనే సత్యాన్ని ఎప్పుడూ మరవకుండా మంచి ప్రజా సేవకురాలుగా ప్రజలతో పెనవేసుకుని పోవాలి మన పిఎల్‌జిఏ.

ఈ పది సంవత్సరాల్లో రక్తాన్ని చిందించి పట్టుదల, సాహసం ప్రదర్శించి అమరువీరులైన వీరయోధులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి బాటలోనే పిఎల్‌జిఏ సాగుతుందనీ, ఈ పది సంవత్సరాలలో సాధించిన జయాపజయాలను అధ్యయనం చేస్తూ గుణపాఠాలను తీసుకుంటూ మన పిఎల్‌జిఏ ముందుకు సాగుతుందనీ ఆకాంక్షిస్తున్నా. అది ఒక బలమైన ప్రజాసైన్యంగా అభివృద్ధి చెంది భూస్వామ్యం, సామ్రాజ్యవాదం విసిరే ప్రతి సవాలుకు ధీటైన జవాబు చెబుతుందని ఆశిస్తున్నా. ✶




ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఆవిర్భావ పెరేడ్

# ముకరం లాంటి ఘటనల్ని సృష్టిద్దాం!

# పిఎల్‌జిఏను రెగ్యులర్ సేనగా అభివృద్ధి చేస్తూ విముక్తి ప్రాంతాల సాధనకై పురోగమిద్దాం!

– రాజేష్

ప్రియమైన కామ్రేడ్స్,

ముకరం–తాడిమెట్ల ఘటనలో శత్రు బలగాలను పెద్ద సంఖ్యలో – కంపెనీ స్థాయిలో మనం ఖతం చేయడం జరిగింది. ఆంబుష్ జరిగిన ప్రదేశంలో పెద్దగా కవర్లు లేకపోయినప్పటికీ దొరికిన శత్రువును వదలకూడదనే దృఢసంకల్పంతో మన పిఎల్‌జిఏ బలగాలు వాడిని వెంటాడి చుట్టుముట్టి పూర్తిగా తుడిచిపెట్టడం ద్వారా చరిత్రను సృష్టించాయి. ఊహించిన దాని కంటే అధికంగా, పథకంలో అనుకున్న దానికి మించి శత్రువును మట్టుబెట్టడం ద్వారా ఒక గొప్ప అనుభవాన్ని దేశవ్యాప్తంగా పిఎల్‌జిఏ బలగాలకు అందించాయి.

ఈ ఘటన విజయం కావడానికి ప్రజలు, ప్రజా మిలీషియా తోడ్పాటు మన పిఎల్‌జిఏకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ ఘటన ప్రారంభం కాగానే ప్రజలు సాంప్రదాయక ఆయుధాలు పట్టుకొని దాడిలో పాల్గొనేందుకు వచ్చారు. నేలకొరిగిన వీరయోధుల భౌతిక కాయాలను, గాయపడిన కామ్రేడ్స్‌ను సురక్షితంగా తరలించడంలో అత్యంత బాధ్యతగా తమ వంతు సహాయ సహకారాల్ని అందించారు. చర్యకు ముందు, తర్వాత కూడా పిఎల్‌జిఏ బలగాల సమాచారం శత్రువుకు చేరకుండా ప్రజలు పిఎల్‌జిఏ బలగాలను కంటికి రెప్పలా కాపాడారు. అన్ని రకాల మద్దతును అందించారు. ప్రజల క్రియాశీల భాగస్వామ్యం లేకుండా ఈ చర్య విజయవంతం అయ్యేది కాదనేది స్పష్టం.

ఈ చర్యలో 76 మంది పోలీసులను నిర్మూలించి, 79 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ ఈ విజయం కేవలం సంఖ్యకు సంబంధించినది మాత్రమే కాదు. ఈ ఘటనకు గొప్ప రాజకీయ, మిలటరీ ప్రాముఖ్యత ఉంది. ఈ ఘటన దేశవ్యాప్తంగా పెద్దయెత్తున రాజకీయ ప్రభావం వేసింది. ఈ ఘటన దోపిడి పాలకవర్గాలలో గుబులు పుట్టించగా, ఇటువంటి అనేక ఘటనలు ఇంత కంటే పెద్ద ఘటనలు జరగాల్సిన అవసరం ఉందని ప్రజలు అనేక చోట్ల తమ స్పందనను తెలియజేశారు. హోంమంత్రి చిదంబరం రాజీనామా చేయాల్సిన పరిస్థితి కూడా వచ్చింది. దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించే లక్ష్యంతో 2009 ఆగస్టు నుంచి చేపట్టిన ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు ఈ చర్య ఒక గట్టి దెబ్బ.

ఆపరేషన్ గ్రీన్ హంట్ ప్రారంభమైనప్పటి నుంచి పిఎల్‌జిఏ బలగాలు దండకారణ్యం, ఒడిషా, ఝార్ఖండ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల రాష్ట్రాలలో శత్రువుపై అనేక దెబ్బలు తీశాయి. మొదటగా దక్షిణ బస్తర్‌లోని పాలచెల్మ వద్ద మన పిఎల్‌జిఏ బెటాలియన్ కోబ్రా బలగాలను వెంటాడి కొందరిని నిర్మూలించి, మరికొందరిని గాయపర్చిన చర్య శత్రు బలగాలను ఎంతగానో కలవరపర్చింది. కోబ్రా బలగాల చొరవ దెబ్బతింది. ఆ తర్వాత జరిగిన చర్యలలో శత్రు బలగాలు దెబ్బ మీద దెబ్బ తింటూ వచ్చాయి. చివరికి ముకరం–తాడిమెట్ల ఘటనలో శత్రువుకు దిమ్మతిరిగే దెబ్బపడింది.

ఈ ఘటనలో ఒక పెద్ద ప్రాంతంలో ఆంబుష్‌ను ఏర్పర్చి శత్రువును తుడిచిపెట్టడం జరిగింది. ఇది మిలటరీపరంగా చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. చలన యుద్ధానికి సంబంధించిన బీజాలు ఇందులో ప్రస్ఫుటంగా కనపడ్డాయి. చొరవను మన చేతిలో నిలబెట్టుకుంటూ, వర్గచైతన్యాన్ని మన బలగాలలో రగిలించి, బలగాలను కేంద్రీకరించి, సరియైన పథకంతో, అత్యంత ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూ, త్యాగాలకు వెరవకుండా పోరాడితే, కమాండింగ్ సరిగ్గా చేయగలిగితే మనం ఖచ్చితంగా విజయం సాధిస్తామని, గొప్ప విజయం కూడా సాధిస్తామని ఈ ఘటన రుజువు చేసింది.

ఈ ఘటన జరిగిన వెంటనే మావోయిస్టులు అత్యంత దుర్మార్గంగా పెద్ద సంఖ్యలో పోలీసులను ఊచకోత కోశారని దోపిడి పాలకవర్గాలు, వారికి బాకాలూదే మీడియా మన ఉద్యమంపై పెద్ద విష ప్రచారాన్ని లంఘించుకున్నాయి. కాని, ఈ ఘటన పీడిత ప్రజల్ని ఎంతగా ఉత్సాహపర్చిందో ఏ బూర్జువా ప్రచార–ప్రసార సాధనం ఉల్లేఖించలేదు. నిజానికి కిరాయి పోలీసు బలగాలే లెక్కలేనన్ని ఘటనల్లో దేశవ్యాపితంగా వేలాది మంది ప్రజల్ని ఊచకోత కోసిన విషయం ప్రజలకు తెలుసు. వేలమంది మన పార్టీ నాయకత్వాన్ని, పిఎల్‌జిఏ కమాండర్లను, పోరాటయోధులను, ప్రజాసంఘాల, మిలీషియా కార్యకర్తలను, ప్రజలను ఈ ఫాసిస్టు మూకలు హతమార్చాయి. ఆపరేషన్ గ్రీన్ హంట్ లక్ష్యం మొత్తంగా మావోయిస్టు ఉద్యమాన్ని, ఇతర ప్రజా ఆందోళనల్ని, ప్రజాస్వామిక ఉద్యమాల్ని రూపుమాపటం, ఈ దేశ సహజ వనరుల్ని తమ ఇష్టానుసారంగా కొల్లగొట్టడమే. వీటన్నింటికి జవాబుగానే ముకరం ఘటన జరిగింది. ఈ వాస్తవాన్ని మనం విశాల ప్రజారాశులలో తీసుకెళ్లాలి. విప్లవోద్యమ రక్షణ కోసం, పాలకవర్గాల దోపిడికి వ్యతిరేకంగా, విప్లవాన్ని పురోగమింపజేయటం కోసం ముందు ముందు ఇలాంటి గొప్ప గొప్ప చర్యలను అనేకం మనం తప్పక నిర్వహించాలి. వీటి ద్వారానే శత్రు బలగాలకు ధీటైన సమాధానం చెప్పగలుగుతాం.

శత్రువు ముకరం ఘటనతో పూర్తిగా ఆగిపోతాడని అనుకోవాల్సిన

*(తరువాయి భాగం 43వ పేజీలో....)*

# మార్గంలో మలుపులనధిగమిస్తూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దాం!

– సాకేత్

2000 డిసెంబర్ 2న పిఎల్‌జిఏ ఆవిర్భావం, 2001 ప్రారంభంలో ఆంధ్రా – ఒడిషా సరిహద్దు జోన్ ఆవిర్భావం జరిగాయి. నేడు ఇవి రెండూ తమ పదవ వార్షికోత్సవాలను జరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా భారత విప్లవానికి ద్రోహం చేసిన రివిజనిస్టుల, నయా రివిజనిస్టుల నడ్డి విరగ్గొట్టి భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి బాటలు వేసిన, మన ప్రియతమ నేతలు పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్స్ చారు మజుందార్, కన్హయ్ చటర్జీలకు, నక్సల్‌బరీ వసంత మేఘగర్జనతో ప్రారంభమైన ప్రజాయుద్ధానికి అత్యంత ప్రతిభావంతంగా నాయకత్వం వహిస్తూ అమరులైన కామ్రేడ్స్ సరోజ్‌దత్తా, అమూల్యసేన్, చంద్రశేఖర్ దాస్, వెంపటాపు సత్యం, ఆదిపట్ల కైలాసం, పంచాది నిర్మల, సరస్వతి, పులి అంజన్న, ఐ.వి. సాంబశివరావు, శ్యాం, మహేష్, మురళి, పద్మ, లలిత, అనురాధా గాంధీ, ఆజాద్, చంద్రమౌళి, రాజమౌళి, అజయ్ దా, నైముద్దీన్ (రవి), లాల్‌మోహన్ టుడు, సిధూ సోరేన్, మాధవ్, శ్రీధర్, మస్తాన్‌రావు, రాఘవులు, నవీన్, సూర్యం, అప్పారావు తదితర వందలాది నాయకత్వ కామ్రేడ్స్‌కు, తూర్పుకనుమలలో మిన్నంటే ప్రజాపోరాటాలకు నాయకత్వం వహిస్తూ అమరులైన కామ్రేడ్ లోతా రాజేశ్వరి, మద్దెల స్వర్ణలత, కొర్రా టుబ్రి, జంజనం సావిత్రి, రాజేశ్వరి, వనజ, అనిత, శ్వేత, అమీనాబాద్ నూకలమ్మ, తిరుపతి పట్నాయక్, తాతపూడి శివరావు, కొంగంటి సోమన్న, శ్యాం సుందర రెడ్డి, బాలలసంఘం వీరుడు సన్యాసిరావు, అంకాళ భాస్కర్, కౌముది, బీరం జనార్దన్ తదితర వందలాది మంది అమరులకు జోహార్లర్పిద్దాం. వారి కలలను నిజం చేసేందుకు పునరంకితమవుదాం.

గత పది సంవత్సరాల కాలంలో ఏఓబిలో ప్రజల రాజ్యాధికారాన్ని నిర్మించే కృషిలో 76 మంది కామ్రేడ్స్ తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వీరిలో 23 మంది మహిళా కామ్రేడ్స్ వున్నారు. డిసెంబర్ 27, 2006 అత్యంత విషాదకరమైన రోజు. ఆ రోజు మన ప్రియతమ నేత, ప్రజా యుద్ధ సేనాని కామ్రేడ్ బి.కె.ను ఎ.పి.ఎస్.ఐ.బి. నరహంతక పోలీసులు పట్టుకొని కిరాతకంగా కాల్చి చంపారు. ఈ సంఘటన మనలో విషాదంతో పాటు పాలకవర్గాల పైన తీవ్రమైన ద్వేషాన్ని, కసిని పెంచింది. ఇంకా ఈ కాలంలో కామ్రేడ్స్ గౌతం, కొమ్మ, రణదేవ్, సూర్యం, కరుణ, కడారి రాములు, సుధీర్, శశి, సుభద్ర, సుజాత, దివ్య, జీవని, మడకం గంగాల్, ఇర్మాల్, లక్ష్మణరావు, కేంద్రుక సింగన్న, ఆంద్రు... ఇలా ఎంతో మంది కామ్రేడ్స్ శత్రువుత పోరాడుతూ నేలకొరిగారు. వారి త్యాగాలను ఎత్తిపడుదాం.

## తూర్పు కనుమలందించిన పోరాట వారసత్వం

ఈ ప్రాంతం సర్వసంపదలకు నిలయం. అందువల్లనే శతాబ్దాలుగా పరాయి రాజులు, బ్రిటీష్ వలసవాదులు, ఈ ప్రాంతంపై పట్టు సంపాదించి ఇక్కడి సంపదను దోచుకునేందుకు, స్థానిక ఆదివాసీ ప్రజానీకంపై అనేక పర్యాయాలు క్రూరమైన దాడులు నిర్వహించారు. అయితే స్వేచ్ఛా ప్రియులైన ఇక్కడి ఆదివాసీ రైతాంగం ఈ దాడులను గొప్ప తిరుగుబాట్లతో ఎదుర్కొన్నారు. ఈ తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన వారిలో రాంభూపతి, తమ్మదొర, ద్వారబందాల రామ చంద్రయ్య, అల్లూరి సీతారామరాజు, లక్ష్మణ నాయక్ ప్రముఖులు.

1947 ఆగస్టు 15 'స్వాతంత్ర్యం' తరువాత కూడా ఇక్కడి ఆదివాసీ ప్రాంతాలపై రాజ్యంతో పాటు, బహుళ జాతి సంస్థల, ఆదివాసేతర భూస్వాముల దోపిడీ పీడనలు యదేచ్చగా కొనసాగుతూ వచ్చాయి. 1960ల చివరిలో నక్సల్‌బరీ నిప్పురవ్వ దావాలనంలా దేశమంతా వ్యాపించగా, శ్రీకాకుళంలో ఆదివాసీ రైతాంగం మరోసారి దోపిడిపై తిరుగుబాటు చేసింది. ఆనాటి ఉద్యమం వెనుకపట్టు పట్టినప్పటికీ పోరాట ప్రజలు మాత్రం లొంగిపోలేదు. వారికి గెలుపు, ఓటములే తప్ప లొంగుబాట్లు తెలియదు. అందుకే తిరిగి 1978–1980లలో ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్ (జగిత్యాల రైతాంగ జైత్రయాత్ర), ఆదిలాబాద్, చిత్తూరు, అనంతపూర్, విశాఖలలో, బీహార్‌లోని గయ, ఔరంగాబాద్, హజారీబాగ్, గిరిడి, పలాము, జహానాబాద్‌లలో రైతాంగ పోరాటాలు వెల్లువెత్తి దేశంలో మరో విప్లవ వెల్లువ ఆరంభం కాగానే తూర్పు కనుమలు ఈ వెల్లువలో భాగమయ్యాయి.

## దోపిడీ పీడనలను నేలమట్టం చేస్తూ పెల్లుబికిన ప్రజా పోరాటాలు

ఈసారి ఉద్యమం మన పార్టీ నాయకత్వంలో తూర్పు గోదావరి, విశాఖ జిల్లాలలో ప్రారంభమై క్రమంగా శ్రీకాకుళం, విజయనగరం, ఒడిషాలోని అవిభక్త కోరాపుట్ జిల్లాలకు వ్యాపించింది. పార్టీ, దళాలు ప్రజలతో మమేకమవుతూ వారి విశ్వాసాన్ని చూరగొన్నాయి. ప్రజలపై కొనసాగుతున్న సకల దోపిడీ రూపాలకు వ్యతిరేకంగా వీరిని సంఘటితపరిచాయి. వారిలో ప్రజాస్వామిక చైతన్యాన్ని, వర్గ చైతన్యాన్ని పెంపొందించాయి. ఈ కృషితో సంఘటితపడిన ఆదివాసీ రైతాంగం తమ జీవితంలోని సకల పార్శ్వాలను క్రూరంగా శాసిస్తోన్న దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబాటును ప్రకటించింది. అప్పటిదాకా అటవీ చట్టాల పేరుతో తమ జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న ఫారెస్ట్ అధికారుల దోపిడీ ఆధిపత్యాలను కూకటి వేళ్లతో పెళ్లగించారు.

ముఖ్యంగా ఆదివాసీల ప్రధాన జీవనోపాధి అయిన భూమిని ప్రభుత్వం, బహుళ జాతి సంస్థలూ, ఆదివాసేతర భూస్వాములు కబ్జా చేయడాన్ని రైతు కూలీ సంఘాల నాయకత్వంలో అడ్డుకున్నారు. వేలాది ఎకరాల ప్లాంటేషన్లను నరికి సాగుభూమిగా చేసుకున్నారు. నాటి నుండి నేటి వరకు ఇలా స్వాధీనం చేసుకున్న అటవీ భూమి 1 లక్షా యాభై వేల ఎకరాలకు పైగా వుంటుంది. మరోవైపు ప్రపంచబ్యాంకు మార్గదర్శకత్వంలో బహుళజాతి సంస్థల ప్రయోజనాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ముందుకు తెస్తున్న ఉమ్మడి అటవీ యాజమాన్య పథకం, వన సంరక్షణ సమితులు వంటి పథకాలను రైతాంగం తిప్పికొట్టారు.

ఇక మైదానాల నుండి వచ్చిన ఆదివాసేతర భూస్వాములు అక్రమంగా వేలాది ఎకరాల సాగుభూమిని ఆక్రమించారు. అడవి సంపదపై అదుపు సంపాదించారు. చివరికి వారిని భూమి నుండి దూరం చేసి కూలీలుగా మార్చారు. శ్రమశక్తిని దోపిడీ చేయడమే కాకుండా, దండుగలు, శిక్షలు, మహిళలపై అత్యాచారాలు వంటి అమానవీయమైన పద్ధతుల ద్వారా పీడించారు. 1/70 (ఎ.పి.), 2/52 (ఒడిషా) వంటి చట్టాలు కాగితాలకే పరిమితమైనాయి. ఈ పరిస్థితుల్లో వేలాది మంది ఆదివాసీ రైతాంగం సంఘం నాయకత్వంలో ఉప్పెనలా కదిలారు. తూర్పు డివిజన్, శ్రీకాకుళం, మల్కన్‌గిరి జిల్లా కలిమెల బ్లాక్, కోరాపుట్ జిల్లా బందుగాం, నారాయణ పట్నా బ్లాక్‌లలోని సుమారు 800 గ్రామాల్లో దాదాపు 22 వేల ఎకరాల మొఖాసా, మిగులు, బంజర్లు, బినామి, మఠం భూములను ఆక్రమించారు. ముఠాదారీ వ్యవస్థను ధ్వంసం చేసారు. ఈ పోరాటంలో అడ్డువచ్చిన క్రూరమైన భూస్వాములను ఖతం చేసి కదం తొక్కారు.

పార్టీ నేతృత్వంలో, పిఎల్‌జిఎ అండతో ఆదివాసీ రైతాంగం ఎక్కడ దోపిడీ వుంటే అక్కడ తిరుగుబాటు చేశారు. తునికాకు కట్టకు 5 పైసలున్న రేటును నేడు 1.40 పైసలకు పెంచుకున్నారు. వాచర్లు, కల్లేదార్లు సంఘటితపడి తమ జీతాలను 200 రూపాయల నుండి 3,500 రూపాయల దాకా పెంచుకున్నారు. ఈ జోన్‌లోని పేపర్‌మిల్లుల దోపిడికి వ్యతిరేకంగా వేలాదిమంది వెదురు కూలీలు సాగించిన మిలిటెంట్ పోరాటాల్లో వెదురు డిపోలు, యాజమాన్యానికి చెందిన లారీలు, జీపులు దగ్ధమైనాయి. ఈ వెదురు పోరాటాల వల్ల రోజుకు 4 నుంచి 66 రూపాయల దాకా పెరిగింది. ఇంకా డ్రాగింగ్, లోడింగ్, అన్‌లోడింగ్‌ల కూలీరేట్లు కూడా పెరిగాయి. స్త్రీ, పురుషుల కూలీరేట్లలో వివక్ష రద్దు అయింది. ప్రభుత్వ కాఫీ ప్లాంటేషన్లలో కూలీరేట్ల పోరాటాలు నేడు కాఫీ ప్లాంటేషన్ల ఆక్రమణ పోరాటాలుగా అభివృద్ధి చెందాయి. ఈస్టు డివిజన్‌లో వందలాది మంది ప్రజలు కదిలి ఆర్.వి.నగర్ ప్రాంతంలోని కాఫీ ప్లాంటేషన్‌ను ఆక్రమించారు. జూలై 28 అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వందలాది స్థూపాలను నిర్మించారు. 2010 సంవత్సరంలో బలపం పంచాయితీలో 33 గ్రామాల ప్రజలు కదిలి 110 హెక్టార్ల కాఫీ ప్లాంటేషన్‌ను ఆక్రమించారు. ప్రజలు సాయుధమై మన్యం పితూరీ సేనలో సంఘటితమయ్యారు.

ఇంకా గిట్టుబాటు ధరలు సాధన కోసం విద్యా, వైద్యం సాగునీరు, తాగునీరు వంటి కనీస అవసరాల కోసం, కరువు, అనారోగ్య మరణాలకు వ్యతిరేకంగా అనేక సందర్భాలలో పోరాటాలు చేపట్టి విజయాలు సాధించారు. మల్కన్‌గిరి జిల్లాలోని కట్ ఆఫ్ ఏరియాలోని ప్రజలు తమ కనీస అవసరాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ 2009లో, 2010లో అనేక గ్రామాల నుండి వేలాదిమంది పెద్దయెత్తున కదిలి 15 రోజుల చొప్పున రెండు సార్లు ధర్నాలు నిర్వహించారు. ప్రజల సంఘటిత శక్తి ముందు లొంగివచ్చిన జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ పడక తప్పలేదు. విశాఖలో బాక్సైట్ గనులను ఏర్పాటు చేస్తున్న జిందాల్ అల్ ఖైమా బహుళజాతి సంస్థలకు, వాటికి అనుమతినిచ్చిన తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా 2000లోనూ, 2009లోనూ ప్రజలు మిలిటెంట్‌గా ఉద్యమం కొనసాగించారు. ఫలితంగా రెండు సందర్భాలలోను దోపిడీ పాలక వర్గాలు తమ ప్రయత్నాలను విరమించుకోకతప్పలేదు. మాలి, దేవ్‌మాలి పర్వతాలలో బాక్సైట్ గనుల వల్ల నిర్వాసితులయ్యే స్థానిక ఆదివాసీ ప్రజలు ఒడిషా నవీన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మిలిటెంట్‌గా పోరాడుతున్నారు. ఆదివాసీ ప్రాంతాలపై రాజకీయ స్వయం ప్రతిపత్తి కావాలని వేలాది మంది కదిలి సెమినార్లు, ర్యాలీలు బహిరంగ సభలు నిర్వహించారు.

మరో వైపు నిర్బంధానికి, ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో వేలాది మంది ప్రజలు కదులుతున్నారు. జైళ్లల్లో బంధించిన తమ నాయకుల కోసం, సహచరుల కోసం అనేక సందర్భాలలో ర్యాలీలు రాస్తారోకోలు నిర్వహించారు.

ఈ పోరాటాలన్నింటిలోనూ మహిళల పాత్ర చురుకైనదీ, క్రియాశీలకమైనది. 90లలో ఆంధ్రప్రదేశ్‌ను కుదిపేసిన సారా వ్యతిరేక పోరాటంలో మిలిటెంట్ పాత్రను పోషించిన తూర్పు కనుమల ఆదివాసీ మహిళల వారసత్వాన్ని కొనసాగిస్తూ నేడు కోరాపుట్ డివిజన్‌లో మహిళల నాయకత్వంలో జరిగిన సారా వ్యతిరేక పోరాటం విజయవంతం అయింది. వాకపల్లి, భల్లుగూడ తదితర చోట్ల మహిళలపై పోలీసుల అత్యాచారాలకూ వ్యతిరేకంగా పలు ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్నారు.

ఈ పోరాటాల ద్వారా ప్రజలు మరింత చైతన్యవంతమైనారు. రాజ్యము, దాని స్వభావాన్ని అర్థం చేసుకోగలిగారు. తమ సంపూర్ణ విముక్తి ప్రజల రాజ్యాధికారంతోనే ముడిపడి వుందనీ, రాజ్యాధికారానికై సాయుధం కావాలనే అనుభవాన్ని పొందారు. అందుకే జల్, జంగల్, జమీన్‌లపై ఆదివాసీలకే సర్వాధికారాలనే రాజకీయ నినాదం తూర్పు కనుమల్లో మారుమోగుతోంది.

## పురోగమిస్తున్న విప్లవోద్యమం - పాలక వర్గాల దమనకాండ

తూర్పు కనుమల్లో విప్లవోద్యమాన్ని నిర్మూలించడం పాలకవర్గాలు అనేక అత్యాచారాలకూ, హత్యలకూ వడిగట్టాయి. 1985లో ఎన్‌టిఆర్ ప్రభుత్వం అప్రకటిత యుద్ధంలో భాగంగా ఒక్క తూర్పు డివిజన్‌లోనే 63 పోలీసు క్యాంపులు పెట్టింది. పోలీసులు 106 గ్రామాలను తగులబెట్టారు. వందలాది మంది ఆదివాసీ రైతాంగాన్ని అరెస్టు చేశారు. పదుల సంఖ్యలో సంఘ నాయకులనూ, సభ్యులను బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేశారు. 1985–87 మధ్య 120 మంది మహిళలపై అత్యాచారం జరిపారు. మహిళలపై అత్యాచారాలను అణచివేత సాధనంగా అమలు జరిపారు. ఇది ప్రజల్లో దోపిడీ ప్రభుత్వంపై మరింత ఆగ్రహాన్ని పెంచింది. ఎక్కడికక్కడ ప్రజలు పోలీసు బలగాలను తిప్పికొట్టారు. ప్రజల మద్దతుతో ప్రజా గెరిల్లా బలగాలు సీలేరు ఔట్‌పోస్టుపై దాడి చేసారు. పుట్టకోట, పెద్దలంక, దారగడ్డలలో ఆంబుష్‌లు నిర్వహించి పోలీసులను హతమార్చారు. ప్రజలూ, ప్రజాగెరిల్లా బలగాలు చేసిన ప్రతిదాడులతో పోలీసులు తోకముడవక తప్పలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే పార్టీ నాయకత్వంలో ప్రజలూ, ప్రజా గెరిల్లా బలగాలు చేసిన ప్రతిదాడులతో పరిస్థితి క్రమంగా మారుతూ వచ్చింది. ఈ దాడులతో బెంబేలెత్తిన శత్రువు మన్యంలో 50 క్యాంపులను ఎత్తేసుకున్నాడు. 1989లో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ విప్లవోద్యమంపై దాడిని తాత్కాలికంగా ఉపసంహరించుకోక తప్పలేదు.

1991లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో రెండవ అణచివేత నిర్మూలనా కేంపెయిన్ ప్రారంభంగా కాగా ఉత్తర ఆంధ్రలోని ఈస్టు, శ్రీకాకుళం డివిజన్లపై ఈ దాడి క్రూరంగా అమలు జరిగింది. ప్రపంచ బ్యాంకు ఒక పక్క సంస్కరణలు ప్రవేశపెట్టి, మరోవైపు విప్లవోద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే ఎల్.ఐ.సి. (లో ఇంటెన్సిటీ కాన్‌ఫ్లిక్ట్ వార్‌ఫేర్) వ్యూహాన్ని అమలు చేయించింది. 1992 మేలో పార్టీ నిషేధం, బూటకపు ఎదురుకాల్పులతో పార్టీ నాయకత్వం మొదలు, సాధారణ ప్రజల వరకు హత్యాకాండలు, మానసిక యుద్ధం, ఆర్థిక సంస్కరణలు వంటి దాడి రూపాలు అమలు చేశారు. ఇన్‌ఫార్మర్లనూ, కోవర్టులనూ తయారు చేసుకోవడం పెరిగింది. ముఖ్యంగా ఆర్థిక సంస్కరణ ద్వారా ప్రజలలో ఒక సెక్షన్‌ను చీల్చి వారిని తమకు అనుకూలంగా వుండే సాంఘిక పునాదిగా మార్చుకోవడం ప్రారంభమైంది. ఈ బహుముఖ దాడి 1997 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక సమగ్ర రూపం తీసుకొని క్రమంగా తీవ్రతరం అవుతూ వచ్చింది. 2002 నాటికి ఒడిషా ప్రభుత్వం కూడా ఆపరేషన్ కన్‌సరక్ట్ పేరుతో బహుముఖ దాడిని ప్రారంభించింది.

2004 సెప్టెంబర్ 21న సి.పి.ఐ. (మావోయిస్టు) ఆవిర్భవించడంతో 'ఇది దేశ అంతర్గత భద్రతకు పెను ముప్పు' అంటూ కేంద్ర ప్రభుత్వమే విప్లవోద్యమ అణచివేతకు ప్రత్యక్షంగా నేతృత్వం వహిస్తూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన ఎల్.ఐ.సి. వ్యూహాన్ని మరింత పదును పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహుముఖ దాడిని తీవ్రతరం చేసాయి. ఈసారి 2008లో సామ్రాజ్యవాద ద్రవ్య ఆర్థిక వ్యవస్థ మహా సంక్షోభంలోకి కూరుకుపోయిన నేపథ్యంలో భారత పాలకవర్గాలు, రెండవ దశ ఆర్థిక సంస్కరణల పేరుతో దేశ సంపదను సామ్రాజ్యవాదులకు దోచిపెట్టే కార్యక్రమాన్ని తీవ్రతరం చేసాయి. వాటి ఫలితంగా పెద్ద ఎత్తున నిర్వాసితులవుతున్న ఆదివాసీ రైతాంగం పార్టీ నాయకత్వంలో సంఘటితపడి దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సాయుధంగా తిరగబడుతున్నారు. ఈ ప్రతిఘటనను దెబ్బతీసేందుకు, దీనికి అండగా పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించేందుకు భారీ సైనికదాడి–ఆపరేషన్ గ్రీన్ హంట్‌ని ప్రారంభించాయి.

ఈ దాడి ఆంధ్ర, ఒడిషా సరిహద్దు ప్రాంతమంతటా తీవ్రంగా కొనసాగుతోంది. కార్పెట్ సెక్యూరిటీ పేరుతో గతంలో ఖాళీ చేసిన పోలీసు స్టేషన్లను తిరిగి కొత్తగా ప్రారంభించడమే కాకుండా దాదాపు పది కొత్త పోలీసు క్యాంపులను పెట్టారు. స్థానిక కమాండో బలగాలైన గ్రేహౌండ్స్, ఎస్.ఒ.జి. పోలీసులతో పాటు అయిదు బెటాలియన్ల బి.ఎస్.ఎఫ్. పోలీసులను, సి.ఆర్.పి.ఎఫ్.ను పెద్ద ఎత్తున మొహరించారు. ఉపాధి కల్పన పేరుతో వందలాది మంది ఆదివాసీ యువకుల్ని ఎస్.పి.ఒ.లు గానూ, పోలీసులుగానూ భర్తీ చేసుకొని, ఆదివాసీలను ఆదివాసీలతోనే నిర్మూలించే కుటిల పథకాలను రూపొందిస్తున్నారు. సంస్కరణల పేరుతో నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఒక్కొక్క జిల్లాకు 25 కోట్ల చొప్పున కేటాయించారు. ఇక ఇన్‌ఫార్మర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడానికీ, కోవర్టు కుట్రలకు లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. విప్లవోద్యమంపైన, విప్లవ సిద్ధాంతం పైన, నాయకత్వం పైన పెద్ద ఎత్తున అసత్య ప్రచారానికి పూనుకున్నారు. ఈ రకమైన మానసిక యుద్ధానికి ప్రత్యేకమైన విభాగాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణ ఉద్యమాలు తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితులలో, ఎ.ఒ.బి.లోని విశాఖ, ఈస్టు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ప్రభుత్వ దాడి మునుపెన్నడూ లేనంత స్థాయిలో తీవ్రతరం అయింది. రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా చేస్తామని 2006లోనే పాలకవర్గాలు ప్రకటించినప్పటికీ పార్టీ నాయకత్వంలో ప్రజలు, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఈ దాడిని వీరోచితంగా తిప్పికొడ్తూ, వారి అంచనాలను తలకిందులు చేస్తున్నారు.

## పురోగమిస్తున్న ప్రజాయుద్ధం

తీవ్రనిర్బంధాల మధ్యనే రాజ్యాధికార లక్ష్యంతో ప్రజాయుద్ధం అలలు, అలలుగా పురోగమిస్తున్నది. ప్రజలు తాము పోరాడి సాధించుకున్న హక్కుల్ని, విజయాల్ని పరిరక్షించుకోవడానికి సాయుధమవుతున్నారు. ప్రజా సైన్యం లేకుండా ప్రజలకు ఒరిగేది

ఏమీ లేదనే చారిత్రక సత్యాన్ని తమ స్వీయ అనుభవం నుండి నేర్చుకున్న ఆదివాసీ రైతాంగం, మిలీషియాగా సంఘటితపడుతున్నారు. గెరిల్లా దళాలలో చేరి దళాలను తూర్పు కనుమలంతటా విస్తరింపచేసారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ సాయుధ బలగాలకు వ్యతిరేకంగా ఎన్నో ప్రతిఘటనా చర్యలు చేపట్టారు. గ్రామాలపైకి దాడులకు వచ్చిన ఖాకీ మూకలను తన్ని తరిమారు. పదుల కొలది గ్రామాలలో ప్రజలు సామూహికంగా తిరగబడి పోలీసు అఘాయిత్యాలకు బుద్ధి చెప్పడమే కాకుండా తమ సంఘ నాయకత్వాన్ని రక్షించుకున్నారు. గెరిల్లా దళాలు ప్రజల మద్దతుతో వందలాది మంది ఇన్‌ఫార్మర్లను, ప్రజా శత్రువుల్ని ఖతం చేసాయి. ప్రభుత్వ సాయుధ బలగాలను నిర్మూలించి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి.

2000 డిసెంబర్ 2న ప్రజా విముక్తి గెరిల్లా సైన్య (పి.ఎల్.జి.ఎ.) ఆవిర్భావంతో 2001 నుండి దఫదఫాలుగా సాగిన ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్ల (టి.సి.ఓ.సి.) ద్వారా ప్రజాయుద్ధం తీవ్రమైంది. సెంట్రల్ రీజనల్ కమాండ్ బలగాలతో కలిసి ఎఒబిలోని పి.ఎల్.జి.ఎ.కి చెందిన ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు శత్రు కిరాయి పోలీసు, స్పెషల్, అర్ధసైనిక బలగాలపై అనేక యుద్ధ చర్యల్లో పాల్గొన్నాయి. కొన్ని చర్యలను స్వతంత్రంగా నిర్వహించాయి. ఈ పదేళ్ల కాలంలో ఉమ్మడిగానూ, విడివిడిగానూ అనేక రెయిడ్లు, ఆంబుష్‌లను నిర్వహించాయి. మారేడుమిల్లి, చింతవారి పాలెం, బెజ్జంకివాడ, తెల్లరాయి, బలిమెల, పాలూరు, మంత్రియాంబ, గొట్లభద్ర, పోతకల్, పోలవరం, గునికిరాళ్ల, లక్ష్మీపురం, చిన అంటిజ్వాల తదితర ఆంబుష్‌లలో 123 మంది శత్రు సాయుధ బలగాలను నిర్మూలించి 20 దాకా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇవి శత్రుదూకుడును నిలువరించి ప్రజల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించాయి. అలాగే కలిమెల, మోటు, ఉప్పలాడ, సాలూరు, అనకాపల్లి, చోడవరం, కోరాపుట్, ఎం.వి.-79, సీలేరు, కూనేరు, ఆర్. ఉదయగిరి, దామన్‌జోడి, సీలేరు, పొటేరులలో రెయిడ్లు నిర్వహించారు. నయాగఢ్ ఆపరేషన్‌లో సిఆర్‌సి, ఈఆర్‌సి బలగాలతో పాటు ఎఒబి బలగాలు కీలకమైన పాత్ర నిర్వహించారు. ఈ మొత్తం రెయిడ్లలో శత్రు సాయుధ బలగాలకు చెందిన 46 మందిని నిర్మూలించి, 969 ఆయుధాలను పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకున్నది. కోరాపుట్, నయాగఢ్ రెయిడ్లు దేశ విప్లవోద్యమ చరిత్రలోనే అతిపెద్ద సాహసిక దాడులుగా నిలిచిపోయాయి. గత పది సంవత్సరాలుగా ప్రజలూ, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం చేపట్టిన పోరాటాలు, సైనిక దాడులతో దోపిడీ వ్యవస్థలు బీటలు వారాయి. ప్రజాస్వామ్యం దిశగా ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవితంలో విప్లవకర మార్పులు చోటు చేసుకుంటున్నాయి. స్వావలంబన లక్ష్యంగా విప్లవకర ప్రజా కమిటీలు నిర్మితమవుతున్నాయి.

### మార్గమధ్యంలో అవరోధాలు - అపజయాలు

ప్రజాయుద్ధంలో శత్రు బలగాలతో సాగించిన భీషణ పోరాటంలో, శత్రువు సాగించిన క్రూరమైన దాడిలో మనం కొన్ని నష్టాలను, ఓటములను చవిచూసాం. మన పురోగమనం కష్టాలతోను త్యాగాలతోను నిండి వుంది. ఫలితంగా కొంత ఉద్యమ ప్రాంతాన్ని కోల్పోవలసి వచ్చింది. ఈ అనుభవాలు మనం ఎంచుకొన్న ప్రజాయుద్ధ మార్గం సుదీర్ఘమైనదనీ కష్టతరమైనదనీ, అదే సమయంలో ఈ మార్గమే సరైనదనీ, దీనికి మరో ప్రత్యామ్నాయం లేదని కూడా స్పష్టం చేస్తున్నాయి. ఈ అనుభవాల నుంచి మనం నేర్చుకుంటున్నాం. ఈ పరిస్థితిని 2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో సమీక్షించుకుని ఎఒబి ఉద్యమం తాత్కాలికంగా వెనకపట్టు పట్టిందని విశ్లేషించుకున్నాం. అయితే ఈ అపజయాలు, అవరోధాలు మన సుదీర్ఘమైన ప్రయాణంలో 'మార్గంలోని కఠినమైన మలుపుల' వంటివేనని దృష్టిలో వుంచుకోవాలి. అందుకే కామ్రేడ్ మావో 'ప్రజా యుద్ధ మార్గం గెలుపు, ఓటమి; గెలుపు, ఓటమి; అంతిమంగా గెలుపు' అంటూ విశ్లేషించాడు.

### ప్రియమైన కామ్రేడ్స్!

గత 63 సంవత్సరాలుగా ఈ దోపిడీ వ్యవస్థ ప్రజలకు కష్టాలూ, కన్నీళ్లూ, దారిద్ర్యం, ఆకలి చావులూ, అనారోగ్యాలూ, నిరుద్యోగం, అవినీతి, అధికధరలు.... తప్ప మరేమి ఇవ్వలేకపోయింది. ధనికులు మరింత ధనికులుగానూ, పేదలు మరింత పేదలుగాను మారిపోయారు. ఈ పరిస్థితిని నిలిపి వుంచేందుకే నేడు ఈ దేశ ప్రజలపై సాగించే సంపూర్ణ యుద్ధం సాగుతోంది. కేరెట్ అండ్ స్టిక్ (కంద-కర్ర) పద్ధతిలో ఒక వైపున సంక్షేమ పథకాలు, మరో వైపు అణచివేత కొనసాగుతున్నది. ఇందులో భాగంగా ప్రభుత్వ వ్యవస్థలు పలు ముసుగుల్లో వున్న స్వచ్ఛంద సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ముఖ్యంగా క్రూర జంతువు స్వభావం కల్గిన పోలీసు వ్యవస్థకు మానవీయ ముఖాన్ని తొడిగేందుకు ప్రయత్నిస్తున్నారు. అత్యంత అమానవీయమైన వాకపల్లి, భల్లుగూడ అత్యాచార సంఘటనలను మసిబూసి మారేడుకాయ చేసేందుకు నానాపాట్లు పడుతున్నారు. కాబట్టి దోపిడీ వర్గాల స్వభావాన్ని రాజకీయంగా అర్థం చేసుకుంటూ శత్రువును శత్రువుగా చూడాలి. మనం శత్రు భ్రమల్లో పడకుండా, ప్రజలను సమైక్యత కాపాడుతూ ప్రజావునాదిని బలోపేతం చేసుకుంటూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసేందుకు శత్రు ఎల్ఐసి ఎత్తుగడల పట్ల స్పష్టతను కలిగి ఉండాలి.

ప్రపంచవ్యాప్తంగా విప్లవ పరిస్థితి సానుకూల అంశంగా వుంది. ప్రపంచంలోని మౌలిక వైరుధ్యాలు రోజు రోజుకూ తీవ్రమవుతున్నాయి. నేడు అరబ్ ప్రపంచంలో సామ్రాజ్యవాదులకూ, వారి తైనాతీలకు వ్యతిరేకంగా జరుగుతున్న గొప్ప ప్రజా తిరుగుబాట్లు నేటి విప్లవ పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ వస్తుగత స్థితిని మనం అందుకోవాలి. పిఎల్‌జిఏ, ఎఒబి జోన్ పదవ వార్షికోత్సవాల సందర్భంగా ఈ విప్లవ పరిస్థితిని సమర్థవంతంగా ఉపయోగించుకొని దృఢసంకల్పంతో భారత ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దామని మరోసారి ప్రతిజ్ఞ చేద్దాం. ★

# ప్రజాయుద్ధంలో పిఎల్‌జిఏ కత్తి అయితే ఐక్యసంఘటన ఢాలు లాంటిది!

# బలమైన ఐక్యసంఘటన నిర్మాణానికై పూనుకుందాం!

– జస్పాల్

ప్రియమైన కామ్రేడ్స్!

తరతరాలుగా భారత పీడిత ప్రజలు తమదైన ప్రజాసేన గురించి కలలు గంటున్నారు. దాని ప్రాధాన్యత గురించి, దాని అవసరం గురించి దశాబ్దాలుగా చర్చించుకుంటున్నారు. కమ్యూనిస్టు ఉద్యమం అనేక దశాబ్దాలుగా దేశంలో కొనసాగుతున్నప్పటికీ ఇటువంటి ప్రజాసేన నిర్మాణాన్ని అది చేపట్టలేకపోయింది. 1967లో 'వసంతకాల మేఘగర్జన'లా సాగిన నక్సల్బరీ వెల్లువ కాలం నుండే భారత పీడిత ప్రజలు ఒక స్పష్టమైన రాజకీయ లక్ష్యంతో సాయుధమై పోరాడుతున్నారు. కాని, శత్రువు తీవ్రనిర్బంధం, నాయకత్వ నష్టాలు, అతివాద ఎత్తుగడల ఫలితంగా అప్పుడు కూడా అటువంటి సైన్యం నిర్మాణం ఉనికిలోకి రాలేదు. నక్సల్బరీ వెల్లువకు 33 సంవత్సరాల తర్వాత ఆ పీడిత ప్రజల కలల్ని నిజం చేస్తూ, వారి ఆశాదీపంగా డిసెంబర్ 2, 2000 తేదీన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ) ఆవిర్భవించింది. నేడు అది పదేళ్ల వార్షికోత్సవాల్ని జరుపుకుంటోంది.

పిఎల్‌జిఏ ఆవిర్భావంతో పాలకవర్గాలలో హాహాకారాలు పుట్టాయి. విప్లవోద్యమంపై దాడికి పూనుకున్నాయి. అయినప్పటికీ ఆ ప్రజాసేన ఒక్కొక్క అడుగు ముందుకువేస్తూ పురోగమించింది. దీనికి కారణం అది ప్రజలకు చెందిన సేన, ప్రజల కోసం ఏర్పడిన సేన, ప్రజలు ఏర్పర్చుకున్న, ప్రజలు పోషించే, ప్రజలు గౌరవించే సేన కావడమే. దీనివల్లనే ఆ ప్రజాసేన కార్యకలాపాలు దినదినం వృద్ధి చెందుతున్నాయి.

కామ్రేడ్ మావో చెప్పినట్లుగా, 'ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఉండేదేమీ లేదు'. భారత విప్లవ చిత్రపటంపై ఈ చారిత్రక సత్యం మరోసారి రుజువవుతోంది. సిపిఐ (మావోయిస్టు) నేతృత్వంలో ఇటువంటి ప్రజాసైన్య నిర్మాణం సాకారమైంది. ఇందులో ఎన్ని బలహీనతలు, పరిమితులు ఉన్నప్పటికీ, ఇది ప్రజలు గర్వించదగిన, ప్రజలకు గౌరవాన్ని కల్పించే అంశమైంది. నేడు ప్రజలు ఆచరణలో దాని శక్తిని అనుభూతి చెందుతున్నారు. తమ కోసం ఒక సైన్యం ఉందని, అది దేశంలోని నలుమూలలా పోరాడుతోందని వారు భావిస్తున్నారు. ఒక ముకరం–తాడిమెట్ల వంటి ఘటన దేశంలోని పీడిత ప్రజలలో శక్తి రెట్టింపు చేస్తున్నది. శత్రువుపై దాడి చేసేందుకు, శత్రువును వెనక్కి నెట్టేందుకు అది ప్రజలను ప్రేరేపిస్తున్నది. నేడు విప్లవ భావాలతో చైతన్యమైన యువతీ యువకులు పిఎల్‌జిఏలో చేరేందుకు అత్యంత ఉత్సాహాన్ని చూపుతున్నారు. ఎందుకీ ఉత్సాహం? అది ప్రజాసేన కావడము, అది ప్రజల కోసం పోరాడడమే దీనికి కారణం.

నేడు ఈ దోపిడి సమాజంలో ఆకలి ఉంది, దుఃఖం ఉంది, నిర్వాసిత సమస్య ఉంది, దోపిడి పాలకవర్గాల దుర్మార్గ పరిపాలన సాగుతోంది. అది ప్రజలను పీల్చిపిప్పి చేస్తోంది. దీనిపై ప్రజలకు విపరీతమైన కసి ఉంది. ఈ కసిని తీర్చుకునేందుకు ప్రజలు మేల్కొంటున్నారు. దండకారణ్యం, ఝార్ఖండ్, బీహార్, లాల్‌గఢ్, నారాయణపట్నాలలో, దేశం నలుమూలలా సాహసోపేతమైన ఆందోళనలు లేస్తున్నాయి. ఇవి రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఈ ఆందోళనల్ని అణచివేసేందుకు ఒకవైపు పాలకవర్గాలు వివిధ రకాల అర్ధసైనిక బలగాలను, భారత సైన్యాలను మోహరించి కుఖ్యాత 'ఆపరేషన్ గ్రీన్ హంట్'ను ప్రారంభించగా, మరోవైపు ప్రజలు తమ పోరాటాలకు మద్దతును సమీకరించుకోవటం, పరిరక్షించుకోవడం, వాటిని మరింత పురోగమింపజేయటం కోసం ముందుకు వస్తున్నారు.

ఈ ఆందోళనలు ఐక్యసంఘటన ప్రాధాన్యతను మరోసారి ఎజెండా మీదికి తీసుకొస్తున్నాయి. దేశంలోని వివిధ రకాల పీడిత వర్గాలు, సెక్షన్లు, జాతులు, సముదాయాలు తమ హక్కుల కోసం, అధికారం కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడుతున్నాయి. అందరి శత్రువు ఒక్కడే. మన శత్రువు వారికి కూడా శత్రువే. సామ్రాజ్యవాదం, భూస్వామ్యం, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం అందరికీ టార్గెట్లే. మనం ఆయుధాలు చేతబట్టి పోరాడుతున్నాం. మరోవైపు దేశం నలుమూలలా నిరాయుధంగా అనేక ప్రజా ఆందోళనలు సాగుతున్నాయి. పోరాటాలన్నింటినీ ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఒక వేదిక మీదకు తేవడానికి ఐక్యసంఘటన అవసరం. విప్లవం విజయవంతం కావాలంటే అవసరమైన మూడు అద్భుత ఆయుధాలలో ఐక్యసంఘటన ఒకటి అని కామ్రేడ్ మావో పదే పదే బోధించారు.

వివిధ వర్గాల, సెక్షన్ల, జాతుల, సముదాయాల ఉమ్మడి శత్రువుకు పోరాడే సంస్థ ఐక్యసంఘటన. బలమైన ఐక్యసంఘటన నిర్మాణం చేయడం ద్వారా విప్లవం పురోగమిస్తుంది. విప్లవాన్ని ఉధృతంగా పురోగమింపజేసేందుకు, విప్లవాన్ని పరిరక్షించుకునేందుకు పార్టీ చేతిలో అద్భుత ఆయుధంగా ఐక్యసంఘటన ఉపయోగపడుతుంది. పిఎల్‌జిఏ కత్తి లాంటిది అయితే, ఐక్యసంఘటన ఢాలు లాంటింది. కత్తితో దాడి చేయడం మాత్రమే తెలిసి, ఢాలుతో ఆత్మరక్షణ చేసుకోవడం తెలియకపోతే యుద్ధంలో విజయాన్ని సాధించలేం. విప్లవంలో పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన – మూడింటికి సమాన ప్రాధాన్యత ఉంది. ఐక్యసంఘటనను మనం నిర్మాణం చేయకపోతే విప్లవాన్ని విజయవంతం చేయలేం. శత్రువు మన మీద దాడి చేస్తున్నప్పుడు, శత్రువును మనం నలువైపులా నుంచి చుట్టుముట్టడానికి, నలువైపులా వాడికి అడ్డంకులు సృష్టించడానికి విస్తృత ప్రజారాశులతో కూడిన ఐక్యసంఘటనను నిలబెట్టడం అవసరం.

మన పిఎల్‌జిఏ బలగాలు గెరిల్లాజోన్లలో శత్రువుపై బలమైన దెబ్బలు తీసినప్పుడల్లా శత్రు దాడులు ముమ్మరమవుతుంటాయి. అటువంటప్పుడు శత్రువు దమనకాండకు వ్యతిరేకంగా 'తక్షణం ప్రజలపై దాడుల్ని నిలిపివేయండి', 'అన్ని రకాల పోలీసు బలగాలను వాపస్ తీసుకోవాలి', 'ప్రజలపై యుద్ధాన్ని ఆపండి' అనే డిమాండ్లతో దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళనలను నిర్మించాలి. బలమైన ఐక్యసంఘటన ఉంటేనే ఇది సాధ్యమవుతుంది.

నూతన ప్రజాస్వామిక విప్లవ దశలో ఐక్యసంఘటన నాలుగు వర్గాలతో నిర్మాణమవుతుంది. మొదటిది కార్మిక వర్గం, రెండవది రైతాంగం, మూడవది పెటీబూర్జువా వర్గం, నాల్గవది జాతీయ బూర్జువా వర్గం. ఐక్యసంఘటన రెండు రకాలుగా నిర్మాణమవుతుంది. మొదటిది వ్యూహాత్మక ఐక్యసంఘటన, రెండవది ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటన. వ్యూహాత్మక ఐక్యసంఘటన రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే లక్ష్యంతో, ప్రత్యామ్నాయ రాజ్యాధికారాన్ని నిర్మించే లక్ష్యంతో నిర్మాణం చేయబడుతుంది. నేడు గెరిల్లాజోన్ల కేంద్ర భాగంలో నిర్మాణమవుతున్న విప్లవ ప్రజా కమిటీ(ఆర్‌పిసి)లు ఇటువంటివే. ఎత్తుగడల ఐక్యసంఘటన దేశంలోని వివిధ పీడిత వర్గాలు, సెక్షన్లు, జాతులు, సముదాయాల ప్రజలకు చెందిన వివిధ రకాల సమస్యలు తీసుకొని పోరాడుతుంది. సామ్రాజ్యవాదులకు, బహుళజాతి కంపెనీలకు, కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలను సంఘటితం చేసేందుకు ఇది కృషి చేస్తుంది. ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ప్రజలను కూడగడుతుంది. నందిగ్రామ్, సింగూర్, కళింగనగర్, పోస్కో, లాల్‌గఢ్, నారాయణపట్నా, పోలవరం, ప్రత్యేక తెలంగాణ వంటి పోరాటాల్లో ప్రజలు వివిధ ఐక్యసంఘటనలలో సంఘటితమై పెద్దయెత్తున పోరాటాలు చేపట్టడం విప్లవోద్యమానికి అనుకూలమైన అంశం. ఇవి శత్రువును బలహీనపర్చి ప్రజా ఆందోళనలకు, విప్లవోద్యమానికి తోడ్పడతాయి. ఈ ఆందోళనలలో చాలా వరకూ సాయుధ పోరాటాలు కావు. అయినప్పటికీ అవి విప్లప పురోగమనానికి తోడ్పడుతున్నాయి.

ఐక్యసంఘటన ప్రాధాన్యతను మన ఆచరణ నుంచి కూడా మనం గ్రహించగలుగుతాం. విప్లవోద్యమానికి సంఘీభావంగా దేశం నలుమూలలా ప్రజలు ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాపితంగా కూడా సంఘీభావ ఉద్యమాలు సాగుతున్నాయి. ఆపరేషన్ గ్రీన్ హంట్ పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆపరేషన్ గ్రీన్ హంట్‌లో కిరాయి హంతక దళాలు సాగిస్తున్న అత్యాచారాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు, వాటికి వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటనా ఉద్యమాల్ని నిర్మించేందుకు ఐక్యసంఘటన బలమైన ఆయుధంగా ఉపయోగపడుతోంది. తద్వారా విప్లవంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.

దేశాలు స్వాతంత్ర్యాన్ని, జాతులు విముక్తిని ప్రజలు విప్లవాన్ని కోరుకుంటున్నారు. ఇందుకోసం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న శక్తులు, జాతుల విముక్తి కోసం పోరాడుతున్న శక్తులు, విప్లవ శక్తులు అన్నీ ఒకే వేదిక మీదకు రావాల్సి ఉంటుంది. తద్వారానే ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా అవి మహత్తర పోరాటాల్ని నిర్మించగలుగుతాయి. విజయాన్ని సాధించగలుగుతాయి. ప్రజాయుద్ధంలో ఐక్యసంఘటన కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజాసైన్యంలోకి రిక్రూట్‌మెంట్‌ను పెంచుకునేందుకు ఒక వనరుగా కూడా ఐక్యసంఘటన ఉపయోగపడుతుంది. ఐక్యసంఘటనలో కలిసి వచ్చే శక్తులు అనివార్యంగా ప్రజాసైన్యంలో భాగం అవుతాయి. పార్టీలో సైతం చేరుతాయి. తద్వారా విప్లవం పెద్ద అంగలతో పురోగమిస్తుంది.

'ప్రధాన నిర్మాణ రూపం సైన్యం, ప్రధాన పోరాట రూపం యుద్ధం' అని కామ్రేడ్ మావో బోధించాడు. అయితే ఇతర రూపాలు ఉండవని దీని అర్థం కాదు. అవి తప్పనిసరిగా అవసరమవుతాయి. అవి నిర్ణయాత్మకంగా కూడా ఉంటాయి. కనుక, విప్లవాన్ని చేయాలని కోరుకునేవాళ్లు కేవలం ప్రజాసైన్యం గురించి మాత్రమే ఆలోచించరు. ఐక్యసంఘటన గురించి కూడా తప్పకుండా ఆలోచిస్తారు. ఐక్యసంఘటనను నిర్మాణం చేస్తారు.

పిఎల్‌జిఏ పదేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా బలమైన ప్రజాసైన్యాన్ని నిర్మాణం చేసేందుకు పూనుకోవడం, బలోపేతం చేయడం, దానిని పురోగమింపజేయడం, దానిని సుసంఘటితం చేయడంతో పాటు, ఐక్యసంఘటన గురించి తప్పకుండా ఆలోచించడం అవసరం. ఈ రెండింటికీ మధ్య గతితార్కిక సంబంధం ఉంది. ఒకటి మరొదానిపై ఆధారపడి అభివృద్ధి చెందుతుంది. ఒకటి లేకుండా మరొకటి అభివృద్ధి చెందటం సాధ్యం కాదు. దీనిని అర్థం చేసుకొని ఐక్యసంఘటన నిర్మాణానికి తగినంత ప్రాముఖ్యతనిస్తారని ఆశిస్తాను.

నేడు మనకు పిఎల్‌జిఏ ఉంది. కాని, ఐక్యసంఘటన చాలా బలహీనంగా ఉంది. అయితే అది తప్పనిసరిగా బలమైన ఐక్యసంఘటనగా రూపుదిద్దుకుంటుంది. ఇది ఎలా చెప్పగలమంటే, పిఎల్‌జిఏ బలగాలు శత్రువు బలగాలపై వీరోచితంగా దాడులు చేస్తూ వాటిని ఓడిస్తూ అనేక విజయాలు సాధిస్తున్నాయి. ఈ విజయాలు ఐక్యసంఘటనకు మార్గం సుగమం చేస్తాయి. ఈ విజయాలు దానికి ఎరువుగా ఉపయోగపడతాయి. గెరిల్లాజోన్లలో మనం గెరిల్లా యుద్ధం చేస్తుంటే, పట్టణాలు, నగరాలు, మైదానాల్లో దీనికి మద్దతుగా వివిధ సెక్షన్ల ప్రజలు సంఘీభావంగా ముందుకు వస్తున్నారు. ఇలాంటి ప్రజా సెక్షన్లే ఐక్యసంఘటనకు పునాది అవుతాయి. ఇది విప్లవంలో ఐక్యసంఘటన ప్రాధాన్యతను ముందుకు తెస్తుంది. ఈ రంగంలో మన కేంద్రకమిటీ సభ్యులుగా అనేక మంది కామ్రేడ్స్ నేడు మనకు ఆదర్శంగా నిలిచారు. కామ్రేడ్స్ కరంసింగ్, బికె, ప్రసాద్, అనురాధా గాంధీ, అజయ్‌దా, పటేల్ సుధాకర్, ఆజాద్‌లు ఐక్యసంఘటనా నిర్మాణం కోసం అనేక కలలు గన్నారు. వారు ఇప్పుడు మన మధ్య లేరు. ఐక్యసంఘటనా నిర్మాణంలో వారి కృషి మనకు సదా దిశానిర్దేశం చేస్తూనే ఉంటుంది. వారి కలల్ని నిజం చేసేందుకు పునరంకితమవుదాం. ★

# జటిల, కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ పిఎల్‌జిఏ పురోగమించాలి!

– మహేష్

పిఎల్‌జిఏ పదవ వార్షికోత్సవాల సందర్భంగా పిఎల్‌జిఏ బలగాలకు నా విప్లవాభినందనలు.

ప్రియమైన కామ్రేడ్స్! నేడు దేశంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతోంది. సామ్రాజ్యవాదం రోజు రోజుకూ తీవ్రమైన సంక్షోభం వైపుగా పయనిస్తోంది. ఈ పరిస్థితిలో మన దేశ ప్రజలపై సామ్రాజ్యవాద దేశాల దోపిడీ, పీడనలు మరింత పెరుగుతున్నాయి. సామ్రాజ్యవాదం తన ఆర్థిక సంక్షోభాన్ని మూడవ ప్రపంచంలోని శ్రమజీవులపై మోపుతున్నది. మరోవైపు దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గం, భూస్వామ్య-జమీందారీ వర్గాల దోపిడీ పాలనను ప్రజలు సహించలేని పరిస్థితి ఏర్పడింది. రైతుల సమస్య, నిర్వాసిత సమస్య, కరువు, వరదలు, తాగునీరు, ఆహార సంక్షోభం, అధిక ధరలు, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అనారోగ్యం తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఫలితంగా, భూమిలేని, పేద రైతులు, శ్రమజీవులు ఆకలి చావులకు గురి అవుతున్నారు. నలువైపులా అవినీతి, వ్యభిచారం, హత్యలు, దోపిడీలు, బలాత్కారాలు మొదలైనవి పెరుగుతూ పోతున్నాయి. ఇటువంటి తీవ్రమైన పరిస్థితిలో ప్రజల ఆక్రోశం, ఆగ్రహం దేశంలో అనేక చోట్ల బద్దలవుతున్నాయి. సింగూర్, నందిగ్రాం, లాల్‌గఢ్, నారాయణపట్నా మొదలైన సాయుధ ప్రజా తిరుగుబాట్లు ఇందుకు నమూనాలుగా నిలుస్తాయి. భారతదేశంలో సాగుతున్న ఈ ప్రజా తిరుగుబాట్లన్నింటికీ నేతృత్వం వహించేలా సిపిఐ (మావోయిస్టు) ముందుకు వస్తోంది.

ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం 2000 డిసెంబర్ 2న ఆవిర్భవించి విముక్తి కోరుకునే ప్రజల హృదయాల్లో గూడుకట్టుకుంది. జహనాబాద్ జైల్ బ్రేక్, మధుబన్ రెయిడ్, కోరాపుట్, నయాగఢ్ రెయిడ్లు, ముకరం ఆంబుష్, బర్వాడీహ్ ఆంబుష్, లఖీసరాయ్-కజరా ఆంబుష్ మొదలైన ఉన్నత స్థాయి యుద్ధచర్యల అనుభవాలతో యుద్ధకళలో అది నైపుణ్యం గడిస్తోంది. 1967లో 'భారతగడ్డపై వసంత మేఘగర్జన' దీర్ఘకాలంగా కొనసాగుతున్న రివిజనిజం నుంచి విస్పష్టమైన విభజన రేఖను గీసింది. నక్సల్బరి ప్రజా తిరుగుబాటు నుంచి ప్రారంభమై విప్లవోద్యమం అనేక దాడులు-ప్రతిదాడులు, ఎగుడు-దిగుళ్ల సుదీర్ఘ అనుభవంతో సుసంపన్నమై విజయం వైపుగా పెద్ద అంగలతో సాగుతోంది. దీనితో భీతిల్లిన సామ్రాజ్యవాదం ఏజెంట్లయిన భారత దోపిడీ పాలకవర్గాలు నేడు ప్రజలపై సైనిక దాడిని మరింత తీవ్రతరం చేయడం కోసం ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ప్రారంభించింది. శత్రువు చేస్తున్న క్రూరమైన దాడిలో మన ప్రియతమ నేతలు, సహచరులు, సహపోరాటయోధులు అనేక మంది అమరత్వం చెందారు. అనేక మంది తల్లులు గర్భశోకాన్ని అనుభవిస్తుంటే, ఈ క్రూరమైన నిర్బంధంలో సైతం శత్రువు చేస్తున్న అన్ని రకాల దాడులను, 'చుట్టివేత-నిర్మూలన' విధానాన్ని ఎదుర్కొంటూ పిఎల్‌జిఏ ముందుకు పురోగమిస్తోంది. రానున్న రోజుల్లో ఇంతకంటే కఠినమైన పరిస్థితులు ఎదురవుతాయి. ప్రజలు పిఎల్‌జిఏ మద్దతుతో తమ విప్లవ ప్రజా అధికారాన్ని విస్తరింపజేస్తూ మరింత ఉత్సాహంగా ముందుకు సాగాల్సి ఉంటుంది. పార్టీ అందించే సరియైన నేతృత్వంలో ప్రజలు, పిఎల్‌జిఏ సంతోషంగా ఇలాంటి జటిలమైన, కఠినమైన స్థితిని ఎదుర్కొంటారని, దీనికోసం తప్పనిసరిగా తన సమర్థతను తగినంతగా పెంపొందించుకుంటారని మేం ఆశిస్తున్నాం.

ఈశాన్య భారతంలోని వివిధ రాష్ట్రాలలో సామ్రాజ్యవాదం, భారత విస్తరణవాద విధానాలకు వ్యతిరేకంగా దీర్ఘకాలంగా ఉన్నతస్థాయిలో కొనసాగుతూ వస్తున్న జాతి విముక్తి పోరాటాలను సోకాల్డ్ 'చర్చల' పేరుతో కుట్రపూరితంగా అణగదొక్కేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. జాతి విముక్తి పోరాటాలకు సరియైన రాజకీయ-సైనిక పంథా లేని కారణంగా, ఈ పోరాటాలు అభివృద్ధి నిరోధక భారత ప్రభుత్వ కుటిల పన్నాగంలో చిక్కుకున్నాయి. దీనివల్ల ఇక్కడి పోరాటాలు కొంతవరకు తాత్కాలికంగా బలహీనపడ్డాయి.

ఇటువంటి ఒక పరివర్తనా కాలంలో పిఎల్‌జిఏ 10 వసంతాలు పూర్తి చేసుకోవడం, 11వ సంవత్సరంలోకి ప్రవేశించే ఘటన చారిత్రాత్మకమైన, మహత్తరమైన, అనుకూలమైన ప్రభావాన్ని కలిగిస్తుంది. అది ఖచ్చితంగా భారతదేశంలో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో సాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికి కృషి చేస్తున్నవారిలోనూ, జాతి విముక్తి పోరాటాల్లోని సహయోధులలోనూ ఆశను, ఉత్తేజాన్ని, ప్రేరణను కలిగించి తీరుతుంది. ఈ ఆశతో పిఎల్‌జిఏ సహయోధులందరికీ, విప్లవాన్ని కోరుకునే ఈశాన్య భారత ప్రజల తరపున శుభాకాంక్షలను, అభినందనలను, ఎర్ర వందనాలను తెలియజేస్తూ.... ✶

> **"సాధించిన విజయాలతో తృప్తి పడకూడదు. శత్రువును తక్కువగా అంచనా వేయకూడదు. దాడుల తీవ్రత తగ్గించడం గానీ, ముందుకు వెళ్లడానికి తటపటాయింపు గానీ ప్రదర్శించగూడదు. తద్వారా శత్రు నిర్మూలనకున్న అవకాశాన్ని పోగొట్టుకొనకూడదు. లేదంటే విప్లవానికి ఓటమి తప్పదు."** **- మావో**

# పిఎల్‌జిఏ పదేళ్ల వార్షికోత్సవాలకు విప్లవ జేజేలు!

# దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లలో విముక్తి ప్రాంతాలను నిర్మించే లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయండి!

# కింది నుంచి ప్రజా రాజకీయాధికారాన్ని పటిష్టపరచండి!!

– చంద్రన్న

ప్రియమైన కామ్రేడ్స్,

పిఎల్‌జిఏ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి కావస్తోంది. 10 ఏళ్లలో ఉద్యమం అనేక త్యాగాలు చేస్తూ పురోగమిస్తూ విస్తరించింది. గెరిల్లాజోన్లలో విప్లవ ప్రజా రాజ్యాధికారానికి బీజరూపంగా గెరిల్లా బేసులు ఆవిర్భవిస్తున్నాయి. దండకారణ్యంలో పలు దొంతర్లుగా విప్లవ ప్రజా రాజకీయ అధికారం నెలకొని అంచెలంచెలుగా పురోభివృద్ధి చెందుతున్నది. ప్రజల రాజకీయాధికారానికి దన్నుగా ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం నిలబడింది.

నక్సల్బరీ విప్లవ వెల్లువ ఆనాటి శత్రువు దాడి మూలంగా దెబ్బతిన్నప్పటికీ భారత విప్లవానికి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను ఆవిష్కరించింది. ఆనాటి మన ఆచరణను మదింపు చేసుకొని జరిగిన పొరపాట్ల నుంచి నేర్చుకొని ముందుగా కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలను మనం కార్యక్షేత్రంగా చేసుకున్నాం. పీడిత ప్రజానీకంలో మన పనిని ప్రారంభించి సిద్ధాంతాన్ని, ఆచరణను జోడిస్తూ, ఆచరణలో లభించిన అనుభవాలను సిద్ధాంతం వెలుగులో పరిశీలించుకుంటూ, విప్లవ పురోగమనంలో ముందుకు వస్తున్న అనేక సవాళ్లను పరిష్కరించుకుంటూ కొత్త-కొత్త ప్రాంతాలకు విస్తరిస్తూ పురోగమిస్తున్నాం.

విప్లవంలో కీలక సమస్య రాజ్యాధికార సమస్య. ఈ సమస్యను పరిష్కరించే క్రమంలో మన పార్టీకి కొత్త అనుభవాలు లభించాయి. ఉత్తర తెలంగాణలో 1994 చివరి నుండి గ్రామ రాజ్య కమిటీ (జిఆర్‌సి)ల నిర్మాణం చేపట్టాం. శత్రువు ఫాసిస్టు నిర్బంధాల మధ్యనే గ్రామాల్లో పీడిత ప్రజానీకాన్ని ఐక్యపరుస్తూ వీటిని నిర్మాణం చేశాం. ఈ జిఆర్‌సిల కింద ఐక్యసంఘటన నిర్మాణం జరిపి ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలు విస్తృతంగా చేపట్టాం. పెద్దెత్తున భూసంస్కరణలు అమలు జరిపాం. సహకార సంఘాలు నిర్మించాం. జిఆర్‌సిలు గ్రామాలలో అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు సౌకర్యాలు చేపట్టాయి. విద్యా, వైద్యం అందించేందుకు కృషి చేశాయి. జిఆర్‌సిలు గ్రామీణ జీవితంలో ఒక భాగమైపోయి, దోపిడీవర్గ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పీడిత ప్రజానీకాన్ని నిలబెట్టడంలో గొప్ప పాత్రను పోషించాయి. అయితే ఇక్కడ నిర్మించిన గ్రామ రాజ్య కమిటీలకు ఆనాడు ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం లేకపోవడంతో విప్లవ ప్రతీఘాతుక కిరాయి బలగాల దాడుల ముందు అవి నిలబడలేకపోయాయి. 2000 సం॥ నాటికి పిఎల్‌జిఏ ఏర్పడినప్పటికీ అప్పటికే అవి బలహీనపడి 2002 నాటికి పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎన్‌టి ఉద్యమం తాత్కాలిక సెట్‌బ్యాక్‌కు గురి అయ్యింది.

గడిచిన దశాబ్ద కాలంగా దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్, ఏఓబిలలో ప్రజల రాజ్యాధికారం క్రమక్రమంగా అభివృద్ధి చెందుతోంది. దీనికి పిఎల్‌జిఏ దన్ను ఉంది. విప్లవోద్యమం సాధించిన గొప్ప ఫలితాలను రక్షించడంలో అది కీలక పాత్రను పోషిస్తోంది. విప్లవం అంటేనే రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకోవడం. ఈ క్రమంలో విప్లవ శక్తులకు, విప్లవ ప్రతీఘాతుక శక్తులకు మధ్య యుద్ధం జరిగి అంతిమంగా విప్లవం గెలుస్తుంది. కా.మావో విజయం...ఓటమి.... విజయం...ఓటమి.... అంతిమంగా విజయం లభిస్తుందని అన్నాడు. ఈ క్రమంలోనే మన పురోగమనం ఉంది.

సిపిఐ (మావోయిస్టు) ఆవిర్భావంతో విప్లవ ప్రతీఘాతుక భారత పాలకవర్గాలు 2004 నుండి దేశవ్యాప్త సైనిక దాడి పథకాలతో ముందుకు వచ్చాయి. దండకారణ్యంలో "సల్వాజుడుం"తోను, ఝార్ఖండ్‌లో "సేంద్ర", ఏఓబిలో "శాంతి కమిటీ" తదితర అనేక విప్లవ ప్రతీఘాతుక సంస్థలను ఏర్పర్చి విప్లవ ప్రతీఘాతుక దాడిని తీవ్రతరం చేశాయి. మన పార్టీ నాయకత్వంలో పిఎల్‌జిఏ ప్రజాయుద్ధంలో ప్రజలను సంఘటితం చేస్తూ వీటిని ఎదుర్కొంది. ప్రజాయుద్ధంలో ఈ విప్లవ ప్రతీఘాతుక సంస్థల అసలు స్వభావం బహిర్గతమైంది.

విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో 2009 ఆగస్టు నుంచి ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను పాలకవర్గాలు ప్రారంభించాయి. ఈ భారీ సైనిక దాడి లక్ష్యం బీజరూపంలో ఆవిర్భవిస్తున్న విప్లవ ప్రజా రాజ్యాధికారాన్ని నిర్మూలించడం, విప్లవోద్యమానికి ఆలవాలంగా ఉన్న విశాల అటవీ ప్రాంతాలలో నిక్షిప్తమై వున్న విలువైన ఖనిజ సంపదలను, ఇతర అనేక రకాల ప్రకృతి వనరులను సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు ధారాదత్తం చేయడమే. ఈ భారీ సైనిక దాడిని పీడిత ప్రజల మద్దతుతో పిఎల్‌జిఏ గొప్ప ధైర్యసాహసాలతో ఎదుర్కొంటోంది. ఈ భారీ సైనిక దాడిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ప్రగతిశీల మేధావులు, ప్రజాస్వామికవాదులు ముందుకు వచ్చి సామ్రాజ్యవాదుల, దోపిడి భారత పాలకవర్గాల పన్నాగాలను బహిర్గతపర్చి విప్లవోద్యమ పక్షాన నిలబడ్డారు.

కామ్రేడ్స్! సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో

చిక్కుకుపోయి ఉంది. దీని ప్రభావం భారతదేశంపై తీవ్రంగా ఉన్నప్పటికీ పాలకవర్గాలు ఒప్పుకోవడానికి సిద్ధంగా లేవు. ఈ సంక్షోభ తాకిడితో దేశంలో ప్రభుత్వ వ్యతిరేక పోరాటాల్లో కార్మికవర్గం, రైతాంగం, ఆదివాసీ ప్రజలు, పునాది వర్గాలతో పాటు పెటీబూర్జువా శక్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, లాయర్లు, ఉద్యోగస్తులు ఉద్యమాలలో మిలిటెంట్‌గా కదులుతున్నారు. ప్రజా ఆందోళనలు దేశవ్యాప్తంగా రాజుకుంటున్నాయి. మావోయిస్టు పార్టీ నాయకత్వంలో సాగుతున్న గెరిల్లా పోరాటం, కాశ్మీర్, మణిపూర్ తదితర జాతి విముక్తి పోరాటాలు, ప్రత్యేక తెలంగాణ, గూర్ఖాలాండ్ లాంటి మిలిటెంట్ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు పాలకవర్గాలను కుదిపివేస్తుంటే ప్రభుత్వం ఫాసిస్టు చట్టాలను ఆశ్రయించి పరిపాలన సాగిస్తున్నది.

భారత విప్లవ విజయానికి కావల్సిన భౌతిక పునాదులు దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లలో బలపడుతున్నాయి. విప్లవంలో కీలకమైన అధికార సమస్యను పరిష్కరించేందుకు ప్రజాయుద్ధం సాగిస్తున్నాయి. అవి శత్రు బలగాలతో మిలటరీ రంగంలో పోరాడుతూనే, విప్లవ ప్రజా రాజ్యాధికార సంస్థలను నిర్మిస్తూ ప్రజా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయాలి. ఆర్‌పిసిల అధికారాన్ని సుస్థిరపరచాలంటే విప్లవ భూసంస్కరణలు చేపట్టి దున్నేవారికే భూమి ప్రాతిపదికన భూమి పంపకం, పంటల ఉత్పాదకతను పెంచడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఉండాలి. భారీ సైనిక దాడుల మధ్యనే రాజ్యాధికారాన్ని సంఘటితపరుచుకుంటూనే జన సామాన్యపు సంక్షేమాన్ని పట్టించుకుంటూనే ప్రజా ఆర్థిక వ్యవస్థను స్వావలంబన ద్వారా అభివృద్ధి పర్చాలి. ప్రజల అవసరాలు, మన ప్రజా సైన్యపు అవసరాలు తీర్చడానికి ఉత్పత్తిని పెంచాలి. ఇందుకోసం ప్రజాపంథాను అవలంబిస్తూ శ్రమశక్తిని సంఘటితం చేయడం, అవసరం మేరకు యంత్రాలను వాడడం, సేంద్రీయ ఎరువులను విరివిగా వాడడం లాంటి పద్ధతులను ఉపయోగిస్తూ ఉత్పత్తిని పెంచాలి. ఈ కృషిలో సాధించే విజయాలు దేశవ్యాపితంగా ప్రజాస్వామికవాదుల మద్దతును కూడగట్టడానికి ఉపయోగపడతాయి. ఈ ప్రజా ఆర్థిక వ్యవస్థ గురించి ఆర్‌పిసిలు ఎంత చక్కగా ప్రజలకు అర్థం చేయించి కార్యరంగంలోకి దించగలిగితే అంతగా ప్రజాయుద్ధంలో ప్రజల పాత్ర రెట్టింపు అవుతుంది. "జల్-జంగల్-జమీన్"పై సంపూర్ణ హక్కు కొరకు ఆదివాసీ ప్రజానీకాన్ని విస్తృతంగా కదిలిస్తూ ప్రజా ఆందోళలను నిర్మాణం చేయాలి. భారీ సైనిక దాడులను (గ్రీన్‌హంట్ దాడి) తట్టుకొని నిలబడేందుకు ఇది పునాది అవుతుంది. ప్రజాయుద్ధంలో ప్రజలు క్రియాశీలంగా భాగస్వాములయ్యేందుకు తోడ్పడుతుంది.

**కామ్రేడ్స్,**

సిపిఐ (మావోయిస్టు)ను, దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్ ప్రాంతాలలోని ఉద్యమాలను సమూలంగా నిర్మూలించాలనే పథకంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్‌ఐసి విధానంతో కొనసాగిస్తున్న ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను తిప్పికొడుతూ, మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వెలుగులో ప్రజా యుద్ధాన్ని ముందుకు తీసుకపోవడం మన తక్షణ కర్తవ్యం. 9వ కాంగ్రెసు-ఐక్యతా కాంగ్రెసు నిర్దేశించిన కేంద్ర కర్తవ్యం వెలుగులో పిఎల్‌జిఏ మరిన్ని విజయాలు సాధిస్తూ పురోగమిస్తుందని ఆశిస్తూ...

"విప్లవాల యుగం మనది - విప్లవిస్తే జయం మనది
పోరాడితే పోయేదేమీ లేదు - బానిస సంకెళ్లు తప్ప."

(66వ పేజీ తరువాయి భాగం....)

కలిపి 7 మంది, మరో మూడు ఘటనల్లో 7 గురు విప్లవ ప్రజలు అమరులయినారు. ఇందులో మహిళా కామ్రేడ్స్ ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు.

ఒరిస్సాలోని నవీన్ పట్నాయక్ ప్రభుత్వం పోస్కో, వేదాంత లాంటి బహుళజాతి కంపెనీల సేవలో ప్రజా ఉద్యమాలపై తీవ్రమైన దమనకాండ కొనసాగిస్తూ 2010 డిసెంబర్ నుండి 2011 ఫిబ్రవరిలోగా కనీసం 25మంది కామ్రేడ్స్‌ను పొట్టన పెట్టుకుంది. కళింగనగర్ ప్రజా ఆందోళన 5వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడానికి సన్నాహాల్లో ప్రజలంతా వున్న సమయంలో అప్పటికే నెలరోజుల క్రితం అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసిన నలుగురు మహిళలతో పాటు అయిదుగురిని తనఖ అడవిలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో హతమార్చారు. ఇందులో 12 ఏళ్ళ జంగా అనే బాలిక కూడా వుంది. రాయగధ జిల్లాలో కొండబారిడి గ్రామానికి చెందిన యం. సుబ్బారావు, చంద్రపూర్ బ్లాక్‌లో గాంగుల్ తరంగిలను, గంధమర్ధన్ జిల్లాలో గంధమర్ధన్ సురక్షా పరిషత్‌కు చెందిన యిద్దరు యాక్టివిస్టులైన మదన్‌సింగ్, రమేష్ సాహులను పాయికమల్ గ్రామం వద్ద డిసెంబర్ 28న బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపారు. గజపతి జిల్లాలో లెండన గ్రామానికి చెందిన ప్రదీప్ మాంజీని అరెస్టు చేసి లాకప్‌లో హింసించి చంపారు. ఒరిస్సాలోని కలహండి జిల్లాలో నియమగిరి పోరాటానికి నాయకత్వం వహించడానికి వెళ్ళిన దళంపై జరిగిన దాడిలో బాసధార డివిసిఎం కామ్రేడ్ రవితో సహా 9మంది కామ్రేడ్స్ అమరులయ్యారు.

విప్లవోద్యమాన్ని విస్తరింపజేసేందుకు వీరు సాగించిన సాహసోపేతమైన పురోగమనం మన పార్టీ శ్రేణులతో పాటు యావత్తు భారత ప్రజలకు ఎంతో ఉత్తేజకరమైన సన్నివేశం. వీరి త్యాగాలు వృధా కావు.

పిఎల్‌జిఏ పదేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా విస్తరణ కర్తవ్య ప్రాధాన్యతను గుర్తించి ఆ వైపుగా తగినంతగా దృష్టి సారిస్తారని, విప్లవోద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు పూనుకుంటారని ఆశిస్తూ.... ★

# ప్రజాయుద్ధ బహుముఖ వ్యూహాత్మక కర్తవ్యాల సాధనకు

# దేశవ్యాప్తంగా విశాల ప్రాంతాలకు విస్తరిద్దాం!

– భాస్కర్

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల వల్ల ప్రపంచంలో మౌలిక వైరుధ్యాలన్నీ తీవ్రతరమవుతున్నాయి. వీటి ఫలితంగా 2008 నుంచి ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభం బద్దలైంది. దీని నుంచి బయటపడడం సామ్రాజ్యవాదులకు సాధ్యం కావడం లేదు. సంక్షోభ ఫలితంగా ప్రపంచంలోని అనేక దేశాలలో కార్మికవర్గ పోరాటాలు, జాతి విముక్తి పోరాటాలు, అరబ్బు ప్రపంచంలో తిరుగుబాట్లు తీవ్రస్థాయిలో బద్దలవుతున్నాయి. ఇదే విధంగా భారతదేశంలో పాలకవర్గాల సామ్రాజ్యవాద అనుకూల, విస్తరణవాదపూరిత విధానాల ఫలితంగా సామాజిక వైరుధ్యాలన్నీ మరింతగా పదునెక్కుతున్నాయి.

ప్రపంచ ఆర్థిక సంక్షోభ ప్రభావం నుంచి బయటపడడానికి మన దేశంలో సహజ వనరుల దోపిడికై సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో వేలాది ఒప్పందాలు (ఎంఓయు) చేసుకుంటున్నాయి. వందలాది ప్రత్యేక ఆర్థిక జోన్లకు ప్రభుత్వాలు అనుమతి మంజూరు చేస్తున్నాయి. జల్–జంగల్–జమీన్ లపై ప్రజలకు ప్రత్యేకించి సంపదలకు నిలయమైన అటవీ ప్రాంతాలపై ఆదివాసీల హక్కును కాలరాచే ఈ ఎంఓయులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళనలు బద్దలవుతున్నాయి. మరోవైపు మధ్య, తూర్పు భారతదేశంలోని వ్యూహాత్మకంగా కీలకమైన అటవీ ప్రాంతాలలో బలంగా పెంపొందుతున్న మావోయిస్టు ఉద్యమం కొన్ని ప్రాంతాలలో ఈ ప్రజా ఆందోళనలకు నాయకత్వం వహిస్తూండడం తమ దోపిడికి ప్రధాన ఆటంకంగా మారింది. 2004 సెప్టెంబర్ 21న సిపిఐ (మావోయిస్టు) ఆవిర్భావంతో భారత పాలకవర్గాలు తీవ్రంగా కలవరం చెందాయి. మావోయిస్టు ఉద్యమమే దేశానికి అత్యంత ప్రమాదమని ప్రకటించి దేశవ్యాప్త దాడిని ఆరంభించాయి.

ప్రభుత్వ దాడిని ఎదుర్కొంటూనే మన పార్టీ నాయకత్వంలో దేశంలోని మధ్య, తూర్పు రాష్ట్రాలలో గెరిల్లా యుద్ధం తీవ్రతరమవుతూ విస్తరిస్తోంది. పలు విజయాలు సాధిస్తున్నది. విప్లవ ప్రజా రాజ్యాధికారాన్ని బీజరూపంలో సృష్టిస్తున్నది. నందిగ్రామ్, కళింగనగర్, లాల్‌గఢ్, కందమాల్, నారాయణపట్నా వంటి సమరశీల ప్రజా పోరాటాలు దేశ రాజకీయాలలో, ప్రజా ఉద్యమాలలో నూతన ఒరవడిని సృష్టించాయి. ఇవి దేశంలో మావోయిస్టు పార్టీ నాయకత్వ ఆవశ్యకతను చాటి చెబుతున్నాయి. అయితే పాలకవర్గాల విప్లవ ప్రతీఘాతుక యుద్ధంలో మన పార్టీ నాయకత్వం, స్వీయాత్మక శక్తులు కూడా తీవ్రంగానే నష్టపోయాయి. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉద్యమాలకు తీవ్రమైన నష్టం జరిగింది.

మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్ అనంతరం వస్తుగత పరిస్థితి విప్లవానికి మరింత అనుకూలంగా మారడం, శత్రువు తలపెట్టిన విప్లవ ప్రతీఘాతుక యుద్ధంలో మన పార్టీకీ, ఉద్యమాలకూ తీవ్రమైన నష్టాలు జరిగినప్పటికీ గెరిల్లా యుద్ధంలో, ప్రజా ఆందోళనలలో కొన్ని గణనీయమైన విజయాలు సాధించడం, సవాళ్లు, ప్రమాదాలు మెండుగా ఉన్నా, నేటికీ విప్లవ పురోగమనానికి అవకాశాలు ప్రధాన అంశంగా ఉండడమనేదే నేటి విప్లవంలోని విశిష్టత, సంక్లిష్టత. ఈ పరిస్థితితో సవ్యంగా వ్యవహరించడం ద్వారానే ఉద్యమాన్ని రక్షించుకొని విజయవంతంగా పురోగమింప జేయగలం.

ఈ నేపథ్యంలో భారత పాలకవర్గాలు సామ్రాజ్యవాదుల, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదుల పూర్తి దన్నుతో 2009 సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమాన్ని రూపుమాపేందుకు 'ఆపరేషన్ గ్రీన్ హంట్'ను ప్రారంభించాయి. భారత విప్లవోద్యమానికి గుండెకాయలా ఉన్న లాల్‌గఢ్ నుండి సూర్జాగఢ్ వరకు గల విశాలమైన ఆదివాసీ ప్రాంతాలలో గల అపారమైన ప్రకృతి సంపదలను బహుళజాతి సంస్థలకు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి దోచిపెట్టేందుకు మునుపెన్నడూ లేనివిధంగా దాడిని కేంద్రీకరించాయి.

బలమైన గెరిల్లాజోన్ ప్రాంతాలలో, బలమైన ప్రాంతాలుగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో వేలాది అర్ధసైనిక, ప్రత్యేక పోలీసు బలగాలతో బేస్‌క్యాంపులను ఏర్పరచి కార్పెట్ సెక్యూరిటీని పటిష్టం చేస్తున్నాయి. దీనిపై ఆధారపడి కిరాయి పోలీసు మూకలు గెరిల్లాజోన్లను చిన్న చిన్న ముక్కలుగా విభజించి ఒంటరి చేసి రూపుమాపాలని చూస్తున్నాయి. గ్రామస్థాయి వరకు రహస్య ఇంటెలిజెన్స్ (ఇన్‌ఫార్మర్) నెట్‌వర్క్‌ను ఏర్పర్చుకుంటున్నాయి. ఈ నెట్‌వర్క్‌పై ఆధారపడి నిరంతరం కౌంటర్ గెరిల్లా ఆపరేషన్స్ కొనసాగిస్తూ మన ప్రజాపునాదిని ధ్వంసం చేసి గెరిల్లా బలగాలను దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్నాయి. కోవర్ట్ ఆపరేషన్లకు పాల్పడుతున్నాయి. విప్లవ ప్రతీఘాతుక హంతక గ్యాంగులను, సంస్థలను ఏర్పరుస్తున్నాయి. దాడి–సంస్కరణల వ్యూహాన్ని, 'క్లియర్, హోల్డ్, బిల్డ్' విధానాన్ని అమలు చేస్తున్నాయి. పాలకవర్గాలు పథకం ప్రకారం రాజ్యయంత్రాంగాన్నంతటినీ రంగంలోకి దించి మానసిక యుద్ధాన్ని, సంస్కరణలు–సివిక్ ప్రోగ్రాంను ముమ్మరం చేస్తున్నాయి. ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రాంతాలను ఆర్థికంగా దిగ్బంధిస్తున్నాయి. పౌర–యుద్ధ సరఫరాలను విచ్ఛిన్నం చేయటానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నాయి. ఉద్యమ సమన్వయాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉద్యమాన్ని ఇప్పుడున్న ప్రాంతాలకే పరిమితం చేసి, సప్లైలు అందకుండా కుదించివేసి నాశనం చేయాలనేది శత్రువు పథకం.

బహుళ జాతి కంపెనీల ప్రయోజనాల కోసం భారత దోపిడి పాలకవర్గాలు తలపెట్టిన ఈ గ్రీన్‌హంట్ ఆభియాన్‌ను ఓడించడం ఒక ప్రధాన కర్తవ్యంగా మన పార్టీ ముందుకు వచ్చింది. ఇందుకోసం ఆత్మరక్షణా యుద్ధం ద్వారా ఈ దాడిని ఎదుర్కొంటూనే, ఈ యుద్ధానికి తోడ్పడే విధంగా దీర్ఘకాలిక దృష్టితో ఉద్యమాన్ని విస్తరింపజేయడం అవసరం. దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితి కూడా మన పార్టీ విస్తరించాలని డిమాండ్ చేస్తున్నది.

ఈ విస్తరణ లక్ష్యం విప్లవోద్యమాన్ని, గెరిల్లా యుద్ధాన్ని నూతన ప్రాంతాలకు విస్తరింపజేయటం, ఉద్యమ ప్రాంతాలపై కేంద్రీకరిస్తున్న శత్రు బలగాలను వికేంద్రీకరించేలా చేయడం, ఉద్యమాన్నీ, స్వీయాత్మక శక్తులనూ కాపాడుకోవడం, ఉద్యమానికి అవసరమైన వనరులను పెంపొందించుకోవడం, గెరిల్లా యుద్ధం చలన యుద్ధంగా అభివృద్ధి కావడానికి, అంతిమంగా విముక్తి ప్రాంతాల స్థాపనకు తోడ్పడడంగా ఉండాలి.

దేశంలో మండుతున్న అనేక సమస్యల ఫలితంగా ఆందోళనలు చేపడుతున్న ప్రజలు నాయకత్వం కోసం మన పార్టీ వైపు చూస్తున్నారు. ఉదాహరణకు, ఒడిషాలో విస్థాపిత సమస్య ప్రధానంగా వుంది. కళింగనగర్‌లో టాటా, మిత్తల్, జిందల్‌లు నిర్మించ తలపెట్టిన స్టీల్ కంపెనీ ఫలితంగా నిర్వాసితులయ్యే పదుల గ్రామాల ప్రజలు ఆ కంపెనీకి వ్యతిరేకంగా పెద్దయెత్తున ఆందోళనకు దిగారు. వెంటనే పరిమితమైన శక్తులతోనే అక్కడికి విస్తరించడంతో మన పార్టీ ఈ ఆందోళనలో భాగమై ప్రముఖ పాత్ర నిర్వహించగలిగింది. ఇదే విధంగా, గందమర్ధన్ నిర్వాసిత ప్రజల ఆందోళన, పోస్కో నిర్వాసిత ప్రజల ఆందోళన, పూరిలో వేదాంత యూనివర్సిటీ నిర్వాసిత సమస్య, నియమగిరి, కాశీపూర్ నిర్వాసిత ప్రజల ఆందోళన, కాశీపూర్ ప్రాంతంలో ఝోడియా ఆదివాసులను ఎస్‌టి కేటగిరిగా గుర్తించాలనే ఆందోళన, బారిగామ్ డామ్ నిర్మాణం నిర్వాసిత సమస్య మొదలైనవి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు జీవన్మరణ సమస్యలుగా మారాయి. ఏఓబి ప్రాంతంలో ఇలాంటి సమస్యలు అనేకం ఉన్నాయి. అనేక చోట్ల ప్రజలు వివిధ పోరాట వేదికలపై సంఘటితపడి పోరాడుతున్నారు. మన శక్తులు అందుకున్న చోట – కళింగనగర్, నియమగిరి, కాశీపూర్ నియమగిరి మొదలైన చోట్ల ప్రజలు మిలిటెంట్‌గా ఆందోళనలు చేపడుతూ విప్లవోద్యమంలో భాగమవుతున్నారు. ప్రజలు వివిధ రకాల పేర్లతో ప్రజా మిలీషియాగా సంఘటితమై సాంప్రదాయ ఆయుధాలతో సాయుధమవుతున్నారు.

ఉదాహరణకు నియమగిరి ప్రాంతంలో 200 నుంచి 500 మంది ప్రజలు కదిలి వేదాంత ఆస్తులను ధ్వంసం చేశారు. వేదాంత కంపెనీ గ్రామాల్లో చేపడుతున్న సంస్కరణల కార్యక్రమాలను అడ్డుకున్నారు. ప్రభుత్వమే ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం, నీటి సరఫరా పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 గ్రామాల్లో వేదాంత కంపెనీ తొత్తులుగా ఉన్న దళారులను ప్రజాకోర్టులు నిర్వహించి దేహశుద్ధి చేశారు. దళారీ పనిని విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. ఇందులో మహిళలు వందలాదిగా కదిలారు. ఈ క్రమంలో కుంబికోటలో 300 మందితో సిఆర్‌పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేశారు. 5గురు మహిళలపై సిఆర్‌పిఎఫ్ పోలీసులు అత్యాచారం చేశారు. ఈ సంఘటనలకు వ్యతిరేకంగా రోడ్లపై రాస్తారోకో, పోలీసు స్టేషన్ ముందు ధర్నాలు నిర్వహించారు. విద్యార్థులు సంఘటితమై అనేక ఆందోళనలు నిర్వహించారు.

మావోయిస్టు పార్టీ తమ కోసం నిలబడుతుందనే విశ్వాసం వారిలో ఉండడం వల్ల నూతనంగా మనం విస్తరిస్తున్న ఆంధ్ర–ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలలో ప్రజలు ఉత్సాహంతో మనల్ని ఆహ్వానిస్తున్నారు. దోపిడి వర్గాలు భయకంపితులయి పారిపోతుంటే పీడిత ప్రజలు సంబరపడి వర్ణిస్తూ కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. పోలీసులు (పిఎస్‌ల్లో, అవుట్‌పోస్టుల్లో ఉండిన లాఠీ పోలీసులు) పోస్టుల నుండి పారిపోవడం, డ్రెస్సులు విడిచిపెట్టి సివిల్లో ఉండడం, బత్తాలు వసూలు బంద్ కావడం, ఫారెస్టు అధికార్లు పారిపోవడం, వడ్డీ వ్యాపారులు, భూస్వాములు, అధికారులు భయపడడం ఒక్కసారిగా ఈ మార్పుతో ప్రజల్లో మంచి ఉత్సాహకర వాతావరణం ఏర్పడుతోంది.

విస్తరణ చేపట్టిన నూతన ప్రాంతాల్లో ప్రజలు తమ జీవన్మరణ సమస్యలను అనేకం మన పార్టీ, పిఎల్‌జిఏ ముందుకు తెస్తున్నారు. ఛత్తీస్‌గఢ్–ఒడిషా సరిహద్దులోని సీతానది, ఉదంతి, సోనాబేడా, రాయగఢ్ జిల్లా (సిజి)లో గుమర్దా అభయారణ్యాలు, బొలంగీర్–బరగడ్ జిల్లాల మధ్యన ఉన్న గందమర్ధన్ గుట్టల్లోని బాక్సైట్ గనులు, బరగడ్ జిల్లాలోని పూజారిపాలీ డ్యాం, సోనాబేడా గుట్టల కింద టికాలీ డ్యాం కారణంగా నిర్వాతులయ్యే ప్రజలు వాటికి వ్యతిరేకంగా ముందు నుండే సంఘటితపడి పోరాడుతున్నారు. మన పార్టీ వెళ్లిన తర్వాత పోరాటాలు ఒక కొత్త రూపం తీసుకుంటున్నాయి.

ఈ ప్రాంతాల్లో ప్రజలు సంవత్సరంలో 6 నెలలు, అంతకంటే ఎక్కువగా కుటుంబాలకు కుటుంబాలే వివిధ రాష్ట్రాలకు వలసపోవడం ఉన్నది. ఎందుకంటే ఈ ప్రాంతంలో భూములు భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు, దేవాలయాల పేర్లతో ఎక్కువగా ఉన్నాయి తప్ప ప్రజలకు భూములు లేవు. పేదరికం బాగా ఉన్నది. వెట్టిచాకిరి చేసేవాళ్ల (బాండెడ్ లేబర్) సంఖ్య వేలల్లో ఉన్నది.

నూతన ప్రాంతాల్లో కూడా శత్రువు తీవ్ర నిర్బంధకాండకు తలపడుతున్నాడు. ప్రజల సహకారంతో తీవ్ర నిర్బంధం మధ్యనే మన ఉద్యమ ప్రాంతాల్ని విస్తరింపచేయాల్సి వస్తోంది. విస్తరణను చేపట్టిన కొత్త ప్రాంతాల్లోకి అత్యంత ధైర్యసాహసాలతో విస్తరిస్తూ పోతున్న మన దళాలపై శత్రువు పాశవికంగా దాడులు కొనసాగిస్తున్నాడు. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా సరిహద్దులలోని పదకాపాల్ గ్రామంలో 6 మంది కామ్రేడ్స్, ఇద్దరు గ్రామస్తులు, బొలంగీర్ జిల్లా బాంజిపాలిలో కా.మంజులతో

*(తరువాయి భాగం 64వ పేజీలో....)*

# మన కాలం వీరులు



పట్టణ గెరిల్లా పోరాటంలో ఆదర్శంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ స్పెషల్ యాక్షన్ టీం వీరులు కామ్రేడ్స్ జహీర్, శంకర్, కృష్ణ, లక్ష్మణ్




ఏలూరు అమరులు సాట్ కమాండర్ కామ్రేడ్ రమణ, సభ్యుడు కామ్రేడ్ సాగర్



సాట్ సభ్యులు, ఎంవి-79 బజార్ దాడి అమరులు కామ్రేడ్స్ హరి, రత్న

# మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని

# భారతదేశ పరిస్థితులకు మెరుగ్గా అన్వయించుకుందాం!

– దేవ్‌జీ

2000 డిసెంబర్ 2, భారతదేశ విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. విప్లవ విజయానికి అవసరమైన మూడు మంత్రదండాల్లో ఒకటైన ప్రజాసైన్యాన్ని భారతదేశ పీడిత ప్రజానీకం ఏర్పాటు చేసుకున్న రోజు. ఈ ప్రజాసైన్యం ఏర్పాటుకు ముందు సి.పి.ఐ (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్), ఎమ్.సి.సి.ఐల నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు సాగిన సాయుధ వ్యవసాయ విప్లవోద్యమాల చరిత్ర వుంది. ఈ మూడు దశాబ్దాల సాయుధ విప్లవోద్యమాల అనుభవాల సంశ్లేషణ ఫలితమే ఈ ప్రజాసైన్యం ఏర్పాటు. భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని అన్వయించడంలో ఒక గెంతు ప్రజాసైన్యం ఏర్పాటు.

2000 డిశంబరు 2నాడు సిపిఐ (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్) నాయకత్వంలో ప్రజా గెరిల్లా సైన్యం (పి.జి.ఏ) ఏర్పడింది. 2003 ఏప్రిల్ 22నాడు ఎమ్.సి.సి.ఐ. నాయకత్వంలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ) ఏర్పడింది. సి.పి.ఐ (ఎం.ఎల్) (పీపుల్స్‌వార్), ఎమ్.సి.సి.ఐ.ల విలీనంతో సిపిఐ (మావోయిస్టు) ఏర్పడగా, దీనితో పాటు పిజిఏ, పిఎల్‌జిఏలు విలీనమయ్యి నూతన పిఎల్‌జిఏ ఏర్పడింది. అయితే సిపిఐ (మావోయిస్టు) ఏర్పడ్డ తొలి సమావేశపు నిర్ణయాన్ని అనుసరించి 2000 డిసెంబర్ 2నే మనం పిఎల్‌జిఏ స్థాపనా దినంగా గుర్తిస్తున్నాం.

పిఎల్‌జిఏ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను దేశవ్యాప్తంగా సమరోత్సాహంతో, ఘనంగా నిర్వహించాలని సెంట్రల్ మిలటరీ కమీషన్ (సిఎమ్‌సి) నిర్ణయించింది. ఈ దశాబ్ద కాలంలో పిఎల్‌జిఏ సాధించిన విజయాలనూ, సకారాత్మక, నకారాత్మక యుద్ధ అనుభవాలనూ పిఎల్‌జిఏ పోరాట యోధులకు, విప్లవ ప్రజానీకానికి శిక్షణ గరిపేందుకు ఈ అవకాశాన్ని వుపయోగించుకోవాలనీ అన్ని కమీషన్లను, కమాండ్లను సిఎమ్‌సి కోరింది.

ఈ సందర్భంగా భారతదేశ నిర్దిష్ట పరిస్థితుల్లో మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని అన్వయించడంలో మన పాజిటివ్, నెగెటివ్ అనుభవాలను పరిశీలిద్దాం. ఈ అన్వయింపులోని పాజిటివ్‌పై ఆధారపడి, నెగెటివ్ అంశాలను తొలగించుకుంటూ, వర్తమాన సమస్యలకు మెరుగ్గా అన్వయిస్తూ భవిష్యత్‌లోకి పురోగమిద్దాం.

మొదటగా మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతం అంటే ఏమిటో చూద్దాం.

చరిత్రలో సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగే ప్రతిఘటనా పోరాటాలు, దోపిడి వర్గాల నుండి పీడిత వర్గాలు రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు సాగే సాయుధ పోరాటాలు ప్రజాయుద్ధాలుగా ప్రసిద్ధి చెందాయి. చైనా విప్లవం తర్వాత ఈ ప్రజాయుద్ధాల సిద్ధాంతం, వ్యూహం, ఎత్తుగడల మొత్తమే మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. స్థూలంగా చూస్తే, ఈ సామ్రాజ్యవాద యుగంలో విప్లవాలు రెండు పద్ధతుల్లో కొనసాగుతూ వచ్చాయి. పారిశ్రామిక దేశాల్లో కార్మికవర్గం రాజ్యాధికారం హస్తగతం చేసుకునే మార్గంగా సార్వత్రిక సాయుధ తిరుగుబాటు మార్గం రష్యా విప్లవం ద్వారా అభివృద్ధి కాగా, అర్ధవలస - అర్ధ భూస్వామ్య దేశాల్లో పీడితవర్గాలు రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే మార్గంగా దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథా (పిపిడబ్ల్యు) చైనా విప్లవోద్యమం ద్వారా అభివృద్ధి అయింది. ఈ పంథాలో కీలకమైంది ప్రాంతాలవారీగా అధికారాన్ని హస్తగతం చేసుకోవడం. శత్రువుకు బలహీనంగా వుండే గ్రామీణ ప్రాంతాల్లో విముక్తి ప్రాంతాల్ని/స్థావర ప్రాంతాల్ని ఏర్పాటు చేసుకుంటూ, ఒంటరి/చిన్న ప్రాంతాల నుండి విశాల ప్రాంతాలకు, స్థావర ప్రాంతాల్ని విస్తరింప చేస్తూ, వాటి ఆధారంగా దేశంలోని గ్రామీణ ప్రాంతాన్నంతటిని హస్తగతం చేసుకుంటూ, చివరకు నగరాలను హస్తగతం చేసుకునే పంథాయే దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా. ఈ రెండవ మార్గంలో మన భారత నూతన ప్రజాస్వామిక విప్లవం కొనసాగుతుందని మన పార్టీ రూపొందించిన 'వ్యూహం-ఎత్తుగడలు' డాక్యుమెంట్ బోధిస్తుంది.

విముక్తి ప్రాంతాలు ఏర్పడాలంటే,

1) బలమైన కమ్యూనిస్టు పార్టీ 2) బలమైన ప్రజాసైన్యం 3) బలమైన ఐక్యసంఘటన (బలమైన ప్రజాపునాది)లతో పాటు 4) మిలటరీ చర్యలకు అనుకూలమైన నైసర్గిక పరిస్థితులు (టెర్రయిన్) కలిగిన భూభాగం 5) స్వయంపోషకంగా బతకడానికి అనువైన ఆర్థిక విధానం వుండాలని మావో చెప్పాడు. కాబట్టి మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని అన్వయించడంలో భాగంగా మనం విముక్తి ప్రాంతాల ఏర్పాటు దిశలో మూడు మంత్ర దండాల్ని అభివృద్ధి చేసుకోవడంలో సాధించిన అనుభవాల్ని, విముక్తి ప్రాంతాల స్థాపన కోసం భూభాగాల్ని ఎంచుకోవడంలో మన అనుభవాన్ని చూద్దాం.

భారతదేశంలో ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని అన్వయించి, ఆచరించడంలో భాగంగా సిపిఐ (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్), ఎమ్.సి.సి.ఐ స్రవంతులు భారతదేశంలో ప్రజాసైన్యం ఏర్పాటు కోసం, విముక్తి ప్రాంతాల ఏర్పాటు కోసం మూడు దశాబ్దాల పాటు సాగించిన కృషిని సంక్షిప్తంగా పేర్కొందాం.

ఈ మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడంలో భాగంగా నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాల నాడే కా॥ చారుమజుందార్ నాయకత్వంలో సిపిఐ (ఎం-ఎల్) 'చైనా మార్గమే మన మార్గమని' తేల్చి చెప్పింది. అంటే భారతదేశం అర్ధవలస-అర్ధభూస్వామ్య దేశమని చెప్పడంతో పాటు ఈ దేశంలోని వర్గాల వస్తుగత విశ్లేషణపైనా, భారత రాజ్యపు

స్వభావంపైనా, మౌలిక వైరుధ్యాలపైనా, ప్రధాన వైరుధ్యంపైనా ఆధారపడి భారతదేశ విప్లవం దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలోనే సాగుతుందని విస్పష్టంగా తేల్చిచెప్పింది. ఆనాడు మన రాజకీయ, మిలటరీ వ్యూహాల్ని సరిగానే రూపొందించుకున్నప్పటికీ వాటి అమలుకు అనుసరించిన ఎత్తుగడల్లో అతివాద పొరపాట్లు జరిగాయి. ఫలితంగా నక్సల్బరీ, శ్రీకాకుళ రైతాంగ పోరాటాలు వెనుకంజ (సెట్‌బ్యాక్)కు గురయ్యాయి.

నక్సల్బరీ, శ్రీకాకుళ రైతాంగ పోరాటాల వెనుకంజకు కారణమయిన అంశాల్ని గుర్తించి ఆత్మవిమర్శనా రిపోర్టు (ఎస్‌సిఆర్)ను రాసుకోవడంతో పాటు, ఎత్తుగడల పంథా(ఓటిఎల్)ను కూడా 1980 నాటికే మునుపటి సిపిఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్) రూపొందించుకుంది. నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాల వెనుకంజకు కారణాల్ని గుర్తించి సరైన ఎత్తుగడల్ని అమలుచేసే క్రమంలో రాజకీయ, నిర్మాణ, సైనిక పంథాకూ, వ్యూహానికీ, విప్లవ విజయానికీ అత్యావశ్యకమైన మూడు అద్భుత ఆయుధాలను బలంగా పెంపొందించుకునే మావోయిస్టు విధానానికి దృఢంగా అంటిపెట్టుకొని ఉండి, తప్పుడు ఎత్తుగడలకు వ్యతిరేకంగా ఆంతరంగికంగానూ, అవకాశవాద శక్తులకు వ్యతిరేకంగా బాహిరంగానూ కొనసాగించిన సైద్ధాంతిక, రాజకీయ పోరాటం ఫలితంగా, స్వీయాత్మక శక్తులను సమీకరించుకొని ఆంధ్రప్రదేశ్‌లో పట్టణాల్లోని విద్యార్థి, యువజన, కార్మిక, మేధావుల్లో, సాంస్కృతిక, పౌరహక్కుల రంగాల్లో కొనసాగించిన కృషి, భూస్వామ్య దోపిడీ పీడనలు అధికంగా వున్న వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో, సాయుధ వ్యవసాయ విప్లవ కృషి ఫలితంగా కరీంనగర్ (జగిత్యాల), చిత్తూరు, అనంతపూర్ రైతాంగ పోరాటాలు 'ఒక చిన్న నిప్పురవ్వగా' 1978 నాటికి ప్రారంభమయ్యాయి. 'ఒక చిన్న నిప్పురవ్వ బ్రహ్మాండమైన దావానలాన్ని రగిలిస్తుందనే' మావోయిస్టు సూత్రీకరణను నిజం చేస్తూ ఈ రైతాంగ పోరాటాలు కరీంనగర్-ఆదిలాబాద్, రాయలసీమ పోరాటాలుగా విస్తరించాయి. అలాగే బీహార్‌లో మగధ్ ప్రాంతంలో మొదట కొన్ని గ్రామాల్లో ప్రారంభమై విశాల ప్రాంతానికి రైతాంగ పోరాటాలు విస్తరించాయి. దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాని మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడంలో భాగంగా కరీంనగర్-ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలను ఉన్నతస్థాయికి తీసుకుపోవడానికి ఏ.పి.రాష్ట్ర కమిటి నిర్ణయిం తీసుకుని "కరీంనగర్-ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలను నూతన స్థాయికి తీసుకుపోవడానికి సన్నద్ధం కండి" అనే పేరుతో డాక్యుమెంటును విడుదల చేసింది. దీన్నే గెరిల్లా జోన్ డాక్యుమెంటు అంటాం. ఈ డాక్యుమెంటులో కరీంనగర్-ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలను గెరిల్లా జోన్ స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చింది. ఇదే విధంగా కొంత ఆలస్యంగానే అయినా బీహార్‌లో కోయల్-కైమూర్ పర్‌స్పెక్టివ్‌ను చేపట్టారు.

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాని మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడంలో ఈ డాక్యుమెంటు సృజనాత్మకమైంది. ఈ డాక్యుమెంటులోని కార్యక్రమాన్ని అమలుచేసే క్రమంలోనే కరీంనగర్-ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలు ఉత్తర తెలంగాణాకు, దండకారణ్యానికి విస్తరించి, 1988 నాటికి గెరిల్లా జోన్ ఉద్యమాలుగా అభివృద్ధి అయ్యాయి.

ఆనాడు పీపుల్స్‌వార్ పార్టీలో సంక్షోభం నెలకొన్న పరిస్థితుల్లో గెరిల్లా జోన్ స్థాయికి ఎదిగిన ఈ ఉద్యమాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే పథకాన్ని, కార్యక్రమాన్ని సకాలంలో తీసుకోలేకపోయింది. 1995లో జరిగిన ఆ పార్టీ అఖిల భారత ప్రత్యేక మహాసభ(ఎఐఎస్‌సి)లోనే ఉత్తర తెలంగాణా (ఎన్‌టి), దండకారణ్య (డికె) ఉద్యమాలతో పాటు పార్టీ నాయకత్వంలో సాగే మొత్తం ఉద్యమాన్ని సమీక్షించి వాటన్నింటికి ఉన్నత స్థాయి కర్తవ్యాల్ని నిర్దేశించారు. ఉత్తర తెలంగాణా, దండకారణ్యాలను వున్నతస్థాయి గెరిల్లా జోన్స్‌గానూ; దక్షిణ తెలంగాణా, దక్షిణ కోస్తా - రాయలసీమ, తూర్పు రీజియన్‌లను గెరిల్లా జోన్ సన్నాహక దశ నుండి ప్రాథమిక స్థాయి గెరిల్లా జోన్ ఉద్యమాలుగా అభివృద్ధిచేసే కర్తవ్యాన్ని తీసుకున్నారు.

బీహార్-ఝార్ఖండ్‌లో కోయల్-కైమూర్ ఏరియాను గెరిల్లా జోన్ సన్నాహక దశ నుండి గెరిల్లా జోన్ దశకు తీసుకెళ్లాలనీ 1993లో నిర్ణయించుకున్నారు.

1995 అఖిల భారత ప్రత్యేక మహాసభలో ఆయా జోన్లకు నిర్దేశించిన కర్తవ్యాల్లోని సవ్యాపసవ్యాలను 2001 పీపుల్స్‌వార్ 9వ కాంగ్రెస్ సరిగా సమీక్షించి ఉద్యమ పురోగమనం కోసం ఉన్నత కర్తవ్యాల్ని రూపొందించుకున్నారు.

పైన సిపిఐ(ఎమ్.ఎల్) (పీపుల్స్‌వార్) స్రవంతి ప్రజాసైన్యం, బేస్ ఏరియాల ఏర్పాటు కోసం సాగించిన కృషిని సంక్షిప్తంగా పేర్కొన్నాం. దీంతోపాటు ఎమ్.సి.సి.ఐ స్రవంతి సాగించిన కృషిని కూడా సంక్షిప్తంగా పేర్కొందాం.

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ వెలుగులో విప్లవోద్యమాన్ని నిర్మించడం కోసం 1969 మే నెలలో కా॥కన్హయ్ ఛటర్జీ (కె.సి) వ్యూహం, ఎత్తుగడలు అనే మౌలిక డాక్యుమెంటును రూపొందించాడు. ఈ డాక్యుమెంటు ఎమ్.సి.సి.ఐకి మౌలిక రాజకీయ పునాదిని కల్పించింది. ఈ డాక్యుమెంట్‌లోని అవగాహన మీద ఆధారపడి 1974లో కా॥ కె.సి " సాయుధ వ్యవసాయక విప్లవంలో కొనసాగండి, సైన్యం, బేస్ ఏరియాల నిర్మాణ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయండి" అనే వ్యాసం (డాక్యుమెంట్) రాశారు. ఈ రెండు డాక్యుమెంట్‌ల ద్వారా ఎమ్.సి.సి.ఐ. తమ పార్టీ అనుసరించాల్సిన రాజకీయ, మిలిటరీ పంథాను స్పష్టంగా నిర్ణయించుకుంది. ఈ డాక్యుమెంట్ల ప్రధాన సారాంశం ఇది : సాయుధ వ్యవసాయ విప్లవం లేకుండా ప్రజాసైన్యం నిర్మించడం సాధ్యం కాదు. ఆ తర్వాత ప్రజాసైన్యం లేకుండా బేస్ ఏరియా నెలకొల్పడం సాధ్యం కాదు. ఇదే సమయంలో బేస్ ఏరియా లేకుండా ప్రజాసైన్యాన్ని నిలబెట్టడం సాధ్యం కాదు. ప్రజాసైన్యం, బేస్ ఏరియాలు లేకుండా సాయుధ వ్యవసాయ విప్లవాన్ని చివరి వరకు తీసుకువెళ్ళడం సాధ్యం కాదు.

ఈ రాజకీయ, సైనిక పంథాను ఆచరణలో పెట్టడానికి ఎమ్.సి.సి.ఐ. మొదట పశ్చిమ బెంగాల్‌లో కలకత్తా దగ్గరలోని డీహీ-సోనార్‌పూర్ గ్రామీణ ప్రాంతంలో పనిని ప్రారంభించింది. సోనార్‌పూర్‌లో కొన్ని మిలిటెంట్ పోరాటాలను నిర్మించగలిగింది. అయితే ఈ పోరాటాలను ఎక్కువగా ముందుకు తీసుకువెళ్ళలేకపోయాం. సోనార్‌పూర్‌లో పొందిన

పాఠాలతో, అనుభవాలతో కాంక్సా-బుద్బుద్ ప్రాంతంలో పోరాటం నిర్వహించింది. ఈ పోరాటం సోనార్‌పూర్ పోరాటం కంటే మరింత అభివృద్ధి సాధించింది. 1973-76 మధ్య కాలంలో కాంక్సా-బుద్బుద్ పోరాటాన్ని అణచివేయడానికి శత్రువు తీవ్రమైన దాడులు చేశాడు. శత్రు భారీ దాడులకు ధీటుగా మన రాజకీయ నిర్మాణ (స్వీయాత్మక) సన్నాహాలు లేకపోవడం వల్లనూ, గెరిల్లా యుద్ధ విన్యాసాలకు ఏరియా తగినంత విశాలంగా లేకపోవడం వల్లనూ కాంక్సా పోరాటం తప్పనిసరిగా వెనుకకు తగ్గవలసి వచ్చింది.

సోనార్‌పూర్, కాంక్సా-బుద్బుద్ పోరాటాల నుండి లభించిన అనుభవాలతో, ప్రజాసైన్యాన్ని, బేస్ ఏరియాలను నిర్మించే దృష్టితో, మొదటి వ్యూహాత్మక ప్రాంతంగా అస్సాం, త్రిపుర ప్రాంతాన్ని, రెండవ వ్యూహాత్మక ప్రాంతంగా మునుపటి బీహార్, పశ్చిమ బెంగాల్‌లో వ్యాపించి వున్న విశాల ప్రాంతాన్ని ప్రత్యేక ప్రాంతంగా (స్పెషల్ ఏరియాగా) ఎంచుకున్నారు. అస్సాం, త్రిపురల్లో వేర్వేరు కారణాల వల్ల పోరాటం అభివృద్ధి చెందలేదు. మునుపటి బీహార్‌లో మొదట ప్రారంభించిన ధన్‌బాద్, హజారీబాగ్, గయా పోరాటాలు ఆ తర్వాత కాలంలో గంగానదికి దక్షిణాన బీహార్ ప్రాంతం మొత్తానికి, నేటి ఝార్ఖండ్ ప్రాంతం మొత్తానికి విస్తరించాయి. ఆ ప్రాంతం బలమైన స్పెషల్ ఏరియాగా సంఘటితపడింది. ఈ స్పెషల్ ఏరియా దన్నుతో 1990 నుండి ఉత్తర బీహార్‌లో పోరాటాన్ని విస్తరింపజేశారు. దీన్ని కేంద్రంగా చేసుకొని పట్టణోద్యమం, కార్మికోద్యమం ఒక మేరకు పెంపొందింది.

1996లో జరిగిన రెండవ కేంద్ర మహాసభ (సెంట్రల్ కాన్ఫరెన్స్)లో ఆనాటి ఉద్యమాన్ని సమీక్షించి రైతాంగ పోరాటాలను దేశంలోని విశాల ప్రాంతాలకు విస్తరింపజేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం ప్రకారం ఉత్తరాఖండ్‌లో 1996 నుండి పని ప్రారంభమైంది. 2వ కేంద్ర మహాసభ నిర్ణయం వెలుగులో దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన ఉద్యమాల అభివృద్ధి క్రమంలో 2002 నాటికి ఛత్తీస్‌గఢ్ - ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీని, 3యు శాక్ (ఉత్తర బీహార్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్)ను ఏర్పాటు చేశారు. ఎం.సి.సి.ఐ. రూపొందించుకున్న సైనిక పంథాకు అనుగుణంగానే బీహార్-ఝార్ఖండ్-బెంగాల్‌లో విశాల ప్రాంతాలలో వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటం, భూస్వామ్యాన్ని పెకిలించే పోరాటాల్ని నిర్వహించారు. ఈ పోరాట క్రమంలో సాగడం ద్వారానే మనం ఆత్మ రక్షణ దళాలను, ఏరియా స్థాయి ప్రజా మిలీషియా దళాలను (పునాది బలగం); లోకల్ గెరిల్లా స్క్వాడ్స్‌నూ, సెషల్ గెరిల్లా స్క్వాడ్స్‌ను (ద్వితీయ బలగం); ప్లాటూన్లు , కంపెనీలను (ప్రధాన బలగం) నిర్మించగలిగారు. అంతేకాక రైతాంగ పోరాటాన్ని గెరిల్లా జోన్ స్థాయికి తీసుకువెళ్ళగలిగారు. బేస్ ఏరియాను నిర్మించడానికి గెరిల్లా జోన్ నుండి గెరిల్లా బేస్ ఏరియాగా పురోగమించే క్రమానికి పథకాన్ని అవలంబించారు.

మావోయిస్టు ప్రజా యుద్ధ సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితులకు అన్వయించి, ఆచరించే క్రమంలో మునుపటి సిపిఐ (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్), మునుపటి ఎమ్.సి.సి.ఐ.లు చేసిన కృషిని చూశాం. ఈ రెండు పార్టీలు విలీనమై సి.పి.ఐ. ( మావోయిస్టు ) ఏర్పడ్డ తర్వాత నేటి పరిస్థితుల్లో మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడమంటే -

1) ఇప్పటివరకు మన ఆచరణలో సాధించిన అభివృద్ధికీ/ పురోగమనానికీ కారణమయిన ఎత్తుగడలను దృఢంగా అనుసరించడం; వైఫల్యాలకు, ఓటములకు కారణమయిన ఎత్తుగడలను వదులుకోవడం, కొత్త రూపాల్లో ఎదురయ్యే ఇలాంటి సమస్యలకు ఇలాంటి పొరపాటు ఎత్తుగడలను కొత్త రూపాల్లో ఉపయోగించకుండా ఉండడం.

2) ప్రస్తుతం మన విప్లవోద్యమం ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమిస్తూ వ్యూహాత్మక లక్ష్యాల సాధన దిశలో పురోగమించడానికి తోడ్పడే ఎత్తుగడలను రూపొందించుకోవడం.

3) భారతదేశంలో మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులకు తగిన విధంగా మన ఎత్తుగడలను అభివృద్ధిపరచడం.

పైన పేర్కొన్న అంశాలను కొంత వివరంగా చూద్దాం.

## ఇప్పటి వరకు మన ఆచరణలో సాధించిన విజయాలు

1. అతితక్కువ స్వీయాత్మక శక్తులపై ఆధారపడి ఒక వైపు వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో విద్యార్థి-యువజన, కార్మిక, మేధావుల్లో బలమైన పట్టణోద్యమాన్ని నిర్మిస్తూనే, కరీంనగర్ (జగిత్యాల), చిత్తూరు, అనంతపూర్ వంటి ఒంటరి ప్రాంతాలు, చిన్న ప్రాంతాల నుండి రైతాంగ ఉద్యమాన్ని విశాల ప్రాంతాలకు - ఉత్తర తెలంగాణా, సింగరేణి బొగ్గు గనుల ప్రాంతానికి, దండకారణ్యం, దక్షిణ తెలంగాణా, ఉత్తరాంధ్ర, నల్లమలకు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకూ - విస్తరింపజేశాం.

సోనార్‌పూర్, కాంక్సా పోరాటాల అనుభవాలతో మునుపటి బీహార్, బెంగాల్ స్పెషల్ ఏరియాలోని ధన్‌బాద్, హజారీబాగ్, గయా జిల్లాల్లోని చిన్న ప్రాంతం నుండి ఉద్యమాన్ని విశాల ప్రాంతాలకు అంటే బీహార్ - ఝార్ఖండ్ స్పెషల్ ఏరియాకు, ఉత్తర బీహార్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిషా ప్రాంతాలకు విస్తరింపజేశాం.

మన ఎత్తుగడల్లోని పాజిటివ్ అంశాల ఫలితంగానే బలమైన పట్టణోద్యమం అభివృద్ధి అయ్యింది. ఒంటరి ప్రాంతాల, చిన్న ప్రాంతాల రైతాంగ ఉద్యమాలు విశాల ప్రాంతాలకు విస్తరించి సంఘటితపడ్డాయి.

2. ఎర్ర ప్రతిఘటనా పోరాట ప్రాంతాలుగా/గెరిల్లాజోన్ సన్నాహక ప్రాంతాలుగా ఉన్న ఉత్తర తెలంగాణా, దండకారణ్య ప్రాంతాలను 1988 నాటికి గెరిల్లా జోన్లుగా అభివృద్ధి చేశాం. తదనంతరకాలంలో 2001 నాటికి దక్షిణ తెలంగాణా, నల్లమల, ఉత్తరాంధ్ర/ఏఒబి, కోయల్‌కైమూర్, గోందియా ప్రాంతాలను గెరిల్లాజోన్ ప్రాంతాలుగా అభివృద్ధి చేశాం. ఎర్ర ప్రతి ఘటనా స్థాయి ప్రాంతంగా వున్న బీహార్, ఝార్ఖండ్ స్పెషల్ ఏరియాను 1990 నాటికి గెరిల్లా జోన్ పోరాట ప్రాంతంగా అభివృద్ధి చేశాం.

పశ్చిమ బెంగాల్, ఒడిషాలు నూతన ప్రజాపోరాట కేంద్రాలుగా, యుద్ధ రంగాలుగా అభివృద్ధిచెందాయి.

కోల్‌కతా, ఢిల్లీ వంటి నగరాల్లో విప్లవ విద్యార్థులను, మేధావుల్ని ప్రజా ఉద్యమాలకు దన్నుగా నిలపగలిగాం.

3. భారతదేశ విప్లవోద్యమ చరిత్రలో మొదటిసారి ప్రజాసైన్యాన్ని 2000 సంవత్సరం డిసెంబర్ 2నాడు ఏర్పాటు చేశాం. 2003 ఏప్రిల్ 22న ఎమ్‌సిసిఐ నాయకత్వంలో పిఎల్‌జిఏ ఏర్పడింది. 2004 సెప్టెంబర్‌లో రెండు పార్టీల విలీన ప్రక్రియలో (పీపుల్స్‌వార్, ఎమ్‌సిసిఐ పార్టీలు రెండూ విలీనమయ్యాయి) భాగంగా రెండు పార్టీల నాయకత్వంలోని ప్రజాసైన్యాలు నూతన పిఎల్‌జిఏగా విలీనమయ్యాయి. పిఎల్‌జిఏ ఏర్పడినప్పటి నుండి ఆయా రాష్ట్రాల్లోని పోలీసు బలగాలతో, పారామిలిటరీ బలగాలతో, కమాండో బలగాలతో గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తూ వుంది.

4. 1998లో పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీ విలీనం కావడం, 2004 సెప్టెంబర్‌లో పీపుల్స్‌వార్, ఎమ్‌సిసిఐలు విలీనం కావడంతో దేశవ్యాప్త స్వభావం కలిగిన విప్లవ పార్టీ ఏర్పడడంతోపాటు దేశవ్యాప్తంగా విప్లవోద్యమం 16-17 రాష్ట్రాలకు విస్తరించింది. విప్లవోద్యమానికి అవసరమైన మూడు మంత్రదండాల్లో ఒకటయిన బలమైన కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు ప్రక్రియలో మనం దేశవ్యాప్త స్వభావం కలిగిన కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసుకోవడం ఒక పాజిటివ్ విషయం. అయితే మన పార్టీ ఇప్పటికీ బలహీనంగానే, చిన్నదిగానే ఉంది.

5. గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధిచేసే ప్రక్రియలో భాగంగా దండకారణ్యంలో వివిధ స్థాయిల్లో గెరిల్లా బేసులను నిర్మిస్తూ వాటిని సంఘటితం చేస్తున్నాం. ఈ గెరిల్లా బేసులు గెరిల్లా యుద్ధపు వ్యూహాత్మక కర్తవ్యాల సాధనలో గెరిల్లాలకు వెనకతట్టు ప్రాంతాలుగా వుపయోగపడుతున్నాయి. అలాగే పిఎల్‌జిఏ రిక్రూట్‌మెంట్‌కు, తర్ఫీదుకు, ఆయుధాల తయారీకి, తదితర అవసరాలకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి.

బిజె, ఏఓబిల్లో గెరిల్లా బేసుల్ని నిర్మించే ప్రక్రియ మొదలయింది.

గెరిల్లా జోన్ కేంద్రకాలుగా కొన్ని ప్రాంతాలు గెరిల్లా బేసులుగా అభివృద్ధికావడానికి పునాదిగా సంఘటిత ప్రజాపునాది తోడ్పడగా; అక్కడ గెరిల్లా యుద్ధం ద్వారా శత్రు సాయుధ బలగాలను నిర్మూలిస్తూ ఉండడం కీలకమైన అంశం అయ్యింది.

## మన ఆచరణలోని వైఫల్యాలూ, బలహీనతలూ

1. గెరిల్లా జోన్ల మధ్య అంత:సంబంధాలను సరిగా అర్థంచేసుకోని ఫలితంగా డికె, ఏఓబిలను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే కర్తవ్య సాధనకు ఉపయోగపడేలా ఎన్‌టి, ఏపిల నుండి నాయకత్వాన్నీ, క్యాడర్లను డికె, ఏఓబిలకు పంపలేదు. దీని ఫలితంగా ఒకవైపు ఎన్‌టి, ఏపిలో నాయకత్వ, కేడర్ల నష్టాలను అరికట్టలేకపోయాం. మరోవైపు డికె, ఏఓబిలను తగినంతగా అభివృద్ధి చేయలేకపోయాం. ఇది, వ్యూహాత్మక ప్రాంతాలకు, ఇతర ప్రాంతాలకు మధ్య ఉండాల్సిన సరైన సంబంధాలనూ, ప్రధాన కర్తవ్యాలకూ - ఇతర కర్తవ్యాల నడుమ ఉండాల్సిన సంబంధాలను అర్థం చేసుకోవడంలోని లోపభూయిష్టత. దీని ఫలితంగా రెండవ కేటగిరి ప్రాంతాల్లో విముక్తి ప్రాంతాల ఏర్పాటుకు, గెరిల్లా జోన్స్‌ను సంఘటితం చేయడానికి పూనుకునే ఎత్తుగడలు తీసుకున్నాం. కొన్నిసార్లు సిసి, వ్యూహాత్మక ప్రాంతాల ప్రాధాన్యతను గుర్తింపజేస్తూ, ఎన్‌టి, ఏపిల నుండి నాయకత్వాన్నీ క్యాడర్లను డికె, ఏఓబి లకు తరలించాలనే గైడెన్సు ఇచ్చినప్పటికీ అక్కడి రాష్ట్ర నాయకత్వంలో ఉన్న లోకలిజం (స్థానికతత్వం) కారణంగా దానిని సరిగా అమలుచేయలేదు.

2. 2006 నాటికి ఏ.పి (ఎన్‌టి, ఏపి, ఏఓబి ప్రాంతాలు), ఉత్తర ఛత్తీస్‌గఢ్ ఉద్యమాలు తాత్కాలిక వెనుకంజకు ( టెంపరరీ సెట్‌బ్యాక్ ) గురి అయ్యాయి. 2009-10 సంIIరాల్లో నాయకత్వ కేడర్ల, పార్టీ కార్యకర్తల అరెస్టుల, నష్టాల షలితంగా 2010 నాటికి హర్యానా, ఉత్తర ప్రదేశ్, ఉత్తర బీహార్, ఉత్తరాఖండ్ ఉద్యమాలు తాత్కాలిక వెనుకంజకు గురి అయ్యాయి.

3. ఏపిలో చర్చల కాలం ముగిసిన తర్వాత శత్రుదాడి నుండి బలగాలను కాపాడుకోవడం కోసం అక్కడి నుండి రిట్రీట్ చేయాల్సి ఉండె. సకాలంలో రిట్రీట్ ఎత్తుగడ తీసుకోలేదు. ఫలితంగా కొన్ని శక్తుల్ని నష్టపోయాం.

4. ఎన్‌టి, ఏపి, ఏఓబి (ఆంధ్ర భాగం)లో ఉద్యమాన్ని పునరుద్ధరించే (రివైవ్) కర్తవ్యంలో ఇప్పటికీ పురోగతి సాధించలేదు.

తమిళనాడు, కర్నాటక, పంజాబ్, మహారాష్ట్ర-గోందియాలు స్తబ్దత నుండి (స్టాగ్నేషన్ నుండి) బయటపడడం లేదు.

రెండవ కేటగిరి ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లో అనుసరించాల్సిన ఎత్తుగడలను మనం సరిగా రూపొందించలేకపోవడం దీని ప్రధాన కారణం. శత్రువు అనుసరిస్తున్న ఎల్ఐసి వ్యూహం-ఎత్తుగడలను తిప్పికొట్టేలా మన ఎత్తుగడలను రూపొందించకపోవడం మరో కారణం.

రెండవ కేటగిరి ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లో శతవుకు అభేద్యమైన రహస్య పార్టీని; ఫుల్‌టైమర్స్ కేంద్రంగా విస్తృతమైన పార్ట్‌టైమర్స్‌తో కూడిన పార్టీని నిర్మించలేకపోయాం. లీగల్-ఇల్లీగల్ సమన్వయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోలేకపోయాం.

6. డికె, బిజెలను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలనే కేంద్ర కర్తవ్యానికి తోడ్పడేలా పట్టణోద్యమాన్ని అభివృద్ధి చేయలేకపోయాం. పట్టణోద్యమం బలహీనపడింది. విశాలమైన గ్రామీణ, మైదానప్రాంతాల్లో భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని పెంపొందించలేక పోయాం. ఆదివాసీ ప్రాంతాలకే పరిమితమయ్యాం.

## ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న సమస్యలు

డికె, బిజె ప్రధాన గెరిల్లా జోన్లలో గెరిల్లా బేసులను సంఘటితపరుస్తూ, విస్తరిస్తూ, విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలన్నా, పశ్చిమ బెంగాల్, ఒడిషాల్లో అభివృద్ధి చెందుతున్న గెరిల్లా జోన్లలో గెరిల్లా బేసుల్ని ఏర్పాటు చేయాలన్నా, ఉత్తర తెలంగాణా, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఉత్తర బీహార్, ఉత్తర ప్రదేశ్, హర్యానాలను తాత్కాలిక వెనుకంజ నుండి పునరుద్ధరించాలన్నా (రివైవ్ చేయాలన్నా), తమిళనాడు, కర్నాటక, పంజాబ్, మహారాష్ట్ర-గోందియాల్లో నెలకొన్న స్తబ్దత నుండి బయటపడాలన్నా, పట్టణోద్యమాన్ని బలోపేతం చేయాలన్నా మొదట శత్రువు కొనసాగిస్తున్న ఆపరేషన్ గ్రీన్‌హంట్ - భారీ దాడిని ఎదుర్కోవాలి.

ప్రస్తుతం దేశవ్యాప్త విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి అమెరికా సామ్రాజ్యవాదుల దన్నుతో, గైడెన్స్‌తో కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష నాయకత్వంలో విప్లవోద్యమం కొనసాగుతున్న రాష్ట్రాలన్నీ కలిసి సంయుక్తంగా మనపై భారీ సైనికదాడి – ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ని కొనసాగిస్తున్నాయి. ఈ దాడి ఎల్ఐసిలో భాగమే. ఎల్ఐసి అంటే ఒక తిరుగుబాటును (ఇన్‌సర్జెన్సీని) ఎదుర్కోవడానికి, ఓడించడానికి శత్రువు చేపట్టే మిలటరి, పారామిలటరి, రాజకీయ, ఆర్థిక, మానసిక, పౌర చర్యలు. ఇందులో మిలటరి, పారామిలటరీ చర్యలు కీలకం. అయినప్పటికీ విప్లవ శిబిరాన్ని చీలదీసి తనకు సామాజిక పునాది ఏర్పాటుచేసుకోవడానికి, బలోపేతం చేసుకోవడానికి శత్రువు రాజకీయ, ఆర్థిక, మానసిక, పౌరచర్యలు చేపడతాడు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం సాగిన వర్గ యుద్ధాలను, జాతి విముక్తి పోరాటాలను, స్వాతంత్ర్య పోరాటాలను ఓడించడానికి సామ్రాజ్యవాదులు, ఆయాదేశాల దోపిడివర్గాలు అనుసరించిన కౌంటర్ ఇన్‌సర్జెన్సీ (తిరుగుబాటు అణచివేత) సిద్ధాంతాలను తదనంతర కాలంలో ఎల్ఐసిగా అభివృద్ధి చేసుకున్నారు. ఇపుడు అంతర్జాతీయ రంగంలో, ఆయా దేశాల్లో సంభవిస్తున్న మార్పులకు అనుగుణంగా, తమ దోపిడి, పీడనలకు ప్రమాదంగా వున్న శక్తులను అణచివేయడం కోసం ఎల్ఐసి సిద్ధాంతాన్ని, వ్యూహం–ఎత్తుగడలను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా భారతదేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక. పరిపాలనా రంగాలన్నింటినీ ఎల్ఐసి సిద్ధాంతం ఆధారంగా పునర్నిర్మాణం చేస్తున్నారు. అన్ని దేశాల్లో వాటి సామాజిక పునాదులపైనే పూర్తిస్థాయి యుద్ధాన్ని సాగిస్తున్నారు. వీటిలో భాగంగా మీడియాను, కమ్యూనికేషన్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని పీడిత ప్రజలపై మానసిక యుద్ధాన్ని, సాంస్కృతిక యుద్ధాన్నీ కొనసాగిస్తున్నారు. ఇంటలిజెన్స్ వ్యవస్థను వ్యూహాత్మకంగా అభివృద్ధిపరుస్తూ అన్ని పోరాట సంస్థల్లోకి కోవర్టులను పంపుతున్నారు. ప్రజల ప్రైవేట్ జీవితాన్ని సైతం నిరంతరం నిఘాలో ఉంచేలా ఇంటలిజెన్స్ నిఘా వ్యవస్థలను వ్యూహాత్మక దృష్టితో అభివృద్ధి చేస్తున్నారు. దీన్ని వెన్నంటి పోలీసు, పారామిలటరి, మిలటరి బలగాలను పెద్దఎత్తున పెంచి వేస్తున్నాడు.

ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో 7 రాష్ట్రాలు (1. ఆంధ్రప్రదేశ్ 2. మహారాష్ట్ర 3. ఛత్తీస్‌గఢ్ 4. ఝార్ఖండ్ 5. బీహార్ 6. పశ్చిమ బెంగాల్ 7. ఒడిషా) ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. నక్సలైట్ ప్రభావిత రాష్ట్రాలలో దాదాపు మూడు లక్షల రాష్ట్ర పోలీసు బలగాలు, ఒక లక్ష కేంద్ర పారామిలటరీ బలగాలు మోహరించి ఆపరేషన్ గ్రీన్‌హంట్ కొనసాగిస్తున్నాయి. నిరంతరం ఉద్యమప్రాంతాల్లో పారామిలిటరీ బెటాలియన్లను దించుతూనే వున్నారు. మరోవైపు భారత సైన్యాన్నీ, వాయుసేనను దించి ఉద్యమాన్ని నిర్మూలించడానికి తీవ్రంగా, చురుకుగా సన్నాహాలు సాగుతున్నాయి. ఈ అక్టోబర్‌లో రాయపూర్‌లో భారతసైన్యం తన సైనిక శక్తిని ప్రదర్శించి విప్లవ ప్రతీఘాతకులకు విశ్వాసాన్ని కల్పించే ప్రయత్నం చేసింది.

ప్రస్తుతం పిఎల్‌జిఏ బలగాలతో చూసినపుడు శత్రువు బలగాలు 50 రెట్లు అదనంగా వున్నాయి. ఇంతటి భారీ ఆధిక్యత రీత్యా శత్రువు ఉద్యమ ప్రాంతాలలో (శత్రువు లెక్కల ప్రకారం 34 జిల్లాల్లోని 40 వేల చదరపు కిలోమీటర్ల భూభాగం నక్సలైట్ల అదుపులో ఉంది) సైనిక పద్ధతుల్లో కార్పెట్ సెక్యూరిటి వ్యవస్థను ఏర్పాటు చేశాడు.

క్యాంపుల్లోనయినా, గాలింపు చర్యల్లో, దాడుల్లో (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు) అయినా శత్రువు బెటాలియన్ ఫార్మేషన్లలో (600–2000 మంది) ఉండడం, కదలడం సాధారణ ఆచరణగా మారింది.

కార్పెట్ సెక్యూరిటి వ్యవస్థను ధ్వంసం చేయడం, బెటాలియన్ సైజ్ ఫార్మేషన్లపై దాడులు చేయడం, – అనేవి మనం సైనికరంగంలో ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు.

శత్రువు అనుసరిస్తున్న ఎల్ఐసి వ్యూహాన్ని–ఎత్తుగడలను విఫలం చేసి, విప్లవ శిబిరాన్ని సమైక్యం చేయడం. మనం ఎదుర్కొంటున్న ముఖ్యమైన రాజకీయ సమస్యలో ఒకటి.

2000 సంవత్సరం నుండి దేశంలో విప్లవోద్యమం బలంగా సంఘటితపడిన అన్ని ప్రాంతాల్లో, విస్తరించిన ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ గైడెన్స్‌లో రాష్ట్రప్రభుత్వాలు ఎల్ఐసి పథకాలను అమలుచేస్తున్నాయి. 2004 సెప్టెంబర్‌లో సిపిఐ (మావోయిస్టు) ఆవిర్భావించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తూ ఉద్యమ ప్రాంత రాష్ట్రాలను సమన్వయిస్తూ ఎల్ఐసి పథకాలను అమలుచేయిస్తోంది. వీటి ఫలితంగా ఉద్యమ ప్రాంతాల్లో మనకు అనేక ప్రతికూలతలు ఏర్పడుతున్నాయి. 1996, 97 నుండి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం పకడ్బందీగా అమలుచేసిన ఎల్ఐసి వ్యూహం–ఎత్తుగడలు 2006 చివరి నాటికి ఆంధ్రప్రదేశ్ ఉద్యమం తాత్కాలిక వెనుకంజకు ఒక ముఖ్య కారణం అయ్యాయి. ప్రస్తుతం శత్రువు ఉద్యమప్రాంతాల్లో అనుసరిస్తున్న ఎల్ఐసి వల్లా విప్లవ శిబిరపు ఐక్యత దెబ్బతింటోంది. విప్లవ శిబిరం నుండి ఒక సెక్షన్ శత్రువుకు సామాజిక పునాదిగా మారుతోంది. విప్లవోద్యమాన్ని ఉన్నతస్థాయికి అభివృద్ధి చేయడం కోసం మనం శత్రు ఎల్ఐసి పథకాల్ని తిప్పికొట్టి ఓడించాల్సిన అవసరం ఉంది.

తీవ్రమైన శత్రు దాడుల మధ్య భారతదేశంలోని విశాల గ్రామీణ మైదాన ప్రాంతాల్లో భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాలను పెంపొందించడం ఎలా, వాటిని గెరిల్లా జోన్ ప్రాంతాలుగా అభివృద్ధి చేసి, దీర్ఘకాలం పాటు నిలబెట్టడం ఎలా, వీటికి దన్నుగా పట్టణోద్యమాన్ని అభివృద్ధి చేయడం ఎలా, వ్యూహాత్మక, ఎత్తుగడలపరమైన ఐక్య సంఘటనల్ని అభివృద్ధి చేసి, ప్రభావయుతంగా పనిచేయించడం ఎలా అనే సమస్యలను ఎదుర్కొంటున్నాం.

## మనం ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమిద్దాం!

మనం ఎదుర్కొంటున్న సమస్యల్లో మొదటిది గ్రీన్‌హంట్ దాడిని ఓడించడం ఎలా? అనేది. గ్రీన్‌హంట్ దాడిని ఓడించడమంటే మన బలగాల్ని ఏ ప్రాంతంలో ప్రధానంగా మోహరించాలి? ఏ రకంగా మోహరించాలి? శత్రువును ఎదుర్కోవడానికి మన పురోగమనంతో పాటు తిరోగమన ప్లాను ఎలా ఉండాలి? శత్రువుతో యుద్ధం సాగిస్తున్న పిఎల్‌జిఏకు నిరంతరం రిక్రూట్‌మెంట్ వుండేలా/అందేలా మానవ వనరులను పెంచుకోవడం ఎలా? అనే వాటిని మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతం ప్రకారం పరిష్కరించడమే.

శత్రువు మనకన్నా 50 రెట్లు అదనపు బలగాలతో మనపై నిర్మూలనా

దాడిని కొనసాగిస్తూ, రానున్న రోజుల్లో సైన్యాన్నీ, వాయుసేనను మోహరించనున్నందున, ప్రజాయుద్ధంలో సాధించిన విజయాల రక్షణకూ, నూతన విజయాల సాధనకూ ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం, విస్తృతం చేయడం పైననే మన సర్వశక్తులను వినియోగించాలి. ఇందుకోసం విశాల ప్రాంతాలలో గెరిల్లా యుద్ధాన్ని విస్తరింపజేస్తూ, వాటిని గెరిల్లా జోన్సుగా మార్చడం అనే పోరాట పద్ధతిని మనం అనుసరించాలి. వ్యూహాత్మక దృష్టితో విప్లవ ప్రజా కమిటీలను సంఘటితం, విస్తృతం చేయాలి. ఈ ప్రాంతాలను గెరిల్లా బేస్‌లుగా అభివృద్ధి చేస్తూ, ఈ బేస్‌లను అలలు అలలుగా విస్తరింపజేయాలి. ఈ బేస్‌ల చుట్టూ గెరిల్లాజోన్లను విస్తరింపజేయాలి. ఈ ప్రాంతాల్లో యూనిఫైడ్ కమాండ్లను బలోపేతం చేయాలి. తద్వారా పార్టీ, పిఎల్‌జిఏ, ప్రజా నిర్మాణాల మధ్య, సైనిక ఎత్తుగడలకు, రాజకీయ ఎత్తుగడలకు మధ్య సమన్వయాన్ని పెంపొందించాలి. చిన్న, మధ్య, పెద్ద చర్యలలో పిఎల్‌జిఏకు చెందిన మూడు బలగాలను గెరిల్లా యుద్ధంలో సమన్వయించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో వీలైన చోట్ల కంపెనీ, బెటాలియన్ సంఖ్యలో పిఎల్‌జిఏ బలగాలను కేంద్రీకరించి కొన్ని ఎంపిక చేసుకున్న చర్యల్లో శత్రువుకు చెందిన రెండేసి ప్లాటూన్లను, ఒక్కో కంపెనీని నిర్మూలించాలి. ద్వితీయ, పునాది బలగాలు నిరంతరం చిన్న, మధ్యస్థాయి చర్యలు చేపట్టాలి. పిఎల్‌జిఏ బలగాల కేంద్రీకరణ-వికేంద్రీకరణ ఎత్తుగడలపై పట్టు సంపాదించాలి. వీలైన చోటల్లా ప్రజలను, ప్రజామిలీషియాను రంగంలోకి దించి శత్రువును వేధించాలి. శత్రు కమ్యూనికేషన్లను (రోడ్లు, రైలు మార్గాలు, టెలిఫోన్ తదితర), సప్లైలను, ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయాలి. మాస్‌వర్క్‌ను-మిలటరీ వర్క్‌ను సమన్వయంతో నడపాలి. రోజువారీ సమస్యలపై, భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక రాజకీయ ఆందోళనల్లో ప్రజలను పెద్దయెత్తున సమీకరిస్తూ, ఆ ఆందోళలను ప్రజా ప్రతిఘటనా పోరాటాలుగా సమరశీలమైనవిగా ఎదిగించాలి (ఉదాహరణకు, లాల్‌గఢ్, నారాయణపట్నా, కళింగనగర్ మొదలైనవి). యుద్ధాన్నీ-ప్రచారాన్నీ-ఉత్పత్తినీ, ప్రజా సంక్షేమ కార్యకలాపాలను సమన్వయించి నడపాలి. ఇటీవల సిఎంసి రూపొందించిన 'పిఎల్‌జిఏ కార్యాచరణ సూత్రాలను' నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా అన్వయించాలి. మనం ఎంత విశాల ప్రాంతాలకు గెరిల్లా యుద్ధాన్ని విస్తరింపజేసి గెరిల్లాజోన్లను అభివృద్ధి చేస్తామనే దానిపై ఆధారపడి విప్లవోద్యమ రక్షణ, అభివృద్ధితో పాటు మన కేంద్ర కర్తవ్యాలైన డికె, బిజెల విముక్తి వైపుగా మన ముందడుగు వేయగలుగుతాం.

కేవలం డికె, బిజెల్లోనే మన బలగాలను కేంద్రీకరించి శత్రు నిర్మూలనా చర్యలు సాగిస్తూ, విశాల ప్రాంతాలను గెరిల్లాజోన్లుగా మార్చుకుంటే శత్రువు డికె, బిజెలపై కేంద్రీకరించి వాటిని నిర్మూలించే అవకాశం ఉంది. అందుకోసం ఒకవైపు డికె-బిజెల ఆధారంగా వాటి పరిసర ప్రాంతాలల్లో గెరిల్లా జోన్స్‌ను నిర్మిస్తూ ఆ గెరిల్లా జోన్ల ఆధారంగా డికె, బిజెలపై శత్రువు కేంద్రీకరించలేని పరిస్థితి సృష్టించాలి. ఇవి రెండు నేటి యుద్ధంలో పరస్పర ఆధారితాలు.

నేటి పరిస్థితుల్లో సిసి, అన్ని రాష్ట్ర కమిటీలు ఈ కర్తవ్య నిర్వహణలో తమకున్న మానవ వనరులను, భౌతిక వనరులను సమీకరించాలి. గతంలో వలె మనం డికె-ఎన్‌టి; ఎపి-ఏఓబి గెరిల్లా జోన్ల అంత: సంబంధాలను సరిగా అర్థంచేసుకోక, ఎన్‌టి, ఏపిల నుండి డికె, ఏఓబిలకు నాయకత్వాన్ని, క్యాడర్‌ను పంపకపోవడం అనే లోపాన్ని పునరావృతం కాకుండా చూసుకోవాలి. ఎంత చిన్న రాష్ట్రమైనా, ఎంత తక్కువ మంది క్యాడర్లు ఉన్నా ఈ కర్తవ్యాన్ని సరిగా అర్థంచేయించి, సరైన ఓరియంటేషన్ ఏర్పరిస్తే, అన్ని రాష్ట్రాలు పరిమిత సంఖ్యలోనయినా నాయకత్వ శక్తులను, క్యాడరును యుద్ధ నిర్వహణకు అవసరమైన భౌతిక వనరులను సమకూర్చగలుగుతాయి. దీన్ని అమలుచేయడంలో తమ వంతు కృషి చేయకుండా ఉండడమంటే అది స్థానికతత్వమే అవుతుంది. స్థానికతత్వం వల్ల అంతిమంగా కేంద్ర కర్తవ్య సాధనలో పురోగమించలేము, స్థానిక కర్తవ్యాల సాధనలోనూ పురోగతి సాధించలేము. అంతిమంగా అది విప్లవ పురోగమనానికి హాని చేకూర్చుతుంది.

పైన పేర్కొన్న పద్ధతుల్లో మన బలగాల్ని మోహరించి గెరిల్లా యుద్ధాన్ని విస్తృత ప్రాంతాల్లో, తీవ్రంగా కొనసాగించడమే నేటి మన మోహరింపు పథకంగా ఉండాలి. ఈ రకంగా గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించే క్రమంలో మన బలగాలు తిరోగమించాల్సిన పరిస్థితులే ఏర్పడితే ఈ విశాల ప్రాంతాల్లోనే పురోగమన-తిరోగమన చర్యలు చేపట్టాలి.

డికె-బిజెలను కాపాడుకుంటూ పురోగమించాలంటే నేడు మనం కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను ధ్వంసం చేయాలి. కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను ధ్వంసం చేయాలంటే మన ఎత్తుగడల్లో అభివృద్ధి అవసరం. మన ఎత్తుగడల అభివృద్ధిలో భాగంగా బ్రీచింగ్ టెక్నికులను (శత్రువు క్యాంపులో చొరబడి, దెబ్బతీసే పద్ధతులు) అభివృద్ధి చేయడంతోపాటు ఆర్టిలరీని సంపాదించుకోవడం కీలకమైన విషయాలు. కాబట్టి ఆర్టిలరీని సంపాదించుకోవడానికున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. బెటాలియన్ సంఖ్యలో గాలింపులు చేపడుతున్న శత్రువును దెబ్బతీయడం కోసం శత్రువు బలగాల్లో ఒక భాగాన్ని విడదీసి, మిగతా భాగాల్ని అడ్డుకుంటూ దాడిచేసే పద్ధతిని అనుసరించాలి. ముకరం, కొంగెర, లఖిసరాయి-కజరా ఆంబుష్‌లు, మమాయిల్, సరండా కౌంటర్ ఆపరేషన్ల వంటి అనుభవాల ఆధారంగా శత్రువు దాడిని ఓడించాలి. పెద్ద సంఖ్యలో శత్రువును నిర్మూలించాలి. ఇలాంటి చర్యల ద్వారా శత్రువు చొరవ కోల్పోయేలా చేయాలి.

మన ఉద్యమాన్ని నిర్మూలించడానికి శత్రువు అనుసరిస్తున్న ఎల్‌ఐసి వ్యూహాన్ని-ఎత్తుగడలను ఎదుర్కొని, ఓడించాలి. ఎల్‌ఐసి ఎత్తుగడల్లో భాగంగా శత్రువు విప్లవ శిబిరాన్ని చీలదీయడానికి సైద్ధాంతిక దాడి, సంస్కరణలు, మానసిక యుద్ధం చేపడుతున్నాడు. వీటిని తిప్పికొట్టడానికి మనం ఉద్యమ ప్రాంతాలంతటా శత్రువు ను సైద్ధాంతికంగా ఎదుర్కోవాలి, సంస్కరణల పట్ల సరైన వైఖరిని చేపట్టాలి, శత్రువు కొనసాగించే మానసిక యుద్ధాన్ని తిప్పికొట్టేలా విప్లవ ప్రచార యుద్ధాన్ని (రెవల్యూషనరీ ప్రాపగండా వార్) చేపట్టాలి.

ఎల్‌ఐసిలో భాగంగా శత్రువు చేపట్టే సైద్ధాంతిక దాడి ప్రధానంగా పోస్టు మాడర్నిజపు దాడే. అంటే పీడితవర్గాల్ని సెక్షన్లుగా (దళితులు, ఆదివాసులు, మహిళలు, మత మైనారిటీలు) చీలదీయడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తారు. అందువల్ల పోస్టుమాడర్నిజం సామ్రాజ్యవాదానికీ,

దోపిడి వర్గాలకు ఊడిగం చేసే సిద్ధాంతమని నిరంతరం ప్రచారం చేయాలి. విప్లవ శిబిరం చీలిపోకుండా ఉండడం కోసం సమాజంలోని రాజకీయ, ఆర్థిక, సామాజిక తదితర రంగాల్లో వివిధ రూపాల్లో కొనసాగే దోపిడి, పీడన, అణచివేతలకు వ్యతిరేకంగా పీడిత సెక్షన్లయిన దళితులను, ఆదివాసులను, వెనకబడిన కులాలను, మహిళలను, మతమైనారిటీలను, వివక్షతకు గురయ్యే ప్రాంతాల ప్రజలను వర్గపోరాటం కేంద్రంగా సమీకరించాలి. ఈ సెక్షన్లను సమీకరించడానికి అవసరమైన ఐక్యసంఘటన వేదికల్ని ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సంగాల్ని కూడ ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో ఐక్యతా కాంగ్రెస్ రూపొందించిన వ్యూహం-ఎత్తుగడల డాక్యుమెంట్‌ను, సీసీ 2008వ సం॥లో రూపొందించిన ఎల్ఐసి పాలసీ పేపర్‌ను గైడెన్స్‌గా తీసుకోవాలి.

సామ్రాజ్యవాదానికి ఊడిగం చేసే పోస్ట్ మాడర్నిజవు (ఆధునికానంతర వాదం) సిద్ధాంతాలతో, ప్రపంచ బ్యాంకు నిధులతో విప్లవ శిబిరాన్ని గందరగోళపరచి, చీలదీసి, విప్లవోద్యమం నుండి ఒక సెక్షన్‌ను దోపిడివర్గాలు/దోపిడివర్గ ప్రభుత్వం తమకు సామాజిక పునాదిగా ఏర్పాటు చేసుకుని, గ్రామస్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని బలోపేతం చేసుకుంటున్న పరిస్థితుల్లో ప్రజలను వర్గపోరాటంలో/విప్లవోద్యమంలో ఏ నినాదాల ప్రాతిపదికగా సమీకరించడం, ఎలాంటి నిర్మాణరూపాల్లో (ఆర్గనైజేషనల్ ఫారమ్స్) సంఘటితపరచడం, ఏరకంగా పోరాటంలో కదిలించడం (స్ట్రగుల్ ఫారమ్) అనే ఎత్తుగడల కృషిని మనం ఇప్పటికీ సమగ్రంగా చేయలేదు. వర్గపోరాటం ఫలితంగానూ, ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రభుత్వాలు అమలుచేసిన సంస్కరణల ఫలితంగానూ ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మార్పుల రీత్యా ఏపిలో భూసంబంధాల్లో, ఉత్పత్తివిధానంలో ఏయే మార్పులు జరిగాయో సమగ్రంగా అధ్యయనం చేసి వాటి ఆధారంగా శ్రమదోపిడి ఏయే రూపాల్లో కొనసాగుతుందో గుర్తించి, శ్రమ దోపిడికి గురవుతున్న సెక్షన్‌ను సమీకరించాలి. ఈ కృషిలో సిఆర్‌బి రూపొందించిన 'ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలు – ఒక పరిశీలన' అనే డాక్యుమెంట్‌ను ప్రాథమికమైందిగా గుర్తించి దాన్ని మరింత సమగ్రం చేయాలి.

శత్రువు చేపట్టే ఆర్థిక, రాజకీయ సంస్కరణలకు వ్యతిరేకంగా బహుముఖ ఎత్తుగడలను చేపట్టి తిప్పికొట్టాలి. దోపిడి వర్గాలయిన సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వాముల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసమే శత్రువు ఈ సంస్కరణలను అమలుచేస్తున్నాడని, అందుకోసం పీడిత వర్గంలోని ఒక సెక్షన్‌ను తమకు సామాజిక పునాదిగా మార్చుకోవడం కోసం ఈ సంస్కరణల వల్ల లాభాలు చేకూర్చుతాడని, అయితే మెజారిటీ పీడిత ప్రజానీకపు దైనందిన, మౌలిక సమస్యలు ఏవీ వీటి ద్వారా పరిష్కారం కావని మన రాజకీయ వైఖరి చెపుతూనే ఉద్యమ బలాబలాలను అనుసరించి మన ఆచరణ కార్యక్రమం ఉండాలి. గెరిల్లా బేసుల్లో దోపిడి వర్గాల సంస్కరణల్ని నిషేధించాలి, ప్రత్యామ్నాయంగా స్వావలంబన ప్రజా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయాలి. గెరిల్లా జోన్లలో ప్రజలే వీటిని అడ్డుకునేలా వివరించాలి. వీటిలోని అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి. ఉద్యమం ప్రాథమికంగా ఉన్నచోట సంస్కరణలోని ప్రజానుకూల అంశాల అమలు కోసం పోరాడాలి.

శత్రువు చేపట్టే మానసిక యుద్ధాన్ని తిప్పికొట్టడానికి మనం విప్లవకర ప్రచార యుద్ధాన్ని వ్యూహాత్మక దృష్టితో కొనసాగించాలి. శత్రు శిబిరపు మొరేల్‌ను దెబ్బతీసేలా విప్లవ శిబిరపు మొరేల్‌ను పెంచేలా, విప్లవోద్యమంలో ప్రజల్ని పెద్దఎత్తున సమీకరించే దృష్టితో నిరంతరం విస్తృత ప్రచార యుద్ధాన్ని సాగిస్తూ ఉండాలి.

శత్రువును ఒంటరిచేసేలా వ్యూహాత్మక, ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటనల్ని ప్రభావయుతంగా నడపడంలో మనం ఎదుర్కొంటున్న సమస్యల్ని అధిగమించాలి.

వ్యూహాత్మక ప్రాంతాల్లో మన విముక్తి ప్రాంతాల్ని నిర్మించాలంటే దానికి అనివార్యమైన షరతు బలమైన వ్యూహాత్మక ఐక్యసంఘటన ఉండాలి. అలాగే ప్రధాన శత్రువును ఒంటరిచేయడానికి తోడ్పడేలా ఎప్పటికప్పుడు ఎత్తుగడల ఐక్య సంఘటనలు కూడా ఏర్పడాలి. అప్పుడే ప్రజాయుద్ధం శత్రుదాడిని ఎదుర్కొంటూ పురోగమిస్తుంది. ఎత్తుగడలపరమైన ఐక్యసంఘటన, వ్యూహాత్మక ఐక్యసంఘటనలు బలంగా ఏర్పడి, ప్రభావయుతంగా పనిచేయాలంటే దేశంలో విశాల గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో పీడిత ప్రజలను, పీడిత సెక్షన్లను తమతమ సంగాల్లో సమీకరించి సంఘటితపరచడం ప్రాథమికమైన విషయం. మన పార్టీ నాయకత్వంలో పీడిత రైతుల, కార్మికుల, విద్యార్థి-యువజనుల, ఉద్యోగస్తుల, మహిళల సంగాలు స్థానిక స్థాయి నుండి, రాష్ట్ర/కేంద్ర స్థాయి వరకు ఏర్పడకుండా ఎత్తుగడలపరమైన, వ్యూహాత్మక ఐక్య సంఘటనల్ని నిర్మించి, ప్రభావయుతంగా నడపలేం.

పట్టణోద్యమం బలహీనపడడం, విశాల గ్రామీణ మైదాన ప్రాంతాల్లో ఉద్యమం లేకపోవడం లేదా బలహీనపడడం, ఆదివాసీ ప్రాంతాలకే ప్రధానంగా ఉద్యమం పరిమితం కావడంతో మన ఐక్యసంఘటనా కృషి అనేక పరిమితులతో కొనసాగుతోంది. విశాల గ్రామీణ ప్రాంతాల రైతాంగాన్ని, పట్టణ ప్రాంతపు కార్మికుల్ని, పెటీబూర్జువా సెక్షన్లను సంఘటితం చేయకుండా మన ప్రధాన గెరిల్లా జోన్లు అయిన డికె, బిజెలను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేయలేం. కాబట్టి ఐక్య సంఘటనా కృషిలోని పరిమితులను అధిగమించి, లోపాలను సరిదిద్దుకుని ఎత్తుగడలపరమైన, వ్యూహాత్మక ఐక్య సంఘటనల్ని నిర్మించి ప్రభావయుతంగా పనిచేయించాలి.

పట్టణోద్యమం బలహీనపడడానికి, విశాల గ్రామీణ మైదాన ప్రాంతాల్లో ఉద్యమాలు దెబ్బతినడానికి తీవ్రమైన శత్రుదాడి కొనసాగడం ప్రధాన కారణం. ఫలితంగా పార్టీ నాయకత్వ శక్తుల్ని కోల్పోయి గ్రామీణ మైదాన ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఉద్యమాన్ని నడపడంలో తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నాం. మరొక కారణం మారుతున్న పరిస్థితుల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వర్గపోరాటాన్ని నడపడానికి అవసరమైన ఎత్తుగడలను రూపొందించడంలో బలహీనతలుండడం. అందుకోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వర్గపోరాటాన్ని నడిపే నాయకత్వ శక్తులను నష్టపోకుండా కాపాడే ఎత్తుగడలను రూపొందించాలి. అయితే, మొదట పట్టణ, గ్రామీణ ప్రాంతాల పార్టీ కార్యకర్తలు, నాయకత్వ శక్తుల వైపు నుండి జరుగుతున్న టెక్నికల్

పొరపాట్లను నివారించాలి.

పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజానీకాన్ని వర్గపోరాటంలో సమీకరించడానికిగానూ వర్గపోరాటాల ఫలితంగా, నూతన ఆర్థిక విధానాల అమలు కారణంగా, ప్రభుత్వం అమలు చేసిన, చేస్తున్న ఆర్థిక, రాజకీయ సంస్కరణల ఫలితంగా వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక, సేవా రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులను లోతుగా అధ్యయనం చేసి, వాటిలోని శ్రమ దోపిడి రూపాలను గుర్తించి, ఆ శ్రమదోపిడికి వ్యతిరేకంగా రైతాంగాన్ని, కార్మికులను, ఉద్యోగస్తులను, విద్యార్థి-యువజనులను, మహిళలను సమీకరించాలి.

విశాల గ్రామీణ మైదాన ప్రాంతాలను ఎర్ర ప్రతిఘటన ప్రాంతాలుగా, గెరిల్లా జోన్లుగా అభివృద్ధి చేయడానికి ఎన్‌టి, ఏపి, మగధ్ తదితర ప్రాంతాల్లో మనకు లభించిన పాజిటివ్, నెగెటివ్ అనుభవాల ఆధారంగా మైదాన ప్రాంత ఎత్తుగడలను అభివృద్ధి చేయాలి. ప్రజల్లోని పురోగామి, మధ్యస్థ, వెనుకబడిన సెక్షన్‌లను వర్గపోరాటంలో సమీకరించడానికి వీలుగా; లీగల్-ఇల్లీగల్; బహిరంగ, రహస్య పోరాటాలను నడపడానికి వీలుగా మన పోరాట, నిర్మాణ రూపాలుండాలి. అందుకోసం లీగల్, సెమి-లీగల్, కవర్ సంగాల్ని నిర్మించాలి. వేర్వేరు రూపాల్లో ఐక్య సంఘటన నిర్మాణాల్ని ఏర్పాటుచేయాలి. లీగల్-ఇల్లీగల్ సమన్వయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకుంటూ దానిని బలోపేతం చేసుకోవాలి.

కేంద్రీకృత రాజ్యం, బలమైన, ఆధునిక సైన్యం ఉన్న భారతదేశంలో వ్యూహాత్మక ప్రాంతాలను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలంటే అటవీ, మైదాన - గ్రామీణ, పట్టణ ప్రాంత ఉద్యమాలు కొనసాగడం అనివార్యమైన షరతు. అటవి, మైదాన, పట్టణ ప్రాంత ఉద్యమాల్ని పరస్పర పూరకాలుగా గుర్తించి ఎప్పటికప్పుడు ఈ ఉద్యమాలను అభివృద్ధి చేసే ఎత్తుగడలను రూపొందించుకోవాలి. గ్రామీణ ప్రాంత ఉద్యమాలు ప్రధానమైనవనే పేరుతో పట్టణ, మైదాన ప్రాంత ఉద్యమాలను నిర్లక్ష్యంచేస్తే లేదా శత్రుదాడిలో దెబ్బతిన్న వాటిని పునర్నిర్మాణం చేయడానికి తగిన ఎత్తుగడలు రూపొందించుకుని పట్టుదలగా కృషిచేయకపోతే అటవీ ప్రాంతాల్లో, వ్యూహాత్మక ప్రాంతాల్లో విముక్తి ప్రాంతాల్ని నిర్మించలేము. ప్రపంచవ్యాప్తంగా నగరీకరణ (అర్బనైజేషన్) పెరుగతున్న పరిస్థితుల్లో, మన దేశంలో ఇప్పటికే పట్టణ జనాభా 33% వరకు పెరిగి, రానున్న రోజుల్లో 40-50% వరకు పెరగనున్న పరిస్థితుల్లో వ్యూహాత్మక ప్రాంతాల్లో విముక్తి ప్రాంతాల్ని ఏర్పరచాలంటే అటవి, మైదాన, పట్టణ ప్రాంత వుద్యమాలను పరస్పర పూరకాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలి.

విశాల మైదాన గ్రామీణ ప్రాంత రైతాంగాన్ని, పట్టణాల్లోని కార్మికులను, పెటిబూర్జువాలను వారివారి రోజువారీ సమస్యలపై, మౌలిక సమస్యలపై పోరాటాల్లో సమీకరించి, ఆయా సెక్షన్ల ప్రజాసంగాలను నిర్మించి వర్గపోరాటాన్ని తీవ్రతరం చేయాలి. వీటి కేంద్రంగా ఎత్తుగడలపరమైన, వ్యూహాత్మక ఐక్య సంఘటనలను సంఘటితం చేసి, ప్రభావయుతంగా నడపాలి. మైదాన గ్రామీణ ప్రాంత రైతాంగాన్ని, పట్టణ కార్మిక, పెటిబూర్జువాలను వర్గపోరాటంలో సమీకరించడం ద్వారా ప్రజా సైన్యానికి నిరంతర రిక్రూట్ వనరు ఉండేలా చూసుకోవాలి.

## భారత దేశంలో మారుతున్న సామాజిక ఆర్థిక పరిస్థితులకు తగినవిధంగా మన ఎత్తుగడలను అభివృద్ధి చేసుకుందాం.

భారతదేశంలో మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులకు తగిన విధంగా మన ఎత్తుగడలను అభివృద్ధి చేసుకోవడం అవసరం. ముఖ్యంగా సామ్రాజ్యవాదులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణం చేయడంలో భాగంగా గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలను పథకం ప్రకారం ధ్వంసం చేస్తూ అర్బనైజేషన్‌ను చేస్తున్నారు. వీటి ఫలితంగా వ్యవసాయ రంగంలో కొన్ని చోట్ల వక్రీకరించబడిన పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి అవుతున్నాయి. నగరీకరణ పెరుగుతున్న ఫలితంగా రైతాంగేతర సెక్షన్లు పెరుగుతున్నాయి. సేవారంగం విస్తరిస్తున్న ఫలితంగా ఉద్యోగులు పెరుగుతున్నారు. ఈ సెక్షన్ల ఆకాంక్షల ప్రతిబింబంగా మనం కార్యక్రమాల్ని రూపొందించి, వారిని పోరాటాల్లో సమీకరించాలి. రోడ్డు, రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. దోపిడివర్గాల పరిపాలనా వ్యవస్థ గ్రామస్థాయిలో కూడా సంఘటితపడుతూ ఉంది. వీటి వల్లా వ్యూహాత్మక ప్రాంతాలు మార్పులకు గురవుతున్నాయి. సామ్రాజ్యవాదానికీ భారత ప్రజానీకానికీ మధ్య వైరుధ్యాలు మున్నెన్నటికన్నా తీవ్రతరమవుతున్నాయి. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని మన ఎత్తుగడలను అభివృద్ధి చేసుకోవాలి.

విప్లవ పంథా, విప్లవపు రాజకీయ, సైనిక వ్యూహం మొత్తం దేశానికి ఒకే తీరులో వున్నప్పటికి, ఎత్తుగడల రంగంలో మన దేశంలోని భిన్న ప్రాంతాలలోని వైవిధ్యపూరితమైన ఆర్థిక, రాజకీయ, సామాజిక, భౌగోళిక, సాంస్కృతిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవలసి వుంటుందని ఐక్యతా కాంగ్రెస్ - 9వ కాంగ్రెస్ రూపొందించిన వ్యూహం, ఎత్తుగడల డాక్యుమెంట్ స్పష్టంగా చెప్పింది. ఈ దృష్టితో ప్రధాన వ్యూహాత్మక ప్రాంతాలు కాక, ఆయా ప్రాంతాల విలక్షణతల (ఆర్థిక, రాజకీయ, సామాజిక, భౌగోళిక, సాంస్కృతిక) ప్రాతిపదికగా నాలుగు రకాల ప్రాంతాలున్నాయని చెప్పింది. అవి -

1. భూస్వామ్య శక్తులకు, విశాల రైతాంగానికి మధ్య వర్గ వైరుద్యాలు ప్రత్యేకంగా పదునెక్కి వున్న వెనుకబడిన మైదాన, సెమీ ఫారెస్ట్, కొద్దిగా కొండలు గల ప్రాంతాలు.

2. వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి (ఆ పెట్టుబడిదారీ విధానం బాగా వక్రీకరించబడింది, అతుకుల బొంత అయినది అయినప్పటికి) కొంత మేరకు జరిగిన సాపేక్షికంగా అభివృద్ధిచెందిన ప్రాంతాలు.

3. పర్వత శ్రేణులకూ, అటవీ ప్రాంతాలకూ ఆనుకుని వుండే కోస్తా (తీర) ప్రాంతాలు.

4. రోజు వారిగా పట్టణ కేంద్రాలతో సజీవ సంబంధాలు కలిగిన అసంఖ్యాక పట్టణ శివారు గ్రామీణ ప్రాంతాలు.

ప్రజా యుద్ధ ఎత్తుగడలను సరిగా అన్వయించడాన్కి నిర్దిష్టమైన ఈ విభజన చాలా ఉపయోగపడుతుంది. మావోయిస్టు ప్రజాయుద్ధ

*(తరువాయి భాగం 48వ పేజీలో....)*

# దశాబ్ద కాలంలో పిఎల్‌జిఏ సాధించిన విజయాలు

భారతదేశం నుండి భూస్వామ్య, సామ్రాజ్యవాద దోపిడిని అంతం చేసేందుకు నక్సల్బరీ, శ్రీకాకుళం, దెబ్రా, గోపివల్లభపూర్, పంజాబ్, బీర్భూమ్, సోనార్‌పూర్, కాంక్సా, గయ-హజారీబాగ్ పోరాటాల పాజిటివ్, నెగిటివ్ అనుభవాల నుంచి నేర్చుకుంటూ, బీహార్-ఝార్ఖండ్-పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, దండకారణ్యం తదితర రాష్ట్రాలలో సాగుతున్న సాయుధ వ్యవసాయ విప్లవ పురోగామి అనుభవాలను సంశ్లేషించుకుంటూ, వాటిని పుణికిపుచ్చుకొని, అమరవీరుల నెత్తుటిబాటలో మన ప్రియతమ అమరులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిల స్ఫూర్తితో 2000 డిసెంబర్ 2న ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పి.ఎల్.జి.ఏ.) ఆవిర్భవించింది. పిఎల్‌జిఏ ఏర్పడిన నాటి నుండి శత్రువుకు అది ఒక సవాల్‌గానే నిలిచింది. పిఎల్‌జిఏకు గల ప్రజాపునాదే శత్రువుకు ఒక పెనుసవాలు అయ్యింది. అది అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూనే, అనేక నష్టాలను చవిచూస్తూనే, వీటన్నింటినీ క్రమక్రమంగా అధిగమిస్తూ ప్రాథమికంగా ప్రజాయుద్ధంలో ప్రజాసైన్యంగా తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించింది. ఈ తొలి దశాబ్దంలో ఆశించిన ప్రగతిని సాధించింది. ఈ కాలంలో సైనికపరంగా శత్రువుపై పిఎల్‌జిఏ వందల సంఖ్యలో సాగించిన దాడులలో చిన్న, మధ్యస్థాయి, పెద్ద రకం దాడులు కలగలిసి ఉన్నాయి. ఇవి ఒకదానికి మరొకటి తోడ్పడగా, అవి అన్నీ కలిసి ప్రజాయుద్ధాన్ని నూతన ఎత్తులకు ఎదిగించాయి. ఈ దాడుల్లో 2 వేలకు పైగా కేంద్ర, రాష్ట్ర స్పెషల్ పోలీసు, అర్ధసైనిక, కమాండో బలగాలు హతం కాగా, సుమారు 2,500 ఆయుధాలు, ఒక లక్షకు పైగా తూటాలు పిఎల్‌జిఏ హస్తగతం చేసుకుంది. శత్రువును నిర్మూలించి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న కొన్ని యుద్ధచర్యలను ఇక్కడ మనం చూద్దాం.

## 2001

### లక్ష్మీపురం నైట్ ఆంబుష్

ఆంధ్ర-ఒడిషా సరిహద్దు ప్రాంతం (ఏఓబి) విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని లక్ష్మీపురంలో 2001 ఫిబ్రవరి 1న పొద్దుగూకిన కాసేపటికి అంటే 7:20 గం॥లకు జరిగిన నైట్ ఆంబుష్ ఇది. ఏపిఎస్‌పి బలగాలు ప్రయాణిస్తున్న బస్సు ముందు భాగంలో మన ఎర్రపోరాట యోధులు మైన్లు పేల్చడంతో ఇద్దరు ఏపిఎస్‌పి కానిస్టేబుళ్లు చావగా, 16 మంది తీవ్రంగా గాయపడ్డారు.

### యల్లమంద రెయిడ్

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా పీలేరు మండలం యల్లమంద గ్రామంలో 16 మందితో ఉన్న స్పెషల్ టాస్క్‌ఫోర్స్ క్యాంపుపై 2001 మార్చి 5న సాయింత్రం 6:30 గం॥లకు పిఎల్‌జిఏ బలగాలు ప్లాటూన్ స్థాయిలో విజయవంతంగా దాడి చేశాయి. పోలీసులు ఆయుధాలు క్యాంపులోనే పెట్టి బయట వాలీబాల్ ఆడుతున్న సమయంలో గెరిల్లాలు దాడి చేశారు. దీంతో పోలీసులు కాలికి బుద్ధి చెప్పాల్సి వచ్చింది. క్యాంపు గెరిల్లాల హస్తగతమైంది. అందులో 9 ఆటో, సెమీ ఆటో, సాధారణ రైఫిళ్లు, తూటాలు-513, ఒక బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ తదితరములు స్వాధీనమయ్యాయి.

### ఉప్పలాడ రెయిడ్ – శత్రు బలహీనతపై మరోదెబ్బ

ఒడిషాలోని గజపతి జిల్లా కేంద్రం పర్లాకిమిడికి దగ్గరలో వుప్పలాడ గ్రామంలో నక్సలైట్ల కార్యకలాపాల నిరోధం కోసమే ప్రత్యేకంగా 11 మందితో ఏర్పరచిన స్పెషల్ ఆర్మడ్ పోలీసు అవుట్‌పోస్టుపై 2001 మార్చి 12న పిఎల్‌జిఏ బలగాలు దాడి చేశాయి. ఇందులో ఇద్దరు పోలీసులు చావగా, నలుగురు గాయపడ్డారు. 8 ఎస్‌ఎల్ఆర్లు, ఒక 9 ఎంఎం పిస్టల్, 10 టియర్ గ్యాస్ గ్రెనేడ్లు స్వాధీనమయ్యాయి.

### చింతకర్రపాలెం ఆంబుష్

ఏఓబిలోని తూర్పుగోదావరి జిల్లా, వై.రామవరం మండలంలో చింతకర్రపాలెం-సింగవరం గ్రామాల మధ్య కాలినడకన వస్తున్న 70 మంది గ్రేహౌండ్స్, జిల్లా రిజర్వు బలగాలపై 2001 ఏప్రిల్ 19న ఒక సెక్షన్ స్థాయిలో మన పిఎల్‌జిఏ బలగాలు అత్యంత వీరోచితంగా ఈ దాడి నిర్వహించాయి. ఇందులో ఒక ఎస్ఐ, నలుగురు గ్రేహౌండ్స్ పోలీసులు చావగా, మరో ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్స్ గాయపడ్డారు.

### మావి రెయిడ్

బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లా కేంద్రానికి 12 కి.మీ. దూరంలో ఉన్న మావి పోలీస్‌స్టేషన్‌పై 2001 మే 29న పిఎల్‌జిఏ బలగాలు రెయిడ్ నిర్వహించాయి. ఇందులో ఒక పోలీసు చావగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. దాదాపు నాలుగు వందల మంది సాయుధ ఎర్రపోరాట యోధులు నిర్వహించిన ఈ దాడిలో 12 రైఫిళ్లు, ఒక స్టెన్‌గన్, ఒక కార్బైన్‌తో పాటు మందుగుండును కూడా విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.

### పిపార్వారా ఆంబుష్

ఝార్ఖండ్‌లోని చత్రా జిల్లాలో పిపార్వారా వద్ద పోలీసులపై 2001 జులై 8న పిఎల్‌జిఏ నిర్వహించిన ఆంబుష్‌లో ముగ్గురు పోలీసులు గాయపడగా, వారి వద్ద 10 రైఫిళ్లు, మందుగుండు స్వాధీనం చేసుకున్నారు.

### ఏటూరు నాగారం రెయిడ్

ఉత్తర తెలంగాణలోని వరంగల్ జిల్లా ఏటూరు నాగారం పోలీస్‌స్టేషన్‌పై పిఎల్‌జిఏ బలగాలు అమరవీరుల స్మారక దినం 2001 జులై 28న డైరెక్షనల్ మైన్లతో దాడి చేసి సంచలనం సృష్టించాయి. ఈ దాడిలో త్రుటిలో లక్ష్యం తప్పిపోయినప్పటికీ మైన్ల ప్రకంపనలతోనే 4 గురు పోలీసులు చావగా, 7 గురు గాయపడ్డారు. ఈ దాడి శత్రు ఫోర్టిఫికేషన్లలో భారీ మార్పులకు దారితీసింది.

### రేమిడిచర్ల ఆంబుష్

ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామ సమీపంలో పోలీసులు ప్రయాణిస్తున్న జీపును లక్ష్యంగా చేసుకొని 2001 ఆగస్టు 1న పిఎల్‌జిఏ బలగాలు మందుపాతర్ల

## కలిమెల-మోటు జంట రెయిడ్లు

ఏఓబిలోని మల్కన్‌గిరి డివిజన్‌లో కలిమెల, మోటు పోలీస్‌స్టేషన్లపై దండకారణ్యం, ఏఓబిలలోని పిఎల్‌జిఏ సంయుక్త బలగాలు 2001 ఆగస్టు 9న అత్యంత సాహసోపేతంగా జంట రెయిడ్లు నిర్వహించాయి. కంపెనీకి పైబడిన సంఖ్యలో ఒకే సమయంలో చేసిన ఈ దాడుల్లో కలిమెల దాడి విజయవంతం కాగా, మోటు దాడి విఫలమైంది. కలిమెల రెయిడ్‌లో నలుగురు పోలీసులు చావగా, 15 మంది గాయపడ్డారు. ఈ వీరోచితమైన దాడిలో 43 తుపాకులు, 3679 తూటాలు పిఎల్‌జిఏ గెరిల్లాల హస్తగతమయ్యాయి. మోటు రెయిడ్‌లో ఇద్దరు పోలీసులు చావగా, 7 గురు గాయపడ్డారు. అయితే ఈ ఘటనలో కామ్రేడ్స్ క్రాంతి రణదేవ్ (ప్రకాష్-డివిసిఎం, దక్షిణ బస్తర్, డికె), విజయ్ (ఎల్‌జిఎస్ కమాండర్, ఈస్ట్ డివిజన్, ఏఓబి), మల్లేష్ (పిఎల్‌జిఏ సభ్యుడు, డికె)లు అమరులు కావడం పిఎల్‌జిఏకు తీవ్ర నష్టం.

పేల్చాయి. ఈ దాడిలో జీపులో ఉన్న మొత్తం 10 పోలీసులు కుక్కచావు చచ్చారు.

### శ్రీశైలం-సుండిపెంట జంట రెయిడ్లు

ఆంధ్రప్రదేశ్‌లో నల్లమల అడవుల నడిబొడ్డున పక్కపక్కనే వున్న శ్రీశైలం, సుండిపెంట పట్టణాల పోలీసుస్టేషన్లపై పిఎల్‌జిఏ బలగాలు 2001 వేసవి టిసిఓసిలో భాగంగా కంపెనీ స్థాయిలో దాడి చేశాయి. ప్రజా గెరిల్లా విముక్తి సైన్యం ఆవిర్భావానికి నాందిగా ఈ జంట రెయిడ్లు నిర్వహించాయి. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ దాడి గురించి ఒకటిన్నర గంటలోనే ఆత్మకూరు డిఎస్‌పి కార్యాలయానికి సమాచారం అందినప్పటికీ ఘటనా స్థలానికి రావడానికి పోలీసులు సాహసం చేయలేకపోయారు. విచిత్రం ఏంటంటే, యాత్రాస్థలాలైన ఈ రెండు పట్టణాలలోని ఈ పోలీస్‌స్టేషన్లపై గెరిల్లాలు దాడి చేసి ఆయుధాలు ఎత్తుకొనిపోతారనే భయంతో పది రోజుల ముందే శత్రువు ఆయుధాలను మరోచోటకి తరలించివేయడం. ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణాలో చాలా పోలీస్‌స్టేషన్ల, క్యాంపుల పరిస్థితి ( ఉదా.కు పగిద్యాల, నందిగామ, దుశ్చర్ల, బెల్లంపల్లి) ఆనాడు ఇలాగే మారిందంటే పిఎల్‌జిఏ శక్తికి శత్రువు ఎంతగా భీతిల్లాడో తెలుస్తుంది. అయినప్పటికీ ఈ జంట రెయిడ్లలో 11 ఆయుధాలు, 175 తూటాలు పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకోగలిగింది.

### గఢవా అంబుష్

ఝార్ఖండ్‌లోని గఢవా జిల్లా బర్గా క్యాంపు నుంచి ఒక జీపులో బయలుదేరిన సిఆర్‌పిఎఫ్ జవాన్లను లక్ష్యంగా చేసుకొని పిఎల్‌జిఏ గెరిల్లా బలగాలు మందుపాతర్లు పేల్చాయి. 2001 అక్టోబర్ 4న జరిగిన ఈ ఘటనలో సాదర్ డిఎస్‌పితో సహా నలుగురు జవాన్లు అక్కడికక్కడే మట్టిగరిచారు. ముగ్గురు జవాన్లు గాయపడ్డారు.

### జగ్‌పురా అంబుష్

బీహార్‌లోని పాట్నా జిల్లా ధన్వారా పోలీస్‌స్టేషన్ పరిధిలో జగ్‌పురా గ్రామం వద్ద పిఎల్‌జిఏ ఒక పోలీసు వాహనాన్ని పేల్చివేయగా ఆరుగురు పోలీసులు హతమయ్యారు. దీనికి ముందు పిఎల్‌జిఏ ఒక మోసపుదాడి నిర్వహించి పోలీసులను ఆకర్షించి తన ఉచ్చులోకి లాగింది. ఈ ఘటనలో ఏడు రైఫిళ్లు స్వాధీనమయ్యాయి.

### బేలాగంజ్ అంబుష్

బీహార్‌లోని గయ జిల్లా బేలాగంజ్ వద్ద 2001 నవంబర్ 22న నిర్వహించిన మరో అంబుష్‌లో 5గురు బీహార్ మిలటరీ పోలీసులు మట్టిగరిచారు. ఇందులో కూడా ఏడు రైఫిళ్లు పిఎల్‌జిఏ ఎర్రపోరాట యోధులు స్వాధీనం చేసుకున్నారు.

బీహార్-ఝార్ఖండ్‌లో 2001 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు జరిగిన టిసిఓసిలో పైన పేర్కొన్న గఢవా, జగ్‌పురా, బేలాగంజ్‌లతో మరో రెండు అంబుష్‌లతో కలిపి మొత్తం 25 మంది స్పెషల్ పోలీసులు పిఎల్‌జిఏ చేతిలో మరణించారు.

### నేషనల్ కేడెట్ కోర్స్ (ఎన్‌సిసి) శిబిరంపై దాడి

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా నర్సరావుపేట పట్టణంలో ఎస్‌ఎస్‌ఎన్ కళాశాలలోని నేషనల్ కేడెట్ కోర్స్ (ఎన్‌సిసి) శిబిరంపై 2001 నవంబర్ చివర్లో పిఎల్‌జిఏ బలగాలు దాడి చేశాయి. అందులో ఎన్‌సిసి క్యాడెట్ల కోసం కొద్ది రోజుల ముందే తెచ్చి ఉంచిన 30 రైఫిళ్లను, ఒక ఎల్‌ఎంజిని అవి విజయవంతంగా స్వాధీనం చేసుకున్నాయి. ఉద్యమ ప్రాంతానికి చాలా దూరానికి వెళ్లి చేసిన ఈ దాడి శత్రువులో గందరగోళాన్ని పెంచింది.

## 2002

### గోర్తా అంబుష్

దండకారణ్యంలోని దక్షిణ బస్తర్ డివిజన్‌లో బెజ్జి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోర్తా గ్రామం వద్ద కుంట నుంచి బెజ్జికి వెళుతున్న ఒక పోలీసు జీపును పిఎల్‌జిఏ స్థానిక గెరిల్లా దళం పేల్చివేసింది. టిసిఓసిలో భాగంగా జరిగిన ఈ దాడిలో ముగ్గురు పోలీసులు చావగా, ఒక డిఎస్‌పితో సహా నలుగురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. గెరిల్లాల కాల్పుల ధాటికి తట్టుకోలేక పోలీసులు పారిపోయారు. ఆ అదను చూసుకొని ప్రజా మిలీషియా సభ్యులు కిల్లింగ్ గ్రౌండ్‌కు అడ్వాన్స్ అయి రెండు ఎస్‌ఎల్‌ఆర్‌లు, రెండు త్రీనాట్‌త్రీ రైఫిళ్లు స్వాధీనం చేసుకొని పిఎల్‌జిఏ బలగాలకు అందించడం విశేషం.

### అడిగొప్పుల అంబుష్

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా దుర్గి మండలం అడిగొప్పుల గ్రామ అటవీ ప్రాంతంలో 2002 జూలై 23న గ్రేహౌండ్స్ పోలీసులపై పిఎల్‌జిఏ దాడి చేసింది. క్లేమోర్ మైన్లతో సర్‌ప్రైజ్‌గా దాడి చేసింది. ఇందులో నలుగురు గ్రేహౌండ్స్ పోలీసులు కుక్కచావు చావగా, మరో ముగ్గురు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 'చర్చలు' విఫలమైన తర్వాత పోలీసులపై ఇది మొదటి దెబ్బ కావడం,

**సరండా-1 ఆంబుష్**

ఝార్ఖండ్‌లో పశ్చిమ సింఘ్‌భూం జిల్లా మనోహర్‌పూర్ బ్లాక్‌లో (సరండా ఏరియా) దిగ్గా గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో 2002 డిసెంబర్ 19న పొద్దుగూకుతుండగా పిఎల్‌జిఏకి చెందిన మూడు బలగాలు ప్లాటూన్ స్థాయిలో అత్యంత సాహసోపేతంగా 72 మందితో కూడిన ఝార్ఖండ్ సాయుధ పోలీసులు, జిల్లా పోలీసుల సంయుక్త గస్తీ దళంపై దాడి చేశాయి. మూడు పోలీసు వాహనాలపై మందుపాతర్లతో దాడి చేశాయి. అనంతరం రెండు గంటలకు పైగా ఇరుపక్షాల మధ్య పోరాటం జరిగింది. ఇందులో ఇద్దరు పోలీసు ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు ఎస్ఐలు, ఒక హవల్దార్‌తో సహా 13 మంది పోలీసులు కుక్కచావు చచ్చారు. కాల్పుల మధ్యనే పోలీసులను లొంగిపోవాల్సిందిగా పిఎల్‌జిఏ కమాండ్ జారీ చేసిన ఆదేశాల మేరకు మిగతా పోలీసులంతా ఆయుధాలు కింద పడేసి లొంగిపోయారు. ఈ దాడిలో 32 ఆయుధాలు, 2008 తూటాలు మన ఎర్రపోరాట యోధులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆంబుష్ సరండా ఏరియాలో ఉద్యమ పురోగమనానికి ఎంతగానో తోడ్పడింది. శత్రు బలగాల మనోస్థైర్యం తాత్కాలికంగా పడిపోయింది. పార్టీ, పిఎల్‌జిఏ శ్రేణులలో, ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

ఇందులో గ్రేహౌండ్స్ బలగాలు దెబ్బతినడంతో ప్రజలు ఎంతగానో సంతోషించారు.

**లోహ్రాదిహ్ దాడి**

బీహార్‌లోని రోహతాస్ జిల్లా లోహ్రాదిహ్ గ్రామంలో 2002 ఆగస్టు 10న నలుగురు పోలీసుల్ని ఎర్రగెరిల్లాలు కాల్చిచంపారు.

**శ్రీరాంపురం ఆంబుష్**

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా-ఒడిషా సరిహద్దున శ్రీరాంపురం గ్రామం వద్ద గెరిల్లాలు అమర్చిన మందుపాతర పేలి ఏడుగురు సిఆర్‌పిఎఫ్ జవాన్లు చచ్చారు. పది మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులకు ఎరవేయడం కోసం గెరిల్లాలు పథకం ప్రకారం శ్రీరాంపురంలో ఒక ఇన్ఫార్మర్‌ను ఖతం చేశారు. దీంతో గెరిల్లాల ఆచూకీ కోసం 2002 ఆగస్టు 12న కూంబింగ్‌కై రెండు జీపులు, ఒక ట్రక్కులో సిఆర్‌పిఎఫ్ పోలీసులు బయలుదేరారు. ముందు ప్రయాణిస్తున్న జీపును కల్వర్టుపైకి రాగానే గెరిల్లాలు పేల్చివేశారు.

**అనకాపల్లి-చోడవరం జంట రెయిడ్లు**

ఏఓబిలోని విశాఖపట్నం జిల్లాలో అనకాపల్లి, చోడవరం పోలీస్‌స్టేషన్లపై 2002 ఆగస్టు 22న పిఎల్‌జిఏ బలగాలు జంట రెయిడ్లు నిర్వహించాయి. చంద్రబాబు ప్రభుత్వం శాంతి చర్చల పేరుతో ఆడుతున్న నాటకాన్ని బహిర్గతం చేయడానికి ఈ దాడిని నిర్వహించాయి. ఈ దాడులు ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా మంచి ప్రభావాన్ని వేశాయి. మైదాన ప్రాంతంలోని పోలీస్‌స్టేషన్లకు కూడా రక్షణను పటిష్టం చేసుకోవాల్సి వచ్చింది. ఇందులో 13 తుపాకులు, 242 తూటాలు గెరిల్లాలు హస్తగతం చేసుకున్నారు. ఇన్‌ఫార్మర్‌గా, హోంగార్డుగా, యాంటీ నక్సలైట్ స్క్వాడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన శరమండ చిట్టిబాబును అనకాపల్లి పోలీస్‌స్టేషన్‌లో బందీగా పట్టుకొన్నారు. సంఘ నాయకులపై దాడులు, ప్రజల ఆస్తుల లూటీలలో, చిత్రహింసలలో, ఇన్‌ఫార్మర్ యంత్రాంగాన్ని తయారు చేయడంలో, అమరవీరుల శవాలపై నాట్యం చేసి పైశాచిక ఆనందం పొందడంలో ఇతను ప్రజాకంటకుడిగా పేరుమోశాడు. ప్రజలు అనేకమార్లు హెచ్చరించినా ఖాతరు చేయకుండా నమ్మినబంటుగా పనిచేసినందుకు దోపిడి ప్రభుత్వం ఈ దుర్మార్గుడికి అవార్డు ఇచ్చి సత్కరించింది. ప్రజలు ప్రజాకోర్టులో విచారించి ఇతనికి మరణశిక్ష విధించారు.

**మారేడుమిల్లి ఆంబుష్**

ఏఓబిలో తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించిన మారేడిమిల్లి ఆంబుష్‌లో శత్రువును ఆకర్షించేందుకు పిఎల్‌జిఏ బలగాలు ఒక ఆర్‌టిసి బస్సును తమ అధీనంలోకి తీసుకొని అడవిలోకి మళ్లించాయి. దీని ఆచూకీ కోసం మరుసటి రోజు అంటే 2002 సెప్టెంబర్ 9న గాలింపు చర్యలకై వచ్చిన సిఆర్‌పిఎఫ్ జవాన్ల వాహనంపై గెరిల్లాలు మాటుగాచి మందుపాతర్లు పేల్చారు. ఇందులో 5గురు సిఆర్‌పిఎఫ్ జవాన్లు మట్టిగరవగా, ఒక సి.ఐ., ఒక ఎస్.ఐ.తో సహా 14 మంది జవాన్లు, స్పెషల్, సివిల్ పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

**పలాము జిల్లాలో ఆంబుష్**

పలాము జిల్లాలో పిఎల్‌జిఏ బలగాలు జరిపిన ఒక ఆంబుష్‌లో 11 మంది పోలీసులు మట్టిగరిచారు. దీంతో పిచ్చెత్తిన పోలీసులు ముగ్గురు గ్రామస్థులను పట్టుకొని హత్య గావించి నక్సలైట్లను చంపినట్లు ప్రచారం చేసుకున్నారు.

**హజారీబాగ్ జిల్లాలో ఆంబుష్**

హజారీబాగ్ జిల్లాలో జరిగిన మరో ఆంబుష్‌లో 11 మంది పోలీసులు చావగా, 15 మంది గాయపడ్డారు.

**ధన్‌బాద్ జిల్లాలో రెయిడ్**

2002 అక్టోబర్ 31న పిఎల్‌జిఏ బలగాలు ధన్‌బాద్ జిల్లాలోని ఒక ఆర్మ్‌డ్ పోలీసు ఔట్‌పోస్టుపై దాడి చేశాయి. పెద్దసంఖ్యలో మహిళా గెరిల్లాలు పాల్గొన్న ఈ రెయిడ్‌లో 12 మంది పోలీసులు చావగా, 16 ఎస్ఎల్ఆర్లు, 2000 తూటాలు ఎర్రపోరాట యోధుల హస్తగతమయ్యాయి. కేవలం 15 నిమిషాలలోనే ఈ రెయిడ్ పూర్తయ్యింది.

**లామర్నాక్ ఆంబుష్**

2002 నవంబర్ 20న ఝార్ఖండ్‌లోని లాతేహార్ జిల్లా డాల్టన్‌గంజ్-మహువాటాండ్ రోడ్డుపై లామర్నాక్ వద్ద ఒక వంతెన కింద ఏర్పర్చిన మందుపాతర్లతో ఒక పోలీసు గస్తీ జీపును గెరిల్లాలు పేల్చివేశారు. ఇందులో ఒక ఎస్ఐ, నలుగురు స్పెషల్ పోలీసులు,

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అలిపిరి ఆంబుష్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై 2003 అక్టోబర్ 1న తిరుపతి నుంచి తిరుమల వెళ్లే మార్గంలో కొండ కింద అలిపిరి ముఖద్వారానికి అతిసమీపంలో మంచి పథకం ప్రకారం స్పెషల్ యాక్షన్ టీం (సాట్) నిర్వహించిన అత్యంత సాహసోపేతమైన డైరెక్షనల్ మైన్ దాడిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయాణించే వాహనం తలకిందులు కాగా, ఒక శాసనసభ్యుడు తీవ్రంగానూ, ఒక మంత్రి, మరో శాసనసభ్యుడు, కారు డ్రైవర్ స్వల్పంగానూ గాయపడ్డారు. ఈ ఘటన భారత పాలకవర్గాలకు కలవరం పుట్టించింది. ప్రజాశత్రువులను ప్రజా గెరిల్లా విముక్తి సైన్యం వెంటాడుతుందని ఆచరణలో రుజువైంది. ప్రజాపునాదితో సాగే గెరిల్లా యుద్ధంలో గెరిల్లాలు తమ శక్తియుక్తుల్ని, ధైర్యసాహసాల్ని వెలికితీసి వాటిని గెరిల్లా ఎత్తుగడలుగా మలిచి ప్రయోగిస్తే, శత్రువు ఎంత బలసంపన్నుడైనా వాడితో తలపడవచ్చునని ఈ ఘటన ద్వారా సాట్ మరోసారి నిరూపించింది. శత్రువు ఎన్ని ఎత్తుగడలు పన్నినా ప్రతి ఎత్తుకూ పైఎత్తు ఉంటుందనీ, వాడి బలంలోనే అనేక బలహీనతలుంటాయనీ, ఆ బలహీనతలపై పిఎల్‌జిఏ దృఢసంకల్పంతో కేంద్రీకరించి దాడిచేస్తే శత్రు ఓటమి, ప్రజాయుద్ధ గెలుపు సాధ్యమేనని చాటిచెప్పింది. ఈ ఘటనతో ప్రజాపీడకుడు చంద్రబాబుకు తగిన శాస్తి జరిగిందని పీడిత ప్రజలు ఎంతో ఉత్సాహపడ్డారు.

ఇద్దరు హవల్దార్లు, జీపు డ్రైవర్ మరణించారు.

## 2003

### బారా రెయిడ్

బీహార్‌లో పాట్నా జిల్లా నౌబత్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బారా గ్రామంలో పోలీసు క్యాంపుపై 2003 జనవరి 24న పిఎల్‌జిఏకి చెందిన మూడు బలగాలు కంపెనీ స్థాయిలో సాహసోపేతంగా దాడి చేశాయి. మంటలను ఆయుధాలుగా ఉపయోగించి శత్రువును మట్టిగరిపించిన రెయిడ్ ఇది. మూడు గంటల పాటు జరిగిన ఈ పోరాటంలో ఒక హెడ్‌కానిస్టేబుల్ మరణించగా, ముగ్గురు గాయపడ్డారు. 17 ఆయుధాలు, 638 తూటాలను గెరిల్లాలు హస్తగతం చేసుకున్నారు.

### ముర్దొండ ఆంబుష్

దండకారణ్యంలోని దక్షిణ బస్తర్ డివిజన్‌లో 2003 ఫిబ్రవరి 2న బాసగూడెం నుండి వస్తున్న ఒక ప్రైవేట్ బస్సులో ప్రయాణిస్తున్న సిఏఎఫ్ పోలీసులపై ముర్దొండ గ్రామం వద్ద పిఎల్‌జిఏ పథకం ప్రకారం దాడి చేసింది. ఈ ఆంబుష్‌లో సిఏఎఫ్ కంపెనీ కమాండర్, ముగ్గురు జవాన్లు హతమయ్యారు. పోలీసులు ఒక తల్లి, ఆమెకు చెందిన ముగ్గురు పిల్లలను మానవ కవచంగా ఉపయోగించుకున్న ఫలితంగా ఈ దాడిలో గెరిల్లాలు విసిరిన కాక్‌టైల్స్ మంటల్లో వారు కూడా చనిపోవడం ఊహించని పరిణామం. ఈ చర్యలో పిఎల్-2 సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ భాస్కర్ అమరుడయ్యాడు దీంట్లో, నాలుగు ఎస్‌ఎల్‌ఆర్లు, కొన్ని తూటాలు గెరిల్లాల వశమయ్యాయి.

### లోదిపూర్–సాహుగంజ్ రెయిడ్

బీహార్‌లో కుర్ఢా-టేకారి రోడ్డుపై మవూ బజార్ సమీపంలో ఉన్న లోదీపూర్-సాహుగంజ్ పోలీసు క్యాంపుపై 2003 మార్చి 18న పిఎల్‌జిఏకి చెందిన మూడు బలగాలు కంపెనీ స్థాయిలో దాడి చేశాయి. ఇందులో మన ఎర్రపోరాట యోధులు మంటలనే (కాక్‌టైల్స్) ఆయుధాలుగా ప్రయోగించారు. సుమారు గంటసేపు జరిగిన ఈ దాడిలో నలుగురు పోలీసులు గాయపడగా, 15 రైఫిళ్లు, 809 తూటాలు పిఎల్‌జిఏ హస్తగతమయ్యాయి.

### బెజ్జంకివాడ ఆంబుష్

ఏఓబిలోని మల్కన్‌గిరి జిల్లా బెజ్జంకివాడ సమీపంలో 2003 ఆగస్టు 3న పిఎల్‌జిఏ మందుపాతర పేలుడులో 10 మంది పోలీసులు మట్టిగరిచారు. మరో 7 గురు గాయపడ్డారు.

### కూనేరు–1 దాడి

ఏఓబిలోని విజయనగరం జిల్లా కొమరాడ మండలం కూనేరు రైల్వేస్టేషన్ వద్ద పాసింజర్ రైలులో ప్రయాణిస్తున్న రైల్వే పోలీసులపై 2003 ఆగస్టు 27న పిఎల్‌జిఏ గెరిల్లాలు చేసిన దాడిలో 0.303-4, 200 తూటాలు, 2 వాకీటాకీలు స్వాధీనమయ్యాయి.

### కుమ్మరిగూడ ఆంబుష్

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లా భామ్రాగఢ్ తాలూకాలో ప్రజాగెరిల్లాలు పోలీసులను ఆకర్షించడం కోసం రోడ్డు రోలర్లను తగులబెట్టారు. అనుకున్న విధంగానే ప్రాణహిత క్యాంపు నుండి క్రాక్ కమాండో బెటాలియన్‌కు చెందిన ఒక ప్లాటూన్ స్థాయి

## చంద్రపురా రెయిడ్

ఝార్ఖండ్‌లోని బొకారో జిల్లా చంద్రపురా రైల్వే పోలీస్‌స్టేషన్‌పై 2003 ఏప్రిల్ 14న పట్టపగలు 11 గంటలకు పిఎల్‌జిఏ దాడి చేసింది. రెయిడింగ్ పార్టీ సభ్యులు సాధారణ ప్రయాణీకుల్లాగా రైల్వేస్టేషన్‌లోకి వెళ్లారు. కమాండర్ దువ్వెనతో తల దువ్వుకోవడం ద్వారా మొత్తం అస్సాల్ట్ గ్రూపులు అలర్ట్ అయ్యాయి. చప్పట్లు కొట్టడంతో దాడి ప్రారంభమైంది. అన్ని గ్రూపులు పోలీసుల మీద సర్‌ప్రైజుగా దాడి జరిపి పోలీసులు తేరుకునే ముందే సెంట్రీ పోస్టుతో సహా మిగతావాళ్లను అధీనంలోకి తెచ్చుకున్నారు. వాళ్లందరినీ ఒక రూంలోకి నెట్టి కంట్రోల్ చేస్తూ, ఆయుధాగారంలోని అన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 8-10 నిమిషాల లోపే చర్యను ముగించుకొని రెయిడింగ్ పార్టీ సురక్షితంగా రిట్రీట్ అయ్యింది. ఇందులో 0.303-23, 9 ఎంఎం-2, 0.38 రివాల్వర్-1, 350 తూటాలు గెరిల్లాల స్వాధీనమయ్యాయి.

## గీదం రెయిడ్

దండకారణ్యంలోని జాతీయ రహదారి-16పై జగ్దల్‌పూర్-బీజాపూర్ మధ్య ఉన్న గీదం పోలీస్‌స్టేషన్‌పై (దంతేవాడ జిల్లా) 2003 సెప్టెంబర్ 13న ఎర్రపోరాట యోధులు సాహసోపేతంగా దాడి చేశారు. ఇందులో ముగ్గురు పోలీసు చావగా, ఏడుగురు గాయపడ్డారు. ఎస్ఎల్ఆర్-13, 0.303-17, 0.303 గ్రెనేడ్ లాంచర్, 994 తూటాలు, మూడు గ్రెనేడ్లు గెరిల్లాల హస్తగతమయ్యాయి. ఈ దాడిలో కామ్రేడ్ రాందాస్ అమరుడయ్యాడు.

బలగాలు కూంబింగ్ కోసం అహిరి నుండి బయలుదేరాయి. 2003 ఆగస్టు 29న కమాండో బలగాలు ప్రయాణిస్తున్న 5 జీపుల్లో మొదటి జీపును కుమ్మరిగూడ వద్ద పిఎల్‌జిఏ మందుపాతరతో పేల్చివేసింది. ఇందులో సి-60కి చెందిన 5గురు కమాండోలు మట్టిగరవగా, ఇద్దరు గాయపడ్డారు.

**ధాబా ఆంబుష్**

బీహార్‌లోని రోహతాస్ జిల్లా, చుటియా పోలీస్‌స్టేషన్ నుండి తిలౌతు పోలీస్‌స్టేషన్‌కు ఒక ప్రైవేట్ వాహనంలో వెళుతున్న పోలీసులపై 2003 సెప్టెంబర్ 8న ధాబా వద్ద పిఎల్‌జిఏ మందుపాతర్లతో దాడి చేసింది. ఇందులో 10 మంది పోలీసులు అక్కడికక్కడే మట్టిగరిచారు. వీరిలో 8మంది జిల్లా రిజర్వు పోలీసులు కాగా, ఇద్దరు బీహార్ మిలటరీ పోలీసులు. చచ్చినవారిలో ఒక సిఐ, ఒక ఎస్ఐ ఉన్నారు. అనంతరం ఆరు ఎస్ఎల్ఆర్లు, ఒక స్టెన్ కార్బైన్, తూటాలు గెరిల్లాల స్వాధీనమయ్యాయి.

**కొతగొరా ఆంబుష్**

పశ్చిమబెంగాల్ పురూలియా జిల్లా బంద్వాన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన స్పెషల్ పోలీసు బలగాలు కొతగొరా అడవుల్లో కూంబింగ్ జరుపుతుండగా 2003 అక్టోబర్ 10న గెరిల్లాలు మందుపాతర పేల్చారు. ఈ పేలుడులో శత్రు బలగాల ఆపరేషనల్ కమాండర్ అక్కడికక్కడే చచ్చాడు.

**బార్దా ఆంబుష్**

దండకారణ్యంలో 2003 అక్టోబర్ 28న ఉత్తర బస్తర్ డివిజన్‌లో నారాయణపూర్- అంతాగఢ్ మెయిన్‌రోడ్డుపై మూడు జిప్సీ వాహనాల్లో వస్తున్న సిఆర్‌పిఎఫ్ బలగాల్ని పిఎల్‌జిఏ ప్రధాన బలగం ఆంబుష్ చేసింది. మొదటి బుల్లెట్‌ప్రూఫ్ జిప్సీ వాహనం మందుపాతర పేలుడుకు పూర్తిగా దెబ్బతినిపోగా, అందులో ముగ్గురు సిఆర్‌పిఎఫ్ పోలీసులు అక్కడికక్కడే మట్టిగరిచారు. గాయపడిన డిప్యూటీ కమాండెంట్ ఢిల్లీ ఆసుపత్రిలో మరణించాడు. ఈ దాడిలో వెనుక వస్తున్న వాహనాల్లోని శత్రు ఫైరింగ్‌లో ప్లాటూన్-1 కమాండర్, ఉత్తర సబ్‌జోన్ (రీజియన్) సభ్యుడు కామ్రేడ్ రాజు (కుంజామి ఐతు) అమరుడయ్యాడు.

**మోదుగుపాల్-1 ఆంబుష్**

2003 నవంబర్ 29న బీజాపూర్-భోపాల్‌పట్నం రోడ్డుపై మోదుగుపాల్ వద్ద కాబినెట్ హోదాలో ఉన్న రాష్ట్ర ఎస్‌సి-ఎస్‌టి కమీషనర్ రాజేంద్ర పాంబోయ్ కాన్వాయ్‌పై పిఎల్‌జిఏ దాడి చేసింది. మందుపాతర్ల దెబ్బకు ఆరుగురు పోలీసులు, ఒక జీపు డ్రైవర్ అక్కడికక్కడే కుప్పకూలారు. చచ్చినవారిలో ఒక అసిస్టెంట్ కమాండెంట్ ఉన్నాడు. మందుపాతర్లు పేల్చిన కొన్ని క్షణాలలోనే సీజింగ్ గ్రూపు రోడ్డు మీదికి వేగంగా అడ్వాన్స్ అయి ఏకె-47-1, ఎస్ఎల్ఆర్-5, గ్రెనేడ్-2, 340 తూటాలు స్వాధీనం చేసుకుంది. కాన్వాయ్ వెనకభాగంలో ఉన్న సివిల్ పోలీసులు గెరిల్లాల దాడికి వణికిపోయి తుపాకులున్నప్పటికీ కాల్పులు జరపకుండా ప్రజలలాగా నటించి వెనక్కి తప్పుకొని పారిపోయారు.

**జప్లా ఆంబుష్**

బీహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా పరిధిలో జప్లా వద్ద జరిగిన ఒక ఆంబుష్‌లో ఆరుగురు పోలీసులు మట్టిగరిచారు.

## 2004

**బెల్‌పహాడ్ ఆంబుష్**

2004 ఫిబ్రవరి 26న పశ్చిమబెంగాల్‌లో పురూలియా జిల్లా, బెల్‌పహాడ్ అడవుల్లో పిఎల్‌జిఏ బలగాల కోసం కూంబింగ్ జరుపుతున్న ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైఫిల్స్ (ఈఎఫ్ఆర్) బలగాలపై గెరిల్లాలు మాటుగాచి మందుపాతర్లు పేల్చారు. ఇందులో ఈఎఫ్ఆర్ కమాండెంట్‌తో సహా నలుగురు జవాన్లు, నలుగురు జిల్లా రిజర్వు పోలీసులు కుక్కచావు చచ్చారు.

**తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నాయకుడు ఎర్రంనాయుడుపై నైట్ ఆంబుష్**

ఏఓబిలోని శ్రీకాకుళం జిల్లాలో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి-5 రోడ్డుపై పిఎల్‌జిఏ స్పెషల్ యాక్షన్ టీం (సాట్) చేసిన దాడి యిది. పూర్తి మైదాన ప్రాంతంలో అత్యంత రహస్య పద్ధతుల్లో మందుపాతర్లు అమర్చిన ఈ టీం 2004 ఏప్రిల్ 19న అర్ధరాత్రి 1 గంటకు ఈ దాడి నిర్వహించింది. టెక్కలి పట్టణంలో ఎన్నికల ప్రచారం ముగించుకొని శ్రీకాకుళం జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు వెళుతున్న ఎర్రంనాయుడు కాన్వాయ్‌పై సింగుపురం వద్ద మన టీం మందుపాతర్లు పేల్చింది. ఈ దాడిలో ఎర్రంనాయుడి వెన్ను విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. వాడి భద్రతా బలగంలో పోలీసులు స్వల్పంగా గాయపడ్డారు. కాని, దాడి జరిగిన తీరును చూసి పోలీసు అధికార్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

**భరత్‌పూర్ ఆంబుష్**

ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్ ప్రాంతంలో శంకర్‌గఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 30 కి.మీ. దూరంలో 2004 ఏప్రిల్ 21న ఈ దాడి జరిగింది. ముందురోజు ఎన్నికలు ముగించుకొని వాపస్ వెళుతున్న లహసున్‌పాట్, జోకాపాట్ గ్రామాల ఎన్నికల సిబ్బందికి చెందిన సెక్యూరిటీ బలగాలపై పిఎల్‌జిఏ మాటుదాడి చేసింది. భరత్‌పూర్

## కోరాపుట్ క్యాంపెయిన్

ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయడానికీ, ప్రజాసైన్యాన్ని అభివృద్ధి చేయడానికీ ఒక మైలురాయిగా కోరాపుట్ క్యాంపెయిన్ నిలిచిపోయింది. భారత జాతీయ విప్లవ చరిత్రలోనూ (1857-1947), భారత నూతన ప్రజాస్వామిక విప్లవ చరిత్రలోనూ ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో (భారత ప్రథమ స్వతంత్ర సంగ్రామం ఇందుకు మినహాయింపు) ఈ దాడి భారత పాలకవర్గాల గుండెల్లో పెను భూకంపాన్ని సృష్టించింది. 1930లో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సూర్యసేన్ నాయకత్వంలో ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీకి చెందిన జాతీయ విప్లవకారులు తూర్పు బెంగాల్‌లోని (ప్రస్తుతం మ్యాన్మార్) చిట్టగాంగ్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌పై ఇటువంటి దాడి చేశారు. మళ్లీ 75 సం॥ల తర్వాత 6-2-2004న రాత్రి మావోయిస్టు ప్రజా విముక్తి గెరిల్లా సైనిక బలగాలు ఒడిషాలోని కోరాపుట్ జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌పై దాడి చేసి చరిత్రను సృష్టించారు. ఈ దాడితో దేశంలోని విప్లవ ప్రతీఘాతుక పాలకవర్గాలు 12 రాష్ట్రాల్లోని పోలీసు జిల్లా హెడ్‌క్వార్టర్స్ భద్రతకు 'ప్రమాదం' ఏర్పడిందని ప్రకటించాయి. ఆనాడు చిట్టగాంగ్ పోలీస్ హెడ్‌క్వార్టర్లపై దాడిలో ఆయుధాగారం నుండి పెద్దఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నప్పటికీ, ఆ వెనువెంటనే బ్రిటిష్ కిరాయి సైనిక మూకల క్రూరమైన దాడిలో తిరిగి ఆ ఆయుధాలు శత్రువు హస్తగతమయ్యాయి. కానీ, ఈనాడు ఆయుధాల జాడ గానీ, గెరిల్లాల కాలిగుర్తులు గానీ, వారు ఉపయోగించిన వాహనాల గుర్తులు గానీ ఎక్కడా కనపడలేదు. ఖాళీగా వెలవెలబోతున్న కోరాపుట్ జిల్లా ఆయుధాగారం, ఇతర టార్గెట్ల (టౌన్ పోలీస్‌స్టేషన్, ట్రెజరీ, జిల్లా జైలు, రూరల్ పోలీస్‌స్టేషన్, కకిరిగుమ్మ పోలీస్‌స్టేషన్, లకింపూర్ పోలీస్‌స్టేషన్, నారాయణపట్నా పోలీస్‌స్టేషన్) స్ట్రాంగ్‌రూంలు, దాదాపదర్ మందుపాతర, దండాబతి బూబీట్రాప్ పేలుళ్లలో మట్టిగరిచిన ఆరుగురు సిఆర్‌పిఎఫ్ జవాన్ల శవాలు, గాయపడిన జవాన్ల ఆర్తనాదాలు, గాయపడిన ఒక గెరిల్లా నుండి కారిన కొన్ని నెత్తురు చుక్కలు, రహదారులపై 'మైన్ వున్నది జాగ్రత్త' అని తెలిపే డమ్మీ మైన్ బోర్డులు తప్ప గెరిల్లాలకు చెందిన ఎటువంటి ఆధారమూ దొరకలేదు. ఈ దాడిలో మన పిఎల్‌జిఏ బలగాలు 536 ఆయుధాలు, వేలాది తూటాలు స్వాధీనం చేసుకున్నాయి. దోపిడి పాలకవర్గాలను కుదిపివేసిన ఈ పిఎల్‌జిఏ స్ట్రైకింగ్ ఫోర్స్ చర్య వారికి ఎన్నటికీ చెరిగిపోని పీడకలలాగా నిలిచిపోయింది. ఆ రోజు భారత పీడిత ప్రజలకు ఒక మహత్తర పండుగ దినంగా మారింది.

ఇది భారత నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా సాగే గెరిల్లాయుద్ధంలో నిర్ణయాత్మకమైన మార్పు సాధించేందుకు తోడ్పడిన ఒక పెద్ద అంగ. శత్రువు వూహాకందని రీతిలో 'తూర్పు వైపు చూపెడుతూ పడమర వైపుగా' చేసిన దాడి. అత్యంత బలవంతుడైన శత్రువుపై అత్యంత బలహీనమైన ప్రజా విముక్తి గెరిల్లా బలగాలు కామ్రేడ్ మావో మహోపాధ్యాయుడు బోధించినట్లుగా 'గెరిల్లా ఎత్తుగడల ఆధిక్యతను', 'అద్భుత శక్తిని' ప్రదర్శిస్తూ సాగిన తొలి మొబైల్ యుద్ధ సమరం. మన పార్టీ సెంట్రల్ మిలటరీ కమీషన్ నేతృత్వంలో ప్రతి చిన్న విషయాన్ని శ్రద్ధగా పరిశీలించి రూపొందించిన పథకంతో, విశాల ప్రజాపునాది, వారి చైతన్యయుత మద్దతుపై ఆధారపడి చేసిన దాడి ఇది. వ్యూహాత్మక నగరమైన కోరాపుట్‌లోనూ, దాని సమీపంలోనూ గల అన్ని కీలకమైన టార్గెట్లను ఒకేసారి స్థంభింపజేసి, ప్రధాన టార్గెట్ అయిన జిల్లా హెడ్‌క్వార్టర్స్, దాని ఆయుధాగారంపై తన ప్రధాన అస్సాల్ట్‌ను కేంద్రీకరించింది. పార్టీ రాజకీయ-మిలటరీ పంథా సరియైన అన్వయింపు, ప్రజల చైతన్యపూర్వక మద్దతు, మృత్యువును ధిక్కరించి పోరాడే ప్రజా సాయుధ బలగాలు, కంబాట్ స్కిల్స్‌లో పట్టు, ఆయుధ శక్తి, సునిశితమైన పథకం కలిగి వుండడం ద్వారా, మన పిఎల్‌జిఏ కమాండర్లూ, కమీస్సార్లూ, పోరాటయోధులు అత్యంత కష్టభూయిష్టమైన పరిస్థితులను, వాతావరణాన్ని, టెర్రయిన్‌నూ, అనారోగ్య పరిస్థితులనూ అధిగమిస్తూ, శత్రు 'పిన్సర్' దాడులను తిప్పికొడుతూ, ఆవగింజంత రహస్యాన్ని పొక్కనీయకుండా జాగ్రత్తపడుతూ, అత్యంత చలనశీలతను కలిగి వుంటూ, దీర్ఘదృష్టితో వ్యవహరిస్తూ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నిర్ణయాత్మకతలను సాధించడం ద్వారా కోరాపుట్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయగలిగారు. చిన్న బలగమైనా పెద్ద బలగాన్ని ఓడిస్తూ గెరిల్లాజోన్లు, గెరిల్లా బేసులు, విముక్తి ప్రాంతాలనూ ఏర్పాటు చేయవచ్చుననే మన రాజకీయ-మిలటరీ పంథాను మరింత దృఢతరం చేసి అభివృద్ధి చేయడంలో ఈ క్యాంపెయిన్ తన వంతు పాత్రను నిర్వర్తించింది.

అడవుల్లో ఒక వంతెన వద్ద తొమ్మిది మందుపాతర్లు పేల్చడం ద్వారా నిర్వహించిన ఆంబుష్‌లో సిఏఎఫ్ 6వ బెటాలియన్ ప్లాటూన్ కమాండర్, ఇద్దరు జవాన్లు మట్టిగరిచారు. ఒక అసిస్టెంట్ ప్లాటూన్ కమాండర్, మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అనంతరం రెండు ఎస్ఎల్ఆర్లు, ఒక 0.303 రైఫిల్‌ను పోలీసుల నుండి పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

### ఆపరేషన్ తలాష్

దండకారణ్యంలోని ఉత్తరబస్తర్ డివిజన్ కోయిలీబేడా ఏరియాలో మెస్పీ గ్రామం మీద శత్రువు ఒక కంపెనీ బలగాలతో 2004 సెప్టెంబర్ మొదటి వారంలో దాడి చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. కాని, మేడ్కీ నది దాటి వచ్చేందుకు పడవల వాళ్లు ఎవరూ (ప్రజలు) సహకరించలేదు. ఒక చోట పోలీసులే నది దాటే ప్రయత్నం చేయగా మన ఎల్‌జిఎస్ బలగాల ఫైరింగ్‌తో ఆ ప్రయత్నం విఫలమైంది. ఒక పోలీసు బ్యాచ్ తుపాకులను, సామానును పడవలో వేసుకొని ఈదుతూ దాటే ప్రయత్నం చేశారు. ఈత రాని పోలీసులు కూడా పడవలో ఎక్కగా అది మునిగిపోవడంతో ఒక పోలీసు జవాను నదిలో మునిగిపోయాడు. పడవలో ఉన్న తుపాకులు కూడా మునిగిపోయాయి. ఈ విషయం బయటకు పొక్కితే పరువు పోతుందని ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు నక్సలైట్లు మరణించారనీ, ఒక పోలీసు కూడా చనిపోయాడనీ అబద్ధపు ప్రకటనలు చేశారు. ఇది ఇలా ఉండగా ఒక పోలీసు బ్యాచ్ మెస్పీ గ్రామంపై దాడి చేసి ముగ్గురు మిలీషియా

## సరండా-2 అంబుష్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'జాయింట్ ఆపరేషనల్ కమాండ్'లో భాగంగా నిరంతరాయంగా సాగించిన క్రూరమైన చుట్టివేత-నిర్మూలన క్యాంపెయిన్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ప్రతిఘటనా చర్యయే సరండా-2 వీరోచిత ఎదురుదాడి పోరాటం. ఝార్ఖండ్ రాష్ట్రంలోని తూర్పు సింఘ్‌భూం జిల్లా లాంగో గ్రామంలో పథకం ప్రకారం మన పిఎల్‌జిఏ దళాన్ని ఊచకోత కోసిన తర్వాత, దోపిడి పాలకవర్గాలు దానికి 'సేంద్ర' (సంథాలీ భాషలో అడవి జంతువుల్ని వేటాడడం అని అర్థం) అనే పేరు పెట్టి, ఝార్ఖండ్ అంతటా దాన్నొక మోడల్‌గా అమలు చేసే కుట్ర పన్నారు. ఢిల్లీలో జరిగిన జాయింట్ ఆపరేషనల్ కమాండ్ (జెఒసి) సమావేశంలో సేంద్ర, సల్వాజుడుం (కోయ భాషలో 'శాంతి' పేరుతో సామూహిక వేట అని అర్థం) వంటి అభియాన్లను విప్లవోద్యమ ప్రాంతాలంతటా అమలు చేయాలని నిర్ణయించారు. ప్రత్యేకించి ఆదివాసీ ప్రజలను ఈ వేటలో భాగం చేయడం కోసం వారిని విప్లవకారులకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఝార్ఖండ్‌లో మొట్టమొదట పశ్చిమ సింఘ్‌భూం జిల్లాలో 'సేంద్ర'ను అమలు చేయాలని సంకల్పించి ఎస్‌పి ప్రవీణ్ కుమార్‌కు దీని కమాండ్ అప్పగించారు. వీడి నాయకత్వంలో అనేక గ్రామాల్లో ప్రజా దర్బార్లు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలైన ముండా, గంఝూలకు ప్రతి గ్రామంలో గ్రామ రక్షణ దళాల్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. సరండా అడవిలో 'సేంద్ర' అభియాన్‌ను 2004 మార్చి 3న ప్రారంభించాలని నిర్ణయించారు. కాని, సరండా అడవిలోని మూడు పంచాయితీల ముండాలూ, గంఝూలతో సహా ప్రజలంతా దీనిని వ్యతిరేకించేందుకు సిద్ధమయ్యారు. దీంతో 2004 మార్చి 3న పోలీసులు ప్రజలను 'సేంద్ర' అభియాన్‌లోకి సమీకరించ ప్రయత్నించినా ప్రజల రాకపోవడంతో అది విఫలమైంది.

అయినప్పటికీ దాడి క్యాంపెయిన్‌ను తీవ్రంగా కొనసాగించారు. ప్రజలను అరెస్టు చేయడం, నిర్దాక్షిణ్యంగా హింసించడం, అరెస్టు చేసి జైళ్లకు పంపడం తదితర రూపాల్లో నిర్బంధాన్ని, దౌర్జన్యకాండనూ కొనసాగించారు. ఇక ఈ చుట్టివేత-అణచివేత దాడిని ఎదిరించకుండా పోరాటాన్ని పురోగమింపజేయడం కష్టమైంది. ఈ శత్రు దాడిని ఓడించిన పిఎల్‌జిఏ ఆపరేషన్‌గా 'సరండా-2' అంబుష్‌ను చెప్పుకోవచ్చు.

ఈ ఆపరేషన్‌లో శత్రువును తిరుగులేని దెబ్బతీయడం కోసం వాడిని మన అంతర్గత భూభాగంలోకి రప్పించాలనే పథకం మన పార్టీ కమిటీలు, కమాండ్లు రూపొందించాయి. ఇందులో భాగంగా 2004 మార్చి 31న ఒక పిఎల్‌జిఏ యూనిట్ శత్రువు వెనుకతట్టు దాకా వెళ్లి బడా జామ్దా ఔట్‌పోస్టుపై విజయవంతంగా దాడి చేసింది. శత్రు ఆయుధాలన్నింటినీ స్వాధీనం చేసుకుంది. శత్రువు దాడి స్థితిలో ఉన్నాడు కనుక తప్పనిసరిగా మన ప్రాంతంపై ప్రతీకార దాడి చేయడం కోసం లోపలికి వస్తాడు. సరిగ్గా అదే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకొని ఏప్రిల్ 7న శత్రువు దాడికి బయలుదేరాడు. అంబుష్ సైట్‌లోకి రాగానే పిఎల్‌జిఏ బలగాలు మందుపాతర్లతో శత్రు వాహనాలపై దాడి చేశాయి. మొదటి వాహనం మిస్సయినా, రెండో వాహనాన్ని సరిగ్గా గురిచూసి పేల్చిడంతో 8 మంది అక్కడే మట్టిగరిచారు. అయితే అంబుష్ సైట్‌కు బైటనే ముఖ్యమైన శత్రు బలగాలు వుండడంతో వాళ్లు పొజిషన్లు తీసుకొని మన పిఎల్‌జిఏ బలగాలపై దాడి ప్రారంభించారు. శత్రువుతో ముఖాముఖి పోరాటం మొదలైంది. మన కామ్రేడ్స్ ఏమాత్రం వెనుదిరగకుండా శత్రువును దృఢంగా ప్రతిఘటిస్తూ అనేక మంది శత్రువుల్ని హతమార్చి వాళ్ల ఆయుధాల్ని సైతం గుంజుకున్నారు. పెద్దసంఖ్యలో శత్రు బలగాలు చనిపోవడమో, గాయపడడమో జరగడంతో మిగిలినవాళ్లు వెనుదిరిగి పారిపోసాగారు. వారిని గెరిల్లాలు వెంటబడి తరిమారు. ఈలోపు అదనపు బలగాలు కూడా అక్కడికి చేరుకుని వెనక నుండి చుట్టుముట్టాయి. సగానికి పైగా కామ్రేడ్స్ ఇరుక్కున్నారు. ఈ ఎన్‌సర్కిల్‌మెంట్‌ను ఛేదించడానికి కూడా వీళ్లతో చాలాసేపు ముఖాముఖి పోరాడాల్సి వచ్చింది. చుట్టివేతను ఛేదించి దాదాపు చాలామంది గెరిల్లాలు బయటపడ్డారు. కానీ, కొత్త కామ్రేడ్స్ రెండువైపులా సాగిన ఫైరింగ్ మూలంగా చుట్టివేతలోనే ఇరుక్కుపోయారు. వీళ్లను కాపాడేందుకు మళ్లీ కొంతమంది కామ్రేడ్స్ అడ్వాన్స్ అయ్యారు. తమ ప్రాణాలు ఫణంగా పెట్టి శత్రువుతో తీవ్రంగా పోరాడి వాళ్లను రక్షించారు. శత్రువు చుట్టుముట్టి జరిపిన కాల్పుల్లో, ఆ చుట్టివేతను ఛేదించే సందర్భంగా చాలామంది కామ్రేడ్స్‌కు తూటాలు తగిలాయి. వాళ్లలో నలుగురు కామ్రేడ్స్ ప్లాటూన్ కమాండర్, మన ప్రియతమ కామ్రేడ్ జకిరియా, సభ్యులు కామ్రేడ్స్ జూలియస్, జాన్, వీరేంద్రలు అమరులయ్యారు.

ఈ విధంగా అంబుష్ పూర్తిగా విజయవంతమైంది. శత్రువు నుండి 3 ఎల్‌ఎంజిలతో పాటు 23 ఆయుధాలు పిఎల్‌జిఏ హస్తగతమయ్యాయి. మొత్తం 29 మంది సిఆర్‌పిఎఫ్, జెఏపి బలగాల్ని పిఎల్‌జిఏ మట్టుబెట్టి, 24 మందిని గాయపర్చింది. ఈ పోరాటం శత్రు బలగాలను భయకంపితుల్ని చేయగా, వాడు నిరంతరాయంగా కొనసాగిస్తున్న దాడి క్యాంపెయిన్ నిలిచిపోయింది. ప్రజల్లో ఈ దాడి ప్రభావం చాలా బాగా పడింది. దేశంలోని పార్టీ, పిఎల్‌జిఏ శ్రేణులలో, విప్లవ ప్రజానీకంలో ఆత్మస్థైర్యం పెరిగింది.

సభ్యులను అరెస్టు చేసింది. పోలీసులు తిరుగు ప్రయాణంలో మళ్లీ నదిని దాటుతున్న సమయంలో ఒక పిఎల్‌జిఏ ప్లాటూన్ వారిపై చికాకుపర్చే చర్య చేపట్టింది. శత్రువు కకావికలమై, కవర్ ఫైరింగ్, మోర్టార్ షెల్లింగ్ మధ్య చివరకు నది దాటాడు. ఇదే సమయంలో అరెస్టయిన ముగ్గురు మిలీషియా సభ్యులు చాకచక్యంగా తప్పుకున్నారు. తుపాకుల కోసం శత్రువు తిరిగి వస్తాడని పిఎల్‌జిఏ మాటుగాచింది. ఊహించిన విధంగానే జిల్లా ఎస్‌పి, సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ నాయకత్వంలో 50 మంది పోలీసులు రాగా, వారు ఒక

## హీనాత్‌ఘాట్ (చందోలి) ఆంబుష్

దక్షిణ ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో శత్రువు సాగిస్తున్న తెల్ల బీభత్సాన్ని అంతం చేసి, ఎర్ర బీభత్సం సృష్టించే లక్ష్యంతో 2004 నవంబర్ 20న చందోలీ జిల్లాలోని చంద్రప్రభ ఆనకట్ట మీద హీనాత్‌ఘాట్ వద్ద పిఎల్‌జిఏ బలగాలు శత్రు బలగాలను గట్టి దెబ్బతీశాయి. శత్రువు మీద ఏదైనా దాడి చేస్తే వాడు మనపై దాడి చేయడానికి లోతట్టు అడవిలోకి వస్తాడనే అంచనాతో ఈ ఆంబుష్‌కు పథకం రూపొందింది. ఎరవేసి శత్రువును లోపలికి రప్పించడం కోసం నవంబర్ 18వ తేదీన చందోలి జిల్లా నవగఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంజిగాయి ఫారెస్టు రేంజి కార్యాలయం మీద పిఎల్‌జిఏ బలగాలు దాడి చేసి ఐదు 0.303 తుపాకులు స్వాధీనం చేసుకున్నాయి. మన అంచనాకు అనుగుణంగానే 20వ తేదీన ఉదయం 6:30 గంటలకు ఒక మార్షల్ జీపు, ఒక పోలీసు వ్యాన్, ఒక లారీలో పోలీసులు ఆంబుష్ సైట్‌కు చేరుకున్నాయి. వెనుకనున్న లారీని మందుపాతర్లతో పేల్చివేయడంతో అందులో ప్రయాణిస్తున్న 16 మంది పోలీసులు, డ్రైవర్‌తో అక్కడే కుప్పకూలారు. వాళ్ల ఆయుధాలు స్వాధీనమయ్యాయి. ఇందులో ఏకె-56-3, ఎస్ఎల్ఆర్-3, 0.303-2, గ్రెనేడ్ లాంఛర్-1, తూటాలు-304 మొదలైనవి ఉన్నాయి.

చిన్న నది దాటుతుండగా దాడి చేసింది. ఈ దాడిలో జిల్లా ఎస్పి, కమాండెట్‌తో సహా 7గురికి గాయాలయ్యాయి. గాయపడిన పోలీసులకు ప్రజలు ఎలాంటి సహాయం చేయలేదు. కాని, నదిలో మునిగిన ఆయుధాల స్వాధీనం కోసం పిఎల్‌జిఏకు సహాయంగా ప్రజలు క్రియాశీలంగా 10-15 గ్రామాల నుండి రెండు వేల మంది 'ఆపరేషన్ తలాష్'లో పాల్గొన్నారు. అప్పటికి ఆయుధాలు మునిగి 15 రోజులైంది. అయినా, ఒకపక్క పిఎల్‌జిఏ, ప్రజా మిలీషియా నాలుగు దార్లలో శత్రుదాడి నుండి రక్షణ కోసం ఆంబుష్‌లు ఏర్పర్చగా, ప్రజలు ఉగ్రరూపంతో పారుతున్న నది అడుగుకు వెళ్లి మూడు రోజుల పాటు వెదికి ఏకె-47-1, ఇన్‌సాస్ ఎల్ఎంజి-1, ఎస్ఎల్ఆర్-2లను పట్టుకోగలిగారు. ఈ మొత్తం క్యాంపెయిన్ ప్రజల సృజనాత్మక శక్తిని వెలికితీసింది. ప్రజాయుద్ధంలో పెరుగుతున్న ప్రజల పాత్రకు ఇది నిదర్శనం. శత్రువు ఎంత బలవంతుడైనా, ప్రజలు, ప్రజా విముక్తి గెరిల్లా సేన ధైర్యంగా నిలబడితే ఓటమిపాలవుతాడని ఇది నిరూపించింది.

### లాల్‌గఢ్ ఆంబుష్

పశ్చిమ బెంగాల్‌లోని మేదినీపూర్ జిల్లా లాల్‌గఢ్ ప్రాంతంలో పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక ఆంబుష్‌లో ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైఫిల్స్‌కు చెందిన 6 గురు పోలీసులు చావగా, నలుగురు గాయపడ్డారు.

### మగెబైల్ రెయిడ్

కర్నాటకలోని చిక్కమగుళూరు జిల్లా, శ్రింగేరి తాలూకాలో మగెబైల్ గ్రామంలో 2004 అక్టోబర్ 7న ఈ దాడి జరిగింది. ఉద్యమ ప్రాంతంలో ప్రజా ఉద్యమానికి వ్యతిరేకంగా నిలబడిన భూస్వాములకు రక్షణ కల్పించడంలో భాగంగా మగెబైల్ గ్రామ భూస్వామికి రక్షణ ఉన్న పోలీసు ఔట్‌పోస్టుపై ఈ దాడి జరిగింది. ఇందులో ఒక ఎస్ఎల్ఆర్, ఒక త్రీనాట్‌త్రీ గెరిల్లాల స్వాధీనమయ్యాయి.

### రనియా ఆంబుష్

ఝార్ఖండ్‌లోని రనియా వద్ద పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక ఆంబుష్‌లో 5 గురు పోలీసులు చావగా, 5 ఆయుధాలు పిఎల్‌జిఏ హస్తగతమయ్యాయి.

## 2005

### భట్టిటోలా ఆంబుష్

బీహార్, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 2005 జనవరిలో ఛత్తర్‌పూర్ నియోజక వర్గంలో భట్టిటోలా గ్రామం వద్ద స్పెషల్ పోలీసు బలగాలపై పిఎల్‌జిఏ చేసిన ఆంబుష్‌లో ఏడుగురు పోలీసులు చచ్చారు. అనంతరం గెరిల్లాలు విజయవంతంగా ఆయుధాలు, మందుగుండు స్వాధీనం చేసుకున్నారు.

### ఇంద్రపూర్ ఖోరీ ఆంబుష్

2005 జనవరి 8న ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని రామచంద్రాపూర్ పోలీస్‌స్టేషన్ నుండి ఇంద్రపూర్ ఖోరీకి జీపులో వస్తున్న పోలీసులపై

## భీంబాంధ్ డెలిబరేట్ ఆంబుష్

బీహార్‌లోని ముంగేర్ జిల్లా, ఖడగ్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కుండాస్థాన్-భీంబాధ్ గ్రామాల మధ్య మట్టిరోడ్డుపై 2005 జనవరి 5న జరిగిన ఒక భారీ ఆంబుష్‌లో జిల్లా ఎస్పి సురేంద్రబాబు, మరో ఆరుగురు పోలీసులు చచ్చారు. ఒక కార్బైన్, ఒక మౌజర్ గెరిల్లాల స్వాధీనమయ్యాయి. శత్రువును ఆంబుష్ సైట్ వైపు ఆకర్షించడం కోసం లఖీసరాయ్ జిల్లా కజరా రైల్వేస్టేషన్‌లోని బీహార్ మిలటరీ పోలీసులపై జనవరి 4న దాడి చేశారు. ఎస్పి సురేంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేడర్ కావడం, హైదరాబాద్‌లో ప్రత్యేక పోలీసు అకాడమీలో గెరిల్లా వ్యతిరేక యుద్ధంలో శిక్షణ పొంది రావడం వల్ల అతనికి చాలా పొగరు ఉండేది. ముంగేర్ ఎస్పిగా వచ్చిన తర్వాత మావోయిస్టులను నామరూపాలు లేకుండా చేస్తానని ప్రకటనలు ఇస్తూ, ప్రజలపై జులుం, అత్యాచారాలు తీవ్రతరం చేశాడు. ప్రజల్లో తెల్లబీభత్సం సృష్టించాలని, తద్వారా ప్రజలను విప్లవపథం నుండి దూరం చేయాలనేవాడు. దీంతో అతని పొగరు అణచడం అవసరమైంది. వలవేసి ఉచ్చులోకి లాగి పిఎల్‌జిఏ అతనిని నిర్మూలించింది. ఈ దుర్మార్గుడి చావుతో ప్రజలలో సంతోషం ఉప్పొంగగా, విప్లవ వ్యతిరేకులలో భయోత్పాతం చెలరేగింది. వాళ్లు గజగజ వణుకుతూ లొంగిపోతామంటూ పార్టీకి ఉత్తరాలు పంపారు.

## నవాటోలా డెలిబరేట్ ఆంబుష్

మహారాష్ట్రలోని గోందియా జిల్లా దరేకసా ప్రాంతంలో బేవరీటోలా సమీపంలోని నవాటోలా వద్ద 2005 మే 30న పిఎల్‌జిఏ మందుపాతర్ల దాడిలో 9 మంది పోలీసులు చావగా, ఒకడు గాయపడ్డాడు. ఈ దాడిలో ఎస్ఎల్ఆర్-6, ఏకె-47-2, గ్రెనేడ్లు-6 తదితర సామగ్రి గెరిల్లాల స్వాధీనమయ్యాయి. 1991-93 మధ్య ఈ గ్రామం విప్లవోద్యమానికి ఒక కోటలా ఉండేది. దీంతో సహజంగానే ఈ గ్రామం శత్రుదాడికి గురైంది. అనేక మందిని పోలీసులు చిత్రహింసలకు గురిచేసినా దళం ఆచూకీ తెలుసుకోలేకపోయారు. 1993 ఫిబ్రవరి 5న ఈ గ్రామంలో నలుగురు మైనర్ బాలికలను - ప్రమీల-14సం॥, తారాబాయి-13సం॥, జైవంతా-16సం॥, సుక్‌బతి-15సం॥ - పోలీసులు మాయం చేశారు. పోలీసులు గ్రామానికి వచ్చినప్పుడు కోపోద్రిక్తులైన మహిళలు, పిల్లలు, పురుషులు వారిని కర్రలు, రాళ్లతో చితకబాదారు. ప్రజల క్రోధం ముందు 63 మంది పోలీసులు ఉండి కూడా దెబ్బలుతిని తోక ముడిచి పారిపోవాల్సి వచ్చింది. తర్వాత 22 మంది మహిళలు, పురుషులపై పోలీసులు తప్పుడు కేసు పెట్టగా, 2003లో ఈ కేసు ముగిసినా ఆ మైనర్ బాలికల జాడ నేటికీ లేదు. నేడు ఆ గ్రామాన్ని విస్థాపితం చేసి అక్కడ చెరువును నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో శత్రువుపై జరిగిన ఈ ఆంబుష్ ప్రజల్లో ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇది ప్రజల, విప్లవకారుల మనోబలాన్ని పెంచి శత్రువు దూకుడుతనానికి కళ్లెం వేసింది.

రామానుజ్‌గంజ్-వడ్రాల్ నగర్ రోడ్డుపై పిఎల్‌జిఏ గెరిల్లాలు మాటుగాచి జరిపిన మందుపాతర పేలుడులో ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు హవల్దార్లు చచ్చారు. ఎస్ఎల్ఆర్-2, కొంత అమ్యునిషన్ పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది. అనంతరం జీపును దగ్ధం చేశారు.

### వెంకటమ్మహళ్లి రెయిడ్

ఆంధ్రప్రదేశ్-కర్నాటక సరిహద్దున 2005 ఫిబ్రవరి 10న వెంకటమ్మహళ్లిలో కర్నాటక రాష్ట్ర రైఫిల్స్ ఫోర్స్ క్యాంపుపై పిఎల్‌జిఏ సర్‌ప్రైజుగా దాడి చేసింది. మొదట అస్సాల్ట్‌లోనే సెంట్రీని మట్టుబెట్టారు. తర్వాత క్యాంపుపైకి ఎక్కి పెంకులు తీసి లోపల ఉన్న జవాన్లపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఒక ఎస్ఐ, ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు, నలుగురు కానిస్టేబుళ్లు చావగా, ముగ్గురు హెడ్‌కానిస్టేబుళ్లు, ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు.

### దోడ్‌రాజ్ టూమ్యాన్ ఆంబుష్

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లా భామ్రాగఢ్ తహశీల్‌లో దోడ్‌రాజ్ గ్రామ సమీపంలో నైబెరడ్ నది ఒడ్డున 2005 ఫిబ్రవరి 22న పిఎల్‌జిఏ నిర్వహించిన టూమ్యాన్ ఆంబుష్‌లో 8 మంది మహారాష్ట్ర సి-60 కమాండోలు చావగా, 11 మంది గాయపడ్డారు. భామ్రాగఢ్ ఏరియాలో నక్సల్ వ్యతిరేక అభియాన్ నిర్వహించేందుకు ప్రాణహిత క్యాంపు కమాండోలు మేడ్పల్లి గ్రామం వచ్చారు. నైబెరడి నది అవతల ఉన్న దోడ్‌రాజ్ గ్రామంలో కోళ్ల సంతలో సంఘ నాయకులెవరైనా దొరికితే పట్టుకోవాలని బయలుదేరారు. నైబెరడ్ నదిని దాటేందుకు బూట్లు తడవకుండా వుండేందుకు అప్పుడే ఆలపల్లి నుంచి వచ్చి లహెరి వెళుతున్న ఒక మెటాడోర్‌ను ఆపి నదిని దాటారు. ఇదే మన ఆంబుష్ విజయానికి తోడ్పడింది. ఆయుధాలు ఏమీ లేకుండా సివిల్‌లో ఉండి ఎక్కువ సంఖ్యలో శత్రువును నిర్మూలించడం ఈ ఆంబుష్ ప్రత్యేకత. బలమైన శత్రువు బలహీనతను పసిగట్టగలిగితే పెద్దమొత్తంలో వాడిని నిర్మూలించవచ్చని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

### దంతేవాడ హెలిపాడ్ భద్రతా సిబ్బందిపై పిఎల్‌జిఏ దాడి

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా రాజధానిలో మొట్టమొదటిసారిగా పిఎల్‌జిఏ చేసిన సంచలనాత్మక దాడి ఇది. హెలికాప్టర్‌లో వస్తున్న ఛత్తీస్‌గఢ్ గవర్నర్ లాండింగ్ కోసం దంతేవాడలో హెలిపాడ్‌ను ఏర్పర్చగా, హెలిపాడ్ భద్రత కోసం మోహరించిన సిఆర్‌పిఎఫ్ పోలీసులపై 2005 మార్చి 29న పిఎల్‌జిఏ దాడి చేసింది. ఆ రోజు ఆదివాసుల జాతర (మండాయి) కావడంతో జనసమ్మర్దం ఎక్కువగా ఉంది. ఈ జాతరకు వెళ్లిన కొంతమంది పిఎల్‌జిఏ

## సల్వాజుడుంకు వ్యతిరేకంగా భూంకాల్ అభియాన్‌ను ప్రారంభించిన కోత్రాపాల్ ప్రజా మిలీషియా

జన్‌జాగరణ అభియాన్ రూపంలో 2005 జూన్ 5న మొదలైన అత్యంత విప్లవ ప్రతీఘాతుక సల్వాజుడుంకు తొలిదశలోనే ప్రజా మిలీషియా 'కోత్రాపాల్' ప్రజా ప్రతిఘటన ద్వారా దిమ్మతిరిగే జవాబు ఇచ్చింది. జూన్ 18న మహేంద్ర కర్మ, స్థానిక సల్వాజుడుం నాయకులు కోర్సా సుక్లు, లేకాం జిల్లారాం తదితరుల నేతృత్వంలో మాట్వాడ గ్రామంలో సల్వాజుడుం మీటింగ్ అనంతరం వందలాది సల్వాజుడుం గూండాలు కోత్రాపాల్ గ్రామంపై మిడతల దండులా పడ్డారు. దొరికినవారిని దొరికినట్లే చిత్రహింసలు పెడుతూ, అత్యాచారాలు జరుపుతూ గ్రామాన్ని వల్లకాడు చేస్తున్నారు. దీన్ని గమనించిన ఆ గ్రామ సంఘ నాయకత్వం మిలీషియాను వెంటనే అలర్టు చేసింది. సాంప్రదాయక విల్లు బాణాలు ధరించిన ప్రజామిలీషియా మూడువేల మంది సల్వాజుడుం గూండాలను లోపలికి రానిచ్చి సర్‌ప్రైజుగా దాడి చేసింది. ప్రాణాలకు తెగించి హోరాహోరీగా కొట్లాడింది. ఈ దాడిలో ముగ్గురు సల్వాజుడుం గూండాలు మట్టిగరిచారు, ఆరుగురు గాయపడ్డారు. గూండాలను ప్రజా మిలీషియా నాలుగు కిలోమీటర్ల వరకూ తన్ని తరిమింది. 12 మంది గూండా నాయకులను అరెస్టు చేసి పార్టీకి అప్పగించింది. ఇందులో ఒకరిని ప్రజాతీర్పు మేరకు ఖతం చేశారు. ఇది నిజమైన ప్రజల తిరుగుబాటు, ప్రజాయుద్ధం. ప్రజా మిలీషియా పోరాట పటిమ ఏమిటో దోపిడీ భూస్వామ్య, దళారీ పాలకవర్గాలకు రుచి చూపారు. ఈ ఘటన సల్వాజుడుం అభియాన్‌కు చుక్కెదురైంది. సల్వాజుడుం నేత మహేంద్రకర్మ, బిజెపి ప్రభుత్వం కంగుతిన్నారు.

## మధుబన్ సర్‌ప్రైజ్ రెయిడ్ క్యాంపెయిన్ – 'ఆపరేషన్ ధమాకా'

ఉత్తర బీహార్‌లోని తూర్పు చంపారన్ జిల్లాలో బ్లాకు కేంద్రం మధుబన్‌లో 2005 జూన్ 23న పట్టపగలు 1:15 గంటలకు అనేక టార్గెట్లపై - పోలీస్‌స్టేషన్, బ్లాక్ కార్యాలయం, స్టేట్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు, విప్లవ వ్యతిరేకి, శివహర్ ఎంపి సీతారాం సింగ్ ఇల్లు - పిఎల్‌జిఏ కంపెనీ ఏకకాలంలో దాడి చేసింది. ఈ దాడిలో ఒక పోలీసు కానిస్టేబుల్, ఒక బ్యాంకు గార్డు చనిపోయారు. బ్లాక్ కార్యాలయం నుంచి నాలుగు రైఫిళ్లను, 120 తూటాలను గెరిల్లాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌ను దగ్ధం చేశారు. ఎంపి సీతారాం ఇంటిపై దాడి చేసి 40 వేల రూ.ల నగదు, కొంత బంగారం-వెండి స్వాధీనం చేసుకున్నారు. తర్వాత బాంబులు వేయడంతో అనేక గదులు ధ్వంసమయ్యాయి. ఈ చర్యకు 'ఆపరేషన్ ధమాకా' అని పేరు పెట్టారు. నిజానికి శత్రువుకు ఇది ఒక పెద్ద దెబ్బే. దీని ద్వారా బీహార్ పోలీసులలో ప్రకంపనలు పుట్టడమే కాక, దీని తీవ్రత కేంద్రంలో ఉన్న పాలకవర్గాల వరకూ అంటింది. అక్కడి అధికార గణమంతా హతాశులయ్యారు.

ఆ రోజు సంత కావడంతో రెయిడింగ్ పార్టీ అంతా సాధారణ ప్రజలకు మాదిరే సంతలో కలిసిపోయింది. అస్సాల్ట్ గ్రూపులు టార్గెట్ల ఫైనల్ రెక్కీ కూడా పూర్తి చేసుకున్నాయి. రహస్య పద్ధతి, కేమోఫ్లేజ్ ఎంత సరిగ్గా ఉన్నాయంటే మొత్తం 150 మంది పిఎల్‌జిఏ పోరాటయోధులు ఇంత పెద్ద చర్యను నిర్వహించేందుకు సంతలో తిరుగుతున్నప్పటికీ ఎవరికీ ఏమాత్రం అనుమానం రాలేదు. నిర్ధారిత సమయానికి కొంత ముందూ వెనకగా టార్గెట్లన్నింటిపైనా దాడి ప్రారంభమైంది. మొట్టమొదట బ్లాక్ కార్యాలయం, తర్వాత స్టేట్ బ్యాంకు, విప్లవ వ్యతిరేక సీతారం ఇల్లుపై దాడులు ప్రారంభం కాగా కొంచెం ఆలస్యంగా పోలీస్‌స్టేషన్‌పై దాడి ప్రారంభమైంది. పోలీస్‌స్టేషన్‌పై దాడిలో సెంట్రీని నిర్మూలించి మూడు ఎస్ఎల్ఆర్లు స్వాధీనం చేసుకోగా, మన కామ్రేడ్స్ ఇద్దరు గాయపడ్డారు. లాకర్ తాళాలు లేక స్టేట్ బ్యాంకు నుంచి నగదు స్వాధీనం కాకపోయినా గార్డు నుంచి డబల్ బ్యారల్ గన్ స్వాధీనమైంది. సెంట్రల్ బ్యాంకు నుంచి 8.5 లక్షల రూపాయలు స్వాధీనమయ్యాయి. సీతారం ఇంటిలో ఒక డబల్ బ్యారల్ గన్ స్వాధీనమైంది. ఈ విధంగా మెరుపు వేగంతో రెయిడ్ క్యాంపెయిన్ 8-10 నిమిషాలలోపే విజయవంతం చేసుకొని రెయిడింగ్ పార్టీ రిట్రీట్ అయ్యింది.

పగలు కావడంతో రిట్రీట్ దిశ శత్రువుకు అర్థమయ్యింది. రిట్రీట్ దిశలో ఒక గంట దూరంలో పోలీస్‌స్టేషన్ ఉన్న ఫెనరా గ్రామం వద్ద 200–250 మంది సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ బలగాలు మన రెయిడింగ్ పార్టీని చుట్టుముట్టాయి. మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకూ పెద్దయెత్తున ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సర్‌ప్రైజ్ రెయిడ్‌లో చిన్న ఆయుధాలు మాత్రమే ఉపయోగించడం వల్ల కేవలం అదనపు బలగాలను నిరోధించడం కోసం స్టాప్ గ్రూపు వద్ద మాత్రమే పెద్ద ఆయుధాలు ఉన్నాయి. చిన్నవి, పెద్దవి మొత్తం కలిపి కేవలం 16 ఆయుధాలు మాత్రమే ఉన్నప్పటికీ మన ఎర్రపోరాటయోధులు శత్రువును వీరోచితంగా ఎదిరిస్తూ, ఒక సిఆర్‌పిఎఫ్ జవానును, ఒక బిఎస్ఎఫ్ జవానును కాల్చిచంపి, శత్రువు చుట్టివేతను బద్దలుకొట్టారు. ఈ పోరాటంలో నిరాయుధ పిఎల్‌జిఏ పోరాటయోధులను సురక్షితంగా రిట్రీట్ చేయడం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడుతూ ప్లాటూన్ కమాండర్ రాజేందర్‌తో సహా ముగ్గురు కామ్రేడ్స్ అమరులయ్యారు. వీరు కావాలనుకుంటే సురక్షితంగా వెళ్లిపోగలిగేవారే. వీరితో పాటు మరో ఇద్దరు కామ్రేడ్స్ కూడా అమరులు కావడంతో మొత్తం అమరులైనవారి సంఖ్య ఐదుకు చేరింది. పోలీస్‌స్టేషన్‌పై చేసిన దాడి సందర్భంగా గాయపడిన మరో కామ్రేడ్ కూడా అమరుడయ్యాడు. ఈ మొత్తం దాడిలో కామ్రేడ్స్ రాజేందర్ (23) (ప్లాటూన్ కమాండర్), గౌరవ్ (31), సౌరవ్ (26), మహమద్ సబ్బీర్ (23), వైజ్ఞ (22), జితేంద్ర (22)లు అమరులయ్యారు.

అక్కడ నుండి రిట్రీట్ అయిన తర్వాత మూడవ రోజు శివహర్ జిల్లా పిప్‌రాహీ గ్రామానికి మన రెయిడింగ్ పార్టీ చేరుకోగా, సుమారు 500 మంది సిఆర్‌పిఎఫ్, బిఎంపి జవాన్లు వెంటాడుతూ గ్రామాన్ని చుట్టుముట్టి దాడి చేశారు. పిఎల్‌జిఏ పోరాటయోధులు ఏమాత్రం భయపడకుండా వారితో తలపడ్డారు. అత్యంత సాహసోపేతంగా గెరిల్లా ఎత్తుగడలను అన్వయిస్తూ ఒక శత్రు విభాగాన్ని చుట్టుముట్టి ఒక హవల్దార్‌ను, ఒక జవాన్‌ను కాల్చిచంపారు. వారి వద్ద నుండి ఒక కార్బైన్‌ను, ఒక త్రీనాట్‌త్రీ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీంతో వెంటాడుతూ వచ్చిన పోలీసులు పిరికితనంతో ప్రాణాలు అరచేత బట్టుకొని పారిపోయారు. వారిని పిఎల్‌జిఏ పోరాటయోధులు ఒక కి.మీ. దూరం వరకూ తరిమారు.

కామ్రేడ్స్ ఇక్కడ పరిస్థితిని గమనించి, శత్రు బలహీనతను అర్థం చేసుకున్నారు. అతిసమీపం వరకూ వెళ్లి కత్తులతో హఠాత్తుగా కాపలా పోలీసులిద్దరినీ కత్తులతో పొడిచి వారి వద్ద ఉన్న రెండు ఎస్ఎల్ఆర్లను గుంజుకుని శత్రువు ఊహించని మార్గంలో సురక్షితంగా రిట్రీట్ అయ్యారు. అయితే వారిలో ఒక పోలీసు గాయాలతో బతికినా ఈ ఘటన శత్రువును ఎంతగా ఆందోళనపర్చిందో అంతగా ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించింది.

### బట్‌గావ్ రెయిడ్

ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని సర్గుజా జిల్లా కేంద్రానికి 40 కి.మీ. దూరంలో ఉన్న బట్‌గావ్ పోలీస్ ఔట్‌పోస్టుపై పిఎల్‌జిఏ గెరిల్లాలు 2005 ఏప్రిల్ 27న సాయంత్రం 7 గంటలకు సర్‌ప్రైజుగా దాడి చేశారు. రెండు వాహనాల్లో వచ్చిన గెరిల్లాలు వాహనాల నుండి దూకి ఔట్‌పోస్టుని నాలుగు వైపుల నుండి చుట్టుముట్టి రాపిడ్‌గా కాల్పులు జరుపుతూ అడ్వాన్స్ అయ్యారు. గెరిల్లాలు నేరుగా ఆయుధాగారం పైకి దూసుకుపోయి తాళాలు పగులగొట్టి అక్కడ ఉన్న ఆయుధాలు,

## గిరిడి హోంగార్డు ఆయుధాగారం మీద సర్‌ప్రైజ్ రెయిడ్

ఝార్ఖండ్‌లో ఇలాంటి దాడి ఎన్నడూ జరగలేదు. 2005 నవంబర్ 11న సాయంత్రం 5 గంటలకు జరిగిన ఈ దాడి కేవలం 14 నిమిషాలలో విజయవంతమైంది. బెటాలియన్ స్థాయిలో జరిగిన ఈ దాడి పిఎల్‌జిఏ శక్తిలో గుణాత్మక మార్పును సూచిస్తుంది. ఇది పోలీసు యంత్రాంగాన్ని గట్టి దెబ్బతీసింది. ఇది భారతదేశంలో నిజమైన కమ్యూనిస్టు పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఏర్పడడం వల్లనూ, దాని నాయకత్వంలో ఐక్య పిఎల్‌జిఏ ఏర్పడడం వల్లనూ సాధ్యమైంది.

భారత ప్రభుత్వం జాయింట్ ఆపరేషనల్ కమాండ్ (జెఓసి) నేతృత్వంలో ఝార్ఖండ్‌లో ఎల్ఆర్‌పి, షికార్, ఈగల్, అమన్, హిల్‌టాప్, సిద్ధార్థ్, ట్రాంగో వంటి ఆపరేషన్లలో సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, ఎస్ఎస్‌బి, ఎస్‌టిఎఫ్ వంటి పారా మిలటరీ, స్పెషల్ కమాండో బలగాలను సమన్వయిస్తూ బూటకపు ఎదురుకాల్పులు, అరెస్టులు, మహిళలపై అత్యాచారాలు వంటి అత్యాచారాలు నిరాటకంగా కొనసాగిస్తున్నాయి. ఇన్‌ఫార్మర్లను పంపడం, డబ్బు ఆశ చూపి ప్రజల మధ్య చీలికలు సృష్టించడం, విప్లవకారులను లొంగదీసుకోవడం, వారి కుటుంబాలను బెదిరించడం, కరపత్రాలు, పోస్టర్లు, పుస్తకాల ద్వారా విషపూరిత ప్రచారం-మానసిక యుద్ధం తీవ్రతరం చేస్తున్నాయి. దీనికి ఎదురుదాడిగానే గిరిడి దాడి పథకం రూపొందింది.

ఆ రోజు అక్కడ జరిగే వారాంతపు సంతను కేమోఫ్లేజ్‌గా పిఎల్‌జిఏ ఉపయోగించుకుంది. పథకం ప్రకారం యావత్తు పోలీసుల మీద మెరుపు వేగంతో పిఎల్‌జిఏ దాడి ప్రారంభమైంది. సెంట్రీని, పోలీసులను అదుపులోకి తీసుకున్నారు. వారి ఆయుధాలు గుంజుకున్నారు. కొన్ని నిమిషాలలోనే ఆయుధాగారం నుంచి ఆయుధాలను ఎర్రపోరాటయోధులు తమ వాహనాల్లోకి తరలించారు. అనుకున్న సమయం కంటే ముందే లక్ష్యాన్ని పూర్తి చేసుకొని రెయిడింగ్ పార్టీ రిట్రీట్ అయ్యింది. దాడి జరిగేటప్పుడు, రిట్రీట్ సమయంలో రెయిడింగ్ పార్టీకి రక్షణ కల్పించడం కోసం - జిల్లా హెడ్‌క్వార్టర్స్, జమువా పోలీస్‌స్టేషన్, ముఫిసిల్ పోలీస్‌స్టేషన్, పీర్‌తాండ్, నిమియాఘాట్ పోలీస్‌స్టేషన్లు, సిఆర్‌పిఎఫ్ క్యాంపులు, డుమ్రీ, బగోదరల్, నవాడ పోలీస్‌స్టేషన్లు, ధన్‌బాద్, బొకారో, హజారీబాగ్‌ల నుంచి అదనపు పోలీసు బలగాలు రాకుండా అడ్డుకోవడం కోసం ఏడు స్టాప్‌పార్టీలను ముందుగానే పథకం ప్రకారం మోహరించారు. పిఎల్‌జిఏ రిట్రీట్ మార్గాలను ధ్వంసం చేసి ఆంబుష్‌లు ఏర్పాటు చేశారు. రైల్వే లెవల్ క్రాసింగ్‌ను మూసివేశారు. దీంతో రెయిడింగ్ పార్టీ సురక్షితం రిట్రీట్ అయ్యింది. ఈ దాడిలో మొత్తం ఆరుగురు పోలీసులు చావగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. 8 మందకి స్వల్ప గాయాలయ్యాయి. ఒక విప్లవ ప్రతీఘాతకుడు కూడా పిఎల్‌జిఏ దాడిలో మరణించాడు. మొత్తం 0.303 రైఫిళ్లు-180, 0.22 రైఫిళ్లు-12, రివాల్వర్లు-2, వివిధ రకాల తూటాలు-2639, ఇతర సామాగ్రి, కొంత నగదు స్వాధీనమయ్యాయి.

అమ్యునిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాహనాల్లోనే రిట్రీట్ అయ్యారు. ఈ రెయిడ్‌లో ఇద్దరు పోలీసులు చావగా, ఎస్ఎల్ఆర్-3, 0.303-4, ఇతర ఆయుధాలు-13, 350 తూటాలు, కొంత నగదు పిఎల్‌జిఏ గెరిల్లాల హస్తగతమయ్యాయి. ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లో విజయవంతంగా జరిగిన మొట్టమొదటి రెయిడ్ ఇది.

### కర్రెమరక ఆంబుష్

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా భైరంగఢ్ ఏరియాలో జగ్దల్‌పూర్-నిజామాబాద్ జాతీయ రహదారి-16పై 2005 మే 23న పిఎల్‌జిఏ ఆంబుష్‌లో ఐదుగురు పోలీసులు చచ్చారు. మరో ఎనిమిది మంది జవాన్లు గాయపడ్డారు. నక్సలైట్లపై సీక్రెట్ ఆపరేషన్‌లో భాగంగా రెండు వాహనాల్లో బీజాపూర్ నుండి భైరంగఢ్ వెళుతుండగా సిఆర్‌పిఎఫ్ బలగాలపై ఈ దాడి జరిగింది.

### వింజరం ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా కుంట ఏరియాలో జగ్దల్‌పూర్-భద్రాచలం జాతీయ రహదారిపై 2005 జూన్ 1న వింజరం, పద్దిగూడా గ్రామాల మధ్య జరిగిన మందుపాతర పేలుడులో

## పదేడ డెలిబరేట్ ఆంబుష్

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా కేంద్రం నుండి గంగులూరు రోడ్డుపై మొట్టమొదటిసారిగా సిఆర్‌పిఎఫ్ బలగాలు ప్రయాణించిన మైన్‌ప్రూఫ్ వాహనం (ఎంపివి)పై పిఎల్‌జిఏ తిరుగులేని విధంగా దాడి చేసింది. 2005 సెప్టెంబర్ 3న జరిగిన ఈ దాడికి ఒక మహిళా కమాండర్ నాయకత్వం వహించడం విశేషం. అప్పటికి విప్లవ ప్రతీఘాతుక సల్వాజుడుం అభియాన్ ప్రారంభమై 3 నెలలు కావస్తోంది. ఊళ్లు వల్లకాళ్లుగా మారిపోతున్నాయి. ప్రజలను కనపడ్డవారిని నరికి చంపుతున్నారు. నాగరిక సమాజం కనీవినీ ఎరుగని రీతిలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయి. ఆస్తుల విధ్వంసం లెక్కలకు అందడం లేదు. వేలాది ప్రజలు గ్రామాల నుండి బలవంతంగా నిర్వాశితులవుతున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు చేపట్టిన ఎత్తుగడల ఎదురుదాడి చర్యే ఈ పదేడ ఘటన. పథకం ప్రకారమే శత్రు మైన్‌ప్రూఫ్ వాహనాన్ని పేల్చడం కోసం పెద్దమొత్తంలో పేలుడు పదార్థంతో రెండు మైన్లను అమర్చారు. ఈ మైన్ల పేలుడుతో శత్రువు 'మైన్‌ప్రూఫ్‌గా' పెద్దయెత్తున ప్రచారం చేసుకున్న వాహనం రెండు ముక్కలయ్యి దూరంగా ఎగిరి పడింది. ఇందులో 24 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు కుక్కచావు చావగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా ఎంతో అనుకూలమైన ప్రభావాన్ని వేసింది. ప్రజల మనోస్థైర్యం నిలబెట్టడానికి తోడ్పడింది.

## జహానాబాద్ ఆపరేషన్ 'జైల్‌బ్రేక్'

బీహార్‌లోని జహానాబాద్ జిల్లా జైలుపై 2005 నవంబర్ 13న రెండు కంపెనీల సంఖ్యలో పిఎల్‌జిఏ బలగాలు ఆపరేషన్ 'జైల్‌బ్రేక్' నిర్వహించాయి. ఈ దాడిలో జిల్లా హెడ్‌క్వార్టర్స్‌ను రెండు గంటల పాటు అదుపులోకి తీసుకోవడంతో ప్రభుత్వ, పోలీసు యంత్రాంగానికి మతిపోయింది. పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో (కాలేజి, పట్టణ పోలీస్‌స్టేషన్, ఎస్‌పి, డిఎం భవనాలు, సర్క్యూట్ హౌస్, డిఎస్‌పి, బిడిఓ భవనాలు, ఎస్‌డిఓ భవనం, జిల్లా జడ్జి భవనం, జిల్లా జైలు, పోలీసు క్లబ్బు, ఔట్‌పోస్టు, ఎస్‌పి, డిఎం కార్యాలయాలు, మార్కెట్ కమిటీ భవనం, జిఆర్‌పి రైల్వే పోలీసు ఔట్‌పోస్టు) సుమారు రెండు కంపెనీల సిఆర్‌పిఎఫ్, బిఎంపి, జిల్లా పోలీసు, జిఆర్‌పి బలగాలు ఉన్నప్పటికీ పిఎల్‌జిఏ బలగాలు అత్యంత సాహసోపేతంగా పోరాడుతూ పట్టణాన్ని అక్షరాలా దిగ్బంధించాయి. ఈ దాడి అనుకున్న సమయానికి ప్రారంభం కాకపోవడం, సాంకేతిక కారణం వల్ల పోలీసు క్వార్టర్ల (లైన్లు) వద్ద అనుకోకుండా పేలుడు జరగడంతో పోలీసులే ముందుగా అలర్టు అయ్యి అక్కడి మన టీంపై కాల్పులు ప్రారంభించారు. అప్పటికి మన టీం ఏదీ పట్టణంలోకి ప్రవేశించలేదు. పట్టణం మొత్తం పోలీసులు క్రమంగా అలర్టు అవుతున్నారు. అయినప్పటికీ టార్గెట్లపైకి దూకుపోవాల్సిందిగా కమాండర్ ఇచ్చిన ఆదేశాలతో మన పిఎల్‌జిఏ టీములు ధైర్యంగా, సమయం వృధా చేయకుండా, శత్రువు నుంచి చొరవను తమ చేతుల్లోకి తీసుకోవడానికి తమ టార్గెట్లపైకి వేగంగా కదిలారు. 15 నిమిషాల్లో అందరూ తమ పొజిషన్లకు చేరుకొని అన్ని చోట్లా తమ అదుపు సంపాదించారు. జిల్లా జడ్జి భవనం వద్ద, పట్టణ పోలీస్‌స్టేషన్ల వద్దా రణవీర్ సేన గూండాలు కాల్పులు సాగించినా మన టీముల ఎదురుకాల్పులతో వాళ్లు ఇళ్లల్లోకి పారిపోయి దాక్కున్నారు. ఈలోపు జిల్లా జైలుపై మన దాడి ప్రారంభమైంది. ఇరుపక్షాల మధ్య కాల్పులు జరిగాయి. ఇందులో ఇద్దరు పోలీసులు మట్టిగరవగా, మరో ఇద్దరు గాయపడ్డారు. మరొక చోట ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడ్డాడు. కొంతసేపటికి యావత్తు జైలు అదుపులోకి వచ్చింది. 8 ఆయుధాలు, 265 తూటాలు స్వాధీనమయ్యాయి. రణవీర్ సేన ముఖ్యులలో ఒకరిని జైలులోనే గెరిల్లాలు ఖతం చేశారు. పారిపోవడానికి ప్రయత్నించగా మరొకరిని చంపారు. జైలు నుంచీ 388 మంది ఖైదీలను విడుదల చేశారు. ఈలోపు పోలీసు క్వార్టర్ల వద్ద జరిగిన కాల్పుల్లో కామ్రేడ్ అశోక్ (పిఎం) అమరుడయ్యాడు. మరో కామ్రేడ్ ఇందల్ (సబ్‌జోన్ సభ్యుడు) తీవ్రంగా గాయపడి తర్వాత అమరుడయ్యాడు.




**జహానాబాద్ జైలు - ఇన్‌సెట్‌లో పిఎల్‌జిఏ రెయిడింగ్ పార్టీ బలగాలు**

## బనియాడీహ్ బూబీట్రాప్ పేలుడు

ఝార్ఖండ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నాయకత్వంలో ఏర్పడిన ఎన్‌డిఏ ప్రభుత్వం లాంగ్‌రేంజ్ పెట్రోలింగ్ తీవ్రతరం చేయడమే కాక, విప్లవ ప్రతిఘాతుక భరత్ ముఠాను ఉపయోగించుకొని మన డంపులను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించింది. శత్రువుకు తగిన జవాబు చెప్పడం కోసం 'ముల్లును ముల్లుతోనే తీయాలి' అనే ఎత్తుగడపై ఆధారపడి బీహార్ రీజినల్ మిలిటరీ కమీషన్ పర్యవేక్షణలో ఝార్ఖండ్‌లోని ఛతరా జిల్లా పరిధిలో (దక్షిణ జోన్) బనియాడీహ్ గ్రామంలో పార్టీ నిధులు ఉన్నాయనే తప్పుడు సమాచారాన్ని శత్రువుకు అందేలా చేయడంతో ఈ ఉచ్చులో చిక్కుకొని శత్రువు భారీగా నష్టపోయాడు. శత్రువు పార్టీ నిధులు ఉన్నాయని భావించిన ఇంటి తాళం బద్దలు కొట్టగా అందులో నిధుల వివరాలు రాసి ఉన్న ఒక డబ్బాను బయటకు తీసుకువచ్చి దాని మూత తీయగానే శక్తివంతమైన పేలుడు సంభవించింది. దీని ప్రభావంతో 12 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు అక్కడే కుప్పకూలారు. ఎస్‌డిఓపి విజయభారతి తీవ్రంగా గాయపడి కొద్దిసేపటికి అక్కడే ప్రాణాలు విడిచాడు. మరో ఆరుగురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన పోలీసులు విచ్చలవిడిగా కాల్పులు సాగిస్తూ చెల్లాచెదురుగా పారిపోయారు. ఈ ఘటనతో శత్రు నిర్బంధ క్యాంపెయిన్‌కు అడ్డుకట్ట పడింది. పిఎల్‌జిఏలోనూ, విప్లవ ప్రజానీకంలోనూ గొప్ప ఉత్సాహాన్ని నింపింది.

సిఆర్‌పిఎఫ్‌కి చెందిన ఒక అసిస్టెంట్ కమాండెంట్‌తో సహ ఆరుగురు జవాన్లు మట్టిగరిచారు. 14 మంది జవాన్లు గాయపడ్డారు. పోలీసులు ఎర్రబోరు పోలీసు క్యాంపు నుండి కాలినడకన పెట్రోలింగ్ చేస్తూ, 18 కి.మీ. నడిచి జాతీయ రహదారికి చేరుకున్నారు. బాగా అలసిపోవడంతో అక్కడ ఒక జీపు, ఒక ట్రక్కు ఎక్కి కుంట వైపుగా ప్రయాణమయ్యారు. ఇదే ఆంబుష్ విజయానికి తోడ్పడింది. ముందు ప్రయాణిస్తున్న ట్రక్కు మందుపాతర పేలుళ్లలో ధ్వంసం కాగా, వెనకజీపులో వస్తున్న పోలీసులు వెంటనే పొజిషన్లు తీసుకొని ఫైరింగ్ ప్రారంభించారు. గెరిల్లాలు కూడా వారికి ధీటుగా ఫైరింగ్ చేయగా, ఇందులో సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చావడంతో పోలీసుల దూకుడుతనానికి కళ్లెం పడింది.

### గంపకొండ ఆంబుష్

ఏఓబిలోని మల్కాన్‌గిరి జిల్లా కలిమెల ప్రాంతంలో గంపకొండ గ్రామం వద్ద 2005 జూన్ 25న పిఎల్‌జిఏ బలగాలు నిర్వహించిన ఒక మందుపాతర పేలుడులో వాహనంలో ప్రయాణిస్తున్న 10 మంది సిఆర్‌పిఎఫ్, ఓఎస్‌ఏపికి చెందిన జవాన్లు మట్టిగరిచారు. శత్రు నిర్బంధం తీవ్రంగా సాగుతున్న కాలంలో నిర్వహించిన డిమాలిషన్ ఆంబుష్ విప్లవ ప్రజానీకాన్ని ఎంతగానో ఉత్సాహపరిచింది.

### ఎస్‌పి మహేష్ లడ్హాపై దాడి

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు పట్టణంలో జిల్లా ఎస్‌పి మహేష్ లడ్హాపై కలకత్తా-చెన్నై జాతీయ రహదారిపై పూర్తిగా మైదాన ప్రాంతంలో పిఎల్‌జిఏ సాట్ మైన్ పేల్చింది. వాడు ప్రయాణించే వాహనం వెళ్లిన కొద్దిసేపటికి మైన్ పేలడం వల్ల ఈ దాడిలో ఎస్‌పి త్రుటిలో తప్పించుకున్నాడు. ఇక్కడి నుండి ఉద్యమ ప్రాంతం సుమారు 200 కి.మీ.ల పైనే ఉంటుంది. అయినా, గెరిల్లాలు సురక్షితంగా రిట్రీట్ అయ్యారు.

### 'సేంద్ర' గూండాల ఖతం

ఝార్ఖండ్‌లోని గిరిడి జిల్లా బేల్వాఘాటీ గ్రామంలో 2005 సెప్టెంబర్ 11న విప్లవకారులకు వ్యతిరేకంగా సామూహిక వేట సాగిస్తున్న 15 మంది 'సేంద్ర' గూండాలను పిఎల్‌జిఏ కాల్చిచంపింది.

### కూనేరు-2 దాడి

ఏఓబిలో ఒడిషా సరిహద్దుకు 1 కి.మీ. దూరంలో విజయనగరం జిల్లా కొమరాడ మండలం కూనేరు రైల్వేస్టేషన్ వద్ద 2005 డిసెంబర్ 25న పిఎల్‌జిఏ బలగాలు రైల్వే పోలీసులపై మరోసారి దాడి చేశాయి. ఇందులో 7.5 లక్షల రూపాయల నగదు, 0.303 రైఫిళ్లు-7, రివాల్వర్-1, తూటాలు-200 స్వాధీనమయ్యాయి. విజయవాడ నుండి రాయగఢ వెళుతున్న పాసింజర్ రైలులో ఆర్‌పిఎఫ్ పోలీసులు జీతాల డబ్బులు తీసుకెళుతుండగా ఈ దాడి జరిగింది. ఎదురుదాడికి దిగి కాల్పులు జరిపిన ఏఎస్ఐ పాణిగ్రాహిని, మరో ముగ్గురు పోలీసులను గెరిల్లాలు కాల్చిచంపారు. మరో ముగ్గురు లొంగిపోయి ఆయుధాలు అప్పగించగా వారిని వదిలిపెట్టారు.

## 2006

## సల్వాజుడుం శిబిరాలపై దాడులు

### గంగలూరు సల్వాజుడుం నాయకుల విలాస కేంద్రంపై పిఎల్‌జిఏ దాడి

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియాలో 300 మందికి పైగా ప్రజా మిలీషియా, సెకండరీ, ప్రధాన బలగాలు కలిసి గంగలూరు సల్వాజుడుం గూండాల అడ్డాపై 2006 జనవరి 29న దాడి చేశాయి. పక్కనే ఉన్న గంగలూరు పోలీస్‌స్టేషన్ బలగాలను బయటకు రానీయకుండా దిగ్బంధించాయి. ఈ దాడిలో 4 గురు ఎస్‌పిఓలు, 5 గురు సల్వాజుడుం నాయకులు ఖతమయ్యారు. మరో 5 గురు జుడుం గూండాలు, నలుగురు ఎస్‌పిఓలు గాయపడ్డారు.

### దర్భగూడెం వద్ద సల్వాజుడుం మూకలపై భారీ ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా దోర్నపాల్ పట్టణంలో సల్వాజుడుం నేత మహేంద్రకర్మ నేతృత్వంలో 2006 ఫిబ్రవరి 28న సభ జరిగింది. సభ ముగించుకొని కుంట పట్టణానికి వాపస్ వెళుతున్న సల్వాజుడుం గూండా మూకలపై పిఎల్‌జిఏ బలగాలు ఎర్రబోరు, దర్భగూడెం గ్రామాల మధ్య ఆంబుష్ నిర్వహించాయి. వీరు ప్రయాణిస్తున్న ఐదు టిప్పర్లలో ఒక టిప్పర్ పిఎల్‌జిఏ, ప్రజా

## ఎన్ఎండిసి పేలుడు పదార్థాల గోడౌన్‌పై రెయిడ్ – 'ఆపరేషన్ ఆకాశ్'

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లాలో కైలాస్ నగర్ ప్రాంతంలో ఈర్రాలు గ్రామ సమీపాన నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి)కు చెందిన పేలుడు పదార్థాల గోడౌన్ ఉంది. దీనిపై దాడి చేయడం ద్వారా - ఆరు నెలలుగా శత్రువు మన ఉద్యమంపై సల్వాజుడుం పేరుతో కొనసాగిస్తున్న ఫాసిస్టు అణచివేతను బలహీనపరచడం, మన గెరిల్లా యుద్ధంలో పేలుడు పదార్థాల కొరతను కొంత వరకు పరిష్కరించుకోవడం, గోడౌన్‌కు రక్షణగా ఉన్న సిఐఎస్ఎఫ్ జవాన్లపై దాడి జరిపి ఆయుధాలు స్వాధీనం చేసుకునే లక్ష్యంతో 'ఆపరేషన్ ఆకాశ్'ను 2006 ఫిబ్రవరి 9న పిఎల్‌జిఏ నిర్వహించింది. అత్యంత సాహసోపేతంగా, అత్యంత రహస్యంగా వందలాది ప్రజా మిలీషియా బలగాల మద్దతుతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో 8 మంది సిఐఎస్ఎఫ్ పోలీసులు మట్టిగరవగా, మరో 8 మంది గాయపడ్డారు. టవర్లపై ఉన్న టాప్ సెంట్రీలను నిర్మూలించడంలో ఈ ఆపరేషన్ మంచి అనుభవాన్ని అందించింది. 19 టన్నుల పేలుడు పదార్థం, ఎస్ఎల్ఆర్-14, 9 ఎంఎం పిస్టల్-1, తూటాలు-2430 తదితరములు స్వాధీనమయ్యాయి. ఈ విధంగా ఆధునిక ఆయుధాలతో పాటు టన్నుల కొలదీ పేలుడు పదార్థాన్ని సీజ్ చేసుకోవడం పిఎల్‌జిఏ చరిత్రలోనే ప్రథమం. పెద్దయెత్తున పేలుడు పదార్థం పిఎల్‌జిఏ చేతికి రావడంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడంలో ఎంతో తోడ్పడింది. ఇదే సమయంలో 'భూంకాల్ మిలీషియా' ఆవిర్భవించడంతో వేలాది ప్రజా మిలీషియా బలగాల చేతిలో అది తిరుగులేని ఆయుధమైంది. అలాగే వైర్, ఫ్లాష్ లేకుండా కేవలం రెండు బ్యాటరీలతోనే మందుపాతర్లను పేల్చే నూతన పద్ధతిని పిఎల్‌జిఏ ఆచరణలోకి తీసుకొని రావడంతో మైన్ యుద్ధం నిజమైన అర్థంలో ప్రజాయుద్ధంగా మారింది. సల్వాజుడుంపై దృఢంగా పోరాడేందుకు తగినంత మనోనిబ్బరాన్ని కల్పించడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. సల్వాజుడుంకు అడ్డుకట్ట వేసేందుకు తోడ్పడింది. ఈ దాడి తర్వాత ఎక్కడ ఏ మందుపాతర పేలుతుందో అని శత్రువు హడలెత్తిపోయాడు. ముఖ్యంగా బూబీట్రాప్‌లు, ప్రెజర్ మైన్లు, తారురోడ్ల కింద సొరంగాలు తవ్వి అమర్చిన మందుపాతర పేలుళ్లు వాడిని వణికించాయి. నక్సలైట్లు ఎలుకల్లాగా కలుగులు తవ్వి ఎవ్వరికి అనుమానం రాని రీతిలో మందుపాతర్లు అమర్చడం తీవ్ర సమస్యగా పరిణమించిందని మీడియా ముందు పోలీసు అధికార్లు వాపోయారు.

మిలీషియా లక్ష్యంగా మారింది. మందుపాతర్ల పేలుడుతో ఆ టిప్పర్ పూర్తిగా ధ్వంసమైంది. ఇందులో 28 ఎస్‌పిఓలు, సల్వాజుడుం గూండా మూకలు మట్టిగరిచారు. 41 మంది గాయపడ్డారు. మరో 60 మందిని పిఎల్‌జిఏ అరెస్ట్ చేసి తర్వాత విడిచిపెట్టింది.

### బాసగూడెం శిబిరంలో సల్వాజుడుం గూండాలను ఖతం చేసిన విప్లవ ప్రజానీకం

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లాలో 2006 మార్చి 4న సుమారు 400 మంది విప్లవ ప్రజలు పిఎల్‌జిఏ నాయకత్వంలో సాయంత్రం సమయంలో బాసగూడెం శిబిరంపై దాడి చేశారు. 'సల్వాజుడుం జిందాబాద్' అంటూ నినాదాలు చేస్తూ సల్వాజుడుం కార్యకర్తల ఊరేగింపులాగా శత్రువును మోసగించి శిబిరంలోకి చొరబడ్డారు. వెంటనే కొంతమంది గెరిల్లాలు పొజిషన్లు తీసుకొని పోలీస్‌స్టేషన్‌పై కాల్పులు ప్రారంభించారు. మిగిలినవాళ్లంతా రాహత్ శిబిరంలో ముఖ్యమైన ఎస్‌పిఓలను 5 గురిని ఎంచుకొని నిర్మూలించారు. ఎస్‌పిఓలపై ప్రజలు తమ కసిని తీర్చుకున్నారు. ఈ దాడికి బాసగూడెం గ్రామ ప్రజలు కూడా సహకరించారు. ఈ దాడి ఏరియాలో ప్రజలకు ఎంతో ఉత్తేజాన్ని, సంతోషాన్ని కలిగించగా, సల్వాజుడుం గూండాలకు వెన్నులో చలి పుట్టించింది.

### మణికుంట రెయిడ్

దండకారణ్యంలోని మణికుంట సల్వాజుడుం శిబిరంపై 2006 ఏప్రిల్ 28న పిఎల్‌జిఏ, భూంకాల్ మిలీషియా సంయుక్తంగా దాడి చేశారు. ఇందులో 10 మంది ఎస్‌పిఓలు, 5 గురు సల్వాజుడుం గూండాలు మట్టిగరిచారు.

### వింజరం సల్వాజుడుం శిబిరంపై దాడి

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లాలో 2006 మే 13న కుంట పట్టణానికి 6 కి.మీ. దూరంలో ఉన్న వింజరం గ్రామంలో సల్వాజుడుం శిబిరంపై పిఎల్‌జిఏ దాడి చేసింది. 200 మంది 'భూంకాల్ మిలీషియా' తెల్లవారు జామున వింజరం బేస్‌క్యాంపును చుట్టుముట్టింది. పక్కనే ఉన్న నాగా పోలీసుల క్యాంపుపై మరో బ్యాచ్ కాల్పులు జరుపుతుండగా

## ఎర్రబోరు సల్వాజుడుం శిబిరంపై, పారా మిలటరీ క్యాంపుపై దాడి

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లాలో 2006 జూలై 16న ఎర్రబోరు సల్వాజుడుం శిబిరంపై, పోలీసు క్యాంపుపై 1000 మంది ప్రజా మిలీషియా, పిఎల్‌జిఏ బలగాలు భారీ దాడి నిర్వహించాయి. నిజానికి ఇది శత్రువు ఊహించని దాడి. పిఎల్‌జిఏలోని ఒక విభాగం పోలీసు క్యాంపుపై రాపిడ్ ఫైరింగ్ సాగిస్తూ నాగా, సిఆర్‌పిఎఫ్, స్థానిక పోలీసు బలగాలను క్యాంపులోనే దిగ్బంధించింది. మరో పిఎల్‌జిఏ విభాగం, ప్రజా మిలీషియా సంయుక్తంగా సల్వాజుడుం శిబిరంపై దాడి చేసింది. ఇందులో కొంతమంది ఎస్‌పిఓలను ఎంపిక చేసి నిర్మూలించగా, మరికొంత మందిని అరెస్టు చేసి తమ వెంట తీసుకెళ్లారు. వీరిని ప్రజాకోర్టులో విచారించి దోషులకు మరణశిక్ష విధించగా, అప్రధానమైనవారిని, నిర్దోషులను వదిలివేశారు. ఈ మొత్తం దాడిలో 31 మంది ఎస్‌పిఓలు, సల్వాజుడుం గూండాలు మట్టిగరిచారు. మరో 20 మంది గాయపడ్డారు.

## ఉదయగిరి మల్టిపుల్ రెయిడ్

ఒడిషాలోని గజపతి జిల్లా రామగిరి ఉదయగిరి తహశీల్ కేంద్రంలో బాసధార డివిజన్ ఉద్యమ అణచివేతకై ఏర్పాటైన ఒక ప్లాటూన్ సంఖ్యలో ఉన్న ఓఎస్ఏపి క్యాంపును, ట్రెజరీ-పోలీస్‌స్టేషన్, సబ్‌జైలు, కమ్యూనికేషన్ టవర్‌లను లక్ష్యంగా చేసుకొని 2006 మార్చి 24న తెల్లతెలవారుతుండగా 5:40 గంటలకు పిఎల్‌జిఏకి చెందిన మూడు బలగాలు ఈ మల్టిపుల్ రెయిడ్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహించాయి. అన్ని టార్గెట్లపై ఏకకాలంలో దాడి చేసిన గెరిల్లాలు అత్యంత సాహసోపేతంగా పోరాడుతూ ఆపరేషన్‌ను విజయవంతం చేశారు. తగినంత ఫోర్టిఫికేషన్లు, టాప్ సెంట్రీ బంకర్ ఉన్న క్యాంపుపై దాడి చేసి విజయవంతం చేయడంలో ఇది ఒక మెరుగైన అనుభవాన్ని అందించింది. ఈ దాడిలో ముగ్గురు పోలీసులు చావగా, ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. ఏకె-47-1, ఎల్ఎంజి-1, ఎస్ఎల్ఆర్-24, స్టెన్ కార్బైన్-2, 9 ఎంఎం పిస్టల్-1, 0.38 రివాల్వర్-1, సిగ్నల్ గన్-1, గ్రెనేడ్ లాంచర్-1, బర్మార్లు-2 కలిపి మొత్తం 34 ఆధునిక ఆయుధాలు, 4,000 వరకూ తూటాలు, గ్రెనేడ్లు-10, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు-3, ట్రెజరీ నుండి కొంత నగదు, బంగారం తదితరములు స్వాధీనమయ్యాయి. 17 మంది రైతాంగ కార్యకర్తలను, ప్రజా మిలీషియా సభ్యులను జైలు నుండి విడిపించారు.

1998లో బాసధార ప్రాంతంలోని విప్లవ ప్రజానీకం తిరగబడి పోలీస్‌స్టేషన్ పైనా, జైలు పైనా దాడులు చేశారు. విపరీతమైన పోలీసుల అవినీతిపై ఆగ్రహం చెంది పోలీసులను చితకబాది ఆయుధాలు గుంజుకున్నారు. జైలులో ఉన్న ప్రజా కంతకుడైన ఒక గూండాను ప్రజలు ఖతం చేశారు. సరిగ్గా అదే పోలీస్‌స్టేషన్ పైనా, జైలు పైనా మళ్లీ ఇప్పుడు పిఎల్‌జిఏ దాడి చేసింది. దీంతో రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఈ దాడి రాజకీయంగా మంచి ప్రభావాన్ని వేసింది.

సల్వాజుడుం శిబిరంపై దాడి చేసి సెంట్రీలో ఉన్న 5 గురు ఎస్‌పిఓలను మట్టుబెట్టింది. మరో 5 గురిని తీవ్రంగా గాయపర్చింది.

### డోంగ్ర సల్వాజుడుం అడ్డాపై దాడి

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లాలో 2006 జూన్ 19న చిక్వర్ గూడెం సమీపంలో డోంగ్ర వద్ద ఏర్పర్చిన సల్వాజుడుం గూండాల అడ్డాపై 200 మంది ప్రజా మిలీషియా, పిఎల్‌జిఏ బలగాలు దాడి చేశాయి. ఇందులో 7 గురు ఎస్‌పిఓలు చావగా ముగ్గురు గాయపడ్డారు.

### బాసగూడెం సల్వాజుడుం శిబిరంపై రెండవ దాడి

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లాలో బాసగూడెం సల్వాజుడుం శిబిరంపై 2006 డిసెంబర్ 17న పిఎల్‌జిఏ, భూంకాల్ మిలీషియా దాడి చేశాయి. ఇందులో ఒక సిఏఎఫ్ కానిస్టేబుల్, ముగ్గురు ఎస్‌పిఓలు మట్టిగరిచారు. అనంతరం శిబిరం నుండి ఎల్ఎంజి-1, ఎస్ఎల్ఆర్-2, 0.410 మస్కట్లు-2 పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

### పురులియా ఔట్‌పోస్టుపై రెయిడ్

పశ్చిమబెంగాల్‌లో 2006 జనవరిలో పురులియా ఔట్‌పోస్టుపై పిఎల్‌జిఏ దాడి చేసింది. ఇందులో 0.303-6, మస్కట్లు-2 స్వాధీనం చేసుకుంది.

### కొత్తచెరువు ఆంబుష్‌లో మట్టిగరిచిన 12 మంది నాగా జవాన్లు

దండకారణ్యంలో దోపిడి పాలకవర్గాలు విప్లవ ప్రతీఘాతుక సల్వాజుడుం క్యాంపెయిన్‌ను ప్రారంభించిన కొద్ది రోజులకే అక్కడ నాగా పోలీసు బలగాలను మోహరించారు. 2005 ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో 'ఆపరేషన్ గ్రీన్ హంట్' పేరుతో శత్రువు కొనసాగించిన హత్యాకాండలో నాగా పోలీసుల పాత్ర అత్యంత పాశవికమైంది. వీరు ఎస్‌పిఓలను, సల్వాజుడుం గూండాలను వెంటేసుకొని కనపడ్డ రైతునల్లా తలలు నరికి మొండాలను దూరంగా పడేయడం, వరుసగా నిలబెట్టి కాల్చి చంపడం, మర్మాంగాలు కోసివేయడం, ఛాతిని బాయ్‌నెట్లతో చీల్చి గుండెను కోసి విసిరివేయడం, మహిళలను సామూహిక అత్యాచారాలకు గురిచేసి శరీరాలను రక్తపు ముద్దల్ని చేసి నగ్నంగా పారేయడం, దొరికిన మహిళల బట్టలు ఊడదీసి నగ్నంగా పోలీస్‌స్టేషన్ వరకూ లాక్కెళ్లడం, ఇండ్లను కూల్చివేయడం లాంటి ఎన్నో ఘోరాలు చేసి ప్రజల్లో తీవ్రమైన భయోత్పాతం సృష్టించారు. సల్వాజుడుంను పశ్చిమ బస్తర్ నుంచి దక్షిణ బస్తర్‌కు విస్తరింపజేశారు. మరోవైపు వీరంటే ప్రజల్లో తీవ్రమైన కసి పేరుకుపోయింది. ఈ నేపథ్యంలో దంతేవాడ జిల్లా కుంట ప్రాంతంలో 2006 ఫిబ్రవరి 6న కొత్తచెరువు వద్ద ఈ నాగా పోలీసు బలగాలపై ఒక భారీ ఆంబుష్ నిర్వహించి పిఎల్‌జిఏ బలగాలు కసి తీర్చుకున్నాయి. ఈ దాడిలో 12 మంది నాగా పోలీసులు కుక్కచావు చావగా, మరో 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. నాగా పోలీసుల గస్తీ వాహనాన్ని పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది.

### ఆరా ఔట్‌పోస్టు రెయిడ్

ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని జష్‌పూర్ జిల్లా ఆరా పోలీస్ ఔట్‌పోస్టుపై 2006 ఫిబ్రవరి 10న మావోయిస్టు గెరిల్లాలు తెల్లవారు జామున దాడిచేసి ఇద్దరు పోలీసులను హతం గావించారు. మరో 8 మందిని గాయపర్చారు. ఈ దాడి సందర్భంగా కమ్యూనికేషన్లను తెంచివేసేందుకు గెరిల్లాలు అక్కడికి సమీపంలో ఉన్న ఒక కమ్యూనికేషన్ టవర్‌ను కూడా పేల్చివేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ నుంచి ఏకె-47-1, ఎస్ఎల్ఆర్-6, 0.303-9, బుల్లెట్‌ప్రూఫ్ హెల్మెట్లు-3, కొంత మందుగుండు గెరిల్లాలు స్వాధీనపర్చుకున్నారు.

### బొకారో (దమోదా సిఐఎస్ఎఫ్ క్యాంపు, ఝురియా ఔట్‌పోస్టులపై) జంట రెయిడ్లు

ఝార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో ధన్‌బాద్ జిల్లా సరిహద్దున దుగ్దా పోలీస్‌స్టేషన్ పరిధిలో దమోదా బొగ్గు గనులు ఉన్నాయి. దీని భద్రత కోసం ఒక సిఐఎస్ఎఫ్ క్యాంపును ఏర్పర్చారు. దీనికి 800 మీటర్ల

## ముర్కినార్ రెయిడ్ – ఆపరేషన్ మాపనదియ్యా

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా ముర్కినార్ సిఏఎఫ్-ఎస్‌పిఓల (30 మంది సిఏఎఫ్, 30 మంది ఎస్‌పిఓలు ఉన్న) క్యాంపుపై 2006 ఏప్రిల్ 16న పట్టపగలు ఉదయం 9:15 గంటలకు అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ 'మాపనదియ్యా' పిఎల్‌జిఏ నిర్వహించింది. 'మాపనదియ్యా' అంటే నిర్మూలనా దినం. ఈ కాంపులో ఉన్న పోలీసులందరినీ నిర్మూలించే లక్ష్యంతో ఈ దాడి చేయడం వల్ల ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ 'మాపనదియ్యా' అని పేరు పెట్టారు. విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ఆరంభమైన విప్లవ ప్రతీఘాతుక సల్వాజుడుం అభియాన్‌కు మద్దతుగా, ఉద్యమ ప్రాంతాల్లో కార్పెట్ సెక్యూరిటీని బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారం దండకారణ్యంలో పదుల సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర పారామిలటరీ, స్పెషల్ బలగాలు, ఎస్‌పిఓలతో ఇలాంటి క్యాంపులను ఏర్పాటు చేశాయి. సల్వాజుడుంను ఓడించే లక్ష్యంతో పిఎల్‌జిఏ చేపట్టిన టిసిఓసిలో భాగంగా ముర్కినార్ క్యాంపుపై గెరిల్లాలు విజయవంతంగా దాడి చేశారు. ఇందులో ఎస్‌పిఓలు 7 గురు, సిఏఎఫ్ జవాన్లు 4 గురు చావగా, 4 గురు సిఏఎఫ్, ముగ్గురు ఎస్‌పిఓలు గాయపడ్డారు. ఏకె-47-2, ఎస్ఎల్ఆర్-14, 0.303-25, స్టెన్-1, 2 ఇంచ్ మోర్టార్-1, 9 ఎంఎం పిస్టల్-1, 7.62 ఎల్ఎంజి-1 స్వాధీనమయ్యాయి.

ఈ క్యాంపు జిల్లా కేంద్రమైన బీజాపూర్‌కు దగ్గర్లో ఉండడం, క్యాంపులో శత్రువు నిరంతరం అలర్ట్‌గా ఉంటూ తమకు ఏమీ కాదనే అతివిశ్వాసంతో ఉన్న స్థితిలో ఈ దాడి జరగడం ఎస్‌పిఓలలో కలవరం కలిగించింది. పిఎల్‌జిఏ ముందు, ప్రజల ముందు లొంగిపోయే ఎస్‌పిఓల సంఖ్య పెరిగింది. సల్వాజుడుంకు వ్యతిరేకంగా సాహసోపేతంగా పోరాడుతున్న దండకారణ్య విప్లవ ప్రజల మనోబలం ఈ దాడితో పెరిగింది. రిక్రూట్‌మెంట్ వందల సంఖ్యలో రావడంతో పిఎల్‌జిఏ నిర్మాణపరంగా విస్తరించేందుకు తోడ్పడింది. శత్రు బహుముఖ దాడి ఎంత తీవ్రమైనదైనా ప్రజలు రంగంలోకి దిగి ప్రజాయుద్ధం సాగిస్తే శత్రువును ఓడిస్తామనే చారిత్రక సత్యాన్ని మరోసారి చాటిచెప్పింది.



ముర్కినార్ ఆపరేషన్ దృశ్యాలు

దూరంలో బాఘ్‌మరా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఝరియా ఔట్‌పోస్టు ఉంటుంది. రెండింటిలో రెండు డజన్ల మంది పోలీసులు ఉంటారు. ఇవి ఉద్యమ ప్రాంతం నుండి 30 కి.మీ. దూరంలో ఉంటాయి. గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడం, పిఎల్‌జిఏను సాయుధం చేసే లక్ష్యంతో 2006 మార్చి 3న ఈ రెండింటిపై ఏకకాలంలో పగలు 2:30 గంటలకు జంట రెయిడ్లు నిర్వహించారు. రెయిడింగ్ పార్టీలు

బాజాభజంత్రీలతో పెళ్లి బృందం వేషంలో వాహనాలలో టార్గెట్ల సమీపం వరకూ చేరుకోగలిగాయి. వారిని చూడడానికి పోలీసులు దగ్గరికి రావడం మొదలు పెట్టారు. దీంతో గెరిల్లాలు సర్‌ప్రైజుగా పోలీసులపై దాడి చేయగలిగారు. పులుల్లాగా మీదపడి రెయిడ్‌ను విజయవంతం చేశారు. ఇందులో ఐదుగురు పోలీసులు చావగా, 0.303-3, మౌజర్-1, తూటాలు-100 ఇతర సామగ్రి స్వాధీనమయ్యాయి. ఈ దాడిలో అత్యంత చొరవగా శత్రువుపై దూకి దాడి విజయానికి తోడ్పడిన కంపెనీలోని సెక్షన్ కమాండర్, మన ప్రియతమ కామ్రేడ్ వాసుదేవ్ టుడు అమరుడయ్యాడు.

## రోహతాస్‌లో డిఎస్‌పి ఖతం

బీహార్‌లోని రోహతాస్ జిల్లాలో మఝువాలిన్ గ్రామానికి ఒక కేసుపై వెళుతుండగా పిఎల్‌జిఎ యాక్షన్ టీం 2006 ఏప్రిల్ 4న డిఎస్‌పి అఖిలేశ్వర్ ప్రసాద్ సింగ్‌పై దాడి చేసి ఖతం చేసింది.

## కిరిబురు ఆంబుష్

ఝార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భూం జిల్లాలో బాంబు డిఫ్యూజింగ్ స్క్వాడ్‌తో కూంబింగ్‌కు వచ్చిన సిఆర్‌పిఎఫ్ పోలీసులు మనోహర్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధాల్కోబాద్ స్కూల్‌లో అమర్చిన 16 మైన్లను తొలగించారు. ఇక రోడ్లపై ఎక్కడా మందుపాతర్లు లేవనే ధీమాతో వీళ్లు తిరుగు ప్రయాణంలో ఒక మినీ బస్సులో వెళుతుండగా 2006 జూన్ 1న కిరిబురు గ్రామం వద్ద ఒక వంతెన మీదికి రాగానే పిఎల్‌జిఎ మందుపాతర్లను పేల్చింది. ఈ దాడిలో ముగ్గురు మైన్ డిటెక్టివ్ స్క్వాడ్ సభ్యులతో సహా 11 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు, ఒక రాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ కలిసి మొత్తం 12 మంది అక్కడికక్కడే మట్టిగరిచారు.

## ఖేసర్ పోలీస్‌స్టేషన్‌పై రెయిడ్

బీహార్‌లోని బాంకా జిల్లా ఖేసర్ పోలీస్‌స్టేషన్‌పై పిఎల్‌జిఎ దాడిచేసి 0.303-4, ఒక కార్బైన్ స్వాధీనం చేసుకుంది.

## బొకారో థర్మల్ ప్లాంట్ వద్ద టూ-మ్యాన్ ఆంబుష్

యపిఎల్‌జిఎ 6వ వార్షికోత్సవం సందర్భంగా 2006 డిసెంబర్ 2న బొకారో జిల్లా నవాడి పోలీస్‌స్టేషన్ పరిధిలో కంజ్‌కిరో-బొకారో థర్మల్ ప్లాంట్ నుండి ఒకటిన్నర కిలోమీటరు దూరంలో కొత్త బస్తీ దగ్గర పక్కా రోడ్డుపైనే టూ-మ్యాన్ ఆంబుష్ చేశారు. పగలు 2:30 గంటలకు కూంబింగ్ చేసి తిరిగి వస్తున్న సిఆర్‌పిఎఫ్ పోలీసు వాహనంపై మందుపాతర్లు పేల్చారు. దీంతో వాహనం 20 అడుగులు ఎత్తు ఎగిరిపడింది. వాహనం మొత్తం ముక్కలు ముక్కలైంది. వాహనంలో 16 మంది పోలీసులు ఉన్నారు. వీరిలో 13 మంది అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరణించారు. బతికి ఉన్న ఒక్క జవాను కూడా పిచ్చివాడయ్యాడు.

బొకారో జిల్లా నవాడి, గొమియా, బొకారో థర్మల్ ప్లాంట్, హజారీబాగ్ జిల్లాలో విష్ణుగఢ్ ప్రాంతాలలో శత్రు చుట్టివేత-అణచివేత దాడులు, అరెస్టులు, థర్డ్ డిగ్రీ చిత్రహింసలు, బూటకపు ఎన్‌కౌంటర్లు పెరిగాయి. డిసెంబర్ 2న తెల్లవారుజామునే ఉద్యమ ప్రాంతంలోకి మూడు వ్యాన్లు, ఒక బుల్లెట్‌ప్రూఫ్ వాహనం వచ్చి వాపస్ వెళుతున్న సమయంలో మధ్య వెనుక ఉన్న వాహనాన్ని పిఎల్‌జిఎ మందుపాతర్లతో పేల్చివేశారు. దీంతో మిగతా వాహనాల్లోని పోలీసులు వాహనాల నుంచి దూకి పారిపోయారు. పేలుడుకు ఆయుధాలన్నీ ధ్వంసం కావడంతో సీజింగ్ సాధ్యం కాలేదు. ఈ చర్య ఫలితంగా ఆ ప్రాంతంలో పోలీసు దూకుడుతనానికి కళ్లెం పడింది.

## విప్లవ విద్రోహి రవీంద్ర మెహతా ముఠాపై పిఎల్‌జిఏ దాడులు

ఝార్ఖండ్‌లోని పలామూ జిల్లాలో అజయ్, రవీంద్ర మెహతా, సురేంద్ర ఉరావ్, సనులాల్ ఉరావ్, హేమంత్ ఉరావ్, దేవన్, దీపక్ యాదవ్ మొదలైనవారు పార్టీకి ద్రోహం చేసి 21 ఆయుధాలతో సహా 2006 డిసెంబర్ 4న పార్టీ నుంచి పారిపోయారు. అయితే డిసెంబర్ 21 వరకూ పార్టీ సంబంధాలలోనే ఉంటూ మన కామ్రేడ్స్‌ను గందరగోళంలో పడేశారు. వీరి కుట్రను అర్థం చేసుకున్న పార్టీ, పిఎల్‌జిఏ శ్రేణులు ఒక్కతాటిపై నిలబడి లోహార్‌దగ్గా జిల్లా రిచుగుటా ప్రాంతానికి వచ్చిన అజయ్ యాదవ్ (ఖపర్‌మడా), హేమంత్ ఉరావ్ (బైరియాడీ)లను ఖతం గావించాయి.

పలామూ జిల్లా పాకీ పోలీస్‌స్టేషన్ పరిధిలో హెూట్వార్ గ్రామంలో సోనూలాల్ ఉరావ్‌ను ఖతం చేసి, 0.303-1, 0.315-1, డబుల్ బ్యారల్ గన్-1 స్వాధీనం చేసుకున్నారు. లేస్లీగంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక గ్రామంలో సురేంద్ర మెహతాను ఖతం చేశారు. పహాడీ గ్రామంలో సంజయ్ పాశ్వాన్‌ను నిర్మూలించారు. ఈ ముఠా కీలకమైన నాయకుడు సురేంద్ర ఉరావ్‌ను 2007 ఫిబ్రవరిలో ఖతం చేశారు. ఇదే విధంగా ఈ ముఠాకు సహకరిస్తున్నవారి ఆస్తులను జప్తు చేసుకున్నారు.

## విప్లవ విద్రోహ త్రితీయ ప్రస్తుతి కమిటీ (టిపిసి)పై పిఎల్‌జిఏ దాడులు

బీహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కింద ఉన్న ఝార్ఖండ్‌లోని ఛత్రా, లతేహార్, లోహార్‌దగ్గా జిల్లాల మరియు గయ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఆర్‌సిసి, టిపిసి, జెపిసి పేర్లతో కొన్ని విప్లవ వ్యతిరేక గ్రూపులు ఏర్పడ్డాయి. వీటి లక్ష్యం ఒక్కటే. అది భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ను నిర్మూలించడం. దాని నేతృత్వంలోని విప్లవోద్యమాన్ని అడ్డుకోవడం. మునుపటి ఎంసిసిఐ నుండి, మన ఐక్య పార్టీ నుండి బయటకు వెళ్లిన భరత్, నిరంజన్, మురారి, అమిత్ వంటి కొంతమంది విప్లవ విద్రోహులుగా మారారు. వీరి పని విప్లవోద్యమంపై దుష్ప్రచారం చేయడం, స్థానిక నాయకులను, కార్యకర్తలను, మద్దతుదార్లను హత్య గావించడం. ఈ దుర్మార్గాలన్నీ పోలీసుల పర్యవేక్షణలోనే, వారి మద్దతుతోటే జరుగుతాయి. అలాగే పిఎల్‌జిఏపై పోలీసు దాడుల్లో టిపిసి, జెపిసి ముఠాలు కూడా ఉంటాయి.

భరత్ విప్లవ విద్రోహిగా మారి ఎంసిసిఐ నుండి వెళ్లిపోయిన తర్వాత మొదట రివల్యూషనరీ కమ్యూనిస్టు సెంటర్ (ఆర్‌సిసి)ని ఏర్పర్చాడు. తర్వాత ఈ పేరును త్రితీయ సమ్మేళన్ ప్రస్తుతి కమిటీ (టిపిసి)గా మార్చారు. టిపిసిలో డబ్బుల కోసం పరస్పరం జరిగిన ఘర్షణల ఫలితంగా రామ్‌పతి నేతృత్వంలో ఏర్పడిన మరో ముఠాయే ఝార్ఖండ్ ప్రస్తుతి కమిటీ (జెపిసి).

2006 మధ్య నుంచి ఈ విప్లవ విద్రోహులపై పిఎల్‌జిఏ దాడులు తీవ్రతరం చేసింది. జూన్‌లో లతేహార్ జిల్లా బాలూమథ్ పోలీస్‌స్టేషన్ పరధిలో ఓల్డేపాట్ గ్రామంలో టిపిసి కార్యకర్త రాజేంద్ర లోహర్‌ను ఖతం చేసింది. నవంబర్‌లో బిదిర్ గ్రామంలో టిపిసి సభ్యుడు నిరూ గంజూను నిర్మూలించింది. డిసెంబర్‌లో భగీయ గ్రామంలోని ఖలారీ బొగ్గు గనుల వద్ద టిపిసి సభ్యుడు రామ్‌ప్రసాద్ ఉరావ్‌ను ప్రజా మిలీషియా సహకారంతో ఖతం చేసింది.

## 2007

### ఝూరాఘాటీ అంబుష్

దండకారణ్యంలోని నారాయణ్‌పూర్ జిల్లా చోటాడోంగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నారాయణ్‌పూర్‌కు 23 కి.మీ. దూరంలో పర్సగావ్, ఝూరా గ్రామాల మధ్య 2007 జనవరి 16న పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక సాహసోపేతమైన ఆంబుష్‌లో ఒక సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, ఒక ఏఎస్‌ఐతో సహా 7 గురు పోలీసులు మట్టిగరిచారు. మరో 5 గురు జవాన్లు గాయపడ్డారు. ఝూరా వద్ద ఒక శవం పడివుందనే సమాచారం అందుకున్న పర్సగావ్ క్యాంపు పోలీసులు 30 మంది మోటారు సైకిళ్లపైనా, కాలినడకనా వస్తుండగా ఈ ఘటన జరిగింది. మరణించినవారిలో సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, ఏఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుల్ ఉన్నారు. అనంతరం విజయవంతంగా ఏకె-47-3, ఇన్‌సాస్-2, ఎస్‌ఎల్‌ఆర్-2, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్-4, తూటాలు-316 తదితర సామగ్రి గెరిల్లాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో శత్రు బలగాలతో సాహసోపేతంగా పోరాడుతూ కంపెనీ-1 సభ్యుడు కామ్రేడ్ కుమ్మాల్ అమరుడయ్యాడు.

మాడ్ డివిజన్‌లోని డౌల ప్రాంతంలో కొత్తగా సిఆర్‌పిఎఫ్ బలగాలు నాలుగు క్యాంపులను ఏర్పాటు చేసి దాడులు తీవ్రతరం చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్లు చేయడం, ప్రజలను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం, సాధారణ ప్రజానీకాన్ని కొట్టడం, మహిళలను బలాత్కరించడం పోలీసుల దినచర్యగా మారింది. 2007 జనవరి 9న ఇదే ప్రాంతంలో ఇన్నర్ గ్రామంలో ప్రజా మిలీషియా ప్లాటూన్‌కు చెందిన నలుగురు కామ్రేడ్స్‌ను పొట్టన బెట్టుకున్నారు. నక్సలైట్ల నిర్మూలనా అభియాన్‌ను చేపట్టి జూన్ నెల నక్సలైట్లకు 'డెడ్‌లైన్'గా ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్, ప్రభుత్వ సలహాదారు కె.పి.ఎస్. గిల్, సల్వాజుడుం నేత మహేంద్ర కర్మ గప్పాలు కొట్టిన నేపథ్యంలో ఈ ఆంబుష్ జరిగింది.

శత్రు బలగాలను విభజించి ముందు బ్యాచ్‌ని నిర్మూలించి, మిగిలిన వారిని తరిమికొట్టి ఆయుధాలు, అమ్యూనిషన్ స్వాధీనం చేసుకోవడంలో ఈ ఆంబుష్ ఒక మంచి అనుభవాన్ని అందించింది. కమాండర్ కాషన్లను ఖచ్చితంగా పాటిస్తూ ఫైర్ అండ్ మూవ్‌మెంట్ సాగిస్తున్న క్రమంలో కా.కుమ్మాల్ అమరుడై ఆదర్శంగా నిలిచాడు. ఇన్నర్ ఎన్‌కౌంటర్ జరిగిన 9 రోజులలోనే ప్రతీకారంగా పోలీసులను నిర్మూలించి ప్రజల కసిని తీర్చుకోవడం జరిగింది.

### సూరజ్ మండల్ చెక్‌పోస్ట్‌పై రెయిడ్

బీహార్‌లోని గయా జిల్లా బారాహచట్టి పోలీస్‌స్టేషన్ పరిధిలో సూరజ్ మండల్ చెక్‌పోస్టు మీద 2007 ఫిబ్రవరి 26న పిఎల్‌జిఏ దాడి చేసింది. ఇందులో 0.303-4, 12 బోర్-2 స్వాధీనం చేసుకుంది.

### ఖైరా రెయిడ్

2007 ఫిబ్రవరి 26న బీహార్ రాష్ట్రంలోని లఖీసరాయ్ జిల్లా కజరా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఖైరా గ్రామంలో బీహార్ మిలటరీ పోలీస్ క్యాంపుపై ఆపరేషన్ 'క్లీన్'ను పిఎల్‌జిఏ నిర్వహించింది. కంపెనీ స్థాయిలో చేసిన ఈ ఆపరేషన్ పాక్షికంగా సఫలమైంది. ఇందులో నలుగురు పోలీసులు చావగా, నలుగురు గాయపడ్డారు. రెండు ఆయుధాలు స్వాధీనమయ్యాయి.

### దర్భగూడా-2 ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా కుంట ప్రాంతంలో ట్రక్కులో ప్రయాణిస్తున్న పోలీసులపై 2007 మార్చి 1న దర్భగూడ గ్రామ సమీపంలో పిఎల్‌జిఏ మందుపాతర్లు పేల్చింది. ఇందులో 6 గురు నాగా జవాన్లు, ఇద్దరు ఎస్‌పిఓలు మట్టిగరిచారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ముందురోజు రాత్రి వింజరం నుండి ఎర్రబోరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఒక స్పెషల్ పోలీసు బ్యాచ్ తిరిగి వింజరం గ్రామానికి బయలుదేరింది. అప్పుడే వచ్చిన ట్రక్కులో ఎక్కితే త్వరగా

### పూంద్రి బూబీట్రాప్ పేలుడు

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా భైరంగఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి-16పై పూంద్రీ గ్రామం వద్ద 2007 ఫిబ్రవరి 8న పోలీసులు ఒక మందుపాతరను తొలగించడానికి ప్రయత్నిస్తుండగా అది డమ్మీ మైన్‌గా నిర్ధారించుకొని దానిని బయటకు తీస్తుండగా, దానికి కింద ఉన్న అసలు మైన్ పేలిపోవడంతో 5 గురు పోలీసులు, ఒక ఎస్‌పిఓ మట్టిగరిచారు. 12 మంది గాయపడ్డారు. ఇందులో నాగా సాయుధ బలగాల అసిస్టెంట్ కమాండెంట్, నాగా బలగాల ప్లాటూన్ కమాండర్, ఏఎస్‌ఐ మట్టిగరిచారు. సల్వాజుడుం హంతక నేతలు భైరంగఢ్ జన్‌పథ్ అధ్యక్షుడు విక్రం మండావీ, బబ్లూ, మన్నూ పటేల్‌లు తీవ్రంగా గాయపడ్డారు. సల్వాజుడుం మొదలైన తర్వాత రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇంద్రావతి, భైరంగఢ్ ప్రాంతాల ప్రజలపై పారామిలటరీ బలగాలు, సల్వాజుడుం మూకలు విచ్చలవిడిగా దాడులు సాగించాయి. వీరి దూకుడుతనానికి అడ్డులేకుండా పోయింది. పంటలను కాలబెట్టడం, ప్రజలను కొట్టడం, చంపడం, మహిళలపై అత్యాచారాలు చేసి చంపడం నిత్యకృత్యంగా సాగుతోంది. ఈ జాతీయ రహదారిపై పిఎల్‌జిఏ దాడులను నిరోధించే లక్ష్యంతో శత్రువు ఈ రహదారి పొడవునా ఇరువైపులా 100 మీటర్ల వెడల్పున ఉన్న అడవిని నరికించి మైదానం చేశాడు. ఆ తర్వాత ఈ రోడ్డుపై మందుపాతర పేలుడులో పోలీసులు చావడం ఇదే ప్రథమం. ఈసారి వాడి చావు బూబీట్రాప్ రూపంలో ఎదురైంది. ఇది శత్రువును ఎంతగానో కలవరపరచింది.

## రాణిబోదిలి షార్ట్ సర్‌ప్రైజ్ అటాక్

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లాలో 2007 మార్చి 15న చారిత్రాత్మక రాణిబోదిలి షార్ట్ సర్‌ప్రైజ్ అటాక్ విజయవంతమైంది. రాణిబోదిలి పోలీసు బేస్‌క్యాంపు 76 మంది సిఏఎఫ్, ఎస్‌పిఓలతో (30+46) కూడుకొని ఉంది. దీనిపై కంపెనీ స్థాయిలో పిఎల్‌జిఏ బలగాలు దాడి చేశాయి. ఈ దాడిలో 16 మంది సిఏఎఫ్, 39 మంది ఎస్‌పిఓ బలగాలు తుడిచి పెట్టుకుపోయాయి. మరో 12 మంది గాయపడ్డారు. 33 ఆయుధాలు (ఏకె-47-3, ఎస్‌ఎల్‌ఆర్-12, 0.303-8, ఇన్సాస్-1, 0.410-7, 2'' మోర్టార్-1, బర్మార్-1), 2107 తూటాలు, 18 గ్రెనేడ్లు, 3 బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, 2 నైట్ విజన్లు తదితర సామగ్రి పిఎల్‌జిఏ హస్తగతమయ్యాయి.

భారతదేశంలో మున్నెన్నడూ విప్లవ గెరిల్లా యుద్ధంలోనూ, జాతి విముక్తి పోరాటాలలోనూ కనీవినీ యెరుగని రీతిలో పెద్దయెత్తున శత్రు బలగాలను నిర్మూలించి భారత పాలకవర్గాల్లో భూకంపం సృష్టించిన ఈ దాడి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఒక బలహీనమైన శక్తి బలమైన శక్తిని ఓడించగలుగుతుందనేందుకు ఇది ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఇది మన పార్టీ రాజకీయ, మిలటరీ పంథా సరియైందని మరోసారి బలంగా రుజువు చేసింది. భారతదేశంలో పోరాడే ప్రజాస్వామ్య, జాతి విముక్తి పోరాట శక్తులను, పీడిత ప్రజలను ఎంతగానో ఉత్సాహపరిచింది.

రాణిబోదిలీ దాడి విజయానికి ఎంతో రాజకీయ, సైనిక ప్రాధాన్యత ఉంది. ఈ దాడి దండకారణ్యంలోని నేషనల్ పార్క్ ఏరియాలో జరిగింది. ఇది ముఖ్యంగా ప్రజా వ్యతిరేకులకూ, భూస్వాములకూ, కర్మ అనుయాయులకు ఒక బలమైన కేంద్రం. ఈ ప్రాంతంలోనే 2005, జూన్ 5న అంబేలిలో సంఘనాయకులను పట్టుకొని కొట్టడంతో సల్వాజుడుం ప్రారంభమయింది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో పిఎల్‌జిఏ పెద్ద దాడులేమీ చేయలేదు. ఈ రెయిడ్ విజయవంతం కావడం సల్వాజుడుంకు పెద్ద దెబ్బ. ఇందులో మట్టిగరిచిన ఎస్‌పిఓలు ఈ ప్రాంతం వాళ్లే. ఇది మనకు ఒక రాజకీయ, సైనిక విజయం. మిలిటరీ చర్యలు రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తే, రాజకీయ ఆందోళనలు మన మిలిటరీ చర్యలకు సాధికారతను కల్పిస్తాయనేది మనకు తెలిసిందే. రాణిబోదిలి చర్య ద్వారా జుడూం మనస్థైర్యం బలహీనపడిన ఒక రాజకీయ వాతావరణం ఏర్పడింది. ఇది మొదటి విషయం.

రెండవ విషయానికొస్తే ఇదంతా శత్రువు కార్పెట్ సెక్యూరిటీ ఏర్పాటు చేసిన ప్రాంతం. కార్పెట్ సెక్యూరిటీ అంటే 5 నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఒక పోలీస్ స్టేషన్ లేదా క్యాంపు ఏర్పాటు చేస్తారు. తిరుగుబాట్లు, విప్లవ కార్యకలాపాలను అణచివేయడానికి ఏరియా డామినేషన్ చేయడానికి కార్పెట్ సెక్యూరిటి శత్రువుకు అవసరం. ఇదంతా తమ చేతిలో వున్న ప్రాంతం అని శత్రువు విర్రవీగాడు. అయితే అక్కడ సంఘ నాయకులు కొంతమంది వెనక్కి తగ్గినా ప్రజలు ఇప్పటికీ వేరు వేరు రూపాల్లో మనకు మద్దతు ఇస్తూనే ఉన్నారు. వాళ్ళనాధారంగా చేసుకొని ఆ క్యాంపుకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించగల్గిగాం. ఆ క్యాంపు బాలికాశ్రమంలో వుంది. ఏ గదిలో పోలీసులుంటారు, ఏ గదిలో బాలికలుంటారు, ఎట్లా ప్రవేశించవచ్చు, ఎట్లా దాడి చేయవచ్చు అనేటటువంటి చాలా వివరమైన సమాచారాన్ని విప్లవ ప్రజానీకం మనకందించారు. కార్పెట్ సెక్యూరిటీ వల్ల మనం ప్రత్యక్షంగా వెళ్ళి రెక్కీ చేయడానికి అవకాశం లేనప్పటికీ ప్రజా పునాది వుంటే ప్రతికూల పరిస్థితుల్లోనైనా మనకెటువంటి సమాచారమైనా వస్తుందనే దానికి ఈ రెయిడ్ ఒక సజీవ ఉదాహరణ. నిలుస్తుంది. ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకొనే విజయాన్ని గ్యారంటీ చేసే పథకాన్ని తయారు చేసుకోగలిగాం. మన కామ్రేడ్స్ చాలా సాహసంగా పోరాడారు. కార్పెట్ సెక్యూరిటీ ఛేదించి శత్రువు అంచనాల్ని తలకిందులు చేయగలిగారు. దాడి విజయవంతమైన తర్వాత చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లు ఉన్నప్పటికీ ప్రజల మద్దతు, మన వేగవంతమైన కదలికల తోటి శత్రువు వలలో చిక్కకుండ మనం బయటపడగలిగాం. ఈ విధంగా కార్పెట్ సెక్యూరిటీ మధ్యనే ఈ దాడిని సఫలం చేయడం రెండవ విజయం.

మూడవ విజయం ఏందంటే ఈ దాడి ద్వారా దండకారణ్యంలో గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధం దిశగా పి.ఎల్.జి.ఎ ఒక స్పష్టమైన ముందడుగు వేసింది. ఆచరణలో మొబైల్ యుద్ధచర్య నమునాగా నిలిచింది.

నాల్గవ మాటకొస్తే, ఇది దేశవ్యాప్త ప్రాధాన్యత కలిగిన విజయం. ఇది దేశ వ్యాప్తంగా కూడా మొత్తం విప్లవ శిబిరాన్ని ఉత్సాహపరిచింది. దేశంలోని కౌంటర్ ఇన్‌సర్జెన్సీ నిపుణులు అంతా ఈ దాడిని విశ్లేషించారు. దేశవ్యాప్తంగా మన పి.ఎల్.జి.ఏ. బలగాలకు ప్రేరణగా, ఒక నమూనాగా నిలిచింది. దేశవ్యాప్తంగా పాలకవర్గాలను భయకంపితులను చేసింది.

ముఖ్యంగా ఐదవ విషయానికి వస్తే డికెలో నిర్మాణమైన ప్రజా రాజ్యాధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఈ చర్య దోహదపడుతుంది.

ప్రధానంగా ఈ చర్య విజయవంతం చేయడానికి మన కామ్రేడ్స్ సాహసించి పోరాడటం చాలా ముఖ్యమైన విషయం. అసాల్ట్ చేస్తున్న క్రమంలో, ప్రాణ త్యాగం చేయడానికి వెనకాడకుండా కమాండర్ ఆదేశాలు పాటించారు. కొంత మంది గాయపడినా గానీ, కొంత మంది కళ్లముందే అమరులయినా కానీ వెనుకాముందాడలేదు. కామ్రేడ్సందరూ చర్య చివరిదాకా పట్టుదలను ప్రదర్శించారు. అక్కడి స్థానిక కామ్రేడ్స్ కుటుంబాలు సల్వాజుడూం వల్ల ఛిన్నాభిన్నం అయినాయి. వాళ్ల అక్కాచెల్లెల్లు అత్యాచారాలకు గురికావడం, తల్లి తండ్రుల్ని, అన్నదమ్ములను కోల్పోవడంతో వారిలో తీవ్రమైన కసి ఉంది. ఆ వర్గకసి ఫలితంగా కామ్రేడ్స్ సాహసించి పోరాడగలిగారు. జుడుం గూండాలను నరికి చంపడం అనేది ఆ కసికి వ్యక్తీకరణ. ఇందుల్లో శత్రువుతో సాహసంగా తలపడుతూ డివిజనల్ కమాండర్



**రాణిబోదిలి దాడిలో మట్టిగరిచిన ఎస్‌పిఓ బలగాలు**

ఇన్ చీఫ్ కా.మోహన్, సెక్షన్ కమాండర్ కా.లింగన్న, జనమిలీషియా కమాండర్ కా.భగత్, ఇంకా కా.కైలాస్, భీమాల్, చైతులు అమరులయ్యారు.

చేరుకుంటామని అందులో ఎక్కి ఒక్క కి.మీ. దూరం కూడా వెళ్లీవెళ్లకుండానే పట్టపగలు 11 గంటల సమయంలో పెద్దయెత్తున పిఎల్‌జిఏ మందుపాతర్లు పేలిపోయాయి. అనంతరం అతివేగంగా ఏకె-47-3, ఎస్ఎల్ఆర్-2, 0.303-2 స్వాధీనం చేసుకొని గెరిల్లాలు సురక్షితంగా రిట్రీట్ అయ్యారు.

## బాఘుడియా యాక్షన్

ఝార్ఖండ్‌లోని తూర్పు సింఘ్‌భూం జిల్లా ఘటిశిలా పోలీస్‌స్టేషన్ పరిధిలో బాఘుడియా గ్రామంలో 2007 మార్చి 4న పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక సాహసోపేతమైన యాక్షన్‌లో టాటానగర్ ఎంఎల్‌ఏ సునీల్ మహతోను, వాడి బాడీగార్డులను, జెఎంఎం ఘటిశిలా బ్లాకు కార్యదర్శి ప్రభాకర్ మహతోను నిర్మూలించింది. ఆరుగురిని గాయపర్చింది. బాడీగార్డుల నుండి 4 ఇన్‌సాస్ రైఫిళ్లను స్వాధీనం చేసుకుంది.

2003 సెప్టెంబర్ 7న ఇదే జిల్లాలో 'నాగరిక సురక్షా సమితి' ద్వారా విప్లవ ప్రతీఘాతుక 'సేంద్ర' అభియాన్‌లో భాగంగా లాంగో గ్రామంలో 13 మంది విప్లవకారులను విషం ఇచ్చి అత్యంత దుర్మార్గంగా హత్య గావించారు. దీని వెనుక మాస్టర్ మైండ్ సునీల్ మహతోది కాగా, అప్పటి ఎస్‌పి అరుణ్ ఉరావ్ ప్రత్యక్షంగా హత్యాకాండను గైడ్ చేశాడు. దీనికి ప్రతీకారంగా పిఎల్‌జిఏ సునీల్ మహతోను మట్టుబెట్టింది.

## ఖాస్‌మహల్ సిఐఎస్ఎఫ్ క్యాంపుపై సర్‌ప్రైజ్ రెయిడ్

ఝార్ఖండ్‌లోని బొకారో థర్మల్ పట్టణం పక్కన ఉన్న ఖాస్‌మహల్ సిఐఎస్ఎఫ్ క్యాంపు మీద 2007 ఏప్రిల్ 7న పిఎల్‌జిఏ దాడి చేసింది. పెరుగుతున్న శత్రు దూకుడుతనాన్ని దెబ్బతీసి, ఆయుధాలు స్వాధీనం చేసుకునే లక్ష్యంతో ఈ రెయిడ్ నిర్వహించింది. ఇందులో నలుగురు పోలీసులు చావగా, 7 గురు గాయపడ్డారు. శత్రువుతో హోరాహోరీ పోరాడుతూ కామ్రేడ్స్ పునీత్ గంజూ (ప్రదీప్-సాక్ ఇన్‌స్ట్రక్టర్), నిర్మల్ (పిఎల్‌జిఏ సభ్యుడు) అమరులయ్యారు. పిఎల్‌జిఏ పైనుంచి వచ్చిన ఆదేశాలకు అంటిపెట్టుకొని సైనిక టెక్నిక్‌లను ప్రయోగిస్తూ, తెలివితేటలతో తమ శక్తిని వినియోగిస్తూ ఖాస్‌మహల్

## రాణిబోదిలి దాడిని విజయవంతం చేసిన భారత మావోయిస్టులకు ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ తరపున వందనాలు!

సి.పి.ఐ. (మావోయిస్టు), భారత ఎర్రపోరాట యోధులు అభివృద్ధి నిరోధక, ఫాసిస్టు భారత రాజ్య బలగాలకు వ్యతిరేకంగా 2007 మార్చి 15న రాణిబోదిలి ఎత్తుగడల ఎదురుదాడిని విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ అభినందనలు, వందనాలు తెలియజేసింది. భారత మావోయిస్టు విప్లవ యోధులు మధ్య భారతంలోని ఛత్తీస్‌గఢ్‌లో ఒక భద్రతా బేస్‌క్యాంపుపై విజయవంతంగా దాడి చేశారు. ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ (సిపిపి) అధికార ప్రతినిధి గ్రెగొరియో రోసల్ (2011 జూన్ 22న అమరుడయ్యాడు), సిపిపి, నూతన ప్రజాసైన్యం (ఎన్‌పిఏ), ఫిలిపైన్స్ విప్లవోద్యమం మరియు ఫిలిపినో ప్రజల తరపున సిపిఐ (మావోయిస్టు)ను, దాని నేతృత్వంలోని ఎర్ర పోరాటయోధులను అభినందిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశాడు. విజయవంతమైన ఈ ఎత్తుగడల దాడి "ఫిలిప్పైన్స్‌లో సామ్రాజ్యవాదం, భూస్వామ్యం, ఫాసిస్టు పాలన అంతానికి ప్రజాయుద్ధం సాగిస్తున్న మాకు నిజంగా ఎంతో ఉత్తేజకరంగా ఉంది'' అని అభినందించాడు.

"సిపిఐ (మావోయిస్టు) నాయకత్వంలోని ఎర్రపోరాటయోధులు పెద్దసంఖ్యలో ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా రాణిబోదిలి గ్రామంలో ఒక బేస్‌క్యాంపుపై దాడి చేశారు. కనీసం 75 మంది పోలీసులు ఉన్న బేస్‌క్యాంపును వారు సునాయాసంగా తన నియంత్రణ కిందికి తెచ్చుకొని పెద్దమొత్తంలో రైఫిళ్లు, యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. భీకర పోరాటంలో 16 మంది రాష్ట్ర పోలీసు బలగాలు, 37 మంది ఎస్‌పిఓలతో సహా 50 మందికి పైగా పోలీసులను అధికారులను వారు నిర్మూలించారు. పెద్దమొత్తంలో స్వాధీనం చేసుకున్న ఈ ఆయుధాల ద్వారా, ప్రజాయుద్ధంలో భాగస్వాములయ్యేందుకు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న మరింత మంది భారత ప్రజలను సాయుధం చేసేందుకు, వారిని ఎర్రపోరాట యోధులుగా మార్చేందుకు తోడ్పడుతుంది'' అని రోసల్ అన్నాడు.

"భారతదేశంలో ఉనికిలో ఉన్న వెనుకబడిన, అభివృద్ధి నిరోధక అర్ధభూస్వామ్య పాలనను ధ్వంసం చేసేందుకు, శతాబ్దాలుగా ఉన్న ప్రజల్ని దోపిడీ పీడనలకు గురిచేస్తున్న వ్యవస్థ అంతానికై పోరాడుతున్న విశాల భారత ప్రజారాశులు ఈ సందర్భంగా తప్పకుండా విజయోత్సవం జరుపుకుంటారు.

పేద, భూమిలేని రైతుల, ఇతర నిరుపేద భారత ప్రజారాశుల హక్కులకై, సంక్షేమానికై అంకితమై పోరాడుతున్న సిపిఐ (మావోయిస్టు), దాని ఎర్రసైన్యం ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని అనేక జిల్లాల్లో పట్టు సాధిస్తున్నాయి. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉండగా 14 రాష్ట్రాల్లో అవి కార్యకలాపాలు సాగిస్తూ, ఉపఖండంలోని విశాల మధ్య, తూర్పు, దక్షిణ ప్రాంతాలను కవర్ చేస్తున్నాయి'' అని ఆయన పేర్కొన్నాడు.

క్యాంపును పూర్తిగా స్వాధీనం చేసుకుంది. ఈ చర్య మూడున్నర గంటల పాటు సాగింది. బొకారో పట్టణానికి, బొకారో థర్మల్ కంపెనీకి ఆనుకున్న వున్న ఖాస్‌మహల్‌లో ఈ దాడి జరగడంతో పోలీసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. 2006 డిసెంబర్ 2న పిఎల్‌జిఏ నిర్వహించిన టూ-మ్యాన్ ఆంబుష్‌లో 13 మంది శత్రు ఎస్‌టిఎఫ్ బలగాలు మట్టిగరిచి, 5 గురు గాయపడిన ఘటన నీలినీడలు ఇంకా వీడకపోవడమే ఇందుకు కారణం. దాడి జరిగిన 3 గంటల తర్వాతే క్యాంపును చుట్టుముట్టి కాల్పులు జరుపుతూ పోలీసులు లోపలికి ప్రవేశించారు.

ఖాస్‌మహల్ పోలీసులు అక్కడి బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికులపై, జులుం చలాయించేవారు. కొట్టడం, తప్పుడు కేసులు బనాయించడం, సైకిళ్లు ధ్వంసం చేయడం, మహిళలపై అత్యాచారాలు మామూలు అయిపోవడంతో వారిపై ప్రజల్లో తీవ్రమైన కసి ఉంది. ఈ నేపథ్యంలో దాడి విజయవంతం కావడం కార్మికులపై మంచి ప్రభావాన్ని వేసింది. ఈ చర్య పిఎల్‌జిఏ శక్తిని చాటిన ఒక ముందడుగు కాగా, పోలీసులకు, ప్రభుత్వానికి గట్టిదెబ్బ.

### మిచ్‌మోడ్ ఆంబుష్

దండకారణ్యంలోని ఉత్తర బస్తర్ డివిజన్ దుర్గ్‌కొందల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2007 ఏప్రిల్ 21న పఖంజూర్‌కు గస్తీకి వచ్చిన పోలీసులు తిరిగి దుర్గ్‌కొందల్‌కు ఒక మినీ బస్సులో బయలుదేరారు. మిచ్‌మోడ్ గ్రామ సమీపంలో మాటుగాసిన పిఎల్‌జిఏ బలగాలు మందుపాతర్లతో మినీ బస్సును పేల్చివేశాయి. చుట్టుముట్టి కాల్పులు సాగించాయి. ఈ దాడిలో 5 గురు పోలీసులు చావగా, మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు.

### కుదురు డెలిబరేట్ ఆంబుష్

దండకారణ్యంలోని బస్తర్ జిల్లా మర్దపాల్, కుదురు మట్టి రోడ్డుపై కుదురు గుట్టల వద్ద క్రాక్ కమాండో గ్రూపు బలగాలపై 2007 మే 28న పిఎల్‌జిఏ బలగాలు నిర్వహించిన ఒక వీరోచితమైన ఆంబుష్‌లో ఒక ఏఎస్ఐ, ఒక హెడ్‌కానిస్టేబుల్, 7 గురు కానిస్టేబుళ్లతో కలిసి మొత్తం 9 మంది మట్టిగరవగా, ముగ్గురు పోలీసులు గాయపడి సరెండరయ్యారు. వీరి వద్ద నుండి ఏకె-47-3, ఎస్ఎల్ఆర్-7, ఇన్సాస్-1, 9 ఎంఎం పిస్టల్-1, 2'' మోర్టార్-1 కలిసి మొత్తం 13 ఆయుధాలు, 611 తూటాలు, గ్రెనేడ్లు-11 తదితర సామగ్రి స్వాధీనమయ్యాయి. వివిధ విన్యాసాలు సాగిస్తూ సమన్వయంతో ఫైరింగ్, ఏరియా వెపన్స్, పెట్రోల్ బాంబుల ద్వారా శత్రువును నిర్మూలించి ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంలో మరికొంత అనుభవాన్ని ఈ ఆంబుష్ అందించింది. దక్షిణ రీజియన్‌లో విరుచుకుపడుతున్న శత్రుదాడులను మళ్లించడానికి కొంత ఉ

## 'ఆపరేషన్ దమన్ బ్రేక్' - రాజ్‌పూర్-బఘేలా షార్ట్ సర్‌ప్రైజ్ జంట రెయిడ్లు

బీహార్‌లోని రోహతాస్ జిల్లా నాసిరిగంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజ్‌పూర్, నోఖా పోలీస్‌స్టేషన్ పరిధిలోని బఘేలా ఔట్‌పోస్టులపై 2007 జూన్ 30న పిఎల్‌జిఏ బలగాలు షార్ట్ సర్‌ప్రైజ్‌గా జంట రెయిడ్లు నిర్వహించాయి. ఇందులో 5 గురు పోలీసులు చావగా, ఇద్దరు గాయపడ్డారు. రెయిడ్ సన్నాహాల్లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ పోలీసులు మట్టిగరిచారు. ఈ రెయిడ్‌లో 0.303-6, ఎస్ఎంజి-3, ఎస్ఎల్ఆర్-3, ఇన్‌సాస్-2, పిస్టల్-7, 0.315-25, డిబిబిఎల్, మస్కట్లు కలిపి మొత్తం 46 ఆయుధాలు, 333 తూటాలు స్వాధీనమయ్యాయి. రాజ్‌పూర్ రెయిడ్‌లో జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ అరుణ్ అమరుడయ్యాడు. రెయిడ్ అనంతరం జరిగిన ఎన్‌కౌంటర్‌లో రెయిడ్‌లో స్వాధీనం చేసుకున్న 0.315, డిబిబిఎల్, పిస్టల్లు కలిపి మొత్తం 30 తుపాకులు తిరిగి శత్రు స్వాధీనమయ్యాయి. అంతేకాక మన బలగాలు 30.06-1, 0.303-3, కార్బైన్-1, గ్రెనేడ్-8 ఇతర సామగ్రి పోగొట్టుకున్నాయి.

రోహతాస్, ఔరంగాబాద్ జిల్లాల్లో భూస్వాములకు (రణవీర్ సేన) వ్యతిరేకంగా పెద్ద పోరాటాలు చేసిన చరిత్ర మన పార్టీకి ఉంది. రెయిడ్ అనంతరం మైదాన ప్రాంతంలో పట్టపగలు 7 గంటల పాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో పిఎల్‌జిఏ గెరిల్లాలు సింహాల్లా శత్రువుతో తలపడ్డారు. వేలాది పోలీసులు చుట్టిముట్టినప్పటికీ ఏమీ చేయలేకపోయారు. ఈ వార్త విన్న విప్లవ ప్రజానీకం, సానుభూతిపరుల ఆనందానికి అంతులేకుండా పోయింది. పిఎల్‌జిఏ విజయం ప్రజల విజయం అయ్యింది. ఈ రెయిడ్, ఎన్‌కౌంటర్‌తో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కంపించిపోయాయి. రాజకీయంగా, సైనికంగా మంచి ప్రభావాన్ని వేసింది. పిఎల్‌జిఏ బలగాలకు మంచి, మెరుగైన అనుభవాన్ని అందించింది.

## ఉర్పల్‌మెట్ట ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా కుంట ప్రాంతంలో ఉర్పలమెట్ట వద్ద 2007 జూలై 9న కంపెనీ స్థాయిలో పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక సాహసోపేతమైన ఆంబుష్‌లో 24 మంది పోలీసులు మట్టిగరిచారు. దండకారణ్యంలో సాగుతున్న ప్రజాయుద్ధంలో ఇది ఒక ప్రముఖమైన ఘటన. ఈ ఘటనలో వీరోచితంగా పోరాడుతూ మన ప్రియతమ కామ్రేడ్ దూలాల్ అమరుడయ్యాడు.

నిజానికి ఆ ఘటన కోసం ముందుగా ఎటువంటి పథకమూ పిఎల్‌జిఏ రూపొందించుకున్నది లేదు. శత్రు బలగాలు ఏరియాలోకి వస్తే దాడి చేయాలని సాధారణ పథకం మాత్రమే ఉండింది. ఇందుకోసం మరో చోట పిఎల్‌జిఏ కంపెనీ తన మకాం వేసి ఉంది. ఆ రోజు ఉదయం ఎర్రబోరు క్యాంపు పోలీసులు మారాయిగూడ గ్రామం మీద దాడి చేశారు. ఇళ్లు తగులబెట్టారు. ఈ వార్త ఈ గ్రామానికి గంటన్నర దూరంలో వున్న పిఎల్‌జిఏ కంపెనీకి చేరింది. వెంటనే అది ప్రజలను, గ్రామాన్ని రక్షించడం కోసం గంటన్నర దూరం పరుగెత్తుకుంటూ వెళ్లి శత్రువు బలగాలు ఉన్న చోటికి చేరుకుంది. పోలీసులు తమ దహనకాండ, లూటీని పూర్తి చేసుకొని అప్పుడే వెనక్కు మళ్లుతున్నారు. ఆ సమయంలో పిఎల్‌జిఏ ఎర్రపోరాటయోధులు వారిని రెండు వైపుల నుండి చుట్టుముట్టి దాడి చేశారు. పోలీసులు కూడా గట్టిగానే ప్రతిఘటించారు. మోర్టార్ షెల్లింగ్ చేశారు. అయితే పిఎల్‌జిఏ కాల్పులకు భయపడి కొందరు పోలీసులు పారిపోసాగారు. కాని, పోలీసుల ఫైరింగ్‌ను ఏమాత్రం ఖాతరు చేయకుండా మన వీర పిఎల్‌జిఏ యోధులు ఫైర్ అండ్ మూవ్‌మెంట్‌లో దాదాపు పోలీసుల దగ్గర దాకా అడ్వాన్స్ అయ్యారు. గురిచూసి పోలీసులపై కాల్పులు జరిపారు. ఇది శత్రువుకు భారీ నష్టం కలిగించింది. తూటాలను పొదుపు చేయడం కోసం కొంతమంది కామ్రేడ్స్ పోలీసుల మీద పడి సాంప్రదాయ ఆయుధాలతో నిర్మూలించారు. ఈ సమయంలోనే కంపెనీ-3 సభ్యుడు కా.దూలాల్ తలలో తూటా పడింది. అతనప్పుడు పోలీసులకు 5 గజాల దూరంలోనే ఉన్నాడు. అక్కడే అమరుడయ్యాడు. అప్పటికి పోరాటం ముగింపుకు వచ్చింది. కా.దూలాల్ అమరత్వం చూసిన కామ్రేడ్స్ కసితో మరింత సాహసంతో పోరాడారు. తీవ్రమైన పోరాటం తర్వాత చచ్చిన పోలీసుల దగ్గర ఉన్న ఆయుధాలన్నింటినీ గుంజుకున్నారు. అనంతరం అమరుడు కామ్రేడ్ దూలాల్‌కు మూడు గ్రామాల ప్రజల సమక్షంలో విప్లవ సాంప్రదాయాలతో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు.

దాదాపు రెండేళ్లుగా దండకారణ్యంలో విప్లవోద్యమాన్ని తుదముట్టేందుకు సాగుతున్న విప్లవ ప్రతీఘాతుక 'సల్వాజుడుం' అభియాన్‌కు ఈ చర్య ధీటైన జవాబుగా నిలిచింది. మారాయిగూడా గ్రామ ప్రజల మీద దాడి చేసి విధ్వంకాండకు దిగిన పోలీసులు, పారామిలటరీ బలగాలు, ఎస్‌పిఓలకు ఈ ఘటన ద్వారా పిఎల్‌జిఏ గట్టి గుణపాఠం చెప్పింది. దీని ద్వారా ప్రజలను రక్షించే ప్రజాసైన్యంగా పిఎల్‌జిఏ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసింది. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా విప్లవ ప్రజలలో ఆనందం ఉరకలు వేసింది. ఈ కొత్త అనుభవం దేశవ్యాప్తంగా పిఎల్‌జిఏ బలగాల్లో ఉత్సాహాన్ని నింపింది. సరైన కమాండింగ్, ఫైర్ అండ్ మూవ్‌మెంట్, యుద్ధ కళ, ఆక్యురేట్ షూటింగ్, చివరి ఊపిరి వరకూ పోరాడాలనే అనన్య పోరాట దీక్ష, దృఢసంకల్పం ఉంటే ఇలాంటి పెద్ద విజయాలు సాధించగలమనే విశ్వాసాన్ని కల్పించింది. ఈ దాడి ఒక నూతన ఆదర్శాన్ని ముందుకు తెచ్చింది.

ఈ దాడిలో ఏకె-47-8, ఎల్ఎంజి-3, ఇన్‌సాస్-4, ఎస్ఎల్ఆర్-1, 0.303-4, 2'' మోర్టార్-1, గ్రెనేడ్లు-6, మోర్టార్ షెల్స్-3 తూటాలు-1206 తదితర సామగ్రి పిఎల్‌జిఏ స్వాధీనమయ్యాయి.

## తోంగూడ ఆంబుష్

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా పామేడ్ ఏరియాలో 2007 నవంబర్ 2న తోంగూడ గ్రామం వద్ద కాలినడకన వస్తున్న పోలీసులపై పిఎల్‌జిఏ చేసిన వీరోచితమైన దాడిలో 11 మంది పోలీసులు మట్టిగరిచారు. 11 ఆయుధాలను (ఏకె-47-1, ఎస్ఎల్ఆర్-2, ఇన్‌సాస్-5, 0.303-2, ఎల్ఎంజి-1), 997 తూటాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తమ నిత్యావసర వస్తువులు, ఇతర అవసరాల కోసం చర్ల (ఆంధ్రప్రదేశ్) పట్టణానికి వెళ్లి వస్తూ వుంటారు. ఈ విధంగా వెళ్లి వచ్చే బ్యాచ్‌పై ఒక పథకం ప్రకారం పిఎల్‌జిఏ ప్రధాన బలగాలు ఈ దాడిని విజయవంతంగా నిర్వహించాయి.

పయోగపడింది. శత్రు కదలికలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో మన బలగాలను ముందుగా మోహరించడం ద్వారా శత్రువును దెబ్బతీయ గలిగారు.

### పాములవాయ-2 ఆంబుష్

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లాలో గంగలూరు రోడ్డు ఓపెనింగ్ పార్టీపై బీజాపూర్‌కు కేవలం 5 కి.మీ. దూరంలోనే 2007 అక్టోబర్ 29న పిఎల్‌జిఏ దాడి చేసింది. ఇందులో ఐదుగురు ఎస్‌పిఓలు చావగా, మరో ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. 5 ఆయుధాలను పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

### చిల్కారీ దాడి

ఝార్ఖండ్‌లో మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండీ తమ్ముడు, నాగరిక్ సురక్షా సమితి (నాసుస్) నాయకుడు నూనీలాల్ మారండీ మీద, నాసుస్ గూండాల మీద 2007 అక్టోబర్ 28న పిఎల్‌జిఏ వీరోచితంగా దాడి చేసింది. అర్ధరాత్రి జరిగిన ఈ దాడిలో నూనీలాల్ తృటిలో తప్పించుకోగా, బాబూలాల్ మరాండీ కొడుకుతో సహా 10 మంది గూండాలు మట్టిగరిచారు.

### బండ-1 ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా కుంట ఏరియాలో 2007 నవంబర్ 29న బండ-ముర్లిగూడ గ్రామాల మధ్య ఒక పోలీసు వాహనాన్ని పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. బండ క్యాంపు పోలీసులు కుంట పట్టణంలో నిత్యావసర వస్తువులు తీసుకొని ఒక ప్రైవేట్ జీపులో బండ క్యాంపుకు వాపస్ వస్తుండగా పిఎల్‌జిఏ అత్యంత సర్‌ప్రైజ్‌గా ఈ దాడి చేసింది. పేలుడు ప్రభావంతో వాహనం పూర్తిగా ధ్వంసం అయిపోగా అందులో ప్రయాణిస్తున్న 8 మంది క్రూరమైన మిజో పోలీసు జవాన్లు కుక్కచావు చచ్చారు. 10 ఆయుధాలను పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

### కద్‌మా ఎన్‌కౌంటర్‌లో కమాండెంట్‌తో సహా నలుగురు సిఆర్‌పిఎఫ్ పోలీసులను నిర్మూలించిన పిఎల్‌జిఏ ప్లాటూన్

ఉత్తర బీహార్‌లోని శివహర్ జిల్లా లక్ష్మీనియా గ్రామంలో 2007 డిసెంబర్ 19న పిఎల్‌జిఏ మకాం వేసిన విషయం ఒక కోవర్టు ద్వారా తెలుసుకున్న శత్రువు మధుబన్, శివహర్ జిల్లా కేంద్రాల నుంచి రెండు సిఆర్‌పిఎఫ్ కంపెనీలను, పతాహీ పోలీస్‌స్టేషన్‌లోని సివిల్,

## తాడిమెట్ల-1 ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా చింతగుప్ప పోలీస్‌స్టేషన్ సమీపంలో తాడిమెట్ల గ్రామం వద్ద 2007 ఆగస్టు 29న జరిగిన ఒక సాహసోపేతమైన ఆంబుష్‌లో 12 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు మట్టిగరిచారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మిగిలినవారు ప్రాణభయంతో బతుకు జీవుడా అంటూ కాలికి బుద్ధి చెప్పారు. ఇందులో శత్రు బలగాల నుంచి 9 తుపాకులను (ఏకె-1, ఎస్ఎల్ఆర్-6, ఎల్ఎంజి-1, మోర్టార్-1) పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

శత్రు సప్లైలను దెబ్బతీసే లక్ష్యంతో వేయిమందికి పైగా ప్రజా మిలీషియా బలగాలు, ప్రజలు కదిలి చింతల్‌నార్-చింతగుప్ప, జేగురుగొండా-ఆరన్‌పూర్ రోడ్లను కొన్ని డజన్ల చోట్ల తవ్విపోశారు. ఈ సమాచారం తెలిసిన పోలీసులు చింతగుప్ప సల్వాజుడుం శిబిరంలో వున్న ప్రజలను బలవంతంగా తీసుకొచ్చి రోడ్డు రిపేరింగ్ ప్రారంభించారు. శత్రు రోడ్ ఓపెనింగ్ పార్టీని దెబ్బతీయాలనీ, వీలైతే ఆయుధాలు స్వాధీనం చేసుకోవాలనే లక్ష్యంతో పిఎల్‌జిఏ ప్రధాన బలగాలు ఆ ప్రదేశానికి చేరుకున్నాయి. శత్రు సమాచారం తెలుసుకునేందుకు వెళ్లిన ప్రజా మిలీషియాను చూసి కొంతమంది పోలీసులు వారి వెంటపడ్డారు. మిలీషియా కామ్రేడ్స్ పిఎల్‌జిఏ బలగాలు వున్న ప్రదేశానికి చేరుకునే సరికి వారిపై పోలీసులు ఫైరింగ్ కూడా ప్రారంభించారు. అయితే అక్కడ పిఎల్‌జిఏ బలగాలు తమపై దాడి కోసం తయారుగా వున్న విషయం పోలీసులకు తెలియదు. మిలీషియా కామ్రేడ్స్‌లో వున్న ఒక మహిళా కామ్రేడ్ కాలు పరిగెత్తే క్రమంలో బురదలో ఇరుక్కుపోయింది. ఆమెను పట్టుకునేందుకు పోలీసులు దగ్గర దాకా వచ్చారు.

విషయాన్ని గమనిస్తున్న పిఎల్‌జిఏ బలగాలు కమాండర్ కాషన్‌తో పోలీసులపై సర్‌ప్రైజ్‌గా దాడి చేశాయి. పోలీసులు అప్పటికే ఫైరింగ్ చేస్తూ వస్తున్నప్పటికీ ఈ సర్‌ప్రైజ్ దాడి వారు ఊహించనిది. పిఎల్‌జిఏ మొదటి అస్సాల్ట్‌లోనే కొంతమంది పోలీసులు చావగా, మిలిగిన పోలీసులను పిఎల్‌జిఏ చుట్టుముట్టింది. ఇరుపక్షాల మధ్య హోరాహోరీ సమరం జరిగింది. మొదట్లోనే చొరవ తన చేతిలోకి తీసుకోవడం వల్ల పిఎల్‌జిఏ చేతిలో పోలీసులే నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. అయితే ఈ సమరంలో కొంతమంది పిఎల్‌జిఏ కామ్రేడ్స్ కూడా గాయపడ్డారు.

## బట్టిగూడ ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా కిష్టారం-గొల్లపల్లి పోలీస్‌స్టేషన్ల మధ్య బట్టిగూడ గ్రామం సమీపంలో 2007 డిసెంబర్ 20న నిర్వహించిన ఒక వీరోచితమైన ఆంబుష్‌లో 8 మంది సిఏఎఫ్, నలుగురు జిల్లా రిజర్వు పోలీసులను పిఎల్‌జిఏ నిర్మూలించింది. 12 ఆయుధాలను (ఏకె-1, ఎస్ఎల్ఆర్-11), 368 తూటాలను స్వాధీనం చేసుకుంది. ఈ దాడిలో శత్రు బలగాలతో వీరోచితంగా పోరాడుతూ కంపెనీ-3లోని సెక్షన్ కమాండర్ కామ్రేడ్ బామన్, సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ సుక్కు, ప్లాటూన్ సభ్యుడు కామ్రేడ్ ఉంగాల్ అమరులయ్యారు.

ప్రత్యేకించి, కంపెనీ-3 ఆధ్వర్యంలో జరిగిన ఉర్పల్‌మెట్ట, తాడిమెట్ల-1, తోంగూడ, గొల్లపల్లి-బట్టిగూడ ఆంబుష్‌లలో అమలు చేసిన ఎత్తుగడలలో పిఎల్‌జిఏ నూతన అనుభవాలను సాధించింది. శత్రు నిర్మూలనా లక్ష్యంతో సాగిన ఈ నాలుగు సమరాలలో శత్రువును చుట్టిముట్టి దాడి చేయడంలో, దాడి చేసేందుకు సాగించిన విన్యాసాల్లో, అందులో భాగంగా సాగించిన ఫైర్ అండ్ మూవ్‌మెంట్‌లో, మైన్లపై ఆధారపడకుండా తూటాల ద్వారానే శత్రువుకు దగ్గరగా వెళ్లి నిర్మూలించడం (సిక్యూబి ఎత్తుగడలను అనుసరించడం)లో, కమాండింగ్‌లో, ఎలాంటి టెర్రయిన్‌లో అయినా ఆంబుష్‌లు నిర్వహించడంలో విజయవంతం అయ్యి పిఎల్‌జిఏ బలగాలకు ఒక నమూనాగా నిలిచాయి.

ఎస్ఏపి, బిఎంపి బలగాలను కలుపుకొని గ్రామాన్ని చుట్టుముట్టాడు. శత్రు సమాచారం పిఎల్‌జిఏ ప్లాటూన్‌కు చేరింది. గ్రామానికి తూర్పు దిశలో బక్‌వా నది పారుతుంటుంది. వెంటనే పిఎల్‌జిఏ గెరిల్లాలు ఈ నదిని కవర్‌గా చేసుకొని దక్షిణ దిశలో సుమారు 5-7 కి.మీ. రిట్రీట్ అయ్యింది. పోలీసు బలగాలు గెరిల్లాల వెంటపడి కద్‌మా గ్రామం వరకూ వచ్చాయి. అక్కడ పిఎల్‌జిఏ ప్లాటూన్ మంచి కవర్లు వున్న చోట పొజిషన్లు తీసుకొని శత్రువు కోసం మాటుగాసింది. పోలీసులు నది దాటి రాకుండా, నది మీద వున్న వంతెన వద్ద 'ఏ' సెక్షన్ పొజిషన్లు తీసుకుంది. నది మీద వెదురుతో తయారు చేసిన మరొక వంతెన నుంచి దాటివస్తే దెబ్బతీసేందుకు 'బి' సెక్షన్ పొజిషన్లు తీసుకుంది. మనం పొజిషన్లు తీసుకున్న విషయం పోలీసులకు అర్థమై నదిని దాటలేదు. అయితే మోటార్‌సైకిళ్లపై మనల్ని వెంటాడుతూ వచ్చిన సిఆర్‌పిఎఫ్ కమాండెంట్, మరో ముగ్గురు పోలీసులు వెదురు వంతెనను దాటి, 'ఏ', 'బి' సెక్షన్ల మధ్యకు చొరబడి ఫైరింగ్ ప్రారంభించారు. 'ఏ' సెక్షన్ మీద కేంద్రీకరించారు. 'ఏ' సెక్షన్ ధీటుగా సమాధానం చెప్పింది. ఇరుపక్షాల మధ్య భారీ యెత్తున ఫైరింగ్ జరిగింది. ఇందులో మొత్తం సిఆర్‌పిఎఫ్ కమాండెంట్, ముగ్గురు జవాన్లు ఒకరి వెంట మరొకరు కుప్పకూలారు. అప్పటికి చీకటి కావడంతో గెరిల్లాలు సురక్షితంగా రిట్రీట్ అయ్యారు. అనంతరం పోలీసులు పిచ్చెత్తి ఒక సానుభూతిపరుడిని హత్య గావించారు.

ఈ ఘటన శత్రువులో భయోత్పాతాన్ని సృష్టించింది. ప్రజల్లో మన పార్టీ పట్ల, పిఎల్‌జిఏ పట్ల విశ్వాసం పెరిగింది. శత్రు బలగాలకు ఆధునిక ఆయుధాలు, సంఖ్యాధిక్యత ఉన్నప్పటికీ సరియైన ఎత్తుగడలతో పోరాడితే వాటిని ఓడించవచ్చుననే విశ్వాసం పిఎల్‌జిఏ ఇనుమడించింది.

## శత్రు శిబిరంలో సాహసిక చర్య – దంతేవాడ జైల్ బ్రేక్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా జైలులోని విప్లవ రాజకీయ ఖైదీలు, సానుభూతి పరులు వెలుపల నుండి ఎటువంటి సహకారం లేకుండానే లోపల నుండే యావత్తు సాధారణ ఖైదీల మద్దతుతో తిరుగుబాటు చేసి జైలు గోడల్ని బద్దలుకొట్టారు. 2007 డిసెంబర్ 16న ఈ వీరోచిత ఘటన జరిగింది. దీనికి నాయకత్వం వహించిన టీములో ముఖ్యుడు కామ్రేడ్ కీర్తి (వర్గీస్) 2009 వేసవిలో ఏఓబి ప్రాంతంలో జరిగిన నాల్కో రెయిడ్‌లో శత్రువుతో అత్యంత సాహసంగా పోరాడుతూ నేలకొరిగాడు.

ఈ ఘటన జరిగింది ఎప్పుడో అర్ధరాత్రి కాదు. సాయంత్రం ఇంకా పొద్దుగూక్క ముందే అంటే 4:10 గంటలకు జరిగింది. జైలు పక్కనే పోలీసు క్వార్టర్స్, 2 కి.మీ.ల లోపు దూరంలోనే ఒక బెటాలియన్ సంఖ్యలో సిఆర్‌పిఎఫ్ హెడ్‌క్వార్టర్స్ వుంటాయి. జైలుకు చుట్టూ 15-20 అడుగుల ఎత్తున ప్రహరీ గోడ, రాకపోకలకు ఒక్కటే మెయిన్ గేట్ వుండి, అది 24 గంటలూ లాక్ చేసి వుంటుంది. ఖైదీలకు ఏడు బ్యారక్‌లు వుండగా ప్రతి బ్యారక్‌కు మళ్లీ ప్రహరీ గోడ, గేటు వుంటాయి. జైలులో మొత్తం 350-400 మంది ఖైదీలు వుండగా, అందులో 200 మంది నక్సలైట్ కేసులు వున్నవాళ్లే. వీళ్లలో చొరవ కలిగిన ఒక టీం నక్సలైట్ ఖైదీలతో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకొని అందరినీ ఒక్కతాటి మీదకి తీసుకొని వచ్చారు. జామీను ద్వారా బయటపడడం సాధ్యం కాదనీ, ఏదో ఒక రకంగా తప్పించుకోవాలనే అభిప్రాయం అందరిలో నెలకొనేందుకు ఇది తోడ్పడింది. జైలులో దుర్భరమైన తిండి, అనారోగ్యం, దుర్గంధంతో కూడిన జైలు పరిస్థితులు, కుటుంబాల నుంచి దూరంగా ఎంత కాలం వుండాలనే ఆలోచన మొదలైనవి ఇందుకు తోడ్పడ్డాయి. దీంతో ఆ టీం నాయకత్వంలో శత్రు బలహీనతలను లోతుగా పరిశీలించి, శత్రు బలహీనత మీద దెబ్బతీసి జైలు ఖైదీలు ఈ దాడిని విజయవంతం చేశారు. 6 ఆయుధాలను (ఇన్‌సాస్-1, 0.303-2, 0.410 మస్కట్-3) స్వాధీనం చేసుకొని 299 మంది ఖైదీలు జైలు నుంచి విముక్తి అయ్యారు. నిర్బంధం ప్రతిఘటనకు దారితీస్తుందని మరోసారి రుజువు చేశారు.

### 2007లో పశ్చిమబెంగాల్‌లో పిఎల్‌జిఏ దాడులు –24 ఆయుధాలు స్వాధీనం

ఆగస్టు మూడవ వారంలో నదియా, ముర్షిదాబాద్ జిల్లాలో మావోయిస్టు గెరిల్లాలు జరిపిన దాడిలో రెండు త్రీనాట్‌త్రీ రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అక్టోబర్‌లో ఒక ఇంటెలిజెన్స్‌పోలీసును ఖతం చేశారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో పిఎల్‌జిఏ చేసిన దాడుల్లో ఒక ఎస్ఎల్ఆర్, 3 డిబిబిఎల్ తుపాకులు స్వాధీనమయ్యాయి. మిద్నపూర్‌లో బస్‌లో ప్రయాణిస్తున్న పోలీసులపై దాడి చేసి 2 రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇతర దాడుల్లో 2 డిబిబిఎల్ తుపాకులు, 2 ఎస్‌బిబిఎల్ తుపాకులు, పురులియా జిల్లాలో ఒక జాతరలో 4 రైఫిళ్లు, ఒక రివాల్వర్ స్వాధీనమయ్యాయి. మొత్తం మీద ఈ ఒక్క సంవత్సరంలోనే 24 ఆయుధాలు పిఎల్‌జిఏ స్వాధీనమయ్యాయి.

## 2008

### రుషికుండ్ ఆంబుష్

బీహార్‌లోని ముంగేర్ జిల్లాలో బరియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2008 జనవరి 1న పర్యాటక స్థలమైన రుషికుండ్ వద్ద స్పెషల్ యాగ్జిలరీ పోలీసులపై (ఎస్ఏపి) పిఎల్‌జిఏ బలగాలు నిర్వహించిన సర్‌ప్రైజ్ దాడిలో నలుగురు పోలీసులు చావగా, నాలుగు ఆయుధాలు (ఏకె-47-2, ఇన్‌సాస్-1, ఎస్ఎల్ఆర్-1) స్వాధీనమయ్యాయి. దీంతో బీహార్‌లో హీరోలుగా చలామణి అవుతూ అహంకారంతో విర్రవీగే ఎస్ఏపి (సాప్) పోలీసులకు నూతన సంవత్సరాదిన దిమ్మదిరిగే దెబ్బతగిలింది.

### బేరవేడ ఆంబుష్

దండకారణ్యంలోని నారాయణపూర్ జిల్లా కుర్సనార్ క్యాంపు సమీపంలో బేరవేడ గ్రామం వద్ద 2008 ఫిబ్రవరి 2న పిఎల్‌జిఏ మూడు బలగాలు చేసిన దాడిలో సిఆర్‌పిఎఫ్ ఎస్ఐతో సహా నలుగురు పోలీసు జవాన్లు చచ్చారు. ఇందులో ఏకె-47-1, ఇన్‌సాస్-1, స్టెన్ కార్బైన్-2, తూటాలు-155, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు-2 తదితరములు పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

### దులూవాడీహ్‌లో ఒకే రోజు రెండు ఆపర్చునిటీ ఆంబుష్‌లు

ఝార్ఖండ్‌లోని గిరిడి జిల్లా పారస్‌నాథ్ అడవుల్లో పీర్‌టాండ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పిఎల్‌జిఏ బలగాల సమాచారం తెలుసుకున్న 150 మంది ఎస్‌టిఎఫ్, సిఆర్‌పిఎఫ్ పోలీసు బలగాలు ఎస్‌పి మురారీ లాల్‌మీనా, డిఎస్‌పి అమరంజన్ కిస్పోటా నేతృత్వంలో దాడికి బయలుదేరాయి. శత్రు బలగాల సమాచారం తెలుసుకున్న పిఎల్‌జిఏ బలగాలు చొరవను తమ చేతిలో తీసుకొని జిరూవాబేడా-దులూవాడీహ్ రోడ్డు వద్ద మాటుగాచి దాడి చేశాయి. ఈ దాడిలో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు మట్టిగరిచారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

చచ్చిన పోలీసుల శవాలను తీసుకొని వెనుదిరిగిన పోలీసు బలగాలపై పిపరాడీబేడా- సీతానాలా రోడ్డు వద్ద మాటుగాచి మరో దాడి నిర్వహించాయి. ఈ దాడిలో ముగ్గురు సిఆర్‌పిఎఫ్ జవాన్లు చావగా, 8 మంది పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. రిట్రీట్‌లో సైతం దాడి జరగడంతో శత్రు బలగాలు తీవ్ర భయాందోళనలకు గురయ్యాయి. తమను పిఎల్‌జిఏ బలగాలు చుట్టుముట్టడంతో పక్కనే గ్రామంలోకి పారిపోయి, తమ డ్రస్సులను విడిచిపెట్టి, ప్రజలను అడ్డం పెట్టుకొని రాత్రి 12 గంటల వరకూ ఇళ్లలోనే వణుకుతూ ఉండిపోయారు. పిఎల్‌జిఏ బలగాలు రిట్రీట్ అయి వెళ్లిన తర్వాత, మేరూ క్యాంపు నుండి మూడు కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు వచ్చిన తర్వాతే పోలీసులు బతుకు జీవుడా అంటూ వెనక్కు మళ్లారు. ఇది ఇలా వుండగా మరొక పిఎల్‌జిఏ యూనిట్ రాత్రి 11 గంటలకు పీర్‌టాండ్ పోలీస్‌స్టేషన్ ప్రహరీగోడను మందుపాతర్లతో పేల్చివేయగా, సెంట్రీలో వున్న పోలీసు జవాను ముక్కు తెగి నేలరాలింది. పరంపరగా జరిగిన ఈ ఘటనలతో పిచ్చెత్తిన పోలీసులు కరూవా ఇచాటాండ్ గ్రామంలో రతీ ముర్మూ (45), పిపరాడీహ్‌లో మానే మరాండీ (60) అనే రైతులను పట్టుకొని హత్య గావించి, ఇద్దరు నక్సలైట్లను ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టామని జబ్బ చరుచుకున్నారు. ఒకే రోజు పిఎల్‌జిఏ నిర్వహించిన ఈ చర్యలు విప్లవ ప్రజానీకాన్ని రాజకీయంగా ప్రభావితం చేశాయి.

### తడ్‌కేల్ ఆంబుష్

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా భైరంగఢ్ ఏరియాలో మిర్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తడ్‌కేల్ గ్రామం వద్ద 2008 ఫిబ్రవరి 18న కాలినడకన వస్తున్న సిఆర్‌పిఎఫ్, ఎస్‌పిఓ బలగాలపై పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక సాహసిక ఆంబుష్‌లో 6 గురు సిఆర్‌పిఎఫ్ పోలీసులు చావగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఇందులో ఏకె-3, ఎస్ఎల్ఆర్-1, ఇన్‌సాస్-1, 2'' మోర్టార్-1, 187 తూటాలు తదితరములు పిఎల్‌జిఏ స్వాధీనమయ్యాయి. పిఎల్‌జిఏ కంపెనీ కేంద్రంగా జరిగిన ఈ చర్యలో సెకండరీ, పునాది బలగాలు కూడా పాల్గొన్నాయి. ఈ దాడిలో శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ కంపెనీ-2 కమాండర్ కామ్రేడ్ మధు, కంపెనీ-2 డిప్యూటీ కమాండర్ కామ్రేడ్ బద్రు, సెక్షన్ కమాండర్ కామ్రేడ్ అయితూ, సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ నందాల్, కంపెనీ-2 సభ్యురాలు శాంతి, కమాండర్ గార్డు కామ్రేడ్ పవన్‌లు అమరులయ్యారు.

### మహామాయ పేలుడు పదార్థాల స్వాధీనం

దండకారణ్యంలోని దుర్గ్ జిల్లా దల్లీ-రాజ్‌హరా పట్టణానికి దగ్గరలో ఉన్న మహామాయ గనులపై 2008 మార్చి 27న పిఎల్‌జిఏ బలగాలు దాడి చేసి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. 2006లో బైలడిల్లాలో ఎన్ఎండిసి జెలిటిన్ మాగజైన్‌పై పిఎల్‌జిఏ దాడి తర్వాత మహామాయ గనుల వద్ద పేలుడు పదార్థాలను నిల్వ చేయకుండా, ప్రతిరోజూ వాహనంలో అవసరమైనంత మెటీరియల్‌ను తీసుకొచ్చి పేల్చి వెళ్లిపోతున్నారు. సరిగ్గా అలా వాహనం వచ్చే సమయానికి పిఎల్‌జిఏ గెరిల్లాలు మాటుగాచి దాన్ని చుట్టుముట్టి అందులోని సుమారు 20 క్వింటాళ్ల జెలిటిన్‌ను, ఇతర పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## నయాగఢ్ ఆపరేషన్ – 'ఆపరేషన్ రోప్‌వే'

2008 ఫిబ్రవరి 15. భారత విప్లవోద్యమ చరిత్రలో నిలిచిపోతుంది. శత్రువుపై ఒక భారీ ఎత్తుగడల ఎదురుదాడిని నిర్వహించి, ఒక వేయి పైగా ఆయుధాలు, ఒక లక్షకు పైగా తూటాలు స్వాధీనం చేసుకొని, భారతదేశంలో సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధంలో ఒక నూతన అధ్యాయాన్ని పిఎల్‌జిఏ ఎర్ర అక్షరాలతో లిఖించింది. ఇది భారతదేశంలో సిపిఐ (మావోయిస్టు) నాయకత్వంలో సాగుతున్న ప్రజాయుద్ధంలో ఒక ముందడుగును సూచిస్తుంది. పిఎల్‌జిఏను పిఎల్ఏ పరివర్తన చెందే దిశలో ఇది ఒక మైలురాయి. ఒడిషా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌కు కేవలం 84 కి.మీ.ల దూరంలో వున్న నయాగఢ్ జిల్లా కేంద్రంపై, దాని చుట్టుపట్ల వున్న ఆరు టార్గెట్లపై (1. జిల్లా ఆయుధాగారం, నయాగడ టౌన్ పోలీస్‌స్టేషన్ 2. పోలీసు ట్రైనింగ్ స్కూల్, దాని ఆయుధాగారం 3. మహిపూర్ అవుట్‌పోస్టు, 4. నువాగావ్ 5. దస్‌పల్లా 6. గల్లేరి పోలీస్‌స్టేషన్లు) సాహసిక పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలు శత్రువు వూహించని రీతిలో దాడిచేసి మొత్తం భారత పాలకవర్గాలను ఒక కుదుపు కుదిపాయి. సిపిఐ (మావోయిస్టు)కు చెందిన సెంట్రల్ మిలటరీ కమీషన్ (సిఎంసి) నిర్దేశంలో, సెంట్రల్ రీజినల్ కమాండ్ (సిఆర్‌సి), ఈస్టర్న్ రీజినల్ కమాండ్ (ఈఆర్‌సి)ల సంయుక్త నాయకత్వంలో ఏఓబి ఎస్‌జడ్‌సి, ఒడిషా ఎస్ఓసిల పూర్తి సహకారంతో, బీహార్-ఝార్ఖండ్ ఎస్ఏసి భాగస్వామ్యంతో, విశాలమైన ఒడిషా పీడిత ప్రజల క్రియాశీల మద్దతుతోనే ఈ ఆపరేషన్ నిర్వహించడం సాధ్యమైంది. ఈ ఆపరేషన్‌లో కొన్ని గంటల పాటు నయాగడ జిల్లా కేంద్రాన్ని పిఎల్‌జిఏ బలగాలు తమ అదుపులోకి తీసుకున్నాయి. ఇందుకోసం శత్రు అదనపు బలగాలు వచ్చే అవకాశం వున్న రోడ్లపైన ఆంబుష్ పార్టీలను మోహరించాయి.

నయాగడ ఎదురుదాడి ఆపరేషన్ పిఎల్‌జిఏకు రాజకీయంగా, సైనికంగా, లాజిస్టికల్‌పరంగా ఒక సవాల్ లాంటిది. ఈ దాడి కోసం సుదూరమైన దండకారణ్యం, ఏఓబి, బీహార్, ఝార్ఖండ్‌ల నుంచి వివిధ యూనిట్లను అత్యంత రహస్యంగా పిఎల్‌జిఏ సమీకరించింది. వందలాది కిలోమీటర్లు ప్రయాణిస్తూ, రహస్య పద్ధతుల్లోనే విశాల ప్రజారాశులతో తమ సంబంధాలను బలోపేతం చేసుకుంటూ ఒక రాజకీయ-సైనిక క్యాంపెయిన్‌గా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాల్సి వచ్చింది. ఈ విశాలమైన నూతన ప్రాంతంలో పరిచయంలేని ఎత్తైన పర్వతాలు, అడవులు, నదీనదాలతో కూడిన కఠిన టెర్రయిన్‌ను అర్థం చేసుకుంది. వివిధ భాషలు, సంస్కృతులు, ఆహారపుటలవాట్లు కలిగిన ప్రజలతో మమేకమవుతూ, వారి భాషను, సంస్కృతిని నేర్చుకుంటూ వారిని సమీకరించి చైతన్యపర్చింది. ఈ ఆపరేషన్‌కు ఈ ప్రజల మీద ఆధారపడే సన్నాహాలు చేసుకుంది. అడ్మినిస్ట్రేటివ్ స్థలంలో రిహార్సల్స్ పూర్తి చేసుకుని, అక్కడి నుంచి అత్యంత రహస్యంగా శత్రువు ఊహించని విధంగా 300 కి.మీ. దూరం ప్రయాణం చేసి అది ఈ ఆపరేషన్‌ను నిర్వహించింది.

పిఎల్‌జిఏ బలగాలు వ్యాన్లు, జీపులు, మోటారు సైకిళ్లపై సివిల్ బట్టలు ధరించి తమ టార్గెట్ల వద్దకు చేరుకున్నాయి. ప్రధాన టార్గెట్లయిన నయాగఢ్ జిల్లా ఆయుధాగారం, పోలీస్ ట్రైనింగ్ స్కూళ్లపై పిఎల్‌జిఏ అస్సాల్ట్ బ్యాచ్‌లు ఏకకాలంలో మెరుపు వేగంతో దాడి చేసి తమ అదుపులోకి తెచ్చుకున్నాయి. అదే సమయంలో నయాగడ జిల్లా ఎస్‌పి కుమార్ ఇంటిని చుట్టుముట్టి అతనిని బయటకు రాకుండా నిరోధించాయి. తన ప్రాణాల్ని అరచేత బట్టుకున్న ఎస్‌పి కనీసం తన బలగాలకు సమాచారాన్ని కూడా అందించలేకపోయాడు. మొత్తం ఆపరేషన్‌లో స్వల్ప ప్రతిఘటనతోనే చాలా వరకు పోలీసులు పిఎల్‌జిఏకు లొంగిపోయారు. మావోయిస్టు గెరిల్లాల హెచ్చరికలను ఖాతరు చేయకుండా కాల్పులకు దిగిన 14 మంది పోలీసులు ఆ ఆపరేషన్‌లో మట్టిగరిచారు. 10 మంది గాయపడ్డారు. అయితే ఆయుధాగారాల్లో అంచనాలకు మించి 1200కి పైగా ఆయుధాలు, 1 లక్ష 75 వేల తూటాలు వుండడంతో వాటిని స్వాధీనం చేసుకోవడానికి ఎక్కువ సమయమే పట్టింది. ఇది రిట్రీట్‌పై ప్రభావం చూపింది. అనుకున్న పథకం ప్రకారం రిట్రీట్ కావడంలో అనేక సమస్యలు తలెత్తడంతో అది మరుసటి రోజు వీరోచిత గొసామా సమరానికి దారితీసింది.

నయాగడ జిల్లా కేంద్రంలో రెండు గంటల పాటు పిఎల్‌జిఏ బలగాలు తమ ఆపరేషన్‌ను సాగిస్తున్నప్పుడు గానీ, ఆపరేషన్ పూర్తి చేసుకున్న తర్వాత గానీ మందుపాతర్ల, ఆంబుష్‌ల భయంతో అదనపు పోలీసు బలగాలేవీ ఆ ప్రాంతానికి రాలేదు. తెల్లవారిన తర్వాత మాత్రమే ఒడిషా స్పెషల్ పోలీసు, ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్, సిఆర్‌పిఎఫ్ బలగాలు భారత వాయుసేన హెలికాప్టర్ల సహకారంతో సంయుక్తంగా భారీ కూంబింగ్ ఆపరేషన్‌ను చేపట్టాయి.

కేంద్ర నక్సల్ టాస్క్‌ఫోర్స్ చీఫ్ మహేంద్ర కుమావత్ నాయకత్వంలో ఒడిషా గ్రేహౌండ్స్ (ఎస్ఓజి) కమాండోలు, ఓఏఎస్‌పి బలగాలు ఆయుధాల్ని తిరిగి సాధీనం చేసుకునే లక్ష్యంతో గొసామా పర్వతాల సమీపంలో పిఎల్‌జిఏ బలగాలపై దాడి చేశాయి. మరోవైపు ఆంధ్ర గ్రేహౌండ్స్ ఒఎస్‌ఏపి బలగాలతో కలిసి మొత్తం ఏఓబి ప్రాంతంలో, ఒడిషాలోని బాసధార ప్రాంతంలో ఫిబ్రవరి 18 నుండి మార్చి 1 వరకు 'ఆపరేషన్ ఫ్లష్ అవుట్' పేరుతో భారీ కూంబింగ్ ఆపరేషన్లు చేపట్టాయి. భూతలంలో వేలాది బలగాలు కూంబింగ్ చేస్తుంటే, గగనతలంలో సైనిక హెలికాప్టర్ల నిఘా మార్చి 17 వరకు కొనసాగింది.

గొసామా సమరంలో వీర ఎర్రగెరిల్లా యోధులు ఏమాత్రం వెనుదీయకుండా సాగించిన ప్రతిఘటనలో ఓఏఎస్‌పి అసిస్టెంట్ కమాండెంట్‌తో సహా ముగ్గురు పోలీసు కమాండోలు మట్టిగరిచారు. వీరి ఆయుధాలు సైతం పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది. ఇది కిరాయి పోలీసు బలగాల్లో తీవ్ర భయాందోళనల్ని కలిగించడంతో వాటి అడ్వాన్స్ ఆగిపోయింది. ఈ వీరోచిత సమరంలో శత్రువుతో సాహసోపేతంగా పోరాడుతూ పిఎల్-6లోని ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రాంబత్తి, సిఆర్‌సి కంపెనీ సభ్యుడు కామ్రేడ్



ఖాళీ అయిన నయాగఢ్ ఆయుధాగారం, పిఎల్‌జిఏ చేతికి చిక్కిన ఆధునిక ఆయుధాలు

ఇక్బాల్ అమరులయ్యారు. ఆయుధాలు తిరిగి శత్రువు చేతిలో పడకుండా తక్కువ రకం ఆయుధాలను, తూటాలను, ట్రాన్స్‌పోర్టు వాహనాలతో సహా దగ్ధం చేశారు. ఆధునిక ఆయుధాల్ని సురక్షితంగా తమ వెంట తీసుకెళ్లగలిగారు. గెరిల్లా యుద్ధ నియమాల్ని అమలు చేయడం ద్వారా - రహస్య ప్రయాణం, శత్రు దాడిని తిప్పికొట్టడానికి సదా సిద్ధమయ్యి వుండడం ద్వారా - 'ఆపరేషన్ ఫ్లష్ అవుట్'ను పిఎల్‌జిఏ విఫలం చేసింది. అయితే రిట్రీట్ క్రమంలో శబరి నదిలో మునిగిపోయి కామ్రేడ్ అర్జున్ అమరుడయ్యాడు.

దేశవ్యాప్తంగా విప్లవోద్యమ నిర్మూలనలో భాగంగా పైలట్ ప్రాజక్టుగా 8 జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన దాడికి కౌంటర్‌గా 'ఆపరేషన్ రోప్‌వే' నిలిచింది. కీలకమైన మిలటరీ చర్యలు రాజకీయంగా ఎంత పెద్ద ప్రభావాన్ని వేస్తాయో నయాగఢ్ మరోసారి నిరూపించింది. ప్రత్యేక ఆర్థిక జోన్ల పేరుతో, గనులు, బహుళ జాతి కంపెనీల స్థాపన పేరుతో వేలాది ఎకరాల భూముల నుండి, అడవుల నుండి నిర్వాసితం గావించడానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసులను, రైతులను ఈ ఆపరేషన్ ధైర్యాన్ని ఇచ్చింది. దేశవ్యాప్తంగా మన పార్టీ, పిఎల్‌జిఏ బలగాల మనస్థైర్యాన్ని ఎంతగానో పెంపొందించి. మొత్తం విప్లవ శ్రేణులను ఆనందోత్సాహాలతో ముంచెత్తింది. శత్రువు నుండి హస్తగతం చేసుకున్న వందలాది ఆయుధాలు, వేలాది తూటాలు పిఎల్‌జిఏను బలోపేతం చేసేందుకు ఎంతగానో తోడ్పడ్డాయి.

నయాగఢ్ ఆపరేషన్ - 'ఆపరేషన్ రోప్‌వే' చాటిచెప్పేదేమంటే, కామ్రేడ్ మావో ప్రబోధించిన విధంగా ఒక బలహీనమైన ప్రజాసైన్యం ఖచ్చితంగా గెరిల్లా యుద్ధ నియామాలకు అంటిపెట్టుకొని వుండడం ద్వారా, అన్ని విధాలా బలాధిక్యత కలిగిన శత్రువుపై ఎత్తుగడలపరమైన విజయాలు సాధించడం సాధ్యమే. నాయకత్వ కేంద్రీకరణ, బలగాల కేంద్రీకరణ, నూతన ప్రాంతం అయినప్పటికీ ప్రజల్లో రాజకీయ కృషి సాగించడం ద్వారా విశాల ప్రజల మద్దతును సమీకరించడం, ప్రతికూల పరిస్థితుల్ని అధగమించే పోరాడేతత్వం తదితర పాజిటివ్ అంశాలన్నింటి ఫలితమే 'ఆపరేషన్ రోప్‌వే'. ఇదే విషయాన్ని ఈ దశాబ్ద కాలంలోనే జరిగిన కోరాపుట్, గిరిడి, ఆర్.ఉదయగిరి, రాణిబోదిలి ఎత్తుగడల ఎదురుదాడుల విజయాలు కూడా మరోసారి చాటిచెప్పాయి.

**ఝార్‌గ్రామ్ ఆంబుష్**

పశ్చిమబెంగాల్‌లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లా ఝార్‌గ్రామ్ పట్టణం సమీపంలో ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైఫిల్స్ (ఈఎఫ్ఆర్)కు చెందిన ఒక చిన్న గస్తీ దళంపై 2008 మే 27న పిఎల్‌జిఏ ప్లాటూన్ దాడి చేసింది. అకస్మాత్తుగా వాళ్ల మీద పడి పోలీసులను నిరాయుధం చేయ ప్రయత్నించగా పోలీసులు ప్రతిఘటించే ప్రయత్నం చేశారు. దీంతో పిఎల్‌జిఏ గెరిల్లాల కాల్పుల్లో ఒక ఈఎఫ్ఆర్ జవాను అక్కడికక్కడే మరణించగా, ఆసుపత్రికి వెళ్లే క్రమంలో మరొక జవాను, ఆసుపత్రిలో ఎస్ఐ చనిపోయారు. సాయంత్రం పొద్దుగూకే సమయంలో మసక చీకటిలో దాడి చేయడం వల్ల అతి తక్కువ సమయంలోనే గెరిల్లాలు చర్యను సఫలం చేసి చీకట్లో కలిసిపోయారు. ఈ దాడిలో ఏకె-47-1, ఎస్ఎల్ఆర్-1, 0.38 రివాల్వర్-1 గెరిల్లాల వశమయ్యాయి.

**అదేఝరి (మహామాయ) ఆంబుష్**

దండకారణ్యంలో దుర్గ్ జిల్లా దల్లీ రాజహరా పట్టణం నుంచి 7 కి.మీ. దూరంలో వున్న అదేఝరి గ్రామ సమీపంలో 2008 జూన్ 8న మహామాయ గనులకు జెలిటిన్ తీసుకొని వెళ్లే వాహనానికి రక్షణ వుండే సిఐఎస్ఎఫ్ దళాన్ని లక్ష్యంగా చేసుకొని పిఎల్‌జిఏ ఈ ఆంబుష్

## ఝాఝా రెయిడ్

బీహార్‌లోని జముయీ జిల్లా ఝాఝా రైల్వేస్టేషన్‌లోని 60 మంది జిఆర్‌పి పోలీసులతో వున్న పోలీస్‌స్టేషన్‌పై 2008 ఏప్రిల్ 13న పిఎల్‌జిఏకు చెందిన మూడు బలగాలు సంయుక్తంగా కేంద్రీకరించి దాడి చేశాయి. ఝాఝా పట్టణంలో ఆర్‌పిఎఫ్, ఎస్ఏపి, సిఆర్‌పిఎఫ్, బిఎంపి పోలీసు బలగాలతో కూడిన అనేక క్యాంపులు వున్నప్పటికీ పిఎల్‌జిఏ బలగాలు అత్యంత సర్‌ప్రైజ్‌గా ఈ రెయిడ్ నిర్వహించి విజయవంతం చేశాయి. సాయంత్రం పొద్దుగూకే సమయంలో పిఎల్‌జిఏ అస్సాల్ట్ టీములు అత్యంత సాహసోపేతంగా, సమన్వయంతో జిఆర్‌పి పోలీస్‌స్టేషన్‌లోని రూములన్నింటినీ ఆక్రమించుకున్నాయి. సెంట్రీని పట్టుకున్నాయి. స్వల్ప ప్రతిఘటనతో ఆయుధాగారంలోని ఆయుధాలన్నింటిని స్వాధీనం చేసుకున్నాయి. దాడి విషయం తెలిసిన ఎస్ఏపి పోలీసు బలగాలు మన పిఎల్‌జిఏ బలగాలపై దాడి చేసేందుకు వస్తుండగా వారు మైన్ వద్దకు రాగానే స్టాప్ పార్టీ పేల్చివేసింది. ఇందులో ఒక పోలీసు జవాను నేలకూలగా, మరో నలుగురు గాయపడ్డారు. మరో పోలీసు జవాన్ పిఎల్‌జిఏ కాల్పుల్లో మట్టిగరిచాడు. మొత్తం దాడిలో 4 గురు పోలీసులు చావగా, శత్రువు నుంచి 42 ఆయుధాల్ని (ఎస్ఎల్ఆర్-6, స్టెన్ కార్బైన్-2, 0.303-33, 0.303 సింగిల్ షాట్-1), 1231 తూటాల్ని పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

2006 నుంచి బీహార్, ఝార్ఖండ్ ప్రాంతాల్లో శత్రువు సాగిస్తున్న అణచివేత క్యాంపెయిన్లకు ఈ దాడి జవాబుగా నిలిచింది. ఇటువంటి స్థితిలో శత్రు బలగాల మనోస్థైర్యాన్ని దెబ్బతీయటం కోసం బిజె సాక్‌లోని స్పెషల్ ఏరియా మిలటరీ కమీషన్ (ఎస్ఏఎంసి) నేతృత్వంలో, జె-బి (జముయీ, ముంగేర్, బాంకా, భాగల్‌పూర్) జోనల్ కమాండ్ నాయకత్వంలో చేసిన ఈ దాడి రాజకీయంగా మంచి ప్రభావాన్ని వేసింది. ఉద్యమ ప్రాంతాల్లో పోలీస్ ఏజెంట్లుగా మారి పట్టణాలకు మకాం మార్చిన వారికి ఈ దాడితో నిద్ర కరువైంది. పిఎల్‌జిఏ శ్రేణుల్లో, విప్లవ ప్రజానీకంలో నూతనోత్సాహం, ఉత్తేజం ఏర్పడ్డాయి.

నిర్వహించింది. దండకారణ్యం గెరిల్లాజోన్‌కు పూర్తిగా బాహ్య వలయంలో ఈ ఆంబుష్ జరగడం ద్వారా గెరిల్లా యుద్ధాన్ని విస్తరించేందుకు తోడ్పడింది. గనుల ప్రాంతానికి వెళ్లే పక్కరోడ్డుపై మైన్ అమర్చి పోలీసు జీపు రాగానే పేల్చివేసి ఈ దాడిని విజయవంతం చేయడం ఇందులోని ప్రత్యేకత. ఇందులో నలుగురు పోలీసులు చావగా, మరొకడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో ఇన్‌సాస్‌లు-3, 9ఎంఎం పిస్టల్ ఒకటి, తూటాలు-400 స్వాధీనమయ్యాయి.

**బండ-2 ఆంబుష్**

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా కుంట ప్రాంతంలో బండ, ముర్లిగూడ గ్రామాల మధ్య 2008 జూన్ 18న జిల్లా పోలీసు బలగాలపై పిఎల్‌జిఏ దాడి చేసింది. ఒక హెడ్‌కానిస్టేబుల్ నాయకత్వంలో కాలినడకన వెళుతున్న ఒక ఎస్‌పిఓల దళంపై జరిగిన ఈ దాడిలో హెడ్‌కానిస్టేబుల్, ముగ్గురు ఎస్‌పిఓలు చావగా, ఎస్ఎల్ఆర్-2, 0.303 రైఫిళ్లు-7 పిఎల్‌జిఏ హస్తగతం చేసుకుంది.

**బట్టుం ఆంబుష్**

దండకారణ్యంలోని నారాయణపూర్ జిల్లా ఓర్చా పోలీస్‌స్టేషన్‌కు ఒక కి.మీ. దూరంలో బట్టుం గ్రామం వద్ద 2008 జూన్ 25న పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలు నిర్వహించిన ఒక ఆంబుష్‌లో ఒక సిఆర్‌పిఎఫ్ జవాను, ఇద్దరు జిల్లా పోలీసులు చచ్చారు. 3 ఇన్‌సాస్ రైఫిళ్లు పిఎల్‌జిఏ హస్తగతమయ్యాయి. ఈ దాడిలో శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ కంపెనీ-1 కమాండర్ కామ్రేడ్ తిరుపతి అమరుడయ్యాడు.

**రాణిగంజ్ బజార్ ఆంబుష్**

బీహార్‌లోని గయా జిల్లా ఇమామ్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాణిగంజ్ బజార్ వద్ద 2008 ఆగస్టు 21న స్పెషల్ ఆర్మ్‌డ్ పోలీసు గస్తీ దళంపై పిఎల్‌జిఏ నిర్వహించిన సర్‌ప్రైజ్ దాడిలో ఐదుగురు ఎస్ఏపి జవాన్లు చావగా, ఎస్ఐ, జీపు డ్రైవర్ గాయపడ్డారు. ప్రతి రోజులాగే గస్తీ దళపు జీపు పంజాబ్ నేషనల్ బ్యాంకు వద్దకు వచ్చి ఆగగానే, సివిల్ దుస్తుల్లో అప్పటికే అక్కడకు చేరుకొని ప్రజల్లో కలిసిపోయిన పిఎల్‌జిఏ బలగాలు 'సి' ఫార్మేషన్‌లో అకస్మాత్తుగా దాడి చేశాయి. పోలీసు కాల్పుల్లో ఏసిఎం కా.శిబూ యాదవ్ అమరుడయ్యాడు. అనంతరం 5 ఎస్ఎల్ఆర్లను, 80 తూటాలను విజయవంతంగా స్వాధీనం చేసుకొని గెరిల్లాలు రిట్రీట్ అయ్యారు.

**ఫాసిస్టు విశ్వహిందూ పరిషత్ గ్యాంగు లీడర్ లక్ష్మణానంద్ సరస్వతి ఖతం**

ఒడిషాలోని కంధమాల్, కలహండి జిల్లాల సరిహద్దున ఉన్న జలేసాపేట ఆశ్రమంలో 2008 ఆగస్టు 23న రాష్ట్రంలో అత్యంత క్రూరమైన హిందూఫాసిస్టు నాయకుడు లక్షణానంద్ సరస్వతిని, మరో నలుగురు గూండాలతో సహా పిఎల్‌జిఏ యాక్షన్ టీం మట్టుబెట్టింది. ఈ కరుడుగట్టిన హిందూ మతోన్మాది పలువురు అమాయక క్రిస్టియన్ల హత్యలకు కారకుడు. 2007 సంవత్సరంలో కేవలం కంధమాల్ జిల్లాలోనే 400 క్రిస్టియన్ చర్చిలు తగులబడడానికి బాధ్యుడు. ఇతను తన సంఘపరివార్‌తో కలిసి క్రిస్టియన్ మతం తీసుకున్న ఆదివాసీలను హిందూ మతంలోకి మార్చివేయడం కోసం బీభత్సాన్ని సృష్టించాడు. ఇందుకు నిరాకరించిన ఆదివాసులను,


## ఐసిఐసిఐ బ్యాంకు వాహనంపై దాడి – 5 కోట్ల రూపాయల నగదు జప్తు

ఝార్ఖండ్‌లోని రాంచి జిల్లాలో రాంచి-జంషెడ్‌పూర్ జాతీయ రహదారి-33పై బుండు, థమార్ పోలీస్‌స్టేషన్ల మధ్య పిఎల్‌జిఏ జరిపిన మరొక భారీ చర్యలో ఐసిఐసిఐ బ్యాంకు వాహనం నుంచి 5 కోట్ల రూపాయలకు పైగా నగదు, ఒక కిలో బంగారం స్వాధీనం చేసుకుంది. జంషెడ్‌పూర్‌లోని బిస్తుపూర్ బ్రాంచి నుంచి రాంచి బ్రాంచికి డబ్బును తీసుకెళుతున్న క్రమంలో ఈ దాడి జరిగింది. మోటార్ సైకిళ్లపై వచ్చిన పిఎల్‌జిఏ బలగాలు సుప్రియ ఢాబా వద్ద ఆ వాహనాన్ని అదుపులోకి తీసుకున్నాయి. అందులోని ఇద్దరు గన్‌మ్యాన్లపై దాడి చేసి వారి వద్ద రెండు డబుల్ బ్యారల్ తుపాకులను, యాభై తూటాలను స్వాధీనం చేసుకున్నాయి. కూంటీ జిల్లా ఆర్కి బ్లాక్ బరిగెద గ్రామం వరకు వాహనాన్ని తమ వెంట తీసుకొని వెళ్లి అక్కడ దాన్ని దగ్ధం చేసి డ్రైవర్‌ను, గార్డులను విడిచిపెట్టాయి.

బ్యాంకు వాహనం నుండి పెద్దమొత్తంలో నగదును, బంగారాన్ని పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకున్నదనే వార్త ప్రజలను ఉత్తేజపర్చింది. శత్రు శిబిరంలో వణుకుపుట్టింది. ఈ ఘటన ఝార్ఖండ్ పోలీసులకు ఒక సవాల్‌గా మారడంతో పోలీసులు బ్యాంకు వాహనం దగ్ధమైన ప్రదేశానికి వచ్చి ఆ వాహనం మీద పిచ్చిగా రాత్రంతా ఫైరింగ్ చేశారు. ఘటనా స్థలానికి రక్షక్ వాహనం, మైన్‌ప్రూఫ్ వాహనం చేరుకున్నాయి. గెరిల్లాలు రిట్రీట్ అయిన దిశలో పోలీసులు అడ్వాన్స్ అవుతున్న క్రమంలో కాంచి నది వద్ద పిఎల్‌జిఏ మరోసారి పోలీసులపై ఆంబుష్ చేసింది. ఇందులో ఒక జేఏపి పోలీసు జవాను, ఒక డ్రైవర్ గాయపడ్డారు. దీంతో పోలీసులు వెనుదిరగక తప్పలేదు.

**పూండీధిరీ ఆంబుష్ :** ఆ రాత్రికి రాత్రే ఝార్ఖండ్ డిజిపి బిడి రామ్ నేతృత్వంలో మూడు వేల పారామిలటరీ బలగాలు రాంచి, ఖూంటీ, ఖర్సవా, పశ్చిమ సింఘ్‌భూం జిల్లాల సరిహద్దు ప్రాంతాన్ని చుట్టుముట్టి 25 క్యాంపులు ఏర్పాటు చేశాయి. మొత్తం ఏరియాను కూంబింగ్ చేస్తున్న క్రమంలో రాంచి జిల్లా బుండూ పోలీస్‌స్టేషన్ పరిధిలో పూండీధిరీ గ్రామం వద్ద 2008 జూన్ 30న ప్రజా మిలీషియా బలగాలు శత్రు వాహనాన్ని మందుపాతర్లతో పేల్చివేసి గట్టిదెబ్బతీశాయి. ఇందులో డిఎస్‌పి ప్రమోద్ కుమార్‌తో సహా ముగ్గురు ఎస్ఏపి పోలీసులు చావగా, మరో 4 గురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

## బలిమెల ఆంబుష్




ఆంధ్ర, ఒడిషా సరిహద్దున సీలేరు నదిపై వున్న బలిమెల రిజర్వాయర్‌లో పిఎల్‌జిఏ బలగాలు మెరుపుదాడి చేసి ఆంధ్ర గ్రేహౌండ్స్ బలగాలను గట్టి దెబ్బతీశాయి. ఇది చారిత్రాత్మక ఘటన. ఆంధ్రప్రదేశ్‌లో విప్లవోద్యమాన్ని దెబ్బతీశానని విర్రవీగే గ్రేహౌండ్స్ బలగాలకు ఊహించని పరిణామం. 2008 జూన్ 26న ఒడిషాలోని మల్కన్‌గిరి జిల్లాలో బొడపాడ ప్రాంతంలో కూంబింగ్ ముగించుకొని జనబాయి గ్రామం నుంచి స్పీల్‌వేకు లాంచిలో వాపస్ వెళుతున్న గ్రేహౌండ్స్ బలగాలపై పులుసు క్యాంపు గ్రామం వద్ద పిఎల్‌జిఏ దాడి చేసింది. పోలీసులు తమ ఏకెలను అందుకునే లోపే పిఎల్‌జిఏ అస్సాల్ట్ ప్రారంభమైంది. ఎర్ర పిఎల్‌జిఏ గెరిల్లాల ఫైరింగ్ ధాటికి లాంచ్ డెక్‌పై కూర్చొని వున్న పోలీసులంతా హాహాకారాలతో లాంచ్‌లో మరో మూలకు వురికారు. అందరూ లాంచ్‌లో ఒకేవైపుకు చేరడంతో బరువంతా ఒకేవైపు పడి లాంచ్ తిరగబడింది. దీంతో పోలీసులంతా నీళ్లలో పడిపోయారు. సీలేరు నదికి ఇరువైపులా మోహరించిన పిఎల్‌జిఏ అస్సాల్ట్ టీముల ఫైరింగ్ కొనసాగింది. లాంచ్‌లో కాబిన్ బయట వుండి నీళ్లలో పడిన పోలీసులు లాంచికి వున్న ట్యూబ్‌ల సహాయంతో తప్పించుకోసాగారు. వీరిపై గురిచూసి గెరిల్లాలు కాల్పులు జరపడంతో చాలా మంది పోలీసులు గాయపడ్డారు. వీరిలో చాలా మంది తర్వాత నీళ్లలోనే మునిగిపోయి మరణించారు. లాంచ్ క్యాబిన్ లోపల వున్న పోలీసులకు ఈ అవకాశమే చిక్కలేదు. అందులోని వారంతా లాంచ్‌తో పాటే నది అడుక్కు చేరడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ విధంగా మొత్తం 38 మంది గ్రేహౌండ్స్ పోలీసులు కుక్కచావు చచ్చారు. మరణించినవారిలో ఒక ఓఎస్‌ఏపి జవాను, ముగ్గురు హోంగార్డులు కూడా వున్నారు. చచ్చిన గ్రేహౌండ్స్ బలగాల్లో ఒక సిఐ, నలుగురు ఎస్ఐలు వున్నారు. 21 మంది గ్రేహౌండ్స్ పోలీసులు గాయపడ్డారు.

ఎంత బలాధిక్యత కలిగిన శత్రువునైనా బలహీనమైన స్థలంలో, బలహీనమైన సమయంలో దెబ్బతీయడం సాధ్యమేననే మావోయిస్టు ప్రజాయుద్ధ సూత్రం బలిమెల ఘటన మరోసారి నిరూపించింది. దేశంలోని కిరాయి పోలీసు, పారా మిలటరీ, కమాండో బలగాలకు ఆదర్శమని దోపిడి వర్గాలచే కితాబులు పొందిన, ఆంధ్రప్రదేశ్‌లో హీరోలుగా విర్రవీగిన గ్రేహౌండ్స్ పోలీసులు బలిమెల రిజర్వాయర్ గర్భంలో కలిసిపోవడంతో దేశంలోని పీడిత ప్రజల్లో ఎనలేని వుత్సాహం నిండింది. శత్రువు 'కాగితపు పులి' స్వభావాన్ని ఈ ఘటన చాటిచెప్పింది. ప్రజాయుద్ధం ఎన్ని నష్టాలకు గురయినప్పటికీ అది దృఢంగా ముందుకే సాగుతుందని, ప్రజాపునాదిపై అది మరెన్నో బలిమెలలను సృష్టిస్తుందనే విశ్వాసాన్ని వారిలో నింపింది. పిఎల్‌జిఏ పట్ల, పార్టీ పట్ల ప్రజల విశ్వాసం మరింతగా పెరిగింది.

పిల్లల్ని, మహిళల్ని సజీవంగా దహనం చేయించాడు. హత్య గావించాడు. వాళ్ల ఆస్తుల్ని ధ్వంసం చేయించాడు. వీటన్నింటికి ప్రతీకారంగానే ప్రజల డిమాండ్ మేరకు పిఎల్‌జిఏ యాక్షన్ టీం వీడికి మరణశిక్ష విధించింది. భారతదేశ పౌరులకు ఏ మతాన్ని అయినా అవలంబించే హక్కు ఉందనీ, దీనికి అడ్డుపడితే ప్రజలు సహించరని హెచ్చరించింది.

### చెరీబేడ ఆంబుష్

దండకారణ్యంలోని నారాయణపూర్ జిల్లా నారాయణపూర్-కొండగావ్ రాష్ట్ర రహదారి మీద చెరీబేడ గ్రామం వద్ద 2008 ఆగస్టు 29న పిఎల్‌జిఏ యాక్షన్ టీం నిర్వహించిన సర్‌ప్రైజ్ దాడిలో ఒక సిఆర్‌పిఎఫ్ జీపు తునాతునకలైంది. పోలీసు బలగాలు మూడు వాహనాల్లో వస్తుండగా ఒక వాహనాన్ని యాక్షన్ టీం టార్గెట్ చేసింది. ఇందులో ఒక ఎస్ఐ, ఆరుగురు పోలీసులు మరణించగా, ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. పిఎల్‌జిఏ పేల్చిన శక్తివంతమైన మందుపాతర్ల ధాటికి పోలీసుల తుపాకులన్నీ ముక్కలు ముక్కలయ్యాయి.

### బురుడీ ఆంబుష్

ఝార్ఖండ్‌లోని ఘటిశిలకు 7 కి.మీ. దూరంలోని పర్యాటక స్థలమైన బురుడీ డ్యాం వద్ద 2008 ఆగస్టు 29న పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక ఆంబుష్‌లో పోలీసు జీపు తుక్కు తుక్కు కాగా 11 మంది పోలీసులు (ఒక ఎస్ఐ, ముగ్గురు హవల్దార్లు, 6 గురు పోలీసులు, పోలీసు జీపు డ్రైవర్) మట్టిగరిచారు.

### సమ్‌రీపట్ ఆంబుష్

ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లో బలరాంపూర్ జిల్లా కుస్మీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సమ్‌రీ వద్ద 2008 సెప్టెంబర్ 4న ఒక సిఆర్‌పిఎఫ్ జీపు మీద మందుపాతర్లతో పిఎల్‌జిఏ బలగాలు దాడి చేశాయి. ఈ దాడిలో 6 గురు సిఆర్‌పిఎఫ్ జవాన్లు చావగా, 6 గురు గాయపడ్డారు.

### మోదుగ్‌పాల్-2 ఆంబుష్

దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా జాతీయ రహదారి-16 మీద బీజాపూర్, భోపాల్‌పట్నాల మధ్య మోదుగ్‌పాల్ గ్రామం వద్ద 2008

## తెల్లరాయి అంబుష్




బలమెల షాక్ నుండి శత్రువు ఇంకా తేరుకోకముందే ఒడిషాలోని మల్కన్‌గిరి జిల్లాలో 2008 జూలై 16వ తేదీన పిఎల్‌జిఏ చేసిన ఒక శక్తివంతమైన దాడి శత్రువును మరో కుదుపు కుదిపింది. మోటు నుంచి బలిమెలకు వెళ్లే రహదారిపై తెల్లరాయి గ్రామం వద్ద ఒడిషా ఎస్‌ఓజి కమాండో బలగాలు ప్రయాణిస్తున్న మైన్‌ప్రూఫ్ వాహనాన్ని పిఎల్‌జిఏ అత్యంత శక్తివంతమైన మందుపాతర్లతో పేల్చివేయగా, ఇందులో ఎస్‌ఓజి బలగాల సిఐ శరత్‌చంద్రతో సహా 17 మంది కమాండోలు మట్టిగరిచారు.

పోలీసులను ఘటనా స్థలం వద్దకు రప్పించేందుకు ఒక బిజెపి నాయకుడి ఇంటిపై దాడి చేసి ఆస్తులు జప్తు చేసుకున్నారు. రోడ్డు బ్లాక్ చేశారు. రెండు రోజుల ముందు గెరిల్లాలు చెట్టు నరికి పడేశారు. రోడ్డు బ్లాకును తొలగించేందుకు మైన్‌ప్రూఫ్ వాహనంతో పాటు ముందు వెనకా మోటారు సైకిళ్లతో ఒడిషా ఎస్‌ఓజి కమాండోలు అంబుష్‌కు చేరుకున్నారు. మైన్ల మీదకు రాగానే మందుపాతర్లు పేలిపోవడంతో అది తుక్కుతుక్కు అయ్యింది. మోటార్ సైకిళ్లపై వున్న పోలీసుల ప్రతిఘటనను ఎదుర్కొంటూనే ఈ దాడిలో మొత్తం 6 ఏకె-47 రైఫిళ్లను, 300 తూటాలను గెరిల్లాలు స్వాధీనం చేసుకున్నారు.

మైన్‌ప్రూఫ్ వాహనాల్లో మెరుగుదల తీసుకొచ్చామని ఇవి మందుపాతర్ల పేలుడును తట్టుకోగలవనే పోలీసు అధికార్ల ప్రచారం ఈ ఘటనతో మరోసారి పటాపంచలైంది. ఒడిషాలో ఉద్యమ అణచివేతలో దూకుడుగా ముందుకు వచ్చిన ఎస్‌ఓజి సిఐ శరత్‌చంద్ర ఈ ఘటనలో కుక్కచావు చావడంతో పోలీసు బలగాల మనోస్థైర్యం తాత్కాలికంగా పడిపోవడంతో ఉద్యమ ప్రాంతంలో వున్న బలగాలను షిఫ్ట్ చేసి కొత్త బ్యాచీలను రంగంలోకి దించాల్సి వచ్చింది. ఈ చర్య పిఎల్‌జిఏ బలగాల్లో విశ్వాసాన్ని మరింతగా పెంచింది.

అక్టోబర్ 20న సిఆర్‌పిఎఫ్ బలగాలపై పిఎల్‌జిఏ కంపెనీ-2 గట్టిదెబ్బ తీసింది. రెండు గ్రామాల్లోనూ పోలీసు క్యాంపు వున్నప్పటికీ, రెండు గ్రామాల మధ్య కేవలం 3 కి.మీ. దూరమే ఉన్నప్పటికీ, ప్రజాపునాది మీద ఆధారపడిన పిఎల్‌జిఏ బలగాలు సిఆర్‌పిఎఫ్ గస్తీ దళాన్ని చుట్టుముట్టి 12 మంది పోలీసులను నిర్మూలించాయి. మరో 10 మందిని గాయపర్చాయి. ఇందులో ఏకె-1, మోర్టార్-1, ఎల్ఎంజి-1తో సహా 9 ఆయుధాలు పిఎల్‌జిఏ స్వాధీనమయ్యాయి. ఈ దాడిలో శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ సెక్షన్ డిప్యూటీ కమాండర్ కామ్రేడ్ దేవాల్, కంపెనీ-2 సభ్యులు కామ్రేడ్స్ సుఖరామ్, రీనా అమరులయ్యారు.

**కోరేపల్లి అంబుష్**

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో విప్లవోద్యమ అణచివేత అభియాన్ల పేరిట విచ్చలవిడిగా తిరుగుతున్న కమాండో బలగాలపై

## పిడియా వద్ద హెలికాప్టర్‌పై దాడి



దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియా పిడియా గ్రామం వద్ద బరేలీ ఎయిర్ బేస్‌కు చెందిన రష్యా తయారీ ఎంఐ-8 హెలికాప్టర్ మీద మొట్టమొదటిసారిగా పిఎల్‌జిఏ దాడి చేసి మరో సంచలనం సృష్టించింది. ఈ దాడితో శత్రు బలగాలు దిగ్భ్రమ చెందాయి. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ మొదటి దశ ఎన్నికల సందర్భంగా ఈ ఘటన జరిగింది. దండకారణ్య గెరిల్లాజోన్‌లో ఏ విధంగానైనా ఎన్నికల్ని నిర్వహించాలనే లక్ష్యంతో 2008 నవంబర్ 12న విప్లవోద్యమానికి ఒక కేంద్రంగా వున్న పిడియా గ్రామంలో 250 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు క్యాంపు వేశారు. కాని క్యాంపు నుంచి బయటకు వస్తే పిఎల్‌జిఏ బలగాలు దాడి చేస్తాయనే భయంతో రెండు రోజుల పాటు క్యాంపు నుంచి కదలకుండా వుండిపోయాయి. నవంబర్ 14న ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సిబ్బందిని ఒక వాయుసేన హెలికాప్టర్ వచ్చి దించింది. అది వాపస్ వెళ్లేందుకు గాలిలోకి ఎగిరిన సమయంలో దానిపై పిఎల్‌జిఏ బలగాలు కాల్పులు జరిపింది. ఈ ఘటనలో హెలికాప్టర్ ఆయిల్ ట్యాంకు పగిలిపోవడమే కాక, హెలికాప్టర్ కూడా బాగా దెబ్బతింది. కాల్పుల్లో వాయుసేన ఫ్లైట్ ఇంజినీర్ ఒకరు మరణించగా, ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

అహిరి ఏరియాలో పెరిమిలి పోలీస్‌స్టేషన్ పరిధిలో కోరేపల్లి గ్రామం వద్ద 2008 అక్టోబర్ 26న పిఎల్‌జిఏ కంపెనీ-4 గట్టిదెబ్బతీసింది. గడ్చిరోలిలో కమాండో బలగాలను వెంటాడి దెబ్బతీయడం ఈ ఆంబుష్‌లోని ప్రత్యేకత. ఈ ఆంబుష్‌లో ఒక ఎస్‌ఐతో సహా 4 గురు పోలీసులు చావగా, 5 గురు పోలీసులు గాయపడ్డారు.

### పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యపై ఆంబుష్

పశ్చిమ మేదినీపూర్ జిల్లా సల్బోని పోలీస్‌స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి-20 మీద కలాయిచాందీఖాల్ వద్ద 2008 నవంబర్ 2న పిఎల్‌జిఏ ఈ చారిత్రాత్మక ఆంబుష్ నిర్వహించింది. ఈ ఘటనలో ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య త్రుటిలో తప్పించుకున్నాడు. ఆరుగురు పోలీసులు గాయపడ్డారు. భారతదేశంలో దళారీ పెట్టుబడిదారుడైన జిందాల్ కంపెనీకి శంకుస్థాపన చేసి వస్తుండగా ఈ దాడి జరిగింది. ఈ దాడి అనంతరం సోషలిస్టు ఫాసిస్టు సిపిఎం హర్మద్ వాహిని గూండాలు, పోలీసు బలగాలను వెంటవేసుకొని లాల్‌గఢ్-జంగల్ మహల్ ప్రాంతంలో మావోయిస్టులకు మద్దతు ఇచ్చే గ్రామాలపై దాడులు చేసి ప్రజలను పెద్దయెత్తున చిత్రహింసల పాల్జేశారు. ఈ హింసలకు తట్టుకోలేని ప్రజలు ఇందుకు నిరసనగా రోడ్డు మీదకు వచ్చి పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ఆందోళన ఒక వెల్లువగా మారి మూడు జిల్లా సరిహద్దుల్లోని విశాల ప్రాంతమంతటికీ విస్తరించి, రాజ్య పాలనా వ్యవస్థను పూర్తిగా స్తంభింపజేసింది. ఇదే లాల్‌గఢ్ ప్రజా తిరుగుబాటుగా అభివృద్ధి చెంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది.

### గొలావండ్ ఆంబుష్

దండకారణ్యంలోని నారాయణపూర్ జిల్లా మర్దాపాల్ రోడ్డు మీద గొలావండ్ గ్రామం వద్ద 2008 నవంబర్ 25న పిఎల్‌జిఏ బలగాలు నిర్వహించిన ఒక మందుపాతర పేలుడులో 7 గురు పోలీసులు చావగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మరణించినవారిలో 5 గురు ఎస్‌టిఎఫ్ పోలీసులు కాగా, ఇద్దరు జిల్లా పోలీసులు.

### రాంచి జిల్లాలో పేలుడు పదార్థాల వాహనంపై దాడి

ఝార్ఖండ్‌లోని రాంచి జిల్లాలో పేలుడు పదార్థాలు తీసుకువెళుతున్న ఒక భారీ వాహనం మీద 2008 డిసెంబర్ 1న పిఎల్‌జిఏ బలగాలు సర్‌ప్రైజ్‌గా దాడి చేశాయి. ఇందులో 20 టన్నులకు పైగా పేలుడు పదార్థాలను పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

### గోఫీ–బరియాపూర్ వద్ద రైల్వే స్కాట్ పార్టీపై దాడి

బీహార్‌లోని లఖీసరాయ్ జిల్లా పీరీ బజార్ (అభయ్‌పూర్) పరిధిలోని గోఫీ-బరియాపూర్ వద్ద 2008 డిసెంబర్ 24న రైల్వే పోలీసులపై పిఎల్‌జిఏ సర్‌ప్రైజ్‌గా దాడి చేసింది. ఇందులో ఒక పోలీసు కానిస్టేబుల్ చావగా, ముగ్గురు గాయపడ్డారు. నాలుగు త్రీనాట్‌త్రీ రైఫిళ్లు, 200 తూటాలు స్వాధీనమయ్యాయి.

### బున్డూ ఆంబుష్

ఝార్ఖండ్‌లోని రాంచి జిల్లా బున్డూ వద్ద 2008 డిసెంబర్ 5న పిఎల్‌జిఏ నిర్వహించిన ఆంబుష్‌లో 5 గురు పోలీసులు మట్టిగరిచారు.

## 2009

### బొకారో జిల్లాలో ఆంబుష్

ఝార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో జాతీయ రహదారి మీద 2009 జనవరి 6న పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక భారీ మందుపాతర పేలుడులో 6 గురు పోలీసులు కుక్కచావు చచ్చారు.

### జముయి జిల్లా కోర్టు మీద పిఎల్‌జిఏ రెయిడ్

బీహార్‌లోని జముయి జిల్లా కోర్టు మీద 2009 జనవరి 16న పిఎల్‌జిఏ బలగాలు సాహసోపేతంగా దాడి చేసి పదిమంది ఖైదీలను విడిపించాయి. ఇందులో ఇద్దరు మన పార్టీ కార్యకర్తలు. పిఎల్‌జిఏ పోరాటయోధులు పోలీసుల కళ్లల్లో కారం కొట్టి, బాంబులు వేస్తూ కోర్టు పరిసరాలను పూర్తిగా తమ అదుపులోకి తీసుకున్నారు. కోర్టుకు హాజరుపరిచేందుకు తీసుకొచ్చిన ఇద్దరు కార్యకర్తలను బంధ విముక్తం చేసుకొని విజయవంతంగా రిట్రీట్ అయ్యారు. శత్రు శిబిరంలో జరిగిన ఈ దాడి విప్లవ శ్రేణుల్లో ఆనందోత్సాహాలను నింపింది.

### దుముహాన్ నది వద్ద ఆంబుష్

ఝార్ఖండ్‌లోని లతేహార్ జిల్లా రాంచి-డాల్టన్‌గంజ్ జాతీయ రహదారి-33పై మనికా పోలీస్‌స్టేషన్ పరిధిలో కర్మాహీ-దొముహాన్ గ్రామాల మధ్య నది వద్ద 2009 జనవరి 17న పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక శక్తివంతమైన మందుపాతర పేలుడులో ఒక పోలీసు జీపు పూర్తిగా ధ్వంసమైంది. ఇందులో ఒక ఎస్‌ఐ, ముగ్గురు పోలీసు జవాన్లు ఘటనా స్థలంలోనే మరణించారు. మరొక జవాన్, జీపు డ్రైవర్ ఆసుపత్రిలో మరణించారు. అనంతరం పోలీసుల నుంచి ఇన్‌సాస్-3, ఎస్‌ఎల్‌ఆర్-1, తూటాలు-300 పిఎల్‌జిఏ గెరిల్లాలు స్వాధీనం చేసుకున్నారు. గెరిల్లాలు రిట్రీట్ అయిన తర్వాత అక్కడికి చేరుకున్న అదనపు పోలీసు బలగాలు రోడ్డుపై నిలబడి ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రజలను బండబూతులు తిడుతూ లాఠీలు, తుపాకి మడమలతో తీవ్రంగా కొట్టారు. 'ఇందువల్లనే పోలీసులపై నక్సలైట్లు దాడి చేశారని, ఈ కుక్కల్ని చంపి మంచి పనిచేశారని' ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.

### బువాండీ వద్ద రైల్వే పోలీసులపై దాడి

పశ్చిమబెంగాల్‌లోని పురులియా జిల్లా బువాండీ రైల్వేస్టేషన్ వద్ద రైల్వే పోలీసులపై 2009 ఫిబ్రవరి 25న పిఎల్‌జిఏ బలగాలు సర్‌ప్రైజ్‌గా దాడి చేశాయి. ఈ దాడిలో నలుగురు పోలీసులు గాయపడగా, వీరి వద్ద ఉన్న 4 రైఫిళ్లను ఎర్రపోరాటయోధులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.

### మినప ఆపర్చ్యునిటీ ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా జేగురుగొండ ఏరియాలో పార్లమెంట్ ఎన్నికల బహిష్కరణను విఫలం చేయడం కోసం 2009 ఏప్రిల్ 10న గెరిల్లాజోన్‌లోకి ప్రవేశించిన పోలీసు బలగాలు మినప గ్రామంపై దాడి చేశాయి. అప్పటికే ఎన్నికల బహిష్కరణను విజయవంతం చేయడం కోసం శత్రువు చేసే ఎటువంటి దాడులనైనా ఎదిరించడం కోసం ఒక బెటాలియన్ సంఖ్యలో పిఎల్‌జిఏ బలగాలు

## మర్కనార్ ఆంబుష్

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లా మురుంగావ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మర్కనార్ గ్రామం వద్ద 2009 ఫిబ్రవరి 1న పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక సాహసోపేతమైన ఆంబుష్‌లో పోలీసు గస్తీ దళంలోని మొత్తం 15 మంది పోలీసులను తుడిచిపెట్టింది. ఈ దాడిలో పిఎల్‌జిఏ తన వీరత్వాన్ని, త్యాగసంప్రదాయాన్ని, ఫైర్ అండ్ మూవ్‌మెంట్‌ను, సరియైన సమయంలో సరియైన నిర్ణయాలు తీసుకొని, సరియైన విన్యాసాలను, మూడు బలగాల మధ్య అద్భుతమైన సమన్వయాన్ని ప్రదర్శించి ఒక గొప్ప పోరాట నమూనాను ఆవిష్కరించింది.

ఆంబుష్‌లో చిక్కుకున్న ఒక వృద్ధ రైతును, ఒక బాలుడిని పోలీసులు మానవ కవచాలుగా వాడుకొని పిఎల్‌జిఏపై దాడి చేసి తప్పించుకోవాలని ప్రయత్నించారు. కాని, పిఎల్‌జిఏ గెరిల్లాలు ఎంతో సంయమనం పాటిస్తూ, మిలటరీ పద్ధతులను అనుసరిస్తూ వారిరువురిని కాపాడి పోలీసులను నిర్మూలించడం ద్వారా ఎటువంటి పరిస్థితిలోనూ ప్రజల ప్రాణాలకూ, ఆస్తులకూ పిఎల్‌జిఏ హాని చేయదనే విశ్వాసం ప్రజల్లో పెంపొందింది. ఈ దాడిలో ఏకె-47-6, ఎస్ఎల్ఆర్-6, ఇన్‌సాస్-2, 2'' మోర్టార్-1, 9 ఎంఎం పిస్టల్-1, తూటాలు-761 శత్రువు నుంచి పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

ఈ దాడిలో పిఎల్‌జిఏ పోరాటయోధులు, ప్రత్యేకించి, మహిళా కామ్రేడ్స్ ఒళ్లుగగుర్పొడిచే విధంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచే విన్యాసాలు సాగిస్తూ ఆదర్శనీయంగా నిలిచారు. ఏకె పట్టుకున్న ఒక పోలీసు జవాను తన ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకొని పారిపోతుండగా, 12 బోర్ గన్ పట్టుకున్న ఒక మహిళా గెరిల్లా వాడి వెంటపడి కాల్చిచంపి వాడి ఏకెను స్వాధీనం చేసుకుంది. మామూలుగా గాయపడిన ఒక శత్రువు ఎస్ఎల్ఆర్‌తో ఫైరింగ్ చేస్తుండగా, మరొక మహిళా కామ్రేడ్ పరిగెత్తుకుంటూ వెళ్లి వాడిని కాలితో తన్ని వాడి ఎస్ఎల్ఆర్‌ను లాక్కొచ్చింది. దీనిద్వారా పోరాటంలో మనిషి ఉన్నత చైతన్యమే గెలుపు ఓటముల్ని నిర్ణయిస్తుందని మరోసారి రుజువైంది. మురుంగావ్ నుంచి మైన్‌ప్రూఫ్ వాహనంలో వచ్చిన అదనపు పోలీసు బలగాలతో ప్రజా మిలీషియా బలగాలు తలపడిన తీరు కూడా ఎంతో ఆదర్శనీయమైంది. నాసిరకం ఆయుధాలతోనే పోలీసుల మైన్‌ప్రూఫ్ వాహనం టైర్లకు గురిచూసి కాల్చి పంక్చర్ చేసి వారిని వాహనం నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు.

ఆ గ్రామం వద్ద తయారీలలో ఉన్నాయి. ఆ గ్రామంపై కిరాయి పోలీసు మూకల దాడి వార్తను విన్న పిఎల్‌జిఏ బలగాలు వెంటనే పోలీసు బలగాలను చుట్టుముట్టి వీరోచితంగా దాడి చేశాయి. ఇరుపక్షాల మధ్య హోరాహోరీగా పోరాటం సాగింది. ఈ లోపు ఈ సమాచారం తెలుసుకుని శత్రువు క్విక్ రియాక్షన్ టీం (క్యూఆర్‌టి) బలగాలను పంపాడు. దీంతో శత్రు బలగాలు మొత్తం కలిపి కంపెనీ సంఖ్యకు చేరుకున్నాయి. అయితే పిఎల్‌జిఏ బలగాలు అదనపు బలగాలను సైతం అత్యంత సాహసంగా ఎదుర్కొన్నాయి. ఈ భీషణ పోరాటంలో సిఆర్‌పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్‌తో సహా 11 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు కుక్కచావు చావగా, 16 మంది గాయపడ్డారు. శత్రు బలగాలతో వీరోచితంగా పోరాడుతూ పిఎల్‌జిఏ కంపెనీ-3 డిప్యూటీ కమాండర్ కామ్రేడ్ చందు, ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ బాబు, సెక్షన్ కమాండర్ కామ్రేడ్ దస్రూ, కంపెనీ సభ్యుడు కామ్రేడ్ రింకూ అమరులయ్యారు. వీరోచితంగా సాగిన ఈ పోరులో శత్రువు నుంచి ఏకె-47-3, ఇన్‌సాస్-3, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు-6 (11 బుల్లెట్‌ప్రూఫ్ పేట్లు), గ్రెనేడ్లు-2 పిఎల్‌జిఏ స్వాధీనమయ్యాయి.

## ఆపరేషన్ 'ధమాకా' – మహులియాటాండ్ దాడి

బీహార్‌లోని నవదా జిల్లా (గిరిడి జిల్లా, జముయీ జిల్లా సరిహద్దున) కోవాకల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మహులియాటాండ్ గ్రామం వద్ద 2009 ఫిబ్రవరి 9న జాతర సందర్భంగా పోలీసు బలగాలపై పిఎల్‌జిఏ సర్‌ప్రైజ్‌గా దాడి చేసింది. బీహార్-ఝార్ఖండ్ సరిహద్దు ప్రాంతంలో శత్రువు కార్పెట్ సెక్యూరిటీలో భాగంగా సిఆర్‌పిఎఫ్, జెఏపి బలగాలతో ఈ ప్రాంతంలో ఒక క్యాంపు ఏర్పర్చాడు. దీనిచుట్టూ తిసరీ, నారోటాండ్, సేవాటాండ్, ఖైరా, కోవాకొల్ పోలీస్‌స్టేషన్లు, ఔట్‌పోస్టులు వుంటాయి. సేంద్ర గూండాల ఆధిపత్యం వున్న ఈ ప్రాంతంలో శత్రువుకు ఒక గుణపాఠం చెప్పాలనే లక్ష్యంతో రవిదాస్ జయంతి ఉత్సవాలు జరిగే రోజున పిఎల్‌జిఏ ఈ దాడి నిర్వహించింది.

జాతర కొద్దిసేపట్లో ప్రారంభమవుతుందనగా కోవాకల్ ఎస్ఐ నాయకత్వంలో ఒక మైన్‌ప్రూఫ్ వాహనంలో, ఒక జీపులో దాదాపు 20 మంది పోలీసులు వచ్చారు. మైన్‌ప్రూఫ్ వాహనంలోని ఇద్దరు తప్ప మిగతా పోలీసులు అంతా మందిరంలోకి, ఉత్సవ వేదిక దగ్గరకు వచ్చారు. ఎస్ఐ వేదిక దగ్గరకు రాగానే కమాండర్ ఆదేశంతో పిఎల్‌జిఏ అస్సాల్ట్ టీములు సర్‌ప్రైజుగా పోలీసులపై బడి ఆయుధాలు గుంజుకున్నారు. ఆయుధాలు ఇవ్వకుండా తిరగబడ్డ పోలీసులను చంపివేశారు. మైన్‌ప్రూఫ్ వాహనంలో ఉన్న పోలీసులు కాల్పులు ప్రారంభించడం, అదనపు బలగాల సమాచారం రావడంతో, చర్యను ముగించుకొని పిఎల్‌జిఏ బలగాలు సురక్షితంగా రిట్రీట్ అయ్యాయి. ఈ సర్‌ప్రైజ్ దాడిలో 10 మంది ఎస్ఏపి, బిఎంపి పోలీసులు చావగా, ముగ్గురు గాయపడ్డారు. మొత్తం 15 ఆయుధాలు (ఏకె-2, ఇన్‌సాస్-5, ఎస్ఎల్ఆర్-5, కార్బైన్-1, రివాల్వర్-2) తూటాలు-660, గ్రెనేడ్లు-2 స్వాధీనయ్యాయి.

## మాందగిరి ఆపర్చ్యునిటీ ఆంబుష్

దండకారణ్యా గెరిల్లాజోన్‌కు బాహ్యావలయంలో వున్న మైన్‌పూర్ అడవుల్లోని ధంతరీ జిల్లాలో మాందగిరి, సన్‌బహార గ్రామాల మధ్య 2009 మే 10న బెటాలియన్ స్థాయిలో పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక ఆపర్చ్యునిటీ ఆంబుష్‌లో 12 మంది స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, వాహనం డ్రైవర్ మరణించగా, 18 మంది పోలీసులు గాయపడ్డారు. ఇందులో ఏకె-47-3, ఎస్ఎల్ఆర్-3, ఇన్‌సాస్-2, గ్రెనేడ్లు-7 తదితరములు పిఎల్‌జిఏ స్వాధీమయ్యాయి.

సరియైన ప్లానింగ్, కమాండింగ్, కమ్యూనికేషన్, కంట్రోల్ సరిగ్గా వుండడంతో గెరిల్లా యుద్ధ నియమాలను అమలుజరుపుతూ శత్రువు ఆధిపత్యం వున్న ప్రాంతంలో సైతం ఈ ఆంబుష్‌ను పిఎల్‌జిఏ విజయవంతం చేయగలిగింది. తద్వారా గెరిల్లా యుద్ధాన్ని మరింత విస్తరించించేందుకు తోడ్పడింది. దండకారణ్య స్పెషల్ జోన్‌లో మరో రంగం ఓపెన్ కావడంతో శత్రు బలగాలను వికేంద్రీకరించాల్సిన పరిస్థితికి నెట్టింది. నూతన విస్తరణను అడ్డుకోవడానికి శత్రువు చేస్తున్న ప్రయత్నాలను విఫలం చేయడానికి ఈ ఆంబుష్ ఉపయోగపడింది.

ఆంబుష్‌లో చిక్కుకున్న బ్యాచ్‌తోనే కాకుండా అదనపు బలగాలను ఎదుర్కొంటూ సాగించిన ఈ పోరాటం పిఎల్‌జిఏ ఒక నూతన అనుభవాన్ని ఇచ్చింది. దూకుడుగా వచ్చిన క్యూఆర్‌టి బలగాలు ఈ పోరాటంలో చిత్తుగా దెబ్బతినడం ఇనుమడించిన పిఎల్‌జిఏ పోరాట సామర్థ్యాన్ని ప్రతిబింబించింది. శత్రు అదనపు బలగాలకు హెచ్చరికగా నిలిచింది. ఎన్నికలకు ముందే శత్రువుకు గట్టిదెబ్బ తగలడంతో తన పథకాన్నే మార్చుకొని 70, 80 చోట్ల పోలింగ్ బూతులు పెట్టకుండా ఆపుకొని వాటిని పోలీసు క్యాంపులున్న చోటికి బదిలీ చేసుకున్నారు.

### జోర్కో–ఇందిపిడీ ఆపర్చ్యునిటీ ఆంబుష్

ఝార్ఖండ్‌లోని ఖుంటీ జిల్లా ఆడ్కీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జోర్కో అడవిలో పిఎల్‌జిఏ బలగాలపై దాడికి వచ్చిన పోలీసు బలగాలే ఆంబుష్‌కు గురైన ఘటన 2009 ఏప్రిల్ 4న జరిగింది. పిఎల్‌జిఏ బలగాల మకాం సమాచారం తెలుసుకున్న పోలీసులు 200 మంది (ఎస్ఓజి, ఎస్‌టిఎఫ్, సిఆర్‌పిఎఫ్) తెల్లవారగానే దాడికి బయలుదేరారు. ఆ సమాచారం తెలుసుకున్న పిఎల్‌జిఏ కమాండ్ వెంటనే సమయస్ఫూర్తితో నిర్ణయం తీసుకుంది. కమాండ్ ఆదేశంతో గెరిల్లాలు తమ మకాంకు కొంచెం ముందువైపు ఒక సైట్‌ను ఎంపిక చేసుకొని పొజిషన్లు తీసుకున్నారు. పోలీసులు మకాం వైపుకు బయలుదేరారు. దాదాపు 20 మంది పోలీసులు మన సైట్‌లోకి రాగానే పిఎల్‌జిఏ సర్‌ప్రైజ్‌గా దాడి చేసింది. ఇరుపక్షాల మధ్య ముఖాముఖీ యుద్ధం జరిగింది. చచ్చిన పోలీసుల ఆయుధాలను గెరిల్లాలు వెంటనే సీజింగ్ చేసున్నారు. మొదట ఇద్దర్ని, తర్వాత ముగ్గురిని మట్టిగరిపించి వారి ఆయుధాలు స్వాధీనం చేసుకొని పోలీసులను తరిమి కొడుతూ, అప్పటికే పోరాటం ప్రారంభమై మూడు గంటలు కావడంతో పిఎల్‌జిఏ బలగాలు రిట్రీట్ అయ్యాయి. ఒక గ్రామంలో గెరిల్లాలు నీళ్లు తాగుతుండగా అదనపు బలగాలు వస్తున్న సమాచారం వైర్‌లెస్ ద్వారా వింటుండగానే అదనపు బలగాలు గెరిల్లాలకు తారసపడడంతో తిరిగి పోరాటం ప్రారంభమైంది. అయితే పిఎల్‌జిఏ బలగాలు చొరవను తమ చేతిలో వుంచుకుంటూ సాగించిన ప్రతిఘటనతో అదనపు బలగాలు వెనుదిరగక తప్పలేదు. మొత్తం ఘటనలో మరో ముగ్గురు పోలీసులు గాయపడగా, ఏకె-47-2, ఇన్‌సాస్-1, తూటాలు-146, గ్రెనేడ్లు-6, మోర్టార్ షెల్స్-5, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు-2 తదితరములను శత్రువు నుంచి పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

ఈ ఘటన శత్రువులో తీవ్ర భయాందోళల్ని రేకెత్తించింది. విప్లవ ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పిఎల్‌జిఏ బలగాల ఆత్మవిశ్వాసం, మనోస్థైర్యం పెరిగాయి.

### బ్యాంకు వాహనంపై పిఎల్‌జిఏ దాడి – కోటి రూపాయల నగదు స్వాధీనం

ఒడిషాలోని మల్కన్‌గిరి జిల్లా కేంద్రానికి వస్తున్న స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వ్యాన్‌పై 2009 ఏప్రిల్ 5న పిఎల్‌జిఏ బలగాలు దాడి చేసి ఒక కోటి రూపాయల నగదును జప్తు చేసుకున్నాయి. ఈ వ్యాన్ చిత్రకొండ నుంచి మల్కన్‌గిరి వస్తుండగా బలిమెల వద్ద ముందుగానే మాటుగాచిన పిఎల్‌జిఏ బలగాలు ఈ వ్యాన్‌ను అడ్డగించి నగదును జప్తు చేసుకున్నాయి.

### దామన్‌జోడి (నాల్కో) రెయిడ్

ఒడిషాలోని కోరాపుట్ జిల్లా దామన్‌జోడి కొండల మీద పంచ్‌పట్మాలీ వద్ద ఉన్నతస్థాయి రక్షణలో వున్న ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన నాల్కో బాక్సైట్ గనుల మీద, జెలిటిన్ గొడౌన్ మీద, సిఐఎస్ఎఫ్ క్యాంపు మీద అత్యంత ఖచ్చితమైన పథకంతో సాహసోపేతంగా 2009 ఏప్రిల్ 12 అర్ధరాత్రి సమయంలో పిఎల్‌జిఏ

## టవ్వెటోలా ఆంబుష్

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లా ధనోరా తాలూకాలో నాగపూర్-రాజ్‌నాంద్‌గావ్ అంతర్‌రాష్ట్ర రహదారిపై టవ్వెటోలా గ్రామం వద్ద 2009 మే 21న పిఎల్‌జిఏ బలగాలు నిర్వహించిన మరో సాహసోపేతమైన ఆంబుష్‌లో సి-60 కమాండో పోలీసుల గస్తీ దళంలోని ఒక టిఐ, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా మొత్తం 16 మంది పోలీసులు తుడిచిపెట్టుకుపోయారు. ఇందులో ఏకె-47-3, ఎస్ఎల్ఆర్-13, తూటాలు-1000 వరకూ పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

## సమన్వయంతో సాగిన పుస్‌రో (బెర్మో), కోద్‌వాడీహ్ బిడవా ఆంబుష్‌లు

ఝార్ఖండ్‌లోని బొకారో జిల్లా పుస్‌రో పట్టణంలో స్టేట్‌బ్యాంకు వద్ద పోలీసు గస్తీ వాహనంపై 2009 జూన్ 12న పిఎల్‌జిఏ దాడి చేసింది. ప్రతి రోజు ఉదయం 11:15 నుండి సాయంత్రం 3:30 గంటల మధ్య జీపు లేదా బొలేరోలో పోలీసులు 5-8 సంఖ్యలో రెండు, మూడు రౌండ్లు స్టేట్‌బ్యాంకు వరకు గస్తీ తిరుగుతారనీ, స్టేట్‌బ్యాంకు దగ్గరకు రాగానే పోలీసులు బ్యాంకులోకి, దుకాణాలు, హోటళ్లలోకి వెళ్లి 10-15 నిమిషాలు గడుపుతారనే సమాచారం మీద ఆధారపడి పిఎల్‌జిఏ పథకం రూపొందించుకుంది. అనుకున్న ప్రకారం పోలీసు గస్తీ వాహనం వచ్చి ఆగింది. పోలీసులు వాహనం దిగి యధావిధిగా బ్యాంకులోకి, దుకాణాల్లోకి, హోటళ్లలోకి వెళ్లి బాతాకానీ కొడుతున్నారు. ఇదే అదనుగా భావించి 8 టీములుగా ఉన్న అస్సాల్ట్ గ్రూపు వారిపై సర్‌ప్రైజ్‌గా దాడి చేసింది. అనంతరం ఇన్‌సాస్-3, దాని మాగజైన్లు-10, తూటాలు-115, ఎస్‌ఎల్‌ఆర్-1, దాని మాగజైన్లు-2, తూటాలు-98 స్వాధీనం చేసుకుంది.

### *జన్ మిలీషియా దళం ఆధ్వర్యంలో కోద్‌వాడీహ్ బిడవా డిమాలిషన్ ఆంబుష్*

పుస్‌రో దాడికి రూపొందించిన పథకంలో భాగంగానే, శత్రు అదనపు బలగాలను నిరోధించటం కోసం ఆరు రోడ్లపై మన పునాది బలగాలను అంటే జన్ మిలీషియా దళాల నేతృత్వంలో టూ మేన్, త్రీ మేన్ ఆంబుష్‌లను ఏర్పాటు చేయటం జరిగింది.

పుస్‌రో దాడి జరిగిన తర్వాత నవాడీహ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జి, 24 మంది పోలీసులతో ఒక మైన్‌ప్రూఫ్ వాహనంలో మనల్ని వెంటాడి దెబ్బతీసే లక్ష్యంతో బయలుదేరాడు. ఈ వాహనం మధ్యాహ్నం 2:30 గంటలకు కోద్‌వాడీహ్ బిడవా గ్రామం వద్దకు రాగానే మన జన్ మిలీషియా దళపు ఆంబుష్ టీం ముందే అమర్చిన మైన్‌ను ఖచ్చితంగా లక్ష్యాన్ని చూసి పేల్చివేసింది. దీంతో మైన్‌ప్రూఫ్ వాహనం పూర్తిగా ధ్వంసమైంది. అందులోని పోలీసులు అదనపు బలగాలు వచ్చి మద్దతు అందించేంత వరకూ ధ్వంసమైన ఆ వాహనంలోనే అనేక గంటల పాటు ఇరుక్కుపోయి తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పెద్దయెత్తున జరిగిన ఈ పేలుడులో 9 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఘటనా స్థలంలోనే మట్టిగరవగా, ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకడు తర్వాత ఆసుపత్రిలో చచ్చాడు.

శత్రువు పెద్దయెత్తున చుట్టివేత, అణచివేత దాడులు చేసినప్పటికీ, మనం ఒక నెల పాటు వేచి చూసి, సరియైన సైనిక ఎత్తుగడల ద్వారా వరుసగా రెండు దాడులను విజయవంతం చేయగలిగాం. శత్రువు ఎన్ని అణచివేత విధానాలను అమలు చేసినా, పోరాటం అంతం కాదనీ, యుద్ధశాస్త్రానికి అనుగుణంగా సైనిక నియమాలను, విధానాలను అనుసరించి సరియైన సమయంలో, సరియైన పథకాన్ని రూపొందించగలిగితే లేదా ఆచరణలోకి దిగితే, అనివార్యంగానే విజయం లభిస్తుందని అనుభవం ద్వారా రుజువైంది.

పుస్‌రో - బెర్మో ప్రాంతం బొగ్గు గనుల ప్రాంతాల్లో ఒక ప్రాంతం. ఇక్కడ బొగ్గు మాఫియాల ప్రత్యేకించి ప్రస్తుతం మురారీ పాండేయ్ ముఠా పెత్తనం ఉంది. అతని తమ్ముడు, లోక్‌సభ సభ్యుడు అయిన రవీంద్ర పాండేయ్ పెత్తనం అక్కడ ఇప్పటికీ కొనసాగుతోంది. గనుల్లో అతని ఆధిపత్యం ఉంది. వీడు వందలాది వాహనాలు, డజన్ల కొలదీ ట్యాంకులు, సినిమా హాళ్లు నడిపిస్తున్నాడు. వీటి ద్వారా అతను సాధారణ ప్రజలను ఏ విధంగా దోపిడి, పీడనలకు గురిచేస్తున్నాడో సులభంగానే అర్థం చేసుకోవచ్చు. ఈ దాడులతో అతని అహంకారాన్ని దెబ్బతీయటం జరిగింది. పోలీసుల మోరేల్ పడిపోయింది. మరోవైపు పట్టణ ప్రజానీకంలో, కార్మికుల్లో, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతంలో ఈ దాడుల వల్ల ఎంతో అనుకూలమైన ప్రభావం పడింది.

దాడి చేసింది. దాదాపు 8 గంటల పాటు ఏకధాటిగా సాగిన సమరంలో 10 మంది సిఐఎస్‌ఎఫ్ జవాన్లు మట్టికరవగా, 6 గురు గాయపడ్డారు. ఈ దాడిలో 10 ఇన్‌సాస్ రైఫిళ్లను, ఒక ఇన్‌సాస్ ఎల్‌ఎంజి, ఒక రబ్బర్ బుల్లెట్ తుపాకి 2000 తూటాలను, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్-9, బుల్లెట్‌ప్రూఫ్ హెల్మెట్-6, రెండున్నర టన్నుల జెలిటిన్ తదితరములు స్వాధీనమయ్యాయి. ఈ దాడి ప్రారంభానికి ముందే ఆ ప్రాంతంలోని మొబైల్ టవర్‌ను పిఎల్‌జిఏ పడగొట్టి కమ్యూనికేషన్‌ను తెంచివేసింది. క్యాంపుకు వచ్చే అన్ని ప్రధాన మార్గాల్లో మందుపాతర్లు, బూబీట్రాప్‌లు అమర్చి పోలీసు అదనపు బలగాలు వెంటనే చేరుకోకుండా అడ్డుకుంది. ఈ రెయిడ్‌లో శత్రువుతో హోరాహోరీ పోరాటంలో నలుగురు పిఎల్‌జిఏ పోరాటయోధులు సిఆర్‌సి కంపెనీ-2కు చెందిన కామ్రేడ్ వర్గీష్ (కీర్తి-పిపిసిఎం, సెక్షన్ కమాండర్), శ్రీకాకుళం-కోరాపుట్ డివిజన్‌కు చెందిన కామ్రేడ్ రాజు (ఏసిఎం) కంపెనీ సభ్యులు కామ్రేడ్స్ రఘు, సుఖరాంలు అమరులయ్యారు.

#### లాందుప్ ఆంబుష్

ఝార్ఖండ్‌లోని లాతేహార్ జిల్లా ఛంద్వా పోలీస్‌స్టేషన్ పరిధిలో హేస్లా అడవుల్లో లాందుప్ గ్రామ సమీపంలో బిఎస్‌ఎఫ్ పోలీసులు ప్రయాణిస్తున్న ఒక బస్సును పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. 2009 ఏప్రిల్ 16 తెల్లవారుజామునే ఎన్నికల సిబ్బందికి రక్షణగా వచ్చి, సిబ్బందిని ఎన్నికల కేంద్రం వద్ద దించి పోలీసులు వాపస్ వెళుతున్నారు. ముందే రూపొందించుకున్న పథకం ప్రకారం వెనుకవైపున

ఉన్న బస్సును పిఎల్‌జిఏ పేల్చివేసింది. మైన్ సరిగ్గా బస్సు కింద పేలకపోవడం వల్ల ఘటనా స్థలంలో 5 గురు బిఎస్ఎఫ్ పోలీసులు, బస్సు డ్రైవర్, క్లీనర్ చనిపోయారు. 15 మంది పోలీసులు గాయపడ్డారు. గాయపడినవారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో మరణించారు. ముందు బస్సులోని పోలీసులు ఆగకుండా బస్సులో నుంచే కాల్పులు జరుపుతూ పారిపోయారు.

**మాడెక్ ఆంబుష్**

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా భూసరాస్ సిఆర్‌పిఎఫ్ క్యాంపు నుండి పోలింగ్ పార్టీని తీసుకొని 60 మంది సిఆర్‌పిఎఫ్, డిఎఫ్ బలగాలు 2009 ఏప్రిల్ 16న మాడెక్ గ్రామ పోలింగ్ కేంద్రానికి వస్తున్నాయి. పిఎల్‌జిఏ ద్వితీయ బలగాలు మాటుగాచి వీరిపై దాడి చేశాయి. ఆంబుష్ సైట్‌లో ట్రెంచిలు తవ్వి, వాటిలో ఇనుపరాడ్లు అమర్చారు. చెట్లకు ఇనుప మొలల చెక్కలు పెట్టారు. కాల్పుల్లో చిక్కుకున్న పోలీసులు పొజిషన్ తీసుకున్నా, రిట్రీట్ అయినా నష్టపోయే విధంగా ఆంబుష్ సైట్‌ను తయారు చేశారు. అనుకున్నట్లే పోలీసులు ఆంబుష్ సైట్‌లోకి రాగానే అస్సాల్ట్ టీం తోపును పేల్చి ఆంబుష్‌ను ప్రారంభించింది. దీంతో ఖంగుతిన్న పోలీసులు పొజిషన్ తీసుకునే క్రమంలో ట్రెంచిలో పడి ఇనుప రాడ్లు దిగబడ్డాయి. చెక్కలకు నాటిన మొలలు పోలీసుల వీపులకు, తలలకు, కాళ్లకు గాయాలు చేశాయి. ట్రాప్‌ల్లో చిక్కుకోవడం వల్ల పోలీసులు మానసికంగా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గాయాలైనవారు కనీసం నడవలేని పరిస్థితి ఏర్పడడంతో, అదనపు బలగాలు వచ్చి వారిని తరలించాల్సి వచ్చింది. ఈ దాడిలో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు చావగా, 5 గురు సిఆర్‌పిఎఫ్ జవాన్లు, డిఎఫ్ జవాను తీవ్రంగా గాయపడ్డారు. ఒక ఎస్ఎల్ఆర్ గెరిల్లాల స్వాధీనమైంది.

**మొహబ్బత్‌పుర్ ఆంబుష్**

ఉత్తర బీహార్‌లోని ముజఫర్‌పుర్ జిల్లా దేవరియా పోలీస్‌స్టేషన్ పరిధిలో మొహబ్బత్‌పుర్ గ్రామ పంచాయితీ పరిధిలో కర్పూర్ చౌక్ వద్ద వైశాలీ కాలవ వంతెనపై 2009 ఏప్రిల్ 16న ధర్‌ఫరీ గ్రామంలో ఎన్నికలు ముగిసిన తర్వాత అక్కడ నుంచి వాపస్ వెళుతున్న ఒక పోలీసు గస్తీ వాహనాన్ని పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. ఇందులో ఒక ఎస్ఐతో సహా 4 గురు పోలీసులు, ఒక మెజిస్ట్రేట్ చావగా, మరి కొందరు గాయపడ్డారు. అనంతరం గెరిల్లాలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

**ఆసిర్‌గూడ ఆంబుష్**

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా కుంట ఏరియాలో బెజ్జి పోలీస్‌స్టేషన్ నుంచి వింజరం పోలీస్ క్యాంపుకు ఒక ట్రాక్టర్‌లో వాపస్ వెళుతున్న సిఆర్‌పిఎఫ్, జిల్లా పోలీసు సంయుక్త గస్తీ దళంపై కొత్తచెరువు గ్రామ అడవిలో పిఎల్‌జిఏ మందుపాతర్లతో దాడి చేసింది. ఇందులో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు, 5 గురు ఎస్‌పిఓలు, 4 గురు సల్వాజుడుం గూండాలు చచ్చారు. ఒక రోజు ముందు ఈ పోలీస్ బ్యాచ్ బెజ్జి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తిండి సామాను అందించింది. దీంతో గెరిల్లాజోన్ లోపలి పోలీస్‌స్టేషన్లకు, క్యాంపులకు, ఔట్‌పోస్టులకు తిండి సామాను అందించడానికి కూడా కిరాయి పోలీసు మూకలు భీతిల్లుతున్నాయి. ఈ దాడి అనంతరం వచ్చిన పోలీసుల నుంచి ఐదు 0.303 తుపాకులను, 240 తూటాలు మొదలైన వాటిని పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

**పిరాలీగాడీ మోడ్ వద్ద ఆంబుష్**

పశ్చిమబెంగాల్‌లోని బంకురా జిల్లా సారంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో పిరాలీగాడీ భద్రత కోసం 5 గురు పోలీసులను మోహరించగా వారిపై 2009 జూన్ 3న పిఎల్‌జిఏ దాడి చేసింది. మధ్యాహ్నం సమీపంలోని ఒక హొటల్‌లో వారు భోజనం చేస్తుండగా పోలీసులపై ఈ సర్‌ప్రైజ్ దాడి జరిగింది. ఈ దాడిలో ముగ్గురు పోలీసులు చావగా, మరో ఇద్దరు గాయపడ్డారు. అనంతరం వారి ఆయుధాలు, మందుగుండును గెరిల్లాలు స్వాధీనం చేసుకున్నారు.

**సరేన్‌గడా–అరువాంగా ఆంబుష్**

ఝార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భూం జిల్లా సరండా అడవుల్లోని కోయిల్‌కెరా పోలీస్‌స్టేషన్ పరిధిలో సరేన్‌గడా అరువాంగా గ్రామం వద్ద 2009 జూన్ 10న రాష్ట్ర పోలీసు, సిఆర్‌పిఎఫ్ బలగాల సంయుక్త గస్తీ దళంపై పిఎల్‌జిఏ ఆంబుష్ జరిగింది. గస్తీ ముగిసిన తర్వాత ఒక ట్రక్కులో పోలీసులు వాపస్ వెళుతుండగా, అప్పటికే మాటుగాసిన పిఎల్‌జిఏ మందుపాతర్లతో దాన్ని పేల్చివేశాయి. ఈ పేలుడులో ఒక సిఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్, గోయల్‌కెరా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ, ఒక ఏఎస్ఐతో సహా మొత్తం 10 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు కుక్కచావు చచ్చారు.

**ఫుల్‌బసీ నది వద్ద ఆంబుష్**

ఝార్ఖండ్-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో గుమ్లా జిల్లాలోని ఫుల్‌బసి నదిలో (నీళ్లు లేవు) చాందో పోలీసు గస్తీ దళం ప్రయాణిస్తున్న డంపర్‌ను 2009 జూన్ 16న పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. ఇందులో ఏడుగురు జవాన్లు కుక్కచావు చచ్చారు. డ్రైవర్ కూడా మరణించాడు. చాందో పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో 25-30 మంది సాయుధ పోలీసులు ఉదయం నాలుగు గంటలకు కాలినడకన జార్ఖండ్ సరిహద్దు వరకూ గస్తీ చేస్తూ వెళ్లారు. తిరిగి వాపస్ వస్తున్న సమయంలో బాక్సైట్ ఖనిజాన్ని తీసుకొని వెళుతున్న మూడు డంపర్లలో పోలీసులు ఎక్కారు. బర్గడ్ గ్రామం వద్ద ఫుల్‌బసీ నదిని రెండు డంపర్లు దాటి వెళ్లిపోగా, పోలీసులు వున్న మూడవ డంపర్‌ను నదిలోనే రెండు మైన్లతో పిఎల్‌జిఏ పేల్చివేసింది.

**బెహరాడీహ్ ఆపర్చ్యునిటీ ఆంబుష్**

ఝార్ఖండ్‌లోని పలామూ జిల్లా బెహరాడీహ్ వద్ద కూంబింగ్ జరుపుతున్న పోలీసు బలగాలపై 2009 జూన్ 16న నిర్వహించిన ఆపర్చ్యునిటీ ఆంబుష్‌లో 5 గురు ఎస్ఓజి పోలీసులను పిఎల్‌జిఏ నిర్మూలించింది. 11 మందిని గాయపర్చింది. ప్రజా మిలీషియా బలగాల ద్వారా పోలీసులు వస్తున్న సమాచారం అందుకున్న పిఎల్‌జిఏ అప్పటికప్పుడు పథకాన్ని రూపొందించుకుంది. పథకాన్ని అమలు చేయబోయేలోపే శత్రువు పిఎల్‌జిఏ బలగాలకు తారసపడ్డాడు. దీంతో ఫైరింగ్ ప్రారంభమైంది. పిఎల్‌జిఏ పోరాటయోధులు చొరవను తమ చేతిలోకి తీసుకొని కొంచెం ముందుకు అడ్వాన్స్ అయ్యి శత్రువుకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా దాడి చేయడంతో శత్రువే

## లఖీసరాయ్ జిల్లా కోర్టుపై సాహసోపేతమైన దాడి – సిఎంసి సభ్యుడు కామ్రేడ్ సునిర్మల్ విడుదల

బీహార్‌లోని లఖీసరాయ్ జిల్లా కోర్టు ప్రాంగణంలో 2009 జూన్ 23న పిఎల్‌జిఏ బలగాలు అత్యంత సర్‌ప్రైజుగా దాడి చేసి శత్రువు చెర నుంచి మన పార్టీ సిసి/పిబి/సిఎంసి సభ్యుడు, తూర్పు రీజినల్ కమాండ్ కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ సునిర్మల్‌ని విడిపించాయి. గెరిల్లాజోన్ ప్రాంతానికి చాలా దూరంలోనూ, పూర్తిగా శత్రు శిబిరంలో వున్న లఖీసరాయ్ జిల్లా కోర్టుపై దాడి చేయడం అనేది నిజంగా ఒక సవాల్. సిఎంసి ప్రత్యక్ష నేతృత్వంలో మొత్తం ఈ శత్రు శిబిరంపై ఒక అంచనాకు వచ్చి, శత్రు బలహీనతలను పసిగట్టడం ద్వారా అత్యంత పకడ్బందీగా ఒక పథకం రూపొందించింది. శత్రువు కామ్రేడ్ సునిర్మల్‌ను కోర్టులో హాజరుపర్చేటప్పుడు పిఎల్‌జిఏ బలగాలు ముందే రూపొందించుకున్న పథకం ప్రకారం ప్రాణాలకు తెగించి ఈ చర్యకు దిగాయి. గెరిల్లాలు కామ్రేడ్ సునిర్మల్‌కు ఎస్కార్ట్‌గా వున్న పోలీసులపై బడి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఆయుధాల్లో కొన్నింటిని గుంజుకున్నారు. ఒక పోలీసు జవాన్ ఫైరింగ్ ప్రారంభించడంతో బాంబులు, గ్రెనేడ్లతో వాడిని పారదోలారు. అనంతరం కామ్రేడ్ సునిర్మల్‌ను విజయవంతంగా విడిపించుకొని సురక్షిత ప్రాంతానికి పిఎల్‌జిఏ బలగాలు రిట్రీట్ అయ్యాయి. మొత్తం దాడి నిర్వహణకు మోటార్ సైకిళ్ల వలయాన్ని, సెక్యూరిటీ వలయాన్ని ఏర్పర్చుకోవడం ద్వారా పిఎల్‌జిఏ ఈ దాడిని విజయవంతం చేయగలిగింది.

శత్రు చెరలో ఉన్న మన కేంద్రకమిటీ నాయకుడిని కోర్టు ప్రాంగణంలో దాడిచేసి విడిపించుకోవడం అనేది చారిత్రకంగా మొట్టమొదటిసారి జరిగిన ఘటన. అరెస్టుల పరంపరతో తీవ్రనష్టాలను ఎదుర్కొంటున్న పరిస్థితిలో ఈ దాడి విప్లవ శ్రేణులలో కొత్త ఉత్సాహాన్ని, ఊపును, కొత్త ఉల్లాసాన్ని, కొత్త శక్తిని, కొత్త జీవాన్ని నింపింది.

నష్టపోయాడు. శత్రు బలగాలు కంపెనీ సంఖ్యలో వున్నప్పటికీ, ప్లాటూన్ సంఖ్యలో వున్న పిఎల్‌జిఏ బలగాలు శత్రువును దెబ్బతీయడం ఇందులో విశేషం.

**లాతేహార్ జిల్లాలో ఆంబుష్**

ఝార్ఖండ్‌లోని లాతేహార్ జిల్లాలో లాంగ్‌రేంజి పెట్రోలింగ్ నిర్వహించి వాపస్ వెళుతున్న పోలీసు బలగాల మీద 2009 జూన్ 16న పిఎల్‌జిఏ దాడి చేసింది. ఇందులో 4 గురు పోలీసులు చావగా, అంతకంటే ఎక్కువ మంది పోలీసులు గాయపడ్డారు.

**పాలూరు ఆంబుష్**

ఒడిషాలోని కోరాపుట్ జిల్లా నారాయణపట్నా బ్లాకులో 2009 జూన్ 18న పాలూరు వద్ద ఒక పోలీసు వాహనాన్ని పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. ఇందులో 10 మంది పోలీసులు కుక్కచావు చచ్చారు. పోలీసు బలగాలను ఆంబుష్ సైట్‌లోకి ఆకర్షించడం కోసం ప్రజా మిలీషియా బలగాలు చెట్లు నరికి రోడ్డుకు అడ్డంగా పడవేశారు. దీంతో ఈ రోడ్డు బ్లాకును తొలగించేందుకు సిఆర్‌పిఎఫ్, ఆర్‌ఏఎఫ్ బలగాలు జీపులో వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఎనిమిది ఇన్‌సాస్ రైఫిళ్లు, మందుగుండును స్వాధీనం

## 'ఆపరేషన్ వికాస్' – మదనవేడ డెలిబరేట్ ఏరియా ఆంబుష్

దండకారణ్యంలోని రాజనాంద్‌గావ్ జిల్లా మాన్‌పూర్ బ్లాకులో కోర్‌కొట్టి గ్రామం సమీపంలోని అడవిలో మాన్‌పూర్ ప్రధాన రహదారి (గడ్చిరోలీ-దుర్గ్ జాతీయ రహదారి)పై 2009 జూలై 12న సుమారు నాలుగు గంటల వ్యవధిలో ఒకే ఆంబుష్ సైట్‌లో శత్రు బలగాలపై పిఎల్‌జిఏ బలగాలు గెరిల్లా బెటాలియన్ స్థాయిలో రెండుసార్లు ఆంబుష్‌లు నిర్వహించి శత్రువు గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. అవుంధీ పోలీస్‌స్టేషన్ నుంచి మరో రోడ్డుపై వస్తున్న అదనపు బలగాలపై కొరేకట్ట వద్ద పిఎల్‌జిఏ బలగాలు మరో దాడి చేశాయి. మదనవేడ బేస్‌క్యాంపు సమీపంలో పోలీసు బలగాలపై దాడి చేసి ఇద్దరు పోలీసుల్ని హతమార్చడంతో కదలిన అదనపు బలగాలపై వేరు వేరు చోట్ల ఆంబుష్‌లు నిర్వహించడం ఈ ఏరియా ఆంబుష్ ప్రత్యేకత. శత్రువు మైన్‌ప్రూఫ్ వాహనాన్ని ఆంబుష్ సైట్‌లోకి తెచ్చి పిఎల్‌జిఏ బలగాలను ఎదుర్కోగలననే భ్రమల్ని పెట్రోల్ బాంబుల ద్వారా, సాహసోపేతమైన అస్సాల్ట్ విన్యాసాల ద్వారా విఫలం చేశాయి. భీషణ పోరాటం ద్వారా పిఎల్‌జిఏ బలగాలు ఏరియా ఆంబుష్‌ను విజయవంతంగా నిర్వహించి నూతన అనుభవాన్ని పొందాయి. ఈ ఆంబుష్‌లో రాజనాంద్‌గావ్ జిల్లా ఎస్‌పి వివేక్ చౌబే, ఇద్దరు ఎస్‌ఐలతో సహా 30 మంది పోలీసులను పిఎల్‌జిఏ నిర్మూలించింది. మరో 12 మంది పోలీసులు ఇందులో గాయపడ్డారు. 25 ఆయుధాలను (ఏకె-47-7, ఎస్‌ఎల్‌ఆర్-3, ఇన్‌సాస్-14, 2" మోర్టార్-1), మోర్టార్ షెల్స్-3, గ్రెనేడ్లు-15, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు (ప్లేట్లు)-35, బుల్లెట్‌ప్రూఫ్ హెల్మెట్లు-14, 923 తూటాలు తదితరములను శత్రు బలగాల నుంచి పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

అమరులు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, పీపుల్స్ సెక్యూరిటీ సర్వీస్ (పిఎస్‌ఎస్) ఇంటలిజెన్స్ డైరక్టర్ కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి (వికాస్), డికె ఎస్‌జడ్‌సిఎం కామ్రేడ్ వికాస్‌ల స్మృతిలో, ప్రజాయుద్ధాన్ని మరో అడుగు ముందుకు వేయించాలనే లక్ష్యంతో ఈ ఆంబుష్ జరిగింది. 2006లో కామ్రేడ్ వికాస్‌ను బూటకపు ఎన్‌కౌంటర్‌లో హతమార్చడంలో, విప్లవోద్యమాన్ని దెబ్బతీయడానికి అనేక కుట్రలకు, కూహకాలకు పాల్పడడంలో ముందునిల్చిన పాలకవర్గ కిరాయి బంటు ఎస్‌పి వివేక్ చౌబేను మట్టుబెట్టడం ద్వారా పిఎల్‌జిఏ ప్రతీకారం తీర్చుకుంది. ఈ వీరోచిత చర్యలో పిఎల్‌జిఏకు ఎలాంటి నష్టాలు జరగకపోవడం విశేషం.

## పాలచెల్మ ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా చింతగుప్ప పోలీస్‌స్టేషన్ పరిధిలో సిఆర్‌పిఎఫ్ బలగాలలోని ఎలైట్ ఫోర్స్ అయిన కోబ్రా కమాండోలపై 2009 సెప్టెంబర్ 17న పిఎల్‌జిఏ తిరుగులేని విధంగా దాడి చేసి తన్నితరిమింది. నక్సలైట్ల నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన భారీ సైనిక అభియాన్ 'ఆపరేషన్ గ్రీన్ హంట్' మోహరించిన కోబ్రా బలగాలపై మొట్టమొదటి దెబ్బ ఇది. నక్సలైట్లపై తలపడేందుకు ప్రత్యేక శిక్షణ పొంది వచ్చిన కోబ్రా బలగాలకు తొలి క్యాంపెయిన్‌లోనే చావు ముంచుకొచ్చింది. ఈ బలగాలను మొట్టమొదట దండకారణ్యంలోని బీజాపూర్, దంతేవాడ జిల్లాల్లో మోహరించారు. వీటి తొలి క్యాంపెయిన్‌లోనే నక్సలైట్లపై పెద్ద విజయం సాధించే లక్ష్యంతో కిష్టారం ఏరియాలో పిఎల్‌జిఏకు చెందిన ఆయుధాలు తయారు చేసే ఒక చిన్న క్యాంపుపై దాడి చేసేందుకు పథకం రూపొందించుకున్నారు. ఈ పాకెట్ మొత్తాన్ని 'చుట్టుముట్టి ధ్వంసం చేసే పద్ధతిని' అమలు చేస్తూ 800 మంది కోబ్రా పోలీసులు మూడు వైపుల నుంచి ఏరియాలోకి చొరబడ్డారు. మొదటి బ్యాచ్ చింతగుప్ప పోలీస్‌స్టేషన్ నుంచి 16 కి.మీ. దూరం రాత్రిపూట రహస్యంగా నడిచి సింగన్‌మడుగు వద్ద వున్న ఆయుధాల క్యాంపుపై దాడి చేసింది. ఆ గ్రామంలో మాడివి దేవాల్‌ను పట్టుకొని కాల్చిచంపింది. రెండవ బ్యాచ్ ఆంధ్రవైపు నుంచి 30 కి.మీ. నడిచి పాలచెల్మ, గట్టపాడ్, బూర్లంక గ్రామాలపై దాడి చేసి ఆరుగురు ప్రజలను పట్టుకొని ఊచకోత కోసింది. మూడవ బ్యాచ్ బెజ్జి పోలీస్‌స్టేషన్ నుంచి 10 కి.మీ. నడిచి గచ్చనపల్లి, ఎతరాజ్‌పాడ్, ఎండపాడ్ గ్రామాలపై దాడి చేసి ఐదుగురు ప్రజలను హత్య గావించింది. ఇళ్లను తగులబెట్టింది. కోళ్లు, పందుల్ని చంపితిన్నది. మొత్తం మీద ఈ దాడులు ప్రజలకు చెందిన లక్షల రూపాయల విలువైన ఆస్తిపాస్తులకు తీవ్రంగా నష్టం కలిగింది.

ఇది ఇలా వుండగా, మన ఆయుధాల తయారీ క్యాంపుపై శత్రువు దాడి చేశాడనే సమాచారం పిఎల్‌జిఏ బెటాలియన్‌కు తెలిసింది. వెంటనే అది శత్రువుపై ఎదురుదాడి చేయాలని నిర్ణయించుకొని అడ్వాన్స్ అయ్యింది. పరిగెత్తుకుంటూ శత్రు పరిసరాలకు చేరుకునే సరికి రెండు గంటలు పట్టింది. శత్రు బలగాలు పిఎల్‌జిఏ బలగాలను చూసి పారిపోనారంభించాయి.

వెంటనే పిఎల్‌జిఏ బెటాలియన్ వేగంగా శత్రువును వెంటాడి సమీపానికి చేరుకుంది. బెటాలియన్ నుంచి ఒక బ్యాచ్ ముందుకు అడ్వాన్స్ అయ్యి ఫైరింగ్ ప్రారంభించింది. కాని, శత్రువు ఎట్లాగైనా అక్కడి నుంచి పారిపోవాలనే దానితో వేగంగా వురుకుతున్నాడు. జవాబుగా ఫైరింగ్ చేయలేదు. ఎక్కడా ఆగలేదు. మళ్లీ మరో చోట పిఎల్‌జిఏ బలగాలు శత్రువును చుట్టుముట్టే ప్రయత్నం చేయగా అక్కడా చిక్కలేదు. శత్రువును ఎలాగైనా చిక్కించుకొని దెబ్బతీయాలనే దృఢసంకల్పంతో పిఎల్‌జిఏ బలగాలు పట్టువిడువకుండా వెంటపడ్డాయి. ఈ విధంగా శత్రువును 4 కి.మీ. దూరం వెంటాడాయి. వేగంగా ఉరుకుతూ పోలీసులు ఒక చోట గుంపు గుంపు అయ్యారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పిఎల్‌జిఏ బలగాల్లో మెరుపు లాంటి టీం ఒకటి స్పీడుగా అడ్వాన్స్ అయ్యి పోలీసుల సమీపానికి వెళ్లి గురి చూసి ఫైరింగ్ చేసింది. ఈ ఫైరింగ్‌లో 6 గురు కోబ్రా కమాండోలు పడిపోయారు. వారిని వదిలి మిగిలిన పోలీసులు మళ్లీ కొంతదూరం వురికారు. పిఎల్‌జిఏ బలగాలు బాగా అలసిపోయి వుండడం, ఇక శత్రువును చుట్టుముట్టడం సాధ్యం కాని పరిస్థితుల్లో చచ్చిపడివున్న పోలీసుల వద్ద ఆయుధాలు స్వాధీనం చేసుకొని రిట్రీట్ అయ్యాయి. ఈ మొత్తం దాడిలో ఇద్దరు అసిస్టెంట్ కమాండెంట్లు, ఒక ఎస్ఐతో సహా 6 గురు కమాండోలు చచ్చారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారి వద్ద 5 ఆయుధాలు (ఏకె-2, ఎస్ఎల్ఆర్-2, ఇన్‌సాస్-1), 806 తూటాలు, 3 బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, 2 మోర్టార్ షెల్స్ గెరిల్లాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడి మూలంగా కోబ్రా బలగాలు బంధించి తీసుకువెళుతున్న కొంతమంది గ్రామస్తులు తప్పించుకోగలిగారు.

ఈ విధంగా కోబ్రా బలగాలు చేసిన హత్యలు-విధ్వంసానికి పిఎల్‌జిఏ బెటాలియన్ ప్రతీకారం తీర్చుకుంది. కిరాయి కోబ్రా బలగాలను మొదటి అభియాన్‌లోనే దెబ్బతీయడం ద్వారా వారి నైతికస్థైర్యం పడిపోయింది. విప్లవ ప్రజానీకపు మనోస్థైర్యం బలపడింది. విప్లవ ప్రజానీకం పండుగ చేసుకున్నారు. ధైర్యంగా పోరాడితే ఎటువంటి బలగాలనైనా ఓడించగలమనే విశ్వాసం ప్రజల్లో ఏర్పడింది.

చేసుకున్నాయి.

**కోకవాడ ఆంబుష్**

దండకారణ్యంలోని బస్తర్ జిల్లాలో తోంగ్‌పాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పుస్‌పాల్ రోడ్డుపై కోకవాడ వద్ద 2009 జూన్ 20న పిఎల్‌జిఏ ద్వితీయ బలగాలు నిర్వహించిన భారీ మందుపాతర పేలుడులో ఒక ట్రక్కులో ప్రయాణిస్తున్న 11 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు కుక్కచావు చచ్చారు. 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసు బలగాలను ఆంబుష్ సైట్‌లోకి ఆకర్షించేందుకు కోకవాడ రోడ్డు నిర్మాణంలో వున్న టిప్పర్లను రెండు రోజుల ముందు పిఎల్‌జిఏ దగ్ధం చేసింది. ఈ వాహనాలను పరిశీలించి వాపస్ వెళుతున్న క్రమంలో ఈ ఘటన జరిగింది.

దండకారణ్యంలో బస్తర్ జిల్లాలో ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాల సరిహద్దున జరిగిన అతిపెద్ద దాడి ఇది. గెరిల్లా యుద్ధాన్ని నూతన ప్రాంతాలకు విస్తరించేందుకు ఈ ఘటన తోడ్పడింది. ఈ ఘటనతో పిచ్చెత్తిన పోలీసులు తమ ప్రతాపాన్ని అమాయక ఆదివాసీ ప్రజలపై చూపారు. ఒడిషా సరిహద్దున ఒక సంతకు వెళ్లి వాపస్ వస్తున్న ప్రజలపై విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఇందులో సాత్‌నార్, కిందర్‌వాడ గ్రామాలలో దుర్వా ఆదివాసీ తెగకు చెందిన ఏడుగురు ప్రజలను - దేవు, లక్మా, కమ్లూ, సుక్కాల్, సంపత్, వాగా, రాంవిలాస్ - పోలీసులు తమ పొట్టన పెట్టుకున్నారు. కాని ప్రజలు కదిలి తోంగ్‌పాల్ పోలీస్‌స్టేషన్‌ను ఘెరావ్ చేసి వారి శవాలను స్వాధీనం చేసుకున్నారు. జూన్ 23న బంద్ పాటించారు. జూన్ 29న 12 వేలమంది ప్రజలు

## గడ్చిరోలిలో మల్లంపొడూర్ వద్ద పిఎల్‌జిఏ సాహసిక ఆంబుష్

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లా లాహిరి పోలీస్‌స్టేషన్‌కు అతి సమీపంలో మల్లంపొడూర్ గ్రామం వద్ద 2009 అక్టోబర్ 8న పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలు మహారాష్ట్ర కమెండో పోలీసులపై సాగించిన ఒక సాహసికమైన ఆంబుష్‌లో 17 మంది కమెండోలు కుక్కచావు చచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమ నిర్మూలనకై ఆరంభించిన 'ఆపరేషన్ గ్రీన్ హంట్'పై గట్టిదెబ్బతీసి చొరవను నిలుపుకోవడంలో, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణను విజయవంతం చేయడంలో ఈ యుద్ధచర్య తోడ్పడింది. పిఎల్‌జిఏ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శత్రు బలగాలను అనేక కి.మీ. దూరం వెంటాడి శత్రు బలగాలను చుట్టుముట్టి, శత్రు బలగాల్లో ఒక భాగాన్ని నిర్మూలించి, మిగిలిన బలగాలను లహిరి పోలీస్‌స్టేషన్ వరకు తన్నితరిమింది. ఈ ఘటన మహారాష్ట్ర సి-60 కమాండో బలగాల్లో తీవ్ర భయాందోళనలు కలిగించగా, విప్లవ ప్రజానీకాన్ని ఉత్సాహపరిచింది. మన బలగాలు అలసిపోయినప్పటికీ మూడున్నర గంటల పాటు ఆంబుష్‌లో శత్రువుతో తలపడి తమ లక్ష్యాన్ని పూరించడం ద్వారా మొత్తం పిఎల్‌జిఏకు ఒక నమూనాగా నిలిచాయి. అనంతరం ఏకె-6, ఎస్ఎల్ఆర్-9, ఎల్ఎంజి-1, మోర్టార్-1, పిస్టల్స్-2 పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది. ఈ ఆంబుష్‌లో శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ దక్షిణ గడ్చిరోలి డివిజనల్ కమాండర్ ఇన్ చీఫ్ కామ్రేడ్ మంగేష్ అమరుడయ్యాడు.

దండకారణ్యంలోని కంపెనీ-4 కేంద్రంగా గడ్చిరోలి జిల్లాలో నిర్వహించిన యుద్ధచర్యలు మొత్తం పిఎల్‌జిఏ బలగాలకు అనేక అనుభవాలను అందించాయి. ఈ జిల్లాలో జరిగిన మర్కనార్, టెవ్వెటోలా చర్యలు శత్రువుపై సాగించిన తుడిచివేత చర్యలు కాగా, లహిరి ఆంబుష్ శత్రు బలగాలను విభజించి సగం మందిని చంపడమో, గాయపర్చడమో జరిగింది. వీటన్నింటిలో ప్రధానంగా శత్రువును చుట్టుముడుతూ నిర్మూలించే ఎత్తుగడను అనుసరించారు. టవ్వెటోలా ఆంబుష్‌ను చాలా వేగంగా పూర్తి చేయగా, మిగిలిన చర్యల్లో గంటల తరబడి శత్రువుతో పోరాడడంలో మంచి అనుభవాన్ని అందించారు.

తోంగ్‌పాల్ పోలీస్‌స్టేషన్‌ను మరొకసారి ఘెరావ్ చేసి అమాయక ప్రజలను చంపిన పోలీసు అధికార్లను శిక్షించాలని డిమాండ్ చేశారు.

### గణేష్‌బహార్ కాలువ ఆంబుష్

దండకారణ్యంలోని దంతేవాడ జిల్లా గీదం-బార్సూర్‌ల మధ్య గణేష్‌బహార్ కాలువ వద్ద సిఆర్‌పిఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న ఒక ట్రక్కును 2009 జూలై 26న పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. దీంతో ఆ వాహనం పూర్తిగా ధ్వంసమై, ఏడుగురు సిఆర్‌పిఎఫ్ పోలీసులు హతమయ్యారు. ముగ్గురు గాయపడ్డారు.

### సోనో ఆంబుష్

బీహార్‌లోని జముయి జిల్లా కేంద్రంలో ఒక గస్తీ దళం మీద 2009 ఆగస్టు 23న పిఎల్‌జిఏ బలగాలు చేసిన ఒక సర్‌ప్రైజ్ దాడిలో ఐదుగురు పోలీసులు చావగా, ఒక పోలీసు గాయపడ్డాడు. గస్తీ చేసి వాపస్ వెళ్తున్న ఆరుగురు పోలీసులపై ఈ దాడి జరిగింది. ఇందులో రెండు ఎస్ఎల్ఆర్లు, నాలుగు ఇన్‌సాస్‌లు పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

## 2010

### విష్ణుపూర్ ఆంబుష్

ఝూర్ఖండ్‌లోని ఛోటా నాగపూర్ ప్రాంతం గుమ్లా జిల్లా గుర్దారీ గనుల ప్రాంతంలో 2010 జనవరి 14న పోలీసు వాహనం గస్తీ నుంచి విష్ణుపూర్ పోలీస్‌స్టేషన్‌కు వాపస్ వెళుతున్న క్రమంలో పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. ఇందులో స్టేషన్ ఇన్‌చార్జితో సహా ఆరుగురు పోలీసులు అక్కడిక్కడే మట్టిగరవగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం 9 ఆయుధాలు మన వీర పిఎల్‌జిఏ యోధులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.

ఒక రోజు ముందు విష్ణుపూర్-గుమ్లా ప్రాంతంలో పోలీసు క్యాంపుగా ఉపయోగపడే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పిఎల్‌జిఏ పేల్చివేసింది. ఈ ఘటనను పరిశీలించేందుకు మైన్‌ప్రూఫ్ వాహనంలో బయలుదేరిన సిఆర్‌పిఎఫ్, జిల్లా పోలీసు బలగాలపై సాయింత్రం 4 గంటలకు అటవీ ప్రాంతంలో ఈ మందుపాతర పేలుడు జరిగింది.

### సాంక్రేల్ రెయిడ్

ఝూర్ఖండ్-ఒడిషా సరిహద్దున పశ్చిమ మేదినీపూర్ జిల్లా సాంక్రేల్ పోలీస్‌స్టేషన్‌పై 2009 అక్టోబర్ 20న పట్టపగలు పిఎల్‌జిఏ నేతృత్వంలో సిద్ధూ-కానూ ప్రజా మిలీషియా బలగాలు దాడి చేశాయి. ఇందులో ఇద్దరు ఏఎస్ఐలు చావగా, వారి వద్ద 9 రైఫిళ్లు, 6 పిస్టళ్లు పిఎల్‌జిఏ స్వాధీనమయ్యాయి. స్టేషన్ ఇన్‌ఛార్జిని, మరొక కానిస్టేబుల్‌ను పిఎల్‌జిఏ బంధించి తన వెంట తీసుకెళ్లింది. అంతేకాక పక్కనున్న స్టేట్‌బ్యాంకు నుండి 9 లక్షల 23 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. మందుపాతర్ల భయంతో సాయంత్రం వరకూ పోలీసులు అక్కడకు వెళ్లేందుకు భయపడ్డారు. 15 నిమిషాల్లో ఈ దాడి పూర్తయ్యింది. 15 మోటార్ సైకిళ్లపై వచ్చిన 40-45 మంది గెరిల్లాలు ఈ దాడి నిర్వహించారు.

## పాలకవర్గాల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సిల్దా రెయిడ్

పశ్చిమబెంగాల్‌లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లా బీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సిల్దాలో నూతనంగా క్యాంపు వేసిన ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైఫిల్స్ బలగాలపై 2010 ఫిబ్రవరి 15న పిఎల్‌జిఏ అత్యంత సాహసోపేతంగా దాడి చేసింది. ఎర్ర పోరాట యోధులు మోటార్ సైకిళ్లపై, మెటాడోర్లపై వచ్చి సాయింత్రం 5:30 గంటలకు పోలీసు బలగాలపై సాహసోపేతంగా దాడి చేశారు. మొదటి అస్సాల్ట్‌లోనే ఒక సెంట్రీ నేలకూలగా, మరో సెంట్రీ పారిపోయాడు. స్టేషన్ లోపలికి జొరబడిన అస్సాల్ట్ టీంను దాదాపు 20 నిమిషాల పాటు పోలీసులు ప్రతిఘటించినప్పటికీ గెరిల్లాలు అత్యంత సాహసోపేతంగా పోరాడుతూ 15 మంది పోలీసులను మట్టికరిపించారు. ప్రహరీ గోడకు దగ్గరగా వున్న టార్పాలిన్ టెంట్లపై పెట్రోల్ బాంబులు వేయడంతో వాటికి మంటలు అంటుకున్నాయి. ఈ మంటల్ని చూసి భీతిల్లి 8 మంది పోలీసులు బయటికి పారిపోయారు. శత్రువు ప్లాటూన్ కమాండర్ కాల్పులు కొనసాగిస్తూ అటువైపు రాగా అతనిని కాల్చిచంపారు. ఈ లోగా గెరిల్లాలు క్యాంపును మైన్లతో పేల్చివేయటంతో పోలీసులు నిశ్చేష్టులయ్యారు. క్యాంపు పూర్తిగా ధ్వంసమైంది. మొత్తం 24 మంది పోలీసులు మరణించారు. దీంతో ఏకె-10, ఎస్ఎల్ఆర్-16, ఇన్‌సాస్-15, స్టెన్-1, పిస్టల్-1, తూటాలు-2000 మొదలైనవాటిని పిఎల్‌జిఏ విజయవంతంగా స్వాధీనం చేసుకొంది. శత్రువుతో హోరాహోరీ పోరాటంలో లాల్‌గఢ్ ప్రాంతంలోని ధర్మపూర్ ఏరియా కమాండర్, ఏసిఎం కామ్రేడ్ సుసేన్ మహతో, పార్టీ మరియు పిఎల్‌జిఏ సభ్యులు కామ్రేడ్స్ విజయ్ (సిద్ధ హంస్‌దా), చందన్ (విద్యా కిస్కూ), పిఎల్‌జిఏ సభ్యులు కామ్రేడ్స్ సూర్యా (ఠాకూర్‌దాస్ ముర్మూ), సుజీత్ సొరేన్‌లు అమరులయ్యారు. పశ్చిమబెంగాల్‌లో ఎక్కువ సంఖ్యలో శత్రువును నిర్మూలించడం ఇదే ప్రథమం కావడంతో ఈ రెయిడ్ రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా మంచి ప్రభావాన్ని వేసింది.



ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఇంకా కొన్ని రోజుల్లో జరగాల్సి వుండగా ఈ ఘటన జరిగింది. రెండు రోజుల ముందే పశ్చిమ సింఘ్‌భూమ్ ప్రాంతంలో ఒక మైన్‌ప్రూఫ్ వాహనంపై పిఎల్‌జిఏ మందుపాతర పేల్చింది. దీంతో మైన్‌ప్రూఫ్ వాహనాల్లో సైతం పోలీసులకు రక్షణ లేకుండా పోయింది.

### టిప్రాగఢ్‌లో పేలుడు పదార్థాల వాహనంపై పిఎల్‌జిఏ దాడి

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లా టిప్రాగఢ్ ప్రాంతంలో ధనోరా-మురుంగావ్ రోడ్డుపై ధనోరా-ఎర్కాడ్ గ్రామాల మధ్య పేలుడు పదార్థాలు తీసుకెళ్లే వాహనంపై 2010 మార్చి 10న పిఎల్‌జిఏ దాడి చేసి విజయవంతంగా 16 టన్నుల అమ్మోనియం నైట్రేట్ (వ్యాపారపరంగా దీనిని కెల్‌మాట్రిక్స్ అని పిలుస్తారు)ను, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకుంది. వీటి విలువ 2.75 లక్షల రూపాయలు. ఈ వాహనం మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి బైలదిల్లా వెళుతుండగా ఈ ఘటన జరిగింది.

## చారిత్రాత్మక ముకరం-తాడిమెట్ల డెలిబరేట్ ఆంబుష్

దండకారణ్యంలో దంతేవాడ జిల్లా చింతల్‌నార్ పోలీస్‌స్టేషన్‌కు కేవలం 4 కి.మీ. దూరంలో ముకరం-తాడిమెట్ల గ్రామాల మధ్య 2010 ఏప్రిల్ 6న సిఆర్‌పిఎఫ్ 62వ బెటాలియన్‌కి చెందిన జవాన్లు, కొందరు జిల్లా పోలీసులతో కలిపి 83 మందితో కూడిన పోలీసు పార్టీపై మన సాహసిక పిఎల్‌జిఏ బలగాలు భారత విప్లవోద్యమ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఒక చారిత్రకమైన దాడి నిర్వహించాయి. ఈ దాడిలో ఒక సిఆర్‌పిఎఫ్ కంపెనీ మొత్తం తుడుచుపెట్టుకుపోవటం అనేది యావత్ దేశాన్ని కుదిపేసింది. తాడిమెట్ల-ముకరం ఆపరేషన్‌ను నిర్వహించటం ద్వారా గ్రీన్ హంట్ ఆపరేషన్ పట్ల, పార్టీ నాయకత్వాన్ని పట్టుకొని క్రూరంగా హత్య గావించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల ప్రజలు, ప్రజాస్వామికవాదుల్లో ఎంతగా కసి పేరుకుపోయిందో పిఎల్‌జిఏ ప్రపంచానికి చాటిచెప్పింది. ఇందులో 75 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు, ఒక జిల్లా పోలీసు మట్టిగరిచారు. ఇందులో సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ సత్యవాన్, అసిస్టెంట్ కమాండెంట్ బిఎల్ మీనా, జిల్లా పోలీసు హెడ్‌కానిస్టేబుల్ సియారాం ధృవ్‌లు మరణించారు. 7 గురు జవాన్లు గాయపడ్డారు.






నిజానికి శత్రు బలగాలు ఆంబుష్ సైట్‌లోకి వచ్చి ఆంబుష్ పార్టీలోని సభ్యులను చూసి హఠాత్తుగా ఫైరింగ్ ప్రారంభించడంతో ఆంబుష్ మొదలైంది. ముందు ఎటువంటి సమాచారం లేకుండా శత్రు బలగాలు ఆంబుష్ సైట్‌లోకి వచ్చి ఫైరింగ్ ప్రారంభించడం వల్ల మొదట కొద్దిసేపు పిఎల్‌జిఏ బలగాల్లో అసందిగ్ధ పరిస్థితి ఏర్పడినప్పటికీ, పిఎల్‌జిఏ కమాండ్ ఆధ్వర్యంలో అత్యంత సమర్థవంతమైన కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్, కోఆర్డినేషన్ (సమన్వయం) సాధించడం వల్ల ఈ ఆంబుష్‌లో పిఎల్‌జిఏ చొరవను తన చేతిలో నిలుపుకోగలిగింది. దక్షిణ బస్తర్‌లో 2007లో ఉర్పల్‌మెట్ట నుంచి పరంపరగా సాగిన ఆంబుష్‌లలో దండకారణ్యంలోని పిఎల్‌జిఏ కంపెనీ-3, కంపెనీ-8లు పొందిన అనుభవాలు, నయాగఢ్, నాల్కో తదితర దాడుల్లో సిఆర్‌సి కంపెనీ-2 అనుభవాలు, వీటి కేంద్రంగా ఏర్పడిన పిఎల్‌జిఏ గెరిల్లా బెటాలియన్‌కు స్థానిక నాయకత్వమే నేతృత్వం వహించడం, ఫలితంగా ఈ నాయకత్వానికి టెర్రయిన్ మీద వున్న పట్టు, స్థానిక ప్రజానీకంతో బలమైన సంబంధాలు మరియు దృఢమైన ప్రజాపునాది ఒకదానికొకటి తోడై ఈ చారిత్రాత్మక ముకరం-తాడిమెట్ల ఆంబుష్ విజయానికి తోడ్పడ్డాయి. ముకరం దాడి పిఎల్‌జిఏ యుద్ధచర్యల అభివృద్ధిలో ముందడుగు. దీన్ని మొబైల్ యుద్ధ చర్యగా చెప్పవచ్చు.

3 గంటల పాటు యుద్ధం జరిగిన ఈ పోరులో బస్తర్ మట్టిలో పుట్టిన సాహసిక వీర పుత్రికలు-పుత్రులు 8 మంది అమరులయ్యారు. వీరు కామ్రేడ్స్ రుక్మతి (సెక్షన్ కమాండర్, ముకరం, పశ్చిమ బస్తర్), వాగాల్ (సెక్షన్ కమాండర్, రేగడిగట్ట, దక్షిణ బస్తర్), విజ్జాల్ (సెక్షన్ డిప్యూటీ, పద్మా, పశ్చిమ బస్తర్), ఇంగాల్ (సెక్షన్ డిప్యూటీ, కరిగుడం, దక్షిణ బస్తర్), రాజు (సభ్యుడు, కొండపల్లి, దక్షిణ బస్తర్), మంగు (సభ్యుడు, రేంగం, దక్షిణ బస్తర్), రామాల్ (సభ్యుడు, ముర్పల్లి, దక్షిణ బస్తర్), రతన్ (సభ్యుడు, జాడ్క, ఇంద్రావతి, మాడ్)లు. వీరి త్యాగాలను శిరోధార్యంగా చేసుకొని పిఎల్‌జిఏ బలగాలు ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసేందుకు, దానిని మరిన్ని నూతన ఎత్తులకు తీసుకుపోయేందుకు ప్రతిజ్ఞ చేశాయి.

ఈ దాడిలో 79 ఆయుధాలు (ఏకె-47-21, ఇన్‌సాస్-42, ఎల్‌ఎంజి-6, ఎస్‌ఎల్‌ఆర్-7, టు ఇంచ్ మోర్టార్లు-2, 9 ఎంఎం స్టెన్-1), తూటాలు-3,122, గ్రెనేడ్లు-39, నైట్‌విజన్-1, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్-1, వివిధ రకాల మోర్టార్ షెల్స్-14, ఎస్‌ఎల్‌ఆర్ గ్రెనేడ్ ఫైర్ పర్పస్-9 తదితర సామగ్రిని శత్రువు నుంచి పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది.

ముకరం ఆంబుష్ భారత పాలకవర్గాల్ని, కిరాయి పోలీసు బలగాల్ని తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఈ దాడిలో చనిపోయిన పోలీసుల కుటుంబాల వారు 'పీడిత వర్గాల పోలీసుల చేత తమ వర్గానికి చెందిన ప్రజల మీదనే యుద్ధం చేయిస్తున్నాయని' ప్రభుత్వాలపై

విరుచుకపడ్డారు. కాగా, శత్రువు విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో తలపెట్టిన పాశవిక గ్రీన్‌హంట్ హంతక దాడికి - 'ప్రజలపై యుద్ధం' - జవాబుగా జరిగిన ఈ సాహసిక దాడి దేశంలోని పిఎల్‌జిఏ బలగాలకు, విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు గొప్ప స్ఫూర్తి నందించింది. ఢిల్లీలోని నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థుల నుండి, గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజలలో, కార్మికులు, రైతాంగం, విద్యార్థులు, మేధావులలో విప్లవోత్సాహం వెల్లివిరిసింది. శత్రు హంతక దాడిని పిఎల్‌జిఏ ఎదుర్కోగలుగుతుందనే విశ్వాసాన్ని విప్లవ ప్రజల్లో కలిగించగలిగింది. రాజకీయంగా స్ఫూర్తిని పొందిన (పొలిటికల్‌గా మోటివేట్ అయిన) పిఎల్‌జిఏ బలగాలు అత్యంత సాహసంగా, చొరవగా శత్రువుపై దూసుకెళ్లి శత్రు బలగాలను నిర్మూలించాయి. తద్వారా పిఎల్‌జిఏ భారతదేశ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించింది.

### ప్రభుత్వ టోల్ ప్లాజాపై పిఎల్‌జిఏ దాడి

బీహార్‌లోని గయా జిల్లా అమాస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2010 మార్చి 24న ప్రభుత్వ టోల్ ప్లాజాను పిఎల్‌జిఏ పేల్చివేసింది. ఇందులో ఒక ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు, ఒక ట్రక్కు డ్రైవర్ మరణించాడు. తర్వాత గెరిల్లాలు 16 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

### మంత్రియాంబ ఆంబుష్

ఒడిషాలోని కోరాపుట్, మల్కన్‌గిరి జిల్లా కేంద్రాలను కలిపే రాష్ట్ర రహదారిపైన గోవిందపల్లి ఘాట్‌లో మంత్రియాంబ గ్రామం వద్ద 2010 ఏప్రిల్ 4న పిఎల్‌జిఏ ప్రత్యేక యాక్షన్ టీం నిర్వహించిన ఆంబుష్‌లో 11 ఎస్‌ఓజి కమాండోలు మట్టిగరిచారు. పోలీసులు ప్రయాణిస్తున్న రెండు వాహనాల్లో మొదటి వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని పిఎల్‌జిఏ మందుపాతర్లు పేల్చింది. ఆపరేషన్ గ్రీన్‌హంట్ సన్నాహాల్లో బలగాలను సమీకరిస్తున్న సమయంలోనే ఎస్‌ఓజి బలగాలకు గట్టి దెబ్బతగలడంతో శత్రు బలగాల మనోస్థైర్యం తాత్కాలికంగా పడిపోయింది. ఏఓబి ప్రాంతంలో గెరిల్లా యుద్ధాన్ని నూతన ప్రాంతాలకు విస్తరించేందుకు ఈ ఆంబుష్ తోడ్పడింది.

### టాండ్వా బాజార్ ఆంబుష్

బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లా టాండ్వా బాజార్ ప్రాంతంలో బిఎంపి, జిల్లా పోలీసులు సంయుక్తంగా గస్తీ నిర్వహిస్తుండగా 2010 మే 4న పిఎల్‌జిఏ బలగాలు సర్‌ప్రైజుగా మాటుదాడి చేశాయి. ఇందులో నలుగురు బీహార్ మిలటరీ పోలీసులు మట్టిగరిచారు. మరి కొందరు గాయపడ్డారు. ఈ ఘటనలో 5 రైఫిళ్లను మన ఎర్రపోరాట యోధులు స్వాధీనం చేసుకున్నారు.

### పెద్ద కోడెపాల్ ఆంబుష్

దండకారణ్యంలోని బీజాపూర్-భోపాల్‌పట్నం జాతీయ రహదారి-16 మీద 2010 మే 8న సాయంత్రం పిఎల్‌జిఏ నిర్వహించిన భారీ పేలుడులో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ప్రయాణించే ఒక మైన్‌ప్రూఫ్ వాహనం తునాతునకలైంది. ఈ వాహనం ఆవపల్లి నుంచి బీజాపూర్ వస్తుండగా పెద్ద కోడెపాల్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. దీంతో ఆ వాహనంలోని మొత్తం 8 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు మట్టిగరిచారు.

### లాల్‌గఢ్ ఆంబుష్‌లో ఐదుగురు సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఖతం

పశ్చిమబెంగాల్‌లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లా లాల్‌గఢ్

## సాహసిక కొంగెర ఆపర్చ్యునిటీ ఆంబుష్‌లో ఒక సిఆర్‌పిఎఫ్ ప్లాటూన్ నిర్మూలన

దండకారణ్యంలో నారాయణపూర్ జిల్లా కేంద్రానికి 21 కి.మీ. దూరంలోని దౌడాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఝూరాఘాటీ ప్రాంతంలో కొంగెర గ్రామం వద్ద 2010 జూన్ 29న మధ్యాహ్నం 1:10 గంట సమయంలో 63 మందితో కూడుకొని వున్న సిఆర్‌పిఎఫ్ రోడ్డు ఓపెనింగ్ పార్టీ (ఆర్ఓపి)పై పిఎల్‌జిఏ నిర్వహించిన చుట్టివేత దాడిలో 28 మందితో కూడిన సిఆర్‌పిఎఫ్ ప్లాటూన్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. చచ్చినవారిలో సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జితిన్ గులాటి కూడా ఉన్నాడు. మరో 7 గురు గాయపడ్డారు.

శత్రు బలగాలలో ఒక పెద్ద భాగంపిఎల్‌జిఏ దాడికి భీతిల్లి పారిపోగా, ఒక ప్లాటూన్ సంఖ్యలో పోలీసులు మన పిఎల్‌జిఏ ఆంబుష్ పార్టీని తీవ్రంగా ప్రతిఘటించడంతో 4 గంటల పాటు ఇరుపక్షాల మధ్య హోరాహోరీ పోరాటం జరిగింది. శత్రువులను ఒకొక్కరినీ దునుమాడుతూ ఆయుధాలు స్వాధీనం చేసుకుంటూ 'ముకరం' నమూనాలో ఈ దాడి కొనసాగింది. ఈ భీకర పోరులో శత్రు బలగాలతో వీరోచితంగా పోరాడుతూ పిఎల్‌జిఏ కంపెనీ పార్టీ కమిటీ సభ్యులు, ప్లాటూన్ కమాండర్లు అయిన కామ్రేడ్స్ బండు, శంకర్, సెక్షన్ కమాండర్ (పిపిసిఎం) కామ్రేడ్ రమేష్‌లు శత్రు బలగాలతో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు. 39వ బెటాలియన్‌కు చెందిన ఈ సిఆర్‌పిఎఫ్ బలగాలు గస్తీ చేసి వాపస్ వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ముకరం, కొంగెర లాంటి ఘటనల ఫలితంగా పడిపోతున్న బలగాల మోరెల్‌ను నిలబెట్టుకోవడానికి శత్రువు బలగాలను రీ-డిప్లాయ్‌మెంట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## అద్భుతమైన నమూనాను నెలకొల్పిన మమాయిల్ వీరోచిత ప్రతిఘటన

ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగంగా విప్లవోద్యమానికి తీవ్ర నష్టం కల్గించే దుష్ట తలంపుతో శత్రువు భారీ సన్నాహాలు చేసుకొని బీహార్–ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ పరిధిలోని మమాయిల్‌లో మన క్యాంపుపై దాడి చేశాడు. దీనిని పిఎల్‌జిఎ వీరయోధులు 30 గంటల పాటు సాహసోపేతంగా పోరాడి తిప్పికొట్టారు. ప్రతిఘటనా చరిత్రలో ఒక అద్భుతమైన నమూనాను నెలకొల్పారు. ఈ ప్రతిఘటనలో పిఎల్‌జిఎ గెరిల్లాలు 5 గురు కోబ్రా బలగాలను నిర్మూలించి, 11 మందిని గాయపర్చగా, మన జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ డేవిడ్ వీరమరణం పొందాడు.

మమాయిల్ గ్రామ సమీపంలో ఉన్నతస్థాయి నాయకత్వం సమావేశమవుతోందనే సమాచారంతో, నాయకత్వాన్ని హత్యచేసే లక్ష్యంతో శత్రువు పథకాన్ని పన్నాడు. దీన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గాను ఝార్ఖండ్ యూనిఫైడ్ కమాండ్‌కు కమాండర్ ఇన్ చీఫ్ అయిన విజయ్ రామన్ జిల్లా కేంద్రం చాయిబాసా నుంచి, ఐజి–డిఐజిలు బంద్‌గావ్‌లో వుండి సమన్వయించారు. ఇందులో మొత్తం 12 సి.ఆర్.పి.ఎఫ్. బెటాలియన్లు, ఝార్ఖండ్ జాగువార్ బలగాలు పాల్గొన్నాయి. మొత్తంగా ఏడు వేల బలగాలు ప్రత్యక్షంగా దాడిలో పాల్గొన్నాయి. ఇంతేకాక రాష్ట్ర సరిహద్దులో నాలుగైదు వందల సంఖ్యలో బలగాలను మోహరించారు. జిపిఎస్ వంటి అత్యాధునిక పరికరాలనూ, మూడు హెలికాప్టర్లనూ ఈ దాడిలో వినియోగించారు.

పిఎల్‌జిఎ బలగాలకు పక్క గ్రామానికి పోలీసులు వచ్చారనే సమాచారం జూన్ 12న ఉదయం దాదాపు పదిన్నర గంటలకు తెల్సింది. వెంటనే కవర్స్‌లోకి వెళ్లమని ఆదేశాలు వెలువడ్డాయి. కవర్స్‌లోకి వెళ్తుండగానే తూర్పు దిక్కున సెంట్రీ పోస్ట్ వైపుకు శత్రు బలగాలు చేరుకొని కాల్పులు ప్రారంభించాయి. వెంటనే పిఎల్‌జిఎ బలగాల నుండి ప్రతిఘటన మొదలయింది. మొదటి రౌండ్ ప్రతిఘటనలోనే ముగ్గురు కోబ్రా పోలీసులు హతమయ్యారు. తర్వాత మరో రెండు రౌండ్లుగా సాగిన కాల్పుల్లో 11 మంది గాయపడ్డారు. ఇందులో ఇద్దరు ముగ్గురు తీవ్రంగా గాయపడి ఇద్దరు తర్వాత మరణించారు. పిఎల్‌జిఎ బలగాలు రెండు సెంట్రీ పోస్టుల నుండి శత్రువును వెనక్కి నెట్టివేశాయి. శత్రువు మరో పోస్ట్ ఆక్రమించుకోవాలని చేసిన మూడు ప్రయత్నాల్ని గెరిల్లాలు విఫలం చేశారు.

కామ్రేడ్ డేవిడ్ ఆ సమయంలో మోర్టార్ ఫైరింగ్ చేస్తున్నాడు. కాని, షెల్స్ శత్రువుపై పడకుండా తప్పిపోతున్నాయి. అందువల్ల శత్రువును చూసేందుకు కవర్ నుంచి కొంచెం పైకి లేచాడు. దీంతో శత్రు తూటా తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన తర్వాత తన గార్డును తీసుకొని ఆర్‌వికి చేరుకున్నాడు. కాని, ఆ సమయంలో మన డాక్టర్ శత్రువుపై ఫ్లాంక్ అటాక్ చేసే ఒక గ్రూపుతో పాటు వెళ్లడంతో సకాలంలో తనకు వైద్యం అందలేదు. రెండు గంటల్లోనే కామ్రేడ్ డేవిడ్ అమరుడయ్యాడు.

శత్రువు నాలుగోసారి చేసిన దాడిలో సెంట్రీ పోస్టును ఆక్రమించుకోగల్గాడు. అయితే తర్వాత కొందరు కామ్రేడ్స్ ఫ్లాంక్‌లో వెళ్లి పోలీసు బలగాలను తరిమివేసి తిరిగి సెంట్రీ పోస్టును స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. కాల్పుల మధ్యనే గెరిల్లాలు సామానును తరలించుకు పోయారు. శత్రువు క్యాంపులోకి అడుగుపెట్టకుండా నిరోధించగలిగారు. మరో వైపు ఒక గెరిల్లా బృందం గ్రామంలో ఒక వీధిలో వుండి దాడిని సమన్వయిస్తున్న ఎస్పీ దరిదాపుల్లోకి వెళ్లి దాడి చేసింది. ఇలా రాత్రి పదకొండున్నర గంటల వరకూ ప్రతిఘటన కొనసాగింది.

శత్రువు గాయపడిన పోలీసులను, చచ్చిన పోలీసుల శవాలను మోసుకొని వెళ్లేందుకు మూడు హెలికాప్టర్లు పంపించాడు. మన కామ్రేడ్స్ ఈ మూడింటిపైనా ఫైరింగ్ చేశారు. ఒక హెలికాప్టర్‌కు తూటా తగిలింది. దీంతో అవి వాపస్ వెళ్లిపోయాయి. ఆ హెలికాప్టర్లు రెండవ రోజు ఉదయం 10:00 గంటలకు ఎక్కువ సంఖ్యలో బలగాలను తీసుకొని వచ్చాయి. అప్పుడు మాత్రమే శవాలను అవి తీసుకెళ్లగలిగాయి.

రెండో రోజు అంటే, తెల్లవారి కూడా ఒక గెరిల్లా బృందం శత్రువు చర్యలపై కన్నువేసే వుంచింది. అవకాశం దొరికితే దాడి చేయడానికి ప్రయత్నించింది. రోజంతా శత్రువును వెంటాడుతూ, వాడు వెనుదిరిగే వరకూ చికాకు పెట్టింది. మరొక బ్యాచ్ కూడా శత్రువుపై దాడి చేసి చికాకుపర్చింది. అర్ధరాత్రికి గెరిల్లాలు రిట్రీట్ అయ్యారు.

ఈ విధంగా పిఎల్‌జిఏ బలగాలు శత్రువు పన్నిన భారీ పథకాన్ని చిత్తు చేశాయి. ఈ పోరాటంలోని ప్రాముఖ్యత ఏమిటంటే, శత్రువు ఏ దుష్ట పథకంతో అయితే దాడి చేశాడో, దానికి భిన్నంగా వాడిపైనే మన పిఎల్‌జిఏ ప్రతిదాడి చేయడం. గొప్ప సాహసంతో పోరాడి, వేల మంది శత్రు బలగాలనూ, ఆధునిక ఆయుధాలనూ, జి.పి.ఎస్. వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థను, హెలికాప్టర్లను చిత్తుచేయడం ద్వారా ఎంతటి బలమైన శక్తినైనా నిర్వీర్యం చేయవచ్చునని పి.ఎల్.జి.ఎ. వీరయోధులు నిరూపించారు. తమ ప్రాణాలకు తెగించి పోరాడి నాయకత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకొని, శత్రువును ఓడించిన పి.ఎల్.జి.ఎ.కు జేజేలు చెబుదాం. ఈ క్రమంలో వీరమరణం పొందిన కామ్రేడ్ డేవిడ్‌కు తలవంచి వినమ్రంగా జోహార్లర్పిద్దాం. ఈ విజయం దేశవ్యాప్తంగా పి.ఎల్.జి.ఎ.ను ఉత్తేజపరుస్తుంది.

## సాహసోపేతమైన కజరా-లఖీసరాయ్ డెలిబరేట్ ఏరియా అంబుష్

2010 ఆగస్టు 29న బీహార్‌లోని లఖీసరాయ్ జిల్లా కజరా పోలీస్‌స్టేషన్ పరిధిలో శీతల్‌కొడాచి అడవుల్లో రామ్‌పాల్‌గావ్ వద్ద పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక పెద్ద అంబుష్‌లో ఏడుగురు బీహార్ పోలీసులు చావగా, తొమ్మిది మంది గాయపడ్డారు. నలుగురు పోలీసులు బందీలుగా చిక్కారు. 38 ఆయుధాలు పిఎల్‌జిఏ హస్తగతమయ్యాయి. ఈ దాడిలో శత్రు బలగాలతో వీరోచితంగా పోరాడుతూ పిఎల్‌జిఏ సెక్షన్ కమాండర్ కామ్రేడ్ రతన్ యాదవ్ తన ప్రాణాలను అర్పించాడు. బందీలుగా చిక్కిన పోలీసులను విడుదల చేసేందుకు జైలులో బంధించిన కామ్రేడ్స్‌ను విడుదల చేయాలని పిఎల్‌జిఏ బలగాలు విధించిన షరతులను బీహార్ నితీష్ ప్రభుత్వం పెడచెవిన పెట్టడంతో ఒక పోలీసు కానిస్టేబుల్‌ను పిఎల్‌జిఏ కామ్రేడ్స్ చంపాల్సిన స్థితి ఏర్పడింది. అత్యంత వీరోచితంగా సాగిన ఈ దాడి శత్రువును గట్టిదెబ్బతీయటమే కాక వాడి దూకుడును తగ్గించింది, వాడి బలగాల మొరేల్‌ను తాత్కాలికంగా దెబ్బతీసింది. ఫలితంగా లఖీసరాయ్ జిల్లా ఎస్‌పిని బదిలీ చేశారు. ఈ దాడి అనంతరం పిచ్చెత్తిన పోలీసు బలగాలు కేంద్ర ప్రభుత్వ ప్రోద్బలంతో, నితీష్ ప్రభుత్వపు నిర్దిష్ట పథకం, చొరవతో లఖీసరాయ్, జముయీ, బాంకా, బాగల్‌పూర్ జిల్లాలో ప్రత్యేక అణచివేత క్యాంపెయిన్‌ను చేపట్టింది. దీనికి నిరసనగా బీహార్-ఝార్ఖండ్-ఉత్తర ఛత్తీస్‌గఢ్ స్పెషల్ ఏరియా కమిటి సెప్టెంబర్ 9న 12 గంటల బంద్‌కు పిలుపిచ్చింది.

## శత్రు 'ఆపరేషన్ సరండా'ను విఫలం చేసిన సరండా ప్రతిదాడి చర్య

ఝార్ఖండ్‌లోని సరండా అటవీ ప్రాంతంలో శత్రువు 'ఆపరేషన్ సరండా' నిర్వహిస్తాడనే విషయం పిఎల్‌జిఏకు ఒక వారం రోజుల ముందే తెలిసింది. శత్రు దాడిని ప్రతిఘటించేందుకు లోపలా, బయటా తయారీలు చేసుకుంది. బయట తయారీలు అంటే, రైల్వేలైన్‌ను జామ్ చేయడం, రోడ్డును తవ్వటం. జన్ మిలీషియా కామ్రేడ్స్ ఇందులో పాల్గొన్నారు. ఈ ప్రతిఘటనా కార్యక్రమంలోకి కనీసం 2000 సంఖ్యలో జన్‌మిలీషియా, 1000 మంది విప్లవ ప్రజానీకం సమీకరించబడ్డారు.

ఈ ఆపరేషన్‌లో శత్రువు సుమారు 12-13 వేల సంఖ్యలో వస్తున్నాడనేది ముందుగానే సాధారణ సమాచారం. 200, 500, 1000 సంఖ్యలో పోలీసులను మోహరించాడు. ఆపరేషన్ ప్రారంభమైన తర్వాత లోపలి వరకూ 5 వేల మంది పోలీసులు వచ్చారు.

శత్రు బలగాలు మనోహర్‌పూర్‌ను హెడ్‌క్వార్టర్స్‌గా చేసుకొని మొత్తం ఆపరేషన్‌ను నిర్వహించాయి. పోలీసులు రెండు దిశల నుంచి లోపలికి వచ్చారు. శత్రువు లోపలికి రావటం మొదలవ్వగానే, బయట మన ఆపరేషన్ ప్రారంభమైంది. మన కామ్రేడ్స్ రోడ్లను తెంచివేశారు. రోడ్డుపై స్తంభాలను పడేశారు. రైల్వేలైన్‌ను పేల్చివేశారు. రైల్వే ఇంజన్ తగులబెట్టారు. మాల్ తీసుకొని వెళ్లే ట్రక్కులను తగులబెట్టారు. మిగతా రోడ్లను తెంచేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రతిదాడి ఆపరేషన్ సాగుతున్నంతసేపూ బయట నుంచి పోలీసుల్ని ఎవర్నీ లోపలికి రానివ్వలేదు.

లోపల, సెప్టెంబర్ 20 నుంచి సెప్టెంబర్ 27 వరకు కూడా శత్రువును నిరంతరాయంగా చికాకుపరిచే చర్యలు పిఎల్‌జిఏ నిర్వహించింది. దిఘా గ్రామం వద్ద, బారవాడీహ్ వద్ద, తిరిల్‌పోసి వద్ద మన పిఎల్‌జిఏ ఎర్రపోరాట యోధులు శత్రు బలగాలపై మూడు అంబుష్‌లు నిర్వహించారు. ఇందులో 4-5 గురు పోలీసులు మట్టిగరిచారు. 10-12 మంది గాయపడ్డారు. అంబుష్‌లలో మన కామ్రేడ్స్ పోలీసులతో బాహాబాహీగా తలపడాల్సి వచ్చింది. దీంతో శత్రువుకు ఎక్కువ నష్టాన్ని కలిగించలేకపోయారు. అయితే ఒక ఇన్‌సాస్ రైఫిల్‌ను, 200 తూటాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను తరిమికొట్టారు. ఈ వారం రోజులు తిండి తిప్పలు లేక పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఘటన జరిగిన మూడు రోజుల వరకు ఈ విధంగా పిఎల్‌జిఏ బలగాలు పోలీసులను వేధిస్తూండడంతో పోలీసు శవాలను తీసుకెళ్లడం కూడా శత్రువుకు సాధ్యం కాలేదు. చివరికి, 27వ తేదీన మాత్రమే కొన్నిశవాలను తీసుకొని కొంతమంది కాలినడకన వెళ్లగా, మరికొన్ని శవాలనూ, గాయపడినవారినీ హెలికాప్టర్ ద్వారా తీసుకెళ్లగలిగారు.

పిఎల్‌జిఏ ప్రతిదాడి ఆపరేషన్ విశాల ప్రాంతంలో జరిగినప్పటికీ అన్ని బలగాల మధ్య కంట్రోల్, కమాండ్, కోఆర్డినేషన్ మెరుగ్గా అమలయ్యింది. మిగిలిన చోట్ల 200, 500, 1000 సంఖ్యలో పోలీసులను మోహరించాడు. ఈ దాడిలో మనవైపు ఎటువంటి నష్టాలు జరగలేదు. ఒక మహిళను, ఒక పురుషుడిని, జన్ మిలీషియా కామ్రేడ్ ఒకరిని పోలీసులు పట్టుకొని కాల్చిచంపారు.

సమీపంలో 2010 మే 19న పోలీసు వాహనాలు ఒక కల్వర్టును దాటుతుండగా ముందున్న వాహనాన్ని పిఎల్‌జిఏ మందుపాతర్లతో పేల్చివేసింది. ఈ విస్ఫోటనంలో డిప్యూటీ కమాండెంట్ విజయ్‌పాల్ సింగ్‌తో సహా నలుగురు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది మట్టిగరిచారు.

**లాతేహార్ ఆంబుష్**

ఝార్ఖండ్‌లోని లతేహార్ జిల్లాలో 2010 జులై 16న ఒక పోలీసు వాహనాన్ని పిఎల్‌జిఏ పేల్చివేయగా, 5 గురు పోలీసులు మట్టిగరిచారు. 5 గురు గాయపడ్డారు.

**శ్యాంపూర్ భట్టా ఆంబుష్**

ఉత్తర బీహార్‌లోని శివహర్ జిల్లాలో రాష్ట్ర విధానసభకు 2010 అక్టోబర్ 22న మొదటి దశ పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ప్రభుత్వ అధికారులు మురిసిపోతుండగా, పిఎల్‌జిఏ నిర్వహించిన ఒక నైట్ ఆంబుష్‌లో ఒక ఎస్ఐతో సహా ఆరుగురు పోలీసులు మట్టిగరిచారు. శ్యాంపూర్ భట్టా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్నికల సిబ్బంది రక్షణ నిమిత్తం రోడ్డు ఓపెనింగ్ కోసం వస్తున్న రెండు పోలీసు వాహనాలలో ముందు వాహనంపై పిఎల్‌జిఏ దాడి చేసింది. ఈ ఘటనలో మరో పోలీసు కానిస్టేషన్ గాయపడ్డాడు. దీంతో వెనుక వాహనంలోని వారు భీతిల్లి వాహనాన్ని వెనక్కి మళ్లించి పారిపోయారు.

★ ★ ★

---

*(121వ పేజీ తరువాయి భాగం....)*

**ఆర్టికల్ 10:** పిఎల్‌జిఏలో ప్లాటూన్ నుండి ఆ పై విభాగాలన్నింటికీ పార్టీ కమిటీలు వుంటాయి. పార్టీ సభ్యులతో పార్టీ బ్రాంచ్ ఏర్పడుతుంది. వివిధ దళాలలో పార్టీ సెల్ లేదా పార్టీ బ్రాంచ్ ఉంటుంది. అవసరమైన పక్షంలో ఆ స్థాయిలో కమిటీలను ఏర్పరచుకోవచ్చును. మిలీషియాలో సాధారణ యువతీ, యువకులతోపాటు పార్టీ సభ్యులు కూడా వుంటారు.

**ఆర్టికల్ 11:** పిఎల్‌జిఏలోని అన్ని రకాల బలగాలు సంబంధిత పార్టీ కమిటీల నాయకత్వంలో పనిచేస్తాయి. ఆ పార్టీ కమిటీల నిర్ణయాలను అవి విధిగా అమలు జరపాలి.

**ఆర్టికల్ 12:** వివిధ స్థాయిలోని పార్టీ మహాసభలకు, ప్లీనాలకు, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యంలోని ఆయా స్థాయిల పార్టీ సభ్యులను ఆహ్వానించవచ్చు. సాధారణంగా ప్లాటూన్ మరియు ఆపై స్థాయిలోని సైనిక నిర్మాణాల పార్టీ కమిటీలు మహాసభల ద్వారా ఎన్నికవుతాయి.

**ఆర్టికల్ 13:** పిఎల్‌జిఏలో ప్రజాస్వామిక సంబంధాలు కొనసాగుతాయి. లొంగిపోయిన శత్రు సైనికుల పట్ల పిఎల్‌జిఏ మర్యాదగా వ్యవహరిస్తుంది. కా.మావో రూపొందించిన మూడు క్రమశిక్షణా సూత్రాలను ఖచ్చితంగా పాటిస్తుంది, గుర్తుంచుకోవల్సిన ఎనిమిది అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయడానికి కృషి చేస్తుంది.

**ఆర్టికల్ 14:** పిఎల్‌జిఏ సామాజిక ఉత్పత్తిలో పాల్గొంటుంది. శ్రమను గౌరవిస్తుంది.

**ఆర్టికల్ 15:** పార్టీ కమిటీలు నిర్దేశించిన ప్రచార, ఆందోళన కార్యక్రమాలలో పిఎల్‌జిఏ పాల్గొంటుంది. ప్రజలను సంఘటిత పరుస్తుంది. పిఎల్‌జిఏ తన ప్రచారంలో ప్రజా కళారూపాలను విరివిగా వినియోగిస్తుంది. ప్రజలను చైతన్యాన్ని పెంచడానికి కృషి చేస్తుంది.

**ఆర్టికల్ 16:** 16 ఏళ్లు నిండిన స్త్రీ, పురుషులెవరైనా పిఎల్‌జిఏలో చేరడానికి అర్హులే. శత్రువుపై కసితో, పోరాడే సంకల్పం కలిగి వుండాలి. ఆరోగ్యవంతులై వుండాలి. ప్రజాసేవలో అంకితభావంతో పాల్గొనే కనీస చైతన్యం తప్పనిసరిగా వుండాలి. శత్రువును ద్వేషించాలి. ప్రజలను ప్రేమించాలి.

★ ★ ★

**"గెరిల్లాలు ప్రతి చిన్న అవకాశాన్ని చేజిక్కించుకొని శత్రువు మీద వెంటనే దాడి చేయాలి. సరైన అవకాశాన్ని పదేపదే కోల్పోవడం వలన గెరిల్లాలు ఇబ్బందుల్లో పడతారు. వాళ్ల మనోస్థైర్యం కూడా దెబ్బతింటుంది. ఎప్పుడూ ఆత్మరక్షణలో ఉండే, ఎల్లప్పుడూ శత్రు దాడులకు గురయ్యే గెరిల్లాలు ఎన్నటికీ గెలవలేరు. వాళ్లు కష్టాలపాలు మాత్రమే కాగలరు."**

**- చూటే**

# ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం

## ప్రణాళిక - నియమ నిబంధనావళి

ప్రజాసైన్యం జండా : సుత్తీకొడవలిని అంటిపెట్టుకొన్న ఎస్ఎల్ఆర్

**ఆర్టికల్ 1 :** భారతదేశంలో సామ్రాజ్యవాదాన్ని, దానితో పరీకైన బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గాల రాజ్యాధికారాన్ని కూలదోసి దాని స్థానంలో కార్మికవర్గ పార్టీ నాయకత్వాన నూతన ప్రజాస్వామ్య రాజ్యాన్ని స్థాపించే కర్తవ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)కి, సమస్త భారత ప్రజానీకానికీ ప్రజా విముక్తి సైన్యమే (పి.ఎల్.జి.ఏ.) ప్రధాన సాధనం. విప్లవంలోని ప్రతి దశలోనూ ప్రజల విజయం కోసం పాటుపడుతూ, వారు సాధించుకున్న విజయాలను పరిరక్షించటమనే మహత్తర కర్తవ్యానికి, సోషలిజం లక్ష్యానికి పి.ఎల్.జి.ఏ. దృఢంగా కట్టుబడుతుంది.

**ఆర్టికల్ 2 :** దీర్ఘకాల ప్రజా యుద్ధ పంథా మన సైనిక వ్యూహం - అనగా, గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలను చుట్టుముట్టి, అంతిమంగా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడం. ఆ లక్ష్య సాధనకు ప్రజాసైన్యం తన శక్తులను వీలైన మేరకు పెంపొందించుకుంటూ, సంఘటిత పరచుకుంటూ శత్రు బలగాలను వీలైన మేరకు నిర్మూలిస్తూ, గెరిల్లాజోన్స్ నిర్మిస్తూ విముక్తి ప్రాంతాలు ఏర్పరచే లక్ష్యంతో, పార్టీ నాయకత్వంలో పోరాడుతుంది.

**ఆర్టికల్ 3 :** మారుతున్న విప్లవ యుద్ధ పరిస్థితుల కనుగుణంగా పిఎల్‌జిఏ. గెరిల్లా, మొబైల్ యుద్ధ తంత్రాలలోను, ప్రజావిముక్తి సైన్యం స్థావర యుద్ధ తంత్రంలోనూ నైపుణ్యం సంపాదించాలి.

**ఆర్టికల్ 4 :** పిఎల్‌జిఏ గెరిల్లాజోన్‌లలో బేస్ ఏరియాల్లో ఏర్పడే ప్రజల రాజ్యాధికారానికి పూర్తి అండగా నిలుస్తుంది. శత్రు దాడుల నుండి ప్రజారాజ్యాధికారాన్ని రక్షించడానికి దోపిడీ వర్గాలపై తన అధికారాన్ని నెరపడంలో ప్రజారాజ్యాధికారానికి తోడ్పాటు వహించడానికి ఇది శక్తి వంచన లేకుండా పోరాడుతుంది. ప్రజల ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడంలో ఇది ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజలకు జవాబుదారీగా వుంటుంది.

**ఆర్టికల్ 5 :** విప్లవ ప్రజా సంఘాలకు భిన్నంగా వుండేటటువంటి, ఒక రాజకీయ సైనిక శక్తి పిఎల్‌జిఏ. ఇది అంతర్జాతీయ శ్రామిక వర్గ సైన్యంగా, ఒక డిటాచ్‌మెంట్‌గా వుంటుంది.

**ఆర్టికల్ 6 :** విప్లవ వ్యూహం - ఎత్తుగడలను పార్టీ నిర్వచిస్తుంది. అందులో భాగంగా, ప్రజా యుద్ధంలోని వివిధ దశలలో అనుసరించాల్సిన నిర్దిష్ట నిర్మాణ రూపాలను యుద్ధ రూపాలను, పరిస్థితుల కనుగుణంగా కేంద్రకమిటీ రూపొందిస్తుంది. వాటికి అనుగుణంగా కేంద్ర సైనిక కమిషన్ (CMC) సైనిక వ్యవహారాలను గైడ్ చేస్తుంది. సైనిక (ఆపరేషనల్) కమాండ్‌గా యుద్ధ చర్యలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తుంది.

ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఎల్లప్పుడూ మా-లె-మా. రాజకీయాలను ఆధిపత్యంలో వుంచుతుంది. సైన్యంపై పార్టీకి పూర్తి అదుపు వుంటుంది. ఇది తారుమారు కాకుండా మా-లె-మా. ఖాయం చేస్తుంది. ప్రజాసైన్యానికి ముందు పీఠిన నిలిచే నాయకురాలు పార్టీయే.

**ఆర్టికల్ 7 :** ప్రజాసైన్యం నేడు ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం రూపంలో వుంది. దీనిని ప్రజా విముక్తి సైన్యంగా అభివృద్ధి పరిచి, విస్తృతం చేసుకోవల్సి వుంది. ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం విప్లవం యొక్క రాజకీయ కర్తవ్యాలను సాధించడానికి ఏర్పడిన సాయుధ సంస్థ. అది శత్రు మిలటరీ శక్తిని ధ్వంసం చేయడానికి ఒక వైపు యుద్ధం కొనసాగిస్తూనే మరొక వైపు ప్రజల్లో ప్రచారం, ప్రజలను సంఘటితం చేయడం, ప్రజలను సాయుధం చేయడం, విప్లవ రాజకీయాధికారం స్థాపించుటకు ప్రజలకు సహాయం చేయడం, పార్టీ నిర్మాణ సంస్థల నేర్పరచటం వంటి రాజకీయ కర్తవ్యాలు నిర్వహించవలసి వుంటుంది.

**ఆర్టికల్ 8 :** ప్రజలలోకి లోతుగా వెళ్లి, వారి అభిమానాన్ని సంపాదించటంపైన పిఎల్‌జిఏ మనుగడ-పెరుగుదల ఆధారపడి వుంటుంది. ప్రజల నుండి విడివడే శుద్ధ మిలిటరీ దృక్పథాన్ని, దుస్సాహసిక వాదాన్ని పిఎల్‌జిఏ దృఢంగా వ్యతిరేకిస్తుంది. ప్రజాపంథాకు కట్టుబడి పనిచేస్తుంది.

**ఆర్టికల్ 9 :** ప్రస్తుతం పిఎల్‌జిఏ ఈ కింది రూపాలలో ఉంటుంది. ఉద్యమ అవసరాల రీత్యా కమిషన్/కమాండ్‌ల ఆదేశాలపై ఎక్కడికైనా తరలి వెళ్లి యుద్ధంలో పాల్గొనే ప్లాటూన్, ఆపై స్థాయి సైనిక నిర్మాణాలు, యాక్షన్ టీంలు ప్రధాన (మెయిన్) బలగాలుగానూ, ఆయా డివిజనల్/జిల్లా పరిధుల్లో వుండే ప్లాటూన్లు, స్పెషల్ గెరిల్లా దళాలు, లోకల్ గెరిల్లా దళాలు, యాక్షన్ టీంలు సెకండరీ బలగాలు గానూ, ప్రజా మిలీషియా బేసిక్ బలగం గానూ వుంటాయి. ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం విస్తృతమయ్యే కొలది దాని రూపాలలో మార్పు వస్తుంది.

*(తరువాయి భాగం 120వ పేజీలో....)*



# ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఈ పదేళ్లలో శత్రువుపై సాగించిన దాడుల్లో అమరులైన వీరయోధులకు లాల్‌సలాం!

పిఎల్‌జిఏ ఆవిర్భవించిన 2000 డిసెంబర్ 2 నుంచీ 2010 డిసెంబర్ వరకు జరిగిన అనేక ప్రజాయుద్ధ చర్యల్లో పదుల సంఖ్యలో కామ్రేడ్స్ తమ ప్రాణాలను త్యాగం చేశారు. వీరంతా పార్టీ ఇచ్చిన పిలుపును అందుకొని ప్రజాయుద్ధ చర్యలలో సాహసంగా పాల్గొన్నారు. వీరి త్యాగాలు అసమానమైనవి. ఈ వీరయోధులందరికీ పేరు పేరునా లాల్‌సలాం!

### ఎర్రగొండపాలెం అమరుడు కామ్రేడ్ సంతోష్

ఆంధ్రప్రదేశ్‌లో 2001 మే నెలలో నల్లమల్ల డివిజన్‌లో జరిగిన **ఎర్రగొండపాలెం రెయిడ్‌**లో ప్లాటూన్-1 సభ్యుడు కామ్రేడ్ సంతోష్ అమరులయ్యాడు.

### మోటు అమరులు కామ్రేడ్స్ క్రాంతి రణదేవ్, విజయ్, మల్లేష్

ఒడిషాలోని మల్కన్‌గిరి జిల్లాలో 2001 ఆగస్టు 9న జరిగిన **మోటు రెయిడ్‌**లో డికెకి చెందిన దక్షిణ బస్తర్ డివిసిఎం కామ్రేడ్ ప్రకాష్ (క్రాంతి రణదేవ్), సభ్యుడు సున్నం రామాల్ (మల్లేష్), ఏఓబికి చెందిన ఎల్‌జిఎస్ కమాండర్ విజయ్ (వంతల బాలన్న)లు అమరులయ్యారు.

కామ్రేడ్ క్రాంతి రణదేవ్ ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శిగా ఉద్యమానికి నాయకత్వం వహించాడు. ఎస్ఐ యాదగిరి రెడ్డిని, మడికొండ ఎస్ఐ సత్యనారాయణను ఖతం చేసిన చర్యలలో కీలక పాత్ర పోషించాడు. వాజేడు రెయిడ్‌కు కమాండర్‌గా పోలీసులను నిర్మూలించి ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంలో తన వంతు పాత్ర పోషించాడు. 1992లో తూర్పుకనుమలలో సాగుతున్న అటవీ ఉద్యమంలో భాగమయ్యాడు. 1995 నుండి దండకారణ్యంలోని బాలాఘాట్, దక్షిణ బస్తర్ ఉద్యమాలలో తన పాత్రను నిర్వహించాడు. 'ప్రకాష్' పేరుతో అక్కడి ఆదివాసీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడు.

కామ్రేడ్ వంతల బాలన్న (విజయ్) సాహసికమైన గెరిల్లా. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో అండీబా గ్రామంలో పుట్టాడు. స్కూల్ చదువుకునే రోజుల్లోనే మన్యంలో మిన్నంటే పోరాటాలతో ఉత్తేజితుడై గెరిల్లా దళంలో చేరాడు. శత్రువంటే ఏమాత్రం భయంలేని కామ్రేడ్ బాలన్న ఎల్‌జిఎస్ కమాండర్‌గా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వహించాడు.

కామ్రేడ్ రామాల్ దక్షిణ బస్తర్‌లోని బాసగూడెం ఏరియాలో పేంట గ్రామంలో ఆదివాసీ పుత్రుడు. పిఎల్‌జిఏ ప్లాటూన్-4 సభ్యుడు. సాయుధ పోరులోనే ప్రజల విముక్తి ఉందని నమ్మి భార్య బిడ్డల్ని వదిలి ఆ పోరులో తన రక్తాన్ని ధారపోశాడు.

### భోపాల్‌పట్నం అమరుడు కామ్రేడ్ మహేందర్

దండకారణ్యంలోని పశ్చిమబస్తర్ డివిజన్‌లో 2001 డిసెంబర్‌లో జరిగిన **భోపాల్‌పట్నం రెయిడ్‌**లో మద్దేడ్ ఏరియా కమిటీ సభ్యుడు కామ్రేడ్ మహేందర్ (లక్ష్మీనారాయణ) అమరుడయ్యాడు. కామ్రేడ్ మహేందర్ ఉత్తర తెలంగాణలో, దండకారణ్యంలో సాహసిక గెరిల్లా యోధుడిగా అందరి మన్నల్ని పొందాడు. కరకగూడెం రెయిడ్, వాకుల్‌వాహి ఆంబుష్ వంటి అనేక గెరిల్లా చర్యలలో సమర్థవంతంగా తన పాత్రను నిర్వహించి పిఎల్‌జిఏ గెరిల్లాలకు ఆదర్శంగా నిలిచాడు. మిలటరీ క్యాంపుల్లో ప్రథమశ్రేణిలో నిలిచేవాడు. దాడుల్లో తన ఆయుధంతో శత్రువుపై నిప్పులు కురిపించేవాడు. కరకగూడెం రెయిడ్‌లో పోలీసులు లొంగిపోవడానికి సిద్ధపడక, తూటాల వర్షం కురిపిస్తూ ఉంటే తూటాలకు భయపడకుండా రెట్టింపు వర్గకసితో అడ్వాన్స్ అయి, పోలీస్‌స్టేషన్‌లోకి దూసుకుపోయి పోలీసుల్ని మట్టికరిపించాడు.

### ఆలాటం అమరులు కామ్రేడ్స్ ఏటుకూరి సుధాకర్ (లింగన్న, శేషన్న, ఆనంద్), సలీం, సంధ్య, మల్లేష్

2002 ఆగస్టు 1న ఆంధ్రప్రదేశ్‌లో **ఆలాటం ఆంబుష్‌**లో దక్షిణ తెలంగాణ సబ్ కమాండ్ సభ్యుడు, ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ ఆనంద్ (లింగన్న, శేషన్న), సెక్షన్ కమాండర్ కామ్రేడ్ సలీం (కృష్ణ), ప్లాటూన్ సభ్యులు కామ్రేడ్స్ సంధ్య (మంగమ్మ), మల్లేష్ (ఎల్ఎంజి మ్యాన్) అమరులయ్యారు. మృత్యువును సైతం ధిక్కరించి గ్రేహౌండ్స్ బలగాలతో పోరాడిన ఈ నలుగురు కామ్రేడ్స్ వీరత్వం మొత్తం పార్టీకి, పిఎల్‌జిఏకూ ఎంతో ఉత్తేజాన్ని అందిస్తుంది.

కామ్రేడ్ ఆనంద్ (లింగన్న, శేషన్న) ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండలం లచ్చింపల్లి గ్రామంలో ఒక పేద దళిత కుటుంబంలో పుట్టాడు. 10వ తరగతి చదివాడు. మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యమ తొలితరం నాయకులు సుదర్శన్ రెడ్డి, గోపాల్‌రెడ్డిల ప్రభావంతో విప్లవోద్యమంలోకి వచ్చాడు. స్కూల్‌లో చదువుకుంటూనే 'సూరి' పేరుతో వారికి కొరియర్‌గా పనిచేశాడు. అప్పర్‌ప్లాట్, లింగాల, కల్వకుర్తి, పానగల్, సరళసాగర్ ఏరియాల్లో దళ కమాండర్‌గా, స్పెషల్ గెరిల్లా దళం కమాండర్‌గా పనిచేశాడు. 1994లో జిల్లా కమిటీ సభ్యుడిగా ఎదిగాడు. పిఎల్‌జిఏ ఆవిర్భావం తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ నల్లమల అడవుల్లో ఏర్పాటు చేసిన మొదటి ప్లాటూన్‌కు కమాండర్ అయ్యాడు. కామ్రేడ్ ఆనంద్ అంటే మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులకు టెర్రర్ కాగా, పిఎల్‌జిఏ గెరిల్లాలకు ఒక ఉత్తేజం. ఆయనలో పీడిత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ, శత్రువు పట్ల తీవ్రమైన వర్గకసి ఉండేవి. చెంచు ప్రజలు కామ్రేడ్ ఆనంద్‌ను తమ ప్రాణంగా చూసుకునేవారు. జిల్లాలో వివిధ దళాలకు కమాండర్‌గా ప్రజలను ప్రజా పోరాటాలలో, ప్రజా సంఘాలలో సంఘటితం చేసేందుకు ఆయన తీవ్రంగా కృషి చేస్తూ జిల్లా ఉద్యమాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు పాత్ర నిర్వహించాడు. భూస్వాముల పట్టా భూములతో సహా వివిధ రకాల భూముల ఆక్రమణ పోరాటాలకు నాయకత్వం వహించాడు. అప్పర్‌ప్లాట్ ఏరియాలో సిపిఐ, సిపిఎం రివిజనిస్టు భూస్వాములతో రాజీలేని పోరాటాలు నడిపి వారిని పట్టణాలకు ఉరికించాడు. కామ్రేడ్ ఆనంద్ పేరు వింటేనే భూస్వాములకు హడల్ పుట్టేది. ఉద్యమాన్ని కర్నాటక రాష్ట్ర సరిహద్దుల వరకూ

విస్తరింపజేయడంలో ప్రముఖ పాత్ర పోషించాడు.

మిలటరీ రంగంలో ఎక్కువ కాలం పనిచేయటంతో క్రమంగా ఆయన సైనిక విషయాలలో నిపుణుడుగా ఎదిగాడు. వర్గచైతన్యం, తెలివితేటలు కలిగిన కామ్రేడ్ ఆనంద్ శత్రువంటే 'చింతాకు అంతైనా' భయపడేవాడు కాదు. అతని గొంతు గంభీరంగా ఉండేది. ఆ గొంతు నుండి వెలువడే మిలిటరీ కాషన్లతో నల్లమల కొండలు ప్రతిధ్వనించేవి. కిరాయి పోలీసు బలగాలు పెనుప్రమాదం ముంచుకువస్తోందని భీతిల్లి పరుగులు తీసేవారు.

ఒక చర్యలో ప్రమాదవశాత్తు ఒక చేతిని కోల్పోయినప్పటికీ మిలటరీ ఎక్సర్‌సైజులు చేస్తూ ఒక చేయి లేని లోపాన్ని అధిగమించి ఒక చేతితోనే ఏకె-47 తుపాకితో పోరాడగలననే విశ్వాసాన్ని సంపాదించుకున్నాడు. జిల్లా ఎస్‌పి పరదేశి నాయుడుపై జరిగిన సోమశిల ఆంబుష్, లక్ష్మాపూర్ ఆంబుష్, శ్రీశైలం-సున్నిపెంట జంట రెయిడ్లు, ఎర్రగొండపాలెం రెయిడ్, దారకొండ రెయిడ్ వంటి అనేక చర్యలలో ఆయన ధైర్యసాహసాల్ని ప్రదర్శించి పిఎల్‌జిఏ యోధులకు ప్రేరణ అయ్యాడు. శత్రు బలగాలు మన గెరిల్లా దళాలపై సాగించిన అనేక ఎన్‌కౌంటర్లలో కామ్రేడ్ ఆనంద్ నిర్భయంగా శత్రువుతో హెూరాహెూరీ పోరాడేవాడు. తాను ఒక యోధుడిగా నిలబడుతూ, తోటి కామ్రేడ్స్‌కు ప్రేరణ కల్పిస్తూ అందరూ ఒకే యూనిట్‌గా పోరాడే విధంగా నాయకత్వం వహించేవాడు. గెరిల్లా యుద్ధ నియమాలను అధ్యయనం చేయడంలో, అమలు చేయడంలో ముందు వరుసలో ఉండేవాడు. కష్టభరితమైన గెరిల్లా జీవితాన్ని సంతోషంగా కొనసాగించాడు. పిఎల్‌జిఏ బలగాలకు మిలటరీ శిక్షణ ఇవ్వడంలో ముందుండేవాడు. వర్గ రాజకీయాలను, విప్లవ సిద్ధాంతాన్ని అర్థం చేయించడం ద్వారా ప్రతి కామ్రేడ్‌లో వర్గచైతన్యాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేసేవాడు. మన వర్గం కోసం మనం కొట్లాడాలనీ, దోపిడీ వర్గాలకు ఎన్నడూ లొంగిపోకూడదనీ, చివరి వరకూ యోధులుగానే నిలబడాలనీ పదే పదే అనేవాడు.

1999లో పార్టీ తప్పులను సరిచేసుకునేందుకు చేపట్టిన దిద్దుబాటు ఉద్యమంలో తప్పులను ఎటువంటి కుహనా ప్రతిష్టకూ లోనుగాకుండా లోతుగా ఆత్మవిమర్శ చేసుకొని క్యాడర్‌కు ఆదర్శంగా నిలిచాడు. కామ్రేడ్ ఆనంద్ కవితలు రాసేవాడు. పాటలు పాడేవాడు. అతని జీవన విధానం ఆదర్శవంతంగా ఉండేది. కామ్రేడ్ ఆనంద్ అనగానే మిలటరీ క్రమశిక్షణ గల దృఢమైన కామ్రేడ్ కళ్ల ముందు మెదులుతాడు. ఎత్తు తక్కువగా, బక్కపలచగా ఉండే ఆయన చూపులోని చురుకుదనం అందరినీ ఆకర్షించేది. తన రెండు దశాబ్దాల సుదీర్ఘ విప్లవ కృషి ద్వారా వీరయోధుడుగా, మంచి గెరిల్లా కమాండర్‌గా ఆయన ప్రజల హృదయాల్లో, కేడర్ల స్మృతులలో చిరస్థాయిగా నిలిచిపోయాడు. కామ్రేడ్ ఆనంద్ సెంట్రల్ మిలటరీ ఇన్‌స్ట్రక్టర్ బాధ్యతలు చేపట్టాలనే నిర్ణయం అమలు కాకుండానే ఆలాటం దాడిలో శత్రువుతో పోరాడుతూ నేలకొరిగాడు.

కామ్రేడ్ సలీం నల్గొండ జిల్లాలో సంస్థాన్ నారాయణ్‌పూర్ గ్రామంలో జన్మించాడు. ఎల్‌ఎంజి మ్యాన్ కామ్రేడ్ మల్లేష్ కొద్దికాలం క్రితమే సెక్షన్ డిప్యూటీగా ప్రమోట్ అయ్యాడు.

కామ్రేడ్ సంధ్య రెండు సంవత్సరాల క్రితం పిఎల్‌జిఏలో చేరింది. నల్గొండ జిల్లా కూసరాజుపల్లెలో ఒక పేద కుటుంబంలో జన్మించింది. ఇంటి వద్ద ఉన్నప్పుడు పశువులు కాయడం వల్ల ఆమెకు అడవి దారుల మీద మంచి పట్టు ఉండేది. ఆమెను పిఎల్‌జిఏ ప్లాటూన్‌కు వెళ్లాలని చెప్పినప్పుడు తన ఏరియాను, జిల్లాను వదిలి వెళ్లేందుకు సంతోషంగా సిద్ధమైంది. ప్లాటూన్‌లో అందరి ఆదరాభిమానాలు చూరగొంది. ఆలాటం దాడిలో తన అస్సాల్ట్ టీంతో పాటు ధైర్యంగా గ్రేహౌండ్స్ బలగాలపైకి అడ్వాన్స్ అయి చివరి ఊపిరి వరకూ శత్రువుతో పోరాడి పిఎల్‌జిఏకు ఆదర్శంగా నిలిచింది.

## బారా రెయిడ్ అమరుడు కామ్రేడ్ సుబోధ్

బీహార్-ఝార్ఖండ్‌లో 2003 జనవరి 24న విజయవంతంగా జరిగిన బారా రెయిడ్‌లో కామ్రేడ్ బాగా (సుబోధ్) అమరుడయ్యాడు.

## ముర్దొండ అమరుడు కామ్రేడ్ భాస్కర్

దండకారణ్యంలో 2003 ఫిబ్రవరి 2న జరిగిన **ముర్దొండ ఆంబుష్**లో ఎల్‌జిఎస్ డిప్యూటీ కామ్రేడ్ భాస్కర్ (ముచాకి జోగాల్-పిఎల్-2) అమరుడయ్యాడు. దక్షిణబస్తర్ డివిజన్‌లో టిటో గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. గ్రామంలో డిఏకెఎంఎస్‌లో పనిచేస్తూ మల్లంపేట భూస్వామి శ్యామల వెంకటరెడ్డి ఖతం కార్యక్రమంలో చొరవగా, ధైర్యంగా పాల్గొన్నాడు. అనంతరం 1998లో దళంలో చేరాడు. ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్‌లలో పనిచేసి, ప్లాటూన్-2లో సభ్యుడయ్యాడు. తర్వాత ప్లాటూన్-4కు మారి సెక్షన్ డిప్యూటీ కమాండర్ అయ్యాడు. శత్రువుపై అనేక ఆంబుష్‌ల్లో కామ్రేడ్ భాస్కర్ చురుగ్గా పాల్గొన్నాడు.

## గీదం అమరుడు కామ్రేడ్ రాందాస్

దండకారణ్యంలో 2003 సెప్టెంబర్ 9న జరిగిన **గీదం రెయిడ్**లో యాక్షన్ టీం సభ్యుడు కామ్రేడ్ రాందాస్ (సాయిబి) అమరుడయ్యాడు. పశ్చిమ బస్తర్‌లో నేషనల్ పార్క్ ఏరియాలో పోరుగడ్డ మజ్జిమండ్రి గ్రామంలో పుట్టాడు. పిఎల్‌జిఏలో క్రమశిక్షణతో మెలిగే కామ్రేడ్ రాందాస్ అనతికాలంలోనే డిప్యూటీ కమాండర్‌గా తర్వాత యాక్షన్ టీం సభ్యుడయ్యాడు. తనకు అప్పగించే పనిని పట్టుదలతో పూర్తి చేసే కామ్రేడ్ రాందాస్ అందరికీ ఆదర్శం.

## ప్లాటూన్-1 కమాండర్ కామ్రేడ్ రాజు (కుంజాం ఐతు)

దండకారణ్యంలోని ఉత్తర బస్తర్‌లో 2003 అక్టోబర్ 28న జరిగిన **బార్దా ఆంబుష్**లో ప్లాటూన్-1 కమాండర్ కామ్రేడ్ రాజు (కుంజాం ఐతు) అమరుడయ్యాడు.

ఇరవై ఎనిమిది సం॥ల యువ కమాండర్ అయిన కామ్రేడ్ రాజు దక్షిణ బస్తర్‌లో పాలోడ్ గ్రామంలో పుట్టాడు. అతనిలో వర్గశత్రువు పట్ల తీవ్రమైన ద్వేషం నిండి ఉండేది. 1995లో అక్కడ ఏర్పాటు చేసిన మొదటి ఎల్‌జిఎస్‌లో సభ్యుడైనప్పటి నుండి అమరుడయ్యే నాటి వరకూ సైనికరంగంలోనే పనిచేశాడు. విశాలమైన దండకారణ్యం అంతటా ప్లాటూన్-1, ప్లాటూన్-2లలో భాగంగా తిరుగుతూ శత్రువుపై అనేక దాడుల్లో అస్సాల్ట్ గ్రూపులకు కమాండర్‌గా నాయకత్వం వహించాడు. మాన్‌పూర్ రెయిడ్‌లో, తర్రెం ఆంబుష్‌లో సాహసికమైన గెరిల్లాగా తన వంతు పాత్ర నిర్వహించాడు. స్నేహశీలి అయిన కామ్రేడ్ రాజు పార్టీ కేడర్ల, ప్రజల ఆదరాభిమానాల్ని చూరగొన్న పిఎల్‌జిఏ

కమాండర్‌గా వారి హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటాడు.

### సరండా-2 అమరుడు ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్స్ జకిరియా (శ్యాంలాల్ గంఝూ), ప్రజాయోధుడు జూలియస్

ఝార్ఖండ్‌లో 2004 ఏప్రిల్ 7న జరిగిన **సరండా-2 ఆంబుష్‌**లో కామ్రేడ్స్ జకిరియా (ప్లాటూన్ కమాండర్), జూలియస్, ఇతర ఘటనల్లో కామ్రేడ్స్ జాన్, వీరేంద్ర అమరుడయ్యారు.

ఝార్ఖండ్‌లోని పలామూ జిల్లా బాలూమాథ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక పేదరైతు కుటుంబంలో కామ్రేడ్ జకిరియా పుట్టాడు. ప్రజా విముక్తి పోరాటమే మార్గమని దళంలో చేరాడు. సైనిక నియమాలు, క్రమశిక్షణ అమలు, సైనిక కళను నేర్చుకోవడంలో దృఢంగా ఉండేవాడు. 1999లో ప్లాటూన్-22లో సెక్షన్ కమాండర్, 2003లో ప్లాటూన్ కమాండర్‌గా పనిచేశాడు. అనేక ఆంబుష్‌లలో వీరోచిత పాత్ర నిర్వహించాడు. 2000లో చర్బా (జిల్గా) ఆంబుష్, సరండా-1, సరండా-2 ఆంబుష్‌లలో, 2004లో బడా జామ్దా, హేంబ్రమ్ బాజార్, హారూబేడా రెయిడ్‌లలో అంతులేని సాహసాన్ని ప్రదర్శించాడు. అనేక ఎన్‌కౌంటర్లలో శత్రువుతో ధైర్యంగా పోరాడాడు. సరండా-2 ఆంబుష్‌లో చుట్టుముట్టిన అదనపు బలగాల బారి నుంచి మన కామ్రేడ్స్‌ను బయటపడేసే కర్తవ్య నిర్వహణలో కామ్రేడ్ జకిరియా, జూలియస్, జాన్, వీరేంద్రలు అమరుడయ్యారు. వారే లేకపోతే పిఎల్‌జిఏకు మరిన్ని నష్టాలు జరిగి ఉండేవి. ఆయన ఏ క్షణంలోనూ శత్రువంటే భయపడలేదు.

జిల్గా ఆంబుష్ నుండి సరండా ఆంబుష్ వరకూ సైనిక ఫార్మేషన్లలో, నిర్మాణంలో జరిగిన అభివృద్ధిలో కామ్రేడ్ జకిరియా ముఖ్యమైన పాత్ర పోషించాడు. వ్యూహాత్మక ప్రాంతాల్లో ఉద్యమాన్ని విస్తరింపజేసిన వారిలో ఆయన ఒకడు. కామ్రేడ్ జకిరియా సరండా చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ఉంటాడు. ఆయన ఆశయాల పరిపూర్తికై ప్రతిన బూనుదాం!

### కోరాపుట్ క్యాంపెయిన్ అమరులు కామ్రేడ్స్ స్వరూప, రజిత, శశి, విజయ్, కుమారి

చారిత్రాత్మక **కోరాపుట్ క్యాంపెయిన్‌**లో నిర్మాణమైన ప్రత్యేక కంపెనీ సభ్యురాళ్లు కామ్రేడ్స్ స్వరూప, రజితలు 2003 నవంబర్ 17న విశాఖపట్టణం జిల్లా బత్తునూరు గ్రామంలో జరిగిన పోలీసు దాడిలో అమరులయ్యారు.

కోరాపుట్ క్యాంపెయిన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకొని, గాయపడిన కామ్రేడ్స్‌కు చికిత్స అందజేసి వస్తున్న క్రమంలో ఆంధ్ర-ఒడిషా సరిహద్దున కోరాపుట్ జిల్లాలోని కొఠియా గ్రామం వద్ద ఎగువసుంబి సమీపంలో 2004 మార్చి 8న శత్రువు మాటుగాచి చేసిన దాడిలో కామ్రేడ్స్ శశి (కేదారి త్రినాధరావు-ఎల్‌జిఎస్ కమాండర్), విజయ్ (రామకృష్ణ-ఎల్‌జిఎస్ సభ్యుడు), కుమారి (కొండగొర్రె బోడెమ్మ-ఎల్‌ఓఎస్ సభ్యురాలు) అమరులయ్యారు.

22 సంవత్సరాల నవ యువతి అయిన కామ్రేడ్ స్వరూప మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అహెరి ప్రాంతంలో కరంచా గ్రామంలో పేదరైతు కుటుంబంలో పుట్టింది. గ్రామంలో బాలల సంఘంలో, కె.ఏ.ఎం.ఎస్.లో పనిచేసింది. 2000 సం॥లో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరింది. 2003లో ప్లాటూన్-3 సభ్యురాలైంది. స్ట్రైకింగ్ ఫోర్స్ శిక్షణా క్యాంపులో పాల్గొని తన సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంది. బాందే, గీదం తదితర దాడుల్లో పాల్గొంది. కామ్రేడ్ స్వరూపకు కాల్లో తూటా పడి కింద పడిపోయినప్పటికీ గుండె నిబ్బరం కోల్పోకుండా సుమారు రెండు గంటల పాటు గ్రేహౌండ్స్ పోలీసులను ఒక్క అడుగు కూడా ముందుకు వేయనీయకుండా పోరాడింది. శత్రు తూటాలు తన శరీరాన్ని చిల్లులు చేసినా పోలీసులతో సాహసోపేతంగా పోరాడుతూ వీరమరణం పొందింది. శత్రువు దాడి చేయగానే కామ్రేడ్ రజిత కూడా కామ్రేడ్ స్వరూపతో పాటు పొజిషన్ తీసుకొని శత్రువును ప్రతిఘటించింది. శత్రువును నిలువరించడానికి వీరోచితంగా పోరాడింది. తలకు శత్రు తూటా పడడంతో అక్కడే నిశ్శబ్దంగా నేలకొరిగిపోయింది. తాము అంతసేపు పోరాడింది ఆడపిల్లలతో అనే విషయం నరనరాన పితృస్వామ్యాన్ని జీర్ణించుకున్న గ్రేహౌండ్స్ మూకలకు మింగుడు పడలేదు. కామ్రేడ్ స్వరూప శవాన్ని రాళ్లతో కొట్టి కొట్టి ఛిద్రం చేసి తమ స్వభావాన్ని బయటపెట్టుకున్నారు. కామ్రేడ్ స్వరూప ప్రదర్శించిన ధైర్యసాహసాలు పిఎల్‌జిఏకు ఆదర్శం.

కామ్రేడ్ రజిత (గంగి) అమరత్వం చెందే నాటికి ఆమె వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే. ఒడిషాలోని మల్కన్‌గిరి జిల్లా కలిమెల ఏరియా మర్రిగట్ట గ్రామంలో ఆమె పుట్టింది. చిన్నప్పటి నుంచే ఆమె చాలా చురుకుగా, ఉత్సాహంగా ఉండేది. బలవంతంగా మేనమామ పెళ్లి చేసుకోవాలని ప్రయత్నిస్తే ఆమె ఇంటి నుంచి ఒంటరిగా అడవిలోకి పారిపోయింది. మహిళా విముక్తితోనే తన విముక్తి ముడిపడి ఉందని ఆ ప్రాంతంలో సాగుతున్న విప్లవోద్యమం పట్ల ఆకర్షితురాలై 2002 జూన్‌లో దళంలో చేరింది. ఆమెకు పాటలు, నృత్యం, యుద్ధం అంటే ఇష్టం. తాను ఉన్న చోట ఎప్పుడూ సందడిగా ఉండేది. కొత్త విషయాలంటే ఎంతో ఆసక్తిగా గుర్తుపెట్టుకుంచి వినేది. ఎలాంటి ఊగిసలాటకు తావులేకుండా ఏ ప్రాంతానికైనా వెళ్లి పనిచేసేది. ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్‌లలో పనిచేసింది. మహిళా మిలటరీ క్యాంపులో పాల్గొంది. శత్రువును దెబ్బతీయాలని బాగా తపన పడేది. గంపకొండ తదితర ఆంబుష్‌లలో పాల్గొంది.

కొఠియా ఘటనలో అమరులైన కామ్రేడ్స్ శశి, విజయ్, కుమారి కోరాపుట్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయడానికి ప్రజా సంబంధాలను పెంపొందించుకునేందుకు పార్టీ కోరాపుట్ ప్రాంతంలో ఏర్పర్చిన ఒక ప్రత్యేక టీంకు చెందినవారు. ఈ టీం ఆ బాధ్యతను నూటికి నూరు పాళ్లు నెరవేర్చింది. ఈ టీం కృషి ఫలితంగానే కోరాపుట్ క్యాంపెయిన్‌లో ప్రజల పాత్ర చెప్పుకోదగినంతగా పెరిగింది.

కామ్రేడ్ శశి (శ్యాం, మహేష్, త్రినాథ్) శ్రీకాకుళం జిల్లా లావేరి గ్రామంలో పేద దళిత కుటుంబంలో పుట్టాడు. అమరుడయ్యేనాటికి 26 సం॥లు. ఏలూరులో పాలిటెక్నిక్ చదువుతూ విప్లవ రాజకీయాల్లోకి ప్రవేశించాడు. కాలేజీ విద్యార్థి ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించాడు. పోలీసులు పట్టుకొని టైన్ ఆర్గనైజర్ కామ్రేడ్ భగత్ (తర్వాత చిత్తూరు జిల్లా కాళంగి దళ కమాండర్‌గా ఉంటూ బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరుడయ్యాడు) కోసం తీవ్ర చిత్రహింసలు పెట్టినా తమ ఆర్గనైజర్ జాడ చెప్పకుండా దృఢంగా నిలబడ్డాడు. మూడు సం॥లు జైలులో ఉండి బయటకు వచ్చి వెంటనే పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. గుంటూరు జిల్లా గ్రామీణ ప్రాంతంలో పనిచేశాడు. మిలటరీపరంగా

చురుగ్గా ఉండే కామ్రేడ్ శశి జిల్లాలో ఎస్ఐ నిమ్మకాయల కోటేశ్వరరావు, కానిస్టేబుల్ శౌరిలపై చర్యలతో పాటు అనేక యాక్షన్‌లలో ముఖ్యపాత్ర పోషించాడు. తర్వాత శ్రీకాకుళ ఉద్యమంలో భాగమై మొదట ఆర్గనైజేషన్ రంగంలో పనిచేసి తర్వాత మిలటరీ రంగానికి మారాడు. సిఐ గాంధీ యాక్షన్, డిఎంయు ట్రైన్‌పై దాడులలో, ఇన్ఫార్మర్లను శిక్షించడంలో చురుగ్గా పాల్గొన్నాడు. కోరాపుట్ క్యాంపెయిన్‌కు ముందు స్ట్రైకింగ్ ఫోర్స్ మిలటరీ క్యాంపులో అనారోగ్యాన్ని లెక్కచేయక ఉత్సాహంగా పాల్గొని ఆదర్శంగా నిలిచాడు. సమర్థవంతమైన కమాండర్‌గా ప్రజల, కేడర్ల అభిమానాన్ని చూరగొన్న కామ్రేడ్ శశి అమరత్వం ఉద్యమానికి తీరని లోటు.

కామ్రేడ్ విజయ్ (రామకృష్ణ) శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతం అక్కుపల్లి గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టాడు. తామాడ గణపతి, చినాబాబు, వీరనారి చిట్టెక్క వంటి అనేక మంది విప్లవకారులను కన్నగడ్డ. తండ్రి సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి అయినప్పటికీ పిఎల్‌జిఎ పిలుపులు కామ్రేడ్ విజయ్‌ను ఉత్తేజపరిచాయి. ఐటిఐ చదువును మధ్యలోనే వదిలేసి 2002లో పిఎల్‌జిఎలో చేరాడు. ప్రజల్లో కలిసిపోతూ వారి అభిమానాన్ని చూరగొన్నాడు. ప్రజలు కలిసినప్పుడల్లా వారికి ఓపిగ్గా రాజకీయాలు చెప్పేవాడు. బాధ్యతల్ని నిర్వహించడంలో, బరువులు మోయడంలో ఆదర్శంగా ఉండేవాడు. శత్రువును దెబ్బతీయడంలో చొరవగా ఉండేవాడు. కోరాపుట్ రెయిడ్ తర్వాత శత్రు కూంబింగ్‌లను అడ్డుకోవడానికి నారాయణపట్నా సమీపంలో తన నాయకత్వంలో బూబీట్రాప్‌ను అమర్చారు. ఇది పేలి 14 మంది పోలీసులు గాయపడ్డారు. డిఎంయు ట్రైన్‌పై దాడిలో చురుకైన పాత్ర పోషించాడు.

కామ్రేడ్ కుమారి (కొండగొర్రె బోడెమ్మ) అమరత్వం చెందేనాటికి ఆమె వయస్సు 19 సంవత్సరాలు మాత్రమే. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కొమరాడ మండలం ఉలిపిరివలస గ్రామంలో ఒక నిరుపేద ఆదివాసీ జాతాపు కుటుంబంలో పుట్టింది. 7వ తరగతి చదువుకుంది. చిన్ననాటే విప్లవ రాజకీయాలు పరిచయమయ్యాయి. 2002లో పిఎల్‌జిఎలో చేరింది. అన్ని విషయాల్లోనూ చురుగ్గా ఉండేది. ప్రజల్లో చొరవగా కలిసిపోయి వారి ప్రేమ, ఆప్యాయతలను చూరగొన్నది. ఆమె మంచి ఉపన్యాసకురాలు, అనువాదకురాలు, కళాకారిణి. తెలుగు, కువి భాషల్లో ఆమెకు మంచి ప్రావీణ్యం ఉండేది. కోరాపుట్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయడానికి ప్రజా సంబంధాలను పెంపొందించుకునేందుకు ఏర్పడిన ప్రత్యేక దళంలో సభ్యురాలిగా నూటికి నూరు శాతం తన వంతు పాత్ర నెరవేర్చింది. కోరాపుట్ క్యాంపెయిన్‌లో గాయపడిన కామ్రేడ్‌ను కంటికి రెప్పలా చూసుకోవడంలో తన వంతు బాధ్యత నిర్వహించింది. తమ పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఉండగా 2004 మార్చి 8న కొటియా సమీపంలో శత్రు మాటుదాడిలో నేరకొరిగింది.

### దౌల అమరులు కామ్రేడ్స్ మంగ్తు, కరుణ, వినోద్, సోమారి

దండకారణ్యంలో 2005 మే 17న **దౌల రెయిడ్**లో కామ్రేడ్స్ మంగ్తూ (ఎస్ఎంసి సభ్యుడు), కంపెనీ-1కి చెందిన వినోద్ (సెక్షన్ కమాండర్), కరుణ (సెక్షన్ కమాండర్), సోమారి (సభ్యురాలు) అమరులయ్యారు. వీరు ఈ రెయిడ్‌లో మొదటి అస్సాల్ట్ బ్యాచ్‌లో ఉండి శత్రు బలగాలపై దాడి చేసే కర్తవ్యాన్ని ఎలాంటి ఊగిసలాట లేకుండా చేపట్టారు. శత్రువుపై దూసుకెళ్లే క్రమంలోనే తమ తుదిశ్వాస విడిచారు.

కామ్రేడ్ కరుణ (పూనెం మోతి) పశ్చిమ బస్తర్‌లోని గంగలూర్ ఏరియా మెట్టపాడ్ గ్రామంలో ఆదివాసీ కుటుంబంలో పుట్టింది. కె.ఎ.ఎం.ఎస్. మహిళా సంఘంలో పనిచేస్తూ 1997లో దళంలో చేరింది. కామ్రేడ్ కరుణలో ఉన్న మిలిటెన్సీని చూసి ఎల్‌జిఎస్‌లో నియమించారు. తాళ్లగూడెం రెయిడ్, తర్రెం ఆంబుష్‌లలో చూపిన చొరవ, సాహసం వలన ఆమెను పిఎల్‌జిఎ ప్లాటూన్-2లోకి బదిలీ చేశారు. అప్పటి నుంచి శత్రువుపై అనేక దాడుల్లో ఆమె పాల్గొంది. 2004 జూలైలో దండకారణ్యంలో ఏర్పడిన మొదటి కంపెనీలో మహిళా సెక్షన్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టింది.

కామ్రేడ్ సోమారి పూంబాడ్ గ్రామంలో పుట్టింది. ప్రజా మిలీషియాలో పనిచేస్తూ 2001లో దళంలోకి రిక్రూట్ అయ్యింది. ఆమెలోని దృఢసంకల్పాన్ని, క్రమశిక్షణను చూసి 2003లో ప్లాటూన్-4కు బదిలీ చేశారు. 2004లో మొదటి పిఎల్‌జిఎ కంపెనీ సభ్యురాలైంది. సాలపెల్లి, మోదుగుపల్లి ఆంబుష్‌లలో, గీదం రెయిడ్‌లో పాల్గొంది. కరువు దాడుల్లో, ఇన్‌ఫార్మర్లను శిక్షించడంలో కూడా భాగమైంది. ఇతరుల తప్పులను ఎత్తిచూపుతూ సరిదిద్దడంలో, తన తప్పులను సరిదిద్దుకోవడంలో ముందుండేది.

కామ్రేడ్ వినోద్ (కొమురం శివాజి) దండకారణ్యంలోని కంపెనీ-1లో సెక్షన్ కమాండర్. తన రక్తంతో పోరు మార్గాన్ని ప్రకాశవంతం చేసిన సాహస యోధుడు ఆయన. అమరుడయ్యేనాటికి ఆయన వయస్సు 28 సం॥లు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలో దేదరే గ్రామంలో మధ్యతరగతి గోండు ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. ఆ గ్రామం విప్లవోద్యమానికి బలమైన కేంద్రం. చిన్నప్పటి నుంచే ఆయనపై విప్లవ ప్రభావం ఉండింది. స్కూల్‌లో చదువుతూ రాడికల్ విద్యార్థి సంఘంలో పనిచేశాడు. 7వ తరగతి వరకూ చదువుకొన్నాడు. 1998లో పూర్తి కాలం కార్యకర్త అయ్యాడు. పార్టీ నాయకత్వ గార్డుగా పనిచేసే క్రమంలో ఆయనలో సైనిక సామర్థ్యాన్ని, క్రమశిక్షణను, కష్టపడే స్వభావాన్ని చూసి పార్టీ ఆయనను ప్లాటూన్‌లోకి పంపింది. అక్కడే సెక్షన్ కమాండర్‌గా అభివృద్ధి అయ్యాడు. కోరాపుట్ క్యాంపెయిన్‌లో పాల్గొని శత్రువు నుంచి వందలాది తుపాకులు స్వాధీనం చేసుకొని పిఎల్‌జిఎ చేతికి అందించడంలో తన వంతు పాత్ర నిర్వహించాడు. అనంతరం దండకారణ్యంలో 2004 జూలైలో ఏర్పడిన మొదటి కంపెనీలో సభ్యుడయ్యాడు. దౌల రెయిడ్‌లో అస్సాల్ట్ టీంలో సభ్యుడిగా పాల్గొన్నాడు. ఆదిలాబాద్ జిల్లాలో ఒకనాటి కొమురం భీం వారసత్వాన్ని ఎత్తిపడుతూ ప్రజా విముక్తి కోసం తన ప్రాణాలు త్యాగం చేశాడు. కామ్రేడ్ వినోద్ వారసత్వాన్ని కొనసాగిద్దాం! (కామ్రేడ్ మంగ్తు జీవిత చరిత్రను 20వ పేజీలో చూడండి)

## మధుబన్ అమరులు కామ్రేడ్స్ రాజేందర్, గౌరవ్, సౌరవ్, మహమద్ సబ్బీర్, వైజ్ఞ, జితేంద్ర

బీహార్‌లో 2005 జూన్ 23న జరిగిన **మధుబన్ మల్టిపుల్ రెయిడ్**లో కామ్రేడ్స్ రాజేందర్ (23-ప్లాటూన్ కమాండర్ ), గౌరవ్ (31), సౌరవ్ (26), మహమద్ సబ్బీర్ (23), వైజ్ఞ (22), జితేంద్ర (22)లు అమరులయ్యారు.

## జహానాబాద్ అమరులు కామ్రేడ్స్ ఇందల్, అశోక్

బీహార్‌లో 2005 నవంబర్ 13న జరిగిన **జహానాబాద్ జైల్‌బ్రేక్**లో కామ్రేడ్స్ ఇందల్ (నీరజ్), అశోక్ (సంజయ్)లు అమరులయ్యారు.

## గంగలూరు రెయిడ్ అమరనారి కామ్రేడ్ ఎంకి

2006 జనవరి 29న దండకారణ్యంలో **గంగలూరు సల్వాజుడుం శిబిరంపై చేసిన రెయిడ్**లో పిఎల్-2లో సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ ఎంకి నేలకొరిగింది.

కామ్రేడ్ ఎంకి ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లా కుంట తాలుకా గొంపాడ్ గ్రామంలో పేద ఆదివాసీ దొర్ల కుటుంబంలో పుట్టింది. చిన్నతనం నుంచే విప్లవ ప్రభావంలో పెరిగింది. తాను బాలల సంఘంలో, తర్వాత కెఏఎంఎస్‌లో పనిచేస్తూ, 16 యేళ్ల వయస్సులోనే అంటే జనవరి 2003లో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరింది. ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్‌లలో పనిచేసిన అనంతరం కంపెనీ-2కి బదిలీ అయ్యి సెక్షన్ డిప్యూటీగా ప్రమోషన్ పొందింది. 2005లో ఫాసిస్టు సల్వాజుడుం దాడులకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఆంబుష్‌లు, రెయిడ్లలో ముందు వరుసలో నిలబడింది. గంగలూరు రాహత్ శిబిరం మీద బెటాలియన్ స్థాయిలో పిఎల్‌జిఏ చేసిన దాడిలో తాను ఒక అస్సాల్ట్ టీంలో పాల్గొంది. ఈ దాడిలో 8 మంది ఎస్‌పిఓలు, సల్వాజుడుం గూండాలు మట్టిగరిచారు. శత్రువు వేసిన మోర్టార్ షెల్ దగ్గర్లో పేలడంతో ముగ్గురు మిలీషియా సభ్యులతో పాటు కామ్రేడ్ ఎంకి నేలకొరిగింది.

## బొకారో అమరుడు కామ్రేడ్ వాసుదేవ్ టుడు

ఝార్ఖండ్‌లో 2006 మార్చి 3న జరిగిన **బొకారో రెయిడ్**లో సెక్షన్ కమాండర్ వాసుదేవ్ టుడు (కంపెనీ-కత్‌రాస్) అమరుడయ్యాడు.

## ఉదయగిరి అమరులు కామ్రేడ్స్ సతీష్, కిరణ్

2006 మార్చి 24న ఏఓబిలోని **ఉదయగిరి రెయిడ్**లో ఎల్‌ఓఎస్ కమాండర్ కామ్రేడ్ సతీష్ (గూడ మోహనరావు), ఏసిఎం నారాయణ్ గౌడ్ (మల్లేష్, కిరణ్) అమరులయ్యారు.

కామ్రేడ్ సతీష్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా జి.మాడుగుల మండలం నురిమెట్ల గ్రామంలో కొండకాపు ఆదివాసీ తెగలో, మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టాడు. 6వ తరగతి వరకు చదువుకున్నాడు. 2001లో విప్లవ పరిచయాల్లోకి వచ్చి ప్రజా మిలీషియాలో చేరాడు. గ్రామాల్లో శత్రు కూంబింగ్ బ్యాచీలపై ఆంబుష్‌లూ, చికాకుపరిచే చర్యలు చేయడంలోనూ, బురారి రంగడు వంటి ప్రజాద్రోహులను, హోంగార్డులను శిక్షించడంలోనూ మిలీషియా సత్తాను చూపించి శత్రువుల గుండెల్లో గుబులు పుట్టించాడు. తర్వాత పూర్తికాలం కార్యకర్తగా ప్లాటూన్‌లో చేరాడు. 2003లో స్పెషల్ యాక్షన్ టీం (సాట్) సభ్యుడయ్యాడు. పలు ఘటనల్లో చురుకైన పాత్ర నిర్వహించాడు. 2004లో తిరిగి ప్లాటూన్‌లోకి వచ్చి పిపిసి సభ్యుడయ్యాడు. కలిమెల, అనకాపల్లి, కోరాపుట్, ఉదయగిరి వంటి రెయిడ్లలో పాల్గొన్నాడు. ప్రతి దాడిలో తనకు అప్పగించిన బాధ్యతను దృఢసంకల్పంతో పోరాడి టార్గెట్‌ను ఛేదించడంలో త్యాగానికి వెనుదీసేవాడు కాదు. ఆర్.ఉదయగిరి రెయిడ్‌లో ప్రధాన సెంట్రీ పోస్టును ఛేదించడం కోసం అస్సాల్ట్ టీం సభ్యుడిగా వీరోచితంగా పోరాడుతూ శత్రు తూటాలు తలలో దూసుకుపోయి అమరుడయ్యాడు. ఆ దాడి విజయానికి తన నెత్తుటితో బాట వేశాడు.

ఈ దాడిని విజయవంతం చేయడం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించిన మరో వీర కిశోరం కామ్రేడ్ మల్లేష్ (కిరణ్). కామ్రేడ్ కిరణ్ ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి మండలం అజిలాపురం గ్రామంలో పుట్టాడు. అది ఉద్యమ ప్రాంతం కావడం వల్ల చిన్ననాటి నుంచే ఆయనపై విప్లవ ప్రభావం ఉంది. బాలల సంఘానికి నాయకుడిగా పనిచేశాడు. ఆ పిల్లవాడి చురుకుదనం చూసి పోలీసులు అనేకసార్లు దాడి చేశారు. ఒకసారి పట్టుకొని కొట్టారు. 7వ తరగతి పరీక్షలు రాయాలని చెప్పి స్కూలుకు వచ్చి, కాపలా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకొని చిన్నతనంలోనే దళంలో చేరాడు. దళంలోనే పెద్దవాడయ్యాడు. మిలటరీ నైపుణ్యం సంపాదించి ప్లాటూన్‌లో సెక్షన్ కమాండర్ అయ్యాడు. అనేక చర్యలలో చొరవగా పాల్గొన్నాడు. అచ్చంపేట పోలీసుస్టేషన్ ముందు నలుగురు పోలీసులను మట్టిగరిపించిన వీరోచిత ఘటనకు నాయకత్వం వహించాడు. ఆర్.ఉదయగిరి రెయిడ్‌లో వెనుక బంకర్‌ను క్లియర్ చేసే టీంలో ఉండి శత్రువుపైకి దూసుకుపోయాడు. హోరాహోరీ పోరాడుతున్న క్రమంలో శత్రు తూటా గుండెకు తగిలి నేలకొరిగాడు.

## దుమరియా అమరుడు కామ్రేడ్ రంజన్

బీహార్-ఝార్ఖండ్‌లో 2006లో **దుమరియా రెయిడ్**లో ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ రంజన్ (పరమ్‌జీత్-బర్వాదేహారీ) అమరుడయ్యాడు.

## ఝుమ్రాపహాడ్ వీరనారి కామ్రేడ్ అంజు

ఝార్ఖండ్‌లో 2006 జూన్‌లో జరిగిన **ఝుమ్రాపహాడ్ రెయిడ్**లో పిపిసిఎం కామ్రేడ్ అంజు నేలకొరిగింది. (కామ్రేడ్ అంజు జీవిత చరిత్రను 27వ పేజీలో చూడండి)

## ఝూరాఘాటీ అమరుడు కామ్రేడ్ కుమ్మాల్

2007 జనవరి 16న దండకారణ్యంలోని **రఘూరాఘాటీ ఆంబుష్**లో కామ్రేడ్ కుమ్మాల్ (కుహడామీ గుడ్డీ) అమరుడయ్యాడు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా భైరంగఢ్ బ్లాక్, జప్పూర్ గ్రామంలో పుట్టాడు. ఆయన బాల్యం ప్రజాయుద్ధ ఆటల్లోనే గడిచింది. బాలల సంఘంలో, మిలీషియాలో ఉంటూ అభివృద్ధి అయ్యాడు. ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్‌లలో కొంతకాలం పనిచేసి తర్వాత దండకారణ్యంలో 2004 జూలైలో తొలిసారిగా ఏర్పడిన పిఎల్‌జిఏ కంపెనీలో సభ్యుడయ్యాడు.

అక్కడ ఆయన మంచి పోరాట యోధుడిగా, క్రమశిక్షణను పాటిస్తూ కష్టపడి పనిచేసే బోల్షివిక్ కార్యకర్తగా మన్ననల్ని పొందాడు. ప్రజలు, పార్టీ ఆయనకు శిరోధార్యం. తన వైపు నుంచి ఏదైనా లోపం జరిగితే తానే స్వయంగా వెళ్లి కమాండర్ ముందు ఆత్మవిమర్శ చేసుకునేవాడు. సల్వాజుడుం పాశవిక దాడిలో తన ఇళ్లు కూడా తగులబడింది. తన గ్రామస్థులను అనేక మందిని గూండాలు నరికి చంపారు. గ్రామాన్ని శ్మశానంగా మార్చారు. ఈ దాడుల వల్ల కామ్రేడ్ కుమాల్‌లో వర్గకసి మరింతగా పెరిగింది. శత్రువుపై దాడిచేసే అవకాశం కోసం ఎప్పుడూ ఎదురుచూసేవాడు. దాడుల్లో ముందుండేవాడు. ముర్కినార్ రెయిడ్‌లో, బేనూర్ యాక్షన్‌లో తన ధైర్యసాహసాల్ని ప్రదర్శించాడు. ఝూరాఘాటీ ఆంబుష్‌లో ఒక అస్సాల్ట్ టీం సభ్యుడిగా శత్రువును నిర్మూలించడంలో క్రియాశీల పాత్ర పోషించాడు. మిగిలి ఉన్న పోలీసుల పొజిషన్లను సర్చ్ చేస్తున్న క్రమంలో శత్రు తూటా పడి నేలకొరిగాడు.

## రాణిబోదిలి అమరులు కామ్రేడ్స్ మోహన్, లింగన్న, కైలాస్, చైతూ, భగత్, భీమా, పొదియా

2007 మార్చి 15న దండకారణ్యంలోని **రాణిబోదిలి రెయిడ్**లో డికె పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ మోహన్‌తో పాటు కామ్రేడ్స్ లింగన్న (సెక్షన్ కమాండర్, కంపెనీ-2), కైలాస్ (సెక్షన్ డిప్యూటీ, కంపెనీ-2), భగత్ (జన్ మిలీషియా దళ కమాండర్), భీమా (ఎల్‌జిఎస్ సభ్యుడు), చైతూ (కంపెనీ-2 సభ్యుడు), రిట్రీట్‌లో పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ పొదియా (కంపెనీ-2 సభ్యుడు) అమరులయ్యారు.

కామ్రేడ్ మోహన్ (చాప గుజ్జా) పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని బండారుపల్లి గ్రామంలో పుట్టాడు. 10వ తరగతి వరకూ చదువుకున్నాడు. విప్లవ ప్రభావం బలంగా ఉన్న ప్రాంతం కావడం వల్ల సహజంగానే విద్యార్థి దశంతా విప్లవ రాజకీయాల మధ్యనే గడిచింది. చదువును ముగించిన తర్వాత కొన్నాళ్లు డి.ఏ.కె.ఎం.ఎస్.లో పనిచేసి 1996లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. మద్దేడు ఏరియాలో ఆనాడు కొనసాగుతున్న తీవ్ర నిర్బంధం మధ్యనే దృఢంగా నిలదొక్కుకొని 1999లో భోపాల్‌పట్నం ఎల్ఓఎస్ కమాండర్ బాధ్యతల్ని చేపట్టాడు. వివిధ పోరాటాలకూ, నిర్మాణాలకూ నాయకత్వం వహించాడు. 2002లో ఏరియా కమిటీ కార్యదర్శిగా, 2003లో డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2004లో డివిజనల్ కమాండర్-ఇన్-చీఫ్‌గా, సబ్ జోనల్ కమాండ్ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టాడు. సల్వాజుడుంను ఎదుర్కోవడంలో కీలక పాత్ర వహించాడు. రాణిబోదిలి షార్ట్ సర్‌ప్రైజ్ అటాక్‌లో ఒక అస్సాల్ట్ టీం కమాండర్‌గా ఉన్నాడు. తమ టీం శత్రుక్యాంపులోకి దూసుకుపోయి విజయవంతంగా టార్గెట్‌ను ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ప్రధాన అస్సాల్ట్ టీం ఛేదించ వలసిన లక్ష్యంలో శత్రు బలగాలు అధిక సంఖ్యలో ఉండి విపరీతంగా కాల్పులు జరపడం వల్ల అది అనుకున్న సమయంలో అదుపులోకి రాలేదు. తమ టీం లక్ష్యం పరిపూర్తి అయిన తర్వాత కమాండర్ ఆదేశానుసారం కామ్రేడ్ మోహన్ ప్రధాన అస్సాల్ట్ టీంకు సహాయంగా వెళ్లింది. శత్రు బలగాలను లొంగదీసుకోవడానికి కాల్పులు జరుపుతూ వీరోచితంగా దూసుకుపోయాడు. శత్రువు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే నేలకొరిగాడు. తన నెత్తురు ధారపోసి ప్రజాయుద్ధంలో ఎన్నటికీ మెరిసే అరుణతారగా నిలిచిపోయాడు.

కామ్రేడ్ లింగన్న (సోడి పాండు) ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ఏరియాలో గురుగుట్ట గ్రామస్థుడు. కడు నిరుపేద కోయ ఆదివాసీ తెగలో పుట్టాడు. అమరుడయ్యే నాటికి ఆయన వయస్సు 32 సం॥లు. విప్లవోద్యమానికి ఆ గ్రామం బలమైన కేంద్రం. తాను దానివైపు ఆకర్షితుడై ప్రజా మిలీషియా చేరాడు. 2002 జనవరిలో ఎల్ఓఎస్‌లో చేరి, కొద్దికాలంలోనే ఆయన ప్లాటూన్-2కు, 2005 అక్టోబర్‌లో పిఎల్‌జిఎ కంపెనీ-2కు బదిలీ అయ్యాడు. తన ముఖం ఎప్పుడూ చిరునవ్వుతో వెలిగిపోయేది. తక్కువగా మాట్లాడేవాడు. ప్రజలతో, కేడర్లతో ప్రేమగా ఉండేవాడు. పిఎల్‌జిఏలో చేరిన తర్వాత చదువు నేర్చుకున్నాడు. తన ఐదు సం॥ల ఉద్యమ జీవితంలో క్రమశిక్షణ గల పిఎల్‌జిఏ యోధునిగా ముర్దొండ ఆంబుష్, ఎన్ఎండిసి జెలిటిన్ మ్యాగ్జిన్లపై దాడి, ముర్కినార్ రెయిడ్ వంటి అనేక ఆంబుష్‌లు, రెయిడ్‌లు, ఇతర చర్యలలో పాల్గొన్నాడు. యుద్ధ నియమాలు నేర్చుకున్నాడు. అస్సాల్ట్ టీం సభ్యుడిగా ఉంటూ శత్రువుపై సింహంలా దూకేవాడు. సాహసిక యోధుడిగా అందరి అభిమానాన్ని చూరగొని సెక్షన్ కమాండర్‌గా ప్రమోషన్ పొందాడు. సల్వాజుడుం పాశవిక దాడికి వ్యతిరేకంగా దృఢంగా నిలిచి పోరాడాడు. తన స్వంత బావ సల్వాజుడుం ఏజెంట్‌గా మారి ప్రజల పాలిట పీడగా తయారైనప్పుడు అతనిని ఖతం చేయాలనే నిర్ణయాన్ని ఎలాంటి తటపటాయింపులు లేకుండా ఆమోదించి రక్త సంబంధం కన్నా వర్గ సంబంధం మిన్న అనే అవగాహనను ఎత్తిపట్టాడు. రాణిబోదిలి షార్ట్ సర్‌ప్రైజ్ అటాక్‌లో సెంట్రీ పోస్టును ఆక్రమించుకునే కర్తవ్యాన్ని చేపట్టి కొన్ని క్షణాల్లోనే పిట్టగోడ దూకి సెంట్రీని ఖతం చేశాడు. కమాండర్ కాషన్‌తో మరింత ముందుకు అడ్వాన్స్ అవుతున్న క్రమంలో శత్రు తూటా పడి అమరుడయ్యాడు.

కామ్రేడ్ కైలాస్ (పూనం సోను) బీజాపూర్ జిల్లా గంగలూర్ ఏరియా కాకిలేర్ గ్రామంలో ఒక ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. ఈ గ్రామం ఎందరో విప్లవకారుల్ని కన్నది. ప్రాథమిక చదువు చదివాడు. అమరుడయ్యేనాటికి 23 సం॥లు. గ్రామంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్నాడు. ఆటపాటలతో ప్రజలను ఉత్సాహపర్చేవాడు. 2003లో పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా చేరాడు. సిఎన్ఎం (చేతనా నాట్య మంచ్)లో చేరి విప్లవ కళాకారుడిగా రాణించాడు. 2005లో పిఎల్‌జిఏ కంపెనీ-2 సభ్యుడయ్యాడు. శత్రువుపై చేసిన అనేక దాడుల్లో పాల్గొన్నాడు. గంగలూరు, బాసగూడెం, వింజరం, తోయనార్, ఎర్రబోర్‌ల్లోని సల్వాజుడుం రాహత్ శిబిరంపై దాడుల్లో, ఎన్ఎండిసి, ముర్కినార్ రెయిడ్లలో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ దాడులు పాలకవర్గాలను, వాడి ఏజెంట్లను గడగడలాడించాయి. కామ్రేడ్ కైలాస్ చురుకుదనాన్ని చూసి పార్టీ ఆయనకు సెక్షన్ డిప్యూటీ కమాండర్‌గా పదోన్నతి కల్పించింది. రాణిబోదిలి రెయిడ్‌లో సిఏఎఫ్ బలగాల బ్యారక్‌ను ఆక్రమించుకునే అస్సాల్ట్ టీంకు డిప్యూటీ కమాండర్‌గా వేగంగా శత్రు బలగాలపై దూసుకుపోయి వారిని నిర్మూలించడంలో, ఆయుధాలు స్వాధీనంలో తన బాధ్యత నిర్వహించాడు.

కామ్రేడ్ భగత్ (తెల్లం సన్ను) బీజాపూర్ జిల్లా భైరంగఢ్ బ్లాక్ పుల్లుం గ్రామంలో పేద ఆదివాసి రైతు కుటుంబంలో పుట్టాడు.

విప్లవోద్యమంలో రాటుదేలిన గ్రామం ఇది. కామ్రేడ్ భగత్ చిన్నతనానే విప్లవం పట్ల ఆకర్షితుడై బాలల సంఘం, తర్వాత డిఏకెఎంఎస్‌లలో చేరి పనిచేశాడు. 2004లో పార్టీలో చేరాడు. దట్టమైన అడవుల్లో వెళ్లేటప్పుడు కూడా దారులు తప్పకుండా దళాల్ని నడిపించి మంచి పైలెట్‌గా పేరు సంపాదించుకున్నాడు. కష్టపడి పనిచేసేవాడు. బరువులు మోసేవాడు. తన మిలటరీ సామర్థ్యాన్ని చూసి జన్ మిలీషియా దళానికి కమాండర్‌గా పార్టీ నియమించింది. సల్వాజుడుం దాడి తీవ్రంగా కొనసాగుతున్న సమయంలో మిలీషియా కమాండర్‌గా గూండాల్ని, ఇన్‌ఫార్మర్లను శిక్షించడంలో ముందున్నాడు. రాణిబోదిలి రెయిడ్‌లో డిమాలిషన్ గ్రూపు సభ్యుడిగా తన బాధ్యతను నెరవేర్చాడు. పొదల్లో నక్కి ఉన్న శత్రువు చేసిన కాల్పుల్లో గాయపడి మరుసటి రోజు తుదిశ్వాస విడిచాడు.

కామ్రేడ్ కోర్సా భీమా బీజాపూర్ జిల్లా గంగలూర్ ఏరియా పెద్దకోర్మ గ్రామంలో ఒక పేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. ఆ గ్రామం కూడా విప్లవ కేంద్రమే. కామ్రేడ్ భీమా చిన్ననాటే బాలల సంఘంలో, తర్వాత డిఏకెఎంఎస్‌లో, మిలీషియాలో పనిచేశాడు. 2005 మార్చిలో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరాడు. నేషనల్ పార్క్ ఏరియాలో ఎల్‌జిఎస్ సభ్యుడయ్యాడు. అక్కడ సల్వాజుడుం దాడుల్ని ప్రతిఘటించడంలో ముందున్నాడు. రాణిబోదిలి రెయిడ్‌లో డిమాలిషన్ టీం సభ్యుడిగా తన బాధ్యతను నిర్వహిస్తున్న క్రమంలో శత్రు కాల్పుల్లో గాయపడ్డాడు. రెయిడ్ విజయవంతమైందనే వార్త విని ఆ బాధలోనూ సంతోషించాడు. రిట్రీట్ మార్గంలోనే తుదిశ్వాస విడిచాడు.

కామ్రేడ్ మిచ్చ చైతు బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ఏరియాలో గట్టపెల్లి గ్రామంలో ఒక ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. ఇంటి వద్దనే పెళ్లయి భార్యా, పిల్లలు ఉన్నారు. ఈ గ్రామం కూడా ఒక విప్లవ కేంద్రం. 2003లోనే గ్రామంలో విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడై డిఏకెఎంఎస్‌లో, 2005లో మిలీషియాలో చేరి పనిచేశాడు. సల్వాజుడుం పాశవిక దాడికి గురైన తొలి గ్రామం తాడిమెండ్రిలో ప్రజల్ని చిత్రహింసలు పాల్జేసిన గూండాలపై ప్రజలు పిఎల్‌జిఏ, ప్రజా మిలీషియా నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. అందులో కామ్రేడ్ చైతు ఒకడు. అప్పటి నుంచి ఆయన పూర్తికాలం కార్యకర్తగా జన్ మిలీషియా దళంలో చేరి పనిచేశాడు. సల్వాజుడుం దాడిలో తన ఇల్లు ధ్వంసమై, తన భార్యా పిల్లలు కూడా నిర్బంధ శిబిరానికి తరలించబడ్డారు. ఇది ఆయనలో వర్గకసిని మరింతగా పెంచింది. ఈ వర్గకసి ఆయనను గొప్ప పోరాటయోధునిగా మార్చింది. 2006 డిసెంబర్‌లో ఆయన కంపెనీ–2 సభ్యుడయ్యాడు. రాణిబోదిలి రెయిడ్‌లో ఒక అస్సాల్ట్ టీం సభ్యుడిగా ఎస్‌పిఓలను నిర్మూలించడంలో ముందున్నాడు. భీకరంగా సాగిన ఈ యుద్ధంలో ఆయన తీవ్రంగా గాయపడి రిట్రీట్ అవుతున్న క్రమంలో రక్తస్రావం అయ్యింది. రెయిడ్ విజయవంతమైందనే వార్త విని సంతోషంగా తుదిశ్వాస విడిచాడు.

## బొకారో రెయిడ్ అమరులు కామ్రేడ్స్ ప్రదీప్, నిర్మల్

ఝార్ఖండ్‌లో 2007 ఏప్రిల్6న జరిగిన **ఖాస్‌మహల్ రెయిడ్**లో బిజె సాక్ మిలటరీ ఇన్‌స్ట్రక్టర్ కామ్రేడ్ ప్రదీప్ (పునీత్ గంఝూ), కామ్రేడ్ నిర్మల్ అమరులయ్యారు.

## ఎంవి–79 అమరులు కామ్రేడ్స్ హరి, రత్న

ఏఓబిలోని మల్కన్‌గిరి జిల్లా కలిమెల ఏరియాలో ఎం.వి–79 స్టేషన్ పోలీసులపై పి.ఎల్.జి.ఎ. 2007 ఏప్రిల్ 29న వారాంతపు సంతలో దాడిలో కామ్రేడ్స్ చట్ల మొగిలి (హరి), రత్నలు పోలీసులతో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు.

కామ్రేడ్స్ చట్ల మొగిలి (లచ్చన్న, విఠల్, హరి, కోవాల్) స్పెషల్ యాక్షన్ టీం సభ్యుడు. అమరుడయ్యేనాటికి తనకు 28 సం॥ల వయస్సు. ఆదిలాబాద్ జిల్లా జైపూర్ మండలం శివ్వారం గ్రామంలో పేద రైతు కుటుంబంలో పుట్టాడు. సైకిల్ రిపేరింగ్ పనిచేస్తూ 10వ తరగతి వరకూ చదువుకున్నాడు. విప్లవ రాజకీయాల ప్రభావంతో గ్రామ సంఘంలో చేరాడు. 1997 చివర్లో పూర్తికాలం కార్యకర్తగా రిక్రూట్ అయ్యాడు. కొంతకాలం పాటు చెన్నూర్, జైపూర్ ప్రాంతంలో పి.ఆర్ టీమ్ బాధ్యుడిగా తిరిగాడు. పోరాటాలలో, పార్టీ, ప్రజాసంఘాలలో ప్రజలను సంఘటితపరిచాడు. తర్వాత, ఎల్‌జిఎస్‌లో, 16వ పిఎల్‌లో సభ్యుడిగా పనిచేశాడు. ప్రజా వ్యతిరేకులపై చేసిన అనేక చర్యలలో పాల్గొన్నాడు. గోలేటి, కాగజ్‌నగర్ రెయిడ్లలో ముఖ్యపాత్ర పోషించాడు. 2002లో ఎసి మెంబర్‌గా ప్రమోట్ అయ్యి, సెంట్రల్ యాక్షన్ టీమ్ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అలిపిరి వద్ద జరిగిన దాడిలో కామ్రేడ్ హరి పాత్ర అత్యద్భుతమైనది. ఆ తర్వాత యాక్షన్ టీమ్‌కు కమాండర్ అయ్యాడు. యాక్షన్ టీమ్‌లో డ్రైవర్‌గా ఆయన పాత్ర గొప్పది.

రెక్కీలలో ఆయన చొరవగా సమయస్ఫూర్తితో శత్రువుకు అతి సమీపంగా ధైర్యంగా నిబ్బరంగా వుంటూ, వాడికి ఎటువంటి అనుమానం రాకుండా వాడి బలం, బలహీనతల సమాచారం సేకరించేవాడు. టీమ్ కామ్రేడ్స్ అందరికీ అవసరమైన శిక్షణ ఇచ్చాడు. శత్రువు కంట్లో నలుసులా మారాడు. పట్టుదలతో సరైన పద్ధతులలో కృషి చేస్తే సాధించలేనిదంటూ ఏమీ లేదనీ, అమాయకులు కూడా అద్భుతాలు సృష్టించగలరని చాటిన కామ్రేడ్ హరి విప్లవ జీవితం ఆచరణీయమైనది. శత్రువు పట్ల అతని వర్గకసి, పట్టుదల, ధైర్యాన్ని పుణికిపుచ్చుకుని ఆ కామ్రేడ్ ఆశయాల బాటలో ముందుకు నడుద్దాం.

కామ్రేడ్ రత్న (రామే) ఏఓబిలోని మల్కన్‌గిరి జిల్లాలో విప్లవ గ్రామం టేకుగూడలో పుట్టింది. 17, 18 సం॥ వయసులో 2004, డిసెంబర్ 2 – పి.ఎల్.జి.ఎ. దినోత్సవం రోజున పిఎల్‌జిఏలో చేరింది. 2005 డిసెంబర్ వరకూ మహిళా టీమ్‌లో పనిచేసింది. తర్వాత పొట్టేరు దళంలో కొంతకాలం పనిచేసి అనతి కాలంలోనే ప్రజల ఆధారాభిమానాలను పొందింది. ఆ తర్వాత పప్పులూరు ఏరియాకు బదిలీ అయి, 2006 నవంబర్ వరకు పని చేసింది. పెత్తందార్లనూ, ఇన్‌ఫార్మర్లనూ శిక్షించిన చర్యల్లో పాల్గొన్నది. తన చురుకుదనం, చొరవ, ఉత్సాహాన్ని చూసి పార్టీ 2006లో ఆమెను మల్కన్‌గిరి జిల్లా యాక్షన్ టీమ్ (ఎటి)కు బదిలీ చేసింది. ప్రతి యాక్షన్‌లో రత్న పాల్గొనేది. యాక్షన్‌లల్లో కమాండర్ ఏ పని అప్పగించినా క్రమశిక్షణగా నిర్వహించేది. ఆమెలో శత్రువు పట్ల వర్గకసి తీవ్రంగా ఉండేది. ఎం.వి–79 సంతలో దాడి చేసి తిరిగి వస్తున్నప్పుడు అకస్మాత్తుగా పోలీసులు కురిపించిన గుండ్ల వర్షంలో, తన వద్ద వున్న తుపాకితో

ఫైర్ చేస్తూనే, తప్పుకొని ఒక ఇంట్లోకి వెళ్లింది. పోలీసులు ఆమెను పట్టుకుని అనేక చిత్రహింసలు పెట్టి కాల్చిచంపారు. కనీసం మృతదేహాన్ని అయినా వారి తల్లిదండ్రులకు ఇవ్వలేదు. తన సాహసవంతమైన విప్లవ జీవితం పిఎల్‌జిఏకు యుద్ధ రంగంలో సదా అనుసరణీయం.

## రాజ్‌పూర్-బఘేలా అమరుడు కామ్రేడ్ అరుణ్

బీహార్‌లో 2007 జూన్ 30న జరిగిన **రాజ్‌పూర్-బఘేలా రెయిడ్**లో కామ్రేడ్ అరుణ్ (సోన్ గంగా - వింధ్యాచల్ జోనల్ కమిటీ సభ్యుడు) అమరుడయ్యాడు.

## ఉర్పల్‌మెట్ట వీరయోధుడు యువ గెరిల్లా కామ్రేడ్ దూలాల్

2007 జులై 9న దండకారణ్యంలోని **ఉర్పల్‌మెట్ట అంబుష్**లో కామ్రేడ్ దూల అమరుడయ్యాడు. కామ్రేడ్ దూలాల్ దండకారణ్యంలో ప్లాటూన్-4 సభ్యుడు. ఆయన దంతేవాడ జిల్లా కుంట తహసీల్ గగన్‌పల్లి గ్రామంలో ఒక పేద కోయ ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. విప్లవోద్యమ ప్రభావంతో ప్రజా మిలీషియాలో పనిచేశాడు. 2005లో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరి ఎల్‌జిఎస్ సభ్యుడయ్యాడు. సరిగ్గా అదే సమయంలో సల్వాజుడుం పాశవిక దాడి కూడా ప్రారంభమైంది. తన గ్రామంలో పదిహేను మంది ప్రజల్ని సల్వాజుడుం గూండాలు ఊచకోత కోశారు. బోడి ముత్తాల్ అనే గ్రామస్థుడిని కట్టేసి సజీవంగా దహనం చేశారు. ఈ హత్యలన్నింటికీ వీరిపై ఎలాగైనా కసి తీర్చుకోవాలనే కామ్రేడ్ దూలా గట్టిగా నిశ్చయించుకున్నాడు. శత్రు వర్గాలు సాగిస్తున్న ఈ అన్యాయమైన యుద్ధాన్ని ప్రజాయుద్ధం ద్వారానే ఎదిరించగలుగుతామనే సత్యాన్ని అర్థం చేసుకొని ఆయన ఒక ఆదర్శ యోధుడయ్యాడు. 2007లో ప్లాటూన్-4లో సభ్యుడిగా బదిలీ అయ్యాడు. సల్వాజుడుంకు వ్యతిరేకంగా కుంట ప్రాంతంలో సాగిన ప్రతి చర్యలోనూ, ప్రజల రక్షణ కోసం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నాడు. జుడుం గూండాల వల్ల వీధుల పాలైన ప్రజలకు పునరావాసం కోసం పార్టీ చేపట్టిన కార్యక్రమాల్ని అమలు చేయడంలో చెప్పుకోదగిన కృషి చేశాడు. 2006 జూన్‌లో ఎర్రబోరు సల్వాజుడుం శిబిరంపై జరిగిన దాడిలో ఆయన తన ధైర్యసాహసాల్ని ప్రదర్శించాడు. శత్రువు పట్ల వర్గకసితో దాడిలో ఆయన మనకు అందరికీ ఒక ఆదర్శం. 2007 ఆగస్టు 9న 120 మంది పోలీసులు, ఎస్‌పిఓ గూండాలు గగన్‌పల్లి, మరాయిగూడా గ్రామాలపై దాడి చేసి ఇళ్లను తగులబెట్టి వాపస్ వెళుతుండగా, ఈ విషయం తెలుసుకొని పిఎల్‌జిఏ బలగాలు వారిపై దాడి చేశాయి. కామ్రేడ్ దూలాల్ ఒక పోలీసు జవాన్‌ను 5 గజాల నుంచి మట్టిగరిపించాడు. వాడి ఏకె-47ను గుంజుకున్నాడు. అయితే పొదల్లో ఉన్న మరో శత్రువు జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ దూలాల్ పడిపోయి అక్కడే అమరుడయ్యాడు. ఆయన అమరత్వంతో పిఎల్‌జిఏ యోధులు మరింత కసితో శత్రువుతో బాహాబాహీ పోరాడి 24 మందిని నిర్మూలించి 21 ఆయుధాల్ని స్వాధీనం చేసుకున్నారు.

## జారవాడ అమరుడు కామ్రేడ్ జగదీష్

దండకారణ్యంలోని గడ్చిరోలి డివిజన్‌లో 2007 డిసెంబర్ 3న జరిగిన **జారవాడ అంబుష్**లో కంపెనీ-1లో ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ జగదీష్ (జయ్‌లాల్) అమరుడయ్యాడు. కామ్రేడ్ జగదీష్ (పోయం అడమాల్, జయలాల్) కంపెనీ-1లో ఒక ప్లాటూన్ కమాండర్. ఆయన 1980లో దంతేవాడ జిల్లాలో ఒక పేద కోయ ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. ఆయన తల్లిదండ్రులు భూమి కోసం బీజాపూర్‌లోని నేషనల్ పార్క్ ప్రాంతంలో సుంచుగుట్ట గ్రామానికి వలస వచ్చింది. అప్పటికే అక్కడ భూమి కోసం ప్రజా యుద్ధం సాగుతున్నది. దాని పట్ల ఆకర్షితుడై కామ్రేడ్ జగదీష్ బాలల సంఘంలో చేరాడు. గెరిల్లా యోధుడ్ని కావాలని కలలు గన్నాడు. 2001 జనవరిలో పిఎల్‌జిఏలో చేరాడు. చదువు నేర్చుకొన్నాడు. ఎల్‌ఓఎస్, ప్లాటూన్, కంపెనీలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఆయన కంపెనీ-1లో ఒక ప్లాటూన్ కమాండర్‌గా ఎదిగాడు. రాజకీయ, సైనిక రంగాలలో ఎదిగాడు. వ్యక్తిగతంగా క్రమశిక్షణగానూ, సమిష్టి పనుల్లో ఎల్లప్పుడూ ముందుభాగానా ఉండేవాడు. సహచరులతో సన్నిహితంగా ఉంటూ వారి అభిమానాన్ని చూరగొన్నాడు. సల్వాజుడుం దాడిలో తన కుటుంబం కూడా చిన్నాభిన్నమైంది. ఈ వార్త విని కామ్రేడ్ జగదీష్ ఏమాత్రం చలించలేదు. ప్రజాయుద్ధానికి మరింతగా అంకితమయ్యాడు.

మొదటి నుంచి చివరి వరకూ కామ్రేడ్ జగదీష్ సైనికరంగంలోనే పనిచేశాడు. శత్రువుపై పిఎల్‌జిఏ సాగించిన అనేక దాడుల్లో పాల్గొన్నాడు. గీదం, కోరాపుట్, దౌల, కుదురు ఘటనల్లో తన వంతు పాత్ర పోషించాడు. దృఢసంకల్పం,చొరవ, వేగం, సమయస్ఫూర్తి వంటి గెరిల్లా యుద్ధ నియమాల్ని అమలు చేసే యోధుల్లో ఒకడిగా నిలిచాడు.

## చేరమంగి అమరుడు కామ్రేడ్ రతన్

2007 డిసెంబర్ 13న దండకారణ్యంలోని పశ్చిమబస్తర్‌లో **చేరమంగి అంబుష్**లో పిఎల్-2 కమాండర్ కామ్రేడ్ రతన్ (రాజు) అమరుడయ్యాడు. కామ్రేడ్ రతన్ బీజాపూర్ జిల్లా గంగలూరు సమీపంలో రెడ్డి గ్రామంలో మహారాజ్ సమాజ్‌కు చెందిన ఎంగ్రిక్ కుటుంబంలో పుట్టాడు. అమరుడయ్యేనాటికి ఆయన వయస్సు 23 సంIIలు. 5వ తరగతి వరకూ చదువుకున్నాడు. విప్లవోద్యమం ప్రభావం బలంగా ఉండడంతో తాను కూడా సహజంగానే దానివైపు ఆకర్షితుడై సంఘ కార్యకలాపాల్లో భాగమై సంఘ నాయకుడయ్యాడు. ప్రజా పోరాటాలలో, విప్లవ దినోత్సవాల నిర్వహణ, నిరసన దినాల అమలు, ప్రత్యేక బస్తర్ వంటి ఆందోళనల్లో ముందుండేవాడు. తమ గ్రామం గంగలూరుకు దగ్గరగా ఉండడం వల్ల పోలీసు గస్తీ, సంఘ కార్యకర్తలకై పోలీసుల వేట నుండి తప్పించుకుంటూ, నిర్బంధాన్ని ఎదుర్కొంటూ సంఘ కార్యక్రమాలు నిర్వహించేవాడు. 2002 మార్చిలో పిఎల్‌జిఏలోకి కామ్రేడ్ రతన్ పూర్తికాలం కార్యకర్తగా చేరాడు. ఎల్‌ఓఎస్ సభ్యుడిగా ఉంటూ అనేక మిలటరీ దాడులలో పాల్గొన్నాడు. విప్లవ పత్రికలు, దినపత్రికలు శ్రద్ధగా చదివేవాడు. వర్గపోరాటంలో మునిగితేలుతూ తన రాజకీయ అవగాహన, సైద్ధాంతిక అవగాహన పెంచుకునే ప్రయత్నం చేసేవాడు. ప్రజలతో, సహచరులతో కలిసిపోయేవాడు. 2005లో ఏరియా కమిటీ సభ్యుడయ్యాడు. సల్వాజుడుం పాశవిక దాడిని ప్రతిఘటించడంలో ప్రముఖ భూమిక పోషించాడు. సల్వాజుడుం గూండాలపై పిఎల్‌జిఏ చేసిన దాడుల్లో ముందున్నాడు. 2006లో నేషనల్ పార్క్ ఏరియాలో ప్లాటూన్-2 కమాండర్ బాధ్యతలు చేపట్టాడు. రాణిబోదిలి రెయిడ్‌లో సాహసోపేతంగా తన వంతు బాధ్యతను నిర్వహించాడు. ఈ దాడిలో శత్రు తూటాలు తగిలి కామ్రేడ్ రతన్

చేతివేళ్లు విరిగిపోయాయి. ఈ రెయిడ్‌లో ఆరుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. అయినప్పటికీ శత్రువుపై కాల్పులు జరుపుతూ, అమరుల శవాలను తీసుకొనిరావడంలో, శత్రువు ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో ముందువరుసలో ఉన్నాడు. వీర గెరిల్లాగా ఆదర్శ భూమికను నిర్వహించాడు. రెండు నెలల్లో తన చేతివేళ్ల గాయాలు నయం కాగానే వెంటనే తిరిగి ప్లాటూన్ కమాండర్ బాధ్యతల్లో కొనసాగాడు. పిఎల్‌జిఏ వార్షిక వారోత్సవాల సందర్భంగా డిసెంబర్ 13న చేరమంగి-ముర్కినార్ మధ్య రోడ్ ఓపెనింగ్ పార్టీపై చేసిన అంబుష్‌లో మట్టిగరిచిన పోలీసు జవాన్ వద్ద ఆయుధాన్ని స్వాధీనం చేసుకునేందుకు అడ్వాన్స్ అయి శత్రు తూటా తగిలి అమరుడయ్యాడు. తన ఐదు సంవత్సరాల విప్లవ కార్యాచరణలో వీరోచితమైన అనుభవాలను అందించి పిఎల్‌జిఏకు ఆదర్శంగా నిలిచాడు.

## బట్టిగూడ అమరులు కామ్రేడ్స్ బామన్, సుక్కు, ఉంగాల్

దండకారణ్యంలోని2007 డిసెంబర్ 20న జరిగిన **బట్టిగూడ ఆంబుష్**లో కంపెనీ-3కి చెందిన సెక్షన్ కమాండర్ కామ్రేడ్ బామన్, సెక్షన్ డిప్యూటీ కమాండర్ కామ్రేడ్ ఓయం సుక్కు, సభ్యుడు కామ్రేడ్ ఉంగాల్ అమరులయ్యారు.

అమరుడయ్యేనాటికి కామ్రేడ్ బామన్‌కు 24 సం॥లు. దంతేవాడ జిల్లాలోని దర్భ పర్వతాల్లో చింద్‌గఢ్ బ్లాక్ కోందాబాద్ (కుందన్‌పాల్)లో ఒక పేద మురియా ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. తండ్రి ఊరాల్ (సికాల్), తల్లి ఊరే. 1910 భూంకాల్‌లో ఈ గ్రామం కూడా పాలుపంచుకుంది. ఆ వారసత్వాన్ని ఎత్తిపట్టినవాడు కామ్రేడ్ బామన్. కిష్టారం ఏరియాలో తన బంధువుల వద్ద పెరుగుతూ విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యాడు. పేదరికాన్ని విప్లవం ద్వారా రూపుమాపాలని కోరుకున్నాడు. గ్రామ సంఘంలో, మిలీషియాలో పనిచేస్తూ 2002 జులైలో పిఎల్‌జిఏలో చేరాడు. మొదట ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్‌లలో పనిచేసి 2004లో ప్లాటూన్-4లో, 2005లో కంపెనీ-2లో సభ్యుడయ్యాడు. కొద్దికాలంలోనే కంపెనీ-3కి మారాడు. కొద్దికాలం సెక్షన్ డిప్యూటీగా పనిచేసిన తర్వాతసెక్షన్ కమాండర్ అయ్యాడు. 2003 నుంచి అమరుడయ్యే నాటి వరకూ పిఎల్‌జిఏ కంబాట్ బలగాల్లోనే పనిచేసాడు. 20 పెద్ద, మధ్య, చిన్న దాడుల్లో పాల్గొన్నాడు. ముర్కినార్, ఎన్‌ఎండిసి,ఉర్పల్‌మెట్ట, తాడిమెట్ల-1, తోంగూడెం దాడుల్లో, సల్వాజుడుం శిబిరాలపై చేసిన దాడుల్లో ముఖ్య పాత్ర పోషించాడు. ఈ దాడుల్లో విశేష అనుభవాన్ని గడించాడు. బట్టిగూడ ఆంబుష్‌లో శత్రు బలగాలను నిర్మూలించేందుకు అడ్వాన్స్ అవుతున్న క్రమంలో శత్రు తూటా పడి, అక్కడే నేలకొరిగిపోయాడు. సైనిక రంగంలో అనుభవం సంపాదించి ఎదుగుతున్న కమాండర్ కామ్రేడ్ బామన్ అమరత్వం పిఎల్‌జిఏకు తీరని నష్టం. బలమైన విప్లవ సంకల్పం, శత్రువు పట్ల వర్గకసి, యుద్ధచర్యలలో సాహసాన్ని ప్రదర్శించడం మొదలైన లక్షణాలు కలిగిన కామ్రేడ్ బామన్ పిఎల్‌జిఏకు ఆదర్శం.

ఓయామీ సుక్కూ బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియా పెద్దజోజోడ్ గ్రామంలో మంగ్లీ, పాండుల సంతానం. అమరుడయ్యేనాటికి ఆయనకు 25 సం॥లు. చిన్ననాటే బాలల సంఘంలో చేరాడు. విప్లవ గీతాలు ఆలపించేవాడు. తర్వాత డిఏకెఎంఎస్‌లో, మిలీషియాలో పనిచేశాడు. మిలీషియాలో ఉన్నప్పుడే పోలీసులపై ఆంబుష్‌లో పాల్గొన్నాడు. 2005 జనవరిలో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరాడు. సల్వాజుడుం దాడిని ప్రతిఘటించడంలో భాగంగా అనేక దాడుల్లో పాల్గొన్నాడు. 2005 అక్టోబర్‌లో కంపెనీ-2లో సభ్యుడయ్యాడు. గంగలూరు, బాసగూడెం, వింజరం, ఎర్రబోరు సల్వాజుడుం రాహత్ శిబిరాలపై దాడులు, ఎన్‌ఎండిసి రెయిడ్‌లలో ముందుండి వీరయోధుడిగా శత్రువుతో తలపడ్డాడు. అనేక మంది పోలీసులను, ఎస్‌పిఓలను నిర్మూలించడంలో ముఖ్యపాత్ర పోషించాడు. తనకు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గట్టిగా ప్రయత్నించేవాడు. 2006లో కంపెనీ-3కి మారాడు. అక్కడ ఉర్పల్‌మెట్ట, తాడిమెట్ల-1, తోంగూడెం వంటి అనేక దాడుల్లో సాహసపేతంగా పాల్గొన్నాడు. బట్టిగూడెం ఆంబుష్‌లో శత్రువుతో హెూరాహెూరీ పోరాడే క్రమంలోనే కామ్రేడ్ సుక్కూ తన ప్రాణాల్ని అర్పించాడు. కామ్రేడ్ సుక్కు ఆదర్శ కమ్యూనిస్టు గెరిల్లా. ఈ ఆదర్శ లక్షణాలు, క్రమశిక్షణాయుత గెరిల్లా జీవనం, సాహసం పిఎల్‌జిఏకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయి.

కామ్రేడ్ ఉంగాల్ దంతేవాడ జిల్లా కుంట తహసీల్‌లో దోర్నపాల్ ప్రాంతంలో కరిగూడెం గ్రామంలో అత్యంత పేద మురియా ఆదివాసీ కుటుంబమైన ఇంగె, ముకాల్‌ల సంతానం. పేదరికం వల్లనే ఆయన విప్లవం వైపు ఆకర్షితుడయ్యాడు. విప్లవంతో పేదల బతుకులు మారతాయని భావించాడు. సంఘంలో పనిచేశాడు. సల్వాజుడుం దాడి తీవ్రంగా సాగుతున్న సమయంలో 2006లో కామ్రేడ్ ఉంగాల్ పిఎల్‌జిఏలో చేరాడు. మొదట జన్ మిలీషియాలో పనిచేసి తర్వాత కంపెనీ-3లో సభ్యుడయ్యాడు. ఉర్పల్‌మెట్ట ఆంబుష్‌లో తన వంతు పాత్ర పోషించాడు. పోలీసులపై అడ్వాన్స్ అయ్యే క్రమంలో తూటాలు అయిపోవడంతో గొడ్డళ్లతో శత్రువును ఎదుర్కోవడానికి పూనుకున్న కామ్రేడ్స్‌లో ఆయన ఒకడు. గొడ్డళ్లతో దాడి చేస్తూ పోలీసుల తుపాకులు గుంజుకొని ఆ తుపాకులను తిరిగి పోలీసులపై ప్రయోగించటం ఈ దాడి ప్రత్యేకత. ఈ దాడిలో మొదటి తరగతి యోధుడుగా అభివృద్ధి చెందాడు. తాడిమెట్ల-1, తోంగూడెం ఆంబుష్‌ల్లో కూడా శత్రువును నిర్మూలించడంలో ముందున్నాడు. జన్ మిలీషియాలో ఉన్నప్పుడు ఎర్రబోరు సల్వాజుడుం శిబిరంపై దాడిలో పాల్గొన్నాడు. ఈ దాడి సల్వాజుడుం వెన్నులో చలి పుట్టించింది. వర్గపంథా-ప్రజాపంథాను సరిగ్గా అర్థం చేయిస్తూ జుడుం గూండాలకు గుణపాఠం చెప్పడంలో కామ్రేడ్ ఉంగాల్ వీరోచిత పాత్ర నిర్వహించాడు. తక్కువ సమయంలోని అందరి విశ్వాసం చూరగొన్నాడు. బట్టిగూడెం ఆంబుష్‌లో శత్రువుపైకి దూసుకెళుతున్న క్రమంలో పొదల చాటున ఉన్న శత్రువు సాగించిన కాల్పుల్లో అమరుడయ్యాడు.

## నయాగఢ్ అమరులు కామ్రేడ్స్ కమల, రాంబత్తి, ఇక్బాల్, అర్జున్

2008 ఫిబ్రవరి 15న ఈస్టర్న్ రీజియన్‌లోని ఒడిషాలో జరిగిన **చారిత్రాత్మక నయాగఢ్ ఆపరేషన్-''ఆపరేషన్ రోప్‌వే''**లో కామ్రేడ్స్ కమల (మంగ్లో), రాంబత్తి, ఇక్బాల్, అర్జున్‌లు అమరులయ్యారు.

వీరిలో కామ్రేడ్ కమల దాడి సన్నాహాల్లో భాగంగా బాశధార

డివిజన్‌కు వెళ్లినపుడు 2007 డిసెంబర్ 18న గుడారి సమీపంలో నీర్‌పల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరురాలయింది. నయాగఢ్ దాడి విజయవంతం అయిన తర్వాత గోసామా పర్వత ప్రాంతంలో హెూరా హెూరీగా తలపడి ఎస్.ఒ.జి. పోలీసులను తరిమికొట్టిన పోరులో వీరోచితంగా పోరాడుతూ కామ్రేడ్స్ రాంబత్తి, ఇక్బాల్‌లు అమరులయ్యారు. నయాగఢ్ ఆయుధాలను మోసుకొని దండకారణ్యానికి వెళ్తున్న క్రమంలో శబరి నదిలో ప్రయాణిస్తున్నప్పుడు పడవ మునిగి కామ్రేడ్ అర్జున్ అమరుడయ్యాడు.

కామ్రేడ్ కమల అమరత్వం నాటికి ఆమె దండకారణ్యంలోని 6వ ప్లటూన్‌లో సెక్షన్ కమాండర్ బాధ్యతలను నిర్వహిస్తూ వుండింది. ఆమె వయస్సు 24 సం॥లు. కామ్రేడ్ కమల దండకారణ్యంలోని ఇంద్రావతి నదీ తీరాన వున్న దుంగ గ్రామంలో ఒక మధ్యతరగతి ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టింది. 8వ తరగతి వరకూ చదువుకుంది.

తమ ప్రాంతంలో సాగుతున్న విప్లవోద్యమం పట్ల ఆకర్షితురాలై కెఏఎంఎస్‌లో సభ్యురాలయింది. 2000లో పూర్తికాలం విప్లవకారిణిగా మారింది. ప్రజలను సంఘటితపర్చడంలో చురుకైన పాత్ర వహించింది. 2002లో వైద్య విభాగంలో వుంటూ రాత్రింబగళ్లు రోగులకు సేవ చేసింది. 2004లో కా. కమల ప్లటూన్‌కు బదిలీ అయింది. ప్లటూన్లో డాక్టర్‌గా వుంటూ టీచర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించింది. తోటి కామ్రేడ్స్‌తోనూ, ప్రజలతోనూ అత్యంత ఆత్మీయంగా వ్యవహరించేది. సల్వాజుడూం దాడిలో తమ గ్రామం కాలిపోతే కమ్యూనిస్ట్ దృఢత్వంతో తల్లిదండ్రులకు ధైర్యం చెప్పింది. ప్రతిఘటనలో పాల్గొంది. 2007లో నయాగఢ్ దాడి కోసం ఎ.ఒ.బి.కి వెళ్లి అక్కడి నాయకత్వ, శ్రేణుల, ప్రజల అభిమానాన్ని, విశ్వాసాన్ని చూరగొని అందరి మనస్సుల్లోనూ చెరిగిపోని ముద్రను వేసుకుంది. తన కర్తవ్య నిర్వహణలో నిమగ్నమై అమరురాలయింది.

కామ్రేడ్ రాంబత్తి దండకారణ్యంలోని పశ్చిమ బస్తర్, తోయ్‌నార్ గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది. తన అన్న పోలీసులలో వున్నప్పటికీ తను విప్లవోద్యమానికి అంకితమై పని చేసింది. వుద్యమ అవసరాల రీత్యా కంపెనీతోపాటు వచ్చి మల్కన్‌గిరిలో ఒక సంవత్సరం పాటు పని చేసింది. నయాగఢ్ దాడిలో పాల్గొని, రిట్రీట్ అయి వస్తున్న క్రమంలో, గోసామ పర్వత ప్రాంతంలో పోలీసులను నిలువరిస్తూ, అత్యంత ధైర్య సాహసాలతో పోరాడుతూ తూటా తగిలి అమరురాలైంది.

కామ్రేడ్ ఇక్బాల్ సెంట్రల్ రీజనల్ కంపెనీలో చురుకైన సభ్యుడు. నయాగఢ్ దాడిలో పాల్గొని తన వంతు బాధ్యతను నెరవేర్చి రిట్రీట్ అయి వస్తున్నప్పుడు గోసామా ప్రాంతంలో, వీరోచితంగా పోరాడుతూ శత్రువును నిలువరిస్తూ కామ్రేడ్ రాంబత్తితో పాటు అమరుడయ్యాడు. కా. ఇక్బాల్ ఆశయాన్ని ఎత్తిపడుదాం.

కామ్రేడ్ అర్జున్ కుంట బ్లాక్ కిష్టారం ఏరియాలో పేద రైతు కుటుంబంలో కోయ తెగలో పుట్టాడు. తల్లి చనిపోవడంతో చిన్నప్పటి నుండీ కష్టపడి పని చేసేవాడు. జన మిలీషియాలో పని చేస్తూ, కంపెనీలో సభ్యుడిగా ఎదిగాడు. చాలా వుత్సాహంగా నయాగఢ్ దాడిలో పాల్గొని, దాడిని విజయవంతం చేయడంలో తన వంతు కృషి చేశాడు. దాడిలో సాధించిన తుపాకులను ప్రజాసైన్యానికి అందించటం కోసం అనేక కష్ట నష్టాలను అధిగమిస్తూ దండకారణ్యానికి తిరిగి వెళుతున్న క్రమంలో 2008 మే నెలలో నదిలో ప్రయాణిస్తున్న పడవ మునిగి ప్రమాదవశాత్తు అమరుడైనాడు. ఉద్యమానికి తన నవయవ్వనాన్ని అర్పించాడు.

## తడ్కేల్ అమరులు కామ్రేడ్స్ మధు, బద్రు, తాతి అయితూ, నందాల్, శాంతి, పవన్

2008 ఫిబ్రవరి 18న దండకారణ్యంలోని **తడ్కేల్ ఆంబుష్**లో కంపెనీ-2 కమాండర్ కామ్రేడ్ మధు, డిప్యూటీ కామ్రేడ్ బద్రు, సెక్షన్ కమాండర్ కామ్రేడ్ తాతి అయితూ, సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ నందాల్, కంపెనీ-2 సభ్యురాలు కామ్రేడ్ శాంతి, కమాండర్ గార్డు కామ్రేడ్ పవన్ అమరులయ్యారు.

కామ్రేడ్ మధు (కేశరాజు అంజన్న) ఉత్తర తెలంగాణలోని వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపురం మండలం మీదికొండ గ్రామంలో నిరుపేద కష్టజీవుల కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటి నుండి అతను కష్టాల్లోనే పెరిగాడు. జిల్లాలోని విప్లవోద్యమంతో ప్రభావితుడైన అతను 1994లో రాడికల్ యువజన సంఘంలో చేరి భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో సంఘ నాయకుడిగా ఎదిగాడు.

1995లో వృత్తి విప్లవకారుడయ్యాడు. ఆర్‌వైఎల్ పిఆర్‌గా, ఏరియా ఆర్‌వైఎల్ అధ్యక్షుడిగా, దళ సభ్యుడిగా పనిచేశాడు. 1998లో దండకారణ్యంలోకి వచ్చి ఆరు నెలలు ఒక దళంలో పనిచేసాక 1999 జూన్‌లో కా.మధును ప్లటూన్-2లో సభ్యుడిగా నియమించారు. అది మొదలు తడికేల్ ఆంబుష్‌లో అమరత్వం చెందే వరకు మిలటరీ రంగంలోనే పనిచేసాడు. వాకుల్‌వాయి, సోమన్‌పల్లి, ముర్దొండ, మోదుగ్‌పాల్ తదితర అనేక ఆంబుష్‌ల్లో సభ్యుడిగా, డిప్యూటీగా, కమాండర్‌గా పలు బాధ్యతలు నిర్వర్తించాడు. క్రమంగా పిఎల్-2లో సెక్షన్ కమాండర్‌గా, పిఎల్-2 కమాండర్‌గా, కంపెనీ-2 ప్లటూన్ కమాండర్‌గా, కంపెనీ పార్టీ కమిటీ (సీవైపిసి) సభ్యునిగా అభివృద్ధి అయ్యాడు. 2006 చివరలో కా.మధు కంపెనీ-2కు కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించాడు.

పీడిత ప్రజల్ని హింసించే దోపిడీదారులన్నా, వారి కావలికుక్కలైన పోలీసులన్నా మధు మండిపడేవాడు. సల్వాజుడుం దాడిని ఓడించడానికి చేసిన అనేక దాడుల్లో కా.మధు శత్రువును చీల్చి చెండాడాడు. గీదం, ఎన్ఎండిసి, మురికినార్, రాణిబోదిలి మొదలగు అనేక రెయిడ్స్‌లో అసాల్ట్ పార్టీలలో వుండి రెయిడ్స్‌ను సఫలం చేయడంలో కీలకమైన పాత్ర పోషించాడు. 2007 నవంబర్‌లో పాములవాయి-1, పాములవాయి-2 ఆంబుష్‌లకు కమాండర్‌గా వుండి విజయవంతం చేశాడు.

పార్టీలోకి వచ్చాక చాలా పట్టుదలతో చదువు నేర్చుకొన్నాడు. పిఎల్‌జిఏ కంపెనీకి పెద్ద డాక్టర్‌గా నిలిచాడు. ప్రజల్ని, క్యాడర్లను ఎంతగానో ప్రేమించాడు. అందరికీ ఆప్తుడిగా వుండడం అతని ప్రత్యేకత. తప్పుల్ని అంగీకరించడంలో నిజాయితీగా వుండేవాడు. అనేక సుగుణాలు కల్గి ఎదుగుతున్న కా.మధు అమరత్వం పిఎల్‌జిఏకు ఒక పెద్ద లోటు. కా.మధు విప్లవ జీవితం ప్రేరణగా నిలుస్తుంది.

కామ్రేడ్ బద్రు (ఆనంద్, కుర్సం సీతారాం)ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్

జిల్లా భూపాల్‌పట్నం తహసీల్‌కు చెందిన కొత్తపల్లి గ్రామంలో కడు నిరుపేద కుటుంబంలో పుట్టాడు. విప్లవోద్యమ ప్రభావంతో సంగంలో చేరాడు. 1997లో దళంలోకి భర్తీ అయ్యాడు. ఎల్‌ఓఎస్, ఎల్‌జిఎస్, ప్లాటూన్‌లలో పనిచేశాడు. 2004 జులైలో ఏర్పడిన మొదటి కంపెనీలో సెక్షన్ కమాండర్‌గా, కంపెనీ పార్టీ కమిటీ సభ్యుడిగా ఎదిగాడు. మొదటి కంపెనీలో పనిచేసి పార్టీకి ఒక కొత్త అనుభవాన్ని అందించిన వారిలో కామ్రేడ్ బద్రు ఒకరు. 2007 సెప్టెంబర్‌లో 2వ కంపెనీకి మారాడు.

కా.బద్రు తాళ్లగూడెం, గీదం, బాందే, కోరాపుట్, దౌలా రెయిడ్లు, జారఘాటీ, కుదురు, పాములవాయి-2 ఆంబుష్‌లు వంటి అనేక మిలటరీ చర్యల్లో పాల్గొన్నాడు.

కామ్రేడ్ బద్రు దేవ్‌గావ్ ఆంబుష్‌లో కా.సుఖ్‌దేవ్ (ఎస్‌జడ్‌సిఎమ్) అమరుడైనా శతృవును తిప్పికొడుతూ తుపాకుల స్వాధీనంలో పాల్గొన్నాడు. జారఘాటీలో గానీ కుదురులో గానీ ఫైర్ అండ్ మూవ్‌మెంట్స్ డ్రిల్స్‌ను ఉపయోగించి పార్టీకి, పిఎల్‌జిఏకి కొత్త అనుభవాన్ని చేకూర్చినవారిలో కా.బద్రు ఒకడు. కా.బద్రు అనేక మంది ప్రజాశతృవులను(పెత్తందార్లు, భూస్వాములను) శిక్షించడంలోనూ సిఐడిలను, ఇన్‌ఫార్మర్లను ఏరివేయడంలోనూ, శతృ ఆస్తుల విధ్వంస కార్యకలాపాల్లోనూ పాల్గొన్నాడు. పార్టీ అప్పగించిన సైనిక కర్తవ్యాలను నిర్వర్తించడంలో కా.బద్రులో అకుంఠిత దీక్ష, పట్టుదలలు ప్రస్ఫుటంగా కనబడతాయి. అవి ప్రజాయుద్ధంలోని కామ్రేడ్స్ అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి.

కామ్రేడ్ తాతి ఐతు బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియా పరాల్‌నార్ గ్రామంలో ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. ఆయన వయస్సు 21 సం॥లు. ఉద్యమ ప్రభావంతో విప్లవ గీతాలాపన చేస్తూ బాలల సంగంలో చురుగ్గా పనిచేశాడు. పిల్లలు ఆంబుష్‌ల ఆటలు ఆడుకునేవారు. కామ్రేడ్ ఐతు గెరిల్లా యోధుణ్ని కావాలని కలలు కనేవాడు. గ్రామంలో జరిగిన అనేక పోరాటాల్లో, కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. 2003 డిసెంబర్‌లో పిఎల్‌జిఏలో చేరాడు. ఎల్‌జిఎస్ సభ్యుడయ్యాడు. అనేక ఆంబుష్‌లలో పాల్గొన్నాడు. సల్వాజుడుం దాడిని ఓడించేందుకు గూండా నాయకులపై, గూండాలపై పిఎల్‌జిఏ చేసిన దాడుల్లో పాల్గొన్నాడు. 2006లో ఎల్‌జిఎస్ కమాండర్ అయ్యాడు. 2007 మార్చిలో రాణిబోదిలి రెయిడ్‌లో చురుగ్గా పాల్గొన్నాడు. తర్వాత కంపెనీ-2కు మారి సెక్షన్ కమాండర్ బాధ్యతలు చేపట్టాడు. పాములవాయ ఆంబుష్‌లో ధైర్యంగా పాల్గొన్నాడు. చివరకు తడ్కేల్ ఆంబుష్‌లో కమాండర్ కాషన్ రాగానే తూటాలు కురిపిస్తూ శత్రువుపై దూసుకుపోయాడు. గ్రెనేడ్ తగిలి గాయపడినా వెనుదిరగకుండా తుదిశ్వాస వరకూ శత్రువుతో పోరాడి ప్రాణమిచ్చాడు.

కామ్రేడ్ మడ్కాం నందాల్ బీజాపూర్ జిల్లా గంగలూరు ప్రాంతం ఇర్మగొండ గ్రామంలో పేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. మడ్కాం కొమ్మె, లింగాల్‌లు అతని తల్లిదండ్రులు. చిన్నప్పటి నుంచీ ఆటపాటలంటే మక్కువ. దీంతో గ్రామంలో బాలల సిఎన్ఎంలో చేరి అనేక ప్రదర్శనల్లో పాల్గొన్నాడు. 16 సం॥ల వయస్సులో 2005లో పిఎల్‌జిఏలో చేరాడు. కంపెనీ-2 సభ్యుడయ్యాడు. అందులో పనిచేస్తూనే చదువు నేర్చుకున్నాడు. శత్రువుపై దాడుల్లో అనుభవం సంపాదిస్తూ తన మిలటరీ సామర్థ్యాన్ని పెంచుకున్నాడు. 2007 చివర్లో సెక్షన్ డిప్యూటీగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరుడయ్యాడు. అనేక సల్వాజుడుం శిబిరాలపై జరిగిన దాడుల్లో, రాణిబోదిలి, పాములవాయ వంటి అనేక ఆంబుష్‌లలో పాల్గొన్నాడు. తడ్‌కేల్ ఆంబుష్‌లో శత్రు బలగాలపై అత్యంత సాహసంగా అడ్వాన్స్ అయినవాళ్లలో కామ్రేడ్ నందు ఒకరు. చచ్చిన పోలీసుల ఆయుధాల్ని స్వాధీనం చేసుకోవాలనే పట్టుదలతో ఎలాంటి కవర్లు లేకపోయినా కవర్ ఫైరింగ్‌లో అడ్వాన్స్ అవుతున్న క్రమంలో శత్రు తూటా పడి అమరుడయ్యాడు. కామ్రేడ్ నందు అమరుడైనప్పటికీ తోటి గెరిల్లాలు ధైర్యం కోల్పోకుండా మరింత పట్టుదలతో ముందుకువెళ్లి పోలీసుల ఆయుధాల్ని స్వాధీనం చేసుకొని మాత్రమే రిట్రీట్ అయ్యారు. కామ్రేడ్ నందు కోరికను నెరవేర్చారు.

కామ్రేడ్ వేకో శాంతి బీజాపూర్ జిల్లా భైరంగఢ్ బ్లాక్ కేశమొండి గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో వేకో మంగు దంపతులకు పుట్టింది. అమరత్వం నాటికి 18 సం॥లు. 16 సం॥ల వయస్సులోనే గ్రామంలో కెఏఎంఎస్‌లో చేరి పనిచేసింది. సల్వాజుడుం దాడుల్ని ప్రతిఘటించేందుకు మిలీషియాలో భాగమైంది. జన్ మిలీషియాలో పనిచేసింది. 2007లో కంపెనీ-2లో సభ్యురాలుగా చేరి మిలటరీ శిక్షణ పొందింది. తనను పిఎల్‌జిఏ నుంచి వెనక్కు తీసుకొని రమ్మని పోలీసులు, సల్వాజుడుం గూండాలు తన తండ్రిని ఎన్ని చిత్రహింసలు పెట్టినా తండ్రి అందుకు లొంగలేదు. తడ్కేల్ ఆంబుష్‌లో తన వద్ద తుపాకి లేకపోయినా శత్రు బలగాలపైకి అడ్వాన్స్ అయిన బ్యాచ్‌లో తాను కూడా ముందుకు వెళ్లింది. చచ్చిన పోలీసుల ఆయుధాల్ని స్వాధీనం చేసుకొని తెస్తుండగా శత్రు తూటా పడి నేలకొరిగింది.

కామ్రేడ్ పవన్ (లేఖాం సుదార్) కంపెనీ-2 కమాండర్ కామ్రేడ్ మధుకు గార్డుగా ఉంటూ కమాండర్ ఆజ్ఞల్ని అమలు చేసే క్రమంలోనే వీరమరణం పొందాడు. కామ్రేడ్ పవన్ బీజాపూర్ జిల్లా భైరంగఢ్ బ్లాక్, కోత్రపాల్ గ్రామంలో పేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. 2వ తరగతి చదివాడు. విప్లవోద్యమం ప్రభావంతో 2003లో బాలల సిఎన్ఎంలో చేరాడు. విప్లవ సంస్కృతిని ప్రచారం చేశాడు. తర్వాత మిలీషియాలో చేరాడు. సల్వాజుడుం గూండాలు మొట్టమొదట కోత్రాపాల్‌నే లక్ష్యంగా చేసుకుని దాడికి రాగా కోత్రపాల్ మిలీషియా ప్లాటూన్ మాటుగాచి వారిపై గట్టి దెబ్బతీసింది. ఈ సాహసోపేతమైన ప్రతిఘటనలో కామ్రేడ్ పవన్ పాత్ర కూడా కీలకమైనదే. ఆ తర్వాత సల్వాజుడుం దాడి మరింత తీవ్రమైంది. అనేక కుటుంబాలు భయపడి శత్రువుకు సరెండర్ అయ్యాయి. కామ్రేడ్ పవన్‌ను తన కుటుంబం రెండుసార్లు సరెండర్ చేయిస్తే అదను చూసుకొని రెండుసార్లూ శిబిరం నుంచి తప్పించుకొని వచ్చాడు. రెండవసారి తన ఇంటికి వెళ్లకుండా మిలీషియాలో ఉండి పనిచేశాడు. 2006 సెప్టెంబర్‌లో పూర్తికాలం విప్లవకారుడిగా పిఎల్‌జిఏలో చేరి కొద్దికాలంలో కంపెనీ-2కు మారాడు. అందులో తనకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాడు. రాణిబోదిలి రెయిడ్‌లో గాయపడిన కామ్రేడ్స్‌ను, అమరులైన కామ్రేడ్స్ శవాలను శత్రువుకు దొరకకుండా సురక్షిత ప్రాంతానికి చేర్చడంలో కామ్రేడ్ పవన్ పాత్ర కీలకమైంది. తర్వాత కంపెనీ కమాండర్ కామ్రేడ్ మధుకు గార్డుగా నియమింపబడ్డాడు. తెలివితేటలు, ధైర్యసాహసాలు, కష్టపడేతత్వం,తోటి కామ్రేడ్స్‌తో, ప్రజలతో కలిసిపోయే తత్వం పిఎల్‌జిఏకు ఆదర్శం.

**కంచాల్ కౌంటర్ అంబుష్ (కోవర్ట్ ఆపరేషన్) అమరులు కామ్రేడ్స్ సాగర్, కోవాసి పొజ్జా (ఛూటే), రఘు, భాస్కర్, సుదర్శన్, మడకం బుద్రి, రవ్వ సన్ని, పూనెం జోగి, మడకం బాయి, రాంసూ, ముచాకి మూకాల్, మాడవి లింగాల్, వేకో విమల, కారం హుంగా, మాడవి మాడాల్, మాడివి హిడమాల్, ఓడి హిడ్మా**

2008 మార్చి 18న దండకారణ్యంలో జరిగిన **కంచాల్ కోవర్టు ఆపరేషన్**లో ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాగర్, ఎల్‌ఓఎస్ కమాండర్లు రఘు, భాస్కర్, సెక్షన్ కమాండర్ కోవాసి పొజ్జా (ఛూటే), సాగర్ గార్డు కామ్రేడ్ సుదర్శన్, ప్లాటూన్ సభ్యులు కామ్రేడ్స్ మడకం బుద్రి, రవ్వ సన్ని, పూనెం జోగి, మడకం బాయి, రాంసూ, ముచాకి మూకాల్, మాడవి లింగాల్, ఎల్‌ఓఎస్ సభ్యురాలు వేకో విమల, గ్రామ వృద్ధ మహిళ అవలం లక్ష్మి, సిఎన్ఎం ఏరియా కమాండర్ కారం హుంగా, మాడవి మాడాల్, మాడివి హిడమాల్, ఓడి హిడ్మా (జయరాం) అమరులయ్యారు.

కామ్రేడ్ సాగర్ (శ్రీమన్, భాస్కర్, యాదగిరి) ఉత్తర తెలంగాణా ఉద్యమంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించాడు. అమరత్వం చెందేనాటికి ఖమ్మం జిల్లా డివిజనల్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఆయన వయస్సు 44 సం॥లు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం ధర్మరావుపేటలో మధ్యతరగతికి చెందిన బాలనర్సమ్మ, సిద్ధయ్య దంపతుల ప్రథమ సంతానం ఆయన. హైస్కూల్‌లోనే అతనికి విప్లవ రాజకీయాలు కామ్రేడ్ శ్రీమన్నారాయణ (తర్వాత అమరుడయ్యాడు) ద్వారా పరిచయం అయ్యాయి. ఇంటర్ వరకూ చదివి తర్వాత స్కూల్ టీచర్‌గా పని చేశాడు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే రాడికల్ యువజన సంఘంలో చురుగ్గా ఉండేవాడు. రెండుసార్లు అరెస్టయి తీవ్రమైన చిత్రహింసలకు గురై దాదాపు నాలుగు సం॥లు జైలులో ఉన్నాడు. మూడోసారి అరెస్టయినప్పుడు వూరి ప్రజలందరూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి విడిపించుకున్నారు.

1996లో తన భార్య, పిల్లల్ని వదిలి వృత్తి విప్లవకారుడిగా, 'ప్రజావిముక్తి' సంపాదకవర్గ సభ్యుడిగా అజ్ఞాత జీవితంలోకి వచ్చేశాడు. అనేక విషయాలపై పలు వ్యాసాలు రాశాడు. అమరువీరుల జీవితచరిత్రలను మూడు సంపుటాలుగా పుస్తకాలుగా వెలువరించడంలో తన కృషి ఎంతో వుంది. మధ్యలో రెండేళ్లు వరంగల్ జిల్లాలో ఫీల్డ్‌లో జిల్లా కమిటీ సభ్యుడిగా తర్వాత నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యుడిగా, ఆదిలాబాద్-నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కమిటీ కార్యదర్శిగా, 2007 చివర్లో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశాడు. ఉత్తర తెలంగాణా ఉద్యమంలోని ఎగుడు దిగుడులను సరిగ్గా అర్థం చేసుకొని, ఆ ఉద్యమంలో దృఢంగా నిలబడి, నాయకత్వం వహించి కామ్రేడ్ సాగర్ ఉత్తర తెలంగాణా ఉద్యమ నాయకుడిగా చరిత్రలో సుస్థిర స్థానం పొందాడు. 'నెలవంక' అనే కలం పేరుతో తను కవితలు కూడా రాసేవాడు. కామ్రేడ్ సాగర్ మంచి ఉపాధ్యాయుడు. క్యాడర్‌కు పలు సందర్భాల్లో పలు అంశాలపై రాజకీయ తరగతులు బోధించి మన్ననలు పొందాడు.

కామ్రేడ్ సాగర్ మిలటరీ రంగంలోనూ తగిన సమర్థతలు కల్గి వుండేవాడు. అనేక ఎన్‌కౌంటర్లలో శత్రువును ధీటుగా ధైర్యంగా ఎదుర్కున్నాడు. ఆదిలాబాద్‌లో 2007లో అతి దగ్గరి నుండి గ్రేహౌండ్స్ కమాండోలు దాడి చేశారు. ఎటూ కదలలేని స్థితిలో దాదాపు గంటసేపు పడుకునే వుండి ప్రతిఘటించాడు. ఆ ప్రతిఘటనలో ఇద్దరు గ్రేహౌండ్స్ పోలీసులు చనిపోయారు.

పోలీసు చిత్రహింసల ప్రభావంతో, జైలు జీవిత ప్రభావంతో అనారోగ్యం ఎంతగా బాధించినా తన బాధ్యతలను నెరవేర్చడానికి పట్టుదలను ప్రదర్శించేవాడు. తనలోని రాజకీయ దృఢత్వం, మానసిక స్థైర్యం, అంకిత భావం తనను మంచి కమ్యూనిస్టుగా నిలబెట్టాయి. సుదీర్ఘ పోరాట అనుభవమున్న, పలు రంగాల్లో సమర్థతలు కల్గిన నాయకుడిని కోల్పోవడం తీవ్రమైన నష్టం. ఆయన ఆశయాలను తుదికంటా కొనసాగిద్దాం.

కామ్రేడ్ కోవాసి పొజ్జాల్ (ఛూటే) దంతేవాడ జిల్లా కుంట తాలూకా కిష్టారం ఏరియా టెట్టమడుగు గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. తన వయస్సు 20 సం॥లు. చిన్ననాటే బాలల సంఘంలో పనిచేస్తూ అన్ని కార్యకలాపాల్లో చురుగ్గా ఉండేవాడు. 2001లో పిఎల్‌జిఏలో చేరాడు. పార్టీ అవసరాల రీత్యా ఎలాంటి శషభిషలు లేకుండా ఎ.ఒ.బి. జోన్‌కు వెళ్లాడు. కొద్దికాలంలోనే అక్కడి ప్రజలతో కలిసిపోయాడు. ఆనాడు ఎ.ఒ.బి. కార్యదర్శిగా ఉన్న కామ్రేడ్ బి.కె.కు గార్డ్‌గా వుంటూ క్రమశిక్షణగా తన బాధ్యతల్ని నిర్వర్తించాడు. రాజకీయ, మిలిటరీ అనుభవాన్ని సంపాదించుకుంటూ కోరాపుట్, ఉదయగిరి లాంటి చారిత్రక దాడుల్లో చురుకైన పాత్రను నిర్వహించాడు. 2007 ఏప్రిల్‌లో తిరిగి దండకారణ్యానికి వచ్చి దక్షిణ బస్తర్ డివిజన్‌లో 9వ ప్లాటూన్‌లో సెక్షన్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. కొద్ది కాలంలోనే సభ్యులందరి మన్ననలను పొందాడు. 2007 సెప్టెంబర్‌లో జరిగిన మిలిటరీ శిక్షణ, రాజకీయ తరగతుల సందర్భంగా చర్చల్లో, గ్రౌండ్‌లో వుత్సాహంగా పాల్గొన్నాడు. కంచాల్ గ్రామంలో కోవర్టుల ద్రోహంతో ఆంధ్ర గ్రేహౌండ్స్ బలగాలు చేసిన దాడిలో కామ్రేడ్ ఛూటే తన సెక్షన్‌కు నాయకత్వం వహించి ఆఖరి తూటా వరకు శత్రువును తీవ్రంగా ప్రతిఘటిస్తూ అమరుడైనాడు. భారత నూతన ప్రజాస్వామిక విప్లవ విజయం కోసం పాణాలొడ్డిన కామ్రేడ్ ఛూటే అమరత్వం పిఎల్‌జిఏకు ఆదర్శం.

కామ్రేడ్ భాస్కర్ వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. 10వ తరగతివరకూ చదువుకున్నాడు. చదవుకుంటున్న సమయంలోనే తనలో విప్లవ బీజాలు పడ్డాయి. చిన్న వయసులోనే జిల్లా కమిటీ కొరియర్‌గా పని చేశాడు. తర్వాత ఏరియా కమిటీ సభ్యుడిగా దళాల్లోకి బదిలీ అయి అనారోగ్య సమస్యలు ఎదురయినా ప్రజలను సంఘాలలోకి, పోరాటాలలోకి, మిలిటెంట్ చర్యల్లోకి సంఘటితం చేసేందుకు కృషి చేశాడు. ప్రజా శత్రువులను నిర్మూలించే చర్యలలో పాల్గొన్నాడు. తీవ్ర నిర్బంధం మధ్యనే రహస్యంగా దళాన్ని రహస్యంగా నడిపేవాడు. తుది శ్వాసవరకు ప్రజల కోసం అంకితమై పనిచేశాడు.

కామ్రేడ్ రఘు (గిరిబాబు) వరంగల్ జిల్లాలోని ఏటూరునాగారం ఏరియా బుట్టాయిగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టాడు. 5వ తరగతి వరకూ చదివాడు. చిన్న వయసులోనే పార్టీ పరిచయాల్లోకి

వచ్చాడు. బాలల సంఘంలో నాయకుడిగా, రైతుకూలీ సంఘంలో పనిచేశాడు. 2001లో పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పనిచేస్తూ డిప్యూటీ కమాండర్‌గా ఎదిగాడు. పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక కమిటీలు పెడుతూ ప్రజలను కదిలించడంలో కృషి చేసాడు. కంచాల్ వద్ద శత్రువుతో సాహసంగా పోరాడుతూ అమరుడయ్యాడు.

కామ్రేడ్ ఇడుమాల్(జైరామ్) దంతేవాడ జిల్లా కుంట బ్లాక్ కిష్టారం ఏరియా తుమ్మల గ్రామంలో ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. ఖమ్మం జిల్లా ఎర్రబోరు గ్రామానికి వలసపోయి అక్కడ సంఘంలో చేరాడు. 2005 మే నెలలో దళసభ్యుడై క్రమశిక్షణకు కట్టుబడి పనిచేసాడు. ఎన్‌కౌంటర్లలో ధైర్యంగా ముందుండి ప్రతిఘటించేవాడు. కంచాల్‌లో జరిగిన దాడిలో వీరోచితంగా పోరాడుతూ అమరుడైనాడు.

కామ్రేడ్ ముసకి సన్నాల్ (సుదర్శన్) దంతేవాడ జిల్లా పామేడ్ రేంజ్ తుమ్మిడేం గ్రామంలో కడు నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. ఆయన వయస్సు 18 ఏండ్లు. ఉద్యమ ప్రభావంతో 2005 నుండి గ్రామ మిలీషియాలో వుంటూ ఏరియాలో శత్రువుపై చికాకుపర్చే చర్యల్లో చురుగ్గా పాల్గొన్నాడు. 2007 జూలైలో దళంలోకి భర్తీ అయ్యాడు. దళంలో క్రమశిక్షణతో ఉండేవాడు. అమరత్వానికి కొద్ది రోజుల ముందే ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాగర్‌కు గార్డుగా బాధ్యతలు స్వీకరించాడు. ఆ బాధ్యతలను నెరవేర్చుతూనే కామ్రేడ్ సాగర్‌తో పాటే అమరుడయ్యాడు.

కామ్రేడ్ మాడివి లింగా (కిరణ్) బీజాపూర్ జిల్లా ఊసూర్ ఏరియా తుమ్మరిగూడెం గ్రామంలో పుట్టాడు. అతని వయస్సు 24 సం॥లు. చిన్ననాటి నుండే బాలల సంఘంలో పనిచేస్తూ విప్లవ పాటలు పాడుతుండేవాడు. తర్వాత డి.ఎ.కె.ఎం.ఎస్.లో పనిచేస్తూ సల్వాజుడుం సర్వం విధ్వంసం అభియాన్ తమ ఏరియాలో ప్రవేశించిన తర్వాత కోయ భూంకాల్ మిలీషియాకు కమాండర్ బాధ్యతలు నిర్వర్తించాడు. 2006లో పూర్తికాలం పి.ఎల్.జి.ఏ. సభ్యునిగా భర్తీ అయ్యాడు. కొంతకాలం ఊసూర్ ప్రాంతంలో జన మిలీషియాలో డిప్యూటీ కమాండర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ప్రతిఘటనా చర్యల్లో చురుగ్గా వుండేవాడు.

కామ్రేడ్ మద్కం బుద్రి బీజాపూర్ జిల్లా పామేడ్ ఏరియా గామాపాడు గ్రామంలో మధ్య తరగతి రైతాంగ కుటుంబంలో పుట్టింది. ఆమె వయస్సు 23 సం॥లు. గ్రామ కె.ఎ.ఎం.ఎస్.లో పనిచేస్తూ మహిళల్ని సంఘటితం చేయడంలోనూ, పితృస్వామ్య కట్టుబాట్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోనూ పాల్గొన్నది. గ్రామ సి.ఎన్.ఎం. టీంకు నాయకురాలిగా పనిచేసింది. 2005 సెప్టెంబర్‌లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో భర్తీ అయి ఎల్‌జిఎస్‌లో చేరింది. ప్రతిఘటనలో దృఢంగా నిలిచేది.

కామ్రేడ్ ముచాకి మూకా బీజాపూర్ జిల్లా పామేడ్ ఏరియా టేకుమెట్ల గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. వయస్సు 20 సం॥లు. చిన్నప్పటి నుంచి బాలల సంఘంలో పని చేశాడు. తర్వాత మిలీషియాలో సభ్యుడయ్యాడు. సల్వాజుడుం దాడిని ప్రతిఘటించడంలో ముందున్నాడు. తన గ్రామంలో పెత్తందారైన ఊరాల్‌ను నిర్మూలించడంలో కామ్రేడ్ మూకా చురుగ్గా పాల్గొన్నాడు. ఒకసారి కామ్రేడ్ మూకా శత్రువుకు పట్టుబడి తీవ్ర చిత్రహింసలకు గురైనప్పటికీ పార్టీ రహస్యాలు చెప్పలేదు. ఐదు రోజుల తర్వాత శత్రు శిబిరంలోని బలహీనతల్ని గమనించి తప్పించుకొని వచ్చాడు. కామ్రేడ్ మూకా 2006 మధ్యలో దళంలోకి భర్తీ అయ్యాడు. కొన్ని రోజులు ఎల్.ఒ.ఎస్.లో వుండి, తర్వాత 9వ ప్లాటూన్‌లో సభ్యుడయ్యాడు.

కామ్రేడ్ రవ్వ సన్ని బీజాపూర్ జిల్లా ఊసురు బ్లాక్, పామేడ్ స్టేషన్ పరిధిలోని ఎర్రపాడు గ్రామంలో పుట్టింది. చిన్నప్పటి నుండే బాలల సంఘంలో, తర్వాత మిలీషియాలో పనిచేసింది. మిలీషియాకు డిప్యూటీ కమాండర్‌గా ఎదిగింది. గ్రామంలో సెంట్రీల ఏర్పాటు, శత్రువు ఆచూకీ తెల్సుకోవడం, మిలీషియా శిక్షణలో పాల్గొనడం, దళానికి, పార్టీకి అవసరమైన పనులు చేసిపెట్టడం, ప్రతిఘటన సమయాల్లో అందరితో పాటుగా పాల్గొనడం చేసేది. 2007 మార్చిలో పిఎల్‌జిఏలో చేరింది. కంచాల్ దాడిలో తను ఎ సెక్షన్‌లో కమాండర్ చూయించిన కవర్‌లో వుండి ఆంధ్ర గ్రేహౌండ్స్‌తో పోరాడుతూ నేలకొరిగింది.

కామ్రేడ్ పూనెం జోగి బీజాపూర్‌లోని ఊసూర్ బ్లాక్ గూడెం గ్రామంలో పుట్టింది. ఆమె వయస్సు 18 సం॥లు. కామ్రేడ్ జోగి చిన్ననాటి నుండే బాలల సంఘంలో పనిచేసింది. తర్వాత మిలీషియాలో సభ్యురాలిగా చేరి సెంట్రీ చేయడం, శత్రు ఆనుపానులు తెలుసుకోవడం, పెట్రోలింగ్ చేయడం, ప్రతిఘటనలో చురుగ్గా పాల్గొనేది. పిఎల్‌జిఏలోకి భర్తీ అయ్యి 9వ ప్లాటూన్‌లో చేరింది. శత్రువు అంటే ఏమాత్రం భయం లేకుండా ప్రతిఘటనలో పాల్గొనేది. కంచాల్ దాడిలో ఆఖరి శ్వాస వరకు పోరాడి నేలకొరిగింది.

కామ్రేడ్ బాయి దంతెవాడ జిల్లా కుంట తాలూకా జేగురుగొండ రేంజి రాయిగూడెం గ్రామంలో పేద కోయ ఆదివాసీ కుటుంబంలో పుట్టింది. తన వయస్సు 21 సం॥లు. విప్లవ కుటుంబం కావడంతో చిన్న వయస్సులోనే పార్టీలోకి వచ్చింది. 2006 అక్టోబర్‌లో పామేడ్ దళంలోకి రిక్రూట్ అయ్యింది. కామ్రేడ్ బాయి చురుకుదనాన్ని చూసి పార్టీ ఆమెను 9వ ప్లాటూన్‌లోకి బదిలీ చేసింది. కంచాల్ కోవర్ట్ ఆపరేషన్‌లో తన సెక్షన్‌లోనే కవర్ తీసుకొని ఫైరింగ్ చేస్తూ ఒక్క అడుగు వెనక్కి వేయకుండా చివరి వరకూ పోరాడి నేలకొరిగింది.

కామ్రేడ్ కారామి ఉంగాల్ బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ బట్టుం గ్రామంలో పుట్టాడు. వయస్సు 23॥లు వుంటుంది. చిన్న వయస్సు నుండే బాలల సంఘంలో పనిచేశాడు. తర్వాత సి.ఎన్.ఎం. సభ్యునిగా పంచాయితీ, ఏరియా స్థాయి సి.ఎన్.ఎం. బాధ్యతలు చూశాడు. డివిజన్ సి.ఎన్.ఎం. కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. పాటలు, నృత్యం, నాటికల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకుపోయాడు. భార్యను, కూతురును ఒదిలిపెట్టి 2006 సెప్టెంబర్‌లో పార్టీలోకి రిక్రూట్ అయ్యాడు. ఏరియాలోకి శత్రువు వచ్చాడని తెలిస్తే ప్రతిఘటనలోనూ పాల్గొనేవాడు. వర్గపోరాటాన్ని అర్థం చేసుకొని దానికి అనుగుణంగా సి.ఎన్.ఎం.ను, ప్రజలను చైతన్యపరుస్తూ కార్మికవర్గ పుత్రునిగా, ఒక కళాకారునిగా కామ్రేడ్ ఉంగాల్ అభివృద్ధి అయ్యాడు.

కామ్రేడ్ కోవాసి విమల బీజాపూర్ జిల్లా, భైరాంగఢ్ బ్లాక్ జాంగ్లా గ్రామంలో పుట్టింది. వయస్సు 21 సంవత్సరాలు. కష్టాలలో పెరిగిన విమలకు పార్టీ పరిచయంతో ఎంతో ధైర్యం వచ్చింది. కె.ఎ.ఎం.ఎస్.లో చేరి పనిచేసింది. 2005లో తమ గ్రామాన్ని, కుటుంబాన్ని నాశనం

గావించిన శత్రువుపై కసిని పెంచుకుంది. ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేసిన జుడుంను ఓడించే వరకూ పోరాడాలని నిర్ణయించుకుంది. సల్వాజుడుం దాడిని సంఘంతో మిలీషియాతో కల్సి ప్రతిఘటిస్తూ పి.ఎల్.జి.ఎ.కి వేగుగా పనిచేసింది. 2006 జనవరిలో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చింది. 2007లో పామేడ్ ఎల్.ఒ.ఎస్. దళ సభ్యురాలిగా పనిచేసింది. 2008, మార్చి 18 నాడు కంచాల్‌లో తన దళాన్ని కలిసేందుకు వెళ్లగా ఆంధ్ర గ్రేహౌండ్స్ పోలీసులు కామ్రేడ్ విమలను పట్టుకొని డ్రెస్ తొడిగించి చిత్రహింసలు పెట్టినా శత్రువుకు భయపడలేదు, లొంగిపోలేదు. దానితో ఆమెను పాశవికంగా కాల్చిచంపారు.

కామ్రేడ్ రాంసూ బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ రేంగమ్ గ్రామంలో పేద గొల్ల (రావుత్) కుటుంబంలో పుట్టాడు. కామ్రేడ్ రాంసూ వయస్సు 20 సంవత్సరాలు. వ్యవసాయం చేసుకొని బతికే కుటుంబం వీరిది. చిన్న వయస్సులోనే బాలల సంఘంలో చేరి పనిచేశాడు. తర్వాత మిలీషియాలో చేరాడు. మిలిటరీ శిక్షణ పొందాడు. 2007 జనవరిలో దళంలోకి భర్తీ అయ్యి 9వ ప్లాటూన్‌లో చేరాడు. కంచాల్‌లో తన ప్లాటూన్‌తోపాటు గ్రేహౌండ్స్ బలగాల్ని ఎదుర్కొంటూ తన ప్రాణాలు ధారపోశాడు.

కామ్రేడ్ కర్‌టామ్ అడ్మాల్ బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పామేడ్ స్టేషన్ పరిధిలో కంచాల్ గ్రామంలో కర్‌టమ్ అడ్మాల్ ఆదివాసీ ధనిక రైతు. వయస్సు 34 సంవత్సరాలు. పార్టీతో, ప్రజలతో కలిసిమెలిసి వుండేవాడు. 2008 మార్చి 18న గ్రేహౌండ్స్ మూకలు కోవర్టుల ఇన్‌ఫర్మేషన్‌తో ఇతన్ని అదే గ్రామంలో పట్టుకొని గెరిల్లా డ్రెస్ తొడిగించి కాల్చి చంపి నక్సలైట్ అని చెప్పి ఎన్‌కౌంటర్ కథ అల్లాయి.

కామ్రేడ్ మాడివి మాడాల్ పామేడ్ ఏరియా కంచాల్ గ్రామస్తుడు. 40 ఏళ్ల వయస్సు ఉంటుంది. ఇతనికి భార్య, ఇద్దరు కూతుళ్లు వున్నారు. వ్యవసాయం చేసుకుంటూ డి.ఎ.కె.ఎం.ఎస్. కమిటీలో పనిచేసేవాడు. గ్రామంలో జరిగే ప్రజా సభలకు, జూలై 28 లాంటి అమరవీరుల సభలకు ప్రజల్ని కదిలించడంలో చురుగ్గా పాల్గొనేవాడు. ఆంధ్ర గ్రేహౌండ్స్ కుక్కలు గ్రామంలో వున్న కోవర్టు ద్రోహులు ఇచ్చిన సమాచారంతో మాడాల్‌ని నిరాయుధంగా పట్టుకొని కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కథ అల్లారు.

సల్వమ్ లచ్చి యాయో బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పామేడ్ ఏరియా పాలగూడెం గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వృద్ధురాలు. కంచాల్‌కు పక్కనే పాలగూడెం ఉంది. కంచాల్ ఘటన జరిగిన రోజు కోడలితోపాటు గడ్డి కోయడానికి వెళ్లింది. ఒక్కసారిగా ఆటో ఫైరింగ్‌ల చప్పుడు రావడంతో కోడలు పరుగుతీసి తప్పించుకుంది. ఈ ముసలి అమ్మ పాలుపోక, పరుగెత్తలేక పోలీసుల వలయంలో చిక్కుకుంది. అదే అదనుగా రక్తం మరిగిన ఆంధ్ర గ్రేహౌండ్స్ పోలీసులు ఆమెను పట్టుకొని గెరిల్లాల డ్రెస్ తొడిగించి, తుపాకీ చేతికిచ్చి పరుగెత్తమని చెప్పి ఫోటో తీసుకొని కాల్చి చంపి నక్సలైట్ అని ప్రకటించారు.

## పోఖారియా పోరాట యోధుడు కామ్రేడ్ సుర్యా

ఝార్ఖండ్‌లోని దుమ్కా జిల్లా షికారీపారా పోలీస్‌స్టేషన్ పరిధిలో **పోఖారియా** గ్రామం వద్ద 2008 ఏప్రిల్ 26న జరిగిన **పోరాటంలో** కామ్రేడ్ సుర్యా, సానుభూతిపరుడు కామ్రేడ్ మంగల్ దేహరీ అమరులయ్యారు.

కామ్రేడ్ సుర్యా పశ్చిమబెంగాల్‌లోని వర్ధమాన్ జిల్లా, కాంక్సా పోలీస్‌స్టేషన్ పరిధిలో జామ్‌బోనీ గ్రామంలో ఒక దిగువ మధ్యతరగతి కుటుంబంలో పుట్టాడు. అమరుడయ్యే నాటికి అతనికి 26 సం॥లు. 1997లో 9వ తరగతి చదువుతూ పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. 1998లో స్కూల్ వదిలి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆరంభించాడు. కాంక్సా ప్రాంతంలోనే ఎల్‌జిఎస్ సభ్యుడిగా పనిచేశాడు. ఒకసారి సిపిఎం గూండాలు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పగా జైలుపాలయ్యాడు. జైలు నుంచి విడుదలయ్యాక వెంటనే ఉద్యమంలోకి దూకాడు. 2003 నుంచి ఝార్ఖండ్‌లోని ఉత్తర ఛోటానాగపూర్ జోన్, తూర్పు సబ్‌జోన్‌లో పనిచేస్తూ ఎల్‌జిఎస్ కమాండర్‌గా, సబ్‌జోన్ సభ్యుడుగా, సబ్‌జోన్ కమాండర్-ఇన్-చీఫ్‌గా అయ్యాడు. కా.సుర్యా చాలా సీదాసాదా ఉండేవాడు. ప్రజలతో, కేడర్లతో కలిసిపోయేవాడు. ఏదైనా ఒక యుద్ధచర్యలో ఆత్మవిశ్వాసంతో, దృఢసంకల్పంతో తన బాధ్యతను నెరవేర్చేవాడు. వివిధ భాషలు నేర్చుకోవడంలో ఆయన నిపుణుడు. బంగ్లా, హిందీ, సంథాలీ, కొర్‌తా భాషల్లో పట్టుసంపాదించడం వల్ల ప్రజలతో ఇట్టే కలిసిపోయేవాడు. పిఎల్‌జిఏ బలగాలకు ఆయన మంచి ఇన్‌స్ట్రక్టర్. అతను స్వయంగా స్నైపర్ కూడా. పోఖారియా గ్రామంలో ఒక రైతు ఇంటిలో మన ఎల్‌జిఎస్ మకాం వేసిన సమాచారం అందుకున్న పోలీసులు ముగ్గురు ఎస్‌పిల నేతృత్వంలో మూడు దిశల నుంచి ఆ ఇంటిని రాత్రికి రాత్రే పెద్దసంఖ్యలో చుట్టుముట్టారు.

శత్రువు చుట్టివేతను బద్దలు కొట్టడం కోసం మన కామ్రేడ్స్ ఒకవైపు కవర్ ఫైరింగ్ ఇస్తూంటే మరికొందరు రష్‌లో ఇంటి నుంచి బయటపడే విన్యాసాన్ని చేపట్టారు. ఇంటి ద్వారానికి రెండువైపులా ఎస్ఎల్ఆర్లతో మన కామ్రేడ్స్ చేసిన ఫైరింగ్‌లో షికారీపార ఎస్ఐ, మరో ఇద్దరు పోలీసులు చావగా, మరో నలుగురు గాయపడ్డారు. శత్రువు మన ఎల్‌జిఎస్‌ను చుట్టుముట్టి నిర్మూలించే పథకంతో వచ్చాడు. కాని, మన పోరాటయోధులు తెలివితేటల్ని, సాహసాన్ని ప్రదర్శించి శత్రు అభీష్టాన్ని విఫలం చేశారు. దీంతో శత్రువు వెనుదిరగక తప్పనిస్థితి ఏర్పడింది. ఈ పోరాటంలో కామ్రేడ్ సుర్యా పోలీసుల మీద తూటాల వర్షం కురిపిస్తుండగా శత్రు తూట పడి అక్కడే అమరుడయ్యాడు. కామ్రేడ్ సుర్యా ఆయుధాన్ని మరొక కామ్రేడ్ పట్టుకొని వెళ్లాడు. కామ్రేడ్ సుర్యా తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి, శత్రు చుట్టివేతను బద్దలు కొడుతూ మిగతా కామ్రేడ్స్‌ను రక్షించడంలో సఫలమయ్యాడు. కామ్రేడ్ సుర్యా ధైర్యసాహసాలు, త్యాగనిరతి పిఎల్‌జిఏకు ఆదర్శం.

## గునికిరాయి అమరులు కామ్రేడ్స్ రణదేవ్, సంతోష్, సుజాత, అశోక్

ఏఓబిలోని ఈస్ట్ డివిజన్‌లో 2008 మే 28న జరిగిన **గునుకురాయి ఆంబుష్‌లో** కామ్రేడ్స్ రణదేవ్ (సెంట్రల్ రీజినల్ కంపెనీ-1 పొలిటికల్ కమీస్సార్), కామ్రేడ్ సంతోష్ (ప్లాటూన్ డిప్యూటీ, సిఆర్‌సి-1), సుజాత (పిపిసిఎం, సిఆర్‌సి కంపెనీ-1), కామ్రేడ్ అశోక్ (రణదేవ్ గార్డు) అమరులయ్యారు.

కామ్రేడ్ సంతోష్ (అంజన్న, శ్యాం, కనకయ్య) ఆంధ్రప్రదేశ్‌లోని మెదక్ జిల్లా, కొండపాక గ్రామం నిరుపేద రైతు కుటుంబంలో పుట్టాడు.

గొర్రెలు, మేకలను అడవికి తోలుకుపోతూ అడవిలో 'దళంతో' స్నేహం చేసి పోరాట రాజకీయాలను నేర్చుకున్నాడు. ఆర్.వై.ఎల్./వి.ఆర్.సి.ఎస్. సభ్యుడిగా, నాయకుడిగా ఎదిగాడు. తన గ్రామంలో చుట్టుపక్క గ్రామాలలో జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో పాల్గొన్నాడు. నాయకత్వం వహించాడు. శత్రు నిర్బంధం పెరిగి 1997లో పూర్తికాలం విప్లవకారుడిగా మారాడు. తీవ్రమైన నిర్బంధంలో ఎంతో మంది నాయకత్వం, కేడర్లు అమరులైనా కా. సంతోష్ స్థిరంగా విప్లవోద్యమంలో కొనసాగాడు. మొదట గిరాయిపల్లి దళంలో పని చేశాడు. అమరుల క్రమశిక్షణను, పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని చివరి వరకు దాన్ని పాటించాడు.

పనులలో బాధ్యత పడటం, కష్టపడే మనస్తత్వం, నేర్చుకోవాలనే తాపత్రయం వంటి లక్షణాలు వల్ల 2000లో ఏసీ సభ్యుడిగా, 2001లో రెండు స్పెషల్ దళాలు కలిసి ఏర్పడ్డ మొదటి ప్లాటూన్‌లో సెక్షన్ డిప్యూటీగా, తర్వాత సెక్షన్ కమాండర్‌గా ప్రమోట్ అయ్యాడు. ప్లాటూన్‌లో వున్నప్పుడు చేసిన నున్నిపెంట, శ్రీశైలం జంట దాడుల్లో, ఎర్రగొండపాలెం రెయిడ్‌లో పాల్గొన్నాడు.

తర్వాత రాష్ట్ర కమిటీ ప్రొటెక్షన్ దళంలోకి మారాడు. చర్చల అనంతరం శత్రువు తీసుకువచ్చిన తీవ్ర నిర్బంధంలో శత్రువు దాడికి గురికాకుండా నాయకత్వాన్ని కంటికి రెప్పలా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. శత్రువుతో జరిగిన అనేక ఎదురు కాల్పులలో వుండి దీటుగా పోరాడాడు. బూరుగుండాలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో వీరోచితంగా పోరాడి దళాన్ని సురక్షితంగా కాపాడాడు. 2006 జూలై 23న ద్రోహం వల్ల ఎస్.సి. ప్రొటెక్షన్ దళంపై దారబోయినపెంట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ మాధవ్‌తో పాటు 8 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శ్యాం వీరోచితంగా పోరాడి కొద్దిమందిని సురక్షితంగా కాపాడాడు. కాని, కామ్రేడ్ మాధవ్‌ను కాపాడుకోలేనందుకు తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. శత్రు క్రూర నిర్బంధంలో చాలామంది వెనక్కి వెళ్లినా, ఆయన సహచరి సైతం వెనక్కి వెళ్లినా అమరుల ఆశయాలను కొనసాగించడానికి తుదకంటా కొనసాగుతానని శపథం చేసాడు. 2007 జనవరిలో ఎ.ఒ.బి.కి బదిలీ అయ్యి, తర్వాత సి.ఆర్.బి. మొదటి కంపెనీలోకి మారాడు. కంపెనీలోని మొదటి ప్లటూన్‌కు డిప్యూటీగా పనిచేశాడు. చారిత్రాత్మక నయాగఢ్ రెయిడ్‌లో అసాల్ట్ టీంలో ఉండి తన పాత్ర నిర్వహించాడు. విప్లవోద్యమంలో ఎంతో ఆదర్శవంతమైన పాత్ర నిర్వహించిన కామ్రేడ్ సంతోష్ గునుకురాయి ఎన్‌కౌంటర్‌లో కంపెనీ కార్యదర్శి కామ్రేడ్ రణదేవ్‌ను కాపాడుకునే ప్రయత్నంలో అమరుడయ్యాడు.

కామ్రేడ్ సుజాత (డిప్పల గున్నమ్మ) విశాఖ జిల్లా, గూడెం కొత్తవీధి మండలంలోని పెద్ద అగ్రహారం గ్రామంలో నూకదొర తెగకు చెందిన నిరుపేద రైతు కుటుంబంలో పుట్టింది. విప్లవోద్యమం అందించిన సంఘ చైతన్యంతో కాఫీ తోటలలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించింది. కూలీరేట్ల పెరుగుదల పోరాటాల్లో పాల్గొంది. 2003లో పి.ఎల్.జి.ఎ.లో చేరింది. మొదట గాలికొండ దళంలో పని చేసి కొద్ది కాలానికే ప్లాటూన్‌కు మారింది. ఎంతో క్రమశిక్షణతో వుండేది. శత్రువుపై చేసిన అనేక దాడుల్లో పాల్గొంది. 2005 డిసెంబర్‌లో కొయ్యూరు పోలీస్ స్టేషన్‌పై రాకెట్ లాంచర్ వేసి శత్రువు గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సంఘటనలో పాల్గొంది. రాకెట్ లాంఛర్‌ను తానే స్వయంగా ఆపరేట్ చేసింది. ఈ ఘటనలో కమాండర్ కామ్రేడ్ రణదేవ్ తీవ్రంగా గాయపడితే మరో మహిళా కామ్రేడ్ సహాయంతో శత్రు రాపిడ్ ఫైరింగ్ మధ్య అతనిని క్షేమంగా తీసుకువచ్చింది. సీలేరు పోలీస్ క్యాంపుపై రాకెట్ లాంఛర్ వేసిన ఘటనలోనూ వుంది. ఆర్.ఉదయగిరి దాడిలో అసాల్ట్ టీంలో వుండి శత్రువుపై గుండ్ల వర్షం కురిపించింది. శత్రువు సమాచారం ఎప్పుడు తెల్సినా వెంటనే దెబ్బతీయడానికి వెళ్లే టీములలో ముందుండేది. కొన్ని ఎదురు కాల్పుల సంఘటనలలోనూ ధైర్యంగా నిలబడి పోరాడింది. శత్రు ఫాసిస్టు చర్యలకు నిరసనగా అనేక నిరసన చర్యలలోను, ఉద్యమానికి ఆటంకంగా వుండి, ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్న పెత్తందార్లను శిక్షించడంలో ముందుండింది. ప్రతీ పనిలో చురుకుగా ఉంటూ తోటి కామ్రేడ్స్ ఆదరాభిమానాలను చూరగొంది. 2007లో పార్టీ కామ్రేడ్ సుజాతను పిపిసిలోకి ప్రమోషన్ ఇచ్చి సి.ఆర్.బి. మొదటి కంపెనీకి బదిలీ చేసింది. బాక్సైట్ వ్యతిరేక ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఆమె పాత్ర ఎంతో వుంది. ప్రజలకు రాజకీయాలు చెప్పడం, అనారోగ్యంతో వున్న ప్రజలకు ఓపికతో వైద్యం చేయడం అంటే ఎంతో ఆసక్తిని కనబర్చేది.

గునికిరాళ్ల ఆంబుష్‌లో చురుగ్గా పాల్గొన్న కా. సుజాత తమ కమాండర్ కామ్రేడ్ రణదేవ్ గాయపడ్డాడని తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లి అతనిని కాపాడే ప్రయత్నంలో తనూ గాయపడింది. ఆమెను కాపాడుకోవడానికి పార్టీ చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. తన ప్రాణాలను లెక్కచేయక నాయకత్వంను కాపాడుకోవాలనే చైతన్యం, ప్రజల పట్ల ప్రేమ, కష్టపడే మనస్తత్వం గల కామ్రేడ్‌ను కోల్పోవడం ఉద్యమానికి ఎంతో నష్టదాయకం. దోపిడీ సమాజ అంతంతోనే మహిళా విముక్తి సాధ్యమని వర్గపోరాటంలో కదం తొక్కి స్త్రీ పురుష వివక్ష లేని సమాజం కోసం తన నులివెచ్చని రక్తాన్ని ధారపోసిన సాహస యోధురాలు కామ్రేడ్ సుజాత.

కామ్రేడ్ అశోక్ కాంకేర్ జిల్లా కోయిల్‌బేడ బ్లాక్ పానిడొంబిరి పంచాయితీ కోకనార్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టాడు. తన బాల్యం బాలల సంఘం కార్యకలాపాలతో సాగింది. ఆ తర్వాత ఏరియా సి.ఎన్.ఎం.లో భాగమై కళలకు విప్లవ రాజకీయాల్ని జోడించి ప్రజాయుద్ధ రాజకీయాల్ని ప్రచారం చేశాడు. 2005లో దళంలో తర్వాత, సి.ఆర్.బి. కంపెనీలో భాగమయ్యాడు. ఉద్యమం కోసం ఏ ప్రాంతంలోనయినా ఏ భాష ప్రజల మధ్య అయినా పని చేయాలనే చైతన్యాన్ని ప్రదర్శించాడు. 2007లో సి.ఆర్.బి. కంపెనీ కమాండర్ కామ్రేడ్ రణదేవ్‌కు గార్డుగా నియమించబడ్డాడు. నయాగఢ్ దాడిలో పాల్గొని తనకిచ్చిన బాధ్యతను ధైర్యంగా నెరవేర్చాడు. గునుకురాయి ఆంబుష్‌లో తన కమాండర్‌తో పాటు అసాల్ట్ టీంలో వుంటూ శత్రువుపైకి దూసుకెళ్లాడు. ఆ క్రమంలో తన కళ్లముందే కమాండర్‌కు గాయాలవటంతో అతనిని రక్షించే ప్రయత్నంలో కామ్రేడ్ అశోక్ కూడా తీవ్రంగా గాయపడి అమరుడైనాడు. కామ్రేడ్ అశోక్‌లో చొరవ, పట్టుదల, కష్టించేతత్వం, త్యాగనిరతి పిఎల్‌జిఏకు ఆదర్శం.

## బట్టుం అమరుడు, కంపెనీ-1 కమాండర్ కామ్రేడ్ తిరుపతి

దండకారణ్యంలోని మాడ్ డివిజన్‌లో 2008 జూన్ 25న జరిగిన **ఓర్చా-బట్టుం ఆంబుష్‌**లో కంపెనీ-1 కమాండర్ కామ్రేడ్ తిరుపతి తీవ్రంగా గాయపడి అమరుడయ్యాడు. ఆయన వయస్సు 30 సం॥లు.

కామ్రేడ్ తిరుపతి (పులిపాక రాయలింగు) ఉత్తర తెలంగాణాలోని కరీంనగర్ జిల్లా, పెద్దపల్లి మండలం, రంగాపూర్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో 1978లో పుట్టాడు. తల్లిపేరు సుగుణ, తండ్రిపేరు రాజయ్య. 7వ తరగతి చదువుకున్నాడు. 1993లో పార్టీ పరిచయమైంది. ఆర్.వై.ఎల్.లో పని చేస్తూ ఆ ఏరియా నాయకుడిగా అభివృద్ధి అయ్యాడు. 1996 నుంచి పి.ఆర్.గా పనిచేస్తూ 1997లో విప్లవ కార్మిక సంఘం ఏరియా కమిటీ కార్యదర్శి అయ్యాడు. నిర్బంధం పెరగడంతో పిఎల్‌జిఏలో భాగమై జిల్లా స్పెషల్ యాక్షన్ టీంకు, తర్వాత 2001లో ఉత్తర తెలంగాణా పశ్చిమ కమాండ్ స్పెషల్ యాక్షన్ టీంకు కమాండర్ అయ్యాడు. ఆ సమయంలో తెలుగుదేశం, భాజపాకు సంబంధించిన ప్రజా వ్యతిరేకులైన మండల, జిల్లా స్థాయి నాయకులను, పోలీసులను, ఒక నల్లదండు ముఠా నాయకుడిని శిక్షించడంలో చురుకైన పాత్ర వహించాడు. 2003లో జిల్లా కమిటీ సభ్యుడిగా పశ్చిమ సబ్ జోనల్ కమాండ్ సభ్యుడిగా అయ్యాడు.

2004 ఫిబ్రవరిలో తను చారిత్రాత్మక కోరాపుట్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నాడు. తర్వాత దండకారణ్యానికి బదిలీ అయి మొదటి పిఎల్‌జిఏ కంపెనీలో డిప్యూటీ కమాండర్ బాధ్యతలు స్వీకరించాడు. 2007లో ఆ కంపెనీకి కమాండర్ అయ్యాడు. ఆ కంపెనీ చేసిన పలు వీరోచిత చర్యల్లో తను కమాండర్‌గానూ, డిప్యూటీ కమాండర్‌గానూ తగిన పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఝూరాఘాటీ, కుదురు, బేరేవేడ, మొదలైన ఆంబుష్‌ల్లో, దౌలా రెయిడ్‌లో అతని భాగస్వామ్యం వుంది. కోరాపుట్ క్యాంపెయిన్‌లోనూ, 1996లో పోత్కపల్లి రెయిడ్‌లోనూ ఇంకా పలు సంఘటనల్లో డ్రయివర్‌గా పనిచేసి వాటి విజయానికి తోడ్పడ్డాడు. తను మంచి గెరిల్లా డాక్టర్ కూడా.

సల్వాజుడుం దాడిని ఓడించడం కోసం పశ్చిమ బస్తర్, మాడ్‌లలో ప్రజా ప్రతిఘటనను నిర్మిస్తూ, అనేక గెరిల్లా దాడులకు నేతృత్వం వహించాడు. విప్లవ ప్రజానీకపు సుఖదు:ఖాలను పంచుకున్నాడు. సల్వాజుడుం గూండాలు మితిమీరిన సమయంలో భైరంగఢ్ పట్టణ ప్రధాన రహదారిలోనే రాత్రివేళలో నిర్వహించిన ఒక ఆంబుష్‌కు, కొందరు గూండాలను హతం చేసిన చర్యలకు నాయకత్వం వహించాడు. తన అమరత్వానికి కొద్ది రోజుల ముందు ఇంద్రావతి ఏరియాలో శత్రుదాడులను తిప్పికొట్టడంలో ముఖ్యపాత్ర పోషించాడు.

బట్టుం ఆంబుష్‌కు కామ్రేడ్ తిరుపతి డిప్యూటీ కమాండర్‌గా వున్నాడు. పి.ఎల్.జి.ఎ. చేసిన మొదటి కాల్పుల్లోనే కొందరు పోలీసులు కుప్పకూలారు, మరికొందరు పోలీసులు ప్రతిఘటించడం మొదలుపెట్టారు. ఆ ప్రతిఘటనను తిప్పికొడుతూనే చనిపోయిన పోలీసుల ఆయుధాలను స్వాధీనం చేసుకోవడానికి కామ్రేడ్ తిరుపతి తన టీంను తీసుకొని కిల్లింగ్ గ్రౌండ్‌లోకి వెళ్లాడు. మూడు ఇన్సాస్ రైఫిల్లు స్వాధీనం చేసుకున్నాడు. గ్రౌండ్ నుండి తిరిగి వస్తుండగా వెనుక నుండి వచ్చిన శత్రు తూటా కామ్రేడ్ తిరుపతి తలలోకి దూసుకుపోయి పడిపోయాడు. చికిత్సకై ప్రయత్నాలు చేస్తుండగా జూలై 1వ తేదీన కామ్రేడ్ తిరుపతి తుదిశ్వాస విడిచాడు.

## తేమెల్‌వాడ అమరుడు కామ్రేడ్ మిడియం బిచ్చెం

దండకారణ్యంలోని దక్షిణ బస్తర్‌లో 2008 జూలై 7న జరిగిన **తేమెల్‌వాడ ఆంబుష్‌**లో కంపెనీ-3 సభ్యుడు కామ్రేడ్ మిడియం బిచ్చెం అమరుడయ్యాడు. కామ్రేడ్ మిడియం బిచ్చెం బీజాపూర్ జిల్లా పామేడ్ ఏరియా కొత్తగూడెం గ్రామంలో ఒక పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. తల్లి మిడియం సుక్కీ. తండ్రి చిన్నతనానే చనిపోయాడు. స్కూల్‌లో కొద్దిగా చదువుకున్నాడు. చిన్ననాటి నుంచే తనపై విప్లవ ప్రభావం ఉంది. దళం మాటలు వింటూ పాటలు పాడుతూ తన గ్రామంలో సిఎన్ఎం సభ్యుడయ్యాడు. ప్రజా సంఘాల కార్యక్రమాల్లో, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. 2007లో తల్లిని, భార్యను వదిలి పూర్తికాలం కార్యకర్త అయ్యాడు. కొంతకాలం గార్డుగా పనిచేసి, డివిజన్ సిఎన్ఎం టీంలో భాగమయ్యాడు. 2008లో కంపెనీ-3కి మారాడు. బండ-2 ఆంబుష్‌లో పాల్గొన్నాడు. తేమెల్‌వాడ గ్రామం వద్ద శత్రు బలగాలపై పిఎల్‌జిఏ మాటుదాడి చేసింది. శత్రు మైన్‌ప్రూఫ్ వాహనం కిల్లింగ్‌గ్రౌండ్‌ను ఆక్రమించుకోవడంతో విజయావకాశాలు కనపడకపోవడంతో కమాండర్ ఆదేశంతో రిట్రీట్ అవుతుండగా వెనక నుంచి తూటా పడి కామ్రేడ్ బిచ్చెం అమరుడయ్యాడు.

## రాణిగంజ్ బజార్ ఆంబుష్ అమరుడు కామ్రేడ్ శివూ యాదవ్

బీహార్‌లో 2008 ఆగస్టు 21న జరిగిన **రాణిగంజ్ బజార్ ఆంబుష్‌**లో కామ్రేడ్ శివూ యాదవ్ అమరుడయ్యాడు.

## అసురాయిన్-పథలౌటియా అమరుడు కామ్రేడ్ రాహుల్

బీహార్‌లో 2008 ఆగస్టు 25న జరిగిన **అసురాయిన్-పథలౌటియా ఆంబుష్‌**లో మిలటరీ ఇన్‌స్ట్రక్టర్ కామ్రేడ్ లాహౌర్ రజక్ (రాహుల్) అమరుడయ్యాడు.

## మోదుగుపాల్ అమరులు కామ్రేడ్స్ దేవాల్, సుఖ్‌రాం, రీనా

డికెలో 2008 అక్టోబర్ 20న దండకారణ్యంలోని **మోదుగుపాల్ ఆంబుష్‌**లో కంపెనీ-2 సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ దేవాల్, పార్టీ సభ్యులు కామ్రేడ్స్ సుఖ్‌రాం, రీనాలు అమరులయ్యారు.

కామ్రేడ్ దేవాల్ (మూడాల్) దంతేవాడ జిల్లా కటేకల్యాణ్ తహసీల్ కుసేమ్ గ్రామంలో ఒక పేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. బీజాపూర్ పట్నం బ్లాక్ ఆదేడ్‌కు తన కుటుంబం వలస రాగా అక్కడ చిన్ననాటే విప్లవ ప్రభావం తనపై పడింది. తండ్రి సంఘంలో పనిచేసేవాడు. దేవాల్ ప్రజా మిలీషియాలో చేరాడు. 2003లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరి, ఎల్ఓఎస్‌లో, వివిధ ప్లాటూన్లలో పనిచేస్తూ సెక్షన్ డిప్యూటీగా ఎదిగాడు. కంపెనీ-2లో భాగమై రాణిబోదిలి రెయిడ్, పాముల్‌వాయ, తడ్మేల్ వంటి వీరోచిత పోరాటాలలో కమాండర్ ఆదేశాలను పాటిస్తూ శత్రు బలగాలతో తలపడ్డాడు. తిండి-నీళ్లు లేకపోయినా ప్రజల రక్షణ కోసం ఏమైనా చేయడానికి ముందుండేవాడు. రాణిబోదిలి రెయిడ్‌లో గాయపడిన కామ్రేడ్స్‌ను తీసుకొచ్చేటప్పుడు కోకడా వద్ద శత్రు బలగాలతో జరిగిన

పోరాటంలో సాహసోపేతంగా పోరాడాడు. ఈ పోరాటంలో ఇద్దరు పోలీసులు చచ్చారు. రాణిబోదిలి, తడ్కేల్ ఘటనల్లో అమరులైన, గాయపడిన కామ్రేడ్స్‌ను అత్యంత శ్రమకోర్చి మోసుకు రావడంలో గాయపడినవారికి చాలా ఓపిగ్గా సేవ చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు.

కామ్రేడ్ సుఖ్‌రామ్ బీజాపూర్ తహసీల్ కమ్‌కా గ్రామంలో ఒక మధ్యతరగతి ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. సల్వాజుడుం పాశవిక దాడిని చూసి కసితో రగిలిపోయాడు. సల్వాజుడుంను ఓడించేందుకు పోరాటమే ఏకైక మార్గమని అర్థం చేసుకొని 2006లో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరాడు. జన్‌మిలీషియాలోనూ, దళంలోనూ పనిచేసిన తర్వాత కంపెనీ-2లో సభ్యుడయ్యాడు. రాణిబోదిలి రెయిడ్‌లో అస్సాల్ట్ టీంలో ఉండి శత్రువుతో ధైర్యంగా కొట్లాడాడు. తన బాధ్యతను పరిపూర్తి చేశాడు. పాముల్‌వాయ వద్ద జరిగిన రెండు ఆంబుష్‌ల్లోనూ సాహసోపేతంగా పోరాడాడు. తడ్కేల్ ఆంబుష్‌లో గాయపడినప్పటికీ వెనుదిరగకుండా శత్రువుతో పోరాడాడు. తడ్కేల్ అమరుల నెత్తుటి బాకీ తీర్చాలని తలపోసేవాడు. గాయాలు నయమైన తర్వాత సెక్షన్ డిప్యూటీగా ప్రమోట్ అయ్యాడు. మోదుగ్‌పాల్ ఆంబుష్‌లో శత్రువుతో పోరాడే క్రమంలో తూటా పడి అమరుడయ్యాడు.

కామ్రేడ్ రీనా (కోవాసి ఆయితే) దంతేవాడ జిల్లా కుంట తహసీల్ పామ్‌లూర్ గ్రామంలో ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టింది. గ్రామంలో సిఎన్‌ఎంలో పనిచేస్తూ 2006లో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరింది. కంపెనీ-2లో సభ్యురాలైంది. అందులోనూ సిఎన్‌ఎం టీం సభ్యురాలై సహచరులకు పాటలు, నృత్యం నేర్పింది. ఒకసారి శత్రువుతో పోరాటంలో వెనకడుగు వేసిన తన బలహీనతను స్వయం విమర్శ చేసుకొని రాణిబోదిలి రెయిడ్‌లో ఆచరణలో సరిదిద్దుకుంది. శత్రువుతో సాహసోపేతంగా నిలబడి పోరాడి ఆదర్శంగా నిలిచింది. పుల్లుం ఎన్‌కౌంటర్‌లో, పాముల్‌వాయ ఆంబుష్‌లో శత్రువుతో తలపడింది. మోదుగ్‌పాల్ ఆంబుష్‌లో తనకు ఇచ్చిన బాధ్యతను పరిపూర్తి చేసే క్రమంలోనే శత్రు తూటా పడి నేలకొరిగింది.

## మర్కనార్ అమరుడు కామ్రేడ్ రాంజీ మహక

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లాలో 2009 ఫిబ్రవరి 1న జరిగిన వీరోచిత **మర్కనార్ ఆంబుష్**లో రాంజీ మహక (కంపెనీ-4 సభ్యుడు) అమరుడయ్యాడు. కామ్రేడ్ రాంజీ మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా భామ్రాగఢ్ ఏరియా పారేనార్ గ్రామంలో పేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. ఆయన వయస్సు 22 సం॥లు. 7వ తరగతి చదివాడు. 2004 డిసెంబర్‌లో పిఎల్‌జిఏలో చేరాడు. 2005 వేసవిలో ప్లాటూన్-3లో సభ్యుడిగా గోందియా జిల్లాకు వెళ్లి దాడుల్లో పాల్గొన్నాడు. జప్పి, పేందోడ్‌వాయ, మైన్‌ప్రూఫ్ వాహనంపై పేలుడు, మరో రెండు ఆంబుష్‌ల్లో, పిపిలీ ఆపర్చ్యునిటీ ఆంబుష్‌లో, 2007లో సిరొంచ ఏరియాలో జరిగిన చర్యల్లో, 2007 సెప్టెంబర్‌లో రొప్పి, సీతాగావ్, కోరేపల్లి, చివరకు మర్కనార్ ఆంబుష్‌లో, పిడిమిలి, దాగూన్‌లలో శత్రు మకాంలపై సాగించిన దాడుల్లో పాల్గొన్నాడు. అన్నింటిలోనూ కామ్రేడ్ రాంజీ తన ధైర్యసాహసాల్ని ప్రదర్శించాడు. ఆంబుష్‌లో 'స్కాట్' పాత్రను అత్యంత బాధ్యతగా నిర్వహించేవాడు. శత్రు సమాచారాన్ని ఎంత వివరంగా వంపించేవాడో, అంతే స్థాయిలో దాడిలో విజయావకాశాలు పెరిగేవి. సిరొంచ ఏరియాలో సిరికొండ, గట్ట ఏరియాలో జారేవాడ ఆంబుష్‌లో స్కాట్‌గా ఆయన నిర్వహించిన పాత్రే ఇందుకు సాక్ష్యం. స్కాట్ కళను మరింత పెంపొందించుకోవడం కోసం 2007 నవంబర్‌లో కమ్యూనికేషన్ క్లాసులో పాల్గొన్నాడు. కామ్రేడ్ రాంజీ నాయకత్వ గార్డుగా కూడా అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాడు. 2007 ఆగస్టులో కంపెనీ-4లో భాగమయ్యాడు. మర్కనార్ దాడి తర్వాత తనను సెక్షన్ కమాండర్‌గా చేయాలని పార్టీ తీర్మానించింది. నిజానికి దాడిలో ఆయన సెక్షన్ కమాండర్‌గానే పాల్గొన్నాడు. తన సెక్షన్‌ను అడ్వాన్స్ చేయడంలో, శత్రువును పొలంలో ఉన్న కొట్టం (ఖేతుల్)లో చుట్టుముట్టడంలో కామ్రేడ్ రాంజీ వీరోచిత పాత్ర ఉంది. అక్కడ ఆయనకు తూటా పడి అమరుడయ్యాడు. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ పనిచేయడం కామ్రేడ్ రాంజీ ఆదర్శం. ఏ పనినీ తాను చేయలేనని ఎన్నడూ అనలేదు. క్రమశిక్షణ ఆయన లక్షణం. పెద్దలను గౌరవించడం, చిన్నలతో స్నేహం చేయడం ఆయన ఆచరణ. రోజూ ఎక్సర్‌సైజులు, డ్రిల్స్ చేస్తూ ఇతరులను ప్రోత్సహించేవాడు. నేర్చుకోవడం, నేర్పడం ఆయన స్వభావం. సైనిక దాడులలో కామ్రేడ్ రాంజీ అందరి విశ్వాసాన్ని చూరగొన్నాడు. కామ్రేడ్ రాంజీ అమరత్వానికి శ్రద్ధాంజలి ఘటిద్దాం!

## ముగనేర్ అమరుడు కామ్రేడ్ జూరు

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లాలో 2009 ఏప్రిల్ 6న జరిగిన **ముగనేర్ ఆంబుష్**లో కామ్రేడ్ జూరు (ప్లాటూన్ సభ్యుడు) అమరుడయ్యాడు. కామ్రేడ్ జూరు (జగ్గూ ధుర్వా) మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా టిప్రాగఢ్ ఏరియాలో కోస్‌మీ గ్రామంలో పుట్టాడు. ఆయన వయస్సు 21 సం॥లు. ఇది విప్లవోద్యమానికి బలమైన గ్రామం. కామ్రేడ్ జూరు చిన్ననాటే బాలల సంఘంలో భాగమయ్యాడు. పిల్లలతో పోలీసులతో విప్లవకారుల పోరాటం గురించిన ఆటలు ఆడేవాడు. ఆ ఆటల్లో 'పోలీసు'లందరూ 'చనిపోయేవాళ్లు'. తర్వాత కామ్రేడ్ జూరు మిలీషియాలో చేరి అనేక చర్యలలో పాల్గొన్నాడు. 2006 జనవరిలో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరాడు. కొద్దికాలం ఎల్‌ఓఎస్‌లో పనిచేసి, ప్లాటూన్-15లో సభ్యుడయ్యాడు. అందులో ఒక పోరాటయోధుడిగా అందరి విశ్వాసం చూరగొన్నాడు. ఎప్పటికీ అలసిపోకుండా పార్టీ పనులను పూర్తి చేసేవాడు. మర్కనార్ ఆంబుష్‌లో కామ్రేడ్ జూరు కూడా ముఖ్యమైన పాత్ర పోషించాడు. పొలంలోని కొట్టంలో దాక్కున్న పోలీసులను నిర్మూలించేందుకు వేగంగా అడ్వాన్స్ అయ్యాడు. అత్యంత చొరవగా బాగా దగ్గరికి వెళ్లి వారిని చుట్టుముట్టడంలో ముందున్నాడు. అలాగే ముగనేర్ ఆంబుష్‌లో ఆయన ప్రదర్శించిన ధైర్యం, వీరత్వం, ఉత్సాహం పిఎల్‌జిఏ సభ్యులందరికీ ఎప్పుడూ ప్రేరణగా నిలుస్తాయి. ఈ చర్యలో శత్రువును చుట్టుముట్టే క్రమంలో చీకటి పడిపోయింది. సరిగ్గా అప్పుడే కామ్రేడ్ జూరు ఛాతీలో శత్రు తూటాపడి అమరుడయ్యాడు.

## మినప అమరవీరులు కామ్రేడ్స్ చందు, బాబు, దస్రు, రింకు

2009 ఏప్రిల్ 10న దండకారణ్యంలోని దంతేవాడ జిల్లాలో **మినప ఆంబుష్**లో కామ్రేడ్స్ చందు (కంపెనీ-3 డిప్యూటీ కమాండర్),

బాబు (పిఎల్ కమాండర్, సబ్‌జోనల్ కమిటీ స్థాయి, కంపెనీ-8), పూనెం దస్రు (సెక్షన్ కమాండర్), రింకు (కంపెనీ సభ్యుడు) అమరులయ్యారు.

కామ్రేడ్ చందు (ముచాకి దేవా) ఒక మధ్యతరగతి ఆదివాసీ కోయ కుటుంబంలో పుట్టాడు. తన తల్లిపేరు జోగీ, తండ్రిపేరు అదమాల్. వారి కుటుంబం దంతేవాడ జిల్లా కిష్టారం ఏరియా బుర్గులంక గ్రామంలో స్థిరపడింది. అమరుడయ్యేనాటికి ఆయన వయస్సు 35 సం॥లు.

కామ్రేడ్ చందు చిన్ననాటే విప్లవోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. 1990లో గ్రామంలో ఏర్పడిన మొదటి గ్రామ రక్షక దళంలో చేరాడు. అదే సంవత్సరం పూర్తికాలం కార్యకర్తగా చేరి ఉత్తర బస్తర్‌లోని కొండగావ్ దళంలో పనిచేశాడు. ఉద్యమం దక్షిణం నుండి ఉత్తరం వైపుకు విస్తరించకుండా అడ్డుకోవాలని బి.జె.పి. ప్రభుత్వం అనేక కొత్త క్యాంపులు వేసి నిర్బంధం ప్రయోగించినా మొక్కవోని ధైర్యంతో అక్కడ ఆదివాసీ పీడిత ప్రజల్ని కూడగట్టేందుకు కామ్రేడ్ చందు కృషి చేశాడు. 1993 జూలైలో బస్తర్ డివిజన్‌లో ఏర్పడిన మొట్టమొదటి స్పెషల్ గెరిల్లా దళంలో సభ్యుడిగా, 1995లో దండకారణ్యంలో ఏర్పడిన మొట్టమొదటి ప్లాటూన్‌లో సెక్షన్ డిప్యూటీ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టి అనేక ఆంబుష్‌ల్లో పాల్గొన్నాడు. దండకారణ్యంలో మొట్ట మొదటగా జరిగిన మాన్‌పూర్ రెయిడ్ విజయవంతం కావడంలో, గడ్చిరోలి డివిజన్‌లోని భామ్రాగఢ్ ఏరియాలో కోర్చి ఆంబుష్‌లో పాల్గొని మహారాష్ట్ర కమాండో బలగాల దూకుడుకు అడ్డుకట్టవేయడంలో తనవంతు పాత్రను పోషించాడు. తర్వాత 2వ ప్లాటూన్‌లో భాగమై బీజాపూర్ జిల్లా తర్రెం, నారాయణపూర్ జిల్లా బాకుల్‌వాహి ఆంబుష్‌ల్లో పాల్గొని పదుల సంఖ్యలో పోలీసు మూకలను మట్టుబెట్టడంలో, పి.ఎల్.జి.ఎ.కు ఆయుధాలను అందించడంలో తన వంతు పాత్రను నిర్వహించాడు.

సంవత్సరకాలం ఆర్గనైజేషనల్ అనుభవం కోసం దక్షిణ బస్తర్‌లో కిష్టారం ఏరియాలో ఎల్ఓఎస్‌లో డిప్యూటి కమాండర్‌గానూ, ఏసీఎంగానూ పనిచేశాడు. తర్వాత కామ్రేడ్ చందు 4వ ప్లాటూన్‌లోకి మారాడు. 2004లో ప్లాటూన్ కమాండర్‌గా, 2005లో ప్లాటూన్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. సల్వాజుడుం గూండాలను పెద్దసంఖ్యలో మట్టుబెట్టిన దర్భగూడెం ఆంబుష్‌కు నాయకత్వం వహించాడు. ఈ దాడి సల్వాజుడుంకూ, దాన్ని నడుపుతున్న బి.జె.పి. ప్రభుత్వానికీ పిడుగుపాటు అయింది. అలాగే వింజరం, ఎర్రబోర్ సల్వాజుడుం శిబిరాలపై పిఎల్‌జిఎ చేసిన దాడులలో పాల్గొని పెద్దసంఖ్యలో ఎస్‌పిఓలను నిర్మూలించడంలో కామ్రేడ్ చందు ముఖ్యపాత్ర పోషించాడు. 2006 ఆగస్టులో డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎన్నియ్యాడు. తర్వాత కంపెనీ-3లో ప్లాటూన్ కమాండర్‌గా, కంపెనీ పార్టీ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టాడు. అనంతరం కంపెనీ డిప్యూటీ కమాండర్ అయ్యాడు. అమరత్వం వరకూ అదే బాధ్యతల్లో కొనసాగాడు.

ఇరవై ఆరు మంది పోలీసులను మట్టుపెట్టిన చారిత్రాత్మక ఉర్పల్‌మెట్ట ఆంబుష్‌కు కామ్రేడ్ చందు డిప్యూటీ కమాండర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. అదే విధంగా తాడిమెట్ల, పామేడ్, తోంగూడెం, బట్టిగూడెం, బండ, ముర్లిగూడెం తదితర అనేక ఆంబుష్‌ల్లో పాల్గొని పెద్దయెత్తున శత్రువును నిర్మూలించడంలో ఆధునిక ఆయుధాలను పి.ఎల్.జి.ఎ.కు అందించడంలో చురుకైన పాత్ర వహించాడు. ప్రజాయుద్ధంలో 16 సంవత్సరాల పాటు సైనిక రంగంలోనే ఎన్నో విలువైన అనుభవాలను గడించిన, సాహసోపేతమైన కమాండర్‌గా ఎదిగిన కామ్రేడ్ చందూను కోల్పోవడం పిఎల్‌జిఎకు తీవ్రమైన నష్టం.

కామ్రేడ్ బాబు (బుధ్‌రాం) బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియాలో పుంబాడ్ (పున్‌నార్)లో పేద ఆదివాసీ పూనెం సన్నీ, మంగులకు మొదటి సంతానం. అమరుడయ్యేనాటికి ఆయనకు 30 సం॥ల వయస్సు. కామ్రేడ్ బాబు డిఎకెఎంఎస్‌లో చేరి గ్రామంలో గ్రామ పెద్ద దోపిడి, అణచివేతలకు వ్యతిరేకంగా పాల్గొన్నాడు. 1998లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో చేరాడు. 2000 ఫిబ్రవరిలో ఏరియా సిఎన్ఎం టీం కమాండర్‌గా పనిచేశాడు. జూలై 28, మార్చి8 వంటి విప్లవ దినాల నిర్వహణలో, కరువు, ప్రత్యేక బస్తర్ వంటి సమస్యలపై అనేక ప్రజాసభలలోసాంస్కృతిక ప్రదర్శనల ద్వారా విప్లవ సందేశాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడంలో ముఖ్య పాత్ర పోషించాడు. అనేక గ్రామాల్లో సాంస్కృతిక టీములను అభివృద్ధి చేసేందుకు కృషి చేశాడు. 2001 జూన్‌లో ఏర్పడిన దండకారణ్య సిఎన్ఎం టీంలో సభ్యుడిగా ఉన్నాడు, కొంతకాలం దానికి నేతృత్వం కూడా వహించాడు. 2002లో అఖిల భారత సాంస్కృతిక వర్క్‌షాపుకు హాజరయ్యాడు.

2003లో ఏరియా కమిటీ సభ్యుడిగా వివిధ ఎల్ఓఎస్‌లలో పనిచేస్తూ ప్రజల్ని సంఘటితం చేశాడు. తర్వాత ఎల్‌జిఎస్‌లో డిప్యూటీ కమాండర్‌గా గెరిల్లా చర్యలలో చురుగ్గా పాల్గొంటూ 2005లో కమాండర్‌గా ఎదిగాడు. జూన్‌లో ప్రారంభమైన సల్వాజుడుం దాడికి ఎదురునిల్చి తాడిమెండ్రిలో నిర్వహించిన ప్రతిఘటనా చర్యలో కామ్రేడ్ బాబు ప్రముఖ పాత్ర పోషించాడు. తర్వాత మూకవెల్లి, సాగ్‌మెట్ట మొదలైన గ్రామాలపై దాడికి వచ్చిన పోలీసు, సల్వాజుడుం గూండాలను తన్నితరమటంలో అతని పాత్ర సాహసికమైనది. భయభ్రాంతులై సల్వాజుడుం నిర్బంధ శిబిరాలకు తరలిపోయే ప్రజలకు ధైర్యం చెప్పి ప్రతిఘటనా పోరాటాలలోకి వారిని సంఘటితం చేయడంలో కామ్రేడ్ బాబు పాత్ర మరువలేనిది. అనేక గ్రామాల్లో మిలీషియాకు, నూతనంగా రిక్రూట్ అయిన పిఎల్‌జిఎ యోధులకు శిక్షణనివ్వటంలో ముఖ్యభూమిక అతనిది. మిలీషియా దళాలను ఏర్పాటు చేసి, వాటిని బలోపేతం చేయడానికి కృషి చేశాడు. కుట్రు, కర్కేలి, ముకరం ఘటనలలో సల్వాజుడుం గూండాలను ఖతం గావించడంలో అతను ముందున్నాడు. నేషనల్ పార్క్ ఏరియా కమాండర్-ఇన్-చీఫ్ అయ్యాడు.

పార్టీలో చేరేనాటికి కామ్రేడ్ బాబుకు చదువు రాదు. కాని ఉద్యమ బాధ్యతలు నిర్వహిస్తూనే చదువు నేర్చుకున్నాడు. వివిధ పార్టీ పత్రికలు చదువుతూ సహచరులకు అర్థం చేయించే స్థాయికి ఎదిగాడు. 2006 మేలో ప్లాటూన్-12 డిప్యూటీ కమాండర్‌గా, 2007లో కమాండర్‌గా గంగలూరు ప్రాంతంలో పనిచేశాడు. పాముల్‌వాయ వద్ద నిర్వహించిన రెండు ఆంబుష్‌లలో దృఢసంకల్పంతో పాల్గొన్నాడు. గంగలూరు ప్రాంతంలో అనేక మంది ఎస్‌పిఓలను ఖతం చేయడంలో, శత్రు ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయడంలో ఎంతగానో శ్రమించాడు. ప్రజలను గౌరవిస్తూ 'ప్రజలే చరిత్ర నిర్మాతలు' అనే మార్క్సిస్టు

అవగాహనను ఎత్తిపట్టేవాడు. దక్షిణ రీజియన్‌లో ఏర్పడిన కంపెనీ-8లో ప్లాటూన్-12ను కలిపివేయడంతో కామ్రేడ్ బాబు ఆ కంపెనీ పార్టీ సభ్యుడయ్యాడు. మినప ఆంబుష్‌లో శత్రువుతో భీషణ పోరాటంలో కామ్రేడ్ అమరుడయ్యాడు. దీనితో అనుభవం ఉన్న ఒక యోధుడిని, అభివృద్ధి చెందుతున్న మిలటరీ కమాండర్‌ను పిఎల్‌జిఏ కోల్పోయింది.

కామ్రేడ్ పూనెం దస్రూ బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియా పుంబాడ్ గ్రామంలో పేద కోయ ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. తల్లి సన్‌కీ, తండ్రి మెసూమ్. 2వ తరగతి వరకూ చదివాడు. అది బలమైన విప్లవ గ్రామం కావడంతో ఉద్యమ ప్రభావంతో సంఘ కార్యకలాపాల్లో భాగమయ్యాడు. పూర్తికాలం కార్యకర్తగా రిట్రీట్ అయి నేషనల్ పార్క్ ఏరియాలో పనిచేశాడు. భూస్వాముల, పెత్తందార్ల ఆగడాలకు వ్యతిరేకంగానూ, ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసే చర్యలలోనూ పాల్గొన్నాడు. అతని సైనిక సామర్థ్యాన్ని చూసి పార్టీ అతనిని 2005లో కంపెనీ-2కు పంపింది. ఆ సమయంలోనే ప్రారంభమైన సల్వాజుడుం పాశవిక దాడిని చూసి ఏమాత్రం చలించకుండా, వర్గకసిని మరింతగా పెంపొందించుకొని చివరి ఊపిరి వరకూ వర్గపోరాటంలో పోరాడాలనే దృఢసంకల్పంతో ప్రతిఘటనలోకి దూకాడు. సైనిక చర్యలలో అనుభవం సంపాదిస్తూ అనతి కాలంలోనే సెక్షన్ కమాండర్‌గా ఎదిగాడు. తర్వాత కంపెనీ-3లో భాగమయ్యాడు.

కంపెనీ-2, 3లలో ఉన్న ఆరు సం॥ల కాలంలో అనేక ఆంబుష్‌లలో, ముఖాముఖీ జరిగిన ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నాడు. గంగలూరు సల్వాజుడుం శిబిరంపై చేసిన దాడిలో పోలీస్‌స్టేషన్‌కూ, శిబిరానికి మధ్య తన టీం మాటుగాచి కనీసం ఒక గంటసేపు పారామిలటరీ బలగాలు రాకుండా అడ్డుకుంది. ఇది కామ్రేడ్ దస్రూకు మొదటి అనుభవం. తర్వాత ఎన్ఎండిసిలోని జెలిటిన్ గొడౌన్‌పై నిర్వహించిన చారిత్రాత్మక దాడిలో ఎల్ఎంజి సహాయకుడిగా అతను పాల్గొన్నాడు. ఈ టీం టవర్‌పై ఉన్న బంకర్‌ను ధ్వంసం చేయడంలో ముఖ్యపాత్ర పోషించింది. గగన్‌పల్లి గ్రామంలో పోలీసుల, సల్వాజుడుం గూండాల విధ్వంసాన్ని అడ్డుకునేందుకు తన సెక్షన్‌తో వెళ్లి సాహసోపేతంగా దాడి చేసి తరిమికొట్టాడు. ఎర్రబోరు సల్వాజుడుం శిబిరం దాడిలో గుండాలకు మద్దతుగా పోలీసులు రాకుండా సమర్థవంతంగా తన బాధ్యతను నిర్వహించాడు. ఇదే విధంగా తాడిమెట్ల-1, తోంగూడెం, బట్టిగూడెం, బండ-2 తదితర ఆంబుష్‌లలో కూడా కామ్రేడ్ దస్రూ క్రియాశీలంగా పాల్గొన్నాడు. పెద్దసంఖ్యలో శత్రు బలగాలను నిర్మూలించి మిగిలినవారిని తరిమి కొట్టడంలో ముఖ్యపాత్ర పోషించాడు. మినప ఆంబుష్‌లో సైతం అత్యంత సాహసోపేతంగా తన సెక్షన్‌కు నేతృత్వం వహిస్తూ అడ్వాన్స్ చేయించాడు. అది శత్రు బలగాల దగ్గర వరకూ వెళ్లి దాడి చేసింది. ఈ క్రమంలో కామ్రేడ్ దస్రూ ఛాతీలో తూటా పడింది. ఈ విధంగా వెరుపెరుగని వీరుడిగా శత్రు గుండ్లకు గుండెను ఎదురొడ్డి పోరాడుతూ కామ్రేడ్ దస్రూ అమరుడయ్యాడు.

కామ్రేడ్ రింకూ (హిడ్మా) అమరుడయ్యేనాటికి 20 సం॥ల వయస్సు. కంపెనీ-3 కమాండర్ గార్డుగా పనిచేస్తున్నాడు. అతను దంతేవాడ జిల్లా కుంట ఏరియా గెర్‌పాడ్ గ్రామంలో ఒక పేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. తల్లి నంగీ, తండ్రి ఉంగా. 2006లో కుంట ప్రాంతంలో ప్రారంభమైన సల్వాజుడుం పాశవిక దాడిలో తన ఇల్లు, గ్రామం కూడా కాలిబూడిదయ్యాయి. తన అన్న కొడుకును చంపివేశారు. ఈ పాశవిక హత్యలు-అత్యాచారాల్ని కామ్రేడ్ రింకూ సహించలేకపోయాడు. అతను మొదట మిలీషియా చర్యలలో చురుగ్గా పాల్గొన్నాడు. రాత్రి-పగలు సెంట్రీ చేయడంలో ఎప్పుడూ వెనకాడేవాడు కాదు. సెంట్రీ చేసేటప్పుడు, గ్రామం చుట్టుపక్కల గస్తీ తిరిగేటప్పుడు అనేక సార్లు మిలీషియాపై ఫైరింగ్ కూడా జరిగింది. 2005లో ఈ గ్రామ మిలీషియా రోడ్డు పక్కన క్లేమోర్ పేల్చి ఒక సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌ను ఖతం చేసిన చర్యలో అతను కూడా ఉన్నాడు. ఆ విధంగా మిలీషియాలో ఉంటూనే పోరాట పద్ధతుల్ని నేర్చుకున్నాడు. 2006 జూన్‌లో అతను పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరాడు. కుంట ఎల్ఓఎస్‌లో కొంతకాలం పనిచేసి తర్వాత కంపెనీ-3లో భాగమయ్యాడు. 2007లో కంపెనీ-3 కమాండర్ గార్డుగా నియమించబడ్డాడు. వివిధ దాడులలో కమాండర్ ఇచ్చే ప్రతీ ఆదేశాన్ని వెంటనే ఇతర కమాండర్లకు, సెక్షన్లకు అందించేందుకు ప్రాణాలను లెక్కచేయకుండా రన్నర్‌గా పనిచేశాడు. కమాండర్ ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించేవాడు.

కామ్రేడ్ రింకూ పార్టీలో చేరి చదువు నేర్చుకున్నాడు. మూడున్నర యేళ్లలో కంపెనీ-3లో ఉండి అనేక ఎన్‌కౌంటర్లలో సాహసోపేతంగా పోరాడాడు. ఆసిర్‌గూడా, ఉర్పల్‌మెట్ట, తాడిమెట్ల-1, తోంగూడెం, బట్టిగూడెం, బండ-2 ఆంబుష్‌లలో పాల్గొన్నాడు. మినప ఆంబుష్‌లో ప్రజల్ని రక్షించడం కోసం తన రక్తాన్ని పారించాడు. ఈ ఆంబుష్‌లో అతను రన్నర్ బాధ్యత నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మరోవైపు నుంచి శత్రు అదనపు బలగాలు వచ్చి ఫ్లాంక్ అటాక్ చేశాయి. ఇందులో కామ్రేడ్స్ బాబు, దస్రూలు అమరులయ్యారు. వీరికి మద్దతుగా శత్రువు అడ్వాన్స్‌ను ఆపడం కోసం గెరిల్లా టీం ఒకటి ఫైరింగ్ చేస్తున్నది. ఈ ఫైరింగ్‌లో కొంతమంది పోలీసులు మట్టిగరిచారు. శత్రువు దూకుడుతనం తగ్గింది. మరణించిన పోలీసుల వద్ద ఆయుధాలు జప్తు చేసుకునేందుకు అడ్వాన్స్ అయిన టీంలో కామ్రేడ్ రింకూ కూడా ఉన్నాడు. జప్తు చేసుకుని వాపస్ వస్తున్న సమయంలో కామ్రేడ్ రింకూ శత్రు తూటా పడి అమరుడయ్యాడు. కామ్రేడ్ రింకూ సాదా-సీదా వ్యక్తి. అందరితో కలిసిపోతూ నిస్వార్థంగా పనిచేసే కామ్రేడ్ రింకూ చిన్న వయస్సులోనే విప్లవం కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడు. అతని జీవితం యువజనులందరికీ ప్రేరణగా నిలుస్తుంది.

## నాల్కో అమరులు కామ్రేడ్స్ కీర్తి, రాజు, రఘు, సుఖ్‌రాం

ఏఓబిలోని కోరాపుట్ జిల్లాలో 2009 ఏప్రిల్ 12న జరిగిన **నాల్కో రెయిడ్**‌లో నలుగురు వీర కిషోరాలు కామ్రేడ్స్ కీర్తి (రెండవ రీజనల్ కంపెనీ పిపిసిఎం), రాజు (ఎసిఎం-శ్రీకాకుళం డివిజన్ ) రఘు, సుఖ్‌రాం (రెండవ రీజనల్ కంపెనీ సభ్యులు) తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి యావత్ పార్టీ, పి.ఎల్.జి.ఎ. శ్రేణులకు ఆదర్శప్రాయంగా నిలిచారు.

కామ్రేడ్ కీర్తి (వర్గేష్, రూపాల్) బీజాపూర్ జిల్లా భైరంగఢ్ ఏరియా ఇరేపాల్ గ్రామంలో నిరుపేద ఆదివాసీ మాడవి కుటుంబంలో పుట్టాడు. చిన్న వయసులోనే విప్లవ రాజకీయాలతో ఆకర్షితుడై బాలల సంఘంలో

చేరాడు. తర్వాత డి.ఎ.కె.ఎం.ఎస్.లో చురుగ్గా పనిచేశాడు. తమ గ్రామంలో పెత్తందార్లకు వ్యతిరేకంగానూ, తునికాకు రేట్లను పెంచడం కోసం ప్రజలను కూడగట్టాడు. 1997-98లో మిర్తూల్ ఏరియాలో 'జన్ జాగరణ్' అభియాన్ పేరుతో సాగిన దాడికి వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు మిలిటెంట్‌గా కదిలించడంలో ముందున్నాడు. పెదం గ్రామంలో జన్‌జాగరణ్ నాయకుడిని ఖతం చేయడంలో ముందున్నాడు. 2002 మార్చిలో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరాడు. పోలీసులపై చేసిన అనేక దాడులలో సాహసోపేతంగా పాల్గొన్నాడు. 2005లో కర్రెమర్క ఆంబుష్‌లో అసాల్ట్ టీంలో పాల్గొన్నాడు. ఫాసిస్టు సల్వాజుడుం దాడికి వ్యతిరేకంగా ప్రజల్ని ప్రతిఘటనా పోరాటాలకు సిద్ధం చేశాడు. పొందుం, బోదిలి, తారుం, ధారంలలో సల్వాజుడుం నాయకులపై చేసిన దాడుల్లోనూ, ఎంతోమంది జుడుం గూండాలను నిర్మూలించడంలోనూ కామ్రేడ్ వర్గేష్ సాహసంగా పాల్గొన్నాడు. 2005 సెప్టెంబర్‌లో కంపెనీ-2కు మారాడు. 2006 ఫిబ్రవరిలో ఎన్.ఎం.డి.సి. ఘటనలో పై బంకర్‌ను ధ్వంసం చేసి దాడిని సఫలం చేయడంలో చురుకైన పాత్ర పోషించాడు. 2006 మేలో పిపిసిలోకి ప్రమోట్ అయ్యాడు. 2007 జూన్‌లో అరెస్టయి అనేక చిత్రహింసలను భరిస్తూ, పార్టీ రహస్యాల్ని కాపాడాడు. కామ్రేడ్ కీర్తి జైలులో వున్న కాలంలో ఖైదీల్లో రాజకీయ చైతన్యాన్ని పెంచాడు. 2007 డిసెంబర్‌లో దంతెవాడ జైలుబ్రేక్ ఘటనలో కామ్రేడ్ కీర్తి భూమిక ఎంతో సాహసికమైనది. జైలులోని ఖైదీలందరితో రహస్యంగా ప్లాన్ రూపొందించడంలో తన పాత్ర చురుకైనది. ఈ చర్య దేశంలోని విప్లవ ప్రజానీకాన్ని ఎంతో ఉత్సాహపరిచింది. తర్వాత సెంట్రల్ రీజనల్ కంపెనీ-2లో చేరి సెక్షన్ కమాండర్‌గా పని చేశాడు. నాల్కో (దామన్‌జోడి) దాడిలో కామ్రేడ్ కీర్తి అసాల్ట్ టీం కమాండర్‌గా ఒక సెంట్రీని ఖతం చేసి, మరొక అసాల్ట్ టీంకు మద్దతు వెళ్తున్న సమయంలో శత్రువు తూటా తగిలి అమరుడయ్యాడు. కామ్రేడ్ కీర్తిలో క్రమశిక్షణ, సూటిగా విమర్శించే గుణం, అందరితో కలిసిపోయే మనస్తత్వం వుండేది. పోలీసు చిత్రహింసల వల్ల ఆరోగ్యం దెబ్బతిన్నప్పటికీ, ఎంత కష్టమయిన పనినైనా ఇష్టంగా చేశాడు. సుదీర్ఘమయిన ప్రయాణంలో కూడా బరువులు మోసేవాడు. క్యాడర్ పట్ల ప్రేమగా వ్యవహరించేవాడు. మిలటరీ విషయాలను నేర్చుకునేందుకు నిరంతరం శ్రద్ధ కనపరిచేవాడు. కామ్రేడ్ కీర్తిలోని ఆదర్శాలను ఎత్తిపడుదాం.

కామ్రేడ్ రాజు (రాపోలు స్వామి) ఆంధ్రప్రదేశ్‌లోని నల్లగొండ జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెంలో నిరుపేద దళిత కుటుంబంలో పుట్టాడు. విప్లవోద్యమ ప్రభావంతో కామ్రేడ్ రాజు ఇంటర్మీడియట్ చదువుతూనే రహస్యంగా మిలీషియా చర్యల్లో చురుగ్గా పాల్గొన్నాడు. భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలు ఎగురవేయడం, బి.జె.పి మతోన్మాదులను విచారించి, వారికి దేహశుద్ధి చేయడం వంటి ఘటనలు కామ్రేడ్ స్వామి నాయకత్వంలో జరిగాయి. ఈ క్రమంలో ఒకసారి అరెస్టు అయ్యాడు. చర్చల సమయంలో ప్రజలను బహిరంగ సభలకు విస్తృతంగా కదిలించి, అనంతరం పూర్తికాలం కార్యకర్తగా విప్లవంలోకి అడుగు పెట్టాడు. రాష్ట్రకార్యదర్శి ప్రొటెక్షన్ ప్లటూన్‌లో సభ్యుడిగా పనిచేశాడు. పనుల రీత్యా బయటికి వెళ్ళి తిరిగి వచ్చే క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగి పార్టీ కాంటాక్టు తప్పిపోయినా, వున్నత చైతన్యంతో ఏదోలా పార్టీలోకి తిరిగి రాగలిగాడు. ఎన్‌కౌంటర్లలో నిబ్బరంగా నిలబడడం, శత్రువును ఎదుర్కోవడంలో మొదటి నుంచీ ధైర్యంగా వుండేవాడు.

కామ్రేడ్ రాజుకు మిలిటరీ రంగంలో, కమ్యూనికేషన్ రంగంలో మంచి ప్రావీణ్యం వుంది. దేశవ్యాప్తంగా ప్రభావం వేసిన ఆర్.ఉదయగిరి, నయాగఢ్ దాడుల్లో అసాల్ట్ బ్యాచ్‌లో వుండి దాడుల విజయానికి సాహసోపేతంగా పోరాడాడు. నయాగఢ్ రెయిడ్ అనంతరం గోసామా అడవుల్లో జరిగిన దాడిని హోరాహోరీ కాల్పులతో తిప్పికొట్టి శత్రువును నిర్మూలించడంలో మంచి పాత్ర పోషించాడు. ఉదయగిరి రెయిడ్ తర్వాత శ్రీకాకుళం-కోరాపుట్ జిల్లాల్లో కొండ బారిడి, నాగావళి, నారాయణపట్నం ఏరియాల్లో ఉద్యమాభివృద్ధికి కృషిచేశాడు. ప్రజల్లో సునాయసంగా కలిసిపోయి ప్రజలను వివిధ నిర్మాణాల్లోకి సంఘటితం చేశాడు. నాల్కో ఆపరేషన్‌లో తాను సభ్యుడిగా వున్న మూడవ అసాల్ట్ టీంపై శత్రువు కేంద్రీకరించి ఫైరింగ్ చేసినప్పటికీ ధైర్యంగా ముందుకు దూసుకుపోయాడు. ఫెన్సింగ్‌ను కత్తిరించి లోపలికి వెళ్లే ప్రయత్నంలో తూటాల వర్షంతో వళ్లంతా జల్లెడగా మారి కామ్రేడ్ రాజు నేలకొరిగాడు.

కామ్రేడ్ పూనెం సుక్రాం బీజాపూర్ జిల్లాలోని గంగలూరు ఏరియా మెట్టపాడు గ్రామంలో నిరుపేద కోయ ఆదివాసీ కుటుంబంలో జన్మించాడు. విప్లవోద్యమ ప్రభావంతో కామ్రేడ్ సుక్రాం చిన్ననాటే బాలల సంఘంలో చేరి అన్ని కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. సల్వాజుడుం పాశవిక దాడిలో కామ్రేడ్ సుక్రాం ఇల్లు కూడా తగులబడింది. ఇది తనలో వర్గకసిని రగిలింపజేసింది. సల్వాజుడుంను ఓడించడానికి మిలీషియాలో చేరి విల్లు చేతబట్టి 24 గంటలు సెంట్రీ, గస్తీలలో పాల్గొనేవాడు. గంగలూరు శిబిరంపై దాడి ఘటనలో పాల్గొన్నాడు. సల్వాజుడుం గూండాలను పట్టుకొని ప్రజాకోర్టులో విచారించి శిక్షించడంలో, దాడులకు వచ్చే పోలీసులను అడ్డుకోవడానికి సాగించే అనేక చికాకుపర్చే చర్యలలో చురుగ్గా పాల్గొన్నాడు. 2008 ఫిబ్రవరిలో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. తన ధైర్యసాహసాలు, చురుకుదనం, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే పట్టుదలను చూసి పార్టీ సి.ఆర్.సి. కంపెనీ-2కు పంపింది. 2008 జూన్‌లో జరిగిన బండ-2 ఆంబుష్‌లో, 2009లో ఒడిషాలోని మల్కన్‌గిరి జిల్లా గోవిందపల్లి ఏరియాలో సప్తధార ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గోవిందపల్లి ఔట్ పోస్టుపై చేసిన దాడి వంటి అనేక చర్యల్లో ముందు వరుసలో వున్నాడు. నాల్కో దాడిలో కామ్రేడ్ సుక్రాం రిజర్వు టీంలో వున్నాడు. జిలిటిన్ గోడౌన్‌ను తెరిచేందుకు కమాండర్ కాషన్‌తో కామ్రేడ్ సుక్రాం తన దగ్గర తుపాకీ లేకపోయినా శత్రువు రాపిడి ఫైర్ చేస్తున్నా, ప్రాణాన్ని లెక్క చేయకుండా గడ్డపార పట్టుకొని అడ్వాన్స్ అవుతున్న క్రమంలో గుండెకు శత్రువు తూటా తగిలి నేలకొరిగాడు. కామ్రేడ్ సుక్రాం సాహసిక వీరత్వం పి.ఎల్.జి.ఎ. శ్రేణులకు సదా ఆదర్శం.

కామ్రేడ్ రఘు (మంగు) బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియాలో చిన్నగొట్టోడు గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. విప్లవ రాజకీయాల ప్రభావంతో బాలల సంఘంలో చేరి, ప్రజాసంఘాలు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవాడు. 2006 డిసెంబర్‌లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. 2007 మేలో రీజినల్ కంపెనీకి బదిలీ చేశారు. అప్పటి నుంచి కంపెనీ నిర్వహించిన

కార్యక్రమాలన్నింటిలో పాల్గొన్నాడు.

ఎ.ఒ.బి.లో హైపవర్ కరెంట్ స్థంబాలను ధ్వంసం చేయడంలోనూ, కాంట్రాక్టర్ల, భూస్వాముల ఇండ్లపై దాడులు చేసి భూస్వాములను ఖతం చేయడం, వారి ఆస్తులను స్వాధీనం చేసుకొని ప్రజలకు పంపిణీ చేసిన చర్యల్లో, బైలడిల్ల నుండి విశాఖకు వెళ్లే ఎస్.ఆర్. పైప్‌లైన్‌ను ధ్వంసం చేసిన చర్యల్లో, ప్రచార క్యాంపెయిన్‌లలో, ఇంకా అనేక చర్యల్లో కామ్రేడ్ రఘు చాలా ఉత్సాహంగా పాల్గొన్నాడు. 2007 ఆగస్టు నుంచి కంపెనీ కమిస్సారైన కామ్రేడ్ సూర్యం (అమరుడు)కు గార్డుగా పనిచేశాడు. నయాగఢ్ రెయిడ్‌లో అసాల్ట్ గ్రూపులో వుండి పై బంకర్‌ను క్లియర్ చేసే బాధ్యతను నిర్వర్తించాడు. గోసామా పర్వతాల్లో జరిగిన హోరాహోరీ యుద్ధంలోను ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. 2008 మే నెలలో సి.ఆర్.సి. కంపెనీ-2కు బదిలీ అయ్యాడు. బండ-2, తేమెల్‌వాడ వంటి అనేక దాడుల్లో కామ్రేడ్ రఘు పాల్గొన్నాడు. కామ్రేడ్ రఘు 2007, 2008లో జరిగిన మిలటరీ శిక్షణలో పాల్గొని బహుమతులు పొందాడు. కమ్యూనికేషన్ టెక్నిక్స్‌ను నేర్చుకుని కంపెనీ చేపట్టిన అంబుష్‌లల్లో స్కౌట్ టీం బాధ్యతలు నిర్వహించాడు. కామ్రేడ్ రఘు ప్రజలతో, తోటి సహచర కామ్రేడ్స్‌తో ప్రేమగా కలిసిమెలసి వుంటూ వారి అభిమానాన్ని చూరగొన్నాడు. తోటి కామ్రేడ్స్ తప్పులను నిర్మొహమాటంగా విమర్శించేవాడు. నాల్కో రెయిడ్‌లో మొదటి అసాల్ట్ గ్రూపులో వున్నాడు. పై బంకర్‌ను క్లియర్ చేస్తూ కొంతమంది పోలీసులను నిర్మూలించి మరి కొందరిని సరెండర్ చేసుకున్నారు. రాపిడి ఫైరింగ్‌తో అడ్వాన్స్ అవుతున్న క్రమంలో కామ్రేడ్ రఘు తలకు తూటా తగిలి నేలకొరిగాడు. కామ్రేడ్ రఘులోని పట్టుదల, విశాల మనస్తత్వం, ధైర్య సాహసాలు, చూపుల్లో చురుకుదనం, చేతల్లో సూటిదనం లాంటి ఆదర్శాలను ఎత్తిపడదాం.

## మాడెక్ అమరుడు కామ్రేడ్ లోకేష్

దండకారణ్యంలోని దర్భ డివిజన్‌లో 2009 ఏప్రిల్ 16న జరిగిన **మాడెక్ అంబుష్‌**లో ఎల్‌జిఎస్ కమాండర్ కామ్రేడ్ లోకేష్ అమరుడయ్యాడు. కామ్రేడ్ లోకేష్ (విక్రమ్, తాతి సోము) బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియా గొడ్ల పూస్‌నార్ గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబం తాతి బుచ్చి, లక్మూల సంతానం. అతను అమరుడయ్యే నాటికి 25 సం॥లు. చిన్ననాటే తల్లిదండ్రులతో పాటు విప్లవ సభలకు, సమావేశాలకు వెళ్లేవాడు. దళం పాడిన పాటల్ని ఆలాపన చేసేవాడు. స్కూల్‌లో, ఇంటి వద్ద పశువులు కాస్తున్నప్పుడూ పిల్లలంతా పోగయ్యి విప్లవ గీతాలు పాడుకునేవాళ్లు. పెద్దయి పిఎల్‌జిఏలో చేరాలని కలలు కనేవాడు. స్కూల్‌లో 5వ తరగతి వరకూ చదువుకున్నాడు. గ్రామంలో డిఏకెఎంఎస్‌లో చేరి ఉద్యమంలో భాగమయ్యాడు. 2003 ఏప్రిల్‌లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. సిఎన్‌ఎంలో సభ్యుడిగా ఉంటూ తన ఆటపాటలతో ప్రజల్ని ఎంతో ఉత్సాహపరిచేవాడు. 2004లో మద్దేడ్ ఏరియాలో విద్యార్థి ఆర్గనైజర్‌గా పనిచేశాడు. విద్యార్థి సమస్యలపై విద్యార్థులకు పోరాడే స్ఫూర్తిని కల్పించాడు. సల్వాజుడుం పాశవిక దాడి ప్రారంభమైనప్పటి నుంచి ప్రజలకు అండగా ఉండి శత్రువుపై దాడులలో ధైర్యంగా పాల్గొనేవాడు. స్కూళ్లు పారా మిలటరీ బలగాల క్యాంపులుగా మారినప్పటికీ విద్యార్థుల మధ్య తన పనిని కొనసాగించాడు. 2006 నుంచి దర్భ డివిజన్‌లోని మలింగేర్ దళంలో సభ్యుడయ్యాడు. రాజకీయంగా ఎదుగుతున్న క్రమంలో 2007లో బూబీట్రాప్ ప్రమాదంలో కామ్రేడ్ జగ్గు అమరుడు కాగా లోకేష్ తీవ్రంగా గాయపడ్డాడు. త్వరలోనే కోరుకొని తిరిగి పోరాటంలోకి దూకాడు. ఏరియా కమిటీ సభ్యుడిగా ఎదిగి ఎల్‌జిఎస్ డిప్యూటీ కమాండర్, 2008 మార్చిలో ఎల్‌జిఎస్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అప్పటి నుంచి మాడెక్ అంబుష్ వరకూ తన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించాడు. మొదటి నుంచి మిలటరీ రంగంలో ఆసక్తి ఉన్న కామ్రేడ్ లోకేష్ ఆరన్‌పూర్ పోలీస్ క్యాంపుపై దాడి, పాల్‌నార్-ఆరన్‌పూర్ అంబుష్ వంటి చర్యలలో సాహసోపేతంగా పాల్గొన్నాడు. ఏరియా కమాండర్-ఇన్-చీఫ్‌గా మలింగేర్ ఏరియాలో మిలీషియాను సంఘటితం చేయడంలో, సాయుధం చేయడంలో, వారికి శిక్షణ ఇవ్వడంలో, ప్రజాయుద్ధంలో భాగం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. ఆరన్‌పూర్, పాల్‌నార్, కిరందుల్ పోలీస్‌స్టేషన్లు, క్యాంపుల నుంచి గస్తీకి వచ్చే పోలీసులపై దాడులు చేసే విధంగా మిలీషియాను ప్రేరేపించేవాడు. మిలీషియాతో కలిసి అనేక చర్యలలో పాల్గొన్నాడు. 2008 ఏప్రిల్‌లో వందలాది ప్రజా మిలీషియాను, భూంకాల్ మిలీషియాను, ప్రజలను సమీకరించి దళారీ పెట్టుబడిదారీ కంపెనీ ఎస్ఆర్‌కి చెందిన 71 వాహనాల్ని ధ్వంసం చేయడంలో ప్రముఖ భూమిక వహించాడు. దీనితో ఎస్ఆర్ కంపెనీ 10 కోట్ల రూ॥ల నష్టపోయింది. మిలీషియా సభ్యులను రాజకీయంగా చైతన్యపరిచి పూర్తికాలం కార్యకర్తలుగా పిఎల్‌జిఏలో చేర్చుకునేందుకు కృషి చేశాడు. కొత్త రిక్రూట్లకు శిక్షణ ఇచ్చాడు. అనేక సభలకు, కార్యక్రమాలకు అవసరమైన రక్షణ బాధ్యతలను స్వయంగా చూసేవాడు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మాడెక్ గ్రామం వద్ద పిఎల్‌జిఏ నిర్వహించిన అంబుష్‌లో కామ్రేడ్ లోకేష్ శత్రువుతో ధైర్యంగా పోరాడుతూ అమరుడయ్యాడు.

## మూర్తియా పహాడ్ అమరులు కామ్రేడ్స్ నగీనా, దినేష్

ఝార్ఖండ్‌లోని హజారీబాగ్ జిల్లాలో 2009 మే 24న జరిగిన **మూర్తియా పహాడ్ పోరాటం**లో కామ్రేడ్స్ నగీనా, దినేష్‌లు అమరులయ్యారు.

## లహెరి అమరుడు కామ్రేడ్ మంగేష్

దండకారణ్యంలోని గడ్చిరోలి జిల్లాలో 2009 అక్టోబర్ 8న జరిగిన **లహెరి అంబుష్‌**లో డివిజనల్ కమాండర్-ఇన్-చీఫ్ కామ్రేడ్ మంగేష్ అమరుడయ్యాడు. కామ్రేడ్ మంగేష్ మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అహిరి తహసీల్‌లో విప్లవ కేంద్రమైన అర్కపల్లి గ్రామంలో రాజగోండు ఆదివాసీ కుటుంబంలో 1984లో కామ్రేడ్ మంగేష్ (సడ్మెక్ సాయినాథ్) పుట్టాడు. అమరుడయ్యేనాటికి అతనికి 25 సం॥లు. విప్లవ గీతాలు, పోరాట కథలతో అతని బాల్యం గడిచింది. 15 యేళ్ల వయస్సులోనే పూర్తికాలం కార్యకర్తగా తన తండ్రి కమాండర్ బాధ్యతలు నిర్వహిస్తున్న దళంలో చేరిపోయాడు. తల్లిదండ్రులిద్దరూ విప్లవ కార్యకర్తలు కావడం, తల్లి అనారోగ్యంతో అకాల మరణం చెందడం వల్ల ఇంటి వద్ద అతనిని చదివించేవారు లేకపోయారు. 2000 సం॥లో జిల్లాలోని మొదటి ఎల్‌జిఎస్ సభ్యుడయ్యాడు. తర్వాత కేంద్రకమిటీ సభ్యుని గార్డుగా పనిచేశాడు. సిసి కామ్రేడ్‌తో పాటు మొత్తం దండకారణ్యమే కాక, ఉ

త్తర తెలంగాణ, ఏఓబి ప్రాంతాలలో అతను ఎంతో ఆనందంగా తిరిగాడు. 2003లో సిఆర్‌బి దళంలో డిప్యూటీ కమాండర్ అయ్యాడు.

తన రాజకీయ స్థాయి పెరుగుతున్న క్రమంలో 2005లో తిరిగి గడ్చిరోలి డివిజన్‌కు వెళ్లాడు. అక్కడ అతనికి తనకు ఎంతో ఇష్టమైన సైనిక రంగ బాధ్యతల్ని అప్పగించారు. ప్లాటూన్-7లో సెక్షన్ కమాండర్ అయ్యాడు. కొద్ది కాలంలోనే బస్తర్‌లో పాశవిక సల్వాజుడుం దాడి ప్రారంభం అయ్యింది. గడ్చిరోలికి ఆనుకొని ఉన్న నేషనల్ పార్క్ ఏరియాలో అస్తవ్యస్తమవుతున్న ప్రజలను చూసి ప్లాటూన్-7 తన సరిహద్దులను దాటి చొరవతో వారికి సహాయం చేసింది. ఆ భయానక వాతావరణంలో ఈ ప్లాటూన్ సుమారు మూడు నెలల పాటు ప్రజలకు అండగా నిలిచింది. ఈ క్రమంలో కామ్రేడ్ మంగేష్ ఎంతో మంచి అనుభవాన్ని గడించాడు. 2006 ఆరంభంలో అహిరి ప్రాంతంలో పార్టీ నాయకత్వంలో కొందరు ఉద్యమానికి వెన్నుజూపి పారిపోగా, అక్కడి పార్టీ బాధ్యతల్ని కామ్రేడ్ మంగేష్ చేపట్టాల్సి వచ్చింది. ఆర్గనైజేషన్ రంగంలో తనకు ఏమీ అనుభవం లేకపోయినా, పార్టీ అప్పగించిన బాధ్యతను స్వీకరించేందుకు సిద్ధమయ్యాడు. 2008 అక్టోబర్‌లో డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. పదేళ్ల విప్లవ ప్రస్థానంలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ కామ్రేడ్ మంగేష్ డివిజనల్ కమాండర్-ఇన్-చీఫ్‌గా ఎదిగాడు. పిఎల్‌జిఏ సభ్యుడిగా, కమాండర్‌గా అతను అనేక ముఖ్యమైన దాడుల్లో పాల్గొన్నాడు. 2006లో సి-60 కమాండోలను తరిమికొట్టి కాసంపల్లి ఆంబుష్‌లో కామ్రేడ్ మంగేష్ పాల్గొన్నాడు. అయితే ఈ దాడిలో తనకు ఎంతో ఆప్యాయమైన కామ్రేడ్ లాల్సూ అమరుడవ్వడం కామ్రేడ్ మంగేష్‌ను ఎంతగా కలిచివేసిందో, అంతే బాధ్యతగా ఆ అమరుని ఆశయాల్ని పరిపూర్తి చేయడం కోసం తన ప్లాటూన్‌కు నాయకత్వం వహించాడు. 2008 చివర్లో జారవాడ ఆంబుష్‌లో ధైర్యంగా పాల్గొన్నాడు. 2009 అక్టోబర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ సందర్భంగా నిర్వహించిన ప్రతిఘటనా కార్యక్రమాల్లో అతను ఉత్సాహంగా పాల్గొన్నాడు. ఈ క్రమంలో లహెరి సమీపంలో పెద్ద ఆంబుష్‌లో పాల్గొన్నాడు. అది ఆయన చివరి పోరాటం అయ్యింది. ఈ ఆంబుష్‌లో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆంబుష్ విజయవంతమవుతున్న సమయంలో శత్రు తూటా పడి అమరుడయ్యాడు. అతని అమరత్వంతో సహచర కామ్రేడ్స్‌లో కసి మరింతగా పెరిగింది. సుమారు 4 గంటల పాటు కొట్లాడి ఆ ఆంబుష్‌ను విజయవంతం చేశారు. ఆయన అమరత్వం దండకారణ్య ఉద్యమానికి, ప్రత్యేకించి గడ్చిరోలి జిల్లాకు తీరని లోటు.

## దైగూడ వీరనారి కామ్రేడ్ మంగ్లి

ఏఓబిలో కోరాపుట్ డివిజన్‌లో 2009 డిసెంబర్ 24న జరిగిన **దైగూడ ఆంబుష్**‌లో కామ్రేడ్ మంగ్లి (సిఆర్‌సి కంపెనీ-1) నేలకొరిగింది.

కామ్రేడ్ మంగ్లి ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా అంతగఢ్ తహసీల్ కేశ్‌కల్ ఏరియాలోని కొంగెర గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టింది. ఏడవ తరగతి వరకూ చదువుకుంది. చదువు మానేసిన తర్వాత ఆమె దళం పరిచయాల్లోకి వచ్చి 2004లో 16 ఏళ్ల వయసులో దళంలో భర్తీ అయింది. ఒక సంవత్సరం తర్వాత 2005లో ఆయుధాల తయారీ విభాగానికి, 2006లో ఉత్తర బస్తర్ డివిజన్‌లోని బార్దా దళానికి బదిలీ అయింది. 2007 మే నెలలో సిఆర్‌సికి చెందిన ఒకటవ కంపెనీలో సభ్యురాలైంది. అప్పటి నుంచి అమరత్వం వరకూ కంపెనీ నిర్వహించిన అనేక మిలటరీ చర్యలలో పాల్గొంది. చారిత్రాత్మక నయాగఢ్ రెయిడ్ కోసం 2007 నవంబర్ నెలలోనే నాగావళి నది దాటి కోరాపుట్-శ్రీకాకుళం డివిజన్ మీదుగా నయాగఢ్ వరకూ పిఎల్‌జిఏ చేసిన సుదీర్ఘ ప్రయాణంలో కామ్రేడ్ మంగ్లి వుండింది. భాష తెలియక పోయినా కుయి ప్రజలతో కలిసి పోతూ కొండలు, గుట్టలు, నదులు దాటుతూ స్ఫూర్తినీ, పట్టుదలనూ ప్రదర్శించిందామె. నయాగఢ్ దాడిలోనూ, రిట్రీట్ సమయంలో గొసామా వద్ద శత్రువుతో హెూరాహెూరీగా తలపడిన పోరులోనూ ఆమె పాల్గొని ధైర్య సాహసాలను ప్రదర్శించింది. రెండు తుపాకులను భుజానికి వేసుకొని, కిట్‌నిండా తూటాలు నింపుకొని నయాగఢ్ నుండి శబరి నది వరకూ ప్రయాణించిందామె. 2008లో గునుకురాయి ఆంబుష్‌లో కామ్రేడ్ మంగ్లి పాల్గొంది. అందులో కంపెనీ కమాండర్ కామ్రేడ్ రణదేవ్ తీవ్రంగా గాయపడగా అతనిని కాపాడడం కోసం శత్రు రాపిడ్ ఫైరింగ్‌లో సైతం ఆమె ధైర్యంగా అడ్వాన్స్ అయింది. ఆ సమయంలో ఆమెకు కూడా తూటా తగిలింది. అయితే ఆమె త్వరగానే కోలుకొని మళ్లీ యుద్ధ రంగంలోకి దూకింది. తర్వాత చారిత్రక బలిమెల ఆంబుష్‌లో పాల్గొంది. 2009లో మళ్లీ నయాగఢ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ డంప్ చేసిన తుపాకులను ఎంతో ప్రయాసకు ఓర్చి మోసుకువచ్చిన టీంలో కామ్రేడ్ మంగ్లి వుంది. 2009 డిసెంబర్ 24న నారాయణపట్నా ప్రాంతంలో దైగూడ వద్ద జరిగిన ఆంబుష్‌లో శత్రువుతో పోరాడుతున్నప్పుడు శత్రు తూటా తగిలి అమరురాలైంది. పీడిత ప్రజల విముక్తి కోసం చిరునవ్వుతో తన జీవితాన్ని అర్పించిన కామ్రేడ్ మంగ్లి పిఎల్‌జిఏకు ఆదర్శం. నేడు ఆమె ఎర్ర నక్షత్రం వలె వెలిగిపోతూ మనందరికీ దారి చూపుతోంది. ఆ దారిలో మనం దృఢంగా నడుద్దాం.

## సిల్దా రెయిడ్ అమరులు సుసేన్ మహతో, విజయ్, చందన్, సూర్యా, సుజీత్ సొరేన్

పశ్చిమ బెంగాల్‌లో 2010 ఫిబ్రవరి 15న జరిగిన **సిల్దా రెయిడ్**‌లో సాహసికంగా పోరాడుతూ ఐదుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. ఇందులో లాల్‌గఢ్ ప్రాంతంలోని ధర్మపూర్ ఏరియా కమాండర్, ఏసిఎం కామ్రేడ్ సుసేన్ మహతో, పార్టీ మరియు పిఎల్‌జిఏ సభ్యులు కామ్రేడ్స్ విజయ్ (సిద్ధ హన్‌స్దా), చందన్ (విద్యా కిస్కూ), పిఎల్‌జిఏ సభ్యులు కామ్రేడ్స్ సూర్యా (ఠాకూర్‌దాస్ ముర్మూ), సుజీత్ సొరేన్‌లు అమరులయ్యారు.

## ముకురం-తాడిమెట్ల అమరులు కామ్రేడ్స్ రుక్మతి, వాగాల్, విజ్జాల్, ఇంగాల్, రాజు, మంగు, రాంలాల్, రతన్

దండకారణ్యంలో 2010 ఏప్రిల్ 6న దేశాన్ని కుదిపివేసిన **చారిత్రాత్మక ముకురం-తాడిమెట్ల ఆపరేషన్**‌లో బస్తర్ భూమి పుత్రికలు-పుత్రులు 8మంది వీర పిఎల్‌జిఏ గెరిల్లా యోధులు (సెక్షన్ కమాండర్లు కామ్రేడ్స్ రుక్మతి, వాగాల్, సెక్షన్ డిప్యూటీలు కామ్రేడ్స్ విజ్జాల్, ఇంగాల్, సభ్యులు కామ్రేడ్స్ రాజు, మంగు, రాంలాల్, రతన్)

తమ అమ్మూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు.

కామ్రేడ్ మాడివి రుక్మతి బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్కు ఏరియా ఫర్సగఢ్ పంచాయితికి చెందిన ముకరం గ్రామంలో నిరుపేద బంజారా ఆదివాసి రైతు కుటుంబం మాడివి చంపా, మంగు దంపతులకు పుట్టింది. అమరత్వం చెందేనాటికి ఆమె వయస్సు 28 సం॥లు. విప్లవోద్యమ ప్రభావంతో గ్రామంలో కె.ఎ.ఎం.ఎస్.లో సభ్యురాలైంది. మహిళలపై పితృస్వామ్యం అణచివేత, రీతి రివాజుల పేర మహిళలపై జరుగుతున్న పీడన, దోపిడీ గురించి తెలుసుకుంది. 2004 ఫిబ్రవరిలో పి.ఎల్.జి.ఎ.లో భర్తీ అయింది. 2005 జూన్‌లో సల్వాజుడుంకు వ్యతిరేకంగా పోరాటంలో పాలుపంచుకుంది. 2005 అక్టోబర్ నుండి ప్రధాన బలగాలలో చేరి ఎన్.ఎం.డి.సి. జెలిటిన్ గొడౌన్‌పై దాడి, ముర్కినార్, ఉర్పల్‌మెట్ట, తోంగుడెం, బట్టుగూడెం, తాడిమెట్ల లాంటి అనేక సైనిక దాడుల్లో సాహసికంగా పోరాడింది. 2009 నుండి సెక్షన్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టింది. ఈ ఆంబుష్‌లో శత్రువును మట్టికరిపిస్తూ, ఆయుధాలు సీజింగ్ చేసుకుంటున్న క్రమంలో శత్రువు గ్రేనేడ్ పేలి తీవ్రంగా గాయపడి అసువులు బాసింది. ఆదర్శవంతమైన వీరనారి కామ్రేడ్ రుక్మతి.

పొడియం వాగా దక్షిణ బస్తర్ డివిజన్ (దంతెవాడ జిల్లా) కొంట బ్లాక్‌లోని రేగడిగట్ట గ్రామంలో మధ్యతరగతి కోయ ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. అమరత్వం చెందేనాటికి అతని వయస్సు 23 సం॥లు. చిన్ననాటి నుండి విప్లవ రాజకీయాలతో వుత్తేజితమై డి.ఎ.కె.ఎం.ఎస్., ప్రజా మిలీషియాలో చురుగ్గా పాల్గొన్నాడు. 2006లో పూర్తికాలం విప్లవ కార్యకర్తగా పి.ఎల్.జి.ఎ.లో భర్తీ అయ్యాడు. కొన్ని రోజులు కుంట ఏరియాలో ఎల్.జి.ఎస్., ప్లాటూన్‌లలో పని చేశాడు. 2009 ఫిబ్రవరిలో పిఎల్‌జిఏ కంపెనీ–3లో సభ్యుడుగా చేరాడు. కామ్రేడ్ వాగా మిజో, నాగా బలగాలపై చేసిన దాడుల్లో, అలాగే పాలోడి, సింగన్‌మడుగు, తోడ్క, పరాల్‌నార్ దాడుల్లో సాహసంగా శత్రువుతో పోరాడాడు. ఇటీవలనే సెక్షన్ కమాండర్‌గా ప్రమోట్ అయ్యాడు. ముకరం ఆంబుష్‌లో శత్రువుతో హెూరా హెూరిగా పోరాడుతూ పీడిత ప్రజల కోసం తన ప్రాణాలర్పించాడు.

కామ్రేడ్ విజ్జా (ఉర్ఫ సుద్రు) బీజాపూర్ జిల్లాలోని అల్వూరు పంచాయితిలోని పాంమ్రా గ్రామంలో పేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. అమరత్వం చెందేనాటికి అతని వయస్సు 25 సం॥లు. ఈ ప్రాంతంలో సల్వాజుడుంకు వ్యతిరేకంగా భూంకాల్ మిలీషియాలో చురుగ్గా పాల్గొన్నాడు. 2006 జనవరిలో పి.ఎల్.జి.ఎ.లో పూర్తికాలం సభ్యునిగా చేరాడు. 2006 చివర్లో కంపెనీ–3కి బదిలీ అయ్యాడు. క్రమశిక్షణాయుతమైన పి.ఎల్.జి.ఎ. సభ్యుడిగా వుంటూ, పార్టీ కమిటీల విశ్వాసాన్ని పొందాడు. సెక్షన్ డిప్యూటీ కమాండర్‌గా బాధ్యలు చేపట్టారు. గత మూడున్నర సంవత్సరాలలో శత్రువుపై జరిపిన ఉర్పల్‌మెట్ట, తాడిమెట్ల, బట్టిగూడెం, తోంగ్‌గూడెం, పాలోడి దాడులలో పాల్గొన్నాడు. ముకరం ఆంబుష్‌లో సెక్షన్ డిప్యూటీగా శత్రువుతో హెూరాహెూరీగా పోరాడుతూ నేలకొరిగాడు.

కామ్రేడ్ సోడి ఇంగా దంతేవాడ జిల్లా కుంట బ్లాక్ కిష్టారం ఏరియాలోని బూటాల్ కర్రిగుండం గ్రామంలో నిరుపేద కోయ ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. అమరత్వం చెందేనాటికి అతని వయస్సు 22 సం॥లు. విప్లవ కుటుంబంలో పెరిగినందున చిన్ననాటే విప్లవోద్యమ భావాలతో ప్రభావితమైనాడు. మిలీషియాలో చురుగ్గా పనిచేశాడు. సల్వాజుడుం గూండాలను, ఆంధ్ర గ్రేహౌండ్స్ బలగాలను ఎదుర్కోవడంలో సాహసంగా ముందుండేవాడు. 2006 ప్రారంభంలో పూర్తికాలం కార్యకర్తగా విప్లవోద్యమంలో చేరాడు. 2007లో కంపెనీ–3లో చేరి క్రమశిక్షణాయుతమైన గెరిల్లా యోధునిగా ఎదిగాడు. గత సంవత్సరం సెక్షన్ డిప్యూటీ బాధ్యతలు చేపట్టాడు. అనేక దాడుల్లో శత్రువుతో వీరోచితంగా పోరాడాడు. ముకరం ఆంబుష్‌ను ప్రారంభిస్తూ శత్రువును కిల్లింగ్ జోన్‌కు తరుముతున్న క్రమంలో క్లోజ్‌డ్ క్వార్టర్ బ్యాటిల్‌లో వీరమరణం పొందాడు.

కామ్రేడ్ సల్వం రామా దంతేవాడ జిల్లాలోని జేగుర్‌గొండ ప్రాంతం మొర్రుపల్లి గ్రామంలో నిరుపేద కోయ ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. అమరత్వం చెందేనాటికి అతని వయస్సు 26 సం॥లు. యుక్త వయస్సు రాగానే డి.ఎ.కె.ఎం.ఎస్.లో చేరి సంగ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. మిలీషియాలో కూడా పని చేశాడు. 2007లో పూర్తికాలం కార్యకర్తగా పి.ఎల్.జి.ఎ.లో చేరాడు. 2008లో కంపెనీ–3లో సభ్యునిగా వుంటూ నిజాయితీగా, కమ్యూనిస్టు యోధుడుగా ఎదిగాడు. గత రెండేళ్లలో ప్రధాన బలగాలు చేసిన అనేక దాడులలో తన బాధ్యతలను నిర్వహించాడు. ముకరం ఆంబుష్‌లో తీవ్రంగా గాయపడి, తన గ్రామం మొర్రుపల్లి తరలించిన పిదప తన నాలుగేళ్ల పసిపాపను దగ్గరగా తీసుకొని "విప్లవోద్యమంలో చేరి దోపిడీవర్గాలను రూపుమాపడానికి మీరందరూ నాలాగే పోరాడాలి" అని పిలుపునిస్తూ పి.ఎల్.జి.ఎ. జిందాబాద్ అని నినాదాలు ఇస్తూ అంతిమ శ్వాస విడిచాడు.

కామ్రేడ్ ఉండామి రాజు బీజాపూర్ జిల్లాలోని ఊసూర్ బ్లాక్ కొండపల్లి గ్రామంలో మధ్యతరగతి ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టాడు. అమరత్వం చెందేనాటికి అతని వయస్సు 23 సం॥లు. విప్లవ కార్యకలాపాలతో ఉత్తేజితుడై సంగం, మిలీషియా కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. 2006లో పి.ఎల్.జి.ఎ.లో భర్తీ అయ్యాడు. 2008 మధ్యలో రీజనల్ కంపెనీ–2లో సభ్యుడిగా బదిలీ అయ్యాడు. బండా ఆంబుష్, దామన్‌జోడి రెయిడ్‌లలో సాహసంగా పోరాడాడు. ముకరం ఆంబుష్‌లో శత్రువును చుట్టుముడుతూ చాలా దగ్గరగా పోరాడుతున్న క్రమంలో నేలకొరిగాడు. కామ్రేడ్ రాజు తనతోటి సభ్యులతో ఆప్యాయంగా వుంటూ, అందరి మన్ననలను పొందాడు.

కామ్రేడ్ మడ్కం మంగు బీజాపూర్ జిల్లాలోని ఊసూర్ బ్లాక్ రేంగమ్ గ్రామంలో నిరుపేద కోయ ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. అమరత్వం చెందేనాటికి అతని వయస్సు 23 సం॥లు. 18 సంవత్సరాల వయసులో డి.ఎ.కె.ఎం.ఎస్., మిలీషియాలో చేరి చురుగ్గా పనిచేశాడు. 5వ తరగతి వరకు చదువుకున్నాడు. 2006లో పూర్తికాలం కార్యకర్తగా పి.ఎల్.జి.ఎ.లో భర్తీ అయ్యాడు. 2008లో రీజనల్ కంపెనీ–2లోకి బదిలీ అయి, బండ ఆంబుష్‌లో, దామన్‌జోడి లాంటి రెయిడ్‌లలో పాల్గొన్నాడు. కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్చుకుంటూ ఎదుగుతున్నాడు. ముకరం ఆంబుష్‌లో శత్రువుతో పోరాడుతూ అమరుడయ్యాడు.

కామ్రేడ్ పొడియం రతన్ బీజాపూర్ జిల్లాలోని భైరంగఢ్ బ్లాక్ ఇంద్రావతి ఏరియాలో జాడ్క గ్రామంలో పేద కోయ ఆదివాసీ

కుటుంబంలో పుట్టాడు. అమరత్వం చెందేనాటికి అతని వయస్సు 25 సం॥లు. 18 సంవత్సరాల వయసులో డి.ఎ.కె.ఎం.ఎస్., మిలీషియాలో చేరి చురుగ్గా పనిచేశాడు. సల్వాజుడుంకు వ్యతిరేకంగా పోరాటంలో వున్నాడు. 2005 చివరిలో పూర్తికాలం కార్యకర్తగా పి.ఎల్.జి.ఎ.లో చేరాడు. 2007లో రీజనల్ కంపెనీ-1లోకి బదిలీ అయ్యాడు. నయాగఢ్, దామన్‌జోడి, బండ దాడుల్లో సాహసంగా పాల్గొన్నాడు. క్రమశిక్షణాయుతంగా వుంటూ సీనియర్ పార్టీ సభ్యునిగా వుంటూ అందరి మన్ననలను పొందాడు. శత్రువుతో హోరా హోరిగా పోరాడుతూ వీర మరణం పొందాడు.

## మమాయిల్ అమరుడు కామ్రేడ్ దేవిడ్ మహతో

ఝార్ఖండ్‌లోని పశ్చిమసింఘ్‌భూం జిల్లాలో 2010 జూన్ 12న జరిగిన **మమాయిల్ పోరాటం**లో జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ దేవిడ్ మహతో అమరుడయ్యాడు.

## కొంగెర అమరులు కామ్రేడ్స్ బండు, శంకర్, రమేష్

దండకారణ్యంలో 2010 జూన్ 29న జరిగిన **కొంగెర ఆపర్చ్యునిటీ ఆంబుష్**లో కంపెనీ-1 కమిటీ సభ్యుడు కామ్రేడ్ బండు, కంపెనీ-6 కమిటీ సభ్యుడు కామ్రేడ్ శంకర్, సెక్షన్ కమాండర్ (ఎల్ఎంజి మ్యాన్) కామ్రేడ్ రమేష్ అమరులయ్యారు.

కామ్రేడ్ బండు (బార్సూ కోర్సా) 26 సంవత్సరాల యువకుడు. మాడ్ పర్వతాల్లో నారాయణపూర్ జిల్లా ఓర్ఛా బ్లాకు కాకూర్ గ్రామంలో ఆదివాసీ మాడియా తెగలో పుట్టాడు. గెరిల్లా దళాల ప్రభావంతో విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యాడు. 16 యేళ్ల వయస్సులోనే 1999 జులైలో పూర్తికాలం కార్యకర్తగా పిఎల్‌జిఏలో చేరాడు. మొదట పరాల్‌కోట దళంలో సభ్యుడుగా వున్నాడు. తర్వాత మాడ్ డివిజన్ సిఎన్ఎం దళంలో సభ్యుడిగా పనిచేశాడు. 2002లో ఎస్‌జడ్‌సి ప్రత్యేక దళంలో సభ్యుడిగా, తర్వాత డిప్యూటీ కమాండర్‌గా అయ్యాడు. బండుకు ప్రతి విషయం గురించి తెలుసుకోవాలనే జిజ్ఞాస, అర్థం చేసుకునే సామర్థ్యం ఉండేవి.

2004 జులైలో దండకారణ్యంలో మొదటిసారి ఏర్పాటు చేసిన పిఎల్‌జిఏ కంపెనీ-1లో సెక్షన్ కమాండర్ బాధ్యతల్ని చేపట్టాడు. అప్పటి నుంచి తన అమరత్వం వరకూ, ఆరు సంవత్సరాల్లో, తన విప్లవ జీవితం కంపెనీ-1లోనే గడిచింది. నేర్చుకోవడం, అర్థం చేసుకోవడం, తోటి కామ్రేడ్స్‌కు అర్థం చేయించటంలో కామ్రేడ్ బండు కంపెనీ-1లో అందరి నోట్లో నాలికయ్యాడు. పిఎల్‌జిఏ క్రమశిక్షణను పాటించడం, కష్టపడి పనిచేయడం, పోరాటంలో వీరత్వాన్ని ప్రదర్శించడం, తోటి కామ్రేడ్స్‌తో నమ్రతతో మెలగడం - ఈ గుణాలను చూసి కామ్రేడ్ బండుకు ప్రమోషన్లు కూడా లభించాయి. మొదట తనకు ప్లాటూన్ డిప్యూటీ కమాండర్‌గా, తర్వాత ప్లాటూన్ కమాండర్‌గా, ప్లాటూన్ కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చి 2008 సెప్టెంబర్‌లో కంపెనీ పార్టీ కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ విధంగా తక్కువ వయస్సులోనే ఉన్నతస్థాయి బాధ్యతల వైపుగా పురోగమిస్తున్న తరుణంలోనే కామ్రేడ్ బండు అమరత్వం, ప్రత్యేకించి సైనికరంగానికి పెద్ద నష్టం. కామ్రేడ్ బండు అనేక ఆంబుష్‌ల్లో, రెయిడ్లలో పాల్గొన్నాడు. సన్నగా, బలహీనమైన శరీరం కలిగిన కామ్రేడ్ బండు సైనిక చర్యల్లో మెరుపుతీగలా యోధుడి వలే పాలుపంచుకునేవాడు. దౌల, రాణీబోదిలీ షార్ట్ సర్‌ప్రైజ్ అటాక్‌లు, ముర్కినార్, ఎన్ఎండిసి జెలిటిన్ గోడౌన్లపై రెయిడ్లు, కుర్సనార్, ఝూరాఘాటీ, కుదురు ఆంబుష్‌లు, నారాయణపూర్ జిల్లా కేంద్రంలో ఎస్‌పిఓల ఇళ్లపై దాడి, రిస్‌గావ్, బేరేవేడ-1, బేరేవేడ-2, బట్టుం, మల్లెచూర్, మూండ్‌పాల్ ఆంబుష్‌లు, బంజరంగబలి వద్ద విక్రమ్ ఊసెండీ కాన్వాయ్‌పై దాడి, కర్కేలి ఆంబుష్, అమ్మోనియం నైట్రేట్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న చర్య వంటి అనేక మిలటరీ చర్యల్లో తాను అత్యంత సాహసంగా, గొప్ప వీరత్వాన్ని ప్రదర్శించాడు. కంపెనీ-1 నిర్వహించిన అన్ని మిలటరీ చర్యల్లోనూ పాల్గొనటమే కాకుండా, వాటిని విజయవంతం చేయడంలో ముఖ్య భూమికను పోషించాడు. చర్యల్ని విజయవంతం చేసేందుకు తాను ప్రాణాలతో చెలగాటమాడేవాడు. 2005 నుంచి కొనసాగిన సల్వాజుడుంను ఓడించేందుకు పిఎల్‌జిఏ సాగించిన ప్రతిఘటనా క్యాంపెయిన్లను విజయవంతం చేసేందుకు, ప్రతి సంవత్సరం చేపట్టే టిసిఓసిలను విజయవంతం చేసేందుకు కృషి చేశాడు, వాటికి నేతృత్వం వహించేవాడు.

కొంగెర ఆంబుష్‌లో సాహసోపేతంగా పోరాడుతూ అనివార్యమైన స్థితిలో తన జీవితాన్ని త్యాగం చేయడం ద్వారా విజయాన్ని చేకూర్చి త్యాగధనుడైనాడు. ఈ పోరాటంలో తాను ఒక ప్లాటూన్ కమాండర్‌గా నాయకత్వం వహిస్తూ ఫైర్ అండ్ మూవ్‌మెంట్‌లో తన బలగాలను అత్యంత నైపుణ్యంగా సమన్వయించాడు. మొదటలోనే ఇద్దరు శత్రువులను మట్టిగరిపించి, మరి కొంతమందిని గాయపరచడంతో అక్కడి పోలీసు జవాన్లు కాలికి బుద్ధి చెప్పాల్సి వచ్చింది.

తమ పొజిషన్ల వద్ద ఒక సెక్షన్‌ను వుంచి, మిగతా పిఎల్‌జిఏ బలగాలతో కలసి, ఇతర పొజిషన్లలో శత్రువుతో పోరాడుతున్న తన సహచరులతో వెళ్లి కలిశాడు. అక్కడ శత్రు బలగాలను పూర్తిగా చుట్టుముట్టడంలో, తాను కమాండ్ సంబంధంలో వుంటూ తోటి కామ్రేడ్స్‌ను సమన్వయించాడు. యుద్ధరంగంలో తాను ఇచ్చే కాషన్ శత్రువు గుండెల్లో కంపనం పుట్టించగా, తన తోటి కామ్రేడ్స్ ఉత్సాహాన్ని మరింత రెట్టించేది. దాదాపుగా ఆంబుష్ పూర్తి కావస్తున్నది. కేవలం 4 గురు, 5 గురు శత్రువులు మాత్రమే మిగిలారు. వాళ్లు ప్రతిఘటిస్తూ ఆయుధాల సీజింగ్ చేసుకోకుండా అడ్డుపడుతున్నారు. ఈ పరిస్థితిలో హెడ్‌కార్టర్స్ కామ్రేడ్ బండు నేతృత్వంలో ఆరుగురు కామ్రేడ్స్‌తో శత్రువును నిర్మూలించే టీంను ఏర్పాటు చేసింది. వేగంగా అడ్వాన్స్ అవుతూ శత్రువులను హతమార్చాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను పాటిస్తూ కామ్రేడ్ బండు తన ప్రాణాలను ఏమాత్రం లెక్కచేయకుండా తన టీంతో పాటు అడ్వాన్స్ అయ్యాడు. ఈ క్రమంలో శత్రు కాల్పుల్లో కామ్రేడ్స్ బండు, రమేష్ అక్కడే అమరులయ్యారు. వెంటనే టీంలోని మిగతా కామ్రేడ్స్ మొత్తం శత్రువులను నిర్మూలించి ఆంబుష్‌ను సఫలం గావించారు. విజయపు అంచుల్లోకి చేరుకున్న తర్వాత, కేవలం 10 నిమిషాల ముందు ఈ ఇద్దరు కామ్రేడ్స్ అమరులు కావడంతో తోటి కామ్రేడ్స్ అందరిలో విషాదం అలుముకుంది. కాని, ప్రతి విజయమూ త్యాగాన్ని కోరుతుంది. కామ్రేడ్స్ బండు, శంకర్, రమేష్‌ల అమరత్వమే లేకుండా కొంగెర ఆంబుష్ విజయాన్ని ఊహించలేం.

కామ్రేడ్ శంకర్ (ఆజాద్, పునావూ హలామీ) వయస్సు 27 సం॥లు.

నారాయణపూర్ జిల్లా కేశ్‌కల్ ప్రాంతంలో కిస్‌కొడ్డొ సమీపంలోని ఊచాకోట్ గ్రామంలో పుట్టాడు. తనది ఇనుప పనిముట్లు తయారుచేసే వృత్తి కలిగిన మధ్యతరగతి ఆదివాసీ కుటుంబం. విప్లవోద్యమ ప్రభావంతో చిన్నతనంలో కామ్రేడ్ పునావూ బాలల సంఘంలో సభ్యుడయ్యాడు. తన కుటుంబం విప్లవోద్యమానికి మద్దతుగా వుండేది. 2001 మేలో పూర్తికాలం కార్యకర్తగా కేశ్‌కల్, రావ్‌ఘాట్, ప్రతాప్‌పూర్ ప్రాంతాల్లో దళ సభ్యుడిగా, ఒక సంవత్సరం పాటు డివిసి సభ్యుడి గార్డుగా పనిచేశాడు. తర్వాత ఎల్‌జిఎస్ డిప్యూటీ కమాండర్‌గా, ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోట్ అయ్యాడు తర్వాత ఎల్‌జిఎస్ కమాండర్‌గానూ, ఏరియా కమాండర్-ఇన్-చీఫ్‌గానూ బాధ్యతలు నిర్వహించాడు. జన్ మిలీషియాకు శిక్షణ ఇస్తూ వారిని అభివృద్ధి చేసేందుకు కృషి చేశాడు. 2008లో ప్లాటూన్-17 కమాండర్‌గా, కార్యదర్శిగా, ఉత్తర బస్తర్ డివిజనల్ కమాండ్ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2009లో కంపెనీ-6లో కంపెనీ పార్టీ కమిటీ సభ్యుడిగానూ, కంపెనీ డిప్యూటీ కమాండర్‌గానూ బాధ్యతలు నిర్వహించాడు. సభ్యుడిగా, కమాండర్‌గా కామ్రేడ్ శంకర్ అనేక మిలటరీ చర్యల్లో పాల్గొన్నాడు. 2005లో మేండో గ్రామం వద్ద దుర్గ్‌కోందల్ పోలీసు బలగాలతో రెండు గంటల పాటు జరిగిన భీషణ పోరాటంలో కామ్రేడ్ శంకర్ పాల్గొన్నాడు. అనేక మంది ప్రజావ్యతిరేకులను శిక్షించడంలో కామ్రేడ్ శంకర్ పాత్ర వుంది. యాక్షన్ టీంకు కమాండర్‌గా తాను పఖాంజూర్ బస్తీలో ఒక ఇన్‌ఫార్మర్‌ను ఖతం చేసేందుకు నేతృత్వం వహించాడు. కొంగెర ఆంబుష్ లో కామ్రేడ్ శంకర్ శత్రువును వీరోచితంగా ఎదుర్కొన్నాడు. మొదటి అస్సాల్ట్ టీం కమాండర్‌గా తాను తన సెక్షన్‌కు నేతృత్వం వహించాడు. మొదటి రౌండ్‌లో తాను శత్రువుపై దాడి చేస్తూ ఒక శత్రువును మట్టిగరిపించాడు. ఆ తర్వాత తాను మరొక పొజిషన్ వద్దకు వెళ్లి శత్రువును చుట్టుముడుతున్న కామ్రేడ్స్‌తో కలిసి పోరాటాన్ని కొనసాగించాడు. ఈ క్రమంలో తాను శత్రువుపై గురిచూస్తుండగా, శత్రువు తనపై జరిపిన కాల్పుల్లో తాను అక్కడే నేలకొరిగిపోయాడు. కామ్రేడ్ శంకర్ యెల్లప్పుడూ ప్రజలతో, కార్యకర్తలతో మంచి సంబంధాలను కలిగి వుండేవాడు. మిలటరీ రంగంలో అభివృద్ధి అవుతున్న కమాండర్ అమరత్వంతో మనకు పెద్ద నష్టం జరిగింది.

కామ్రేడ్ రమేష్ (ఓడి ఉంగాల్) వయస్సు సుమారు 30 సంవత్సరాలు. దంతేవాడ జిల్లాలోని టీటో గ్రామంలో పుట్టి దక్షిణ బస్తర్ డివిజన్‌లోని పువ్వార్ గ్రామంలో ఉన్న తన బాబాయి దగ్గరకు వచ్చాడు. పువ్వార్ గ్రామం విప్లవానికి పెట్టని కోట. అతను 2001 సెప్టెంబర్‌లో దళంలోకి రిక్రూట్ అయ్యాడు. 2001 చివర్లో తాను ప్లాటూన్-5 సభ్యుడిగా పనిచేశాడు. 2002 చివర్లో తనను ప్లాటూన్-1కు మార్చారు. 2004 జులై వరకు తాను అందులోనే పనిచేశాడు. కామ్రేడ్ రమేష్ మొదటి నుండి ఎంతో దృఢంగా వుండేవాడు. కష్టజీవి. కంపెనీ-1ని నిర్మాణం చేసినప్పుడే తాను అందులో సభ్యుడయ్యాడు. చివరి వరకు ఆ కంపెనీలోనే ఉన్నాడు. కంపెనీ నిర్వహించిన అనేక మిలటరీ చర్యల్లో పాల్గొన్నాడు. ఔల రెయిడ్‌లో, ఎన్ఎండిసి, ముర్కినార్, రానిబోదిలి మొదలైన రెయిడ్లలో, టేకానార్, కడియనార్, బోదిలి, మూండ్‌పాల్, మల్లెచూర్, బేరేవేడ, కుర్సనార్, జారావాడ (గడ్చిరోలి), జారాఘాటీ, కుదురు, రిస్‌గావ్ మొదలైన అనేక ఆంబుష్‌ల్లో తాను పాల్గొన్నాడు. ఇంద్రావతి, నేషనల్ పార్క్ ఏరియాల్లో సల్వాజుడుం అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి ప్రతిఘటనా చర్యలను నిర్వహించటంలో కూడా కామ్రేడ్ రమేష్ ముఖ్య భూమిక పోషించాడు. క్రమంగా కంపెనీ-1లో సెక్షన్ కమాండర్‌గా, ఎల్ఎంజి మ్యాన్‌గా అభివృద్ధి అయ్యాడు. తాను కొంగెర ఆంబుష్‌లో వీరోచిత భూమికను పోషించి, దానిని సఫలం చేయటంలో చెప్పుకోదగినంత పాత్రను నిర్వహించాడు. చివరి దశలో శత్రువుల సమీపానికి వెళ్లి తలపడాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, అతను ఏమాత్రం తటపటాయించకుండా, నిర్భయంగా కమాండర్ బందుతో పాటు భుజం కలిపి ఎల్ఎంజితో సహా శత్రువుతో తలపడుతున్నప్పుడు శత్రువు కాల్చిన తూటా తన ఛాతికి చీల్చుకుంటూ బయటకు వెళ్లింది. దీంతో ఈ బస్తర్ ప్రియపుత్రుడు, పీడిత ప్రజల నిజమైన సేవకుడు కామ్రేడ్ రమేష్ అక్కడే నేలకొరిగిపోయాడు.

## లఖీసరాయ్-కజరా అమరుడు కామ్రేడ్ రతన్ యాదవ్


బీహార్‌లోని లఖీసరాయ్ జిల్లా 2010 ఆగస్టు 29న జరిగిన **కజరా డెలిబరేట్ ఆంబుష్‌**లో సెక్షన్ కమాండర్ కామ్రేడ్ రతన్ యాదవ్ అమరుడయ్యాడు.

## సిలింగేర్ అమరులు కామ్రేడ్ కోర్సా సుక్కాల్, హేమ్లా పాగూ, కోర్సా మధు, కుంజాం సురేష్, అట్మమీ బండి, కడ్తి సుబ్బాల్, ఉయికా దులా, ఉయికా సన్నూ, ఓయమ్ హిడ్మా

దండకారణ్యంలో దక్షిణ బస్తర్‌లో 2010 నవంబర్ 23న జరిగిన **సిలింగేర్‌లో కౌంటర్ ఆంబుష్‌**లో జన్‌మిలీషియా దళం కమాండర్ కామ్రేడ్ కోర్సా సుక్కాల్, సభ్యులు కామ్రేడ్స్ హేమ్లా పాగూ, కోర్సా మధు, కుంజాం సురేష్, అట్మమీ బండి, కడ్తి సుబ్బాల్, ఉయికా దులా, ఉయికా సన్నూ, ఓయమ్ హిడ్మా బలయ్యారు.

ఈ పదేళ్ల కాలంలో శత్రువుతో సాగిన నిజమైన ఎన్‌కౌంటర్లలో, శత్రువు చేతజిక్కి లేదా శత్రువు పన్నిన ఉచ్చులో పడి అమానుషమైన చిత్రహింసలకు గురై, అనేక మంది విలువైన కామ్రేడ్స్ అమరులయ్యారు. ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కామ్రేడ్స్ కూడా ఉన్నారు. వీరిలో రీజియన్ స్థాయి నుంచి సాధారణ పార్టీ సభ్యుల వరకూ అనేక మంది కామ్రేడ్స్ ఉన్నారు. భారతదేశంలో ప్రజాయుద్ధాన్ని పురోగమింప జేయడంలో వీరంతా ఒక్కొక్క ప్రాంతంలో, జిల్లా, రీజియన్, రాష్ట్రంలో పనిచేశారు. పార్టీ, పిఎల్‌జిఏ, ప్రజా నిర్మాణాలు, పోరాటాలలో అమూల్యమైన సేవల్ని అందించి ప్రజల హృదయాలలో చెరగని ముద్రలు వేసిన ఈ అమవీరులందరికీ పేరుపేరునా జోహార్లు అర్పిద్దాం. అమరవీరుల త్యాగాలను ఎత్తిపడుతూ వారి చూపిన అరుణారుణ బాటలో చివరి ఊపిరి వరకూ పోరాడుతామని ప్రతిన బూనుదాం!

(**నోట్** : ఈ పదేళ్ల పిఎల్‌జిఏ చేసిన దాడుల్లో అమరులైన వారి జీవితచరిత్రలు అందుబాటులో లేకపోవడం వలన కొంతమంది చరిత్రలను ఇక్కడ ఇవ్వలేకపోతున్నందుకు చింతిస్తున్నాం. తర్వాతి ఎడిషన్‌లో వీరి జీవిత చరిత్రలను పొందుపర్చేందుకు ప్రయత్నిస్తామని పాఠకులకు మనవి చేసుకుంటున్నాం. – సంపాదకమండలి) ★



దేవ్‌గావ్ ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ సుఖ్‌దేవ్-ఎస్ఎంసి సభ్యుడు





మోటు రెయిడ్ అమరులు కామ్రేడ్స్ ప్రకాష్-డిసిఎం, మల్లేష్



ఆలాటం ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ ఆనంద్ (లింగన్న)-పిఎల్ కమాండర్









సరండా-2 ఆంబుష్ అమరులు కామ్రేడ్ జకిరియా-పిఎల్ కమాండర్, కామ్రేడ్ జూలియస్, కామ్రేడ్ జాన్, కామ్రేడ్ వీరేందర్

**యుద్ధ రంగాన శత్రువును దునుమాడిన వీరులారా! అందుకోండి మన పిఎల్‌జిఏ లాల్‌సలాం!**



మధుబన్ రెయిడ్ అమరుడు
కామ్రేడ్ రాజేందర్-పిల్ కమాండర్




బార్దా ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ రాజు-పిఎల్ కమాండర్







కోరాపుట్ క్యాంపెయిన్ అమరులు కామ్రేడ్ స్వరూప, రజిత, కుమారి



భోపాల్‌పట్నం రెయిడ్ అమరుడు
కామ్రేడ్ మహేందర్




వెదిరె డమ్మీ రెయిడ్ అమరుడు కామ్రేడ్ తిరుపతి



గీదం రెయిడ్ అమరుడు
కామ్రేడ్ రాందాస్



పథలౌటియా ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ లాహౌర్-ఇన్‌స్ట్రక్టర్

జహనాబాద్ జైల్ బ్రేక్ అమరులు కామ్రేడ్స్ అశోక్, ఇందల్



కామ్రేడ్ చందన్-పిఎల్ కమాండర్, ఝార్ఖండ్



బొకారో రెయిడ్ అమరుడు కామ్రేడ్ వాసుదేవ్ టుడు







డౌల రెయిడ్ అమరులు కామ్రేడ్స్ మంగ్తు-ఎస్ఎంసి సభ్యుడు, కరుణ, వినోద్, సోమారి

**ప్రజాయుద్ధంలో అత్యంత సాహసోపేతంగా పోరాడుతూ నేలకొరిగిన వీరులారా!**

**అందుకోండి మన పిఎల్‌జిఏ లాల్‌సలాం!**





రాణిబోదిలి అమరులు కామ్రేడ్స్ మోహన్-డివిజనల్ కమాండర్-ఇన్-చీఫ్, లింగాల్, కేశాల్



ఝారాఘాటీ అంబుష్ అమరుడు కామ్రేడ్ కుమ్మాల్



గంగలూరు రెయిడ్ వీరనారి కామ్రేడ్ ఎంకి




ఆర్.ఉదయగిరి రెయిడ్ అమరులు కామ్రేడ్స్ సతీష్, కిరణ్



డైగూడ అంబుష్ వీరనారి కామ్రేడ్ మంగ్లీ

తడ్కెల్ ఆంబుష్ అమరులు కామ్రేడ్స్ మధు-కంపెనీ-2 కమాండర్, బద్రు-కంపెనీ-2 డిప్యూటీ, నందాల్, శాంతి



ఓర్చా-బట్టుం ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ తిరుపతి
కంపెనీ-1 కమాండర్



చేరమంగి ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ రతన్
పిఎల్-2 కమాండర్



జారవాడ ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ జగదీష్
కంపెనీ-1లో పిఎల్ కమాండర్



మాడెక్ ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ లోకేష్

**నెత్తుటి త్యాగాలతో పిఎల్‌జిఏను బలోపేతం చేసిన మా వీరులారా!**

**అందుకోండి మన పిఎల్‌జిఏ లాల్‌సలాం!**

గొల్లపల్లి-బట్టుగూడ ఆంబుష్ అమరులు కామ్రేడ్స్ బామన్, సుక్కు, ఉంగాల్



లాహెరి ఆంబుష్ అమరుడు
కా. మంగేష్-డివిజన్ కమాండర్-ఇన్-చీఫ్

మోదుగుపాల్ ఆంబుష్ అమరులు కామ్రేడ్స్ సుక్‌రామ్, రీనా



మర్కనార్ ఆంబుష్ అమరుడు
కామ్రేడ్ రాంజీ మహాక

## శత్రువుపై సింహాల్లా గర్జించి, ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరులారా! అందుకోండి పిఎల్‌జిఏ లాల్‌సలాం!



కంచాల కౌంటర్ ఆంబుష్ అమరులు కామ్రేడ్స్ సాగర్, భాస్కర్, రఘు, ఛూటే, పూనెం జోగి, హిడ్మాల్



నయాగఢ్ ఆపరేషన్ అమరులు కామ్రేడ్స్ కమల, రాంబత్తి



నాల్కో రెయిడ్ అమరులు కామ్రేడ్స్ కీర్తి, రాజు, రఘు



మినప ఆంబుష్ అమరులు కామ్రేడ్స్ చందు,-కంపెనీ-3 డిప్యూటీ, బాబు-కంపెనీ-8లో పిఎల్ కమాండర్,, దస్రు, రింకు

ముకరం-తాడిమెట్ల-2 ఆంబుష్‌లో నేలకొరిగిన వీరయోధులు



కామ్రేడ్ రుక్మతి



కామ్రేడ్ వాగాల్



కామ్రేడ్ విజ్జాల్



కామ్రేడ్ ఇంగాల్



కామ్రేడ్ రాజు



కామ్రేడ్ మంగు



కామ్రేడ్ రామాల్



కామ్రేడ్ రతన్

**ప్రజల కోసం మరణించడం హిమాలయాల కన్నా ఉన్నతమైనది**

**దోపిడి వర్గాల కోసం మరణించడం పక్షి ఈక కన్నా తేలికైంది**

కొంగెర ఆంబుష్ అమరులు







సిపైపిసి సభ్యులు కామ్రేడ్ బండు, శంకర్, ఎల్‌ఎంజి మ్యాన్ కామ్రేడ్ రమేష్

# ప్రజాయుద్ధం-ఐక్యసంఘటన-విప్లవ ప్రజా రాజ్యాధికారం

భారత విప్లవంలో రాజకీయ కర్తవ్యాలను అమలు చేసే సాయుధ నిర్మాణంగా పిఎల్‌జిఏ కేవలం సైనిక దాడులకు మాత్రమే పరిమితం కాలేదు. అది ప్రాంతాల వారీగా అధికారాన్ని హస్తగతం చేసుకునే లక్ష్యంతో విప్లవ రాజకీయాధికార అంగాలను (ఆర్‌పిసి-విప్లవ ప్రజా కమిటీలు లేదా జనతన సర్కార్లు) నెలకొల్పడంలో విప్లవ ప్రజానీకానికి ప్రధాన సాధనంగా తోడ్పడింది. గత దశాబ్ద కాలంలో ప్రజాయుద్ధం విశాల ప్రాంతాలకు విస్తరించగా, అందులో వ్యూహాత్మకంగా శత్రువుకు బలహీనమైన గ్రామీణ ప్రాంతాల్లో దోపిడి రాజ్యాంగ యంత్రాన్ని నాశనం చేస్తూ, ప్రజల ప్రజాస్వామిక రాజ్యాధికార సంస్థలు ఆవిర్భవించాయి. ఈ సంస్థలను ధ్వంసం చేయటం, తద్వారా ప్రజాయుద్ధానికి ప్రజల మద్దతులేకుండా చేయడం, మన ప్రాంతాలను దిగ్బంధించడం, చుట్టివేత-తుడిచివేత-సర్‌ప్రైజు దాడుల ద్వారా పిఎల్‌జిఏ బలగాలను నిర్మూలించడం, పిఎల్‌జిఏ బలగాల కేంద్రీకరణ సామర్థ్యాన్ని దెబ్బతీసి, వాటిని వికేంద్రకరింపజేయటం (చెల్లాచెదురు చేయటం), గ్రామాలను లూటీ చేయటం, తగులబెట్టడం, సంతలను బంద్ చేసి, బయట నుండి ఎటువంటి సప్లైలు అందకుండా చేయడం, ప్రజలను ఊచకోత కోయడం, ప్రజలను వ్యూహాత్మక గ్రామాలకు తరలించి నిర్బంధించడం, అంతిమంగా విముక్తి ప్రాంతాల లక్ష్యాన్ని విఫలం చేయడం కోసం శత్రువు మన గెరిల్లాజోన్లలో కార్పెట్ సెక్యూరిటీని విపరీతంగా పెంచివేస్తున్నాడు. పిఎల్‌జిఏ ఈ కార్పెట్ సెక్యూరిటీ మధ్యనే శత్రు దాడులను విఫలం చేస్తుండగా, దొరికిన వెసులుబాటును వినియోగించుకుంటూ ప్రజా రాజ్యాధికార సంస్థలు నిర్మాణమవుతున్నాయి. 'సాయుధ పోరాటం ద్వారా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవటం, యుద్ధం ద్వారా సమస్యను పరిష్కరించటం విప్లవపు కేంద్ర కర్తవ్యమూ, అత్యున్నత రూపమూ' అనే మావో సూక్తిని సదా మదిలో నిలుపుకొని ఈ దిశలో పిఎల్‌జిఏ మునుముందుకే పురోగమిస్తోంది.

ఇంతేకాక ప్రజల్లో నిరంతరం విప్లవ రాజకీయ ప్రచారం సాగించటం, వివిధ నిర్మాణాల్లోకి (పార్టీ-ప్రజా మిలీషియా-ప్రజా సంఘాలు, ఆర్‌పిసిలు) ప్రజల్ని సంఘటితం చేయడం, వారిని సాయుధం చేయడం-శిక్షణ నీయడం, వివిధ ప్రజా పోరాటాల్లోకి ప్రజల్ని సమీకరించడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించటం కోసం ఉత్పత్తిలో పాల్గొనటం, ప్రజలకు వైద్య సేవ చేయటం వంటి వివిధ కర్తవ్యాలను నెరవేర్చటం ద్వారా పిఎల్‌జిఏ భారతదేశంలోని వివిధ గెరిల్లాబేస్‌లు-గెరిల్లాజోన్లలో, ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాలు తదితర జోన్లలో ప్రజల గుండెల్లో తన స్థానాన్ని పదిలపర్చుకుంది.

ఫలితంగా దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్, బెంగాల్-ఝార్ఖండ్-ఒడిషా సరిహద్దు ప్రాంతం, ఆంధ్ర-ఒడిషా సరిహద్దు ప్రాంతాల్లో ప్రజా రాజ్యాధికార అంగాలు ఆవిర్భవిస్తున్నాయి. దండకారణ్యంలో ఏరియా స్థాయి విప్లవ ప్రజా ప్రభుత్వాలు ఏర్పడి రెగ్యులర్‌గా పనిచేయటమే కాక, జిల్లా స్థాయి ప్రజా ప్రభుత్వాలు కూడా ఏర్పడి పని ప్రారంభించాయి. ఇవి ఉన్నతస్థాయి కర్తవ్యాలతో సంఘటితమవుతూ విస్తరిస్తున్నాయి. బీహార్-ఝార్ఖండ్, ఏఓబి, పశ్చిమబెంగాల్ లాల్‌గఢ్ (జంగల్ మహల్)లలోని గ్రామాల్లో విప్లవ ప్రజా ప్రభుత్వాలు పెంపొందుతున్నాయి. ఏరియాస్థాయిలో రాజ్యాధికార అంగాలను ఏర్పర్చుకునే దిశలో ముందుకు సాగుతున్నాయి.

పిఎల్‌జిఏ నిర్మాణానికి ముందే ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణ, దండకారణ్యంలలో ప్రజా రాజ్యాధికార నిర్మాణాలుగా ప్రజా కమిటీలు/గ్రామ రాజ్య కమిటీలు ఆవిర్భవించగా, బీహార్-ఝార్ఖండ్‌లలో సాయుధ వ్యవసాయ విప్లవాన్ని నడిపేందుకూ, ప్రజా రాజ్యాధికారాన్ని నిర్మాణం చేసేందుకూ మొదటి నుండీ క్రాంతికారీ కిసాన్ కమిటీలే ప్రధాన నిర్మాణంగా అభివృద్ధి చెందాయి. పిఎల్‌జిఏ నిర్మాణం తర్వాత అన్నిచోట్లా విప్లవ ప్రజా కమిటీల (ఆర్.పి.సి.) రూపంలో ప్రజా రాజ్యాధికార నిర్మాణాలు ఏర్పడుతున్నాయి. గెరిల్లాజోన్ల కేంద్రకాల్లో శత్రు అధికారం ధ్వంసమై పోతున్న పరిస్థితిలో అక్కడి నుంచే విముక్తి నిర్మాణాన్ని ఆరంభించాలనే అవగాహనతో గెరిల్లా బేస్‌ల నిర్మాణం (ఏరియా స్థాయి రాజ్యాధికార నిర్మాణం) ప్రారంభమైంది.

ప్రజాయుద్ధంలో దోపిడి పాలకవర్గాల అధికారం ధ్వంసమైన చోట ఏర్పడుతున్న ఈ ఆర్‌పిసిలు ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయటమే తమ కేంద్ర కర్తవ్యంగా ఎంచుకొని, సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను తీవ్రతరం చేస్తున్నాయి. దేశ సహజ వనరులను కొల్లగొట్టుకుపోవాలనే బహుళ జాతి కంపెనీల, టాటా, ఎస్సార్, జిందాల్, మిట్టల్, వేదాంత తదితర కార్పోరేట్ సంస్థల కుట్రలకు వ్యతిరేకంగా, వీటి ప్రోద్బలంతో భారత పాలకవర్గాలు ఆరంభించిన ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా విశాల ప్రజారాశులను సమీకరించేందుకు కృషి చేస్తున్నాయి. విశాలమైన అడవులు, శతాబ్దాల నాటి ఆదివాసీల జనసముదాయాల్ని విధ్వంసం కాకుండా నివారించడానికి గెరిల్లాజోన్లలోకి వీటిని ప్రవేశించకుండా ప్రజా ఆందోళనల్ని సాగిస్తున్నాయి. విప్లవోద్యమ ప్రతిఘటన కారణంగా ఏ భారీ ప్రాజెక్టు కూడా ప్రారంభం కావడం లేదు. దీంతో టాటా, ఎస్సార్, జిందాల్, మిట్టల్, వేదాంత వంటి కార్పోరేట్ సంస్థల దోపిడీకి అడ్డుకట్ట పడుతోంది.

విప్లవోద్యమాన్ని రూపుమాపడం కోసం పాలకవర్గాలు సాగిస్తున్న చుట్టివేత-నిర్మూలనా క్యాంపెయిన్లకు వ్యతిరేకంగా పంచాయితీ స్థాయి నుంచి ఏరియా స్థాయి వరకూ రక్షణ కమిటీలను మిలీషియా కమాండ్లను ఆర్‌పిసిలు నిర్మాణం చేస్తున్నాయి. ఈ దశాబ్ద కాలంలో రక్షణ కమిటీలు, మిలీషియా కమాండ్లు, వాటి నేతృత్వంలో వివిధ రకాల మిలీషియా నిర్మాణాలు అనేక అనుభవాలు గడిస్తూ వచ్చాయి. ప్రజా మిలీషియా ప్రజల రక్షణకై తన వంతు భూమికను పోషిస్తోంది. పిఎల్‌జిఏలో పునాది బలంగా అభివృద్ధి చెందుతోంది.

మరోవైపు ఆర్‌పిసిలు దోపిడి ప్రభుత్వాల బూటకపు సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేస్తూ ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనా భారత పీడిత ప్రజల ముందుంచుతున్నాయి. ముఖ్యంగా విప్లవ భూసంస్కరణలను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికీ భూమి

వుండేలా చర్యలు తీసుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచి ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే లక్ష్యంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు పూనుకున్నాయి. సాగునీటి వ్యవస్థను మెరుగుపరుస్తున్నాయి. సహకార పద్ధతి ప్రవేశ పెడుతున్నాయి. చేపల పెంపకం, పండ్ల తోటల, కూరగాయల పెంపకం తదితరాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ సంవత్సరం దండకారణ్యంలో పెద్ద ఎత్తున భూముల చదును కార్యక్రమాన్ని చేపట్టాయి.

ఇన్నాళ్లూ దోపిడీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యా వైద్యాలకు దూరంగా వున్న ఇక్కడి ప్రజానీకానికి వీటిని అందించడానికి విశేష కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా దండకారణ్య వ్యాప్తంగా అనేక ప్రజా పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు నడుపబడుతున్నాయి. ఇవి ఆదివాసీలకు మాతృభాషలో విద్యాబోధన చేయడం విశేషం. వైద్యంలో శిక్షణను ఇప్పించి ప్రజావైద్యులను తయారు చేసి ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నాయి.

దోపిడీ ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థను అన్యాయ వ్యవస్థగా మార్చివేయగా, ఆర్‌పిసిల ఆధ్వర్యంలో (ఇవి నిర్మాణం కానిచోట విప్లవ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో) న్యాయకమిటీలు ఏర్పడి ప్రజా కోర్టులలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నాయి. భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో ఈ ప్రజాకోర్టులు ప్రముఖ భూమిక పోషిస్తున్నాయి. ఈ మూడు దశాబ్దాల కాలంలో ఉద్యమ ప్రాంతాలలో స్థానిక ప్రజలు ఎన్నడూ తమ సమస్యల పరిష్కారానికై పోలీసు స్టేషన్లను కానీ కోర్టులను కానీ ఆశ్రయించినది లేదంటే అతిశయోక్తి కాదు.

అటవీ సంపదనూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం కోసం జంగల్ బచావో కమిటీలు ఏర్పడి పనిచేస్తున్నాయి.

ప్రజాయుద్ధం సాంస్కృతిక రంగంలో తీవ్రప్రభావాన్ని వేస్తున్నది. నూతన ప్రజాస్వామికం దిశగా సమాజం ప్రయాణించాలంటే సాంస్కృతిక రంగంలో పోరాటం చేయటం తప్పనిసరి. ఆర్‌పిసిల ఆధ్వర్యంలో ఏర్పడుతున్న విద్యా-సాంస్కృతిక కమిటీలు తెగ పెద్దల ఆధిపత్యాన్ని కూలదోసేందుకూ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక భాగస్వామ్యాన్ని పెంచేందుకూ, వెనుకబడిన తెగ సాంప్రదాయాలతోనూ, లోతుగా వేళ్లూనుకున్న మూఢ నమ్మకాలతోనూ పోరాటం చేస్తున్నాయి. ప్రజల్లో నూతన ప్రజాస్వామిక సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నాయి. ఇక్కడి స్థానిక సాంప్రదాయాలూ, పండుగల స్థానాల్లో విప్లవదినాలూ, విప్లవ సాంప్రదాయాలు చోటు చేసుకుంటున్నాయి. ఫిబ్రవరి 10-భూంకాల్ దివస్, హూల్ దివస్, మార్చి 8, మేడే, మే 7-అల్లూరి జయంతి, జూలై 28, సెప్టెంబర్ 21, డిసెంబర్ 2 తదితర విప్లవ దినాలను ప్రజలంతా సమరోత్సాహంతో జరుపుకుంటున్నారు. సాంస్కృతిక రంగంలో చేస్తోన్న ఈ పోరాటం ఆర్థిక, రాజకీయ పోరాటాలను తిరిగి బలోపేతం చేస్తోంది.

మొత్తంగా అన్ని రంగాల్లో జరుగుతున్న ఈ పోరాటం ఇక్కడి సామాజిక చిత్రాన్ని మార్చివేస్తోంది. ఇక్కడి సామాజిక చిత్రంలో చోటు చేసుకున్న ముఖ్యమైన మార్పుల గురించి చెప్పుకునేప్పుడు సగర్వంగా చెప్పుకోవాల్సింది ఇక్కడి మహిళల స్థితిగతుల్లో చోటుచేసుకుంటున్న మార్పుల గురించి. తెగ పితృస్వామ్యం కింద నలిగిపోతున్న మహిళలను విప్లవోద్యమం సంఘటితం చేయడం ప్రారంభించాక మహిళల స్థితిగతుల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ముఖ్యంగా బలవంతపు పెళ్లిళ్ళు అంతరించిపోయాయి. నిన్నటి దాకా కుటుంబ పరిధికే పరిమితమై ఎటువంటి సామాజిక గుర్తింపు లేని మహిళలు నేడు సామాజిక రంగంలో చురుకైన పాత్ర వహిస్తూ ఇంటా బయటా తమ ఉనికిని చాటుకుంటున్నారు. ఫలితంగా స్త్రీ పురుషుల మధ్య ప్రజాస్వామిక సంబంధాలు చోటు చేసుకుంటున్నాయి.

ఆర్‌పిసిలు సాగిస్తున్న ఈ కృషి ఫలితంగా విప్లవకర సంస్కరణల పట్ల దేశ ప్రజలలో ఆసక్తి పెరుగుతున్నది. ఇవి పార్టీకి, ప్రజలకు నూతన అధ్యయన అంశంగా మారాయి. కింది నుంచి ఏర్పడుతున్న ఈ ప్రత్యామ్నాయ రాజకీయాధికారం దేశవ్యాప్తంగా నాలుగు వర్గాల ఐక్యసంఘటనకు పునాదులు వేస్తున్నాయి. దోపిడీ పాలకవర్గాలను కూలదోసి, నూతన ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని నెలకొల్పడం కోసమే మన పార్టీ నేతృత్వంలో ప్రజాయుద్ధం సాగుతున్నదనే విశ్వాసాన్ని దేశవాసులకు కల్పిస్తున్నది.

నేడు బీజప్రాయంగా ఉన్న ఈ ఆర్‌పిసిలను అభివృద్ధి చేయటం కోసం కృషిని తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉంది. భారత పీడిత ప్రజల ఆశల్ని నెరవేర్చే విధంగా వీటిని పటిష్టం చేయాలి. ప్రజా రాజ్యాధికార నిర్మాణంలో వివిధ విప్లవోద్యమాల అనుభవాల్ని ఇక్కడి నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా అన్వయించాలి. ఇందుకోసం ఆర్‌పిసిలు ఏర్పడుతున్న చోట ప్రజా సంఘాలు కీలక పాత్ర పోషించాలి. ఉత్పత్తి, అభివృద్ధి, విద్య, వైద్యం, ప్రచారం, సంస్కృతి తదితర రంగాలలో ప్రజా సంఘాల కృషి ప్రధానంగా వుండాలి. విశాల ప్రజారాశుల శక్తిని వెలికితీయడం ద్వారానే ప్రజా రాజ్యాధికారం పరిఢవిల్లుతుంది. ★

---

*(165వ పేజీ తరువాయి భాగం....)*

ఈ పోరాటాల ప్రభావం విదేశాల్లోని కార్మికవర్గంపై, ఇతర సెక్షన్లపై బలంగా పడుతోంది. భారతదేశంలో పాలకవర్గాలు అమలుచేస్తున్న అతి దుర్మార్గమైన ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా ఫిలిప్పైన్స్, టర్కీ, బ్రెజిల్, అమెరికా, లండన్, బ్రిటన్, గ్రీస్, ఇటలీ తదితర దేశాల్లో కార్మికవర్గం ప్రదర్శనలు, సెమినార్లు నిర్వహించింది. దేశవ్యాప్తంగా పెద్దయెత్తున విప్లవ, ప్రజాస్వామ్య, ప్రగతిశీల, శాంతికాముక, దేశభక్తయుత, ఆదివాసీల శ్రేయస్సును కోరే అన్ని శక్తులు ఐక్యంగా నిలిచి ఢిల్లీ, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఝార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిషా, ముంబయిలలో ర్యాలీలు, సభలు, సమావేశాలు జరిపారు. ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను వ్యతిరేకిస్తూ 'ఫోరం ఎగెనెస్టు వార్ ఆన్ పీపుల్' అనే సంస్థను ఏర్పాటు చేసి విస్తృతంగా ఆందోళన చేపట్టారు.

దేశంలో వెల్లువెత్తిన ఈ ప్రజాందోళనలకు నాయకత్వం వహించడం వల్ల మన పార్టీ ప్రతిష్ట, వీటికి దన్నుగా నిలబడడం వల్ల మన పిఎల్‌జిఏ ప్రతిష్ట పెరిగాయి. విశాల ప్రజానీకం, పీడిత సెక్షన్లు మన పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. దేశవ్యాపితంగా రివిజనిజం, ఆధునిక రివిజనిజం, సంస్కరణవాదం, రోజురోజుకూ బహిర్గతమవుతున్నాయి. ప్రజలు, కేడర్లు ఆయా పార్టీలను, సంస్థలను ధిక్కరించి ఉద్యమాల్లో ముందుపీఠిన నిలుస్తున్నారు. ❋

# ప్రజాయుద్ధంలో మహిళల భూమిక

**"ప్రతి వంటింటి మహిళా రాజకీయవేత్త కావాలి. అప్పుడే సామాజిక విప్లవం విజయవంతం కాగలదు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల భాగస్వామ్యం లేకుండా సమాజం మారుతుందని ఎలా చెప్పగలం?" – లెనిన్**

వర్గ సమాజం ఆవిర్భావంతోనే మహిళల స్థితిగతులు మానవ సమాజంలో రెండవ శ్రేణికి దిగజారాయనేది అందరికీ తెలిసిన విషయమే. అది బానిస సమాజమైనా, భూస్వామ్య సమాజమైనా, పెట్టుబడిదారీ సమాజమైనా పురుషుల స్థానం మొదటి శ్రేణిలో ఉండింది. వర్గ సమాజంలో పీడిత వర్గాలలోని పురుషులు ఒక రకమైన దోపిడి, పీడనలకు గురవ్వగా, ఆకాశంలో సగంగా ఉన్న మహిళలు పురుషాధిపత్యం, వివక్షత వంటి రూపాలలో పితృస్వామ్యానికి గురవుతూ అదనంగా పీడించబడుతున్నారు. ఆకాశంలో సగమైన మహిళలు సమరంలోనూ సగభాగమై తమ వంతు బాధ్యతను నిర్వహించకుండా ఏ సామాజిక విప్లవమూ పురోగమించలేదు. ప్రత్యేకించి కార్మికవర్గ నాయకత్వంలో సాగే ప్రపంచ సోషలిస్టు విప్లవంలో, అందులో భాగంగా భారత నూతన ప్రజాస్వామిక విప్లవంలో 'మహిళ లేనిదే విప్లవం గెలవబోదు' అనే నినాదం శతాబ్దాల విప్లవ ఆచరణ నుండి రూపొందుతూ వచ్చింది. విప్లవంలో మహిళల భాగస్వామ్యం దాని పురోగమన స్వభావాన్నీ, ప్రగతిశీలతనూ ప్రతిబింబిస్తుంది.

భారత విప్లవోద్యమం ఉద్యమ ప్రాంతాలలో, పట్టణాలు, నగరాలలోని వేలాది మంది శ్రామిక, మధ్యతరగతి మహిళలను సంఘటితం చేసింది. వారికి అండగా నిలిచింది. భారతదేశంలో ప్రజాయుద్ధం తొలినాళ్ల నుండి మహిళలు ముందు పీఠీన నిలబడి పాల్గొనడమే కాక అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తున్నారు. పీడిత ప్రజల విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిపడి వుందని గుర్తించి, దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా, రాజ్యహింసకు, అలాగే పితృస్వామ్యానికి (పురుషాధిక్యత, వివక్షత) వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా పోరాటాలలో, భూస్వామ్య వ్యతిరేక సాయుధ వ్యవసాయ విప్లవ పోరాటాలలో, ప్రజా ప్రతిఘటనా పోరాటాలలో, గెరిల్లా యుద్ధంలో పురుషులతో పాటు భుజం కలిపి మహిళలు గణనీయమైన సంఖ్యలో పాల్గొంటున్నారు. ఫలితంగా ఉద్యమ ప్రాంతాలలో మహిళల సాధికారత పెరుగుతూ వస్తోంది. అక్కడ నేడు మహిళల్ని రెండవ తరగతి పౌరులుగా చూడడమన్నది తగ్గుతూ వస్తోంది. వారి అభిప్రాయాలను గౌరవించే పరిస్థితి ఏర్పడింది. రాజకీయ నిర్ణయాలు చేయడంలో కూడా వారు భాగస్తులవుతున్నారు.

బూర్జువా సైన్యాలు మహిళలను చిన్నచూపు చూస్తూ నాన్‌కంబాట్ డిపార్ట్‌మెంట్లకే పరిమితం చేయగా, దీనికి భిన్నంగా విప్లవ మహిళలు యుద్ధచర్యలలో పాల్గొనడం ద్వారా మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. మిలటరీ రంగంలో మహిళలు పనికిరారనే బూర్జువా, భూస్వామ్య భావజాలాన్ని తుత్తునియలు చేస్తున్నారు. అన్ని పార్టీ, మిలటరీ, ప్రజా నిర్మాణాల్లో భాగస్తులవుతున్నారు. మహిళలు లేకుండా ప్రజా సంఘాలు గానీ, పార్టీ ప్రాథమిక (పార్ట్‌టైం) యూనిట్లు గానీ, పార్టీ కమిటీలు గానీ, విప్లవ ప్రజా కమిటీలు (ఆర్‌పిసిలు) గానీ లేవు. వారు మహిళా సంఘాల నాయకురాళ్లుగా, ఆర్గనైజర్లుగా, సాంస్కృతిక సంస్థలలో, పార్టీ సెల్స్‌లో, గ్రామ పార్టీ కమిటీలు, ఏరియా కమిటీలు, జిల్లా కమిటీలలో, ఎల్‌ఓఎస్, సాంస్కృతిక దళాలలో సభ్యులుగా, కమాండర్లుగా పనిచేస్తున్నారు. అనేక చోట్ల పార్టీ సెల్, గ్రామ పార్టీ కమిటీ, ఏరియా కమిటీలకు కార్యదర్శులుగా రాణిస్తున్నారు. కొన్ని చోట్ల జిల్లా కమిటీల కార్యదర్శులుగా కూడా బాధ్యతలు చేపడుతున్నారు. ప్రెస్, ప్రచార రంగాలలో పనిచేస్తున్నారు. అలాగే బీజప్రాయంలో అభివృద్ధి చెందుతున్న విప్లవ ప్రజా రాజ్యాధికార సంస్థల (ఆర్‌పిసి)లో మహిళల భూమిక ముఖ్యమైంది. ఆర్‌పిసిలో సభ్యులుగా, ఆర్‌పిసి అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా , వివిధ విభాగాల బాధ్యులుగా వారు ప్రజా రాజ్య నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.

సాయుధ వ్యవసాయ విప్లవ పోరాటం తీవ్రతరమై రాజ్య వ్యతిరేక సాయుధ పోరాటంగా అభివృద్ధి చెందిన క్రమంలో ప్రజా విముక్తి గెరిల్లా దళాలు, ప్లాటూన్లు ఉనికిలోకి రావడంతో ఇందులో కూడా మహిళలు చేరడం ఆరంభమైంది. పిఎల్‌జిఏ ఆవిర్భావంతో విడి విడి యూనిట్లు ఒక గెరిల్లా సైన్యంగా సంఘటితం కావడంతో ఆ యూనిట్లలో భాగంగా ఉన్న గెరిల్లా మహిళలందరూ సైన్యంలో భాగమయ్యారు. వారు ఇంకెంత మాత్రమూ అబలలు కాదు. సమర రంగాన సాహసంగా పోరాడుతూ సాహసిక గెరిల్లాలుగా, కమాండర్లుగా ఎదుగుతూ సబలలమని నిరూపించుకుంటున్నారు. ఆకాశంలో సగం, పోరాటంలో సగం, త్యాగాలలో సైతం వెనుదీయం అంటూ తమ వంతు పాత్రను బాధ్యతగా నిర్వహిస్తున్నారు.

పార్టీ నేతృత్వంలో పిఎల్‌జిఏ అండతో బీహార్–ఝార్ఖండ్, దండకారణ్యం, ఏఓబి, పశ్చిమ బెంగాల్, ఒడిషా తదితర స్పెషల్ ఏరియాలు, జోన్లు, రాష్ట్రాల్లో విప్లవ మహిళా ఉద్యమం అభివృద్ధి చెందుతోంది. ప్రతీ పోరాటంలోనూ మహిళలు పెద్దయెత్తున పాల్గొంటున్నారు. మహిళా సమస్యలపై అనేక పోరాటాలు జరుగుతున్నాయి. ప్రతి యేటా మార్చ్ 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా గొప్ప స్ఫూర్తితో జరుపుకుంటున్నారు. సభలు, సెమినార్లలో వేలాది మంది మహిళలు పాల్గొనడం సాధారణమైంది. ఇవి మొదట్లో బహిరంగంగానే జరిగినా ప్రభుత్వం ఉద్యమ ప్రాంతాల్లోని విప్లవ మహిళా సంఘాలను నిషేధించడంతో రహస్యంగా జరుగుతున్నాయి. అయినా ప్రజల మద్దతుతో, పిఎల్‌జిఏ, ప్రజా మిలీషియా రక్షణలో వీటిలో మహిళల పాత్ర రోజు రోజుకూ పెరుగుతుందే కాని తగ్గటం లేదు. నేడు ఉద్యమ ప్రాంతాలలో మహిళలు వేల సంఖ్యలో విప్లవ మహిళా సంఘాలలో సంఘటితమై ఉన్నారంటే, దేశంలోని (ఎన్నికల్లో కూరుకుపోయిన బూర్జువా, రివిజనిస్టు మహిళా సంఘాల తూతూ మంత్రపు సభ్యత్వాలను వదిలేస్తే) మరే మహిళా సంఘాలలో కూడా ఇంతటి సభ్యత్వం లేదంటే అతిశయోక్తి కాదు.

### రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాటాలు

ప్రజాయుద్ధంలో మహిళల పాత్ర పెరుగుతుండడంతో దోపిడి రాజ్యం ఉద్యమ ప్రాంతాల్లోని మహిళల్ని అరెస్టు చేయటం, తీవ్ర

చిత్రహింసలకు, అవమానాలకు గురి చేయడం, సామూహిక లైంగిక అత్యాచారాలు, అమానవీయ హత్యలను ఒక ఆయుధంగా ఉపయోగించడం సాధారణమైపోయింది. సిపిఐ (మావోయిస్టు) ఆవిర్భావం తర్వాత పాలకవర్గాలు కొనసాగిస్తున్న దేశవ్యాప్త పాశవిక బహుముఖ దాడిలో ప్రత్యేకించి మహిళలు అనేక కష్టాలకు, కడగండ్లకు గురవుతున్నారు. మహిళా సంఘ సభ్యుల్ని, నాయకురాళ్లను, పిఎల్‌జిఏ సభ్యురాళ్లను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు చేస్తున్నారు. మహిళల్లో భయోత్పాతం సృష్టించి వారిని ఉద్యమం నుంచి వేరుచేయాలనేది వారి దుష్టపన్నాగం. కాని, పాశవికమైన రాజ్యహింసకు వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటనా ఉద్యమాలలో మహిళల భాగస్వామ్యం మరింత పెరుగుతున్నదే తప్ప తగ్గలేదు. ఆపరేషన్ గ్రీన్ హంట్‌లో భాగంగా పోలీసు, స్పెషల్ బలగాలు గ్రామాలపై తోడేళ్లలా పడి కనపడినవారిని పిట్టల్లా కాల్చివేసి హత్యాకాండ సాగిస్తున్న పరిస్థితుల్లో మహిళలు పోలీసు బలగాలను ప్రతిఘటించడంలో ముందుంటున్నారు. ఉద్యమ క్రమంలో ఏదేని పరిస్థితుల్లో శత్రు చేత చిక్కి జైళ్ల పాలైనప్పటికీ, జైళ్లలోనూ మహిళలు పోరాట బావుటాను ఎత్తిపడుతూ విప్లవ స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నారు.

యువతులను రక్షించుకునేందుకు వృద్ధ మహిళలు ముందుంటున్నారు. అక్రమంగా నిర్బంధించి తీసుకెళ్తున్న తమ సంబంధీకులను, సంఘ సభ్యులను, నాయకుల్ని, పార్టీ నాయకుల్ని విడిపించుకునేందుకు, పోలీసు కాల్పుల్లో అసువులు బాసిన వారి మృతదేహాల స్వాధీనం కోసం, సంఘటితంగా, కొన్నిసార్లు ఒంటరిగానే మహిళలు ప్రతిఘటిస్తూ వీరోచిత సాంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. మహిళలలో చిన్ననాటి నుంచే ప్రభుత్వాల పట్ల, వాటి కిరాయి పోలీసు మూకల పట్ల తీవ్రమైన కసి పెరుగుతూ రావటం, వారికి వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటనా పోరాటాలలో రాటుదేలటంతో పిఎల్‌జిఏలోకి మహిళల రిక్రూట్‌మెంట్ గణనీయంగా పెరుగుతూ వచ్చింది.

## ప్రజా పోరాటాలలో మహిళల పాత్ర

### ఝార్ఖండ్‌లో పోలీసు అత్యాచారాలకు వ్యతిరేకంగా

ఝార్ఖండ్‌లో 1997 నుంచి మహిళా ఉద్యమంపై నిర్బంధం తీవ్రతరమైంది. మహిళల్ని అవమానించడం కోసం అరెస్టు చేసి ఊరేగించేవారు. అనేక మంది మహిళలు జైళ్ల పాలయ్యారు. తీవ్రమైన రాజ్యహింసకు వ్యతిరేకంగా మహిళలు ప్రతిఘటనకు దిగారు. అనేక సందర్భాలలో పోలీసులను చుట్టుముట్టి చితకబాదారు. అరెస్టయిన మహిళా కార్యకర్తలను విడిపించుకోవడానికి పోలీస్‌స్టేషన్లకు పోయి ఘెరావ్ చేశారు. కొన్ని సందర్భాలలో గ్రామాలకు గ్రామాలే ప్రతిఘటనకు దిగేవి. కొన్నిసందర్భాలలో ఘెరావ్ చేస్తున్న మహిళలపై పోలీసులు కాల్పులు కూడా జరిపారు.

గ్రామాల్లోకి పోలీసులు రాగానే ఆదివాసీలు నగారా మోగిస్తారు. అది విన్న వెంటనే చుట్టుపక్కల గ్రామాల ప్రజలంతా పోలీసుల్ని ప్రతిఘటించడానికి విల్లు బాణాలు ధరించి ఒక చోటికి చేరుతారు. కొన్నిసార్లు పోలీసులపై విల్లుబాణాలతో యుద్ధం కూడా చేశారు. స్త్రీలు తమ చేతికందిన ఏదో ఒక వంట సామానే ఆయుధంగా అందుకొని వస్తారు లేదా రాళ్లు రువ్వుతారు. మిలిటెంట్ ప్రతిఘటన ద్వారా పోలీసులకు బుద్ధి చెపుతారు. దాదాపు ప్రతి సందర్భంలోనూ పోలీసులతో తప్పులకి క్షమాపణలు చెప్పించి, అటువంటి తప్పులు ఇంకెప్పుడూ చేయమని, మరొకసారి ఆ గ్రామానికి రామని ఒప్పందం రాయించుకుంటారు. మచ్చుకు కొన్ని ఘటనలు చూద్దాం : పోలీసులు ఒకమ్మాయిపై లైంగిక అత్యాచారం చేసిన ఒక ఘటనలో 3000 మంది మహిళలు 24 గంటల పాటు రాస్తారోకో చేశారు. రాత్రిపూట పురుషులు వారికి అండగా ఉన్నారు. అత్యాచారం చేసిన పోలీసును పట్టుకొని దేహశుద్ధి చేశారు. చివరికి డిఎస్‌పి వచ్చి క్షమాపణ చెప్పి మళ్లీ తమవైపు నుంచి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకుంటామని రాసి ఇచ్చాడు. 2002 మార్చి 8 సందర్భంగా కొంతమంది సాంస్కృతిక సంఘ బాలికలను పోలీసులు అరెస్టు చేశారు. కాని, ప్రజల వత్తిడికి వారిని మరుసటి రోజు విడుదల చేయక తప్పలేదు.

2007 జూన్‌లో బొకారో జిల్లా నవాడీ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్ ప్రమోద్ సింగ్ మహిళలపై సాగించిన దౌర్జన్యాలు, అత్యాచారాలు, అవమానాలకు వ్యతిరేకంగా వివిధ ప్రజాసంఘాలు, మహిళా సంఘాల నేతృత్వంలో ప్రజా ఉద్యమం జరిగింది. నక్సలైట్ల ఆచూకీ కోసమని డిగాగఢ్ పంచాయితీలోని బొన్‌కెత్తా, కోటి గ్రామాలలో అతని ఆగడాలకు ఎంతో మంది మహిళలు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. అతని ఆగడాలకు, అతనికి మద్దతును ఇస్తున్న డిజిపి చర్యలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున మహిళలు కదిలారు. పోలీసులు ప్రదర్శకులపై కూడా దాడులు చేశారు. ఒక మహిళా నాయకురాలిని, రైతు సంఘం కార్యకర్తను అరెస్టు చేశారు. దీంతో ఆగ్రహించిన మహిళలు పోలీస్‌స్టేషన్‌ను ఘెరావ్ చేశారు. వారిని వదిలేంతవరకూ అక్కడే బైఠాయించారు. చివరకు వారిని వదిలిపెట్టడమే కాక ప్రమోద్‌సింగ్‌ను సస్పెండ్ చేయక తప్పలేదు.

### కళింగనగర్ నిర్వాసిత ప్రజా ఆందోళనలో

ఒడిషాలోని జాజ్‌పూర్ జిల్లా కళింగనగర్ వద్ద టాటా దళారీ నిరంకుశ పెట్టుబడిదారులకు చెందిన టిస్కో కంపెనీ 12 వేల ఎకరాల ఆదివాసీల భూమిని గుంజుకొని నిర్మించతలపెట్టిన స్టీల్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలు (హెూ, ముండారీ, సంతాలీ) గత 2005 నుంచి మిలిటెంట్‌గా పోరాడుతున్నారు. ఈ ఆందోళనలో మహిళలు మిలిటెంట్ పాత్ర పోషిస్తున్నారు. ఈ పోరాటానికి మావోయిస్టు పార్టీ నేతృత్వంలోని పిఎల్‌జిఏ అండదండలు పూర్తిగా ఉన్నాయి. పోలీసుల తీవ్ర చిత్రహింసలు, వేధింపులు, అరెస్టులు, హత్యాకాండలను ఎదుర్కొంటూనే మహిళలు ఈ పోరాటంలో అగ్రభాగాన నిలిచారు. 2006 జనవరి 2న ప్రజలపై పోలీసుల హత్యాకాండతో ఆందోళన ఉగ్రరూపం దాల్చింది. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేసినప్పటికీ ప్రజల పోరాటచేవను దెబ్బతీసి ప్లాంట్ నిర్మాణాన్ని కొనసాగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా వివిధ రూపాల్లో ఉద్యమం కొనసాగుతూనే ఉంది.

### సింగూర్ ఆందోళనలో

2006 మే నెలలో రతన్‌టాటా నానో కార్ల ఫ్యాక్టరీ కోసం సింగూరు ప్రాంతంలో వెయ్యి ఎకరాల భూమి అక్రమణకు వ్యతిరేకంగా ప్రజలు

పెద్దయెత్తున ప్రతిఘటనకు దిగారు. దేశవ్యాప్తంగా విస్థాపన వ్యతిరేక పోరాటాల స్ఫూర్తితో ప్రత్యేకించి కళింగనగర్ ఆందోళన ప్రేరణతో, విప్లవకారుల, ప్రజాస్వామికవాదుల మద్దతుతో మిలిటెంట్ ఆందోళనను చేపట్టారు. ఈ ఆందోళనలో సైతం మహిళలు అగ్రభాగన నిలిచారు. పోరాటంలో క్రియాశీలంగా పాల్గొంటున్న అనేక మంది మహిళలను సిపిఎం గూండాలు, పోలీసులు చిత్రహింసలకు, అవమానాలకు, అత్యాచారాలకు గురిచేశారు. పదుల సంఖ్యలో అరెస్టు చేసి జైలు పాల్జేశారు. భూమి ఉచ్ఛేద్ ప్రతిరోధ్ కమిటీ క్రియాశీల కార్యకర్త తపసి మలిక్ అనే మైనర్ బాలికపై అత్యాచారం జరిపి హత్య చేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దయెత్తున నిరసన పెల్లుబికింది. యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలలో చేర్చుకుంటారనేది మోసమని అర్థమై శిక్షణ పొందుతున్నవాళ్లు తిరగబడ్డారు. చివరకు నానో కార్ల కంపెనీ నిర్మాణాన్ని ప్రభుత్వం రద్దు చేయాల్సి వచ్చింది. ఇది నిస్సందేహంగా ప్రజలందరి మద్దతుతో సింగూరు రైతాంగం సాధించిన విజయం.

### నందిగ్రామ్ ఆందోళనలో

పశ్చిమబెంగాల్‌లోని మేదినీపూర్ జిల్లా నందిగ్రామ్‌లో సలేం కంపెనీ ఆధ్వర్యంలో కెమికల్ హబ్ కోసం వేలాది ఎకరాల విలువైన సాగుభూమిని ఆక్రమించుకొని ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటుకు వ్యతిరేకంగా 2007 జనవరి 3 నుంచి ప్రజలు ఆందోళన చేపట్టారు. భూమిని, ఇళ్లను, గ్రామాలను కాపాడుకునేందుకు భూమి ఉచ్ఛేద్ ప్రతిరోధ్ కమిటి (బియుపిసి) నేతృత్వంలో వీరోచిత పోరాటంలో మహిళలు ముందుభాగాన నిలిచారు. అత్యంత వీరోచితంగా సాగిన ప్రజా ప్రతిఘటన ఫలితంగా ప్రభుత్వం నందిగ్రామ్‌లో సెజ్‌ను రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించక తప్పలేదు. అయితే సిపిఎం సోషల్ ఫాసిస్టు ప్రభుత్వం ఒక పథకం ప్రకారం 2007 మార్చ్ 14న, నవంబర్ 6-14 మధ్య అమానవీయ హత్యాకాండలు-అత్యాచారాలు సాగించి సింగూర్ లాంటి పోరాటాలు నందిగ్రామ్ బాట పట్టకుండా నిరోధించాలని కలలు కన్నది. నవంబర్ హత్యాకాండలో భాగంగా పోరాటంలో అగ్రభాగాన నిలిచినందుకు పదుల సంఖ్యలో మహిళల్ని – తల్లుల ముందు కూతుళ్లను, కొడుకుల ముందు తల్లులను సిపిఎం గూండాలు సామూహికంగా అత్యాచారాలు చేశారు. అనేక వందల మందిని హత్యచేసి, మాయం చేసి, వేయి మందికి పైగా ప్రజల్ని గాయపర్చారు. వేలాది ఇళ్లను తగులబెట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రాజీలేకుండా నందిగ్రామ్ ప్రజలు సాగించిన పోరాటం గొప్ప పోరాటంగా చరిత్రలో నిలిచిపోయింది. ఇలాంటి అనేక పోరాటాలకు ప్రేరణగా నిలిచింది.

### లాల్‌గఢ్ ప్రజా తిరుగుబాటులో

పిఎల్‌జిఏ నిర్వహించిన సల్బొని ఆంబుష్ తర్వాత లాల్‌గఢ్ ప్రజలపై పోలీసుల అత్యాచారాలకు వ్యతిరేకంగా చెలరేగిన పోరాటం అనతికాలంలోనే దావానలంలా మారింది. 'లాల్‌గఢ్ తిరుగుబాటు' అయ్యింది. పోలీసు అత్యాచారాల వ్యతిరేక ప్రజా కమిటీ నాయకత్వంలో సాగిన ఈ తిరుగుబాటులో వందలు, వేలుగా మహిళలు ప్రముఖ పాత్ర నిర్వహించారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడిన పోలీసు అధికారులు, ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని, హర్మద్‌వాహినిని నిరాయుధం చేయాలని, పోలీసు దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతం నుంచి పోలీసుల్ని తన్నితరమటంలో 1100 గ్రామాలతో కూడిన ఆ ప్రాంతంలోకి పోలీసులు, ప్రభుత్వం ప్రవేశించకుండా బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా అన్ని రోడ్లను మూసేయడంలో, మందుపాతర్లను, బూబీట్రాప్‌లను అమర్చడంలో, 1300-1400 గ్రామాల్లో రాత్రిళ్లు కాపలా కాయడంలో సిధూ-కానూ ప్రజా మిలీషియాలో పెద్దయెత్తున చేరిన మహిళలు పాల్గొన్నారు. సాంప్రదాయ ఆయుధాలతో లాల్‌గఢ్ నుంచి కలకత్తా వరకూ జరిగిన అనేక ప్రదర్శనలలో మహిళలు ముందు నిలబడ్డారు. ఈ తిరుగుబాటు నిర్మాణంలో, అభివృద్ధిలో మన పార్టీ, పిఎల్‌జిఏ ప్రముఖ పాత్ర పోషించాయి.

సిపిఎం పార్టీ కార్యాలయాలను, పోలీసు క్యాంపులుగా ఉపయోగపడుతున్న ప్రభుత్వ భవనాల్ని కూల్చివేయడంలో, హర్మద్‌వాహినిని నడిపే సిపిఎం నాయకులను, వారి గూండాలను, ఇతర సాయుధ గ్యాంగులను మట్టిగరిపించడంలో, 2009 జూన్‌లో కేంద్ర, రాష్ట్ర సంయుక్త బలగాలు చేపట్టిన 'లాల్‌గఢ్ ఆపరేషన్'ను వేలాది మంది ప్రజలు వందలాది గ్రామాలలో ప్రతిఘటించడంలో, 50కి పైగా గ్రామాల్లో భూములు స్వాధీనం చేసుకోవడంలో, ప్రత్యేకించి 2010 జులైలో సోనాముఖి మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా ఝార్‌గ్రామ్‌లో పెద్దయెత్తున సాగిన ప్రదర్శనలలో, పెద్దఎత్తున ప్రజల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో మహిళలు అగ్రభాగాన నిలిచారు. ఫలితంగా హర్మద్‌వాహిని గూండాల, సంయుక్త బలగాల దాడులలో పదుల సంఖ్యలో మహిళలు అత్యాచారాలకూ, హత్యలకూ గురయ్యారు. అర్చనా సింగ్, ఆమె కూతురు, సావిత్రి సొరేన్, ఆసుమతి ముర్మూ, చుడామణి, పార్వతి రాణా, ఫత్గూల్ మాండీ, ఖుకూ మహతో, ఫుల్‌మణి మెయితీ, సరస్వతి దొలుయి, ఆర్తీ మండల్, గీతాలీ అడక్ వంటి అనేక మంది మహిళలు ఈ దాడుల్లో నేలకొరిగారు.

పోలీసు పాశవిక దాడులకు వ్యతిరేకంగా ప్రజా పోరాటంగా మొదలై సాయుధ ప్రజా తిరుగుబాటుగా మారడం, ప్రభుత్వ వ్యతిరేక పోరాటంగా మొదలై ప్రజా రాజ్యాధికార నిర్మాణంవైపు, అధికార స్వాధీనం వైపు లాల్‌గఢ్ పోరాటం ఎదగడంలో మహిళల క్రియాశీల పాత్ర చెప్పుకోదగినది.

### నారాయణపట్నా ఉద్యమంలో మహిళల ప్రతిఘటన

భూమి సమస్య రాజ్యాధికార సమస్యతో ముడిపడి ఉందని నారాయణపట్నా ఉద్యమం మరోసారి ఎజెండాలోకి తెచ్చింది. ఈ ఉద్యమంలో సారా వ్యతిరేక పోరాటంలోనూ, భూ పోరాటాల్లోనూ మహిళలు పాత్ర ఉత్తేజకరమైనది. ప్రజా మిలీషియా నిర్మాణ రూపమైన 'ఘెనువా బాహిని'లోనూ మహిళలు చురుగ్గా పనిచేస్తున్నారు. ప్రతీ కార్యక్రమంలో మహిళలు సగ భాగం అవుతున్నారు. వాళ్లు తమ వర్గ సోదరులతో భుజం భుజం కలిపి వీరోచితంగా పోరాడుతూ సగర్వమైన భాగస్వామ్యాన్ని వహిస్తున్నారు. మహిళల భాగస్వామ్యం లేని ఆందోళన, ప్రదర్శన, ప్రతిఘటన, సభ, సమావేశం ఏదీ వుండదు. కొన్నింటిలో మహిళలే ముందు భాగాన వుంటుండగా, మరి కొన్నిటిని కేవలం



**దండకారణ్యంలో మహిళా మిలీషియా**

మహిళలే స్వయంగా నిర్వహిస్తున్నారు.

పోరాటంలో చురుకైన పాత్ర వహిస్తోన్న మహిళలపై నిర్బంధం కూడా తీవ్రంగానే కొనసాగుతున్నది. పోలీసు దాడుల్లో ఎంతో మంది మహిళలు పోలీసులూ, శాంతి కమిటీ గూండాల అత్యాచారాలకు, విచక్షణా రహితమైన చిత్రహింసలకు, అమానవీయమైన అవమానాలకు గురవుతున్నారు. మహిళా సంఘ నాయకురాళ్లను, సభ్యులను, సాధారణ మహిళలను సైతం అక్రమంగా అరెస్టు చేసి జైళ్లలో నిర్బంధిస్తున్నారు. పలువురు మహిళలు 'మోస్ట్ వాంటెడ్'గా వున్నారు.

ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ప్రతిఘటించడం మహిళలకు ముఖ్య కర్తవ్యంగా మారింది. 2010 ఏప్రిల్ 14న నారాయణపట్నాలో జరిగిన ర్యాలీలో 10 వేల మంది మహిళలు పాల్గొన్నారు. వారు అక్రమంగా జైలులో నిర్బంధించిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

పోలీసులు, శాంతిసేన తదితర మూకల దాడులు గ్రామాలపై నిత్యకృత్యమైపోయిన పరిస్థితిలో ప్రతిఘటించడం కోసం మహిళలు సాంప్రదాయక ఆయుధాలతో పాటు, కారం పొడిని ఎల్లప్పుడూ సిద్ధంగా వుంచుకుంటున్నారు. 'మేం ముందు వుంటాం, మీరు మా వెనక వుండండి' అని పురుషులను వెనక్కి పంపి తామే ప్రతిఘటనకు నాయకత్వం వహించి పోలీసులతో ఘర్షణపడుతూ గాయపర్చి, తరిమి కొట్టిన సంఘటనలు కూడా వున్నాయి.

బొరిగి పంచాయితీలోని లెల్లిపాయ గ్రామంపై 2009 జూన్‌లో 50 మంది పోలీసులు దాడి చేసి ఇండ్లలోకి దూరి సామాన్లన్నీ చిందరవందర చేసి పురుషులను పట్టుకెళ్లడానికి ప్రయత్నించారు. దానితో మహిళలంతా కలిసి ఒక పోలీసును పట్టుకొని కొట్టారు. భయపడి పోయిన పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి ఆ పోలీసును విడిపించుకొని పారిపోయారు. మరోసారి ఈ గ్రామంపై దాడి చేసినప్పుడు పక్కనే వున్న మంజరిగూడ గ్రామ మహిళలు కూడా కలిసి ప్రతిఘటించి పోలీసులను తరిమికొట్టారు.

తెంతుల్‌పొదర్ పంచాయితీలోని కనక గ్రామంపై పోలీసులు దాడి చేసి సీరిక సన్నమ అనే గ్రామస్థుడిని చేతులు విరిచికట్టి తీసుకెళ్తూ వుంటే ఈ గ్రామ మహిళలు కొట్లాడి విడిపించారు.

బలిపట్టా పంచాయితీ డుంశిలి గ్రామస్తులు లీవు, మీనో అనే ఇద్దరు యువకులను పోలీసులు పట్టుకెళ్లి నారాయణపట్నా పోలీసు స్టేషన్లో నిర్బంధిస్తే వారి భార్యలు వెళ్లి 'ఏం నేరం చేశారు?' అంటూ కొట్లాడి విడిపించుకొని వచ్చారు.

బందుగాం బ్లాక్ కౌరుబడి పంచాయితీ జంగిడి వలస గ్రామంపై 2009, ఆగస్ట్ 3న 35 మంది ఎ.పి. గ్రేహౌండ్స్ పోలీసులు దాడి చేశారు. ఆ సమయంలో గ్రామంలో మహిళలు మాత్రమే వున్నారు. వాళ్లంతా పోలీసులను చుట్టుముట్టి ఘర్షణ పడుతూనే పనులకు వెళ్లిన తమ పురుషులకూ, సమీప గ్రామస్తులకూ కబురు పంపించారు. కొద్ది సేపట్లోనే అన్ని వైపుల నుండి స్త్రీ పురుషులు సాంప్రదాయక ఆయుధాలతో వచ్చి పోలీసుల దగ్గరున్న ఆయుధాలూ, సెల్‌ఫోన్లూ, కిట్ బ్యాగులను గుంజుకున్నారు. ఆంధ్ర పోలీసులు ఒడిశాలోకి ఎందుకొస్తున్నారంటూ వారిని తాళ్లతో కట్టేశారు. కొంతమంది పోలీసులు 'మాకు పిల్లలున్నారు వదిలేయండి' అంటూ ప్రజల కాళ్లా వేళ్లా పడ్డారు. బి.డి.ఓ., ఎస్.ఐ.లు వచ్చి హామీ పత్రం రాసి ఇస్తేగానీ ప్రజలు పోలీసులను వదిలేయలేదు.

బొరిగి పంచాయితీ దిగువలొచ్చ అనే గ్రామంలో పోలీసులు దాడి చేసినప్పుడు ఒక యింట్లో వంట చేస్తున్న పెజ్జును (స్త్రీ వేషధారణలో వుండి ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం పూజలు చేసే పురుషుడు) మహిళగా భావించి వేధించడానికి ఇద్దరు పోలీసులు లోపలికి వెళ్లారు. వెంటనే ఆ పెజ్జు పొయ్యి మీద వున్న వేడి నీళ్లను పోలీసుల పైకి విసిరాడు. కాలిపోయిన మొహాలతో, హాహాకారాలతో పోలీసులు పరుగులు తీశారు. పారిపోతున్న పోలీసులపై మహిళలు, పిల్లలు రాళ్లు విసురుతూ ఊరి పొలిమేర వరకూ వెంట తరిమారు.

2009 అక్టోబర్ నెలలో పోలీసులు ఛసి ములియా సంఘం నాయకులు నాచిక లింగ, సింగన్న, రాంపాడలను అరాచకులుగా, లూటీ చేసేవారుగా చిత్రీకరిస్తూ వారి ఫోటోలను ముద్రించిన పోస్టర్లను వేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ మహిళలే రెండు వేలమంది కదిలి నారాయణపట్నా పోలీస్ స్టేషన్‌ను చుట్టుముట్టారు. స్టేషన్ ఆవరణలో వున్న పోస్టర్లను చింపివేశారు. స్టేషన్ గేట్లకు తాళం వేసినా, లాఠీఛార్జ్ చేసినా వెనక్కి తగ్గకుండా గేట్లు దూకి వెళ్లి స్టేషన్ ఆఫీసర్‌ను నిలదీశారు.

2009 నవంబర్ 20న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిలదీసిన సంఘటనలోనూ మహిళలు చురుగ్గా పాల్గొన్నారు. కాల్పుల అనంతరం అందరూ చెల్లా చెదురై పోయిన పరిస్థితిలో, సింగన్న, ఆంద్రుల శవాల కోసం ఎవరు వెళ్లినా అరెస్ట్ చేస్తారనే ఆందోళనాకరమైన పరిస్థితిలో మహిళలే వెళ్లి పోలీసులతో కొట్లాడి శవాలను తీసుకొచ్చారు. మహిళల చొరవ వల్లనే వేలాది మంది ప్రజలు తమ ప్రియతమ నాయకుల అంత్యక్రియలను గౌరవప్రదంగా జరుపుకోగల్గారు.

నవంబర్ 20 సంఘటన తర్వాత పోలీసులు గ్రామాలపై విచ్చలవిడిగా దాడులు చేసి పురుషులను పట్టుకొని తుపాకీ మడమలతో కొట్టడం, అరెస్ట్ చెయ్యడం సర్వ సాధారణం అయింది. ఇటువంటి ఎన్నో సందర్భాల్లో మహిళలు తీవ్రంగా ప్రతిఘటించారు, పోలీసుల వెంటబడి పురుషులను విడిపించుకోవడంలోనూ, పోలీస్ స్టేషన్లను ఘెరావ్ చేయడంలోనూ, ర్యాలీలూ, ధర్నాలు చేయడంలోనూ మహిళలు చురుగ్గా ఉంటున్నారు. ఇలా మహిళలు ప్రతిఘటించిన అనేక సందర్భాల్లో పోలీసులు మహిళలను బూతులు తిట్టడం, కొట్టడం చేస్తున్నారు. పిల్లలను సైతం ఉపేక్షించడం లేదు. పోలీసుల ఈ దౌర్జన్యాల కారణంగా అనేక మంది మహిళలు, పిల్లలు తలలు పగిలి గాయాలపాలయ్యారు. అలా గాయాలతోనే, పగిలిన తలలతోనే పోలీస్ స్టేషన్లకు వెళ్లి కొట్లాడి తమ వారిని విడిపించుకున్న ఘటనలు వున్నాయి.

సంఘ నాయకులనూ, పురుషులను అరెస్ట్ చేస్తుండడం వల్ల గ్రామాల్లో మహిళలు, పిల్లలు, వృద్ధులే వుంటూ వ్యవసాయ పనులు చేస్తున్నారు. సాంప్రదాయక ఆయుధాలతో సెంట్రీలు చేస్తూ తమ గ్రామాలనూ, ఆస్తులనూ, పంటలనూ రక్షించుకుంటున్నారు. సంతలకు సైతం మహిళలూ, వృద్ధులే వెళ్లి నిత్యావసర వస్తువులను తెచ్చుకుంటున్నారు.

పోలీసులూ, భూస్వాములు ఎన్ని ఆటంకాలు కల్పించినా, కోతలకు వస్తే కాల్పులు జరుపుతామని బెదిరించినా పోరాడి సాధించుకున్న తమ భూముల్లో పంటల కోతలకు మహిళలు నడుం బిగిస్తున్నారు. కాల్పులు జరిపినా, నెత్తురు పారినా, ఆ భూముల్లోనే ప్రాణాలు విడుస్తాం కానీ ఆ భూములను వదలం అని ప్రతిన బూనుతున్నారు. వర్తమాన చరిత్రకు సరికొత్త సాహసిక అధ్యాయాలను జోడిస్తున్నారు.

ఇదే విధంగా ఒడిషాలోని నియమగిరి, పోస్కో, మాలి, దేవమాలి గంధమర్దన్, ఆంధ్రప్రదేశ్‌లోని సోంపేట, కాకరాపల్లి తదితర నిర్వాసిత ప్రజా ఆందోళనల్లో, ప్రత్యేక తెలంగాణ పోరాటంలో మహిళలు క్రియాశీలంగా పాల్గొంటూ పాలకవర్గాల దోపిడి విధానాలను ఎదిరిస్తున్నారు.

## మిలటరీ రంగంలో మహిళల పాత్ర

నేడు పిఎల్‌జిఏలోని మూడు బలగాలలో – ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలలో – భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో క్రియాశీలంగా ప్రజాయుద్ధంలో పాలుపంచుకుంటున్నారు. ప్రజా మిలీషియా సభ్యులుగా, కమాండర్లుగా, మిలీషియా కమాండర్–ఇన్–చీఫ్‌లుగా, లోకల్ గెరిల్లా దళాలలో, ప్లాటూన్లలో, కంపెనీలలో, సప్లై దళాలు, ప్లాటూన్‌లలో సభ్యులుగా, ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యులుగా, ఆయుధాల తయారీ–రిపేరింగ్ యూనిట్లలో మెకానిక్‌లుగా, పార్టీ నాయకత్వానికి గార్డులుగా, మిలటరీ ఇన్‌స్ట్రక్టర్లుగా, డాక్టర్లుగా, టైలర్లుగా ఇలా అనేక డిపార్టుమెంట్లలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సైనిక రంగంలో మరిన్ని బాధ్యతలలో రాణించేందుకు కృషి చేస్తున్నారు. శత్రువుతో యుద్ధంలో పాలుపంచుకుంటూ ప్రజాయుద్ధాన్ని ఉన్నతస్థాయికి పెంపొందించడంలో ముఖ్యమైన భూమిక పోషిస్తున్నారు. చివరి ఊపిరి వరకూ పోరాడాలనే దృఢసంకల్పం, త్యాగస్ఫూర్తి ప్రదర్శిస్తున్నారు. కొన్ని ఆంబుష్‌లలో కమాండర్లుగా కీలకమైన భూమిక పోషించి తమ సామర్థ్యాన్ని చాటుతున్నారు. గత దశాబ్ద కాలంలో జరిగిన ప్రధాన యుద్ధ చర్యలన్నింటిలోనూ మహిళల భూమిక ఉంది. మహిళలు లేకుండా జరుగుతున్న యుద్ధచర్యలు బహు తక్కువ.

## పునాది బలగాలైన ప్రజా మిలీషియాలో మహిళల పాత్ర

భూస్వామ్య వ్యతిరేక, ప్రభుత్వ–రాజ్య వ్యతిరేక పోరాటాలలోనూ, బహుళ జాతి కంపెనీలు, సెజ్‌లు, గనులు, పోలవరం భారీ నీటి ప్రాజెక్టులు మొదలైన వాటి వల్ల నిర్వాసితులయ్యే ప్రజల పోరాటాలలోనూ, రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాటాలలోనూ ప్రజా ప్రతిఘటనకు ప్రత్యక్ష నాయకత్వం వహిస్తున్నది ప్రజా మిలీషియానే. నందిగ్రామ్, సింగూర్, కళింగనగర్, లాల్‌గఢ్, నారాయణపట్నా, నియమగిరి, విశాఖ బాక్సైట్ వ్యతిరేక పోరాటాలలో ప్రజలు మిలిటెంట్ సాంప్రదాయ ఆయుధాలు పట్టుకొని మిలిటెంట్‌గా పోరాడారు/ పోరాడుతున్నారు. ఈ ప్రజా ప్రతిఘటనా పోరాటాలన్నింటిలో మహిళల పాత్ర ప్రముఖమైంది.

## సల్వాజుడుం, సేంద్ర వంటి విప్లవ ప్రతీఘాతుక క్యాంపెయిన్లలో

సల్వాజుడుం, సేంద్ర వంటి విప్లవ ప్రతీఘాతుక క్యాంపెయిన్లను, ఎస్‌పిఓ, కోయ కమాండో, టిపిసి, జెపిసి, సశస్త్ర పీపుల్స్ మోర్చా, హర్మద్ వాహిని, నాసుస్, గ్రామ రక్షణ కమిటీలు, శాంతి కమిటీలు మొదలైన విప్లవ ప్రతీఘాతుక సంఘాలను, 2009 మధ్య నుంచి సాగుతున్న ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఎదుర్కొనేందుకు ప్రజా మిలీషియా చేతిలో 'బూబీట్రాప్‌లు లేదా ప్రెజర్ బాంబులు', 'సాంప్రదాయక ట్రాప్‌లు' పదునైన ఆయుధంగా ఉపయోగపడుతున్నాయి. పోలీసు బలగాలు గ్రామాలకు వచ్చే దిశలో ఇలాంటి బొందలు తవ్వేవాళ్లు. రాత్రిపూట రహస్యంగా గ్రామాలపై దాడికి వచ్చే పోలీసు బలగాలు ఇలాంటి ట్రాప్స్‌లో పడి అందులో నాటిన వెదురు కొయ్యలు, ఇనుప చువ్వలు, విల్లంబులు దిగబడి తీవ్రంగా గాయాలపాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దీంతో అడ్డూ ఆపూ లేకుండా గ్రామాలపై దాడికి వచ్చే పోలీసు బలగాలకు అనేక పరిమితులు ఏర్పడ్డాయి. వేలసంఖ్యలో

సాంప్రదాయక బూబీట్రాప్‌లు తవ్వడంలో మహిళా మిలీషియా సభ్యుల పాత్ర చాలా ముఖ్యమైనది.

ఇలా ప్రజా ప్రతిఘటనా కార్యకలాపాలలో మహిళలు ఏమాత్రం ఊగిసలాట లేకుండా పాల్గొనడమే కాకుండా, యుద్ధచర్యలలో వారికి ఇచ్చిన బాధ్యతను జయప్రదం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. పోలీసు బలగాల సప్లైలను స్వాధీనం చేసుకోవటంలో ప్రజా మిలీషియా, పిఎల్‌జిఏ బలగాలు నిర్వహించిన అనేక చర్యలలో కూడా మహిళలు గణనీయంగానే పాల్గొంటున్నారు. కిరాయి పోలీసు మూకల దాడుల నుండి గ్రామాలను, ప్రజలను, ఆస్తులను రక్షించడంలో ఆర్‌పిసిల నాయకత్వంలో ప్రజా రక్షణ కమిటీలు చేపట్టే రక్షణ చర్యలలో ప్రజా మిలీషియా బలగాలు ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా సెంట్రీలు నిర్వహించడంలో, పోలీసు బలగాలు దాడికి వస్తే మాటుగాసి విల్లంబులతో, బర్మార్లతో దాడి చేయడంలో మిలీషియా మహిళలు ధైర్యంగా నిలబడుతున్నారు. ఊర్లను, ప్రాణాలను, పంటలను కాపాడుకోవడానికి పసిబిడ్డల తల్లులు కాన్పు అయిన 8 రోజులకే పసిగుడ్డును వీపుకు కట్టుకొని సెంట్రీ చేసిన ఘటనలు, నిండు గర్భవతులు, అంగవికలురైన (గుడ్డి, మూగ, కుంటి) మహిళలు సైతం సెంట్రీలు చేసిన ఘటనలు ఉన్నాయి.

అలాగే గ్రామాలలో పొలాలు దున్నడం, విత్తనాలు వేయడం, పంటలు కోయడం, సమిష్టి పనులలో పాలు పంచుకోవడం తదితర ఉత్పత్తి పనుల్లో, పేద రైతులకు సహకరించడంలో మిలీషియా మహిళల పాత్ర ఎంతో ప్రశంసనీయమైంది. కిరాయి పోలీసు మూకలు, సల్వాజుడుం గూండాలు గ్రామాలపై దాడులు చేసి తగులబెట్టిన ఇళ్లను కట్టించడంలో, ఆ కుటుంబాలను ఓదార్చి ధైర్యాన్ని కల్పించడంలో మహిళలు ఓపికగా కృషి చేస్తున్నారు. అక్కడ ప్రజల, ప్రత్యేకించి మహిళల జీవితమే యుద్ధంగా మారిందనేది ఈ ఘటనలు సూచిస్తున్నాయి.

బూటకపు ఎన్‌కౌంటర్లకు, అరెస్టులకు, పోలీసు హత్యాకాండ–అత్యాచారాలకు నిరసనగా జరిగే బంద్‌ల సందర్భంగా ప్రజా మిలీషియా బలగాలు వందలాది కదలడం, వారు వేలాది మంది ప్రజలను కదిలించి ప్రభుత్వ, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ఆస్తులను ధ్వంసం గావించడంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నారు. ఇలాంటి ఘటనలలో మహిళలు పెద్దయెత్తున పాల్గొనడమే కాక కొన్నింటికి మహిళా మిలీషియా కమాండర్లు నాయకత్వం వహించారు.

2006లో దండకారణ్యంలోని బైలదిల్లా గుట్టలపై ఎన్‌ఎండిసి గనులలో పేలుడు పదార్థాల గోడౌన్‌లపై పిఎల్‌జిఏ దాడి చేసింది. దాదాపు 20 టన్నుల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొంది. వీటిని మోసుకొని రావడానికి 900 మంది ప్రజా మిలీషియా బలగాలు పిఎల్‌జిఏకు సహకరించాయి. ఈ మిలీషియాలో 40 శాతం మహిళలు పాల్గొని తమ వంతు బాధ్యతను సాహసోపేతంగా నిర్వహించారు. ఈ దాడి మిలీషియా మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. 2009లో తూర్పు బస్తర్ ప్రాంతంలో ఇదే విధంగా పేలుడు పదార్థాల స్వాధీనంకై ప్లాన్ చేసుకున్న దాడిలో పాల్గొన్న 500–600 మిలీషియాలో 30 శాతం మంది మహిళలు పాల్గొన్నారు. 2010 మే 13న 'ఆపరేషన్ అమ్మోనియా'లో స్వాధీనం చేసుకున్న 17 టన్నుల అమ్మోనియం నైట్రేట్‌ను మోసుకొని వచ్చిన మిలీషియాలో 30 శాతం మహిళలు ఉన్నారు.

పోలీసుల దాడుల్లో అనేక మంది మిలీషియా మహిళా కమాండర్లు, సభ్యులు శత్రువుతో హోరాహోరీ పోరాడుతూ నేలకొరిగారు. పశ్చిమ బస్తర్‌లో మిలీషియా ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ పొట్టామీ ఆయితి (అవునార్), మిలీషియా సభ్యులు దక్షిణ బస్తర్‌లో కామ్రేడ్స్ మిడియం ఆయితే, తూర్పు బస్తర్‌లో కామ్రేడ్స్ దస్రీ సలామీ, రానే గావ్‌డే, పూలో వద్దె, రామోలి వద్దె, మాడ్‌లో సంతోషి మొదలైనవారు పోలీసుల తూటాలకు ఎదురొడ్డి పోరాడుతూ నేలకొరిగారు. పోలీసుల అత్యాచారాలకూ– హత్యలకూ గురై గడ్చిరోలిలో కామ్రేడ్ సునీతా మాడవి, దక్షిణ బస్తర్‌లో కామ్రేడ్స్ మున్ని (కుంట), తెల్లం భూమే అనే మిలీషియా మహిళా సభ్యులు అమరులయ్యారు. దక్షిణ బస్తర్‌లో పాము కరిచి మిలీషియా ప్లాటూన్‌లో సెక్షన్ డిప్యూటీ కమాండర్ కామ్రేడ్ కరటం దేవే చనిపోయింది. అవునార్‌లో నేలకొరిగిన కామ్రేడ్ ఆయితి రెండున్నర యేళ్ల పాటు మిలీషియా ప్లాటూన్ కమాండర్‌గా సల్వాజుడుం దాడుల మధ్య అత్యంత ధైర్యసాహసాలతో పోరాడుతూ ఆదర్శంగా నిలిచింది. సల్వాజుడుం దాడులను ప్రతిఘటించేందుకు ప్రజలను సాంప్రదాయ ఆయుధాలతో సాయుధం చేసేందుకు ఆమె ఎంతగానో శ్రమించింది.

ప్రజా మిలీషియా బలగాలు పార్ట్‌టైంగా పనిచేసేవే అయినప్పటికీ యుద్ధచర్యలలో నిమగ్నమైనప్పుడు వారి జీవన అవసరాలు తీరడం కష్టమయ్యేది. ఒక్కోసారి తినడానికి తిండి కూడ దొరికేది కాదు. జావ తాగి తమ రక్షణ బాధ్యతలు నిర్వహించేవారు. ఒక్కో రోజు అది కూడ దొరకక సెంట్రీలోనే కళ్లు తిరిగి పడిపోయిన మహిళా కామ్రేడ్స్ కూడా ఉన్నారు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను సాగు చేయడం ద్వారా, అటవీ ఉత్పత్తులను సేకరించి అమ్మడం ద్వారా, సమిష్టిగా కూలిపనులు చేయడం ద్వారా ఈ సమస్యను అధిగమిస్తున్నారు. పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలు నిర్వహించే యుద్ధచర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వాటిలో తాము కూడా పాల్గొంటున్నారు.

### పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలలో మహిళల సాహసాలు

దౌల రెయిడ్, జహానాబాద్ రెయిడ్, గిరిడి రెయిడ్, మధుబన్ రెయిడ్, పదేడ ఆంబుష్, ఎన్‌ఎండిసి రెయిడ్, ముర్కినార్ రెయిడ్, జారాఘాటీ ఆంబుష్, రాణిబోదిలి రెయిడ్, కుదురు ఆంబుష్, ఉర్పల్‌మెట్ట ఆంబుష్, తాడిమెట్ల–1 ఆంబుష్, తోంగూడ ఆంబుష్, బట్టిగూడ ఆంబుష్, తడ్‌కేల్ ఆంబుష్, అనేక సల్వాజుడుం శిబిరాలపై జరిగిన రెయిడ్లు, ఖాస్‌మహల్ రెయిడ్, భీంబాంధ్ ఆంబుష్, భట్‌గావ్ రెయిడ్, కిరిబురు ఆంబుష్, మోదుగపాల్–1 ఆంబుష్, గంపకొండ ఆంబుష్, బలిమెల ఆంబుష్, తెల్లరాయి ఆంబుష్, మోదుగుపాల్–2 ఆంబుష్, బంద–1, బంద–2 ఆంబుష్‌లు, దామన్‌జోడి రెయిడ్, మర్కనార్ ఆంబుష్, మినప ఆంబుష్, మదనవేడ ఆంబుష్, లహిరి ఆంబుష్, టవ్వెటోలా ఆంబుష్, మాంధగిరి ఆంబుష్, పాలచెల్మ ఆంబుష్, కొంగెర ఆంబుష్, లఖీసరాయ్–కజరా ఆంబుష్, సరండా కౌంటర్ ఆపరేషన్ లాంటి భీషణ సమరాలలో మహిళలు ధైర్యంగా తమ పాత్రను నిర్వహించారు. శత్రువుపై సాహసోపేతంగా దూసుకెళ్లే క్రమంలో ఆలాటం (ఆంధ్రప్రదేశ్) ఆంబుష్‌లో కామ్రేడ్ సంధ్య, కోరాపుట్

క్యాంపెయిన్ (ఏఓబి)లో కామ్రేడ్స్ స్వరూప, రజిత, దండకారణ్యంలో డౌల రెయిడ్‌లో కామ్రేడ్స్ కరుణ, సోమారి, గంగలూరు సల్వాజుడుం శిబిరంపై రెయిడ్‌లో ఎంకి, ఝుమ్రాపహాడ్ రెయిడ్ (ఝార్ఖండ్)లో కామ్రేడ్ అంజు, నయాగఢ్ (ఒడిషా) ఆపరేషన్‌లో కామ్రేడ్స్ కమల, రాంబత్తి, తడికెల్ ఆంబుష్‌లో కామ్రేడ్ శాంతి, ఎంవి-79 దాడి (ఏఓబి)లో కామ్రేడ్ రత్న, కంచాల కౌంటర్ ఆంబుష్ (కోవర్టు ఆపరేషన్-దండకారణ్యం)లో కామ్రేడ్స్ మడకం బుద్రి, రవ్వ సన్ని, పూనెం జోగి, మడకం బాయి, వేకో విమల, గ్రామ వృద్ధ మహిళ, గునుకురాళ్ల ఆంబుష్ (ఏఓబి)లో కామ్రేడ్ సుజాత, మోదుగుపాల్ (దండకారణ్యం) ఆంబుష్‌లో రీనా, డైగూడ (ఏఓబి) ఆంబుష్‌లో కామ్రేడ మంగ్లీ, ముకరం-తాడిమెట్ల ఆంబుష్ (దండకారణ్యం)లో కామ్రేడ్ రుక్మతి లాంటి వీరవనితలు ఎందరో ప్రాణాలకు తెగించి పోరాడుతూ ప్రజాయుద్ధ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నారు. ప్రజాయుద్ధ అభివృద్ధిలో మహిళా కామ్రేడ్స్ నెలకొల్పిన ఆదర్శాలు పిఎల్‌జిఏకు స్ఫూర్తిగా నిలుస్తాయి.

వందలాది ఆయుధాలను ఆయుధాగారం నుంచి స్వాధీనం చేసుకున్న కోరాపుట్ క్యాంపెయిన్ (ఫిబ్రవరి 2004)లో మహిళలు అనేక మంది పాల్గొన్నారు. ఎత్తైన కొండల్లో కఠోరభరితమైన గెరిల్లా విన్యాసాల్లో పురుషులతో పాటు సమానంగా వాళ్లు పాల్గొన్నారు. ఈ క్యాంపెయిన్‌కు సన్నాహాల్లో భాగంగా ఏఓబిలోని ఈస్ట్ డివిజన్‌లో బత్తునూర్ గ్రామంలోకి వెళ్లిన పిఎల్‌జిఏ టీంను ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ బలగాలు చుట్టిముట్టి కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో కామ్రేడ్స్ స్వరూప, రజిత తమ టీం సభ్యుల్ని సురక్షితంగా రిట్రీట్ కావడానికి కవర్ ఇస్తూ నేలకొరిగారు.

2005 సెప్టెంబర్ 3న సిఆర్‌పిఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న మైన్‌ప్రూఫ్ వాహనాన్ని అత్యంత సాహసంగా పేల్చివేసి 24 మంది పోలీసులను మట్టిగరిపించిన పదేడ ఆంబుష్ (దండకారణ్యం)కు ఒక మహిళా కమాండర్ నాయకత్వం వహించి మహిళల సామర్థ్యాన్ని నిరూపించింది.

భారత పాలకవర్గాలను దిగ్భ్రాంతి పరిచిన 'ఆపరేషన్ రోప్‌వే'-నయాగఢ్ రెయిడ్ (2008 ఫిబ్రవరి 15)లో నెలల తరబడి నడక, పరిచయం లేని ప్రజలు, తెలియని భాష, ప్రాంతంలో, వందల కి.మీ.ల దూరం ప్రయాణం చేస్తూ, అనేక కష్టాలను, అడ్డంకులను పురుష కామ్రేడ్స్‌తో పాటు అధిగమిస్తూ పదుల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. దాడిలో తమకు అప్పగించిన బాధ్యతలను వీరోచితంగా నిర్వహించారు. అస్సాల్ట్‌లో పాల్గొనడం, ఆయుధాల సీజింగ్‌తో పాటు కమ్యూనికేషన్, రెక్కీ, గాయపడిన సైనికుల్ని మోసుకెళ్లి వైద్యం చేయడం తదితర బాధ్యతలను నిర్వహించారు. దాడికి సన్నాహాలలో ఉండగా ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ బలగాలు గుడారి గ్రామం వద్ద చుట్టుముట్టి దాడి చేశాయి. ప్లాటూన్-6లో ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యురాలు (పిపిసిఎం) కామ్రేడ్ కమల (మంగ్లో) శత్రువుతో పోరాడుతూ నేలకొరిగిపోయింది. నయాగఢ్ దాడిలో వందలాది ఆధునిక ఆయుధాల్ని, వేలాది మందుగుండును స్వాధీనం చేసుకొని రిట్రీట్ అవుతుండగా మరుసటి రోజు గొసామా సమరం జరిగింది. వీర ఎర్రగెరిల్లా యోధుల ప్రతిఘటనలో ఓఎస్‌పి అసిస్టెంట్ కమాండెంట్‌తో సహా ముగ్గురు ఎస్ఓజి కమాండోలు మట్టిగరవగా, శత్రువుతో హోరాహోరీ పోరాడుతూ ప్లాటూన్-6లోని మరో పిపిసిఎం కామ్రేడ్ రాంబత్తి, రీజినల్ కంపెనీ-1 సభ్యుడు కామ్రేడ్ ఇక్బాల్ అమరులయ్యారు.

మర్కనార్ ఆంబుష్ (2009 ఫిబ్రవరి 1)లో మహిళా కామ్రేడ్స్ ఒళ్లుగగుర్పొడిచే విధంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచే విన్యాసాలు సాగిస్తూ ఆదర్శనీయంగా నిలిచారు. ఏకె పట్టుకున్న ఒక పోలీసు జవాను తన ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకొని పారిపోతుండగా, 12 బోర్ గన్ పట్టుకున్న ఒక మహిళా గెరిల్లా వాడి వెంటపడి కాల్చిచంపి వాడి ఏకెను స్వాధీనం చేసుకుంది. మామూలుగా గాయపడిన ఒక శత్రువు ఎస్ఎల్ఆర్‌తో ఫైరింగ్ చేస్తుండగా, మరొక మహిళా కామ్రేడ్ పరిగెత్తుకుంటూ వెళ్లి వాడిని కాలితో తన్ని వాడి ఎస్ఎల్ఆర్‌ను లాక్కొచ్చింది. దీని ద్వారా పోరాటంలో మనిషి ఉన్నత చైతన్యమే గెలుపు ఓటముల్ని నిర్ణయిస్తుందని మరోసారి రుజువైంది.

చారిత్రాత్మక ముకరం-తాడిమెట్ల ఆంబుష్ (2010 ఏప్రిల్ 6)లో పెద్దసంఖ్యలో శత్రు బలగాలను నిర్మూలించడంలో మహిళా కామ్రేడ్స్ కూడా తమ వంతు పాత్ర నిర్వహించారు. ఈ దాడిలో ఆయుధాలు సీజింగ్ చేసుకుంటున్న క్రమంలో శత్రువు గ్రెనేడ్ పేలి సెక్షన్ కమాండర్ కామ్రేడ్ రుక్మతి నేలకొరిగింది.

2010 సెప్టెంబర్ 22న దక్షిణ బస్తర్ డివిజన్‌లో పిఎల్‌జిఏ ద్వితీయ, పునాది బలగాలు కలిసి నిర్వహించిన ఆంబుష్‌లో ఇద్దరు పోలీసులు మట్టిగరిచారు. ఈ ఆంబుష్‌కు ఒక మహిళా కామ్రేడ్ నాయకత్వం వహించింది.

దోపిడి వర్గసమాజంలోని పితృస్వామ్య భావజాలం విప్లవకారులపై కూడా బలంగానే ఉంది. పార్టీలో, పిఎల్‌జిఏలో, విప్లవ ప్రజాసంఘాలలో మహిళ కామ్రేడ్స్ చొరవకు, తెగువకు, ఎదుగుదలకు ఇది అడ్డంకిగా ఉంటోంది. సిపిఐ (మావోయిస్టు) కార్మికవర్గేతర ధోరణులకు వ్యతిరేకంగా 2009-2010లలో చేపట్టిన దిద్దుబాటు క్యాంపెయిన్‌లో పితృస్వామ్యంపై కూడా కేడర్లు పోరాడారు. పార్టీలో ఇటువంటి క్యాంపెయిన్లు గతంలో కూడా జరిగాయి. విమర్శ-ఆత్మవిమర్శ ద్వారా తప్పుల నుండి క్యాడర్లు ప్రత్యేకించి పురుష కామ్రేడ్స్ బయటపడేందుకు ప్రయత్నించారు. ప్రజల వరకూ తీసుకెళ్లి విద్య గరిపారు. పితృస్వామ్య భావజాల వ్యతిరేక పోరాటం మహిళా కామ్రేడ్స్‌లో ఆత్మవిశ్వాసం పెరిగేందుకు తోడ్పడింది. యుద్ధచర్యలలోనూ ఈ మార్పు కనపడుతున్నది. ❋

---

*(167వ పేజీ తరువాయి భాగం....)*

ఈటెలు ఉంటాయి."

ప్రజాయుద్ధంలో పిల్లల భాగస్వామ్యం అనివార్యమైన పరిణామం. వర్గ సమాజంలోనే దాని మూలాలు ఉన్నాయి. వర్గ సమాజాన్ని నిర్మూలించేంత వరకూ వర్గపోరాటం కొనసాగినట్లుగానే, వర్గపోరాటంలో పిల్లలు కూడా తమ వంతు పాత్రను తప్పక పోషిస్తారు. ఈ మావోయిస్టు అవగాహనను ఎత్తిపడుతూ ప్రజాయుద్ధంలో పిల్లల వీరోచిత భాగస్వామ్యానికి జేజేలు పలుకుతూ వారి పోరాటాలకు సంఘీభావాన్ని కూడగడదాం. ❋

# ప్రజా ప్రతిఘటనా పోరాటాలలో కీలకమైన భూమిక ప్రజా మిలీషియాదే!

భారతదేశంలో ప్రజాయుద్ధం ఆరంభం నుంచీ ప్రజా మిలీషియా నిర్మాణాలు ఏర్పడి ప్రతిఘటనా పోరాటాలలో తన పాత్ర పోషిస్తున్నాయి. పిఎల్‌జిఏ ఆవిర్భావం తర్వాత ప్రజా మిలీషియా మరింత సంఘటితంగా అభివృద్ధి కాసాగింది. అప్పటి వరకూ పనిచేస్తూ వస్తున్న దళాలు ఆత్మరక్షణా దళాలు (సెల్ఫ్ డిఫెన్సివ్ స్క్వాడ్స్–ఎస్‌డిఎస్), జన్ మిలీషియా దళాలు (పిఎంఎస్), గ్రామ రక్షణ దళాలు (జిఆర్‌డి), ఏరియా రక్షణ దళాలు (ఎఆర్‌డి) మరింత విశాలంగా అభివృద్ధి చెందసాగాయి. ప్రజా రాజ్యాధికార సంస్థలు ఏర్పడుతున్నచోట అంటే విప్లవ ప్రజా కమిటీలు (ఆర్‌పిసి) ఉన్నచోట ప్రజా రక్షణ దళాలు (పిఆర్‌డి)లు, మిలీషియా ప్లాటూన్లు ఏర్పడ్డాయి. నేడు మిలీషియా కంపెనీల నిర్మాణం దిశగా కృషి సాగుతోంది. ప్రజా మిలీషియా ఈ కింది ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్నది:

సాయుధ పోలీసు, అర్ధసైనిక బలగాల దాడుల నుండి రక్షించడం, స్థానిక ప్రజాశత్రువులను శిక్షించడం, విప్లవ ప్రజా ప్రభుత్వాలకు, ప్రజాసంఘాలకు, ప్రజా పోరాటాలకు అండగా ఉండడం, వీటిని కాపాడడం, ప్రజా ప్రతిఘటనా పోరాటాలను పెంపొందిస్తూ వాటికి నాయకత్వం వహించడం.

మిలీషియా కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తూ, వాటిని సమన్వయిస్తూ పంచాయితీ స్థాయి, ఏరియా స్థాయి ఆర్‌పిసిల నేతృత్వంలో పంచాయితీ కమాండ్లు, ఏరియా మిలీషియా కమాండ్లు ఏర్పడి పనిచేస్తున్నాయి. దండకారణ్యం, బీహార్–ఝార్ఖండ్, ఎఒబిలో కొన్ని చోట్ల ఇవి అనుభవాన్ని గడిస్తున్నాయి.

విస్తృతమైన ప్రజాపునాదితో ఏర్పడి అభివృద్ధి చెందుతున్న ఈ మిలీషియా నిర్మాణాలు ప్రజాయుద్ధానికి, గెరిల్లా యుద్ధానికి ఊటచెలిమలు లాంటివి, వాటిని సజీవంగా నిలిపేవి. దీనివల్లనే ప్రజా మిలీషియా అంటేనే పోలీసు, పారామిలటరీ బలగాలు, దోపిడి పాలకవర్గాలు హడలి చస్తున్నాయి. మిలీషియాను లక్ష్యంగా చేసుకొని పెద్దయెత్తున అణచివేత దాడులు చేస్తున్నాయి. ఇందులో భాగంగా అనేక మంది వీర మిలీషియా సుప్రీం కమాండర్లు, మిలీషియా ప్లాటూన్ కమాండర్లు, మిలీషియా సభ్యులు యుద్ధరంగంలో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు. సిధూ–కానూ మిలీషియా సుప్రీం కమాండర్ కామ్రేడ్ సిధూసొరేన్, ఘెనొబా బాహిని సుప్రీం కమాండర్ కామ్రేడ్ సింగన్న తదితర కామ్రేడ్స్ అనేక మంది ఈ విధంగా నేలకొరిగినవారే. ప్రజా మిలీషియాకు తమ రక్తంతో వీరు ఎర్రరంగులు దిద్దారు. ఈ పది సంవత్సరాల కాలంలో వైవిధ్యపూరితంగా, సమరశీలంగా, క్రియాశీలంగా కొనసాగిన ప్రజా మిలీషియా కార్యకలాపాలను పరిశీలిస్తే ఇది ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి బలమైన పునాది బలగంగా ఎదుగుతున్న క్రమాన్ని మనం చూడగలుగుతాం.

దండకారణ్యం, బీహార్–ఝార్ఖండ్, ఎఒబి, పశ్చిమబెంగాల్‌లలో ప్రజామిలీషియా బలగాల ప్రజాప్రతిఘటనా చర్యలు ఇక్కడ ప్రతి నిత్యం జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. రాష్ట్ర, కేంద్ర పోలీసు, కమాండో, స్పెషల్ బలగాలను, విప్లవ ప్రతీఘాతుక మూకలను ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజామిలీషియా తమకు వీలైన పద్ధతుల్లో అనేక గ్రామాల్లో వందలు, వేలుగా సామూహికంగానూ, యాక్షన్ టీముల రూపంలోనూ, పిఎల్‌జిఏ బలగాలతో కలిసి సంయుక్తంగానూ ప్రతిఘటిస్తున్నాయి. ఈ ప్రతిఘటన ఫలితంగా పోలీసు స్టేషన్లు, క్యాంపుల్లో వేలాది పారామిలటరీ, కమాండో, స్పెషల్ టాస్క్ ఫోర్స్ బలగాలు ఉన్నప్పటికీ తమ క్యాంపుల నుంచి బయటకు వచ్చి కనీసం ఒక్క కి.మీ. దూరం గస్తీ తిరగడం కష్టంగా తయారైంది.

పిఎల్‌జిఏ నిర్మాణం తర్వాత, ప్రజామిలీషియా నిర్మాణాలు సంఖ్య రీత్యా చెప్పుకోదగినంతగా అభివృద్ధిని చెందాయి. దీంతో క్రమంగా ప్రజామిలీషియా శత్రువుపై చేపట్టిన చర్యల స్వభావంలో గమనించదగ్గ మార్పు వచ్చింది. ఆధునిక ఆయుధాలు కల్గిన శత్రువుపై సాంప్రదాయ ఆయుధాలతోనే వీరోచితంగా దాడులు జరుపుతూ, వారిని హతమార్చి, గాయపర్చి ఆయుధాలు స్వాధీనం చేసుకుంటున్నది. గత దశాబ్ద కాలంగా పదుల సంఖ్య నుండి వేల సంఖ్య వరకూ ప్రజా మిలీషియా కదిలి వివిధ కార్యకలాపాలలో పాల్గొన్నాయి. గ్రామాలపై దాడులకు వచ్చే శత్రువుతో శక్తివంచన లేకుండా తలపడి శత్రువును వందలాది ఘటనల్లో చికాకుపరిచే చర్యలు నిర్వహించి డజన్ల సంఖ్యలో పోలీసులను గాయపర్చాయి. కొన్ని ఘటనల్లో శత్రు బలగాలను నిర్మూలించాయి. సంతల్లో, చిన్న పట్టణాల్లో, దుకాణాల ముందు, ఒంటరిగా సాయుధంగా తిరిగే పోలీసు, అర్ధసైనిక జవాన్లపై అదునుచూసి సమయస్ఫూర్తితో, చొరవతో దాడి చేసాయి. అకస్మాత్తుగా వారిపైబడి గాయపర్చి, చంపి వారి ఆయుధాలను గుంజుకున్నాయి. ఇలాంటి చర్యల ద్వారా శత్రువు వెన్నులో చలి పుట్టించాయి. గ్రామాలపై దాడులకు వచ్చే సాయుధ పోలీసు మూకలను, హంతక దళాలను అడుగడుగునా అడ్డుకునేందుకు వేలాది పేలుడు బూబీట్రాప్‌లను, సాంప్రదాయక ట్రాప్‌లను అమర్చాయి/తవ్వాయి. ప్రజలను, సంఘ సభ్యులను, నాయకులను, మిలీషియా సభ్యులను అక్రమంగా అరెస్టు చేయడానికి నిరసనగా అనేక చోట్ల ప్రజలు పోలీసులను వీరోచితంగా ప్రతిఘటించి విడిపించుకున్నారు.

గ్రామీణ ప్రాంతంలో వర్గ శత్రువులపై, ప్రజా వ్యతిరేకులపై, ఇన్‌ఫార్మర్లు, కోవర్టులపై నిరంతరం నిఘా ఉంచుతూ వారి కార్యకలాపాలను పసిగడుతూ వారిని శిక్షించడంలో, వారి నుంచి విప్లవోద్యమాన్ని, విప్లవ నాయకత్వాన్ని కాపాడడంలో ప్రజా మిలీషియా పాత్ర ఎంతో ముఖ్యమైంది. అలాగే ఉద్యమ ప్రాంతాల్లోకి శత్రువు రహస్యంగా పంపే సిఐడిలను పట్టుకోవడం, ప్రజాకోర్టులలో వారిని శిక్షించడంలో కూడా దీని కృషి ముఖ్యమైంది. పోలీసుల, సల్వాజుడుం గూండాల దాడుల నుంచి గ్రామాలను రక్షించుకోవడం కోసం నిరంతరం గ్రామాలకు కాపలాగా సెంట్రీలు చేయడంలో, అక్రమ అరెస్టులను అడ్డుకోవడంలో, అరెస్టు చేసిన వారిని విడిపించడంలో, ప్రజల రాజకీయ, నిర్మాణ, పోరాట, ఉత్పత్తి కార్యకలాపాలకు రక్షణ కల్పించడంలో కూడా ప్రజా మిలీషియా యూనిట్ల పాత్ర అంతా ఇంతా కాదు. పిఎల్‌జిఏ పునాది బలగంగా ప్రజా మిలీషియా పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలకు నిరంతరం కండ్లు, చెవుల్లా పనిచేస్తూ క్రియాశీలమైన సహాయ, సహకారాలను అందించడం ద్వారా ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి

చేయడంలో కీలకమైన పాత్రను నిర్వహిస్తోంది. వారం, పది రోజుల పాటు ఆ బలగాలతో కలిసి వుంటూ అనేక దాడుల్లో పాల్గొని, వాటిని విజయవంతం చేయడంలో అద్భుత పాత్ర నిర్వహిస్తోంది. శత్రు సప్లయిను ధ్వంసం చేస్తూ, వీలైనప్పుడు వాటిని స్వాధీనం చేసుకొని, ప్రజలకు, పిఎల్‌జిఏకు లాజిస్టిక్స్‌గా (సప్లయిలను అందించే) దీని పాత్ర నిర్వహిస్తోంది. అలాగే ప్రభుత్వ, దళారీ బూర్జువా, సామ్రాజ్యవాద ఆస్తులను ధ్వంసం చేసే చర్యల్లో సైతం ప్రజామిలీషియా పాత్ర ప్రధానమైంది.

### ప్రజాప్రతిఘటనా పోరాటాల నుండి ఆవిర్భవిస్తున్న కామన్ మిలీషియా :

వివిధ ప్రజా ఆందోళనల్లో సాయుధమైన ప్రజలు కామన్ మిలీషియా నిర్మాణాలలో సంఘటితపడుతున్నారు. ప్రజా మిలీషియా కీలక భూమికను పోషించడం ద్వారానే ప్రజా ఆందోళనలు ప్రతిఘటనా పోరాటంగా అభివృద్ధి చెందుతున్నాయి. సల్వాజుడుం (దండకారణ్యం), సేంద్ర (ఝార్ఖండ్), నాగరిక సురక్షా సమితి (ఝార్ఖండ్-పశ్చిమ బెంగాల్ సరిహద్దు), టిపిసి (బీహార్), జెపిసి (ఝార్ఖండ్), పిఎల్ఎఫ్ఐ (ఝార్ఖండ్), సశస్త్ర పీపుల్స్ మోర్చా (బీహార్), హర్మద్ వాహిని (పశ్చిమబెంగాల్‌లో సోషల్ ఫాసిస్టు సిపిఎం సేన), శాంతి కమిటీ (నారాయణపట్నా) వంటి విప్లవ ప్రతీఘాతుక సంస్థలకు, క్యాంపెయిన్లకు వ్యతిరేకంగా ముందుకు వచ్చిన పోరాటాల్లో, విస్థాపన వ్యతిరేక పోరాటాలలో, భూపోరాటాల్లో ప్రజలు ఏర్పర్చుకున్న భూంకాల్ మిలీషియా (దండకారణ్యం), సిధూ-కానూ మిలీషియా (లాల్‌గఢ్), ఘెంనొబా బాహిని (నారాయణపట్నా), మన్యం పితూరీ సేన (విశాఖ), నియమగిరి సురక్షా సేన (నియమగిరి) వంటివి కామన్ మిలీషియా నిర్మాణ రూపాలే.

### విప్లవ ప్రతీఘాతుక సంస్థలనూ, క్యాంపెయిన్లను మట్టిగరిపిస్తున్న పిఎల్‌జిఏ-ప్రజామిలీషియా:

విప్లవోద్యమాన్ని నిర్మూలనకు దోపిడి ప్రభుత్వాలు ఎల్ఐసిలో భాగంగా సల్వాజుడుం, సేంద్ర, నాగరిక సురక్షా సమితి, హర్మద్ వాహిని వంటి అనేక విప్లవ ప్రతీఘాతుక హంతక మూకలను, క్యాంపెయిన్లను, ఎస్‌పిఓ వ్యవస్థను నిర్మాణం చేసి ఉసిగొల్పాయి. దీనికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తూ, వర్గపంథా-ప్రజాపంథాను దృఢంగా అమలు చేయటం ద్వారా ఈ విప్లవ ప్రతీఘాతుక దళాలను పిఎల్‌జిఏ, ప్రజా మిలీషియా ఎదుర్కొన్నాయి. ప్రజలను సాయుధం చేసి ప్రజా మిలీషియా నిర్మాణాలలో సంఘటితం చేశాయి.

దండకారణ్యంలో ప్రజలు ప్రత్యేకించి మహిళలు ముందు నిలిచి సల్వాజుడుం మూకలను ఎక్కడికక్కడ ప్రతిఘటించారు. వింజరం, పదేడ, ఎన్ఎండిసి, దర్భగూడెం, ముర్కినార్, కొత్తచెరువు, సల్వాజుడుం శిబిరాలైన గంగలూరు, బాసగూడెం, మనికుంట, వింజరం, డోంద్రా, ఎర్రబోరులపై వరస దాడులు, పూంద్రి బూబీట్రాప్, రాణిబోదిలి, పుర్పుల్‌మెట్ట, తాడిమెట్ల, తోంగూడ, బట్టిగూడ, మోదుగుపాల్, తద్మెల్, మినప, కోకవాడ వంటి ఆంబుష్‌లు, రెయిడ్లు సల్వాజుడుం హంతక క్యాంపెయిన్‌కు చరమగీతం పాడాయి.

బాబూలాల్ మరాండి నాయకత్వంలో సాగిన సేంద్రపై దాడి, నాగరిక్ సురక్షా సమితి వ్యూహకర్త, ఝార్ఖండ్ ముక్తి మోర్చా నాయకుడు ఎంఎల్ఏ సునీల్‌మెహతోపై, ఘటశిల రెవిన్యూ డివిజన్ నాసుస్ నాయకుడు సంతోష్ మహతో, వీడి కుడిభుజమైన క్రిష్ణ మహతోలపై, పదుల సంఖ్యలో వారి గూండాలపై నిరంతరాయంగా సాగిన పిఎల్‌జిఏ దాడులు వల్ల బిజె, బిజెఓ ప్రాంతాల్లో సేంద్ర, నాగరిక సురక్షా సమితి ఓటమి పాలయ్యాయి.

### రణవీర్ సేన వంటి ప్రైవేటు సైన్యాలను ఓడించిన, టిపిసి-జెపిసి-జెఎల్‌టి వంటి విప్లవ ప్రతీఘాతుక గ్యాంగుల అహంకారం అణిచిన పిఎల్‌జిఏ-ప్రజా మిలీషియా :

బీహార్-ఝార్ఖండ్‌లో విప్లవ ప్రతీఘాతుక, దోపిడీ ప్రభుత్వం కనుసన్నల్లో సన్‌లైట్ సేన, రణవీర్ సేన వంటి ప్రైవేట్ సైన్యాలు మరియు టిపిసి, జెఎల్‌టి, జెపిసి, ఎస్‌పిఎం వంటి రహస్య గ్యాంగులు ఏర్పడ్డాయి. బీహార్‌లో తొలి నుండీ భూస్వామ్య సేనలను ఎదుర్కొన్న అనుభవంతో, పిఎల్‌జిఏ ఆవిర్భావం తర్వాత అది మరింతగా వర్గపంథాను, ప్రజాపంథాను ఎత్తిపడుతూ, ఈ విప్లవ ప్రతీఘాతుక రహస్య గ్యాంగులకు, ప్రైవేట్ సైన్యాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం సాగించింది. మధ్య బీహార్‌లో మరియు పశ్చిమ ఝార్ఖండ్‌లో ఇటువంటి అనేక సమరాలు జరిగాయి. ఉదాహరణకు ఈ కింద కొన్ని ముఖ్యమైన ఘటనల్ని చూద్దాం :

పశ్చిమ ఝార్ఖండ్‌లో విప్లవ ప్రతీఘాతుక ప్రభుత్వ రహస్య గ్యాంగులైన టిపిసి (త్రితీయ ప్రస్తుతీ కమిటీ) రాష్ట్ర నాయకుడు మురారి, స్థానిక నాయకులు సుధీర్ సింగ్, కరీమన్ గంజూ, భోలా ఉరావ్ ఉరఫ్ మహేష్, కమ్తు ప్రసాద్ ఉరఫ్ హకడ్‌లతో పాటు దేవ్‌చరణ్ మహతొ, చనారిక్ తురీ, సత్యానంద్ మహతొ, ప్రభు యాదవ్, శ్రవణ్ కుమార్ సింగ్, గుడూ గంజూ వంటి అనేక మంది సభ్యులను; అలాగే డాల్టెర్‌గంజ్ జిల్లాలో జెపిసి (ఝార్ఖండ్ ప్రస్తుతీ కమిటీ) ఏరియా కమాండర్ షఫీక్ అంసారీ ఉరఫ్ రాజేష్‌ను, చత్‌రా జిల్లాలో ఐదుగురు జెపిసి సభ్యులను; విప్లవ విద్రోహి రవీంద్ర మెహతా ముఠా నాయకులు అజయ్ యాదవ్, సురేంద్ర మెహతా, సురేంద్ర ఉరావ్‌లతో సహా హేమంత్ ఉరావ్, సోనూలాల్ ఉరావ్, సంజయ్ పాశ్వాన్‌లను; ఆ తర్వాత ఎస్‌పిఎం (సశస్త్ర పీపుల్స్ మోర్చా)కి చెందిన అమిత్ (మొదట టిపిసితో అంటకాగాడు) వంటి ప్రథమ, ద్వితీయ స్థాయి గుండా నాయకులను; శాంతిసేన హంతక ముఠా నాయకుడు భాదోసింగ్‌తో సహా అనేక మంది వాడి ముఠా సభ్యులను; ఇదే విధంగా పిఎల్ఎఫ్ఐ (పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా), జెఎల్‌టి (ఝార్ఖండ్ లిబరేషన్ టైగర్స్)లకు చెందిన గూండాలను కూడా పిఎల్‌జిఏ నిర్మూలించింది. ఇప్పుడు ఈ ప్రైవేట్ సేనల మరియు గ్యాంగుల అహంకారం అణగిపోయింది. ఈ పోరాటాలన్నింటిలో అక్కడి ఎస్‌డిఎస్, పిఎంఎస్‌ల పాత్ర ముఖ్యమైనది.

### సోషల్ ఫాసిస్టు హర్మద్ వాహిని మూకలపై గట్టిదెబ్బలు తీస్తున్న సిధూ-కానూ ప్రజా మిలీషియా :

పశ్చిమబెంగాల్‌లోని సోషల్ ఫాసిజపు రూపమే హర్మద్ వాహిని ఫాసిస్టు విప్లవ ప్రతీఘాతుక హంతక బలగాలు. పశ్చిమబెంగాల్‌లోని

సిపిఎం నేతృత్వంలోని లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వాలు గత మూడు దశాబ్దాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక దోపిడీ, హంతక విధానాల ఫలితంగా సింగూర్, నందిగ్రామ్‌లలో పెల్లుబికిన ప్రజా ప్రతిఘటనల నుంచి తీవ్రమైన వ్యతిరేకతను చవి చూసింది. సరిగ్గా ఇక్కడ నుంచి ఈ సోషల్ ఫాసిస్టు హంతక ముఠా అయిన హర్మద్ వాహిని కూడా ప్రజల్లో తీవ్ర అసహ్యానికి గురైంది. లాల్‌గఢ్ ప్రజా విజృంభణలో లాల్‌గఢ్ వీరప్రజ ఈ హర్మద్ వాహిని పట్ల తీవ్రమైన కసితో తిరగబడి ఆ వాహినిపై, దానికి నేతృత్వం వహించే సిపిఎం ఘరానా హంతక రాజకీయ నాయకులపై పెద్దఎత్తున ప్రతిఘటనా దాడులు నిర్వహించింది. ఈ ప్రతిఘటన నుంచే ఆవిర్భవించిన సిధూ-కానూ ప్రజా మిలీషియా నేతృత్వంలో ఈ వీర ప్రజానీకం చేతిలో వందల మంది వివిధ స్థాయిల సిపిఎం నాయకులు, హర్మద్ వాహిని గూండాలు మట్టిగరిచారు. ఈ ప్రతిఘటన నిజానికి పశ్చిమబెంగాల్‌లో సిపిఎం పునాదుల్ని కుదిపివేసింది. ఈ ప్రతిఘటనా ఉద్యమం రోజు రోజుకూ తీవ్రతరమవుతూ, అనేక రంగాలకు, ప్రాంతాలకు విస్తరిస్తూ, విశాల భారతదేశ ప్రజల, ప్రజాస్వామికవాదుల, దేశభక్తుల మద్దతుతో గ్రీన్‌హంట్ దాడిని తీవ్రంగా ప్రతిఘటిస్తూ మునుముందుకే పురోగమిస్తున్నది. ఈ పోరాటంలో ప్రజా తిరుగుబాటు నాయకుడు, ద్వితీయ సిధూగా ఖ్యాతి పొందిన సిధూ-కానూ మిలీషియా కమాండర్ కామ్రేడ్ సిధూ సొరేన్, ప్రజా తిరుగుబాటు నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, వీరుడు అయిన కామ్రేడ్ ఉమాకాంత్ మహతోల అమరత్వం ఉద్యమానికి తీరని నష్టం. రెండు సంవత్సరాల ఉద్యమంలో దాదాపు 110 మందికి పైగా లాల్‌గఢ్ ప్రజలు ఈ పోరాటంలో తన నెత్తురు ధారపోశారు. వీరి త్యాగాల ఫలితంగా సిపిఎం ఫాసిజాన్ని, దాని హర్మద్ గూండా వాహినిని ప్రజలు ఓడించగలిగారు.

### ప్రజా రక్షణలో 'ఘెనువా బాహిని'

భూమి కోసం ఛసి ములియా సంఘం ఆధ్వర్యంలో నారాయణపట్నా ఉద్యమం శాంతియుత ఆందోళనగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా సభలు, ర్యాలీలు, ధర్నాలు వంటి కార్యక్రమాలను క్రమశిక్షణతో నడపడం కోసం 'ఘెనువా బాహిని' వలంటీర్ల బృందం 2008 ప్రారంభంలో ఏర్పడింది. కార్యకర్తలు ఎర్ర రంగు దుస్తులు, మెడలో విజిల్, సాంప్రదాయక ఆయుధాలు, బూట్లు, సాక్సులు ధరించేవారు. ఇందులో మహిళలు కూడా వుండేవారు. దీనికి సేనాధిపతి కామ్రేడ్ సింగన్న. సాహసోపేతమైన అతని నాయకత్వంలో ఇది మంచి పాత్రను పోషించింది. ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించింది.

'ఘెనువా' అనేది ఒక జానపద సాహసిక నాయకుడి పేరు. ఇతను సాహసి, మంచి గురికాడు. ఎన్నో క్రూర జంతువులను చంపి ప్రజలను కాపాడేవాడు. దేన్ని చంపినా గర్వంగా రాజ న్యాయస్థానానికి తీసుకెళ్లి బల్ల మీద పెట్టేవాడు. రాజు అతన్ని 'శభాష్' అని మెచ్చుకొని బహుమతులిచ్చేవాడు. ఒక పెద్ద షావుకారు ప్రజలను విపరీతంగా పీడించేవాడు. అన్యాయంగా భూములను లాక్కునేవాడు. మహిళలను అత్యాచారాలు చేసేవాడు. ప్రజలను పీడిస్తున్న వీడిని చంపితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రజలందరూ హర్షిస్తారని, రాజు మెచ్చుకొని పెద్ద బహుమానం ఇస్తాడని భావించి షావుకారును చంపేసి వాడి ఆయుధాన్ని గుంజుకున్నాడు ఘెనువా. ఆయుధాన్నీ, శవాన్నీ తీసుకువెళ్లి న్యాయస్థానం బల్ల మీద పెట్టాడు గర్వంగా. ప్రజలైతే హర్షించారు కానీ, షావుకారిని చంపినందుకు రాజు మాత్రం అతన్ని ఉరితీయించాడు. తద్వారా పాలకవర్గాల నీతినీ, న్యాయాన్ని రాజు చాటుకున్నాడు. ప్రజలను రక్షించాలని అనుక్షణం తపించిన ఘెనువా పేరును తమ రక్షణ సేనకు పెట్టుకోవడం సహేతుకంగా వుంటుందని ఛసి ములియా సంఘం భావించింది.

ఇది ఏర్పడిన కొద్ది నెలలకే అంటే 2008 మేలో ఉద్యమ అణచివేత లక్ష్యంగా శాంతి సేన ఏర్పడింది. ఛసి ములియా సంఘ సభ్యులపై, కార్యక్రమాలపై, గ్రామాలపై, ప్రజలపై దాడులు చేయడం మొదలయ్యాయి. దీనితో ఘెనువా బాహిని కర్తవ్యాలు మరింత విస్తృతమయ్యాయి. సంఘాన్నీ, గ్రామాలనూ, ప్రజలనూ రక్షించడం దాని ప్రథమ కర్తవ్యమైంది. గ్రామాల్లో సెంట్రీలు ఏర్పాటు చేయడం, శాంతిసేన దాడులను ప్రతిఘటించడం, ఆందోళనా కార్యక్రమాలూ, సభలూ, సమావేశాలూ జరిగినప్పుడు చుట్టూ సెంట్రీలు సహా పకడ్బందీగా రక్షణ ఏర్పాట్లు చేపట్టడం ఘెనువా బాహిని కర్తవ్యమైపోయింది. అనేక పంచాయితీల్లో దీని యూనిట్లు ఏర్పడ్డాయి. బడా వ్యాపారుల సారా దుకాణాలూ, బట్టీలపై దాడులు చేయడం, ఎన్నికల బహిష్కరణ పిలుపును విజయవంతం చేయడంలోనూ ఇది చురుగ్గా పాల్గొంది. 2010లో పిఎల్‌జిఏ, ఘెనొబా బాహిని సంయుక్తంగా శాంతికమిటీ నాయకులు, గూండాలపై చేసిన చర్యలతో శాంతికమిటీ చతికిలబడింది.

### భూపోరాటాలలో ముందు నిల్చిన 'మన్యం పితూరీ సేన'

పిఎల్‌జిఏ పదవ వార్షికోత్సవాల సందర్భంగా 2010 డిసెంబర్ 6న ఏఓబిలోని విశాఖ ఏజెన్సీలోని చింతపల్లి మండలంలో మన పార్టీ నేతృత్వంలో ఆదివాసీ రైతాంగం ఏపిఎఫ్‌డిసికి చెందిన బలపం-కోరుకొండ కాఫీ ఎస్టేట్‌లో 110 హెక్టార్ల (275 ఎకరాలు) కాఫీ తోటలను ఆక్రమించింది. దీనికి పిఎల్‌జిఏ అండగా నిలిచింది. ఈ పోరాటంలో భాగంగానే విశాఖ ఏజెన్సీలో 'మన్యం పితూరి సేన' ఏర్పడింది. అల్లూరి నడిపిన బ్రిటిష్ వ్యతిరేక పోరాటం (1922-24) స్ఫూర్తితో ఈ ప్రజా మిలీషియా సేన ఆవిర్భవించింది.

ఇంతేకాక ఇంకా అనేక ప్రజాపోరాటాలలో కామన్ మిలీషియా నిర్మాణాలు ముందుకు వస్తూనే ఉన్నాయి. వీటన్నింటికి పార్టీ నేతృత్వంలో పిఎల్‌జిఏ తన అండదండల్ని అందిస్తోంది.

ఈ విధంగా ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయడంలో, ప్రజా పోరాటాల్ని ప్రతిఘటనా పోరాటాలుగా అభివృద్ధి చేస్తూ వాటిని ప్రజాయుద్ధంలో భాగం చేయడంలో ప్రజామిలీషియా కీలక భూమిక పోషిస్తున్నది. ప్రజాయుద్ధంలో ప్రజామిలీషియాకు వ్యూహాత్మక ప్రాధాన్యత ఉంది. ప్రజలు విస్తృతంగా సాయుధం కాకుండా దోపిడీ, పీడనల నుండి విముక్తి కాలేరు. విస్తృతంగా సాయుధమైన ప్రజలు, ప్రజామిలీషియా భాగస్వామ్యం ద్వారా పిఎల్‌జిఏ సాగిస్తున్న గెరిల్లాయుద్ధానికి ప్రజాస్వభావం చేకూరి అది ప్రజాయుద్ధంగా అభివృద్ధి చెందుతుంది. ప్రజలు సమైక్య శక్తితో మాత్రమే రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోగలుగుతారనేది చారిత్రక సత్యం. ❋

# ప్రజా పోరాటాలకు పెద్ద అండ పిఎల్‌జిఏ

భారతదేశంలో సాయుధ వ్యవసాయ విప్లవోద్యమ జ్వాలలు భారతదేశ నలుమూలలకూ విస్తరించే క్రమంలో భూమి సమస్య కేంద్రంగా విశాల గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు తీవ్రతరమయ్యాయి. లక్షలాది ఎకరాల భూస్వాముల, ప్రభుత్వ, అటవీ, బంజరు భూములను ప్రజలు ఆక్రమించారు. రైతాంగ, దళిత, మహిళా సమస్యలతో సహా పలు సమస్యలపై వారు పోరాటాలు చేపట్టారు. ఈ పోరాటాలన్నీ సాయుధంగానే పురోగమించాయి. పిఎల్‌జిఏ ఆవిర్భావం తర్వాత ఈ పోరాటాలు మరింత విస్తృత రూపం తీసుకున్నాయి. ఈ పోరాటాలను కాలరాచేందుకు దోపిడి ప్రభుత్వాలు చేపట్టిన అనేక దాడి ఆపరేషన్లను విఫలం చేస్తూ పిఎల్‌జిఏ ఈ ప్రజా పోరాటాలకు అండగా నిలిచింది. దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్, ఏఓబి, బెంగాల్, ఒడిషాలలోని వివిధ విప్లవ సంఘాలలో సుమారు మూడు లక్షల మంది ప్రజలను సంఘటితం చేసింది. ఈ సంఘాలు శత్రు నిర్బంధంలో సైతం ప్రజల క్రియాశీల మద్దతుతో పనిచేయడం ద్వారా ప్రజాయుద్ధం మరింత పురోగమించింది.

దోపిడి ప్రభుత్వాలు చేపట్టిన సరళీకరణ-ప్రైవేటీకరణ-ప్రపంచీకరణ (ఎల్‌పిజి) రాజకీయ, ఆర్థిక విధానాలు పీడిత ప్రజల బతుకుల్ని మరింతగా దిగజార్చాయి. తమ సమస్యల్ని వేటినీ పరిష్కరించని ప్రభుత్వాలపై దినదినం ప్రజల్లో తీవ్ర నిరసన పెల్లుబుకుతున్నది. దేశవ్యాపితంగా ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యల పైన, రాజకీయ సమస్యల పైన ఆందోళనలు తీవ్రతరమవుతున్నాయి. ఈ సమస్యలపై ప్రజలు ఎక్కడికక్కడే తిరగబడడంతో ప్రజా పోరాటాలు బద్దలవుతున్నాయి. భూమి, భుక్తి, విముక్తి కోసం, జల్-జంగల్-జమీన్ కోసం పోరాటాలు, విస్థాపనకు, సెజ్‌లకు, పలు డ్యాంలకు, అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక హక్కుల కోసం, ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా వివిధ సెక్షన్ల ప్రజలు, జనసముదాయాలు సామాజిక రాజకీయ హక్కుల కోసం, సామ్రాజ్యవాదుల నూతన సరళీకరణ పాలసీలకు వ్యతిరేకంగా, ప్రత్యేక రాష్ట్రాలు కావాలనే డిమాండ్లపై పలు రకాల ఉద్యమాలు పెద్దయెత్తున ముందుకు వస్తున్నాయి. ఈ ఆందోళనల్లో వివిధ రకాల రాజకీయ (చాలా వరకు ప్రజాస్వామిక, ప్రగతిశీల) భావాలు కలిగినవారు సమస్యల ప్రాతిపదికపై మన పార్టీతో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా ఎం.ఎల్. పార్టీలకు, వామపక్ష పార్టీలకు చెందిన కిందిస్థాయి కేడర్లు ఈ ఆందోళనల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజాందోళనల్లో హింసకు తావులేదనీ, తుపాకి పట్టుకొని ప్రజల డిమాండ్లు పరిష్కరించలేరని భావిస్తున్న ఉదార బూర్జువా శక్తులు కూడా ఈ మిలిటెంట్ ఆందోళనల్లో పాలుపంచుకుంటున్నాయి. కళింగనగర్, సింగూరు, నందిగ్రాంలు మొదలుకొని లాల్‌గఢ్ ప్రజావెల్లువ, నారాయణపట్నా ప్రజావెల్లువ, నియమగిరి, పోస్కో, గంధమర్దన్, మాలి, దేవమాలి, విశాఖ బాక్సైట్, సోంపేట, కాకరాపల్లిలలోనూ, చైనా క్లే తవ్వకాలకు వ్యతిరేకంగానూ పెల్లుబికిన ప్రజా పోరాటాలూ, హిందూ మత దురహంకారులకు వ్యతిరేకంగా కంధమాల్ ప్రజా పోరాటం, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమమూ, విశాఖ కాఫీ ప్లాంటేషన్ల ఆక్రమణ పోరాటాలు, ఝార్ఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో విస్థాపనకు వ్యతిరేకంగా, బీహార్‌లో వరదలు, కరువు సమస్యలపై సాగిన ప్రజా పోరాటాలు గొప్ప ప్రభంజనాలను సృష్టించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వర్గ స్వభావాన్ని బహిర్గతపరిచాయి. ప్రజలు ఉన్నత పోరాట చైతన్యాన్ని ప్రదర్శిస్తూ దోపిడీ రాజ్యాంగ చట్టబద్ధ పరిధులను అధిగమించి సాయుధమవ్వడం, శత్రువును తరిమికొట్టడం, శత్రువు కాల్పుల మధ్య తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా దృఢంగా పోరాడుతున్నారు. ప్రజలు ఏ పోరాటం ప్రారంభించినప్పటికీ అది మిలిటెంట్ రూపం తీసుకుంటున్నది. కొన్ని సందర్భాలలో అది సాయుధ రూపం కూడా తీసుకుంటున్నది. ఈ ప్రజా పోరాటాలన్నీ సామ్రాజ్యవాద, భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా వ్యతిరేక పోరాటాలకు నూతన ఒరవడిని సృష్టించాయి. ఇవన్నీ ప్రజలు అస్తిత్వం కోసం చేపడుతున్న పోరాటాలే. 'భూమి - అధికారం - ప్రజాస్వామ్యం - ప్రజాసైన్య నిర్మాణం - స్వావలంబన'ల చుట్టూతా పోరాట ప్రజలు నినదిస్తున్నారు.

ఈ పోరాటాలన్నీ సూటిగా 'రాజ్యం'తో తలపడుతూ దోపిడీ పాలకవర్గాలను కలవరపెడుతున్నాయి. తమ దోపిడి ప్రయోజనాలకే ముప్పు ఏర్పడడంతో ఈ పోరాటాలను ఉక్కుపాదంతో అణచివేయడానికీ, ఈ దేశ సంపదలను కొల్లగొట్టుకపోవడానికీ వేలాది బలగాలను మోహరించి ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను ప్రారంభించాయి. ప్రత్యేకించి, బీహార్-ఝార్ఖండ్, దండకారణ్యం, బెంగాల్, ఒడిషాలలో దోపిడీ సాయుధ బలగాలు వందల, వేల సంఖ్యలో పెరుగుతూ కార్పెట్ సెక్యూరిటీని అమలు చేస్తూ ప్రజలను ఊచకోత కోస్తున్నాయి. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తూ బూటకపు సంస్కరణలతో ప్రజల మెదళ్లనూ, మనసులనూ గెలుచుకునే తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ద్వంద్వనీతిని తిప్పికొడుతూ నిర్బంధ పరిస్థితుల మధ్యనే ప్రజలు తమ జీవన్మరణ సమస్యలపై పోరాడడానికి సిద్ధపడుతున్నారు. ఉన్నత చైతన్యాన్ని ప్రదర్శిస్తూ పాశవిక సాయుధ బలగాల హింసను ప్రతిఘటిస్తున్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోతున్న ప్రజల శవాలను స్వాధీనం చేసుకోవడానికి, పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లిన తమ వారిని విడిపించుకోవడానికి పోలీసు స్టేషన్ల ముందుకు వెళుతున్నారు.

ఈ ప్రజా పోరాటాలకు పిఎల్‌జిఏ అండగా ఉంది. ఆ అండతోనే దండకారణ్యంలో 'భూంకాల్ మిలీషియా', బీహార్-ఝార్ఖండ్‌లలో 'జన్‌మిలీషియా దళాలు', లాల్‌గఢ్‌లో 'సిద్ధూకానూ మిలీషియా', నారాయణపట్నా (ఒడిషా)లో 'ఘెనువా బాహిని', మన్యం (ఏఓబి) ప్రాంతంలో 'మన్యం పితూరీ సేన', కళింగనగర్‌లో 'ప్రజా రక్షణ మిలీషియా' వంటి సాయుధ ప్రజా సంస్థలలో ప్రజలు వేలసంఖ్యలో నానాటికీ పెద్దయెత్తున సంఘటితమవుతున్నాయి. కిరాయి ఫాసిస్టు పోలీసు, పారామిలటరీ మూకల 'గ్రీన్‌హంట్'కు వ్యతిరేకంగా సాగుతున్న 'ప్రజాయుద్ధం'తో సమన్వయంతో పురోగమిస్తున్నాయి. 'ప్రజలు, ప్రజా సైన్యం' మాత్రమే విప్లవ విజయానికి గ్యారెంటీ ఇవ్వగలరనే చారిత్రక సత్యాన్ని రుజువు చేస్తున్నారు.

*(తరువాయి భాగం 154వ పేజీలో....)*

# ప్రజాయుద్ధంలో భాగస్వామ్యం కావడం మా హక్కు అని గొంతెత్తి నినదిస్తున్న బాలలు

భారతదేశంలో సిపిఐ (మావోయిస్టు) నేతృత్వంలో సాగుతున్న ప్రజాయుద్ధం బాలబాలికల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. బాలలు ప్రజాయుద్ధం నుంచి స్ఫూర్తిని పొందుతూ అందులో భాగస్వాములవుతున్నారు. దండకారణ్యం, భారత పాలకవర్గాలు "దేశప్రజలపై రుద్దిన యుద్ధం" మూలంగా పిల్లలు సైతం తమ మనుగడ కోసం పోరుబాట పట్టాల్సి వస్తోంది. చిన్నారి వయస్సులోనే వాళ్లు యుద్ధం చేస్తూ యుద్ధాన్ని నేర్చుకోవాల్సిన స్థితికి నెట్టబడ్డారు. విప్లవకారుల నిర్మూలన పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కిరాయి పోలీసు బలగాలను మోహరించడంతో విప్లవోద్యమానికి ఆలవాలమైన కొండకోనల్లో బద్దలైన యుద్ధంలోకి నేటి ఆదివాసీ బాలల జీవితాలు కూడా ఈడ్చబడ్డాయి.

బీహార్-ఝార్ఖండ్, ఆంధ్ర-ఒడిషా సరిహద్దు ప్రాంతం (ఏఓబి), పశ్చిమబెంగాల్, ఒడిషా తదితర ఉద్యమ ప్రాంతాల్లో సాగుతున్న ప్రజాయుద్ధం నుంచి పిల్లలను విడదీసి చూడడం సాధ్యం కాదు. ఈ విషయంలో కొంతమంది బూర్జువా దృక్పథంతోనూ, లేదా సామ్రాజ్యవాద ప్రాయోజిత మేధావి వర్గం వాస్తవాలను తలకిందులుగా చిత్రిస్తూ విప్లవ పార్టీలపై, విప్లవ గెరిల్లా సంస్థలపై దుష్ప్రచారం చేయడం నేడు సాధారణమైపోయింది. దీనికి భారత దోపిడీ పాలకవర్గాల సామ్రాజ్యవాద ప్రాయోజిత సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్‌పిజి) విధానాలే కారణం.

ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సాగుతున్న అనేక ప్రజా ఆందోళనల్లో, ఉద్యమాల్లో పిల్లలు అనివార్యంగానే భాగం కావాల్సి వస్తోంది. ఈ ఆందోళనలు, ఉద్యమాల్లో మహిళలు ఎంతగా ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నారో, అంతగా పిల్లల భాగస్వామ్యం కూడా వీటిలో పెరుగుతూ వస్తోంది. విప్లవోద్యమ ప్రభావంతో, అండతోనూ, దాని నాయకత్వంలోనూ సాగిన/సాగుతున్న కళింగనగర్, సింగూరు, నందిగ్రామ్, లాల్‌గఢ్, నారాయణపట్నా, నియంగిరి, మాలి, దేవమాలి, విశాఖ బాక్సైట్, సోంపేట, కాకరాపల్లి, ప్రత్యేక తెలంగాణ, గంధమర్దన్, యాంటీ పోస్కో తదితర ఉద్యమాలలో పిల్లల భాగస్వామ్యం స్పష్టంగా కనపడుతుంది.

విప్లవోద్యమ ప్రాంతాల్లో చాలా గ్రామాల్లో పిల్లలు ఎంతో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. వారికి మన పార్టీ అన్నా, పిఎల్‌జిఏ అన్నా ప్రాణం. గ్రామానికి దళం వచ్చిందంటే దానికి పిల్లలే అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వాళ్లు విప్లవ వాతావరణంలో ఉండడం వల్ల చిన్న వయస్సులోనే వాళ్లకు విప్లవ సంస్కృతి అబ్బుతోంది. వాళ్లు ఎక్కడ ఉన్నా విప్లవ గీతాలు ఆలపిస్తూ కనపడుతూ ఉంటారు. మేకలు, గొడ్లు మేపడానికి వెళ్లితే పిల్లల విప్లవ గీతాలాపనతో పొలాలు, అడవులు ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. వాళ్ల ఆటపాటలు అన్నీ విప్లవీకరించబడుతున్నాయి. నేడు విప్లవోద్యమంలో ప్రత్యేకించి పిఎల్‌జిఏలో ఉన్న చాలా మంది కామ్రేడ్స్ విప్లవ బాలల సంఘాల నుంచి అభివృద్ధి చెందినవారేననడంలో లేదా వారు బాల్యదశలో ఉన్నప్పుడే వారిపై ఉద్యమ ప్రభావం పడిందనడంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదు.

ఉద్యమ ప్రాంతాల్లో 8 నుంచి 15 సంవత్సరాలు ఉన్న బాలబాలికలు పదుల సంఖ్యలో గ్రామగ్రామాన "విప్లవ బాలల సంఘాల"లో సంఘటితమవుతున్నారు. గ్రామాలలో ఉన్న బూర్జువా పాఠశాలల్లోనూ, విప్లవ ప్రజా కమిటీ (ఆర్‌పిసి)ల ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రజా పాఠశాలల్లోనూ చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులు కూడా బాలల సంఘాలలో భాగమవుతున్నారు. ఒక్కొక్క ఆర్‌పిసి పరిధిలో 100కు పైగానే పిల్లలు ఈ సంఘాలలో ఉంటున్నారు. సంఘానికి ఒక అధ్యక్ష, ఉపాధ్యక్షుల్ని ఎన్నుకుంటారు. వారి నాయకత్వంలో సంఘం కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. వీటిని నడిపించే బాధ్యతను గ్రామ మిలీషియా యూనిట్లు, కొన్నిచోట్ల మహిళా ఆర్గనైజింగ్ దళాలు చూస్తున్నాయి.

విప్లవ గీతాలు, నృత్యాలు, స్ట్రీట్ ప్లేలు నేర్చుకోవటం, ప్రజా సభలలో పాల్గొనడం, మీటింగులలో విప్లవ గీతాలు పాడటం, నృత్యాలు చేయడం, పిల్లలు తంబాకు, గుట్కా, మంజన్, సారాయి, లంద వంటి దురలవాట్లకు గురికాకుండా ప్రచారం చేయడం, గ్రామంలో సెంట్రీ డ్యూటీ నిర్వహించడం, పెట్రోలింగ్ చేయడం లేదా శత్రు కార్యకలాపాలపై నిఘా పెడుతూ, గ్రామంలో ప్రజా శత్రువుల వ్యవహారాల్ని రహస్యంగా పసిగడుతూ ఆ సమాచారాన్ని ప్రజా మిలీషియాకు, పిఎల్‌జిఏకి అందించడం, విప్లవ సాంస్కృతిక కార్యకర్తలు నిర్వహించే శిక్షణా శిబిరాలకు, ప్రజా మిలీషియా ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాథమిక సైనిక శిక్షణా శిబిరాలకు హాజరై నేర్చుకోవడం మొదలైనవి బాలల సంఘాల విధులు.

నియమిత కాలంలో బాలల సంఘాల సమావేశాలు జరుగుతాయి. బాలల సంఘ సభ్యులందరి వద్ద విల్లంబులు, గొడ్డళ్లు, కత్తులు, గున్నెలు వంటి సాంప్రదాయక ఆయుధాలు ఉంటాయి. సాంస్కృతిక బాధ్యతలు నిర్వహించేందుకు విడిగా బాలల సాంస్కృతిక టీములు ఏర్పాటు చేస్తున్నారు. ఝార్ఖండ్‌లోని సాంస్కృతిక సంఘంలో అనేక ఫుల్‌టైం బాలల టీములు ఉండడం ఒక ప్రత్యేకత. వీరు ప్రదర్శించే యుద్ధ నృత్యం (వార్ డ్యాన్స్) అత్యంత ప్రజాదరణ పొందింది. దండకారణ్యంలో కూడ ఇటువంటి ఫుల్‌టైం సాంస్కృతిక బాలల టీములు ఏర్పడుతున్నాయి.

విప్లవోద్యమానికి అవసరమైన నిధులు సమకూర్చడం కోసం పిల్లలు సైతం అటవీ ఉత్పత్తులు సేకరించి లేదా కూలి చేసి సంపాదించిన డబ్బుల్ని విరాళాలుగా ఇస్తూ తమ వంతు సహాయం చేస్తున్నారు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో కూరగాయలు సాగు చేస్తూ బాలల సంఘ కార్యకలాపాలకు, ఉద్యమ కార్యకలాపాల అవసరాల మేరకు అందజేయడంలో తమ వంతుగా సామూహిక శ్రమలో పాల్గొంటున్నారు.

శత్రు హత్యాకాండ తీవ్రస్థాయికి చేరిన సందర్భాలలో కిరాయి పోలీసు బలగాలకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వ పాఠశాల భవనాల్ని పడగొట్టడం, పోలీసు పాశవిక హత్యాకాండలు-అత్యాచారాలకు వ్యతిరేకంగా నిరసన దినాలు, బంద్‌ల సందర్భంగా రోడ్లపై కందకాలు తవ్వడం, గ్రామాలపై శత్రుదాడులను నిలువరించడానికి సాంప్రదాయక

ట్రాప్‌లను ఏర్పర్చడం వంటి మిలిటెంట్ కార్యక్రమాల్లో కూడా పిల్లలు పాల్గొంటున్నారు.

ప్రపంచంలో అనేక దేశాల విప్లవోద్యమాల చరిత్రను పరిశీలించినా పిల్లల పాత్ర ప్రముఖంగా కనపడుతుంది. క్లాడీ బ్రాయెల్ "చైనాలో స్త్రీ విముక్తి" అనే పుస్తకంలో ఇలా పేర్కొన్నది, "పిల్లల కోసమంటూ ప్రత్యేకమైన కల్పిత కథలు గానీ, గొప్ప ప్రపంచం గానీ ఏదీ లేదు. ప్రపంచం వారసత్వంగా అందిస్తూ వస్తున్నదాన్నే పిల్లలు స్వీకరించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా టెలివిజన్‌లో ఉత్తర వియత్నాం గురించిన ఒక రిపోర్టులో వేం చూసిన ఒక వియత్నామీ పిల్లవాడు గుర్తుకొస్తున్నాడు. ఆ టివి రిపోర్టులో పిల్లలు సైనిక శిక్షణ పొందుతూండడం, గ్రెనేడ్ నుంచి పిన్నును బయటకు లాగడం, ఎటువంటి ఆందోళనా లేకుండా (అండర్‌గ్రౌండ్) షెల్టర్లలోకి వెళ్లడం మొదలైనవి మేం చూశాం. మీరు ఈ విధంగా సైనిక శిక్షణ పొందడం సరైందని భావిస్తున్నారా అని పిల్లల్ని ఆ టివి రిపోర్టు ప్రశ్నించింది. 'అమెరికన్ల బాంబులు పిల్లల్ని వదిలిపెడతాయని మీరు భావిస్తున్నారా? మొత్తం ప్రజానీకం మీద దాడి జరుగుతూ ఉంటే పిల్లలు యుద్ధానికి సంబంధం లేకుండా ఉండడం సాధ్యమని మీరు అనుకుంటున్నారా? ఆ విధంగా భావించలేరు! కాబట్టి దురాక్రమణదారులకు ప్రతిఘటించేందుకు పిల్లలు తయారు కావాల్సి ఉంటుంది, ప్రతిఘటించడం నేర్చుకోవాల్సి ఉంటుంది' అని ఆ పిల్లలు జవాబిచ్చారు. తమ మనుగడ కోసం, తమను తాము రక్షించుకోవడం కోసం, ప్రతిఘటించడం కోసం వారు ఏమేమి తెలుసుకోవాలో వాటిని వారికి బోధించడం నేరం కాదు." బాగా ప్రాచుర్యం పొందిన 'నాకో పిస్తోలు కావాలి' అనే చైనా కథ ఈ సందర్భంగా స్ఫురణకు వస్తుంది. ప్రజాయుద్ధం పట్ల పిల్లల వైఖరికి అది ఒక ప్రతీక.

మన దేశంలో ప్రజాయుద్ధంపై భారత పాలకవర్గాల పాశవిక దాడి బాలల మీద కూడా తీవ్రంగానే పడింది. పిఎల్‌జిఏ ఆవిర్భవించిన ఈ పదేళ్ల కాలంలో అనేక మంది బాలల సంఘ కార్యకర్తలు, సాధారణ బాలలు పోలీసుల తూటాలకు, చిత్రహింసలకు బలయ్యారు. 2004లో దండకారణ్యంలో నాగేంద్ర (గొల్లపల్లి), 2005లో బీహార్‌లో బాలల టీం సభ్యుడు కామ్రేడ్ గుడ్డూ భారతి, దండకారణ్యంలో 2007లో కామ్రేడ్ మనోజ్ (తోడ్క), 2008లో బాలల సంఘం కార్యకర్త రాజు (కొండె), 2010లో బాలల సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ మాడవి బామన్, చిరుప్రాయంలోనే శత్రు క్రూరమైన దాడుల్లో అమరులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 2002లో నల్గొండ జిల్లాలో జరిగిన గొడుగొండ్ల ఎన్‌కౌంటర్‌లో పిఎల్‌జిఏ గెరిల్లా దళాన్ని చుట్టుముట్టిన గ్రేహౌండ్స్ మూకలు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో జననాట్యమండలి కళాకారుడు, ఆర్‌సిఎం కామ్రేడ్ దివాకర్‌తో సహా దళాన్ని కలవడానికి తల్లితో పాటు వచ్చిన రెండున్నర యేళ్ల పసిపాప మౌనిక, 2010లో లాల్‌గఢ్ తిరుగుబాటులో పోలీసుల దాడిలో అర్చనా సింగ్‌తో పాటు ఆమె కూతురు, దండకారణ్యంలో సవరగావ్ హత్యాకాండ (గడ్చిరోలి)లో ముగ్గురు పిల్లలు, 2011 జనవరి 2న ఒడిషాలోని జాజ్‌పూర్ జిల్లాలో జరిగిన ఒక బూటకపు ఎన్‌కౌంటర్‌లో జంగా అనే మైనర్ బాలిక ప్రాణాలు కోల్పోయారు.

పోలీసులు గ్రామాలపై దాడులు చేసినప్పుడు చేతికి దొరికిన పిల్లలను అరెస్టు చేసి తీసుకొనిపోయిన ఘటనలు కూడా అనేకం ఉన్నాయి. నందిగ్రామ్ నుంచి నారాయణపట్నా వరకూ జరిగిన/జరుగుతున్న అనేక ప్రజా ఆందోళనల్లో ఎంతోమంది బాలబాలికల్ని అరెస్టు చేయడం, మైనర్ బాలికలపై సామూహిక అత్యాచారాలు చేయడం, చంపడం సాధారణ విషయమైంది. ఉదాహరణకు, 2006లో దండకారణ్యంలోని అబ్‌నార్‌లో నలుగురు పిల్లలను (ముగ్గురు బాలికలు, ఒక బాలుడు) పోలీసులు అరెస్టు చేసి తీసుకుపోయారు. వీరిలో ఒక బాలికను పోలీసులు వదిలి పెట్టగా, ఒక బాలిక, బాలుడు పోలీసులను ఏమార్చి తప్పించుకొని గ్రామానికి చేరుకున్నారు. ఒక బాలిక ఇప్పటికీ పోలీసు/జైలు నిర్బంధంలోనే ఉంది. బీహార్-ఝార్ఖండ్‌లో విప్లవోద్యమంలో క్రియాశీలంగా పాల్గొంటున్న బాలలు ఎంతో మంది జామీను లేకుండా జైళ్లల్లో మగ్గుతున్నారు. అందువల్ల, తప్పనిసరి పరిస్థితుల్లో ఒడిషాలోని సుందర్ రూర్కెలా బాలల కారాగారం నుంచి 7 గురు బాల గెరిల్లాలు 2011 జూన్ 21న తప్పించుకొని బంధవిముక్తులై తిరిగి ప్రజాయుద్ధంలో భాగమయ్యారు.

ఇటువంటి పరిస్థితుల్లో పిల్లలు సైతం ప్రజాయుద్ధంలో భాగస్వామ్యం కావడం వారి జన్మహక్కు. పైన చెప్పిన వియత్నాం లాంటి ఘటనలు భారత ప్రజాయుద్ధంలో సాధారణమవుతున్నాయి. ఉదాహరణకు, దండకారణ్యంలో అబ్‌నార్ గ్రామంలో పిల్లలు సైనిక శిక్షణ పొందుతున్న సందర్భంగా పత్రికా విలేఖరులు ఆ గ్రామానికి వెళ్లారు. ఆ దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. వారు సహజంగానే మీకు సైనిక శిక్షణ ఎందుకు అని ఆ పిల్లల్ని ప్రశ్నించారు. అందుకు వారు, 'గ్రామాలపై రోజూ పోలీసుల దాడులు జరుగుతున్నాయి. కనపడ్డవారిని చంపుతున్నారు. పిల్లల్ని కూడా వదిలిపెట్టడం లేదు. గ్రామాలపై, పొలాలపై గుడ్డిగా కాల్పులు జరుగుతున్నారు. పోలీసులు వస్తున్నారంటేనే ముందుగా వారు ప్రయోగించిన మోర్టార్ షెల్స్ వచ్చిపడుతుంటాయి. వీటన్నింటి నుంచి ఎలా తప్పించుకోవాలో పిల్లలకు తెలియకపోతే ఎలా?' అని వారు ఎదురు ప్రశ్న వేశారు. ఊహించని ఈ ప్రశ్నకు వారి వద్ద ఎటువంటి సమాధానం లేదు.

కామ్రేడ్ మావో నేతృత్వంలోని చైనా కమ్యూనిస్టు పార్టీ కార్మిక బస్తీలలో, గ్రామాలలో పిల్లల బ్రిగేడ్లను నిర్మాణం చేసింది. వాటి గురించి కామ్రేడ్ మావో ఇలా పేర్కొన్నాడు. "వీటిలో బాలబాలికల తేడా లేకుండా ఎనిమిది నుండి 15 సంవత్సరాల వారు ఉంటారు. రెడ్‌గార్డు బ్రిగేడ్లు, యువ బ్రిగేడ్లు ఉన్నచోట ఈ కార్మిక పిల్లల బ్రిగేడు కూడా ఉంటుంది. ప్రతి గ్రామానికి ఒక బ్రిగేడ్ నాయకుడు/నాయకురాలు ఉంటారు. బస్తీలకు బ్రిగేడ్ నాయకులు ఉండరు. జిల్లాకు బ్రిగేడ్ నాయకుడు/నాయకురాలు ఉంటారు.

బాలల బ్రిగేడ్ల కర్తవ్యాలు : ఒకటి, సెంట్రీ చేయాలి. రెండు, మాదక పదార్థాల గురించి, జూదం గురించి ఆరా తీయాలి. మూడు, మంత్రతంత్రాలు, మతం పీడను తొలగించాలి. బాలల బ్రిగేడ్లు మాదక పదార్థాల గురించీ, జూదం గురించి ఆరా తీస్తూ, ఏమాత్రం జాలీ, దయ లేకుండా మతం మీద తీవ్రంగా దాడి చేస్తాయి. ప్రజల పట్ల తమ బాధ్యతను నిజాయితీగా సజావుగా నిర్వహిస్తాయి. ప్రజాసభలకు హాజరవుతాయి. చెక్క తుపాకులు వీటి ప్రాథమిక ఆయుధాలు. కొందరికి

*(తరువాయి భాగం 161వ పేజీలో....)*

| 2000 డిసెంబర్ నుంచి 2010 డిసెంబర్ వరకు పిఎల్‌జిఏ నిర్వహించిన ముఖ్యమైన మిలటరీ చర్యలలో హతాహతులైన పోలీసుల వివరాలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తేది | ఘటన | ఏరియా, జిల్లా | రాష్ట్రం | పోలీసులు | | పిఎల్‌జిఏ జప్తు చేసుకున్నవి | | వివరాలు | మనవైపు నష్టాలు |
| | | | | చనిపోయినవారు | గాయపడినవారు | ఆయుధాలు | రౌండ్లు | | |
| 1-2-01 | లక్ష్మీపురం నైట్ ఆంబుష్ | గుమ్మలక్ష్మీపురం, విజయనగరం | ఏఓబి | 2 | 16 | | | ఏపిఎస్‌పి బలగాలు | |
| 5-3-01 | యల్లమంద రెయిడ్ | పీలేరు, చిత్తూరు | ఎపి | | | 9 | 513 | ఏపిఎస్‌పి బలగాలు. ఒక బుల్లెట్‌ప్రూఫ్, బాయ్‌నెట్లు-2 కూడా జప్తు అయ్యాయి. | |
| 12-3-01 | ఉప్పలాడ రెయిడ్ | పర్లాకిమిడి, గజపతి | ఏఓబి | 2 | 4 | 9 | కొన్ని | ఓఎస్‌ఏపి. ఇందులో టియర్ గ్రెనేడ్లు-10 జప్తు కూడా అయ్యాయి | |
| వేసవి 2001 | శ్రీశైలం, సుండిపెంట జంట రెయిడ్లు | కర్నూల్ | ఎపి | | | 11 | 175 | సివిల్ పోలీసు బలగాలు | |
| 9-4-01 | చింతకర్రపాలెం ఆంబుష్ | వై.రామవరం, తూర్పు గోదావరి | ఏఓబి | 5 | | | | గ్రేహౌండ్స్ బలగాలు | |
| 29-5-01 | మావి రెయిడ్ | ఔరంగాబాద్ | బీహార్ | 1 | 5 | 14 | కొన్ని | | |
| 8-7-01 | పిపర్వారా ఆంబుష్ | ఛత్‌రా | ఝార్ఖండ్ | | 3 | 10 | కొన్ని | | |
| 28-7-01 | ఏటూరి నాగారం రెయిడ్ | వరంగల్ | ఎన్‌టి | 4 | 7 | | | ఏపిఎస్‌పి బలగాలు | |
| 1-8-01 | రేమిడిచర్ల ఆంబుష్ | బొల్లాపల్లి, గుంటూరు | ఎపి | 10 | | | | ఏపిఎస్‌పి బలగాలు | |
| నవంబర్ 2001 | ఎన్‌సిసి శిబిరంపై దాడి | నర్సరావుపేట, గుంటూరు | ఎపి | | | 31 | | నేషనల్ కేడెట్ కోర్స్ శాఖా కార్యాలయం | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 9-8-01 | కలిమెల, మోటు జంట రెయిడ్లు | కలిమెల, మల్కన్‌గిరి జిల్లా | సిఆర్‌బి | 6 | 22 | 43 | 3679 | ఓఎంపి బలగాలు. రెండు మోర్టార్ షెల్స్, బాయ్‌నెట్-30 ఇతర సామగ్రి కూడా దొరికాయి | కామ్రేడ్స్ ప్రకాష్ (డివిసిఎం), విజయ్, మల్లేష్ అమరులయ్యారు |
| 4-10-01 | గఢవా ఆంబుష్ | గఢవా | ఝార్ఖండ్ | 5 | | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో ఒక డిఎస్‌పి మరణించాడు | |
| | జగ్‌పూర్ ఆంబుష్ | ధన్వారా, పాట్నా | బీహార్ | 7 | | 7 | కొన్ని | | |
| 22-11-01 | బేలాగంజ్ ఆంబుష్ | గయ | బీహార్ | 6 | | 7 | కొన్ని | బిఎంపి బలగాలు | |
| 2002 టిసిఓసిలో | గోర్ఖా ఆంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 3 | 4 | 4 | కొన్ని | సిఏఎఫ్ బలగాలు | |
| 23-7-02 | అడిగొప్పుల ఆంబుష్ | దుర్గి, గుంటూరు | ఎపి | 4 | 3 | | | గ్రేహౌండ్స్ కమాండోలు | |
| 10-8-02 | లోహరాదీహ్ దాడి | రోహతాస్ | బీహార్ | 4 | | | | వివరాలు అందుబాటులో లేవు | |
| 12-8-02 | శ్రీరాంపురం ఆంబుష్ | ఆంధ్ర-ఒడిషా సరిహద్దు | ఏఓబి | 7 | 10 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 22-8-02 | అనకాపల్లి, చోడవరం జంట రెయిడ్లు | విశాఖపట్నం | ఏఓబి | 1 | | 13 | 242 | ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు బలగాలు | |
| 9-9-02 | మారేడుమిల్లి ఆంబుష్ | తూర్పు గోదావరి | ఏఓబి | 5 | 14 | | | సిఆర్‌పిఎఫ్, ప్రత్యేక, సివిల్ పోలీసుల సంయుక్త బలగాలు | |
| 31-10-02 | ధన్‌బాద్ రెయిడ్ | ధన్‌బాద్ | ఝార్ఖండ్ | 12 | | 16 | 2000 | ఆర్మ్‌డ్ పోలీసు బలగాలు | |
| | పలామూ ఆంబుష్ | పలామూ | ఝార్ఖండ్ | 11 | | | | వివరాలు అందుబాటులో లేవు | |
| | హజారీబాగ్ ఆంబుష్ | హజారీబాగ్ | ఝార్ఖండ్ | 8 | | | | వివరాలు అందుబాటులో లేవు | |
| 20-11-02 | లామర్నాక్ ఆంబుష్ | లాతేహార్ | ఝార్ఖండ్ | 8 | | | | ప్రత్యేక పోలీసు బలగాలు | |
| 19-12-02 | సరండా-1 ఆంబుష్ | పశ్చిమ సింఘ్‌భూమ్ | ఝార్ఖండ్ | 13 | | 32 | | జెఏపి, డిఎఫ్ బలగాలు | |
| 24-1-03 | బారా రెయిడ్ | నౌబత్‌పూర్, పాట్నా | బీహార్ | 1 | 3 | 17 | 638 | బిఎంపి బలగాలు | ఎల్‌జిఎస్ డిప్యూటీ కామ్రేడ్ బాగా (సుబోధ్) అమరుడయ్యాడు |
| 2-2-03 | ముర్దొండ ఆంబుష్ | బాసగూడెం బీజాపూర్ | డికె | 4 | | | | సిఏఎఫ్ బలగాలు. ఇందులో ఒక పోలీసు కంపెనీ కమాండర్ మరణించాడు | ప్లాటూన్-2 సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ భాస్కర్ అమరుడయ్యాడు |
| 18-3-03 | లాదిపుర్-సాహుగంజ్ రెయిడ్ | మావు బజార్ వద్ద | బీహార్ | | 4 | 15 | 809 | బిఎంపి బలగాలు | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 14-4-03 | చంద్రపురా రెయిడ్ | బొకారో | ఝార్ఖండ్ | | 2 | 26 | 350 | రైల్వే పోలీసు ఫోర్స్ | |
| 3-8-03 | బెజ్జంకివాడ అంబుష్ | మల్కన్‌గిరి | ఏఓబి | 10 | 7 | | | ఓఎస్‌ఏపి బలగాలు | |
| 27-8-03 | కుమ్మరిగూడ అంబుష్ | భామ్రాగఢ్, గడ్చిరోలి | డికె | 5 | 2 | | | సి-60 కమాండోలు | |
| 8-9-03 | ధాబా అంబుష్ | చుటియా-తిలౌతూ, రోహతాస్ | బిజె | 8 | | 7 | కొన్ని | బిఎంపి, జిల్లా పోలీసు బలగాలు. ఇందులో సిఐ, ఎస్ఐ మరణించారు | |
| | జప్‌లా అంబుష్ | | బిజె | 6 | | | | వివరాలు అందుబాటులో లేవు | |
| 13-9-03 | గీదం రెయిడ్ | దంతేవాడ | డికె | 3 | 7 | 31 | 996 | సిఏఎఫ్ బలగాలు | యాక్షన్ టీం సభ్యుడు కామ్రేడ్ రాందాస్ అమరుడయ్యాడు |
| 1-10-03 | అలిపిరి అంబుష్ | తిరుపతి, చిత్తూరు | ఏపి | | | | | ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇద్దరు ఎంఎల్‌ఏలు గాయపడ్డారు. | |
| 10-10-03 | కొతగొరా అంబుష్ | బంద్వాన్, పురులియా | బిజెఓ | 1 | | | | స్పెషల్ పోలీసు బలగాలు. ఇందులో ఆపరేషనల్ కమాండర్ మరణించాడు | |
| 28-10-03 | బార్దా అంబుష్ | నారాయణపూర్-అంతాగఢ్, కాంకేర్ | డికె | 3 | | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | ప్లాటూన్-1 కమాండర్ కామ్రేడ్ రాజు అమరుడయ్యాడు |
| 29-11-03 | మోదుగ్‌పాల్-1 అంబుష్ | బీజాపూర్ | డికె | 7 | | 6 | 340 | రాజేంద్ర పాంబోయ్ కాన్వాయ్‌లోని సిఏఎఫ్ బలగాలు. ఇందులో రెండు గ్రెనేడ్లు కూడా జప్తు అయ్యాయి | |
| 6-2-04 | చారిత్రాత్మక కోరాపుట్ క్యాంపెయిన్ | కోరాపుట్ | సిఆర్‌బి | 7 | 24 | 525 | 23713 | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో ఫ్లెయర్లు-12 కూడా జప్తు అయ్యాయి | కామ్రేడ్స్ స్వరూప, రజిత, శశి, విజయ్, కుమారి అమరులయ్యారు |
| 26-2-04 | బెల్‌పహాడ్ అంబుష్ | పురూలియా | బిజెఓ | 8 | | | | ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైఫిల్స్, జిల్లా రిజర్వు బలగాలు | |
| 7-4-04 | చారిత్రాత్మక సరండా-2 అంబుష్ | పశ్చిమ సింఘ్‌భూమ్ | ఝార్ఖండ్ | 29 | 24 | 23 | | సిఆర్‌పిఎఫ్, జెఏపి బలగాలు | ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ జకిరియా, సభ్యుడు కామ్రేడ్ జూలియస్ అమరులయ్యారు |
| 19-4-04 | ఎర్రంనాయుడుపై అంబుష్ | జాతీయ రహదారి-5, శ్రీకాకుళం | ఏఓబి | | | | | ఎర్రంనాయుడి భద్రతా బలగాల కాన్వాయ్‌పై దాడిలో అతను త్రుటిలో తప్పించుకున్నాడు | |
| 21-4-04 | భరత్‌పూర్ అంబుష్ | అంబికాపూర్ | ఉ.ఛ. | 3 | 3 | 3 | | సిఏఎఫ్ ప్లాటూన్ కమాండర్ మరణించాడు | |
| 21-9-04 | ఆపరేషన్ తలాష్ | కాంకేర్ | డికె | 1 | | 5 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 7-10-04 | మగెబైల్ రెయిడ్ | శ్రింగేరి,చికమగళూర్ | కర్నాటక | | | 2 | | కర్నాటక రిజర్వు పోలీసు బలగాలు | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 14-10-04 | లాల్‌గఢ్ అంబుష్ | పశ్చిమ మేదినీపూర్ | బిజెఓ | 6 | 4 | | | ఈఎఫ్ఆర్ బలగాలు | |
| 20-11-04 | చందౌలి అంబుష్ | నవగఢ్, చందౌలి | యుపి | 18 | | 9 | | పిఏసి కమాండోలు. ఇందులో గ్రెనేడ్లు-5 కూడా స్వాధీనమయ్యాయి | |
| డిసెంబర్ 2004 | రనియా అంబుష్ | రాంచి | ఝార్ఖండ్ | 5 | | 5 | | వివరాలు అందుబాటులో లేవు | |
| 5-1-05 | భీంబాంధ్ అంబుష్ | ఖడగ్‌పూర్, ముంగేర్ | బిజె | 1 | | | | జిల్లా ఎస్‌పి సురేంద్రబాబు మట్టిగరిచాడు | |
| జనవరి 2005 | భట్టీటోలా అంబుష్ | ఛత్తర్‌పూర్ | బిజె | 7 | | | | స్పెషల్ పోలీసు బలగాలు. ఆయుధాలు స్వాధీనమయ్యాయి కానీ వివరాలు అందుబాటులో లేవు | |
| 8-1-05 | ఇంద్రపూర్ కోరీ | రామచంద్రాపూర్ | ఉ.చ. | 3 | | 2 | కొన్ని | వివరాలు అందుబాటులో లేవు | |
| 10-2-05 | వెంకటమ్మహళ్లి రెయిడ్ | అనంతపూర్ | ఏపి | 7 | 5 | 11 | కొన్ని | కర్నాటక రాష్ట్ర రైఫిల్స్ ఫోర్స్ బలగాలు. ఇందులో ఒక ఎస్ఐ మరణించాడు. | |
| 22-2-05 | దోడ్‌రాజ్ అంబుష్ | భామ్రాగఢ్, గడ్చిరోలి | డికె | 8 | 11 | | | సి-60 కమాండోలు | |
| 29-3-05 | దంతేవాడ హెలిపాడ్ పై మిలీషియా దాడి | దంతేవాడ | డికె | 1 | 1 | 2 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 27-4-05 | భట్‌గావ్ రెయిడ్ | సర్గుజా | ఉ.చ. | 2 | | 20 | 350 | సిఏఎఫ్ బలగాలు. ఇందులో కొంత నగదు కూడా స్వాధీనమైంది | |
| 23-5-05 | కర్రెమర్క అంబుష్ | భైరంగఢ్, బీజాపూర్ | డికె | 4 | 8 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 30-5-05 | నవాటోలా అంబుష్ | దారేకసా, గోందియా | మహారాష్ట్ర | 9 | 1 | 8 | 516 | రిజర్వు పోలీసు బలగాలు. ఇందులో గ్రెనేడ్లు-6 కూడా దొరికాయి | |
| 1-6-05 | వింజరం అంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 6 | 14 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 5-6-05 | కోత్రపాల్ మిలీషియా అంబుష్ | భైరంగఢ్, బీజాపూర్ | డికె | | | | | సల్వాజుడుంపై మొదటి దాడి. ఇందులో నలుగురు గూండాలు మరణించారు. | |
| 23-6-05 | మధుబన్ రెయిడ్ | తూర్పు చంపారన్ | బీహార్ | 4 | | 3 | | సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ | |
| | ఎస్‌పి మహేష్ లడ్డాపై అంబుష్ | ఒంగోలు, ప్రకాశం | ఏపి | | | | | త్రుటిలో తప్పించుకున్నాడు | |
| 25-6-05 | గంపకొండ అంబుష్ | కలిమెల, మల్కన్‌గిరి | ఏఓబి | 10 | | | | సిఆర్‌పిఎఫ్, ఓఎస్ఏపి బలగాలు | |
| | బనియాడీహ్ బూబీట్రాప్ | ఛత్రా | ఝార్ఖండ్ | 12 | 2 | | | ఇందులో డిఎస్‌పి, సిఆర్‌పిఎఫ్ సహాయక కమాండెంట్ గాయపడ్డారు | |
| 3-9-05 | పదేడ వద్ద ఎంపివిపై అంబుష్ | గంగలూరు, బీజాపూర్ | డికె | 24 | 3 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 11-11-05 | గిరిడి రెయిడ్ | గిరిడి | ఝార్ఖండ్ | 6 | 14 | 184 | 2639 | | |
| 13-11-05 | జహానాబాద్ జైల్ బ్రేక్ | జహానాబాద్ | బీహార్ | 2 | 3 | 8 | 265 | 388 ఖైదీలు బంధ విముక్తులయ్యారు | కామ్రేడ్స్ ఇందల్, అశోక్ అమరులయ్యారు |
| 25-12-05 | కూనేరు రైల్వే పోలీసులపై దాడి | కొమరాడ, విజయనగరం | ఏఓబి | 4 | 3 | 8 | 200 | ఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో 7.5 లక్షల నగదు జప్తు అయ్యింది. | |
| జనవరి2006 | పురులియా రెయిడ్ | పురులియా | బిజెఓ | | | 8 | | వివరాలు అందుబాటులో లేవు | |
| 29-1-06 | గంగలూరు జుడుం శిబిరంపై రెయిడ్ | బీజాపూర్ | డికె | 4 | 4 | | | ఎస్‌పిఓలు. ఈ దాడిలో కొంతమంది జుడుం గూండాలు గాయపడ్డారు, మరణించారు. | సెక్షన్ డిప్యూటీ కామ్రేడ్ ఎంకి నేలకొరిగింది |
| 6-2-06 | కొత్తచెరువు అంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 12 | 9 | | | నాగా పోలీసు బలగాలు | |
| 9-2-06 | ఎన్‌ఎండిసి జెలిటిన్ గొడౌన్‌పై రెయిడ్ | దంతేవాడ | డికె | 8 | 9 | 15 | 2400 | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో 19 టన్నుల జెలిటిన్ స్వాధీనమైంది | |
| 10-2-06 | అరా రెయిడ్ | జష్పూర్ | ఉ.ఛ. | 2 | 8 | 16 | | సిఎఎఫ్ బలగాలు | |
| 28-2-06 | దర్భగూడెం అంబుష్ | కుంట, దంతేవాడ | డికె | | | | | 27 మంది జుడుం గూండాలు చచ్చారు | |
| 3-3-06 | బొకారో జంట రెయిడ్లు | బొకారో | ఝార్ఖండ్ | 4 | | 4 | | సిఐఎస్‌ఎఫ్, జెఏపి బలగాలు | |
| 4-3-06 | బాసగూడెం జుడుం శిబిరంపై రెయిడ్ | బీజాపూర్ | డికె | 5 | | | | ఎస్‌పిఓలు | |
| 24-3-06 | ఆర్.ఉదయగిరి మల్టిపుల్ రెయిడ్ | గజపతి | ఒడిషా | 3 | 2 | 34 | 2500 | ఓఎస్‌ఏపి బలగాలు. ఇందులో గ్రెనేడ్లు-10, బుల్లెట్‌ప్రూఫ్‌లు-3 స్వాధీమయ్యాయి | కామ్రేడ్స్ సతీష్, కిరణ్ అమరులయ్యారు |
| 4-4-06 | మరుఘవాలిన్ యాక్షన్ | రోహతాస్ | బీహార్ | 1 | | | | డిఎస్‌పి అఖిలేశ్వర్ యాదవ్ ఖతమయ్యాడు | |
| 16-4-06 | ముర్కినార్ రెయిడ్ | బీజాపూర్ | డికె | 11 | | 49 | 2700 | సిఏఎఫ్, ఎస్‌పిఓ బలగాలు | |
| 28-4-06 | మణికుంట జుడుం శిబిరంపై రెయిడ్ | | డికె | 10 | | | | ఎస్‌పిఓలు. 5 గురు జుడుం గూండాలు చచ్చారు. | |
| 13-5-06 | వింజరం శిబిరంపై రెయిడ్ | కుంట, దంతేవాడ | డికె | 5 | 5 | | | ఎస్‌పిఓలు | |
| 1-6-06 | కిరిబురు అంబుష్ | మనోహర్‌పూర్, పశ్చిమ సింఘ్‌భూమ్ | ఝార్ఖండ్ | 12 | | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| | ఖేసర్ రెయిడ్ | బాంకా | బిజె | | | 5 | | వివరాలు అందుబాటులో లేవు | |
| 19-6-06 | డోంగ్రా జుడుం శిబిరంపై రెయిడ్ | | డికె | 7 | 3 | | | ఎస్‌పిఓలు | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 16-7-06 | ఎర్రబోరు జుడుం శిబిరంపై రెయిడ్ | కుంట, దంతేవాడ | డికె | 6 | | | | ఎస్‌పిఓలు. ఇందులో 25 మంది గూండాలు చావగా, 25 మంది గాయపడ్డారు | |
| 2-12-06 | బాసగూడెం జుడుం శిబిరంపై మరో రెయిడ్ | బీజాపూర్ | డికె | 4 | | 4 | | సిఏఎఫ్, ఎస్‌పిఓ బలగాలు | |
| 16-1-07 | ఝూరాఘాటీ ఆంబుష్ | ఛోటాడోంగర్, నారాయణపూర్ | డికె | 7 | 5 | 7 | 316 | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులోగ్రెనేడ్లు-2, బుల్లెట్‌ప్రూఫ్‌లు-4 జప్తు | కామ్రేడ్ కుమ్మాల్ అమరత్వం |
| 8-2-07 | పూండ్రి బూబీట్రాప్ | భైరంగఢ్, బీజాపూర్ | డికె | 6 | 12 | | | 12 మంది జుడుం గూండాలు గాయపడ్డారు | |
| 26-2-07 | ఖైరా రెయిడ్ | కజరా, లఖీసరాయ్ | బీహార్ | 4 | 4 | 2 | | బిఎంపి బలగాలు | |
| 1-3-07 | దర్భగూడెం-2 ఆంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 8 | 3 | 7 | | నాగా, ఎస్‌పిఓ బలగాలు | |
| 4-3-07 | బాఘుడియా యాక్షన్ | ఘటశిల, తూర్పు సింఘ్‌భూం | బిజెఓ | 2 | 2 | 4 | | టాటా నగర్ ఎంఎల్‌ఏ సునీల్ మహతో ఖతమయ్యాడు | |
| 15-3-07 | రాణిబోదిలి షార్ట్ సర్‌ప్రైజ్ అటాక్ | బీజాపూర్ | డికె | 55 | 12 | 33 | 2107 | సిఏఎఫ్, ఎస్‌పిఓ బలగాలు. ఇందులో గ్రెనేడ్-18, బాయ్‌నెట్-2, నైట్‌విజన్-2, బుల్లెట్‌ప్రూఫ్-3, కొంత నగదు స్వాధీనం | కామ్రేడ్స్ మోహన్, లింగన్న, కేశాల్, భగత్, భీమాల్, చైతు అమరులయ్యారు |
| 6-4-07 | ఖాస్‌మహల్ రెయిడ్ | బొకారో | ఝార్ఖండ్ | 4 | 7 | 4 | 265 | సిఐఎస్‌ఎఫ్ బలగాలు | కామ్రేడ్స్ ప్రదీప్, నిర్మల్ అమరులయ్యారు |
| 21-4-07 | మిచ్‌మోడ్ ఆంబుష్ | దుర్గ్‌కోందల్, కాంకేర్ | డికె | 5 | 19 | | | వివరాలు అందుబాటులో లేవు | |
| 28-5-07 | కుదురు ఆంబుష్ | మర్దపాల్, బస్తర్ | డికె | 9 | 3 | 13 | 611 | ఎస్‌టిఎఫ్ | |
| 30-6-07 | రాజ్‌పూర్-బఘేలా జంట రెయిడ్లు | రోహతాస్ | బీహార్ | 7 | 2 | 44 | 333 | బిఎంపి బలగాలు | జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ అరుణ్ అమరుడయ్యాడు |
| 9-7-07 | ఉర్పల్‌మెట్ట ఆంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 24 | | 21 | 1209 | సిఆర్‌పిఎఫ్, సిఏఎఫ్, ఎస్‌పిఓ బలగాలు. గ్రెనేడ్-6, లాంచర్-1, మోర్టార్ షెల్-1 జప్తు | కామ్రేడ్ దూలాల్ అమరత్వం |
| 29-8-07 | తాడిమెట్ల-1 ఆంబుష్ | దంతేవాడ | డికె | 12 | 4 | 9 | 997 | సిఏఎఫ్, ఎస్‌పిఓ బలగాలు | |
| 29-10-07 | పాములవాయ-2 ఆంబుష్ | గంగలూర్, బీజాపూర్ | డికె | 5 | 3 | | | సిఆర్‌పిఎఫ్, ఎస్‌పిఓ బలగాలు | |
| 2-11-07 | తోంగూడెం ఆంబుష్ | పామేడ్, బీజాపూర్ | డికె | 6 | | 11 | 997 | సిఏఎఫ్, జిల్లా బలగాలు | |
| 29-11-07 | బంద-1 ఆంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 8 | | 10 | | మిజో పోలీసు బలగాలు | |
| 2007 | పశ్చిమ బెంగాల్‌లో | వివిధ ఘటనల్లో | | | | 24 | | | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 16-12-07 | దంతేవాడ జైల్ బ్రేక్ | దంతేవాడ | డికె | 1 | 2 | 6 | | 299 ఖైదీలు బంధవిముక్తి అయ్యారు | |
| 19-12-07 | కద్మా పోరాటం | శివ్‌హర్ | బీహార్ | 4 | | | | సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ మరణించాడు | |
| 20-12-07 | బట్టిగూడ ఆంబుష్ | కిష్టారం, దంతేవాడ | డికె | 12 | | 12 | 368 | సిఏఎఫ్, జిల్లా పోలీసు బలగాలు | కామ్రేడ్స్ బామన్, సుక్కు ఉంగాల్ అమరులయ్యారు. |
| 1-1-08 | రుషికుండ్ దాడి | ముంగేర్ | బీహార్ | 4 | | 4 | | స్పెషల్ యాగ్జిలరీ పోలీసు బలగాలు | |
| 2-2-08 | బేరేవేడ-1 ఆంబుష్ | నారాయణపూర్ | డికె | 4 | | 4 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 8-2-08 | దుల్వాడీహ్ ఆంబుష్ | పీర్‌టాండ్, గిరిడి | ఝార్ఖండ్ | 5 | 12 | | | ఎస్‌టిఎఫ్ బలగాలు | |
| | పిపిరాడీహ్-వేడీ సీత్ నాలా ఆంబుష్ | | | | | | | | |
| 15-2-08 | ఆపరేషన్ రోప్‌వే - నయాగఢ్ | నయాగఢ్ | ఒడిషా | 17 | 10 | 302 | 50,000 | జిల్లా పోలీసు, ఎస్‌జిఓ బలగాలు | |
| 18-2-08 | తడ్‌కేల్ ఆంబుష్ | మిర్తుల్, బీజాపూర్ | డికె | 6 | 3 | 6 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | కంపెనీ-2 కమాండర్ కా.మధు, డిప్యూటీ కా.బద్రు, ఆయితూ, నందాల్, పవన్, శాంతి అమరులయ్యారు |
| 27-3-08 | మహామాయ జెలిటిన్ వాహనంపై దాడి | రాజనాంద్‌గావ్ | డికె | | | | | 20 క్వింటాళ్ల జెలిటిన్ స్వాధీనం | |
| 13-4-08 | ఝూఝూ రెయిడ్ | జముయీ | బీహార్ | 4 | | 42 | 1231 | ఎస్‌ఏపి బలగాలు | |
| 27-5-08 | ఝార్‌గ్రామ్ ఆంబుష్ | పశ్చిమ మేదినీపూర్ | బిజెఓ | 3 | | 3 | | ఈఎఫ్ఆర్ బలగాలు | |
| 18-6-08 | బండ-2 ఆంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 4 | 2 | 9 | | జిల్లా పోలీసులు, ఎస్‌పిఓ బలగాలు | |
| 25-6-08 | బట్టుం ఆంబుష్ | ఓర్చా,నారాయణపూర్ | డికె | 3 | | 3 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | కంపెనీ-1 కమాండర్ కామ్రేడ్ తిరుపతి అమరుడయ్యాడు |
| 29-6-08 | బలిమెల ఆంబుష్ | ఆంధ్ర-ఒడిషా సరిహద్దు | ఏఓబి | 38 | 24 | | | గ్రేహౌండ్స్ కమాండోలు | |
| జూన్ 2008 | ఐసిఐసిఐ బ్యాంకు వాహనంపై దాడి | జాతీయ రహదారి-33, రాంచి | ఝార్ఖండ్ | | | 2 | 50 | 5 కోట్లు రూ.ల నగదు, ఒక కిలో కంటే అధికంగా బంగారం జప్తు | |
| 30-6-08 | పుండిధిరీ ఆంబుష్ | బుండు, రాంచి | ఝార్ఖండ్ | 5 | 2 | | | ఎస్‌ఏపి, జెఏపి, సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో ఒక డిఎస్‌పి మరణించాడు | |
| 16-7-08 | తెల్లరాయి ఆంబుష్ | కలిమెల, మల్కన్‌గిరి | ఏఓబి | 17 | | 6 | 300 | ఎస్‌ఓజి బలగాలు | |
| 21-8-08 | రాణిగంజ్ బజార్ ఆంబుష్ | ఇమామ్‌గంజ్, గయ | బీహార్ | 6 | | | | ఎస్‌ఏపి బలగాలు | కామ్రేడ్ శివూ యాదవ్ అమరుడయ్యాడు |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 23-8-08 | లక్ష్మణానంద్ స్వామి యాక్షన్ | కంధమాల్ | ఒడిషా | | | | | హిందూ మతోన్మాది లక్షణానంద్‌తో సహా నలుగురు గూండాలు మట్టిగరిచారు | |
| 29-8-08 | చెరీబేడ ఆంబుష్ | నారాయణపూర్ | డికె | 7 | 2 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 29-8-08 | బురుడీ బాంధ్ ఆంబుష్ | పశ్చిమ సింఘ్‌భూమ్ | బిజెఓ | 11 | | | | జెఏపి బలగాలు | |
| 4-9-08 | సమ్‌రీపట్ ఆంబుష్ | బలరాంపూర్ | ఉ.ఛ. | 9 | 3 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 20-10-08 | మోదుగ్‌పాల్-2 ఆంబుష్ | బీజాపూర్ | డికె | 12 | 10 | 12 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | కా(మ్రేడ్స్ దేవాల్, సుఖ్‌రామ్, రీనా అమరులయ్యారు |
| 26-10-08 | కోరేపల్లి ఆంబుష్ | పెరిమిలి, గడ్చిరోలి | డికె | 4 | | | | సి-60 కమాండోలు | |
| 14-11-08 | పిడియా వద్ద హెలికాప్టర్‌పై దాడి | గంగలూర్, బీజాపూర్ | డికె | 1 | 3 | | | వాయుసేన అధికారి మరణించాడు | |
| 25-11-08 | గొలావండ్ ఆంబుష్ | మర్దాపాల్, బస్తర్ | డికె | 7 | 2 | | | ఎస్‌టిఎఫ్, జిల్లా పోలీసు బలగాలు | |
| 1-12-08 | పేలుడు పదార్థాల వాహనంపై దాడి | రాంచి | ఝార్ఖండ్ | | | | | 20 టన్నుల పేలుడు పదార్థం స్వాధీనం | |
| 5-12-08 | బుండు ఆంబుష్ | రాంచి | ఝార్ఖండ్ | 5 | | | | వివరాలు అందుబాటులో లేవు | |
| 24-12-08 | గోగీ-బరియాపూర్ దాడి | పీరీ బజార్, లఖీసరాయ్ | బీహార్ | 1 | 5 | 4 | 200 | జిఆర్‌పి పోలీసు బలగాలు | |
| 6-1-09 | బొకారో ఆంబుష్ | బొకారో | ఝార్ఖండ్ | 6 | | | | వివరాలు అందుబాటులో లేవు | |
| 16-1-09 | జముయి జిల్లా కోర్టుపై రెయిడ్ | జముయి | ఝార్ఖండ్ | | | | | 10 మంది ఖైదీలు బంధవిముక్తులు కాగా ఇందులో ఇద్దరు మన కా(మ్రేడ్స్ | |
| 17-1-09 | కర్మాహీ ఆంబుష్ | లాతేహార్ | ఝార్ఖండ్ | 5 | | 4 | | జిల్లా పోలీసు బలగాలు | |
| 1-2-09 | మర్కనార్ ఆంబుష్ | ధనోరా, గడ్చిరోలి | మహారాష్ట్ర | 15 | | 16 | 760 | జిల్లా పోలీసు బలగాలు | కా.రాంజీ అమరుడయ్యాడు |
| 9-2-09 | మహులియాటాండ్ దాడి | నవాదా | బీహార్ | 10 | 3 | 15 | 460 | ఎస్ఏపి, బిఎంపి బలగాలు | |
| 25-2-09 | బువాండీ దాడి | పురులియా | బిజెఓ | | 4 | 4 | | రైల్వే పోలీసు ఫోర్స్ | |
| 5-4-09 | బ్యాంక్ వాహనంపై దాడి | బలిమెల, మల్కన్‌గిరి | ఏఓబి | | | | | ఒక కోటి రూ.లు స్వాధీనం | |
| 10-4-09 | మినప ఆంబుష్ | కుంట, దంతేవాడ | డికె | 12 | 16 | 6 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు. బుల్లెట్‌ప్రూఫ్-11 స్వాధీనమయ్యాయి | కంపెనీ-3 డిప్యూటీ కా.చందు, ప్లాటూన్ కమాండర్ కా.బాబు, దస్రూ, రింకు అమరులయ్యారు |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 11-4-09 | జోర్కో-ఇందిపిడీ ఆంబుష్ | అడ్కీ, ఖూంటీ | ఝార్ఖండ్ | 5 | 3 | 3 | 146 | ఎన్ఓజి బలగాలు. గ్రెనేడ్లు-6, మోర్టార్ షెల్స్-5, బుల్లెట్‌ప్రూఫ్-3 జప్తు | |
| 12-4-09 | నాల్కో రెయిడ్ | దామన్‌జోడి, కోరాపుట్ | ఏఓబి | 11 | 15 | 11 | 2000 | సిఐఎస్ఎఫ్ బలగాలు. ఇందులో రబ్బర్ బుల్లెట్ రైఫిల్-1, బుల్లెట్‌ప్రూఫ్‌లు-9 కూడా స్వాధీనమయ్యాయి. | కామ్రేడ్స్ కీర్తి, రాజు, రఘు, సుఖ్‌రామ్ అమరులయ్యారు |
| 16-4-09 | లాందుప్ ఆంబుష్ | ఛంద్వా, లాతేహార్ | ఝార్ఖండ్ | 10 | 9 | | | బిఎస్ఎఫ్ బలగాలు | |
| 16-4-09 | మాడెక్ ఆంబుష్ | భూసరాన్, దంతేవాడ | ఝార్ఖండ్ | 2 | 6 | 1 | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | కా.లోకేష్ అమరుడయ్యాడు |
| 23-4-09 | మొహబ్బత్‌పూర్ టూ-పర్సన్ ఆంబుష్ | దేవరియా, ముజఫర్‌పూర్ | బీహార్ | 4 | | | | జిల్లా పోలీసు బలగాలు. | |
| 6-5-09 | ఆసిర్‌గూడా ఆంబుష్ | కుంట, దంతేవాడ | ఝార్ఖండ్ | 7 | | 5 | | సిఆర్‌పిఎఫ్, ఎస్‌పిఓ బలగాలు. ఇందులో 4 గురు జుడుం గూండాలు కూడా చచ్చారు. | |
| 10-5-09 | మాంధగిరి ఆంబుష్ | రిన్‌గావ్, ధంతరి | డికె | 13 | 8 | 8 | 386 | ఎస్‌టిఎఫ్ బలగాలు. గ్రెనేడ్లు-7 స్వాధీనం. | |
| 21-5-09 | టవ్వెటోలా ఆంబుష్ | ధనోరా, గడ్చిరోలి | మహారాష్ట్ర | 16 | | 16 | 977 | సి-60 కమాండోలు | |
| 3-6-09 | పిరాలీ గాడీ మోడ్ ఆంబుష్ | సారంగో, బంకురా | బిజెఓ | 3 | 2 | 5 | | వివరాలు అందుబాటులో లేవు | |
| 10-6-09 | గోయిల్‌కేరా ఆంబుష్ | పశ్చిమ సింఘ్‌భూమ్ | ఝార్ఖండ్ | 10 | | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఈ ఘటనలో సిఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్, స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఏఎస్ఐ మరణించారు. | |
| 12-6-09 | ఫున్‌రో ఆంబుష్ | నవాడీహ్, బొకారో | ఝార్ఖండ్ | | | 4 | 213 | జిల్లా పోలీసు బలగాలు | |
| 12-6-09 | కోంద్‌వాడీహ్ బిడవా మిలీషియా ఆంబుష్ | నవాడీహ్, బొకారో | ఝార్ఖండ్ | 10 | 6 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 16-6-09 | ఫుల్‌బనీ నదిలో ఆంబుష్ | చాందో, గుమ్లా | ఝార్ఖండ్ | 7 | | | | జిల్లా పోలీసు బలగాలు | |
| 16-6-09 | బెహరాడీహ్ ఆంబుష్ | పలామూ | ఝార్ఖండ్ | 5 | 11 | | | ఎన్ఓజి కమాండోలు | |
| 16-6-09 | లాతేహార్ ఆంబుష్ | లాతేహార్ | ఝార్ఖండ్ | 4 | కొందరు | | | జిల్లా పోలీసు బలగాలు | |
| 18-6-09 | పాలూరు ఆంబుష్ | కోరాపుట్ | ఏఓబి | 10 | | | | ఓఎస్ఎస్ఎఫ్ బలగాలు | |
| 20-6-09 | కోకవాడ ఆంబుష్ | తోంగ్‌పాల్,దంతేవాడ | డికె | 11 | 8 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 23-6-09 | లఖీసరాయ్ కోర్టుపై దాడి | లఖీసరాయ్ | ఝార్ఖండ్ | 2 | 6 | 3 | 30 | సిసిఎం కామ్రేడ్ సునిర్మల్ జైలు నుంచి బంధవిముక్తుడయ్యాడు. | |
| 12-7-09 | మదనవేడ ఏరియా ఆంబుష్ | మదనవేడ, రాజనాంద్‌గావ్ | డికె | 30 | 3 | 25 | 923 | జిల్లా ఎస్‌పి మరణించాడు. సిఏఎఫ్, ఎస్‌టిఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. గ్రెనేడ్లు-15, బుల్లెట్‌ప్రూఫ్‌లు-35, మోర్టార్ షెల్స్-3 స్వాధీనమయ్యాయి. | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 26-7-09 | గణేష్ బహార్ నాలా ఆంబుష్ | బార్సూర్, బస్తర్ | డికె | 7 | 3 | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 23-8-09 | సోనో బజార్ ఆంబుష్ | సోనో, జముయీ | బీహార్ | 6 | | 6 | | ఎస్ఏపి మరియు జిల్లా పోలీసు బలగాలు | |
| 17-9-09 | పాలచెల్మ ఆంబుష్ | కిష్టారం, దంతేవాడ | డికె | 6 | | 5 | | కోబ్రా కమాండోలు | |
| 8-10-09 | మల్లంపోడూర్ ఆంబుష్ | భామ్రాగఢ్, గడ్చిరోలి | మహారాష్ట్ర | 17 | 2 | 18 | | ఎస్‌టిఎఫ్, సి-60 కమాండోలు | |
| అక్టోబర్ 2009 | రాజా బంగ్లా ఆంబుష్ | బస్తర్ | డికె | 4 | | | | సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ మరణించాడు | |
| 20-10-09 | సాంక్రయిల్ రెయిడ్ | పశ్చిమ్ మేదినీపూర్ | బిజెఓ | 2 | | 15 | | బ్యాంకు నుంచి 9 లక్షల రూ॥ పైగా నగదు స్వాధీనం అయ్యింది. బంధీగా చిక్కిన ఎస్ఐకి బదులుగా 20 మంది మహిళా కామ్రేడ్స్ విడుదల అయ్యారు. | |
| 14-1-10 | విష్ణుపూర్ ఆంబుష్ | గుర్దారీ, గుమ్లా | ఝార్ఖండ్ | 6 | 2 | 9 | | సిఆర్‌పిఎఫ్, జిల్లా పోలీసు బలగాలు | |
| 15-2-10 | సిల్దా రెయిడ్ | పశ్చిమ మేదినీపూర్ | బిజెఓ | 24 | పదుల సంఖ్యలో | 40 | | ఈఎఫ్ఆర్ బలగాలు | కమాండర్ కామ్రేడ్ సుసేన్ మహత్, పిఎల్‌జిఏ సభ్యులు కామ్రేడ్స్ సిధ్ హంస్‌దా, విద్యా కిస్కూ, ఠాకూర్‌దాస్ ముర్మూ, సుజీత్ సొరేన్ అమరులయ్యారు |
| 10-3-10 | పేలుడు పదార్థాల వాహనంపై దాడి | గడ్చిరోలి | డికె | | | | | 16 టన్నుల పేలుడు పదార్థం స్వాధీనం | |
| 24-3-10 | టోల్ ప్లాజాపై దాడి | ఆమస్, గయ | బీహార్ | 1 | | 16 | | రిజర్వు పోలీసు బలగాలు | |
| 4-4-10 | మంత్రియాంబ ఆంబుష్ | గోవిందపల్లి ఘాట్, కోరాపుట్ | ఏఓబి | 11 | 8 | | | ఎస్ఓజి కమాండోలు | |
| 6-4-10 | ముకరం-తాడిమెట్ల-2 ఆంబుష్ | చింతల్‌నార్, దంతేవాడ | డికె | 76 | 7 | 79 | 3122 | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో గ్రెనేడ్లు-39 నైట్ విజన్-1, బుల్లెట్‌ప్రూఫ్-1 కూడా స్వాధీనమయ్యాయి. | కామ్రేడ్స్ రుక్మతి, వాగాల్, విజ్జాల్, ఇంగాల్, రాజు, మంగు, రామాల్, రతన్ అమరులయారు |
| 4-5-10 | టాండ్వా బజార్ ఆంబుష్ | ఔరంగాబాద్ | బీహార్ | 4 | కొందరు | | | బిఎంపి బలగాలు | |
| 18-5-10 | పేలుడు పదార్థాల వాహనంపై దాడి | బస్తర్ | డికె | | | | | 17 టన్నుల పేలుడు పదార్థం స్వాధీనం | |
| 19-5-10 | రామ్‌గఢ్-పింగ్‌బొని ఆంబుష్ | పశ్చిమ మేదినీపూర్ | బిజెఓ | 5 | | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో ఒక డిప్యూటీ కమాండెంట్ మరణించాడు. | |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 28-5-10 | పెదకోడేపాల్ ఆంబుష్ | జాతీయ రహదారి – 16, బీజాపూర్ | డికె | 8 | | | | సిఆర్‌పిఎఫ్ బలగాలు | |
| 12-6-10 | మమాయిల్ పోరాటం | బంద్‌గావ్, పశ్చిమ సింఘ్‌భూమ్ | ఝార్ఖండ్ | 5 | 9 | | | కోబ్రా బలగాలు | జోనల్ కమిటీ సభ్యుడి కా.డేవిడ్ అమరుడయ్యాడు |
| 29-6-10 | కొంగెర ఆంబుష్ | డౌల, నారాయణపూర్ | డికె | 28 | 7 | 26 | 1053 | సిఆర్‌పిఎఫ్ బలగాలు. ఇందులో గ్రెనేడ్లు-1 బుల్లెట్‌ప్రూఫ్‌లు-2, సిగ్నల్ గన్-1 కూడా స్వాధీనమయ్యాయి. | సివైపిసి సభ్యులు కామ్రేడ్స్ బందు, శంకర్, ఎల్ఎంజి మ్యాన్ కా.రమేష్ అమరులయ్యారు. |
| 16-7-10 | లాతేహార్ ఆంబుష్ | లాతేహార్ | ఝార్ఖండ్ | 5 | 5 | | | వివరాలు అందుబాటులో లేవు | |
| 6-8-10 | స్టేట్‌బ్యాంక్ వాహనం పై దాడి | సోనుంబరూ ఘాటీ, సుందర్‌గఢ్ | ఒడిషా | | | | | 49 లక్షల రూ.ల నగదు స్వాధీనం | |
| 29-8-10 | బుస్కీగావ్ ఆంబుష్ | దుర్గ్‌కోందల్, కాంకేర్ | డికె | 5 | 1 | | | బిఎస్ఎఫ్, డిఎఫ్, ఎస్‌పిఓ బలగాలు | |
| 29-8-10 | కజరా ఆంబుష్ | లఖీసరాయ్ | బీహార్ | 8 | 12 | 38 | | బిఎంపి బలగాలు | |
| సెప్టెంబర్ 2010 | సరండా కౌంటర్ ఆపరేషన్ | మనోహర్‌పూర్, పశ్చిమ సింఘ్‌భూమ్ | ఝార్ఖండ్ | 5 | 12 | 1 | 200 | సిఆర్‌పిఎఫ్, కోబ్రా, జెఏపి బలగాలు | |
| 4-10-10 | పెరిమెలి ఆంబుష్ | అహెరి, గడ్చిరోలి | మహారాష్ట్ర | 4 | | | | సిఆర్‌పిఎఫ్, రాష్ట్ర స్పెషల్ పోలీసు బలగాలు. ఇందులో ముగ్గురు ఎస్ఐలు మరణించారు. | |
| 22-10-10 | శ్యామ్‌పూర్ భట్టాహా ఆంబుష్ | శివ్‌హర్ | బీహార్ | 6 | 1 | | | రిజర్వు పోలీసు బలగాలు | |

❋ ❋ ❋

## ప్రజల హక్కులకై మాట, పాట, ఆటలకు తమ గొంతుకలిచ్చిన ప్రియతమ నేతలారా!

## అందుకోండి! పిఎల్‌జిఏ అరుణాంజలి!



పౌరహక్కుల ఉద్యమ
నాయకుడు కామ్రేడ్ కన్నబీరన్



ఏపి జెఎన్ఎం నాయకుడు
కామ్రేడ్ దివాకర్
(ఆర్‌సిఎం-దక్షిణ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్)



ఏపి జెఎన్ఎం నాయకురాలు
కామ్రేడ్ పద్మ
(డిసిఎం-కరీంనగర్-ఉత్తర తెలంగాణ)



కవి, గాయకుడు, కువ్వి లిపి రూపశిల్పి
కామ్రేడ్ దాసూరాం మలేకా
(డిసిఎం-బాసధార), ఒడిషా





విప్లవ ప్రతీఘాతుక కోబ్రాల హత్యాకాండలో బలైన
ఏపిసిఎల్‌సి నాయకుడు కామ్రేడ్ ఆజం అలీ,
తెలంగాణ జనసభ నాయకుడు కామ్రేడ్ కనకాచారి



ప్రగతిశీల ప్రజాస్వామ్య
ఉద్యమ నాయకుడు
కామ్రేడ్ పున్నారావు



కామ్రేడ్ లక్ష్మి
ఏపి సిఎంఎస్ నాయకురాలు





ఏఓబి జెఎన్ఎం నాయకురాలు కామ్రేడ్ విజయ (ఏసిఎం),
డికె సిఎన్ఎం నాయకురాలు కామ్రేడ్ నతాషా (ఏసిఎం)





డికె సిఎన్ఎం డివిజన్ అధ్యక్షులు
కామ్రేడ్స్ కిషోర్ (గడ్చిరోలి), ప్రమోద్ (ఉత్తర బస్తర్)

## ఆకాశంలో సగమైన మీరు, పోరాటంలో సగభాగాన్ని స్వంతం చేసుకునేందుకు పిడికిలెత్తి కదిలారు!

## అందుకోండి మన పిఎల్‌జిఏ లాల్‌సలాం!


కామ్రేడ్ పద్మ
ఎస్‌జడ్‌సిఎం, ఎన్‌టి


కామ్రేడ్ సుగుణ డిసిఎం,
గుంటూరు, ఏపి


కామ్రేడ్ లలిత, డిసిఎస్,
ఆదిలాబాద్, ఎన్‌టి


కామ్రేడ్ రాజేశ్వరి,
'జన విముక్తి' ఎడిటర్, కర్నాటక


కామ్రేడ్ కరుణ, డివిసిఎం,
ఈస్ట్ డివిజన్, ఏఓబి


కామ్రేడ్ రమణ, డిసిఎం,
గుంటూరు, ఏపి


కామ్రేడ్ పద్మ, డిసిఎం,
ఆదిలాబాద్, ఎన్‌టి


కామ్రేడ్ సరిత, డిసిఎం, ఏపి


కామ్రేడ్ శోభ, సబ్‌జోనల్ కమిటీ
మెంబర్, మహారాష్ట్ర


కామ్రేడ్ పార్వతి, ఏసిఎస్,
కర్నాటక


కామ్రేడ్ స్వరూప, ఎస్‌సిఎస్
నిజామాబాద్, ఎన్‌టి



కామ్రేడ్ విజయ, ఎస్‌సిఎస్,
గుంటూరు, ఏపి


కామ్రేడ్ సలామీ గాంధారీ,
ఎస్‌సిఎస్, ఆదిలాబాద్, ఎన్‌టి



పిఎల్‌జిఏ సెక్షన్ కమాండర్ కామ్రేడ్ బొట్ల రాజేశ్వరి (పిఎల్-1, ఎన్‌టి), దళ కమాండర్లు కామ్రేడ్స్ భాగ్య (కరీంనగర్, ఎన్‌టి), భవాని (నల్గొండ, ఏపి), వేమ రాధ (వరంగల్, ఎన్‌టి), శోభ (నిజామాబాద్, ఎన్‌టి), స్వరూప (ఖమ్మం, ఎన్‌టి), జెన్నా (గోందియా, మహారాష్ట్ర)



కామ్రేడ్ మాధవి,
ఏసిఎం, మోపోస్ టీచర్, ఏపి


కామ్రేడ్ శారద-ఏసిఎం,
మాడ్, డికె


కామ్రేడ్ రజిత, ఏసిఎం, ఏపి


కామ్రేడ్ కమల-ఏసిఎం,
ఉత్తర బస్తర్, డికె


కామ్రేడ్ వనజ,
డిప్యూటీ కమాండర్, ఏఓబి


కామ్రేడ్ సంధ్య, మహిళా టీం
కమాండర్, కడప, ఏపి


పార్టీ-పిఎల్‌జిఏ సభ్యురాళ్లు కామ్రేడ్స్ లత (గుంటూరు, ఏపి), సంగీత (ఖమ్మం, ఎన్‌టి), రాధ (గడ్చిరోలి, డికె), కాజల్ (గోందియా, మహారాష్ట్ర), శ్యామల (దక్షిణ బస్తర్, డికె), కొర్రం సాలో (ఈస్ట్, ఏఓబి), విమల (దక్షిణ బస్తర్), ఆర్‌పిసి అధ్యక్షురాలు కామ్రేడ్ మైనాబాయి (గడ్చిరోలి), ప్రజా మిలీషియా సభ్యురాలు కామ్రేడ్ పూలో వడ్డె